Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ

DONATION

DONATION

కళ్లకూరి నారాయణరావు రచనలు

DONATION



డాక్టర్. కొట్టె వేంకటాచార్యులు. ఎం.ఏ., పిహెచ్.డి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7869

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Forwarded Free of Cost
and with the Compliments
of the Department of Education
of the Govt. of India, New Delhi

శ్రీ

కాళ్లకూరి నారాయణరావు రచనలు

DONATION
7869

డా॥ కొట్టే వేంకటాచార్యులు
ఎమ్.ఏ., పిహెచ్.డి.
ఆంధ్రోపన్యాసకులు
శ్రీరామభద్ర జూనియర్ కళాశాల - హిమాయత్‌నగర్, హైదరాబాదు

(ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి
పిహెచ్.డి. పట్టం పొందిన సిద్ధాంత వ్యాసం)

పర్యవేక్షణ :

డా॥ అక్కిరాజు రమాపతిరావు
ఎమ్.ఏ., పిహెచ్.డి.
తెలుగు అకాడమి - హైదరాబాదు.

విజ్ఞానదీపిక ప్రచురణ 1989

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

SRI KALLAKURI NARAYANA RAO RACHANALU

By Dr. Kotte Venkatacharyulu, M.A., Ph.D.
Thesis Submitted to the Osmania University
For the award of Ph.D.

Price Rs. 80-00

శ్రీ కాళ్ళకూరి నారాయణరావు రచనలు

డా॥ కొట్టే వేంకటాచార్యులు

ప్రథమ ముద్రణం : 1989 మార్చి

ప్రతులు : 1000

మూల్యం రూ. 80-00

© గ్రంథకర్తవి

చిత్రకారుడు :
ఆనందాచారి

విజ్ఞాన దీపిక ప్రచురణలు - 2

ప్రతులకు :

1) ఆంధ్ర సారస్వత పరిషత్తు - బొగ్గులకుంట, హైదరాబాదు - 1.
2) విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్, బ్యాంక్ స్ట్రీట్, హైదరాబాదు - 1.
3) శ్రీమతి అరుణకుమారి, 5 బ్యాంక్ కాలనీ, జామై ఉస్మానియా
రైల్వే స్టేషన్ ఎదురుగా, హైదరాబాదు - 44.

తెలుగు విశ్వవిద్యాలయం ఆర్థిక సహాయంతో ప్రచురితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



అభినందన

అక్కిరాజు
రమాపతిరావు

ప్రతిభావంతుడైన ఏ మహారచయిత అయినా తాను జీవించిన కాలం చేత ప్రభావితుడవుతాడు. ఆ కాలాన్ని ప్రభావితమూ చేస్తాడు. ఆ తర్వాత సాహిత్యంలో పది కాలాల పాటు జీవించి ఉంటాడు. అటువంటి ప్రతిభావంతుడైన రచయిత శ్రీ కాళ్ళకూరి నారాయణరావు కందుకూరి వారి సంఘ సంస్కరణ కృషి, గురజాడ వారి సామాజిక వాస్తవికత, పానుగంటి వారి ప్రౌఢి, చిలకమర్తి వారి స్వభావోక్తి శిల్పం, వేదం వారి చమత్కార చారిమ ఒక్క రచయితలో చూడాలంటే ఆధునికాంధ్ర సాహిత్యంలో ఆస్థానం కాళ్ళకూరి వారిదే. లోకంలో ఆయనకు నాటక రచయితగా గొప్ప పేరుప్రతిష్ఠలు వచ్చాయే కాని ఆయన తక్కిన ప్రక్రియలలో కూడా ప్రతిభా సమగ్రుడే అని చెప్పాలి. కథలు, నవల, ప్రహసనాలు, విమర్శలు ఆయన వ్రాశారు. స్వాతంత్రోద్యమం వల్ల స్ఫూర్తి పొందారు.

కాళ్ళకూరి వారి ముందు తరంలో తెలుగు నాటక రచన, ప్రదర్శన ఒక్క వెలుగు వెలిగాయి. సాహిత్యమంటే నాటకమే అన్నంతగా ఆదరాభిమానాలు పొందింది ఈ ప్రక్రియ. 'నాటకాంతం సాహిత్యం' అనే ఆభాణకం తెలుగు సాహిత్యంలో ఆ తరంలో పొందినంత ప్రాచుర్య ప్రాభవాలు మరెప్పుడూ పొందలేదు. ప్రతి గొప్ప రచయితా కనీసం ఒక గొప్ప నాటకమైనా రచించడానికి ఆ రోజుల్లో ఉత్సహించడం ఈ విషయానికి నిదర్శనం. దాన్ని నాటక రచన యుగం అనడం సమంజసంగా ఉంటుంది. కోరాడ రామచంద్ర శాస్త్రి గారు మొదలుకొని కాళ్ళకూరి నారాయణరావు దాకా చూస్తే గొప్ప నాటక రచయితలు ఓ పాతికమంది అయినా కనపడతారు. ఆ తర్వాత చిన్న కథా రచనలో అటువంటి ప్రసిద్ధులు కనపడతారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునిక కథానికకు శ్రీకారం చుట్టినవాడైనా గురజాడ స్థానం గొప్ప నాటక రచయితగానే తెలుగు సాహిత్యంలో పదిలం. పది కాలాలపాటు నిలుస్తుంది. చిలకమర్తి పానుగంటి, ధర్మవరం, కోలాచలం, వేదం, తిరుపతి వేంకట కవులు, శ్రీపాద, వడ్డాది, వావిలాల వంటి నాటక రచయితలు తెలుగు నాటక సాహిత్యాన్ని సుసంపన్నం చేశారు. కందుకూరి వారు సరే సరి. ఆయన ఆధునిక సాహిత్య తీర్థరాజం. యుగకర్త.

కాళ్ళకూరి నారాయణరావు రచనకు పూనుకునే నాటికి సాంఘిక, పౌరాణిక, చారిత్రక నాటకం పరిపుష్టమైన శిల్పాన్ని సంతరించుకొన్నది. కాని జాతీయోద్యమ భావ ప్రేరితంగా తెలుగు నాటకం ముందుకు సాగలేదు. ప్రతాప రుద్రీయం వంటి నాటకాలలో గౌణంగా ఆ ధ్వని ఉందంటారు. కాని స్వాతంత్రోద్యమ ప్రేరణతో ఈ శతాబ్ది ప్రథమ పాదం చివరి వరకు గొప్ప రచనలు అందునా ముఖ్యంగా నాటకాలు వెలువడినట్లు కనపడదు. అది కాళ్ళకూరి వారి విశిష్టత. తమిళ దేశంలో సుబ్రహ్మణ్య భారతి వంటి గొప్ప రచయిత జాతీయోద్యమ ప్రేరితుడై పాంచాలి శపథం వంటి నాటకాలు ఆ రోజుల్లో రచించారు. దామరాజు పుండరీకాక్షుడు వంటి తెలుగు రచయితలు పూర్తిగా స్వాతంత్రోద్యమాన్నే ఇతివృత్తం చేసుకున్నారు. కాని కాళ్ళకూరి నారాయణరావు ఆనాటి సంప్రదాయ నాటక రచయితలకు నవీన నాటక రచయితలకు వారధిలా సమన్వయ మార్గాన్ని సాధించారు. ఒకవైపు స్వాతంత్ర్యోద్యమం సాగుతుండగా అది విజయవంతం కావడానికి సామాజిక భావ పరివర్తనలు ఏ విధంగా దోహదం చేయాలో నిరూపించిన మహా రచయిత శ్రీ కాళ్ళకూరి నారాయణరావు. గాంధీజీ నిర్మాణ కార్యక్రమాన్ని ఉత్తేజితంగా నాటకీకరించిన మహా ప్రతిభాశాలి ఆయన. అది పౌరాణికం కానివ్వండి, సాంఘికం కానివ్వండి స్వాతంత్ర్యోద్యమ ఉత్ప్రేరక సామాజిక రంగస్థలాన్ని నిర్మించిన సాహిత్యవేత్త నారాయణరావు. కందుకూరి వీరేశలింగం, రఘుపతి వేంకటరత్నం నాయుడుల మానవోద్యమ ప్రభావం కాళ్ళకూరి వారిపై గాఢంగా ప్రసరించింది. 'యద్యదా చరతి శ్రేష్ఠః' అన్న గీతా వాక్యాన్ని మనసా వాచా కర్మణా అనుపాలించిన మనీషి శ్రీ కాళ్ళకూరి నారాయణరావు గారు. నూరు మాటలు చెప్పవచ్చు కాని ఒక్క మంచి పని చేసి చూపడం కష్టం. 'పూని ఏదైనాను ఒక మేల్ కూర్చి జనులకు చూపవోయ్' అన్న గురజాడ ప్రబోధానికి నారాయణరావు సత్యసుందర సాక్షర సజీవ వ్యాఖ్యాత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్మవ్యూహం నుంచి సంసార నటన వరకు ఆయన నాటక రచనా వైశిష్ట్యం వికసించి ఫలదీకరణ స్థితికి చేరుకుంది. పౌరాణిక చారిత్రక సాంఘిక నాటక రచనలో తనదైన ప్రతిభా ముద్రను, ప్రత్యేకతను ఆయన చూపారు. వారు రచించిన సంభాషణలు, పద్యగత సన్నివేశాలు తెలుగు వారికి నానుడులైనాయి. పిన్నల నుండి పెద్దల వరకు అందరినీ అలరించాయి. గొప్ప నటకులను ప్రభవింపచేశాయి. అనుకరణలు వెలువడ్డాయి. చింతామణి, వరవిక్రయం నాటకాలకు సమకాలికంగా వచ్చిన ప్రశంసలు ఆనాటి మరే ఇతర నాటకాలకు రాలేదనడం అతిశయోక్తి కాదేమో! వేలసార్లు ఇవి ప్రదర్శనలు పొందాయి. ఆశించిన సామాజిక భావ పరివర్తనకూ కొంత వరకు ఈ నాటక ప్రదర్శనలు తోడ్పడ్డాయి.

నాటక రచనలో పద్యానికి సన్నివేశగత సంభాషణకూ సముచితమైన ప్రాధాన్యం చూపడం నారాయణరావు ప్రతిభకు నిదర్శనం. ఎక్కడ పద్యం ఉండాలో ఎక్కడ చురుకైన సంభాషణలు ఉండాలో ఆయన శిల్పీకరించారు. అందుకే ఆ నాటకాలు అంత ప్రసిద్ధి పొందాయి. తెలుగు నాటనే కాక రాష్ట్రేతర ప్రాంతాలలోనూ రంగూన్‌లోను కూడా బహుళ ప్రశంసలు చూరగొన్నాయి. వరవిక్రయం ప్రదర్శనల ప్రభావితులై ఆనాటి యువకులు కొందరు కట్నం తీసుకోకూడదన్న నిర్ణయానికి వచ్చి రచయితకు స్వయంగా తెలియచేయుటం ఆ రచనలోని జీవశక్తికి నిదర్శనం.

పద్మవ్యూహం భారతేతివృత్తం. చిత్రాభ్యుదయం సారంగధరేతివృత్తం. తక్కిన నాలుగు నాటకాలూ సాంఘికం. తిరుపతి వేంకటకవుల పాండవేతివృత్త నాటకాలు ఆ రోజుల్లో అత్యంత ప్రసిద్ధాలు. అయినా కాళ్ళకూరి వారు పద్మవ్యూహం రచించారంటే ఆయన ఆత్మ విశ్వాసం ప్రశంసనీయం. భారత పాత్రలకు ఉజ్జ్వల పరివేషాలు చేకూర్చారు కాళ్ళకూరి వారు ఈ నాటకంలో. తరవాత చిత్రాభ్యుదయం వారి నవీన వస్తు నిస్తులతకు, నిర్వహణ సామర్థ్య ప్రతిభా ప్రాగల్భ్యానికి అద్దం పడుతుంది. పాతకొత్తల మేలు కలయిక అంటే ఇట్లా ఉండాలనిపిస్తుంది. సారంగధరేతివృత్తంలోని అనౌచిత్యాలను పరిహరించారు నారాయణరావు.

ఇక వారి చింతామణి, వరవిక్రయం, మధుసేవ నాటకాలు తెలుగు రంగస్థలంపై చాలా ప్రసిద్ధి పొందాయి. సంసార నటన అసంపూర్ణం. ప్రతాప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుద్రమదేవి అనే గొప్ప చారిత్రక నవలను కూడా నారాయణరావు రచించారని ఇటీవలి వరకు చాలా మందికి తెలియదు. మనోజ్ఞ నాటక రచయితే కాదు మనో రంజని పత్రిక సంపాదకుడాయన అని కూడా చాలా మందికి తెలియదు. కరుణ రస ప్రపూర్ణమైన కమనీయ ఖండ కావ్యం కాళ్ళకూరి వారురచించిన వీరేశలింగ వింశతి. చిలకమర్తి వారు ఆ పద్యాలను గొప్పగా మెచ్చుకొన్నారు. సదండ విదండ వివాదం వంటి వారి విమర్శ రచనలలోను, పంచమ జార్జి ఢిల్లీ దర్బారును కూర్చి రచించిన చారిత్రక గ్రంథంలోనూ నారాయణరావు లోకజ్ఞత ఎంత ఘనిష్ఠమో తెలుస్తుంది. ఆయన మేధావి రచయిత అని నిరూపితమవుతుంది.

ఇటువంటి ఉత్తమ పరిశోధక సిద్ధాంత గ్రంథం డా॥ కొట్టే వేంకటా చార్యులు రచించడం ఒకందుకు నాకు చాలా సంతోషం. డా॥ వేంకటాచార్యులు నా పర్యవేక్షణలో పి.హెచ్.డి. తీసుకొన్న మొదటి విద్యార్థి. ఆ మురిపెం ఎలాగూ ఉండనే ఉంటుంది. సౌమ్యత, వినమ్రత, విద్యాతృష్ణ, వివేకం, సంస్కారం, ఆర్జవం, చిత్తశుద్ధి ఉన్న పరిశోధక విద్వాంసుడు వేంకటాచార్యులు. 'విద్య నిగూఢ గుప్తమగు విత్తము' అని బాగా తెలిసిన నిరంతర పరిశ్రమ వ్యసని ఇతడు. 'విద్య వలన వినయము' అనే సూక్తికి చక్కని ఉదాహరణం. సాహిత్యం పట్లనే కాక నాటకరంగం పట్ల కూడా మక్కువ ఉన్నవాడు. రంగ స్థలం పైన రాణించినవాడున్నూ. కర్ణుడు, భవానీ శంకరుడు వంటి పాత్రలను మెప్పించగలడు. అంతేకాక మంచి అధ్యాపకుడు వేంకటాచార్యులు.

వేంకటాచార్యుల వంటి పరిశోధక విద్వాంసుడు లభించినప్పుడు పర్యవేక్ష కుడికి తన బాధ్యత నిర్వహణం చాలా సుకరంగా ఉంటుంది. అతడి ఉత్సాహం ఇనుమడిస్తుంది. జ్ఞాన పరిధి కూడా విస్తరిస్తుంది. ఉభయ సమ్మోదంగా ఉంటుంది.

ముందు ముందు అభ్యుదయాన్ని సాధించి ఇతోధికంగా సాహిత్యవ్రతుడై నలుగురి దృష్టిని ఆకర్షించగలడని మనసారా ఆశిస్తాను. అభినందిస్తున్నాను.

తెలుగు అకాడమి
హైదరాబాదు
16-8-1989

అక్కిరాజు రమాపతిరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



Foreword

K. Y. L. Narasimha Rao,
Director, Adult Education
Programmes Literary House,
Andhra Mahila Sabha

Very few men of letters are gifted with a versatile genius. Most of them choose a particular form of literature and embellish it through conscious effort. Some of them stray into one or two more and make the best of them. Kallakuri Narayana Rao, the renowned dramatist, is a many hued gem. He is a play wright, poet, historian, short-story writer, critic, journalist, all roled into one. He is a scholar endowed with a critical acumen, a historical perspective and a zeal for social reform.

Narayana Rao was a celebrity of his times, but is renowned today mostly as a dramatist. 'Chintamani' is his masterpiece, a classic social play enacted over and over again in every nook and corner of the State and at several places outside. Even if he had not written anything else, this play alone is enough to give him a lasting fame. In fact, few people had any true knowledge of the existence of his other literary works until Dr. Venkatachary has rediscovered and laid bare the treasure trove of the entire literary output of this eminent scholar Narayana Rao.

Dr. K. Venkatachary is a talented stage actor and singer and made his debut in the pouranic play, 'Sri Krishna Rayabaram', and also distinguished himself in 'Chintamani' in the role of Bhavanisankar. The stage is still his first love. As he himself mentions, he was slowly but irresisti-

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

bly drawn towards this great dramatist and his literary creations, through this play and initiated himself into the research on the entire gamut of the dramatist's literary activity. He applied himself relentlessly to the task of collecting material on the subject by visiting distant places, interveiwing rare personalities having intimate and indepth knowledge of the object of his research, and spending restless days and nights at old and established libraries at Rajahmundry and Vetapalem.

Dr. Venkatachary takes up for study and analysis first of all the plays of Narayana Rao, which are 'Chitrabhyudayam', a historic play, 'Padmavyuham', a pouranic play, and 'Chintamani', 'Varavikrayam' and 'Madhuseva' social plays. Except 'Chitrabhyudayam', which was written in 1908, all the other plays were written during the last phase of Kallakuri's literary activity, which was spread over a period of nineteen years from 1908 to 1927. Obviously the best of his plays were an outcome of his mature mind mellowed with rich experience and vast knowledge. That is why, perhaps, it is said that the play is the crowning glory of all literature. His less known works like his only novel, 'Pratapa Rudramadevi', his historical works like 'Dhilli Samrajyamu' and 'George Rajasuyam' and other critical works, poems and essays were written much earlier.

Dr. Venkatachary has adopted a set pattern in his treatment of every literary piece. For instance, in the case of 'Chitrabhyudayam' based on the story of Chitrangi and Sarangadhara, he enumerates all the works writteh on the same theme, including Chemakura Venkata Kavi's work, 'Sarangadhara Charitramu', presents a critical analysis of the play, delineates the characters of the personalities, attempts a comparative study of this play and the other works and also discusses the historicity of the characters like Chitrangi, Sarangadhara and Rajarajanarendra. It is an extenstive treatment of the subject, which is revealing as well as enlightening. He devotes almost a quarter of his research work to this play alone, which no doubt is quite rewarding.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

Narayana Rao is a creature of his generation and imbibed the spirit and character of his times. It was a period vibrant with a new awakening and a zest for social reform, initiated and spearheaded by Raja Ramamohan Roy. Kandukuri Veeresalingam, Gurajada Appa Rao and a host of other inspired souls. Abolition of Sati, Widow ie marriage, women's liberty, untouchability, prohibition, prostitution and dowry were burning topics of the day. While these were the social evils fought against at different levels, the national movement for independence swept the country from the Himalayas to Kanya Kumari. It wss against this scenario that Narayana Rao had written social plays, 'Chintamani', 'Varavikrayam', 'Madhuseva' and the rest, dramatically depicting the tragic consequences of the social evils of prostitution, dowry and drinking respectively.

Dr. Venkatachary has taken care to make a neat presentation of these aspects of the existing social setup faith fully reflected in these plays. He gives a portrayal of the Characters of the plays and points out the merits of the play in comparison with the other plays written during the period. He also examines the veracity of certain conventional notions prevalent about some characters of the plays, as instance, the belief that Bilwamangala in 'Chintamani' was Leela Suka, the author of the renowned literary piece, 'Sri Krishna Karnamrutam'. He narrates the impact of these plays on the existing society and the dramatic changes they brought about in the lives of people addicted to the vices exemplified therein. He has also included the letters of appreciation received from eminent writers of the day in each chapter.

Dr. Venkatachary throws light on every facet of Narayana Rao's life and literary activity. Narayana Rao was well-built and handsome and was an admirer of the famous wrest ler Kodi Rama Murthy. He could sing very melodiously and also perform 'avadhanam'. Those were the days when the great twin poets, Tirupati Venkata Kavulu and the Koppa·apu Asukavulu were at the Prime of their poetic activity inspiring

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

and exhilarating vast audiences all over the country. There were often bitter contests between the two bordering on personal attacks, and surprisingly even educated men joined one camp or the other. Kallakuri, Dr. Venkatachary points out, was in the Kopparapu Camp. as personal loyalties were often swayed by communal and sectarian considerations. Thus the author presents a picture of the literary friends of the day and their influence on Narayana Rao and his literary works.

Dr. Venkatachary's efforts in presenting the comprehensive and multifaceted personality of Kallakuri Narayana Rao are commendable. His easy flowing unconventional style and felicity of expression are a natural acqusition refined by extensive study and conscious effort. The literary world should be indebted to him for his invaluable contribution to Telugu literature through this research work of uncommon magnitude and extensive sweep.

27–[illegible]–1989
Hyderabad.

K. Y. L. Narasimha Rao

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కృతజ్ఞతాంజలి

నాటకాలంటే నాకు చిన్నప్పటినుంచీ అభిమానం. బి.ఏ. చదివే రోజుల్లోనే ఒక వేసవి కాలం మిత్రులంతా శ్రీ కాళ్ళకూరి వారి 'చింతామణి' ఆడాలని సంకల్పించుకున్నాము. అప్పట్లో నాకు భవానిశంకరుడి పాత్ర ఇచ్చారు. ఆ కోరిక అప్పుడు నెరవేరకపోయినా తర్వాత చాలాసార్లు భవానీశంకరుడి పాత్ర రంగస్థలంపై మెప్పించాను.

తర్వాత హైదరాబాదులోని శ్రీరామభద్ర జూనియర్ కళాశాలలో అధ్యాపక వృత్తిలో ప్రవేశించడం అక్కడి ఔత్సాహిక రంగస్థల నాటక సమాజాల వారితో సన్నిహితంగా పరిచయం ఏర్పడడం జరిగింది. నాటక రంగస్థలంపై నానాటికీ అభిమానం పెరిగింది.

మా కళాశాల ప్రక్కనే తెలుగు అకాడమీలో పని చేస్తున్న డా. అక్కిరాజు రమాపతిరావుగారితో పరిచయం కలగడం వారి దగ్గరకు తరచు వెళుతూ ఉండడంతో వారిపై ఎంతో గురికుదిరి 'మేస్టారూ మీ దగ్గర పరిశోధన చేయాలని ఉంది' అని అర్థించాను. వారు వెంటనే అంగీకరించడం నా అదృష్టంగా భావిస్తాను. అప్పట్లో ఉస్మానియా విశ్వవిద్యాలయ తెలుగుశాఖ ఆచార్యాధ్యక్షులు శ్రీ బిరుదురాజు రామరాజుగారు నాకు పరిశోధన కవకాశం కల్పించినందుకు నా మనఃపూర్వక కృతజ్ఞతలు వారికి సమర్పించుకుంటున్నాను.

పరిశోధన విషయసేకరణలోకాని వింగడింపులో కాని విశ్లేషణలో కాని విన్యాసంలో కాని శ్రీకారం చుట్టిన దగ్గరనుంచి నన్ను అత్యంతమూ ప్రోత్సహించి మార్గదర్శనం చేసి వ్రాసింది ఎప్పటికప్పుడు చదివి, దిద్ది నన్ను ముందుకు నడిపించిన నా పరిశోధన పర్యవేక్షకులు శ్రీ అక్కిరాజు రమాపతిరావుగారికి కృతజ్ఞతలు తెల్పడంతో మా అనుబంధం తీరేదికాదు. వారు నన్ను అత్యంతాత్మీయుణ్ణిగా చేసుకున్నారు. ఇది కలకాలం ఇట్లానే సాగాలని నా ఆకాంక్ష.

శ్రీ కాళ్ళకూరి నారాయణరావు రచనలను పరిశోధన విషయం గావించుకొన్న తర్వాత శ్రీ నారాయణరావుగారిని ఆనాడు సన్నిహితంగా ఎరిగిన పెద్దలను

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వారి కుటుంబ పరిచితులను కలిసి అనేక విషయాలు సేకరించాను. ఆంధ్రనాటక రంగస్థలం గూర్చి సాధికారమైన పరిజ్ఞానంగల పెద్దలెందరినో దర్శించాను. వారి నుండి ఎన్నో విషయాలు తెలుసుకోగలిగాను. కీ. శే. బుద్ధిరాజు రాజభూషణరావు గారు శ్రీ కాళ్ళకూరివారి కుటుంబానికి దగ్గరవారు. వీరిని ఎన్నోసార్లు కలిసి తమ తండ్రిగారైన బుద్ధిరాజు వీరభద్రరావుగారికీ నారాయణరావుగారికీ గల ఆత్మీయతా సంబంధాన్ని గూర్చి తెలుసుకున్నాను. వీరి స్మృతికి నా కృతజ్ఞతా బద్ధమైన కైమోడ్పు సమర్పించుకుంటున్నాను. ఇదే విధంగా కాళ్ళకూరివారి మనుమలైన శ్రీ ప్రసాద నారాయణరావు (రిటైర్డ్ రిజిస్ట్రార్, లోకాయుక్త, హైదరాబాదు) గారిని కలుసుకున్నప్పుడు ఇప్పుడు లభ్యంకాని శ్రీ నారాయణ రావుగారి రచనలు, వ్రాతప్రతులు నాకు ఇచ్చి నన్నెంతగానో వారు ఆదరించారు. వారిపట్ల నేనెంతో కృతజ్ఞుణ్ణి.

స్వర్గీయ కాళ్ళకూరి సదాశివరావు, స్వర్గీయ పోతాప్రగడ భాస్కర రామ మూర్తి డి.ఎస్‌సి. (కాకినాడ) వంటి అభిజ్ఞులను కలుసుకొన్నాను. శ్రీ సదాశివ రావుగారు శ్రీ కాళ్ళకూరి నారాయణరావు గారి కుమారులే. శ్రీ నారాయణరావు గారి అప్రకటిత రచనలను జీవిత విశేషాలను పైన పేర్కొన్న భాస్కరరామ మూర్తి గారినుంచి, సదాశివరావు గారినుంచి తెలుసుకోగలిగాను. వీరికి నా స్మృత్యంజలి ఘటిస్తున్నాను.

నా పరిశోధన వ్యాసంగంలో తెలుగుదేశంలోని ప్రాచీన గ్రంథాలయాలను దర్శించాను. వేటపాలెంలోని సారస్వత నికేతనం, విజయవాడలోని భ్రమరాంబా మల్లేశ్వర గ్రంథాలయం, రాజమండ్రిలోని గౌతమీ గ్రంథాలయం, కుముదవల్లి లోని వీరేశలింగకవి సమాజ గ్రంథాలయం దర్శించి శ్రీ కాళ్ళకూరి వారి రచనల ప్రథమ ముద్రణల వివరాలు తెలుసుకోగలిగాను. ఆయా గ్రంథా లయాల సిబ్బంది నన్నెంతగానో ఆదరించారు. వీరందరి పట్ల నా కృతజ్ఞత వెల్లడిస్తున్నాను.

నా పరిశోధన కృషిలో నన్నెంతో ప్రోత్సహించారు మా కళాశాల ప్రిన్సి పాల్ శ్రీ జి.ఎస్. శర్మగారు. సోదర అధ్యాపక అధ్యాపకేతర బృందం ఎంతో ఆసక్తితో సహకరించారు. వీరికి నా కృతజ్ఞతాభివందనల్లు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాకు సంగీతం నేర్పి నటనలో మెలకువలు తెలిపి తీర్చిదిద్దినవారు మా చిన్నాన్న శ్రీ కొట్టే ఓబులయ్య నాయుడు గారు. వారి అభిమానానికి అంజలి స్తున్నాను. నా తల్లిదండ్రులు శ్రీమతి వెంగళమ్మ, శేషయ్య గారలు నా అభివృద్ధి కోసం ఎంతో కష్టపడ్డారు. ఈ శుభ సమయంలో వారికి నా నమస్కారాలు చెప్పుకుంటున్నాను. నేను ఎమ్.ఏ. వరకు చదువుకోవటానికి నాకు ఆర్థికంగా ఆలంబనమైనవారు శ్రీ పిడుగు మాధవకృష్ణయ్య నాయుడు గారు. వీరు సికింద్రాబాద్ లోని శ్రీకాంత్ పెరల్స్ వ్యాపార సంస్థ అధిపతులు. నా శ్రేయోభివృద్ధికి కారకులైన వీరికి నా కృతజ్ఞతాపూర్వక వందనాలు. ఈనాడు నా జీవితంలో నేను ఒక స్థాయికి చేరుకోవడానికి అండదండలు కల్పించి ఆదరాభిమానాలతో నా శ్రేయస్సు నాకాంక్షించి వనరులు చేకూర్చిన వారు స్వర్గీయ కమ్మిశెట్టి పుల్లయ్య నాయుడు గారు. వారిని ఏ నాటికీ మరువలేను. వారి దివ్య స్మృతికి స్థిర చిహ్నంగా ఈ నా గ్రంథాన్ని వారికి అంకితం ఇస్తున్నాను భక్తి ప్రపత్తులతో.

నా విద్యా విషయిక వ్యాసంగంలో అడుగడుగున నన్ను ప్రోత్సహిస్తూ స్నేహహస్తం అందిస్తున్నవారు శ్రీ గండవరపు సుబ్బరామిరెడ్డి గారు. అట్లానే డా॥ అక్కిరాజు సుందరరామకృష్ణ నేనూ ఒకే కాలంలో పరిశోధన కృషి చేశాం కాబట్టి అతి సన్నిహితంగా మా సిద్ధాంత వ్యాస సమర్పణంలోనైతే నేమి, పుస్తక ప్రచురణ విషయంలో అయితే నేమి కలిసి మెలిసి ఉన్నాం. ఇక నాటక రంగంలో కూడా తోడుగా ఉన్నాము. ఈ ఇద్దరు భావుక మిత్రులకు నా అభినందనపూర్వక కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

బయట ఎంత ప్రోత్సాహమున్నా ఎన్ని సహాయ సహకారాలు లభించినా ఇంట అనుగుణమైనా వాతావరణం లేకపోతే విద్యా పరిశ్రమ సకాలంలో సానుకూలం కాదు కదా! నా ఇల్లాలు శ్రీమతి అరుణకుమారి నాకు కావలసిన స్వేచ్ఛా ప్రోత్సాహక వాతావరణం కలిగించినందుకు ఆమెకు నా అభినందనలు అందజేస్తున్నాను.

తెలుగు అకాడమీలో మా గురువు గారి దగ్గరకు వెళ్ళినప్పుడల్లా ఎంతో ఆత్మీయతతో ఆదరిస్తూ నా పురోభివృద్ధిని ఆనందిస్తూ తమ శుభాశంసలు అందిస్తూ వచ్చినవారు శ్రీ గుమ్మళ్ళ సూర్యారావు గారు. వారి ఈ అభిమానానికి నా కృతజ్ఞతాభివందనాలు ఘటిస్తున్నాను.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సకాలంలో అందంగా ఈ నా సిద్ధాంత గ్రంథాన్ని ముద్రించినవారు శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర ప్రింటర్స్, హిమాయత్‌నగర్‌వారు. దాని నిర్వాహకులు శ్రీ శ్రీనివాసరావు గారు, ముద్రణాలయ సిబ్బంది ఎంతో అభిమానంతో త్వరితంగా అందంగా ముద్రణ చేసి ఇచ్చినందుకు వారికి నా కృతజ్ఞతలు చెప్పుకుంటున్నాను.

ముఖపత్రాన్ని ఎంతో అందంగా చిత్రించిన చిత్రకారులు నా ప్రియ మిత్రులు శ్రీ ఆనందాచారి గారికి నా కృతజ్ఞతలు.

ఈ నా గ్రంథానికి తమ ఆశీస్సులతో విలువ పెంచినవారు నా పర్యవేక్షకులు డా॥ అక్కిరాజు రమాపతిరావు గారూ, ఉత్తమ సంస్కృతీపరులు, కళావేత్తలు శ్రీ కె.వై.ఎల్. నరసింహరావు గారలు. వారి వాత్సల్యానికి నా అయిదు పదులు.

ఈ సిద్ధాంత పట్ట ప్రదానార్హత నిర్ణాయకులైన ఆచార్య మద్దూరి సుబ్బారెడ్డి (శ్రీ వేంకటేశ్వర విశ్వ విద్యాలయం, తిరుపతి), ఆచార్య పి. ఉమ (మద్రాసు విశ్వ విద్యాలయం) గారలకు నా కృతజ్ఞతా పూర్వక నమస్సులు.

సువిస్తృత ప్రాతిపదికతో శ్రీ కాళ్ళకూరి వారి రచనలన్నిటిపై పరిశోధన నేనే ప్రథమంగా చేశానని విన్నవించుకొంటున్నాను. గొప్ప నాటక రచయితగా ఆంధ్ర నాటక రంగస్థలాన్ని మూడు నాలుగు దశాబ్దాలు ప్రభావితం చేసిన శ్రీ నారాయణరావు గారి సాహిత్య వ్యక్తిత్వం 11 అధ్యయాలలో విశ్లేషించాను. నాటక రచయితగా వారు ఆవిర్భవించే కాలానికి సామాజిక సాహిత్య పూర్వరంగ అనుశీలనంతో ప్రారంభించి శ్రీ నారాయణరావు చేపట్టిన అన్ని ప్రక్రియలను వివిధ అధ్యాయాలలో సమీక్షించాను.

ఈ పరిశోధన వ్యాసంగంలో నిమగ్నుడనై ఉన్న కాలంలోనే శ్రీకాళ్ళకూరి వారి రూపక ప్రదర్శనలలో పాత్రధారిని కావడం కూడా జరిగింది. తమ అసమాన నటనా వైదుష్యంతో స్త్రీ పాత్రలను మెప్పిస్తున్న శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి గారితో కలసి చింతామణి నాటకంలో వారు చింతామణి పాత్ర ధరించగా నేను భవానీ శంకరుడి పాత్ర ధరించటం జరిగింది. వారితో రంగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

స్థలంపై నటించడం వల్ల ఎన్నో మెలుకువలు తెలుసుకోగలిగాను. శ్రీ శాస్త్రిగారి ఆశీస్సులు కూడా నాకు లభించాయి వారికివే నా కృతజ్ఞతా పూర్వక నమస్సులు.

శ్రీ సి.ఎస్.ఆర్. కళా మందిరం వారు తమ ప్రదర్శనలలో నాకు అవకాశం ఇస్తూ ప్రవృత్తిపరమైన నా అభిరుచిని, ఆనందాన్ని పెంచుకోవడానికి దోహదం చేస్తున్నారు శ్రీ వేమూరి సీతారామశాస్త్రి గారి వంటి అనుభవజ్ఞులు, శ్రీ సి. ఎస్. ఆర్. కళా మందిరం సారథి నటసారథి శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు గారి వంటి కళాకోవిదులు నా అభ్యుదయం పట్ల ఆనందం కనపరుస్తుంటారు. ముఖ్యంగా వీరికి నా కృతజ్ఞతలు చెప్పుకోవలసి ఉంది.

ఉస్మానియా విశ్వ విద్యాలయం వారు నా ఈ సిద్ధాంత గ్రంథాన్ని ప్రచురించడానికి ఆమోదించినందుకు వారి పట్ల కృతజ్ఞుణ్ణి తెలుగు విశ్వ విద్యాలయం వారు ఈ గ్రంథ ముద్రణకై ఆర్థికంగా ఆలంబనం కలిగించారు. వారికెంతో కృతజ్ఞుణ్ణి.

కృత మెరుగుట పుణ్యము అంటారు పెద్దలు. అటువంటి పెద్దలెందరో ఆదరించి అభిమానించి ఆశీర్వదించి నన్ను కృతార్థుణ్ణి చేశారు.

ఎందరో మహానుభావులు
అందరికీ వందనములు.

విభవ ఫాల్గుణ పౌర్ణిమ
22-3-1989
హైదరాబాదు

కొట్టే వేంకటాచార్యులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషయ సూచిక

			పుట
	అభినందన		
	Foreword		
	కృతజ్ఞతాంజలి		
	అంకితం		
1.	శ్రీ కాళ్ళకూరి నారాయణరావు జీవిత రేఖా చిత్రణ	....	1
2.	నాటకాలు - చిత్రాభ్యుదయం	....	14
	పద్మవ్యూహం	....	64
	చింతామణి	....	96
	వరవిక్రయం	....	123
	మధుసేవ	....	143
	సంసార నటన	....	158
3.	ప్రహసనాలు	....	171
	లుబ్ధాగ్రేసర చక్రవర్తి (172),-ధూమశకట ప్రహసనం (176) - కారణం లేని కంగారు (180)		
4.	నవల - ప్రతాపరుద్రమదేవి	...	182
5.	కథా సాహితి	....	202
	లక్కికి లిక్కి (202), పెద్దలనాటి ముద్దుకథలు - ఓరుపు (204), గర్వభంగము (210), విచిత్ర నీతికథలు - భగవంతుడేమి చేసినను మేలుకే (215), సంతృప్తి		

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాటియైనది లేదు (216), అపకారికుపకారమే యధికశిక్ష (217), మూర్ఖ సేవకుడు ముప్పు (218) గొప్పవారు గుణలుబ్ధులు కాని ధన లుబ్ధులు కారు (219)

6. విమర్శ 221

సదండ విదండ వివాదము (221), మారుతము (233)

7. చరిత్ర గ్రంథాలు 235

ఢిల్లీ సామ్రాజ్యము (235), జార్జి రాజసూయము (241)

8. వ్యాసావళి 248

ఇటలీ తుర్కీయుద్ధయు (248), శ్రీ సరస్వతీ గానసభ కాకినాడ (249), రామాయణ రహస్యము (249), కాంచీనగర పండిత మహాసభ (252), కొప్పరపు కవులు - కాకినాడ (252), మాయవ్రాత మారుపేరు (255), అగ్నిగోళము (256) గన్నవర పౌర సభా మందిర వార్షికోత్సవము (257), గోదావరి మండల సభ (258), హైందవార్యులు (259) తిరుపతి వేంకట కవులు - గుంటూరు సీమ (261)

9. గ్రంథ విమర్శలు 264

కృతి ప్రశంస (264), ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక (265) కృతి ప్రశంస (265), ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక (265), అవధాన దర్పణ కృతి ప్రశంస (266), మత్తయి వ్రాసిన సువార్త (276)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10. కవితలు

కొప్పరపు కవులపై ప్రశంసా పద్యాలు (268), ... 268
వివాహ ఫలము, వరధర్మములు, వధూధర్మములు,
ఆశీస్సు (268), జగద్గురు స్తోత్రము (269),
ఆంధ్రవీర కంఠీరవ నవరత్నాలు (270), వీరేశలింగ
వింశతి (270)

11. అలభ్య గ్రంథాల లభ్య సమాచారం

అనుబంధాలు 278

ఉపయుక్త గ్రంథసూచిక 304

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కళలన్నా, కవులన్నా, సాహిత్యపు చవులన్నా
తనవారికి, పెరవారికి

వితరణఖని

ఆమనివని

ఆణిముత్యం వంటి స్వచ్ఛత
దరిజేరిన వారిని ఆదుకోవాలన్న ఆర్ద్రిత చూపే

స్వర్గీయ కమ్మిశెట్టి పుల్లయ్యనాయుడి

అక్షయలోక

పుణ్యవిభవ

దివ్యస్మృతికి

అంకితం

ఈ

కాళ్ళకూరి రచనా సమీక్షా

పుష్పగుచ్ఛం

అంతా నువ్వు ఇచ్చిందే నాకు

అన్నా నీకేమి ఇవ్వగలనయ్యా

అంతకన్నా.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1

శ్రీ కాళ్ళకూరి నారాయణరావు జీవిత రేఖాచిత్రణ

ఆధునిక తెలుగు సాహిత్యంలో రూపకరచన 19వ శతాబ్దం ఉత్తరార్థంలో ప్రోది చేసుకొంది. ఈ రూపకరచనా ప్రక్రియ మొదట సంస్కృత రూపకాలకు అనువాదాలు, అనుసరణలలో రూపరేఖలు దిద్దుకొంది. తరువాత కాలంలో కవులు పౌరాణిక ఇతివృత్తాలతో సంస్కృత రూపక రచనా ప్రణాళికనే స్వీకరించి స్వతంత్ర రచనలు సాగించారు. అవి రంగస్థలంపై ప్రయోగానికి నోచుకొన్నాయి, ప్రేక్షకులకు నాటకాలపట్ల ఆదరణ పెరిగింది.

పౌరాణిక ఇతివృత్తాలేగాక క్రమక్రమంగా చారిత్రక, సాంఘిక యితి వృత్తాలపట్ల కవుల దృష్టి మళ్ళింది. పర్యవసానంగా తెలుగు సాహిత్యంలో రూపక రచన విస్తృతమైంది. శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు, శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి, శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు, శ్రీ చిలకమర్తి లక్ష్మీ నరసింహం పంతులు, శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు, శ్రీ కోలాచలం శ్రీనివాసరావుగారలు పై మూడు రకాలైన యితివృత్తాలతో నాటకాలు రచించి ఆనాటి ఆంధ్ర ప్రేక్షకలోకంచేత నీరాజనా లందుకొన్నారు.

పైన పేర్కొన్న కవీంద్రుల కాలంలోనే త్రివిధ ప్రక్రియలతో కూడిన రూపక రచనలో సిద్ధహస్తులై కవిపండిత లోకంలో ప్రముఖ స్థానాన్ని సంపాదించుకొని తన రూపకాలకు జరామరణాలు లేకుండ ఊపిరు లూదిన మహనీయుడు, చారిత్రక గ్రంథకర్త, మనోరంజని పత్రికా సంపాదకుడు, విమర్శకాగ్రేసరుడు, నవలాకారుడు, కథారచయిత, సంఘసంస్కరణాభిలాషి, దేశభక్తుడు, ప్రముఖ జాతీయవాది, 'మహాకవి' బిరుదాంచితుడు శ్రీ కాళ్ళకూరినారాయణరావు.

వీరు రచించిన కావ్యాలు సమగ్రంగా పరిశీలించేముందు వీరి జీవితచరిత్ర, వ్యక్తిత్వం గురించి తెలుసుకోవడం ఎంతైనా సముచితం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ నారాయణరావు తేదీ 28-4-1871 న బంగారురాజు, అన్నపూర్ణమ్మల పెద్ద కొమారుడిగా జన్మించారు. జన్మస్థలం పశ్చిమ గోదావరి జిల్లా మత్స్యపురి. వీరి పితామహుడు వీరన్నగారు. ఆ ఊరి కరణీకం ఈ కుటుంబం వారిదే. తండ్రి శ్రీ బంగారురాజుగారు కవిపండితులు. అప్పట్లో వీరు మద్రాసు హైకోర్టులో న్యాయమూర్తి సమక్షంలో కవితాప్రదర్శన జరిపి వ్యస్తాక్షరిని సమర్థంగా నిర్వహించి ప్రశంస లందుకొన్నారు. వీరికి 'కవిరాజు' అనే బిరుదుకూడ ఉంది.

నారాయణరావు జన్మించిన తరువాత అనేకసార్లు బంగారురాజు గారికి సంతాన నష్టం జరిగింది. కొంతకాలం తరువాత బంగారురాజుగారు కాకినాడ వెళ్ళి స్థిరపడ్డారు. కాకినాడలో వీరికి ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు జన్మించారు. కుమారుడి పేరు భోగరాజు. ఈయన పండితుడు, కవి, అధ్యాపకవృత్తి నిర్వహిస్తూనే భోగరాజు చాల నవలలు, ప్రహసనాలు, నాటకాలు వ్రాశారు. ఇప్పటి వరకు అవి ముద్రణ భాగ్యానికి నోచుకోలేదు.

నారాయణరావుకి బాల్యంలో తండ్రే గురువు. చిన్నప్పుడే రామాయణ భారతాలు కంఠస్థాలు. అనంతరం శ్రీ పాడి వేంకటనారాయణగారి వద్ద నాటక కావ్యాలంకారాలు చదివారు. వీరిని జన్మాంతం ఆదరించినవారు శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారు. వీరి ప్రోత్సాహంవల్ల నారాయణరావు ఆంగ్లసాహితీ ప్రాంగణంలో అడుగుబెట్టి సుదూరగమ్యాలు చేరగలిగారు. ఆంగ్ల భాషలోని సర్ వాల్టర్‌స్కాట్, మిసెస్ హెన్రీ వుడ్‌లాంటి వారి రచనలు ఎన్నో వీరు ఆసక్తితో చదివారు.

శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి సంఘసంస్కార ప్రియత్వం పట్ల నారాయణరావుగారు ఆసక్తి చూపారు. సోదరి గంటాలమ్మకు ఏడు సంవత్సరాల ప్రాయంలోనే వివాహం జరిగింది. బాల్యంలోనే ఈమెకు వైధవ్యం ప్రాప్తించింది. పునర్వివాహం చేయవలసిందిగా వీరు తండ్రికి సలహా యిచ్చారు. తండ్రి అంగీకరించలేదు. ఈ విషయంవల్ల ఇద్దరి మధ్య అగాథం ఏర్పడింది. నారాయణరావు యిల్లు విడిచిపెట్టవలసి వచ్చింది. దేశాటనం ప్రారంభించారు. కాశీ, హిమాలయ పర్యంతం పర్యటించారు. అంచేత వీరికి అనేకమంది యోగులతో పరిచయం కలిగింది. యోగవిద్యలు అభ్యసించారు. నీటిమీద తేలుతూ, ముందుకు సాగిపోవడం వీరి అద్భుతకార్యాల్లో ఒకటి. ఈయన గజ ఈతగాడు కూడ. ఈదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంటూ గోదావరి అవతల దరిచేరడం, తిరిగి రావడం వీరికి మంచినీళ్ళ ప్రాయం, వీరి యోగవిద్యాప్రదర్శనం చూసిన శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారు[1] ఇప్పటికీ ఈ విషయం ఎంతో గొప్పగా చెపుతారు,

చిట్కా వైద్యం వీరికి ఎంతో ప్రీతిపాత్రం. ఏ మందులకు తగ్గని అనేక వ్యాధులు వీరు ఖర్చు లేకుండ నయం చేసేవారు.

నారాయణరావు హస్తసాముద్రికంలో దిట్ట. మంత్రశాస్త్రంలో కూడ విశేష పరిశ్రమ చేశారు. భూతవైద్యం కూడ పరిచయమే, ఆంజనేయస్వామిని ఉపాసించేవారు. అంచేత వీరి ప్రథమ పుత్రునికి ఆంజనేయులు అని నామకరణం చేశారు. చాలమందికి మంత్రోపదేశం చేశారు. వీరి ఉపాసనా మహత్యాన్ని గురించిన రెండు కథలు వెలుగులోకి వచ్చాయి.

మొదటి కథ :- ఒకప్పుడు నారాయణరావుకి ఉధృతంగా మసూచి పోసింది. రోజులు గడిచినా తగ్గుముఖం పట్టలేదు. ఓ రోజు అర్ధరాత్రి పూట నిద్ర లేచారు. అందరినీ మేల్కొలిపి మందువా నిండానీళ్ళ బిందెలు పెట్టించారు, ఇంట్లోవాళ్ళు ఎంత వారిస్తున్నా వినక ఆ నీళ్ళన్నీ తలమీద కుమ్మరించుకున్నారు. ఆపవుగా లక్ష్మీదేవి దండకం చెప్పారు. తెల్లారేసరికి వ్యాధి తగ్గుముఖం పట్టిన లక్షణాలు కన్పించాయట. ఈ సంఘటన కాకినాడలో సబ్బిరెడ్డిగారింట్లో అద్దె కుండేప్పుడు జరిగింది.

రెండో కథ :- వీరి రెండవ కుమారులు శ్రీ దక్షిణామూర్తి కాకినాడ పి. ఆర్. కళాశాలలో చదివేప్పుడు జరిగింది. నారాయణరావుకి తీవ్రమైన జబ్బు చేసిందట. ఓ అర్ధరాత్రి దక్షిణామూర్తి నారాయణరావు గదిలో మరెవ్వరితోనో మాట్లాడుతున్నట్లు శబ్దం విన్నారు. ఈ అర్ధరాత్రి ఎవరు వచ్చారా అని వెళ్ళి చూస్తే గదిలోపల గొళ్ళెంపెట్టి ఉంది ఇంటి తలుపులు వేసినవి వేసినట్లున్నాయి. లోపల వ్యక్తి ఎవరా అని దక్షిణామూర్తి తలుపుసందులోనుండి చూశారు. తెల్లని

1. శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారి కుమారులు. వీరభద్రరావుగారికే నారాయణరావుగారు తమ గ్రంథాలన్నింటినీ అంకితం యివ్వడం విశేషం. నారాయణరావు గారి యోగవిద్య గురించి శ్రీ రాజభూషణరావు గారు 24-7-82న స్వయంగా నాతో చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గడ్డం ఉన్న వ్యక్తి కనిపించాడట. మరుసటిరోజు ఉదయం ఆ విషయం గురించి అడిగితే తాను ఎవరితోను మాట్లాడలేదని నారాయణరావు అన్నారు.

వీరు అర్ధరాత్రి సమయంలో స్మశానానికి వెళ్ళి ఉపాసనలు చేసేవారని ప్రతీతి. 'దక్షిణామూర్తి' మంత్రోపాసన చేసేవారు. ఈ ఉపాసనాబలంతోనే తాను మహాకవిని అయ్యానని వీరికి ప్రగాఢ విశ్వాసం. అంచేతనే వీరు తమ ప్రతి రచనకు ముందు 'మేధా దక్షిణామూర్తి పరబ్రహ్మణే నమః' అని వ్రాసేవారు. తమ రెండవ కుమారునికి దక్షిణామూర్తి అని నామకరణం చేశారు.

వీరు చాలా భోజనప్రియులు. భోజనానికి కూర్చుకునేప్పుడు పెద్ద విస్తరి వేసుకొనేవారు. ఒకటి మాత్రమేకాదు, చాల విస్తళ్ళు వేసుకొని అవి దిండులాగా ఉండేట్టు అమర్చుకొనేవారు. వంకాయకూర అంటే నారాయణరావుకి ఎంతో మక్కువ. గుత్తివంకాయ కూర చేయాలంటే ఆ కాయలు చెట్టుమీద ఉన్నప్పుడే నూనెలో వేగించాలని చెప్తుండేవారు.

నారాయణరావుకి నాట్యశాస్త్రంలో కూడ అభినివేశం ఉంది. చాలా మంది నాట్యోపాసకులకు 'శ్రీకృష్ణకర్ణామృతం' శ్లోకాల్ని అభినయంచేసి చెప్పేవారట.

'ఫోటోగ్రఫీ' అనేది ఆనాడు మన దేశంలో కొత్తగా వచ్చింది. ఛాయా చిత్రాలు తీయడం ఆ రోజుల్లో కొంతమందికి మాత్రమే చేతనయ్యేది. నారాయణ రావు ఫోటోలు తీయడంలో నేర్పరి. 'గవర్నర్' మొదలైన ప్రముఖులు కాకి నాడ వచ్చినప్పుడు వారి చిత్రాలు తీయడానికి వీరిని పిలుస్తుండేవారు. వీరు తీసిన ఫోటోలకు అనేక ప్రదర్శనాల్లో బహుమతులు లభించాయి.

'హరికథా పితామహులు' శ్రీ ఆదిభట్ల నారాయణదాసు ప్రభావం వీరిమీద కొంత ప్రసరించింది. కనుకనే హరికథలు కూడా తరచుగా చెప్పేవారు. శ్రీ నారాయణదాసుకి హరికథ చెప్పడంలో నారాయణరావు కుడిఎడంగా నిలిచేవారు. అప్పట్లో నారాయణదాసు హరికథా? నారాయణరావు హరికథా? అన్నంత తీవ్ర మైన పోటీ ఉండేదట. నీటిమీద తేలుతూ హరికథ చెప్పడం నారాయణరావుకే చెల్లింది.

కొంతకాలం నారాయణరావు ఉపాధ్యాయులుగా పని చేశారు. మరికొంత కాలం ప్రైవేటు వకీలుగా జీవికను సాగించారు. ఇన్ని వృత్తులు అవలంబించినా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతి దానిలోను ప్రతిభ చూపిన మేధాసంపన్నులు వీరు. పేరుబడ్డ న్యాయవాదులు సహితం అవసరం వచ్చినప్పుడు వీరితో సంప్రదిస్తూ ఉండేవారట. వీరు కేవలం ఆంగ్ల న్యాయశాస్త్రమే ఆపోశనం పట్టలేదు. ప్రాచీన భారతీయ సంస్కృతికి మార్గదర్శకమైన స్మృతులు పరిశీలించి అందులో యాజ్ఞవల్క్యుడు, నారదుడు మొదలైన మహర్షులు చెప్పిన న్యాయసూత్రాలను, మీమాంసక ఉపదేశాలను క్షుణ్ణంగా చదువుకొన్నారు. వీరి చిత్రాభ్యుదయం ప్రథమ ప్రతిని చూస్తే పై విషయం పాఠకులకు అవగతం కాకపోదు. వీరి న్యాయశాస్త్ర పరిచయమే చిత్రాభ్యుదయ, వరవిక్రయ, మధుసేవాది నాటకాల్లో కథాగమనానికి ఎంతో తోడ్పడడం చూడవచ్చు. వ్యాజ్యానికి సంబంధించిన దృశ్యాలు పై నాటకాల్లో వీరు ప్రవేశపెట్టి ఆ నాటకాలు రక్తి కట్టింపజేశారు. ఇన్ని వృత్తుల్లో ప్రావీణ్యం ఉన్నా దృశ్య కావ్యనిర్మితిలోనే నారాయణరావు లబ్ధప్రతిష్ఠులయ్యారు.

వీరు చాలా అందంగా ఉండేవారు. నిమ్మపండువంటి పసిమి ఛాయగల వారు. ఆజానుబాహులు. వ్యాయామంవల్ల కండలు తిరిగిన శరీరంతో మిసమిస లాడేవారు. వ్యాయామం వీరికి అభిమాన విషయం. అంచేతనేమో ఒక సందర్భంలో వీరు ఆనాటి కలియుగభీమ బిరుదాంచితులు శ్రీ కోడి రామమూర్తినాయుడు గారిపై పద్యాలుకూడ చెప్పారు. ప్రతాపరుద్రమదేవి నవలలో యుద్ధరంగాన్ని గూర్చి వర్ణించేప్పుడు వివిధ మల్లయుద్ధ ప్రక్రియలు వివరించారు.

వీరిది శ్రావ్యమైన కంఠం. రామాయణ భారతాల్లోని కొన్ని ఘట్టాల్లో పద్యాలు చక్కగా గానం చేస్తూ, వాటిని విమర్శిస్తూ శ్రోతల్ని తన్మయీభూతుల్ని చేసేవారట. ఇక ఇష్టాగోష్ఠి సమావేశాలు వీరి అద్భుతాకర్షణకు, వాక్చాతుర్యానికి పట్టుగొమ్మలు. వీరు తనకు 'గ్రంథపఠన, రచన చతురాస్య' అనే బిరుదున్నట్లు చిత్రాభ్యుదయం నాటకంలో చెప్పుకొన్నారు.

అవి అవధానాలకు పట్టాభిషేకం జరుగుతున్న రోజులు. తిరుపతి వేంకట కవుల అవధానాల సాహితీ సౌరభాలచేత తెలుగునేల చొక్కిపోతున్న రోజులవి. తిరుపతి కవులకు సమ ఉజ్జీగా వెలుగుతున్నవారు శ్రీ కొప్పరపు సోదర కవులు. వీరికి ఆశు కవిత్వం వెన్నతో బెట్టిన విద్య. కొప్పరపు కవుల ప్రభావం నారాయణ రావు మీద కూడ ప్రసరించింది. పర్యవసానంగా వీరు అనేక అవధానాలు కూడా చేశారు. బంగారు కంకణాలు, గంటలు పొందారు. 'ఆ చంటలో కవితా చమ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

త్కృతి చూపి కాంచన కవిఘంట కాంచినాడ' అని చెప్పుకొన్నారు. కొప్పరపు కవుల సమక్షంలో ఈ సన్మానం జరిగింది. కొప్పరపు కవులంటే వీరికి చాల అభిమానం. ఈ అభిమానంవల్ల కొప్పరపు వారికి ప్రత్యర్థులైన తిరుపతి కవులకు శత్రువులైనారు.

సన్మాన సందర్భంలో ఘంటా కంకణాలు పొందిన వీరు వాటిని జీవితాంతం ధరించారు.[1]

శతావధానంలో అంత గొప్పదనం లేదనీ, దీనిని అష్టావధానం లాగా చేస్తే బాగా రాణిస్తుందనీ వీరి భావన. అలాగే తానూ శతావధానం చేయగలననీ ఒకప్పుడు మిత్రులతో అన్నారు. మిత్రులు ఒప్పుకున్నారు. ఏర్పాట్లు జరుగుతున్నాయి. పృచ్ఛకులు 80 నుండి 40 దాకా మాత్రమే వచ్చారు. అంచేత వారితోనే అవధానం నిర్వహించి ప్రశంసాపాత్రులైనారు.

నాటక రచన ప్రారంభించకముందే వీరికి బుద్ధిరాజు పాపరాజు గారనే పి.డబ్ల్యు.డి. ఓవర్సీరుతో పరిచయం ఉండేది. అనంతరం వీరి సోదరులు వీరభద్రరావుతో[2] స్నేహం కుదిరి ఆత్మీయులై పరస్పరం సోదరప్రాయులయ్యారు. శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు వీరిని కక్కగారు (పినతండ్రి) అని పిలిచేవారు. శ్రీ వీరభద్రరావే నారాయణరావుగారికి జీవితాంతం ప్రాపకులుగా ఉన్నారు. ఉద్యోగరీత్యా వీరభద్రరావు ఎక్కడ ఉంటే అక్కడే వీరు ఉండేవారు. అక్కడ నుండే కాకినాడలో ఉన్న భార్యాపిల్లలకు డబ్బు పంపేవారు. వీరి నాటకాలను పిఠాపురం మహారాజావారు, ఏలూరులో మంత్రిప్రగడ భుజంగరావుగారు అంకితం ఇవ్వమని అడిగితే నిరాకరించడం గమనార్హం.

నారాయణరావు గొప్ప వీణావాదకులు. సంగీత శాస్త్రజ్ఞులు. ఏలూరులో బుద్ధిరాజు పాపరాజు కుమారులు జగన్నాథరావు 'గ్రేట్ ఇండియన్ థియేటర్' పేరుతో ఓ నాటక సమాజాన్ని స్థాపించి కొంతకాలం నడిపారు. నారాయణరావు మంచి నటులు గనుక పై సమాజ నాటకాలకు దర్శకత్వం కూడా నిర్వహించారు.

---

1. అవి ప్రస్తుతం వీరి మనుమలైన శ్రీ కె. పి. నారాయణరావు దగ్గర ఉన్నాయి. వీరు లోకాయుక్త రిజిస్ట్రారుగా పని చేశారు.
2. వీరు కూడ పి.డబ్ల్యు.డి. ఓవర్సీరే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పద్యాలకు పాటలకు వీరు బాణీలు కట్టి అభినయం నేర్పేవారు. సంగీతాన్ని మేళ వించి భావస్ఫోరకంగా పద్యాలు చదవాలిగాని తోకరాగాలు తీయరాదని వీరు ప్రబోధించేవారు. వడ్డాది సుబ్బారాయకవి 'వేణీసంహారము' నాటకంలో వీరు అశ్వత్థామ భూమికను నిర్వహించేవారు. శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు ద్రౌపది. 'చిత్రనళీయం'లో శ్రీ ప్రకాశంగారు దమయంతి. నారాయణరావు నలుడు, ఆ తర్వాత బాహుకుడుగా నటించేవారు.[1] 1908 ప్రాంతంలో కాకినాడ లోని సింగీతం అబ్బాయిగారి[2] నాటకాల కంపెనీలో చాలకాలం వేషాలు వేశారు. నటన, సంగీతం మొదలైన కళల ప్రభావం వీరిమీద ఉండడంవల్లనే నారాయణ రావుగారు గొప్ప నాటకకర్తలయినారు.

శ్రీ కందుకూరి వీరేశలింగం గారి ప్రభావం వీరి మీద అధికం. ఆనాటి సంఘసంస్కర్తలలో మరొకరైన శ్రీ రఘుపతి వెంకటరత్నం నాయుడుగారికి వీరికి ప్రగాఢ స్నేహం ఉండేది. తత్ఫలితంగా వీరికి బ్రహ్మసమాజంపట్ల ఆద రాభిమానాలు ఉండేవి. నారాయణరావు కళావంతుల కుటుంబానికి చెందిన యువ తిని వివాహమాడారు. బహుశః ఈ వివాహం బ్రహ్మసమాజం పద్ధతుల్లో జరిగి ఉండవచ్చు. వివాహసంబంధమైన ఆహ్వానాలు బంధుమిత్రులకు చేరలేదు. ఆమె నా భార్య అనేవారేగాని వివాహం ఫలానప్పుడు జరిగిందని చెప్పేవారు కారు.

ఆ రోజుల్లో అగ్రకులాలవారు విలోమ కులాలవారితో వైవాహిక సంబం ధాలు పెట్టుకోవడం గర్హణీయం. ఉల్లంఘించిన వారికి కులబహిష్కరణ లేదా సంఘ బహిష్కరణ తప్పదు. కానీ నారాయణరావు వీటిని లెక్కచేయలేదు. పెండ్లి మూలంగా గౌరవలోపం జరిగినట్లు లేదు. వీరి భార్య పేరు చంద్రమ్మ (చంద్రముఖి). 1890 ప్రాంతంలో వివాహం జరిగి ఉంటుందని ఊహించ

---

1. ఈ విషయాలు నారాయణరావు కనిష్ఠ పుత్రుడు శ్రీ సదాశివరావు నాతో 15-9-82న వారిని కలుసుకున్నప్పుడు చెప్పారు. ఇటీవల వీరు స్వర్గస్థు లైనారు.
2. సింగీతం అబ్బాయి కంపెనీవారికి రాజమహేంద్రవరంలో గున్నేశ్వర రావు కంపెనీ వారికి స్పర్థలు, కొట్లాటలుగా పరిణమించడం ప్రకాశం పంతులుగారి స్వీయచరిత్రలోను, చిలకమర్తివారి స్వీయచరిత్రలోను చూడవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చు. అప్పటికి వీరి సతీమణి వయస్సు 20 సంవత్సరాలు. 1893 లో వీరి ప్రథమ పుత్రజననం. పేరు ఆంజనేయమూర్తి. అయితే ఈ బాలుడు విద్యార్థి దశలోనే కాలధర్మం చెందాడు. తరువాతి సంతానం శ్రీ దక్షిణామూర్తిగారు. జననం 1896. వీరు విద్యాశాఖలో 'డి.ఇ.ఓ.'గా పనిచేసి 1974లో దివంగతు లయినారు. నారాయణరావు మూడవ కుమారుని పేరు శ్రీ సదాశివరావుగారు. వీరు ప్రఖ్యాత చలనచిత్ర దర్శకులు. చింతామణి నాటకాన్ని అప్పట్లో చలనచిత్రంగా రూపొందించారు. నారాయణరావు ఏకైక కుమార్తె కాంచనమాల. ఈమె కుమారుడే ప్రఖ్యాత చలనచిత్ర నిర్మాత శ్రీ వై. వి. రావు.

నారాయణరావుగారి జ్ఞాపకశక్తి అద్భుతం. గుంటూరులో శ్రీ శంకర వెంకటరావు అనే వైద్యుడు ఒకప్పుడు నారాయణరావుకి పంటినొప్పి వస్తే మందు ఇచ్చారు. వెంటనే ఆ నొప్పి తగ్గింది కూడ. దాదాపు పదిహేను సంవత్సరాలు గడిచాయి. మళ్ళీ నారాయణరావుకి పంటినొప్పి వచ్చింది. గుంటూరు వైద్యులు గుర్తుకువచ్చారు. అప్పట్లో ఆయన యిచ్చిన మందే వాడాలనుకొన్నారు ఈమారు కూడ. అంచేత నారాయణరావు డాక్టరుకి ఉత్తరం వ్రాస్తూ ఆనాడు ఏ గదిలో ఉన్న అలమారాలో, ఏ అరలో ఉన్న సీసాలో మందు యిచ్చారో కూడ వివరంగా వ్రాశారట.

ఉద్యోగం యిస్తానని శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావు ఆహ్వానిస్తే వీరు అంగీకరించలేదు. రచనలే జీవనాధారం చేసుకొన్నారు. విరూపాక్ష పీఠాధిపతులు 'మహాకవి' అనే బిరుదాన్ని యిచ్చి వీరిని సత్కరించారు.

ధర్మం తప్పని నీతివర్తనులు వీరు. తండ్రి బంగారు రాజుగారికి మత్స్యపురిలో మాగాణి భూములుండేవి. అనారోగ్య కారణంగా అప్పులు పెరిగాయి. బంగారురాజుగారు గతించిన తరువాత నారాయణరావు తల్లి అయిన అన్నపూర్ణమ్మ ఆ భూముల్ని అన్యాక్రాంతం చేశారు. ఈ విషయంలో నారాయణరావుని 'కోర్టు'కు వెళ్ళమని, భూముల్ని ఆక్రమించుకొమ్మని మిత్రులు బోధచేసినా వీరు వినలేదు.

వీరు స్వాతంత్రోద్యమంలో ఉడుతాభక్తిగా శ్రమించినవారే. 1923లో కాకినాడ కాంగ్రెస్ సభ జరిగింది. మహర్షి శ్రీ బులుసు సాంబమూర్తి నాటి సభను గూర్చి ఆశువుగా కొన్ని పద్యాలు నారాయణరావుని చెప్పమన్నారు. అప్పుడు వీరు "గాంధీ యేమయ్యె సభలోన గానబడడు, ఆత డెరవాడ జైలులో యణగి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాకవి శ్రీ కాళ్ళకూరి నారాయణరావుగారి ముఖ్యప్రాపకులు,
అభిమాన పోషకులు

శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారు. ఆయన మనవడు విద్యాధర

(శ్రీ వీరభద్రరావు సంస్కృతాంధ్రాంగ్ల సాహిత్యకోవిదులు, మనస్వి,
శ్రీ నారాయణరావుగారి నాటకాలన్నింటికీ కృతిభర్త. నీటిపారుదల శాఖలో
ఓవర్సియర్‌గా పని ఉద్యోగించారు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రూపక ప్రపంచ కుటుంబి
స్వకుటుంబంతో



మధ్యలో శ్రీ నారాయణరావు

(ఎడమ నుంచి వరుసగా)

1. సదాశివరావు (నాటకకర్త మూడో కుమారుడు, చలనచిత్ర దర్శకులు)
2. భాస్కరమ్మ (పెద్దకోడలు)
3. దక్షిణామూర్తి (రెండో కుమారుడు)
5. చంద్రమ్మ (శ్రీ నారాయణరావుగారి ఇల్లాలు)
6. సూరమ్మ (చంద్రమ్మగారి తల్లి)
7. కాంచనమాల (శ్రీ నారాయణరావు కుమార్తె)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుండ, బ్రతికియున్నాము జీవచ్ఛవంబులట్లు" అనే మకుటంతో చాల పద్యాలు చెప్పారు. దీనికి 'కాంగ్రెస్ కట్నము' అని పేరు. దీనిని సహించలేని జస్టిస్ పార్టీ కవి ఒకరు నారాయణరావుని దూషిస్తూ సీసమాలిక ప్రచురిస్తే ఈయన మళ్ళీ "ఊరుపేరు లేని ఉత్తవెధవ" అనే మకుటంతో పద్యాలు వ్రాసి ప్రచురించారు. ఇవి అలభ్యాలు. ఇంతేకాదు 'జాతీయ గీతమాలిక' అనే పేరుతో దేశ చరిత్రను తెలిపే 200, 300 పంక్తులు గల గీతమాలికను వ్రాశారు. ఇదీ అలభ్యమే.[1]

ఈయన అహింసావాది. జంతుబలులను నిరసిస్తూ "కటకటా! మానవుడు యెంత కఠినుడపుర" అనే గేయం వ్రాశారు.

వీరు ఇద్దరుప్రియులై ఖద్దరునే జీవితాంతం ధరించారు. పద్మవ్యూహం, వరవిక్రయం నాటకాలలో వీరి స్వాతంత్ర్యాభిలాష ప్రస్ఫుటంగా ప్రదర్శితం. గాంధీగారంటే ఎంతో అభిమానం. ఒక్క విషయంలో మాత్రం గాంధీ సిద్ధాంతాలతో వీరు ఏకీభవించలేదు. హరిజనోద్ధరణ నిమిత్తం వారితో సహపంక్తి భోజనానికి మాత్రం విముఖులు. ఇందువల్ల సమానత్వం రాదనీ వారిని సంస్కరించి ఉద్ధరించాలని వీరు అంటూ ఉండేవారు.

వీరు గొప్ప ఉత్తరాల రచయితలు కూడ. ఉత్తరాల్లో సైతం సాహిత్య సౌరభాలు గుబాళింపజేసేవారని ప్రతీతి.

వ్యాయామంద్వారా కర్కశ శరీరులు వీరు. తాలింఖానా నడిపి యువకులకు చక్కటి శిక్షణ ఇచ్చేవారు.

1927లో శ్రీ వీరభద్రరావు 'సిద్ధాంతం'లో ఉండే వీరు తమ 'సంసార నటన' నాటకాన్ని చదివి వినిపించడానికి వెళ్ళి అక్కడ జబ్బుపడ్డారు. ఆ సమయంలో వీరికి నాటకం చివరిభాగం మార్చాలనే ఉద్దేశ్యం కలిగింది. త్వరలో మరణం తథ్యం అనుకున్నారు. పుత్రసమానులైన శ్రీ రాజభూషణరావుని పిలిచి తన పార్కర్ పెన్ను యిచ్చి నాటకంలో ఎలాంటి మార్పులు చేయాలో చెప్పి

1. ఈ విషయాలు శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు, శ్రీ సదాశివరావు, శ్రీ కె. పి. నారాయణరావు గారలు నాకు ఆయా సందర్భాల్లో వారిని కలుసుకొన్నప్పుడు చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

27-6-1927 న పరమపదించారు. రాజభూషణరావువారి ఆదేశం మేరకే ఆ మార్పులు చేశారు. ఈ నాటక ప్రతిని శ్రీ వంగర వెంకటసుబ్బయ్యగారు సంపాదించి 'నాట్యకళ'లో ప్రచురింపజేశారు. అసంపూర్ణమైన వీరి నవల 'ప్రతాప రుద్రమదేవి'ని కూడ శ్రీవాత్సవగారు నాలుగు పుటలు వ్రాసి పూరించారు.

మనోరంజని సంపాదకత్వం

నారాయణరావు కొంత కాలం 'మనోరంజని' పత్రికకు సంపాదకులుగా పని చేశారు. ప్రచురణ కేంద్రం కాకినాడ. నిర్వాహకులు గంటి వెంకన్న బ్రదర్స్. ఈ పత్రిక 1910 నవంబరు నుంచి మొదలై 1913 నవంబరు వరకు మొత్తం మూడు సంవత్సరాలు నడిచింది. దీనికి 1911 జులై వరకు శ్రీ గోటేటి జగన్నాథరావు సంపాదకులు. 1911 సెప్టెంబరు వరకు శ్రీ సత్తిరాజు లక్ష్మీనారాయణరావు సంపాదకత్వం వహించారు.

నారాయణరావు 1911 అక్టోబరు నుంచి 1913 నవంబరు వరకు ఈ పత్రికకు సంపాదకులుగా పని చేశారు.[1] తర్వాత ఈ పత్రిక ఆగిపోయింది 1913 ఫిబ్రవరి నుంచి దీనినడక కుంటుపడింది. ఇది మాసపత్రిక. ప్రతి నెల 15వ తేదీ వెలువడేది వీరి సంపాదకీయాలలో ఎక్కువ భాగం చందాదారులకు చందాలు పంపమని కోరడంతో సరిపోయింది.

ప్రారంభంలో నారాయణరావు చందాదారుల్ని పెంచడానికి 'ఢిల్లీ సామ్రాజ్యము' అనే చారిత్రక వచన గ్రంథాన్ని కొత్త చందాదారులకు బహుమానంగా ప్రకటించారు. పత్రిక విజ్ఞాపనంలోనే అనేక దేశదేశాల వృత్తాంతాలు అనేక రాజుల చరిత్రలు, మహాపురుషుల జీవితాలు, వ్యాపారమర్మాలు, శాస్త్రరహస్యాలు, కావ్యార్థాలు మొదలైనవి ప్రచురిస్తామని వెల్లడించారు.

1912 ఆగస్ట్ సంచికలో పత్రిక ఎల్లవారి అభిరుచికి సరిపడేట్టు ఒక శాస్త్రగ్రంథాన్ని, ఒక నాటకాన్ని, ఒక నవల, ఒక చరిత్ర గ్రంథం, ఒక ప్రబంధం, ఒక కథల పుస్తకం, మంచి మంచి విమర్శలు మొదలైన వాటికి చెందిన భాగాలు ఉండే విధంగా వీరు ప్రయత్నించారు. కానీ ఆనాటి పరిస్థితులు

---

1. ఈ పత్రికకు సంబంధించిన ప్రతులన్నీ గౌతమీ గ్రంథాలయం, రాజమండ్రిలో ఉన్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుకూలించలేదు. వీరి సంపాదకత్వంలో వెలువడ్డ పత్రికల్లో శ్రీ కొప్పరపు సోదరకవుల్ని ప్రశంసించడం, శ్రీ తిరుపతి వేంకటకవుల్ని విమర్శించడం ఎక్కువగా సాగింది. ఈ పత్రిక ఆర్థిక పరిస్థితులవల్ల ఆగిపోయింది.

రచనలకు ప్రేరణ పరిస్థితులు

శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావు సోదరుడు శ్రీ పాపరాజుతో నారాయణరావు ఓమారు బందరు వెళ్ళారు. అక్కడ సారంగధర నాటకం ప్రదర్శించబడుతున్నది. పాపరాజు నాటక కళాభిమాని. అయినా సారంగధర నాటకంపట్ల విముఖత్వం చూపారు. అది లోపభూయిష్ఠమనీ, అపథ్యకరమనీ పాపరాజు అన్నారు. అదే సమయంలో పాపరాజు సోదరులు పావకేశ్వరరావు సారంగధర నాటకాన్ని సంస్కరించి వ్రాయమని నారాయణరావుని కోరారు. ఇదే చిత్రాభ్యుదయ నాటక రచనకు ప్రేరణ.

అప్పటికే తిరుపతి వేంకటకవుల పాండవోద్యోగ, విజయాలు విశేషంగా ప్రదర్శించబడుతూ ప్రేక్షకుల మన్ననలను చూరగొన్నాయి. అయితే ఆ నాటకాల్లో అభిమన్యు కథ సరిగా లేదని అనేక ఆశంకలకు నిలయమైందనీ భావించిన నారాయణరావు 'పద్మవ్యూహము' వ్రాశారు.

వీరు చాలా కాలం నాట్యార్థులకు 'కృష్ణ కర్ణామృతము'లోని శ్లోకాలకు అభినయ శిక్షణ నిచ్చారు. పర్యవసానంగా లీలాశుకుని చరిత్ర వీరిని బాగా ఆకర్షించి 'చింతామణి' నాటక రచనకు దోహదకారి అయింది. పైగా గోదావరి మండలంలో వేశ్యాలంపటత్వం ఆనాడు విశృంఖలంగా ఉండేది. వేశ్యల మాయలకు లోనై ఎందరో ధనవంతులు బికారు లయ్యారు. ఈ పరిస్థితులు నారాయణరావుని బాగా కలచివేశాయి. అంచేతనే వేశ్యాజీవనం ఖండిస్తూ ఈ నాటకాన్ని వ్రాశారు.

కన్యాశుల్కం పోయి వరశుల్కం సంఘంలో చోటు చేసుకొంటున్న రోజులవి. బీజావస్థలో పెరుగుతూ ఉన్న వరశుల్కం ముందు ముందు మహా వటవృక్షం కాగలదని క్రాంతదర్శి అయిన కవి ఊహించారు. వరశుల్కానికి ఆడపిల్లలు బలి అవుతూ ఉన్నారు. బెంగాల్లో ఓ యువతి వరశుల్కం మహామారికి గురై తండ్రికి లేఖ వ్రాసి ఆత్మాహుతి చేసుకొంది. ఈ ఉదంతం వార్తాపత్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కల్లో వచ్చింది. ఈ విషయమే శ్రీ రాయప్రోలు సుబ్బారావుగారి 'స్నేహలత' కావ్యావిష్కరణకు కారణభూత మైంది. నారాయణరావు 'వరవిక్రయము'లో చోటు చేసుకొంది.

గాంధీగారు మద్యపాన నిషేధంపట్ల విస్తృతంగా ప్రచారం సాగించారు. భారతదేశంలో సంస్థానాధీశులు సైతం మద్యపానం వల్లే నాశనం అయ్యారు. మద్యపానంవల్ల అనేక కష్టనష్టాలున్నాయని ప్రబోధించాలనే నారాయణరావు 'మధుసేవ' వ్రాశారు.

ఆంగ్లం నేర్చుకోవడమేగాక ఆంగ్ల సంస్కృతికి దాసులై, భారతీయ సంస్కృతిని నిరసిస్తూ చివరకు ఆంగ్ల స్త్రీలను వివాహమాడి ఎందరో ఆనాడు అష్టకష్టాలకు గురి అయ్యారు. మన సంస్కృతి చాల గొప్పదని ప్రబోధిస్తూ, ఆంగ్ల స స్కృతి వ్యామోహపరుల కళ్ళు తెరిపించడానికే వీరు 'సంసార నటన' నాటకం వ్రాశారు.

వీరి నాటకాలు పౌరాణికాలు, సాంఘికాలు అయినా సమకాలీన పరిస్థితుల్ని ప్రతిబింబింపజేయడం వీరికి అభిమాన పాత్రం. సింగరాజు మల్లపరాజు, బుద్ధిరాజు పాపరాజు గారికి అల్లుడు. వీరు నారాయణరావుకి పరిచయమున్నవారే. పిసినారి. నారాయణరావు 1921లో 'చింతామణి' నాటకాన్ని అయ్యంకి వెంకటరమణయ్య గారి 'ఆంధ్ర గ్రంథాలయ ప్రెస్'లో అచ్చు వేయించుకోవడానికీ, అందుకయ్యే ఖర్చు, పుస్తకాలు అమ్మిన తరువాత ఇచ్చుకోవడానికీ ఒప్పందం కుదుర్చు కొన్నారు. అయితే సింగరాజు మల్లపరాజు అయ్యంకి వేంకటరమణయ్యకు ఏవో చెప్పి ఈ ఏర్పాటు సాగకుండా చెడగొట్టారు. ముద్రణ ఆగిపోయింది. ఈ విష యంలో కోపించిన నారాయణరావు మల్లపరాజును దృష్టిలో ఉంచుకొనే 'వర విక్ర యము'లో సింగరాజు లింగరాజు పాత్రను సృష్టించారు.

ఆనాడు తాలూకా బోర్డులు ఉండేవి. వాటి 'ప్రెసిడెంట్'కి పాఠశాలలమీద అజమాయిషీ చేసే అధికారం ఉండేది. శ్రీ దక్షిణామూర్తి స్కూళ్ళ ఇన్‌స్పెక్టర్‌గా పని చేస్తున్న రోజులలో శ్రీ గంటి వేంకటరావు అనే అడ్వకేటు తాలూకాబోర్డు ప్రెసిడెంట్‌గా ఉండేవారు. వీరు ఉపాధ్యాయుల్ని వేధిస్తూ ఉండేవారు. 'పిడత' అనే ఊతపదాన్ని తిట్టుగా ప్రయోగిస్తుండేవారు. వీరిని దృష్టిలో ఉంచుకొని నారా యణరావు 'వరవిక్రయము'లో పెట్టిబుట్టల వెంగళప్ప' పాత్రను సృష్టించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీ బుద్ధిరాజు, రాజభూషణరావు వివాహ విషయంలో వీరభద్రరావుగారి బంధువులు ఆడపెళ్ళివారిని చాల ఇబ్బంది పెట్టారు. ఈ విషయం నారాయణరావుకి బాధ కలిగించింది. ఈ సన్నివేశాలు 'వరవిక్రయము'లో స్పష్టంగా వివరించారు.

పోలవరం జమీందారు రాజాకొచ్చెర్లకోట వేంకట కృష్ణారావుగారు స్వత హాగా చాల మంచివారు. ఆంధ్ర ఆంగ్లాలలో పండితులు కూడ. కానీ మద్యపానానికి దాసులై ఆస్తిని నాశనం చేసుకొన్నారు. వీరిని దృష్టిలో ఉంచుకొని నారాయణ రావు 'మధుసేవ'లో రఘునాథరావు పాత్రను సృష్టించారు.

విజయవాడ సత్యనారాయణపురం స్టేషన్ దగ్గర రామకోటి ఉత్సవాలు జరిగే స్థలానికి సమీపంలో 'హరనాథబాబా' గుడి వుంది. అక్కడ నందివాడ శేషమ్మ అనే ఓ భక్తురాలు ఉండేది. ఆమె భర్త జీవిత ప్రతిబింబమే 'మధు సేవ'లో రంగడి పాత్ర.

ఈ విధంగా తాను ప్రాతినిధ్యం వహిస్తున్న సమాజాన్ని సృజనాత్మక ప్రతిభతో కళాఖండాలుగా రూపకరచన చేశారు నారాయణరావు. రచనా ప్రవృత్తినే వృత్తిగా చేసుకొన్నవారిలో ఆధునిక తెలుగు సాహిత్యంలో నారాయణరావే ప్రథములని చెప్పాలి. వారి రచనలవల్ల లోకంలో వారుకోరిన ప్రతిస్పందన కలగడం కూడ వారికి గొప్ప తృప్తి కలిగించి వుంటుంది. ఎందరో యువకులు ఆ రోజుల్లో వరవిక్రయంవల్ల ప్రభావితులై తాము కట్నాలు తీసుకోము అని నారాయణరావుకు లేఖలు వ్రాశారు మద్యపాన వ్యసనపరులు కూడా వీరి రూపక ప్రదర్శనాలు తిలకించడం ద్వారా పరివర్తనకు లోనైనట్లు వీరి లేఖలనుబట్టి తెలుస్తున్నది.

---

1. పై విషయం శ్రీ పోతాప్రగడభాస్కరరామమూర్తి డి. ఎస్‌సి. గారు తెలియజేశారు. వీరు కాకినాడ వాస్తవ్యులు. నారాయణరావుకి వీరు శిష్యులు. వీరిని నేను కాకినాడలో 23-12-1984 న కలిశాను. వీరు ఇటీవల స్వర్గస్థులయ్యారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2
చిత్రాభ్యుదయం

1900 నాటికి తెలుగు ప్రేక్షకులకు తృలితంగా అనేక నాటక సమాజాలు తెలుగు నేలపై వెలసాయి. నాటక కర్తలకు, నటులకు విపరీతమైన ఆదరణ లభించింది. నాటక సమాజ సభ్యులకు కావలసిన రీతిలో కవులు నాటకాలు వ్రాయడం ప్రారంభించారు. అందువల్ల రూపక రచనలో నిర్దిష్టమైన మార్పులు కూడా జరిగాయి.

ఆనాటి నాటకాలు మూడు తరగతులుగా విభజించవచ్చు. 1. కల్పిత సాంఘిక రూపక రచన చేయడం 2. చారిత్రక కథలు యితి వృత్తాలుగా స్వీకరించడం. 3. జాతీయోద్యమాన్ని పురస్కరించుకొని వాటిని పౌరాణిక యితి వృత్తాలతో చొప్పించి రూపక రచన చేయడం. ఇటువంటి నూతన ప్రక్రియలకు ఈ కాలం నెలవైంది.

ఈ కాలంలో ఈ రకమైన నాటకాలు వ్రాసిన వారిలో ప్రముఖులు శ్రీకోలాచలం శ్రీనివాసరావు, శ్రీ ధర్మవరం, రామకృష్ణమాచార్యులు, శ్రీ పానుగంటి లక్ష్మీ నరసింహారావు మొదలైన వారున్నారు.

చారిత్రక ఇతి వృత్తాన్నే స్వీకరించి విమర్శనాత్మక దృష్టితో, లోపాలు వివక్షించి అనౌచిత్యాన్ని స్వప్రతిభతో ఔచిత్యవంతంగా తీర్చిదిద్ది, తన నాటకాలంటే ఓ ప్రత్యేకత వుంది అని ప్రేక్షకుల చేత నీరాజనాలందుకొని, కార్యకారణాత్మక సంబంధంతో రూపక రచన చేసిన ఈ శతాబ్దపు కవి పుంగవులలో మహాకవి శ్రీ కాళ్ళకూరి నారాయణరావు ఒకరు. వీరి 'చిత్రాభ్యుదయం' అనే చారిత్రక నాటకం పరిశీలిస్తే వీరి మహాప్రతిభ విదితం కాగలదు.

'చిత్రాభ్యుదయం' వీరి తొలి రచన. రచనా కాలం 1908. దీనికంటే ముందు వీరు కొన్ని నాటకాలు వ్రాశారు గానీ, అవి ముద్రణ భాగ్యానికి నోచుకోక కాల గర్భంలో కలిసిపోయాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటక రచనకు దారి తీసిన పరిస్థితులేమిటో ముందు అధ్యాయంలో ప్రస్తావితమైనాయి. ఈ నాటకం నాందీ ప్రస్తావనలకు ముందు నారాయణరావు సుదీర్ఘమైన పీఠిక వెలయించారు. దీనిని మొదటగా గ్రేట్ యిండియన్ థియేటర్, ఏలూరు వారు ప్రదర్శించారు.[1] అనంతరం శ్రీ కాసరాబాదా సీతాపతిరావుగారి తోడ్పాటువల్ల భారతీ సంఘంవారు ఒకటి రెండు మార్లు ప్రదర్శించారు. అప్పటికి యింకా ముద్రితం కాలేదు. ఇదే యితివృత్తంతో చాలమంది నాసిగా వ్రాసి వుంటే సహించలేక నారాయణరావు దీనిని ముద్రింపించారు.

'చిత్రాభ్యుదయం' అంటే చిత్రయొక్క అభ్యుదయం. చిత్రాంగీ సారంగధరుల చరిత్ర అని వేరుగా చెప్పనక్కర్లేదు. ఈ యితివృత్తం ఆధారంగా మన సాహిత్యంలో దాదాపుగా ఇరవై నాటకాలు పైగా వచ్చాయి. అందరూ 'సారంగధర' అని గానీ లేదా 'సంగీత', 'విషాద' అనే విశేషణాలు చేర్చిగానీ నామకరణం చేశారు. కానీ నారాయణరావు అందరి త్రోవను తొక్కక యితి వృత్తంలో, పాత్ర చిత్రణలో, స్వతంత్ర ఫణితిలో రస పుష్టితో ఈ రూపకాన్ని రూపొందించారు. అప్పటికే 'సారంగధర' అనే పేరుతో చాలామంది కవులు నాటకాలు వ్రాశారు. అన్నిటిలో ఒకటి అని పాఠకులు, ప్రేక్షకులు పరిశీలించరు అని, పేరు విలక్షణంగా ఉండాలని వీరు తమ నాటకానికి 'చిత్రాభ్యుదయం' అని నామకరణం చేశారు.

సారంగధర నాటకాలు అయిదారు చూశాననీ, ఆ నాటకాలు అశ్లీలంగా ఉండి, కులకాంతలు చూడలేరేమోనన్న సంశయం వచ్చిందనీ, అంచేతనే సభ్యతను పరిపోషిస్తూ వ్రాయాలనే తలంపు తనకు కలిగిందనీ నారాయణరావు పీఠికలో చెప్పారు.

---

1. ఈ సమాజ స్థాపకులు శ్రీ బుద్ధిరాజు జగన్నాథరావుగారు శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారి జ్ఞాతి, శ్రీ బ్రహ్మానందంగారు సారంగధరుని వేషం వేశారు. ఆ నాటి సుప్రసిద్ధ నటులు శ్రీ ముంజులూరి కృష్ణారావుగారు దర్శకత్వం వహించారు. నాతో ఈ విషయం శ్రీ రాజభూషణరావుగారు చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంధ్రదేశంలో సారంగధర చరిత్ర పండితుని మొదలు పామరుని వరకు విదితమే. భారత, రామాయణ కథల్లాగా ఈ కథకు కూడా జన సామాన్యంలో అంత ప్రాధాన్యం వచ్చింది. కారణం ఈ ఇతి వృత్తంతో పద్య కావ్యాలు, గద్య కావ్యాలు, నాటకాలు, యక్షగానాలు, ద్విపదలు విస్తృతంగా రావడమే.

వివేచనా దృష్టితో చూస్తే భారత రామాయణాలతో ఈ కథను పోల్చ కూడదు. ఇది చిత్రాంగి అవినీతిని, రాజరాజు కాముకత్వాన్ని స్పష్టంగా చూపు తుంది. నారాయణరావు ఈ నాటకాన్ని ఎలా తీర్చిదిద్దారో తెలుసుకొనే ముందు ఈ కథ పుట్టుపూర్వోత్తరాలు తెలుసుకొని, ఆయా కవులు ఈ కథను ఎలా అభివర్ణించారో, ఎలా చిలవలు పలవలు కూర్చారో పరిశీలించాలి. కాముక యితి వృత్తాలతో నిండిన కథలు ఎన్నో మన సాహిత్యంలో చోటు చేసుకొన్నాయి. ఉదా :- తారాశశాంకుల కథ. దీనికి పురాణ ఆధారాలున్నాయి. కానీ చిత్రాంగి కథ చాల విచిత్రమైంది. చారిత్రక ఆధారాలు లేకపోయినా కొన్ని కావ్యాల్లో కన్పిస్తుంది. ఈ కథ ఏయే గ్రంథాల్లో చోటు చేసుకుందో, దీనిని ఎంతమంది కవులు ఏయే సాహిత్య ప్రక్రియల్లో రచించారో తెలుసుకోవడం సముచితం.[1]

ఎంతో మంది సాహితీ పరులు ఈ యితి వృత్తాన్ని స్వీకరించి వివిధ సాహిత్య ప్రక్రియల్లో రచించి ప్రచారం కలిగించారు.

సారంగధరుడి కథను ఇతి వృత్తంగా స్వీకరించి కావ్యరచన చేసిన వారిలో ఇప్పటికి లభించిన సమాచారాన్నిబట్టి గౌరన ప్రథములు. ఈయన నవ నాథ చరిత్రలో చౌరంగి అనే సిద్ధుడి కథగా యీ ఇతివృత్తం రూపుదిద్దుకొంది. గౌరన యీ కథ మాళవదేశంలో జరిగినట్లు చెప్పాడు. చేమకూరి వేంకట కవి ఆ రంగస్థలాన్ని మార్పు చేశాడు. గౌరన 15 వ శతాబ్దికి చెందినవాడు కాబట్టి అప్పటికే ఈ కథ ఆంధ్రదేశానికి కూడా పరిచితమైందేమోనని ఊహించవచ్చు. తరువాత దోనేరు కోనేరునాథుడు బాల భాగవతంలో ఈ కథను ప్రసక్తంచేశాడు. కోనేరు నాథుడు 16 వ శతాబ్దికి చెందిన వాడు. తరవాత శతాబ్దంలో చేమకూర వెంకటకవి ప్రసిద్ధ కావ్యం విజయ విలాసంతోపాటు సారంగధర చరిత్ర కూడా రచించాడు. విజయ విలాసానికి వచ్చిన ఖ్యాతి సారంగధర చరిత్రకురాలేదు.

---

1. చూ. అనుబంధం 1

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



మహాకవి, విఖ్యాత నాటకకర్త, విశ్రుతప్రతిభామూర్తి

శ్రీ కాళ్ళకూరి నారాయణరావు

(లోకాలోకన దక్షమైన ఆలోచనలోచనాలతో పడక కుర్చీలో ఠీవిగా విశ్రాంతిగా
బహుశా ఈ చిత్రం వారి చరమ జీవితానికి చెందినది కావచ్చు.)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సారంగధరుని యితివృత్తంగానీ, రాజరాజు కాలనిర్ణయంగానీ, ఈ కథను ఆంధ్రదేశానికి ముడిపెట్టిన ఏ కవికూడా నిర్దుష్టంగా చెప్పలేకపోయారు. గౌతన, వేంకటకవుల కావ్యాలు చూసి వీరు యథేచ్ఛగా రచనలు సాగించారు. కాని చారిత్రక యాథార్థ్యం ఇందుకు అనుకూలించదు.

వేంగీరాజుల రాజ్యపాలన గురించి ఎంతో చరిత్ర సమాచారం ఉంటే బాణాల శంభుదాసు, సిద్ధనగౌడులు రాజరాజ నరేంద్రుడు జనమేజయుని కుమారుడనీ, హస్తినాపురవాసి అనీ చెప్పడం చారిత్రక దృష్టి ఏమాత్రమూ లేకపోవడమే.

రాజరాజ - సారంగధరుడు

సారంగధరుడు రాజరాజ నరేంద్రుడి కుమారుడిగా చేమకూరివారి తరువాత తక్కిన కవులంతా పేర్కొన్నారు. రాజరాజ నరేంద్రుని తండ్రి విమలాదిత్యుడి మామ రాజరాజచోళుడు. అంచేత విమలాదిత్యుడు తన భార్య కుందవైదేవికి జన్మించిన పుత్రుడికి రాజరాజు పేరు పెట్టుకొన్నారు. రాజరాజ నరేంద్రుని మేనమామ రాజేంద్రచోళుడు. మామగారి ఎడల గౌరవంకొద్దీ రాజరాజ నరేంద్రుడు తన కుమారునికి రాజేంద్రచోళుడు అని నామకరణం చేశాడు. రాజేంద్రచోళుడు విక్రమచోళుని కుమార్తె 'మధురాంతకదేవి'ని వివాహమాడి మామపట్ల గౌరవంకొద్దీ తన కుమారుడికి విక్రమచోళుడని పేరు పెట్టుకొన్నాడు. విమలాదిత్యుడి కాలం నుంచి చాళుక్యులకు చోళులకు వైవాహిక సంబంధాలు ప్రచురంగా ఉన్నాయి. ఈ విధంగా మామల గౌరవార్థం చాళుక్యులు చోళులపేర్లు పెట్టుకోవడం పరిపాటి అయింది. అంచేత రాజరాజ నరేంద్రుని కుమారుడు రాజేంద్రచోళుడని తెలుస్తుంది గాని సారంగధరుడని ఎక్కడా చారిత్రక ఆధారాలు లేవు.

సారంగధరుడే రాజరాజ నరేంద్రుని కుమారుడైతే తండ్రిచేత కాళ్ళు నరుకబడి మీననాథుని అనుగ్రహంవల్ల స్వస్థత పొంది సిద్ధులలోనే కలసిపోయాడు కదా! అంచేత రాజరాజుకి వారసులు లేరనే చెప్పాలి. ఇది చరిత్రకు బాధాకరం.

లోకంలో తమ పిల్లలకు తల్లిదండ్రుల పేర్లు గౌరవచిహ్నంగా పెట్టుకోవడం పరిపాటి. 'సారంగధరుడు' అనే పేరు రాజరాజ నరేంద్రుని వంశంలో ఆయనకు ముందు తరాల్లోగానీ తరువాతగానీ లేదు. అంచేత సారంగధరుడు రాజరాజుకి కేవలం కల్పనామాత్ర పుత్రుడే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజరాజు - రత్నాంగి - చిత్రాంగి

చారిత్రక ఆధారాలు బట్టి రాజరాజుకి రత్నాంగి, చిత్రాంగి అనే భార్యలు లేరని వెల్లడి అవుతుంది. లోకంలో ఈ పేర్లు ఎక్కడా ఉన్నట్లు చరిత్ర చెప్పడం లేదు. సారంగధరుడి ఇతివృత్తాన్ని స్వీకరించి వివిధ ప్రక్రియలలో రచనలు చేసిన వారంతా రత్నాంగి, చిత్రాంగి అభిజనంగూర్చి, కులశీలరూపరేఖా విలా సాలుగూర్చి తమ తమ తోచిన విధంగా వ్రాశారు. కొందరు చిత్రాంగిని భోగ కాంతగా వర్ణించగా కొందరు రాజకుమార్తెగానే భావించారు. కావ్యవస్తుగత ఔచిత్యానౌచిత్య దృష్టితో కథలో తమ అభిరుచిని చొప్పించారీ రచయితలు. చేమకూర వేంకటకవి చిత్రాంగిని భోగకుటిల శిరోజాతిలకమని వర్ణించడం ఔచితీ పరిపోషకం. ధ్వనిమహితం. బాణాల శంభుదాసుడు చిత్రాంగిని రాకుమార్తెగానే వర్ణించాడు. ఈ మార్పును నారాయణరావుగారు చిత్రాభ్యుదయం పీఠికలో విమ ర్శించారు. బాణాల శంభుదాసుడు, కోనేరు నాథుడు, తిమ్మకవి చిత్రాంగిని సత్కులీనగా చిత్రించడంవల్ల రసాభాసానికి తోవచూపారు.

ఇంతేకాక గౌరన, వెంకనలు సారంగధరుడికి అప్పటికే వివాహమైందని వర్ణించగా, తక్కిన కవులు అంటే బాణాలకవి, కోనేరునాథుడు, తిమ్మకవులు అతణ్ణి అవివాహితుడిగానే చిత్రించారు. గౌరన తన కావ్యంలో సారంగధరుడి భార్యపేరు మంగళాంగి అని చెప్పగా చేమకూర వేంకటకవి మంజువాణిగా మార్చాడు. కాని ఇద్దరి కథల్లోనూ ఆమె ఘూర్జర రాజతనయ. ఒక విధంగా చూస్తే సారంగధరుడు అప్పటికే వివాహితుడని చెప్పటం ఔచితీపరిపోషకం. తద్విరుద్ధం విరుద్ధరస ప్రకర్షకు దోహదం.

కాని నారాయణరావుగారి గొప్పతనం ఏమంటే సారంగధరుణ్ణి అవివాహి తుణ్ణిగానే చిత్రించినా కథను కమనీయకల్పనా శిల్పరమణీయకంగా నిర్వహించ డమేకాక ఔచితీమంతం చేయడం.

సారంగధరుని కథ - స్థలనిర్దేశం

ఆంధ్రాభిమానంవల్ల చేమకూరి వేంకటకవి మాంధాతపురాన్ని రాజ మహేంద్రవరంగా మార్చాడు. అనంతరం అందరు కవులు ఈ కథ ఆంధ్రదేశంలో జరిగినట్లు చెప్పడంచేత చివికిచివికి గాలి వానైనట్లు తెలుగుదేశంలోని కొన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రాంతాల్లో ఈ కథ జరిగినట్లు (రాజమహేంద్రవరమే కాకుండా) అనేక ఐతిహ్యాలు వ్యాపించాయి. ఏ ఏ ప్రాంతాలలో ఎలాంటి వదంతులున్నాయో క్రింద పొందు పరచబడ్డాయి.

1. గుంటూరు జిల్లా పల్నాడు తాలూకాలో కృష్ణానది ఒడ్డున సారంగునిపల్లె అనే చిన్న గ్రామం ఉంది. దానికి సమీపంలో 'సారంగధరగుట్ట' అనే తిప్ప ఒకటి ఉంది. ఆ తిప్ప మీదనే సారంగధరుడి కాళ్ళు చేతులు ఖండింపబడినవని ఆ ప్రాంతంలో ఐతిహ్యం వుంది.

2. నెల్లూరు జిల్లా కోవూరు తాలూకాలో చిత్రాంగికోట, రత్నాంగికోట ఉన్నాయి. ఎంచేతనోకాని అక్కడ సారంగధరుడి కథ ఆ కోటలకు ముడి పెట్టబడలేదు.

3. రత్నాంగి, చిత్రాంగి మేడలు కన్నడదేశంలో హంపీ సమీపంలో 'కంపిలి' నగర ప్రాంతంలో ఉన్నాయి.

4. రాజమహేంద్రవరం దగ్గర్లో ఉన్న 'కాతేరు' మెట్టను సారంగధరమెట్ట అంటారు. జిల్లా జడ్జీగారు నివాసం ఉండే గోదావరీ తీరంలోని మేడ చిత్రాంగిమేడగా జనశ్రుతి.

5. ప్రస్తుతం రాజమండ్రిలో సారంగధరుడి దేవాలయం ఉంది. సారంగధరునికి శిక్ష అమలు జరిపినప్పుడు ఆయన ఇక్కడ వున్న జ్యోతిర్లింగాన్ని కౌగలించుకున్నాడని స్థలపురాణం చెప్తుంది. రాత్రి సమయంలో శివ పంచాక్షరి జపించడంవల్ల సారంగధరుడికి మళ్ళ కాళ్ళు చేతులు వచ్చాయని ప్రతీతి.[1]

ఇలాంటి అభూతకల్పనలన్నింటినీ పూర్వపక్షం చేస్తూ నారాయణరావు తమ 'చిత్రాభ్యుదయము'నకు ముందున్న విపులమైన పీఠికలో వివరించారు. నారాయణరావు చరిత్ర విషయంలో గొప్ప సమర్థులని వాడుక. వీరు పూర్వ కవులు పరిగ్రహించిన కథ, కథనంలో కొన్ని దోషాలు ఎత్తిచూపి, ఇతివృత్తాన్ని ఔచిత్యవంతంగా చక్కదిద్ది ఈ నాటకం వ్రాశారు. శంభుదాసు, వేంకటకవుల

1. ఈ ఉదంతాలు చేమకూరి వేంకటకవి 'సారంగధర' చరిత్రానికి పీఠిక వ్రాసిన శ్రీ దీపాల పిచ్చయ్యశాస్త్రిగారు ఉట్టంకించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కావ్యాల్ని పరిశీలించిన నారాయణరావు ఆ ఇద్దరు చేసిన దోషాలను తమ పీఠికలో పేర్కొన్నారు.

చేమకూర వేంకటకవి ఈ సారంగధరేతివృత్తంలో ఆ కాలానికి తగిన అభిరుచి నిర్దేశం చేశాడు. కాని ఔచిత్యాన్ని పాటించలేదు. అనౌచిత్యాన్ని పరిహరించలేదు. గౌరనను మించాలని గోరంతలు కొండంతలు చేశాడు కొన్నిఘట్టాలు.

చేమకూరవారి రత్నాంగీ చిత్రాంగుల వాదులాటలు అతిసామాన్యంగా ఉన్నాయేకానిఅంతఃపుర స్త్రీల సంవాదంలాలేవు.[1] ఈఘట్టాన్ని గౌరన చెప్పలేదు.

గౌరనను అధిగమించి వేంకటకవి చేసిన మార్పులు ఇవి :-

1. పుత్రసంతానం కోసం శివార్చన.
2. చిత్రాంగి సారంగధరుల చమత్కార సంవాదం.
3. రాజరాజు విరాళి.

ఇవన్నీ ప్రబంధ కావ్యాలకు వరవడి మాత్రమే.

ఈ కథను వ్రాసిన కవులందరూ సారంగధరుడి కాళ్ళుచేతులు నరకమని రాజరాజు అజ్ఞాపించినట్లు చెప్పారు. ఇది ఎంతో శోచనీయం. దశరూపకాది గ్రంథాల్లో సైతం కథలో ధర్మవిరుద్ధమైన విషయాలు ఉంటే వాటిని కవులు మార్పు చేయవచ్చునని అలంకారికులు చెప్పినా త్రోసిరాజని సారంగధరుడి కాళ్ళు చేతులు నరికించినట్లు ఈ కవులు చెప్పారు. కాళిదాసు అంతటి విశ్వవిఖ్యాతకవిభారత కథలోని దుష్యంతుని పాత్రచిత్రణ అనౌచిత్యంగా ఉందని దూర్వాస శాపకల్పనా దుల్ని సృష్టించి అభిజ్ఞానశాకుంతలాన్ని జగద్విఖ్యాతం కావించాడు. కాగా ఈ కవులు సారంగధరుని శిక్షను తొలగించలేకపోయారు. పరమేశ్వర వరప్రసాది, ధర్మనిరతుడు అయిన సారంగధరునికి రాజరాజు శిక్ష విధించాడంటే అది ఆయన హృదయకాఠిన్యానికి, అమానుషత్వానికి నిదర్శనం. ఈ కథను రచించిన కవులు నన్నయ భారతం అవతారికలో ప్రస్తావించిన రాజరాజు లోకోత్తరగుణాల్ని విస్మరించారనే చెప్పాలి.

---

1. ఈ విషయాన్ని ఆరుద్ర కూడ యిలాగే ఉట్టంకించారు. చూ. సమగ్రాంధ్ర సాహిత్యం. 'దక్షిణాంధ్రయుగం' పుటలు - (117)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నన్నయచేత కీర్తితుడైన రాజరాజుకు సారంగధర కథతో సంబంధం లేకపోయినా కవులు ఈయనకే అంటగట్టి ఒక మహోన్నతుని కీర్తిప్రతిష్ఠల్ని దెబ్బ తీశారు. కథాసంవిధానంలో కొంత మార్పుచేసి రాజరాజును అప్రతిష్ఠపాలు చేయకుండా కవులు ప్రయత్నించి ఉంటే చాల బాగుండేది.

మత్స్యనాథుడు

7869

వేంకటకవి సారంగధరుణ్ణి అనుగ్రహించిన సిద్ధుడు మత్స్యేంద్రనాథుడని పేర్కొన్నాడు. గౌరన మాత్రం ఆ సిద్ధుడు మీననాథుడని పేర్కొంటూ అతనినే మత్స్యనాథుడని కూడ వ్యవహరించాడు. మీన, మత్స్య శబ్దాలకు అర్థం ఒక్కటే అయినా మీననాథుడు, మత్స్యనాథుడు వేర్వేరు వ్యక్తులని తెలుస్తుంది.

"శ్రీ ఆదినాథ మత్స్యేంద్ర శాబరానంద భైరవాః
చౌరంగీ మీన గోరక్ష విరూపాక్ష బిలేశయాః"

(హఠప్రయోగదీపిక)

నాథులలో మత్స్యేంద్రనాథుడే శివతనూభవుడు. అతడే యోగసిద్ధి కలవాడు. అతని కుమారుడే మీననాథుడు అని ఒచ్చు రామన్నగుప్త 'నవనాథభక్తుల చరిత్ర'లో 129 పుటలో వివరించారు. మీననాథుడు మత్స్యేంద్రనాథునికి మరుడీ నగరపు రాణి అయిన 'మైనాకిని'వల్ల జన్మించాడు. హఠయోగప్రదీపికాకర్త శ్రీ స్వాత్మారామయోగీంద్రుడు మత్స్యేంద్రనాథుని ఈ విధంగా స్మరించాడు.

'హఠవిద్యాం హి మత్స్యేంద్రగోరక్షాద్యా విజానతే
స్వాత్మారామోఽథవా యోగీ జానీతే తత్ప్రసాదతః'

ఈ మత్స్యేంద్రనాథుని గురించి 'హరవిలాసము'లో శ్రీనాథుడు యిలా వర్ణించాడు.

"ఏదేవిఁగొల్చి మత్స్యేంద్రనాథాదులు
యోగసంసిద్ధికి నొడయులైరి"

సారంగధరుని అనుగ్రహించిన సిద్ధుడు మత్స్యేంద్రనాథుడనే హఠయోగప్రదీపిక వ్యాఖ్యానాలు రచించినవారు పేర్కొన్నారు. ఇదంతా ఆకళించుకొని వేంకటకవి తన ప్రబంధంలో మత్స్యేంద్రనాథుని మాత్రమే పేర్కొన్నాడు. కానీ చాల మంది కవులు మీననాథునిగా వ్యక్తీకరించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చౌరంగి వృత్తాంతం

మత్స్యేంద్రనాథుడు సారంగధరుడికి 'చౌరంగి' అని పేరు పెట్టారు. 'చౌరంగ్' అనే పదం హిందూస్థానీ పదం. అంటే నాలుగు నరుకులు అని అర్థం. కాళ్ళు, చేతులు మొత్తం నాలుగు నరుకబడినవాడనే అర్థంలో మత్స్యేంద్రుడు సారంగధరునికి ఈ పేరుపెట్టి వుండవచ్చు. జంతువు నాలుగు పాదాలు ఒక్క వేటుతో తెగవేయడం మృగయా కౌశలంలో ఓ ప్రత్యేకత. క్రీవన్స్ రాయల్ నిఘంటువులో ఇలా చెప్పబడింది.

చౌరంగ్ :- "ఏక్‌కసరత్ జిస్మే జాన్వర్‌కీ చారో
పైర్ ఏక్ హాత్‌మే ఉడాతేహై"

నారాయణరావు మాత్రం సారంగధరుడికి చౌరంగి అని పేరు పెట్టలేదు. గౌరన, వేంకటకవి, శంభుదాసుల కథలలోని అనౌచిత్యాలు పరిహరించి ఏ పాత్రనూ అనౌచిత్యానికి పాలుచేయక ఉచితజ్ఞతను ప్రదర్శిస్తూ, స్వకీయ ప్రతిభా వ్యుత్పత్తులతో రమణీయంగా 'చిత్రాభ్యుదయము'ను రచించారు. వీరి కావ్య విశేషాలు తెలుసుకొనేముందు కథాప్రణాళిక ఎలా వుందో తెలుసుకోవాలి.

చిత్రాభ్యుదయం - కథాసంగ్రహం

రాజరాజ నరేంద్రుడు, సారంగధరుడు, సుబుద్ధి, హరిశర్మలు కొలువు కూటంలో ఉన్నారు. విశారదుడు అనే చిత్రకారుడు చిత్రపటాలను రాజుకి చూపిస్తుంటాడు. ఈ సమయంలో పెద్ద మంత్రి గుణదేవుడు తీర్థయాత్రలకు వెళ్ళి ఉంటాడు. గుణదేవుని కుమారుడే సుబుద్ధి. చిత్రపటాలు చూచి మెచ్చుకొంటున్న రాజు గుణదేవుడు కూడా ఉంటే ఈ సమయంలో ఆనందించేవాడని అంటారు. అంతేకాకుండా గుణదేవుని స్థానాన్ని సుబుద్ధికే రాజరాజు ఇస్తాడు. ఇది రెండవ మంత్రి అయిన హరిశర్మకు అసూయాజనకమైంది. ఆమె ఎవరైనదీ చెప్పకుండా రాజుకి చిత్రాంగి చిత్రపటాన్ని చూపింటాడు. ఆమె అందానికి రాజు, సారంగధరులు ముగ్ధులవుతారు. అవివాహితుడైన సారంగధరుడు ఆ చిత్రపటంలోని చిత్రాంగిపై మరులుగొంటాడు.

అంతలోనే దాక్షిణాత్యులమీదికి దాడి వెడలిన రాజరాజుదండనాయకుడు విజయసేనుడు కళ్యాణపురం దగ్గర త్రిభువనమల్లునితో యుద్ధం చేసినట్లూ,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన క్షతగాత్రుడైనట్లూను, దక్షుడైన సేనానాయకుని పంపవలసిందిగానూ రాజరాజుకి వర్తమానం వచ్చింది. సుబుద్ధి వెళతానంటాడు. ఆతనికి తోడు సారంగధరుడు వెళ్ళడానికి రాజు అనుమతించాడు. ఈ విధంగా సారంగధరుడు ఆ చిత్రపటంలోని సుందరి ఎవరో తెలుసుకోకుండానే వెళ్ళడం జరిగింది.

తరువాత ఆ చిత్రపటంలో సుందరి కళింగ రాకుమార్తె చిత్రాంగి అని విశారదుడు రాజరాజుకి నివేదించాడు. రాజు ఆమె అందచందాలను మెచ్చుకొంటాడు. రాజరాజు మెచ్చుకోలును ఆసరాగా తీసుకొని ఆమెను వివాహమాడమనీ, ఆ సుందరిని పది దినాలలో తమ పాదాలముందు పడవేస్తాననీ హరిశర్మ ప్రగల్భాలు పలుకుతాడు. పెళ్ళీడుకొచ్చిన కొడుకుండగా తనకు మళ్ళీ వివాహం ఆమోదయోగ్యం కాదు, ఎలాగూ కళింగేశ్వరుడు ఇవ్వడు; పెండ్లికి సంబంధించి కళింగేశ్వరుడే హరిశర్మకు తగిన గుణపాఠం చెప్పగలడు అని భావించిన రాజరాజు ఆంతర్యంలో వివాహంపట్ల ఇష్టం లేకపోయినా హరిశర్మకు భంగపాటు కల్గించాలనే తలంపుతో సరేనంటాడు. హరిశర్మ ప్రయత్నోన్ముఖుడయ్యాడు.

అది రాజమహేంద్రవర పట్టణం. రాజరాజు వివాహాన్ని పురస్కరించుకొని పట్టణం మనోహరంగా అలంకరింపబడి వుంటుంది. పెళ్ళికుమార్తె కళింగ నుండి బయలుదేరి మూడు రోజులైంది. శుభముహూర్తం అందుబాటులో లేనందున కళింగ రాజనందన పరివారం ఊరి వెలుపల ఉద్యానవనంలోని చతుశ్శాలలో విడిది చేశారు. చిత్రాంగి కళింగదేశం విడిచి రాజమహేంద్రవరం వచ్చే లోపల ఓ విషాద సంఘటన జరిగింది. కళింగనగరంలోనే ఆమెకు ఖడ్గ వివాహం జరిగింది. కళింగ నుండి బయలుదేరి పెండ్లి పరివారం రత్నగిరి చేరింది. సాయంత్రం అక్కడనుండి బయలుదేరేప్పుడు జయపురాధీశుడైన విజయభూపతి పెళ్ళివారిని ముట్టడించడానికి సైన్యం పంపుతున్నట్లు వార్త తెలిసింది. దీనికి కారణం లేకపోలేదు. చిత్రాంగి నిమ్మని జయపురాధీశుడు ఇంతకుముందు కళింగేశ్వరుని అడిగాడు. చిత్రాంగి యిష్టపడలేదు. కోపించిన విజయభూపతి బలవంతంగా చిత్రాంగిని చేపట్టదలచి సైన్యాన్ని పంపాడు.

ఇదంతా హరిశర్మ పసికట్టి ఒక చెలికత్తెను, వామనుడనే భటుణ్ణి చిత్రాంగికి తోడుగా యిచ్చి దగ్గర్లో ఓ కొండచరియలో దాచి ఉంచాడు. చిత్రాంగి పల్లకిలో ఓ దాసీకి రాకుమార్తె వేషం వేయించి కూర్చోబెట్టి ఆమెను రక్షిస్తున్నట్లు నటిం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాడు. విజయభూపతి సేనలకు హరిశర్మ తదితరులు పట్టుబడ్డారు. వామనుడు మాత్రం చిత్రాంగిని రాజమహేంద్రవరం తీసుకువచ్చాడు.

చిత్రాంగి రాక రాజరాజును సంగ్దంలో పడవేసింది. ఇలా జరుగుతుందని ఆయన కలలోకూడ భావించలేదు. తనతో వివాహానికి కళింగేశ్వరుడు ఎలా ఒప్పుకున్నాడనేది రాజుకి సంశయం, లోకనింద వస్తుందని ఆయన చింతిస్తున్నాడు. విజయభూపతిని జయించడానికి, హరిశర్మను విడిపించడానికి రాజరాజు ఆలోచిస్తున్నాడు.

ఇక్కడ చిత్రాంగి ఉద్యానవనంలో చెలకత్తెలతోసహా విహరిస్తుంది. ఇదే సమయంలో సారంగధరుడు ఉద్యానవనంలో ప్రవేశించాడు. హరిశర్మ మోసం తెలియక సారంగధరుడే తన భర్త అనుకొని చిత్రాంగి, చెలికత్తె లలితాంగి యిద్దరూ పూవుటీరంలో దాక్కుంటారు. రాజరాజు రెండవ వివాహానికి ఒప్పుకున్న సమయంలోకూడ సారంగధరుడు లేడు. ఆయన వివాహం చిత్రాంగితోనని కూడ తెలియదు.

మన్మథ బాధతో సారంగధరుడు వివశీకృతుడౌతుంటాడు. యువరాజు ఉద్యానవనంలో చంద్రకాంత శిలాతలంపై కూర్చుని చిత్రాంగికై విరహం అనుభవిస్తుంటాడు. తన విరహానికి కారణం వేడుక చెలికాడైన వైశ్వానరునికి చెబుతాడు. పొదరింటిలో ఉన్న చిత్రాంగీ లలితాంగులు అది వింటారు. ఆమె పేరు తెలియకపోవడం వల్ల వైశ్వానరునికి తెలియజేయడానికి చిత్రాంగిరూపాన్ని చిత్రపటం మీద గీస్తుంటాడు.

ఈ సమయంలో రణభేరి మ్రోగింది. వామనుడు పరుగెత్తుకుంటూ సారంగధరుడుండే చోటుకి రావడం చూసి చిత్రపటాన్ని ఆయన లతాగృహంలో దాచాడు. విజయభూపతిపై దండెత్తడానికి బయలుదేరగా రాజరాజును సుబుద్ధి వారిస్తున్నట్లు సారంగధరునికి తెలియజేశాడు వామనుడు. పటాన్ని మరచిపోయి సారంగధరుడు, వైశ్వానరుడు ఇద్దరూ వెళ్ళిపోయారు. లలితాంగి వారు వెళ్ళిన తరువాత ఆ పటాన్ని తెచ్చి చిత్రాంగికి చూపించింది. ఆ చిత్రం చిత్రాంగిదే కావడంవల్ల వాళ్ళు సంతోషించారు. యువరాజుకి తన పేరు తెలియకపోవడంతో చిత్రాంగి అనుమానించింది. ఇంతలో పుష్పాంగి వచ్చింది. ఈమె రాజరాజు పరిచారిక. చిత్రాంగిని వివాహమాడింది రాజరాజేనని పుష్పాంగివారికి స్పష్టంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెప్పింది. రాజు మోసం చేశాడనీ అందుకే యువరాజుకి తన పేరు తెలియదనీ చిత్రాంగి భావించింది.

లలితాంగి రాజు చేసిన మోసానికి ప్రతీకారం తీర్చుకోవాలని నిశ్చయించుకొంది. లలితాంగి పురుష వేషం ధరించింది. అంతలోనే లలితాంగి మిత్రురాలు శుభాంగి వచ్చింది. ఈమె గొప్ప విపత్తునుంచి బయటపడి వచ్చింది. రాజరాజు సైన్యానికీ విజయ భూపతి సైన్యానికీ యుద్ధం జరిగింది. అప్పుడు ఈమె పురుష వేషం ధరించి సైన్యంలో కలిసిపోయింది. యుద్ధంలో కాలికి గాయం తగులగా మూర్ఛపోయింది. చనిపోయిందని శత్రు వీరులు ఈమెను విడిచి వెళ్ళారు. ఈ విధంగా శుభాంగి తప్పించుకొని ఎట్టకేలకు చిత్రాంగి దగ్గరకు చేరింది.[1]

చిత్రాంగిని ఆనాడు రాజరాజు చూడడానికి రాగా లలితాంగి వారించింది. చిత్రాంగి కన్యాగౌరీవ్రతం చేస్తుందనీ, ఒక నెల అనంతరం పాణిగ్రహణం, పురుష దర్శనం జరగాలనీ, ఈలోపల వీలులేదనీ మభ్యపెట్టి రాజును వారించింది. సారంగధరుణ్ణి చిత్రాంగి నివాసానికి రప్పించి నిజానిజాలు తెలియజేయాలని లలితాంగి సంకల్పించింది.

లలితాంగి పురుష వేషం ధరించి దూర దేశపు మంత్రి కుమారుడననీ, పేరు సాకల్యుడనీ సారంగధరునితో ప్రగాఢ స్నేహబంధం ఏర్పరచుకుంది.

ఓరోజు సాకల్యుడు సారంగధరుడు ఉద్యానవనంలో విహరిస్తున్నారు. సాకల్యుడు పుష్పగుచ్ఛాన్ని త్రుంచడానికి చెట్టు ఎక్కి, పాము కరచినట్లు అభినయించి పడిపోయాడు. చిత్రాంగి సౌధంలో యోగిని ఉందనీ, ఆమెకు మంత్ర తంత్రాలు తెలుసుననీ, విషవిముక్తికి ఔషధం యిస్తుందనీ సారంగధరుడికి మరీ చెప్పి సాకల్యుడు మూర్ఛపోయాడు. యువరాజు యోగిని కోసం బయలుదేరాడు. లలితాంగి వేషం మార్చుకొని దగ్గర దారి పట్టి అంతఃపురంలో ప్రవేశించి, శుభాంగిని యోగిని వేషానికి ఒప్పించి తామాడబోయే నాటకానికి నాంది పలికింది.

చిత్రాంగి మేడను సమీపించిన సారంగధరునితో లలితాంగి ఇప్పుడు స్త్రీ వేషంలో క్రొత్తగా పరిచయం చేసుకుంది. అయనను లోపలికి తీసుకొని వచ్చి

1. స్త్రీలు పురుష వేషాలు ధరించి సాహసకార్యాలు చేయడం మొదలైన కల్పనలు విమలాదేవి, రాయచూరు యుద్ధము మొదలైన విజ్ఞానచంద్రికా గ్రంథ మాల చారిత్రక నవలల్లో కన్పిస్తున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆసనంపై కూర్చుండబెట్టి, ఎదురుగా తెరవేసి, దానివెనుక చిత్రాంగి కూర్చునే ఏర్పాటు చేసింది లలితాంగి. అంతలోనే యోగిని వచ్చి సాకల్యుడు స్వస్థత చెందాడని, ఈ విషయం తెలియజేయడానికి సేవకుడు ద్వారం దగ్గిర నిల్చున్నాడనీ సారంగధరుడికి చెప్పింది.

అనంతరం లలితాంగి సారంగధరుణ్ణి మాటల్లోకి దింపింది. ఒకానొక సుందరి ఆయనను వరించిందనీ, మనోవ్యాధిచే కృశిస్తూ ప్రాణత్యాగం చేయడానికి సిద్ధమౌతున్నదనీ, ఆమె ప్రాణాలు కాపాడమనీ నర్మగర్భంగా సారంగధరుడితో లలితాంగి చెప్పింది. ఆమె చిత్రాంగి అని తెలియని సారంగధరుడు తానొక యువతిని ప్రేమించాననీ, ఆమె ఊరు, పేరు తెలియదనీ, చిత్రపటం మాత్రం చూశాననీ అంటాడు. నీవు వరించిన సుందరి, నిన్ను వరించిన సుందరి-వీరిలో ఎవరు సౌందర్యవతులో చెప్పమని లలితాంగి చిత్రాంగి చిత్రపటాన్ని సారంగధరునికి చూపించింది. ఆ చిత్రపటం ఎవరిదో కాదు, ఉద్యానవనంలో సారంగధరుడు చిత్రించిన చిత్రాంగిదే. అనంతరం జరిగిన మోసం అంతా పూస గుచ్చినట్లు లలితాంగి ఆయనకు చెప్పింది. హరిశర్మ యువరాజు కొరకే వివాహం ఒప్పించాడనీ, ఇక్కడకు వచ్చిన తరువాత మోసం తెలుసుకొని తాను ప్రాణత్యాగం చేయబోగా చెలికత్తెలు వారించారనీ వ్రతం మిషతో ఆయనను చూడాలనే ఇంత తతంగం జరిపించాననీ తెర తొలగించుకొని వచ్చిన చిత్రాంగి సారంగధరుడితో స్పష్టంగా చెప్పింది.

హరిశర్మ చూపించిన యువరాజు చిత్రపటాన్ని, సారంగధరుని నామాక్షరాలు చెక్కిన ఖడ్గాన్ని చిత్రాంగి చూపించి, జరిగిన మోసాన్ని వెల్లడిచేసి, ఆ ఖడ్గంతోనే వివాహం జరిగింది, కాబట్టి తనను భార్యగా చేపట్టమని సారంగధరుని అర్థించింది. పాదాలపై పడింది.

వివాహం జరగడంలో ఏవో పొరపాట్లు జరిగినా తన తండ్రితోనే ఆమెకు వివాహం జరిగిందనీ, కనుక తాను భార్యగా చేపట్టడం అసంభవమనీ సారంగధరుడు చిత్రాంగికి ఉద్బోధించాడు. ఇక వెళ్ళడానికి ఉద్యమించాడు. తన ఆశలు నిరాశలయ్యాయని చిత్రాంగి గోదావరిలో దూకడానికి వెళ్ళింది. "బలవన్మరణమునకు మీరే కారణభూతులైనను అట్టి దుర్యశము మీకు ప్రాప్తింపకుండుగాక" అని పలికి నదిలో దూకింది చిత్రాంగి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ఘటన న్యాయస్థానం ఎక్కింది. సారంగధరుడు కారణం చెప్పకుండా తానే చిత్రాంగి మరణానికి కారణభూతుడనని న్యాయాధికారితో చెప్పాడు. సారంగధరుడు దండనార్హుడని న్యాయాధికారి తీర్పు ఇచ్చాడు.

సమయానికి తగ్గట్టు మహామంత్రి గుణదేవుడు మారువేషంలో కుమారుడైన సుబుద్ధికి కర్తవ్యాన్ని బోధించాడు. తలారులు సారంగధరుణ్ణి వధ్యశిలపైకి ఎక్కించారు. రత్నాంగి మూర్ఛపోయింది.

అది మీననాథుని ఆశ్రమం. పుత్రవియోగంచేత దుఃఖిస్తున్న రాజరాజుకి వినోదం కలిగించడానికి ఓ నాటకం ప్రదర్శించాలని మీననాథుడు సంకల్పించాడు. రంగస్థలం గోదావరీతీరం. నాటకం చూడడానికి సుబుద్ధి, హరిశర్మలతో పాటు రాజరాజు వచ్చాడు. తెరలో ఓ స్త్రీ తన పతి అనాదరణం వల్ల గోదావరిలో దూకబోతున్నట్లుగా నాటకం ప్రారంభమైందనీ, ఆమె కళింగ రాజనందన అనీ సూత్రధారుడు మొదటగా ప్రేక్షకులతో ప్రస్తావించాడు.

రాజు నిజమేనని భ్రమించగా హరిశర్మ యిది నాటకమని గుర్తు చేశాడు. కళింగ రాకుమార్తెను ఒక శబర నాయకుడు రక్షించినట్లు తెరలో సూచన చేయబడింది. గుణదేవుడు ఆమెను పడవపైకి ఎక్కించడానికి వెళుతున్నట్లు కూడ సూత్రధారుడు ప్రస్తావనలో చెప్పాడు.

అనంతరం గుణదేవుడు రంగస్థలం మీదికి వచ్చాడు. తాను సమస్త పుణ్యక్షేత్రాలు సేవించాననీ, మహారాజు కళింగ రాకుమార్తెను వివాహమాడిన ఉదంతం తెలుసుకొని సందేహించాననీ గోదావరి ఉత్తరతీరంలో ఉన్న చెంచుపల్లిలో మారువేషంలో ఉన్నాననీ, రాత్రి సమయంలో రాజధానికి వచ్చి విశేషాలు గ్రహించేవాడననీ, చిత్రాంగి ఆత్మహత్యా ప్రయత్నం తరువాత తానే ఆమెకు ఉపచర్యలు చేశాననీ మీననాథుడితో చెప్పాడు.

అనంతరం చిత్రాంగి ప్రవేశిస్తుంది. శీలభంగాన్ని ఓర్వలేక తాను ఆత్మహత్యకు ఒడిగట్టాననీ, అందుకు కారణం రాజరాజేననీ చిత్రాంగి రంగస్థలంపై తనతోటి పాత్రధారులైన మీననాథ గుణదేవులకు చెప్పింది. మహారాజు నిశ్చేష్టుడయ్యాడు. గుట్టురట్టవుతున్నందుకు హరిశర్మ భయకంపితు డౌతున్నాడు. హరిశర్మ తన దౌష్ట్యాన్ని రాజుకి చెప్పుకొన్నాడు. సారంగధరుడి చిత్రపటాన్ని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆయన ఖడ్గాన్ని చూపి వివాహం జరిపించినట్లు ఒప్పుకొన్నాడు. యథార్థం తెలుసుకొన్న రాజు కుమారుని కోల్పోయినందుకు మూర్ఛిల్లాడు. అనంతరం తెప్పరిల్లి హరిశర్మను చంపబోగా గుణదేవుడు వారించాడు. రాజ్యాన్ని భార్యకు, కోడలికి (చిత్రాంగి) సమంగా పంచి యిచ్చి తాను అగ్నిప్రవేశం చేసి మరణించాలని రాజు సంకల్పించాడు. చిత్రాంగిని రక్షించిన వెంటనే తనకు అప్పగించి ఉన్నట్లయితే సారంగధరుడితో ఆమెకు వైభవంగా వివాహం జరిపి ఉండే వాడనని పలికిన రాజు మాట ప్రకారం గుణదేవుడు సారంగధరుణ్ణీ, చిత్రాంగినీ ప్రవేశపెట్టించాడు. వారికి వివాహం జరపమని అర్థించాడు. వధ్యశిలపై ఉన్న సారంగధరుని విడిపించే నిమిత్తం రహస్యంగా భటుల్ని సమాధానపరచి గుణదేవుడు ఆయనను మీననాథుని ఆశ్రమానికి తీసుకొని వచ్చాడు. అలాగే చిత్రాంగినీ అదే ఆశ్రమానికి చేర్చాడు. రాజరాజు చిత్రాంగికి క్షమాపణలు చెప్పాడు. చిత్రాంగీ సారంగధరులకు వివాహం జరిపిస్తానని రాజరాజు ఒప్పుకోవడంతో కథ సుఖాంతం అవుతుంది,

నారాయణరావు కవితా వైశిష్ట్యం

బాణాల శంభుదాసు మొదలు అందరు కవులు సారంగధరుణ్ణి అవివాహితుడిగా చిత్రించారు. సారంగధరుడి చిత్రపటాన్ని దేశదేశాలు త్రిప్పడం చిత్రాంగి చిత్రపటాన్ని చూసి ముగ్ధుడైన రాజరాజు ఖడ్గ వివాహం ద్వారా ఆమెను భార్యగా చేపట్టడం-ఈ కథాంశాన్ని శంభుదాసు మొదలు అందరు అనుసరించారు.

నారాయణరావు ఈ అంశాన్ని పాక్షికంగా అనుసరించారు. ఈ నాటకంలో రాజరాజు చిత్రాంగి చిత్రపటం చూడడం యాదృచ్ఛికం. ఆ చిత్రపటాన్ని ప్రశంసించడం ఆయన కళాత్మక హృదయానికి నిదర్శనం. అవివాహితుడైన సారంగధరుడు చిత్రాంగి చిత్రపటాన్ని చూసి ప్రేమించడం, ఆరాధించడం సర్వసాధారణం. హరిశర్మ ప్రోద్బలంతో రాజరాజు వివాహానికి ఒప్పుకున్నాడంటే కేవలం కళింగరాజువల్ల హరిశర్మకు గుణపాఠం నేర్పించాలనే తలంపే కారణం.

ఖడ్గ వివాహం పేర చిత్రాంగీ రాజరాజులకు ఉద్వాహం అయిందనిపించాడు హరిశర్మ. ఖడ్గ వివాహం శాస్త్రసమ్మతం కాదు. అంచేత ఈ విషయాన్ని చిత్రాంగి ద్వారా నారాయణరావు వెల్లడి చేయించాడు. అందరు కవులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖడ్గ వివాహాన్ని ఉటంకించినా అవి శాస్త్రదూరమనీ, చిత్రాంగి రాజరాజుల వివాహం శాస్త్ర సమ్మతం కాదని ఈ నాటకంలో నారాయణరావు ప్రతిపాదించడం ఎంతో సముచితంగా ఉంది.

చిత్రాంగి చిత్రపటాన్ని చూసి ఆమె పేరు కూడ తెలుసుకోకుండా సారంగధరుడు ప్రేమించాడు. ఇక్కడ నారాయణరావు గొప్ప మెళుకువ చూపించారు. సారంగధరుడు ఆ చిత్రపట సుందరి పేరు కూడ తెలుసుకోలేదు, వెళ్ళిపోతాడు. అక్కడనుండి సారంగధరని పంపిస్తే గాని చిత్రాంగి వివాహంలో తండ్రీకొడుకులు పోటీ పడకుండ చేసే అవకాశం ఉంటుంది. అంచేతనే విజయ భూపతిపై యుద్ధానికి వెళ్ళమని సారంగధరుడు పంపబడ్డట్లు కవి చిత్రించారు. కనుకనే ఆ చిత్రపట సుందరి పేరు కూడ సారంగధరుడు తెలుసుకోక పోవడానికి అవకాశం ఏర్పడింది. తీరా ఆమెను విడిది గృహంలో చూసినప్పుడు సారంగధరుడు ఆశ్చర్యపోయాడు. ఈ విధంగా తండ్రీ కుమారుల వ్యక్తిత్వాలకు భంగం కలుగకుండా చిత్రీకరించారు నారాయణరావు.

తనకు జరిగిన అన్యాయాన్ని సారంగధరుడికి తెలియజేసి ఆయనను వివాహమాడాలనే తలంపుతోనే చిత్రాంగి ఆయనను తన విడిది గృహానికి రప్పించుకొన్నది కాని నీతిబాహ్యంగా వర్తించాలని మాత్రం కాదు. ఈ సన్నివేశాన్ని అందరు కవులు అసహ్యంగా కాముకపరంగా చిత్రించారు. కానీ నారాయణరావు చిత్రాంగి వ్యక్తిత్వం ఎంతో గంభీరంగా చిత్రించారు. చిత్రాంగీ సారంగధరుల సంవాదం కూడ ఎంతో ఉదాత్తంగా నడిపించారు.

సారంగధరుడు పావురాలు ఎగురవేసే దృశ్యాన్ని నారాయణరావు పరిహరించారు. చిత్రాంగి సారంగధరుణ్ణి తన మేడకు రప్పించుకోవడమే పావురాల సన్నివేశానికి పరమార్థం. నారాయణరావుకి పావురాల సన్నివేశం నచ్చలేదు.[1] అంచేతనే లలితాంగి ద్వారా సారంగధరుడు చిత్రాంగి మేడకు వచ్చినట్లు చిత్రించారు.

లలితాంగి సాకల్యుని వేషం ద్వారా సారంగధరుణ్ణి చిత్రాంగి మందిరానికి రప్పించింది. ఇక్కడ కొంచెం ఆలోచించాలి. సాకల్యుడిగా లలితాంగి మారు

1. చూడండి 'చిత్రాభ్యుదయం' పీఠిక.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేషంలో సారంగధరుని మైత్రి సంపాదించుకొంది. సాకల్యుడు ఆడా? లేక మగా? అని సారంగధరుడు గుర్తించలేకపోయాడు. స్త్రీ పురుషుల శారీరక అంతరాలు ప్రకృతి సిద్ధం. ఒక స్త్రీ ఎంత గొప్పగా పురుష వేషం ధరించినా సులభంగా గుర్తించవచ్చు. సాకల్యుడు ఎవరో తెలుసుకోకుండా అతి స్నేహం ఏర్పరచుకొన్న సారంగధరుని బుద్ధి విశేషాన్ని అనుమానించవలసి ఉంటుంది. కానీ కథకోసం అలా చిత్రింపబడిందని మాత్రం ఇక్కడ సరిపెట్టుకోవలసి ఉంది.[1]

సాకల్యుడు మూర్ఛపోతూ కళింగ రాజనందన సౌధంలో యోగిని ఉందనీ, ఆమె విష విముక్తి చేయగలదనీ అంటాడు. సాకల్యునికీ యోగినికీ కల సంబంధం ఏమిటని సారంగధరుడు ఆలోచించలేకపోయాడు. అనంతరం సాకల్యుడు లలితాంగిగా మారి చిత్రాంగి సౌధంలో సారంగధరుడితో సంభాషించినా పరిచిత కంఠస్వరాన్ని సైతం ఆయన గుర్తించలేకపోతాడు. ఈ సందర్భ చిత్రీకరణలో అనౌచిత్య పరిహారానికి నారాయణరావు ఎటువంటి ఉపపత్తులు చూపకపోవడం లోపంగానే భావించాలి.

చేమకూర వేంకటకవి సారంగధరుని న్యాయస్థానంలో ప్రవేశ పెట్టించలేదు. సారంగధరుని దోష నిర్ణయం పరోక్ష న్యాయ విచారణా పద్ధతిలో సాగింది. న్యాయ విచారణ చేసింది మంత్రులు. తీర్పు జరిగింది సభలో. కాకపోతే ఆకాశవాణి వాక్కులకు అక్కడక్కడ వేంకటకవి ప్రాముఖ్యాన్ని కల్పించారు.

కానీ నారాయణరావు ఈ సన్నివేశాన్ని ఆధునీకరణం చేశారు. సారంగధరుడి దోష నిర్ణయం సన్నివేశాన్ని ఈయన నేటి కాలంలో న్యాయస్థానాన్ని దృష్టిలో వుంచుకొని చిత్రీకరించారు. చిత్రాంగి ఆత్మహత్యకు కారణభూతులెవ్వరని రాజరాజు దండపాశికుని చేత దర్యాప్తు చేయించాడు. సారంగధరుడు, లలితాంగి న్యాయస్థానంలో ప్రవేశించారు. పాలకుడు లలితాంగిచేత బంగారాన్ని

1. చిలకమర్తివారి చారిత్రక పౌరాణికేతి వృత్త నవలల్లో ఈ కల్పనే ఉంది. అడవి బాపిరాజుగారి 'హిమబిందు' నవలలో ఈ కల్పన ఉంది. ఆఖరుకు శ్రీ కందుకూరి వీరేశలింగం గారి 'రాజశేఖర చరిత్రము'లో కూడ ఈ కల్పనే ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేతితో పట్టించి ప్రమాణం చేయించాడు [1] నేడు న్యాయస్థానంలో భగవద్గీతపై చేతులు పెట్టించి ప్రమాణం చేయిస్తుంటారు. ఇప్పటిలాగే న్యాయాధికారి వివరాలు సేకరించడానికి లలితాంగిని అనేక ప్రశ్నలు వేశాడు లలితాంగి చెప్పే మాటల్లో ముఖ్యాంశాలు కొన్ని వ్రాసుకొన్నాడు. వామనుడు, విద్యాధరులు న్యాయవాదులు. వాస్తవాలు తెలుసుకోవడానికి వీరు లలితాంగిని అనేక ప్రశ్నలు గుచ్చి గుచ్చి అడిగారు. అనంతరం వీరు, తరువాత న్యాయాధికారి సారంగధరుణ్ణి ప్రశ్నించారు. తానే దోషినని సారంగధరుడు ఒప్పుకోవడం, అంతకుమించి ఆయన మాట్లాడకపోవడం మొదలైన కారణాలవల్ల న్యాయాధికారి సారంగధరుణ్ణి దోషిగా అనుమానించాడు. దోషి రాజవంశీయుడు కావడం మూలాన న్యాయ నిర్ణయం జరిగేవరకు ఒక సంరక్షకుని అధీనంలో ఉంచవచ్చు. అలా దోషిని విడువవచ్చని విద్యాధరుడు అంటే సుబుద్ధి సారంగధరునికి పూట కాపుగా ఉండడానికి ఒప్పుకుంటాడు. కానీ రాజకీయ ఉద్యోగం చేసే వ్యక్తి ప్రతిభువుగా ఉండకూడదని న్యాయాధికారి అంటాడు వెంటనే సుబుద్ధి తన ఉద్యోగానికి రాజీనామా ఇచ్చాడు. ఆ రాజపత్రాన్ని పాలకుడు రాజు దగ్గరకు తీసుకొని వెళ్ళి ఆమోద ముద్ర వేయించుకొనివచ్చాడు. అనంతరం న్యాయాధికారి సారంగధరుణ్ణి సుబుద్ధికి అప్పగించాడు. ఈ సన్నివేశంలో అంతా నేటి న్యాయస్థానంలో ఉండే 'బెయిల్' (Bail) పద్ధతిని పాటించారు.

వామదేవ విద్యాధరుల వాదాలు విన్న తరవాత న్యాయాధికారి సారంగధరుని దోషిగా నిర్ణయించారు. ఈ తీర్పు విధానం కూడ నేటిదే.

వేంకటకవి కథలో సారంగధరుణ్ణి చిత్రాంగి మేడకు వెళ్ళవద్దని సుబుద్ధి వారిస్తాడు. అంతటితో సుబుద్ధి పాత్ర కనుమరుగవుతుంది. సుబుద్ధి యువరాజుకి ప్రాణమిత్రుడు. అందువల్ల సారంగధరుని క్షేమం కోరినవాడైతే జరుగుతున్న అన్యాయాన్ని సుబుద్ధి ప్రతిఘటించడానికి ఉద్యమించాలి. సుబుద్ధి అలా చేయలేదు. అంచేత వేంకటకవి సుబుద్ధి పాత్రను అసమగ్రంగానే చిత్రించారనే చెప్పాలి. కాని నారాయణరావు సుబుద్ధిని సారంగధరుడికి కుడిభుజంగా, ఉపనాయకునిగా

1. ధర్మవరం వారి విషాద సారంగధరలో కూడ కోర్టు సీనులున్నాయి. ఇలాంటి కల్పనలు ప్రేక్షకులను ఆ రోజుల్లో బాగా అలరించినవనే చెప్పాలి.... చూ:- విషాదసారంగధర. ముద్రణ 1983 పుట. 49

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్రించారు. సారంగధరుడు దోషిగా నిర్ణయమైనప్పుడు సుబుద్ధి తన ఉద్యోగాన్ని వదులుకుంటాడు. ప్రాణమిత్రుని కోసం రాజునే ఎదురొ్కవాలనీ, ప్రజలు ఈ అన్యాయం పట్ల విప్లవించేలా చేయాలనీ సంకల్పిస్తాడు. తండ్రి గుణదేవుని సహాయంతో సారంగధరుడికి శిక్ష పడకుండ కాపాడాడు. అంతటి స్నేహజీవిగా సుబుద్ధిని నారాయణరావు చిత్రించారు.

చిత్రాంగి గోదావరిలో పడి ఆత్మహత్య చేసుకోబోయి విఫలయత్నురాలైంది. అసలు ఈ కథ మాళవ దేశానిదనీ ఆంధ్ర దేశానికి సంబంధం లేదనీ కవి స్వయంగా పీఠికలో చెప్పారు. కథలోను, కథనంలోను ఎన్నో కొత్త పుంతలు త్రొక్కారు. అటువంటప్పుడు ఈ కథ మాళవ దేశంలోనే జరిగిందని నారాయణరావు చెప్పి వుంటే ఎంతో బాగుండేది.

గుణదేవుడు తన అపార ప్రజ్ఞవల్ల సారంగధరుడికి శిక్ష పడకుండ చేశాడు. ఇంతటి మంత్రిసత్తములు చేమకూరి వారి గ్రంథంలో లేరు. సారంగధరుడి కాళ్ళు తెగగొట్టమని ఆదేశించడమే కరుణరసం. శిక్ష విధించబడితే బీభత్సంగా మారుతుం దీ నాటకం. ప్రేక్షకుల్ని బీభత్సరసానికి గురి చేయకుండా నారాయణరావు తప్పించడం ముదావహం.

ఎంతోమంది నాటకకర్తలు చేయనిదీ, నారాయణరావు మాత్రమే చేసినదీ అంతర్నాటకాన్ని కల్పించడం. మీననాథ, గుణదేవులు చిత్రాంగి సారంగధరుల ప్రణయాన్ని రాజరాజుకి వెల్లడించాలని ఈ అంతర్నాటకానికి ప్రయోక్తలయ్యారు. పాత్రధారులు కూడ వాస్తవమైన వ్యక్తులే కావడం విశేషం. రాజుకి యథార్థాలను తెలపడమే దీని పరమ ప్రయోజనం. అందరు కవులూ మీననాథుడు (మత్స్యేంద్ర నాథుడు) సారంగధరుని అనుగ్రహించినట్లు మాత్రమే చెప్పారు. కానీ నారాయణరావు మీననాథుని పాత్రకు అందరికంటే ఎక్కువ ప్రాధాన్యాన్ని కల్పించారు.

మత్స్యనాథుడు సారంగధరుని అనుగ్రహించాడనీ, చౌరంగిగా నామకరణం చేసి సిద్ధులలో కలిపాడనీ వేంకటకవి చెప్పాడు. అప్పుడు ఈ నగాచినక్కల పాలు చేసినట్లు శివ వరప్రసాదియైన సారంగధరుని వల్ల రాజరాజుకి ప్రయోజనం లేదు, మత్స్యనాథుని సహాయానికి సార్థకత లేదు. అంచేతనే ధర్మం కోసం పాటుపడ్డ వ్యక్తిగా, రాజకీయ కార్యకలాపాల్లో పాల్గొని దేశానికి, రాజుకి మేలు చేసిన మహోపకారిగా మీననాథుని నారాయణరావు చిత్రించడం అత్యంత ప్రశంసావహం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ముఖ్యంగా ఈ నాటకంలో కథను సుఖాంతం చేయడం, చిత్రాంగి సారంగధరుల వివాహానికి రాజరాజు ఒప్పుకోవడం నారాయణరావు కథాకథనా నైపుణ్యానికి పరాకాష్ఠ. రాజరాజుతో చిత్రాంగికి ఖడ్గవివాహం జరిగిందనే అనుమానం ఎవరికైనా కలుగవచ్చు. కాని ఖడ్గవివాహం శాస్త్రసమ్మతం కాదు అష్టవిధ వివాహాల్లో ఖడ్గవివాహ ప్రసక్తేలేదు, పైగా ఆ ఖడ్గం కూడ సారంగధరునిదే. చిత్రాంగి మనోవల్లభుడు కూడ సారంగధరుడే. అంచేత చిత్రాంగి అవివాహిత అనడంలో సందేహంలేదు. ఈ విధంగా చిత్రాంగి కథల్లో అనూచానంగా వస్తున్న విప్రతిపత్తినీ, అశ్లీలాన్ని పరిహరించి సారంగధరునితో వివాహం గావించి నారాయణరావు కథను శుభావహం చేశారు.

నారాయణరావు తమ పీఠికలో చేమకూరి వేంకటకవిని కొన్ని సందర్భాల్లో ఘాటుగా విమర్శించినా కవితా ధోరణుల విషయంలో అక్కడక్కడ వేంకటకవిని అనుకరించారు

ఈ నాటకంలో అపరాధిగా బందీకృతుడైన సారంగధరుడు రత్నాంగిని చూడడానికి వెళ్ళాడు. అప్పుడు రత్నాంగి కుమారుని చూచి విలపిస్తూ "నీ జన్మకాలమున జోస్యులు చెప్పిన కథలన్నియు వ్యర్థము లయ్యెనే" అంటుంది.

ఇదే సందర్భంలో నారాయణరావు రత్నాంగిచేత రాజరాజును పరోక్షంగా సంబోధింప చేస్తూ ఆమెచేత ఇలా పలికిస్తాడు :-

> "ఓ ప్రాణేశ్వరా! ధర్మవిధులు పెక్కు విధములు కదా! యీతని దేశాంతరమునకు వెడలఁ గొట్టరాదా? అచట దిక్కుమాలిన వారిలో నొక్కడుగానైన నుండఁడే"

వేంకటకవి కావ్యంలో రత్నాంగి రాజరాజు దగ్గరకు వెళ్ళి కుమారుని శిక్ష నివారణకై ఆయనను ఇలా అర్థిస్తుంది.

---

1. బ్రాహ్మము, 2. దైవము, 3. ఆర్షము, 4. ప్రాజాపత్యము, 5. ఆసురము, 6. గాంధర్వము, 7. రాక్షసము, 8. పైశాచికము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉ॥ ఆడవులకేఁగి యాకలములైన భుజింౘెదమయ్య ధీమసం
బెడలఁగ దూరదేశములకేనియుఁ బోయెదమయ్య కోడలం
గొడుకును నేను రాచసిరి కూటములప్పుడె వచ్చె మాకు చాల్
విడువుఁడనంగ దయ్య నవవిభ్రమ మోహన కోమలాంగునిన్ (3-73)

ఇలా ఒక మహాకవి యొక్క కవితా ధోరణిని ఇతర కవులు అనుసరించడం సమంజసమే కాని అనుచితం కాదు.

నారాయణరావు కల్పించిన గుణదేవ హరిశర్మల పాత్రలు; వేంకటకవి కావ్యంలో సారంగధరుని పూర్వజన్మ వృత్తాంతంలోని సుమంత జయంతుల పాత్రలను తలపిస్తున్నాయి. ఇక్కడ నారాయణరావు అనుకరణ పాక్షికమే!

ముఖ్యంగా గుణదేవుని పాత్రను 'రత్నావళి' 'స్వప్న వాసవదత్త' నాటకాల్లోని యౌగంధరాయణుని పాత్రను గుర్తుంచుకొనే నారాయణరావు సృష్టించారు. యౌగంధరాయణుడు తన లోకోత్తర ప్రజ్ఞా విశేషంచేత ఉదయన మహారాజుని చక్రవర్తిగా చేశాడు. అలాగే గుణదేవుడు తన బుద్ధి విశేషంతో సారంగధరుని ప్రాణాపాయం నుంచి తప్పించి ఆయన అభ్యున్నతికి పాటుపడ్డాడు.

చిత్రాభ్యుదయము - పాత్రచిత్రణ

సజీవపాత్ర చిత్రణలో నారాయణరావు ప్రతిభ అపూర్వం. ఏ చిన్న పాత్ర కూడ కృతకంగా ఉండదు. ఈ నాటకంలో పాత్రచిత్రణ ఎలా కొనసాగిందో వివరించవలసి ఉంది.

రాజరాజు

అరవై సంవత్సరాల వృద్ధుడు. వీరాగ్రేసరుడు, కళాహృదయుడు. కళ్యాణపురం నుంచి విజయసేనుడు ఓ సేనానాయకుని పంపమని రాజరాజుకి వర్తమానం పంపితే సుబుద్ధి వెళ్ళడానికి సంసిద్ధతను వ్యక్తం చేస్తాడు. సుబుద్ధి తండ్రి గుణదేవుడు ప్రస్తుతం రాజధానిలో లేనందున లోకాపవాదానికి వెఱచి పంపనంటాడు. కానీ మధ్యేమార్గంగా సారంగధరుని తోడు చేసి సుబుద్ధిని గణరంగానికి పంపడం ఈయన ధర్మదృష్టికి నిదర్శనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజరాజు చిత్రాంగితో వివాహానికి అంగీకరించడం కేవలం హరిశర్మకు కళింగరాజు ద్వారా గుణపాఠం నేర్పించాలనే కాని కాముక దృష్టితో మాత్రం కాదు. ఇది ఈయన నైతిక దృక్పథానికి నిదర్శనం. హరిశర్మ వివాహం తంతు నెరవేర్చుకొని వచ్చినప్పుడు తనకు అపకీర్తి వచ్చిందని బాధ పడ్డాడు.

చిత్రాంగి ఆత్మహత్యా విషయంలో సారంగధరుడు దోషిగా భావించ బడ్డాడు. రాజుగా కుమారునిపై మమకారం చంపుకొని న్యాయాన్ని విధ్యుక్తంగా జరిపించమనీ, దోషి అయితే కుమారుడైనా దండనార్హుడేననీ, నిర్దోషి అయితే అతని సిగపూవు వాడదనీ న్యాయస్థానానికి వర్తమానం పంపడం రాజరాజు ధర్మదీక్షకు నిదర్శనం. న్యాయాధికారి సారంగధరుడు దోషిగా తీర్పు యిచ్చినప్పుడు రాజ రాజు న్యాయాధికారి అభిప్రాయాన్నే సమర్థించాడు. రాజు తలచుకొంటే సారంగ ధరునికి శిక్షను రద్దు చేయవచ్చు. కానీ ఈయన అలా చేయలేదు పుత్రభిక్ష పెట్టమని రత్నాంగి రాజును అర్థించలేదు, రాజరాజు ధర్మలోలత్వం ఈమెకు తెలుసు కనుకనే.

సారంగధరునికి శిక్ష పడినట్లు భావించిన రాజరాజు ఎంతగానో కుమిలి పోయాడు. రాజుగా తన ధర్మాన్ని అనుష్ఠించాడే గానీ, ఆయనలో కూడ పుత్ర వాత్సల్యం, మమకారం ఉన్నాయి.

అంతర్నాటకాన్ని చూస్తున్న రాజరాజు తనకు తెలియని అంశాలు ప్రద ర్శించబడుతున్నప్పుడు యిదేమిటని హరిశర్మను ప్రశ్నిస్తున్నాడు. ఇన్ని అను చితాలకు మూలకర్త అయిన హరిశర్మ రాజుకి ఏదో సర్ది చెప్తున్నాడు. చిత్రాంగి రంగప్రవేశం ఈయనకు ఎంతో ఆనందం కలిగించింది. పుత్ర మరణానికి పశ్చాత్తపుడై ప్రాణ పరిత్యాగానికి సిద్ధమౌతాడు. వాస్తవాలు అన్నీ తెలుసు కున్న ఈయన చిత్రాంగీ సారంగధరుల వివాహానికి యువరాజ పట్టాభిషేకానికి అంగీకరించి తన ఔదార్యాన్ని ప్రదర్శించిన మహోన్నత వ్యక్తిగా రూపొందాడు.

సారంగధరుడు

లోకోత్తర నీతివర్తనుడు. శౌర్యసాహసోపేతుడు. వైశ్వానరుని అభ్యర్థన మేరకు చిత్రాంగి చిత్రపటాన్ని గీసి చూపించాడు. ఈ సందర్భం ఈయన అనురాగ హృదయాన్ని ప్రతిఫలిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాకల్యుడి ప్రాణ రక్షణార్థమే కళింగ రాజనందన సౌధంలోకి వెళ్ళకూడ దని తెలిసినా వెళ్ళాడు. తన మిత్రుడు విష విముక్తుడయ్యాడని తెలిసి యోగినికి ఎంతగానో కృతజ్ఞతలు తెలుపుకొన్న స్నేహశీలి ఈయన.

లలితాంగి చిత్రాంగిని చూపించినప్పుడు సారంగధరుడు ఎంతో ఆశ్చర్యం చెందాడు. తండ్రి ఆమెను చేపట్టాడు గనుక తాను భార్యగా స్వీకరించనని నిష్కర్షగా చెప్పాడు. తనను స్వీకరించమని చిత్రాంగి అర్థించినప్పుడు పాతి వ్రత్యాన్ని గూర్చి సారంగధరుడు దీర్ఘోపన్యాసం యిచ్చాడు. ఈ సంఘటన ఈయన పరిణత మనస్సుకు నిదర్శనం.

చిత్రాంగిపై అంతటి విరహంతో వేసారిపోతున్న సారంగధరుడు తన తండ్రి ఆమెను వివాహం చేసుకొన్నాడని తెలుసుకోగానే తన వలపునంతా చంపు కొన్నాడు. రాజులు లోకనిందకు భయపడతారు కనుక తాను ధర్మదూరుడైతే లోకం దూషిస్తుందని చిత్రాంగికి నచ్చజెప్ప ప్రయత్నించాడు సారంగధరుడు. ఈ సందర్భంలో ఈయన ఉదాహరించిన వైనం శ్లాఘాపాత్రం.

తే॥గీ॥ అవని నాథులకెల్లఁ బ్రజానురంజ
నంబె ముఖ్యంబు తత్కారణంబుచేత
నే కదా మున్ను రాముఁ డనింద్య చరితు
రాలి నాలిని బనిచె నరణ్యమునకు

ఈ మాటలు సారంగధరుని లౌకిక హితవర్తనానికి మచ్చుతునక. కర్త వ్యం ఆలోచిస్తాననీ కొంతకాలం ఓపిక పట్టమనీ చిత్రాంగికి హితవు చెప్పాడు. చిత్రాంగి ఆత్మహత్యా ప్రయత్నాన్ని చూసి ఈయన మూర్ఛిల్లాడు. ఈ సన్ని వేశం ఈయన సరళ హృదయాన్ని విశదం చేస్తుంది.

న్యాయస్థానంలో వాస్తవాలు చెపితే తండ్రి అపకీర్తి భరించలేక ప్రాణ త్యాగం చేసుకొంటారు. అనంతరం తల్లి, కులవృద్ధులు, ఆశ్రితులు మొదలైన వారు కూడ మరణిస్తారు. అంతేత తానే దోషినని ఒప్పుకుంటే తానొక్కడే మరణిస్తేనేం అని భావించాడు సారంగధరుడు. కనుకనే దోషిగా ఒప్పుకున్నాడు. దుర్యశంతో చనిపోబోతున్నానని బాధపడ్డాడు. తలారులు సైతం ఈయన మర ణం పట్ల చలించిపోయారంటే ఈయన శీలసంపత్తి గురించి వేరుగా చెప్పనక్క ర్లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వధ్యశిలకు వెళుతున్న సారంగధరుని కోసం ప్రజలు తండోపతండాలుగా వెంట నడిచారు. దారుణమని ప్రజలు రొమ్ములు బాదుకున్నారు. రాజునే తూల నాడారు. ఇంతటి ప్రజాభిమానం పొందిన సారంగధరుడు ధన్యచరితుడు.

చివరి కోరికగా తల్లిని దర్శించి తాను పుట్టినప్పుడే చనిపోయినట్లుగా భావించవలసిందిగా ఆమెకు బోధించాడు. మరణం సంభవించబోతున్నా చలిం చని మేరునగ సమాన గాంభీర్యాన్ని ప్రకటించాడు. జన్మలు బుద్బుదప్రాయాలనీ, తండ్రిని నిందించవద్దనీ బోధించే ఈ సందర్భంలో ఈయన తల్లిని ఓదార్చిన విధానం ఎటువంటిదో ఓ ఉదాహరణ

తే॥గీ॥ కలనందన యొక్కసుతుం డట్లుగా గనల సు
భద్ర తానేమిజేసె? నప్పగిదిం దనకు
మారశత మొక్కతటి యమాగారము నను
జేర గాంధారి తానేమిచేసెం జెపుమ?

ఇంతటి పరిపూర్ణ జ్ఞానవంతుడు సారంగధరుడు. 'ధర్మమేవ జయతే' అన్నట్లు తాను నమ్మిన ధర్మాన్ని ఆశ్రయించడంచేత చివరకు సుఖం పొందాడు సారంగధరుడు. ఈ విధంగా నీతికీ, ధర్మానికీ, న్యాయానికీ, ధైర్యా నికీ, సుగుణ సంపత్తికీ, శీల విభవానికీ ప్రతీకగా సారంగధరుని పాత్రను కవి సృష్టించారు.

చిత్రాంగి

కళింగేశ్వరుడైన యశోవర్మ ఏకైక కుమార్తె. ఈ నాటకంలో కథా నాయిక. జగదేకసుందరి. కనుకనే ఈమెను సారంగధరుడు ప్రేమించగలిగాడు. ఈమె కూడ నవమోహనాంగుడైన సారంగధరుని చిత్రపటాన్ని చూచి మోహిం చింది. తన నిమిత్తం యుద్ధంలో చనిపోయిన వారి గురించి బాధ పడడం ఈమె లోని భూతదయకు నిదర్శనం. తనను వివాహమాడిన రాజరాజని తెలిసినప్పుడు ఈమె దుఃఖం పరాకాష్ఠ చేరుకొంది. ఎలాగైనా యువరాజును తన నివాసానికి రప్పించుకోవాలనుకొంది. సఫలీకృతురాలైంది.

సారంగధరుడు తన నివాసానికి వచ్చినప్పుడు రాజరాజు దురంతాన్ని వివరంగా చెప్పింది. తనను భార్యగా స్వీకరించకపోతే ఆత్మహత్యే శరణ్యమని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖండితంగా సారంగధరుడికి చెప్పింది. ఆయన కాళ్ళపై బడి అర్థించింది. భగ్న మనోరథయై గోదావరిలో దూకింది. చనిపోయే సమయంలో కూడ తన ప్రియుడి క్షేమాన్నే కోరిన అనురాగ హృదయ ఈమె

అదృష్టవశాత్తు ఈమెను గుణదేవుడు రక్షించడం వల్ల రొట్టె విరిగి నేతిలో పడ్డట్లయింది. సారంగధరుణ్ణి భర్తగా పొందడమే ఈమె లక్ష్యం. కాబట్టే అంత ర్నాటకంలో పాత్ర కూడ ధరించింది. తనకు జరిగిన అన్యాయాన్ని రాజుకి నాటకం ద్వారా స్పష్టపరచింది. శీలభంగం ఏ స్త్రీ ఒప్పుకోదనీ రంగస్థలిపై నుడి విన ధీరురాలు ఈమె. నాటకం రక్తి కట్టింది. రాజరాజే స్వయంగా ఈమెను క్షమించమని అర్థించాడు. స్త్రీ లోకానికే శిరోభూషణంగా మీననాథుడి ప్రశంస లందుకొన్నది. ధర్మం కోసం పోరాడి తన లక్ష్యాన్ని సాధించుకొంది. జగదేక సౌందర్యరాశిగా, అనురాగహృదయగా, ధీరురాలిగా, ఆదర్శ యువతిగా ఈమెను చిత్రించారు కవి.

లలితాంగి

ఈ నాటకంలో చిత్రాంగి తరువాత ప్రముఖపాత్ర. చిత్రాంగీ సారంగ ధరుల ప్రణయ ఘట్టం సుఖాంతం చేయడానికి లలితాంగి సూత్రధారిణి. చిత్రాం గికి పేరుకి చెలికత్తెగాని అంతకు మించిన ఆత్మీయురాలు. పరిణత మనస్తత్వం, పరేంగితావగాహన ఈమె ప్రత్యేకతలు. నర్మగర్భంగా మాట్లాడటం వెన్నతోడ బెట్టిన విద్య.[1] చిత్రాంగికి జరిగిన అన్యాయం పట్ల కర్తవ్యాన్ని ఆలోచించి ఆమెను ఓదార్చింది.

చిత్రాంగి కోసం ఈమె సాకల్యునిగా మారింది. రాజరాజు చిత్రాంగిని చూడకుండ కన్యా గౌరీవ్రతం అనే నెపం కల్పించింది ఈమే. తన ప్రజ్ఞాపాట వాలచే సారంగధరుని చిత్రాంగి మేడకు రప్పించింది. నర్మగర్భంగా చిత్రాంగి వృత్తాంతాన్ని చెప్పింది. చిత్రాంగీ సారంగధరులు మాట్లాడుకోవడానికి అక్కడి నుంచి వెళ్ళిపోయింది. ఈ విధంగా వీరిద్దరిని కలపడానికి దోహదకారి అయింది.

1. లలితాంగి : సఖా ! ఎవరో వచ్చుచున్నారు చూడుము.
చిత్రాంగి : (చూచి) అయ్యో ! తెలివిమాలినదానా ఎవ్వరో అనెదవేమి ?
లలితాంగి : పోనిమ్ము నీ హృదయేశ్వరుఁడే యనెదఁ గో పింపకుము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యువరాజును శిక్షనుంచి తప్పించాలని శతవిధాలుగా ప్రయత్నించింది. కానీ విఫలయత్నురాలైంది. చిత్రాంగి చెలికత్తెగా యజమానురాలి కోసం ఎంతో పాటుపడింది. చక్కని మేధ, హాస్య సంభాషణా చాతుర్యం కార్య నిర్వహణ దక్షత కలిగిన లలితాంగి 'అభిజ్ఞాన శాకుంతల ము'లోని 'అనసూయ'ను జ్ఞప్తికి తెస్తుంది.

సుబుద్ధి

సారంగధరుడి ఆప్తమిత్రుడు. అటు బ్రాహ్మణ్యం, ఇటు క్షాత్రధర్మం రెండు సమ పాళ్ళలో మూర్తీభవించిన వ్యక్తి. త్రికరణశుద్ధిగా రాజ కుటుంబం యోగక్షేమాలు అహర్నిశలు కాంక్షించేవాడు.

యువరాజు కోసం తన ఉద్యోగానికి సైతం రాజీనామా యిచ్చిన స్నేహశీలి ఈయన. ఈ సందర్భంలో ఈయన సారంగధరునితో పల్కిన మాటలు రాజభక్తికి నిదర్శనాలు.[1] సారంగధరుని వధ్యచిహ్నాలతో తీసుకుపోవడం గుర్తించిన సుబుద్ధి కరవాలం చేత బట్టి రాజశాసనాన్ని సైతం ధిక్కరించే తలంపుతో ఉద్యమిస్తాడు. ప్రజలు యువరాజు కోసం రాజుపై వ్యతిరిక్తతను ప్రదర్శించేట్టు చేయాలనుకున్నాడు. ఈయన గుణదేవుని పుత్రుడైనా రత్నాంగికి ద్వితీయ పుత్రుని వంటి వాడు. పరస్పర సోదరభావం సుబుద్ధీ సారంగధరులలో కనిపిస్తుంది.

తండ్రి గుణదేవుడు మారువేషంలో హఠాత్తుగా కనిపించడం వల్ల సుబుద్ధి ప్రయత్నాలన్నీ ఫలించినట్లయినాయి. సారంగధరుని కాపాడడంలో సుబుద్ధి పాత్ర లేకపోలేదు. రాజరాజు అంతర్నాటకం దర్శించేప్పుడు సుబుద్ధి ఆయన ప్రక్కనే ఉన్నాడు. రాజనీతి కుశలుడు, స్నేహశీలి, స్వామిభక్తి పరాయణుడు అయిన సుబుద్ధి అన్వర్థ నామధేయుడు.

---

1. సారంగధరుడు : మిత్రుడా ! యీ మంద భాగ్యుని కొరకు నీ యుద్యోగ మేల విడచెదవు ?

సుబుద్ధి : అయ్యో ! అట్లనెద వేమి ? ప్రాణముకంటె ప్రియమైన నా ప్రభువున కక్కట్టు కలిగినపుడు నాకీ మంత్రిపదవి యేల? చివరకి శరీరము కూడ నవసరములేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుణదేవుడు

ప్రధానమంత్రి, రాజుకు ప్రీతిపాత్రుడు. చిత్రపటాలను తిలకిస్తూ తీర్థ యాత్రలకు వెళ్ళిన గుణదేవుడు కూడ ఈ సమయంలో ఉంటే ఎంతో బాగుండేది అని రాజరాజు విచారించడం గమనార్హం. ఈ సందర్భం గుణదేవుని పట్ల ఆయనకు గల ప్రేమాభిమానాలను వ్యక్తం చేస్తుంది. గుణదేవుని పాత్ర ఈ నాటకంలో చాల తక్కువగా ఉన్నా నీటిలో తైల బిందువులా నాటకమంతా వ్యాపించే వుంది.

తీర్థయాత్రలు ముగించుకొని వచ్చిన ఈయన చిత్రాంగీ రాజరాజుల వివాహవార్త విని ఇందులో ఏదో మోసం ఉందని గ్రహించాడు. వాస్తవాలు తెలుసుకోవడానికి మారువేషం ధరించాడు. చిత్రాంగీ సారంగధరులను ఆపదల నుంచి రక్షించి మీననాథుని ఆశ్రమం చేర్చడం, అంతర్నాటకం ఆడించి వాస్త వాలు వెల్లడించడం ఈయన తీక్షబుద్ధి వైభవానికి నిదర్శనాలు. రాజరాజు హరి శర్మను చంపాలనుకొన్నప్పుడు వారించిన సహృదయుడు. చిత్రాంగీ సారంగ ధరుల వివాహానికి రాజరాజును ఒప్పించి తన ప్రజ్ఞను చాటుకొన్నాడు గుణ దేవుడు.

హరిశర్మ

రాజరాజుకి రెండవమంత్రి. కుతంత్రుడు. ఈర్ష్యాళువు. రాజు అభిమానాన్ని పొందాలనీ తప్పుదారి పట్టినవాడు. రాజును వివాహానికి ప్రోత్సహించడమే ఈయన దుష్టబుద్ధికి తార్కాణం. ఈయన మనస్తత్వం రాజుకి కూడ తెలుసు. రాజరాజు రెండో వివాహానికి ఎందుకు ఒప్పుకున్నాడో తెలుసుకోలేని పరేంగిత జ్ఞానశూన్యుడు. రాజరాజు గుణదేవుని గొప్పగా గౌరవిస్తున్నాడనీ, తనకు అంత ప్రాధాన్యం ఇవ్వడం లేదనీ, అంచేత రాజు అభిమానం పొందడానికి ఆయనకు రెండో వివాహం చేయించి మంత్రాంగం విషయంలో తానే మాత్రం గుణదేవు నికి తీసిపోనని నిరూపించుకుందామనే తపనతో ఆయనకు వివాహ సన్నాహాలు చేసి విఫలయత్నుడయ్యాడు.

చిత్రాంగిని తన ప్రతిభతో శత్రువులపాలు గాకుండా సురక్షితంగా రాజ మహేంద్రవరం చేర్పించాడు గాని తాను మాత్రం ఆత్మరక్షణ చేసుకోలేక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పోయాడు. చివరకు రాజరాజు పంపిన సైన్యం వల్ల మాత్రమే శత్రువుల నుంచి బంధవిముక్తుడయినాడు.

అంతర్నాటకం జరిగేటప్పుడు రాజరాజు ప్రక్కనే కూర్చున్నాడు. వాస్తవాలు నాటకంలో ప్రదర్శిస్తున్నప్పుడు అవి తెలియని రాజరాజు యిదేమిటని అడుగుతుంటే ఏదో మభ్యపెట్టాలని ప్రయత్నించాడు. గుణదేవుని మంత్రాంగం ముందు ఈయన ప్రతిభ నిరుపయోగమైంది. చిత్రాంగి రంగప్రవేశం చేసినప్పుడు ఈయన పై ప్రాణాలు పైనే పోయాయి. చివరకు రాజును క్షమాభిక్ష వేడాడు.

ఈ నాటకంలో హరిశర్మ ఓ విధంగా ప్రతినాయకుడు. కైకేయి వల్ల రాముడు అరణ్యానికి వెళ్ళి రాక్షస సంహారం చేసినట్లు హరిశర్మ కుతంత్రంవల్లే చిత్రాంగీ సారంగధరుల వివాహం జరిగింది. ఈ విధంగాహరిశర్మ పరోక్షంగా మంచిపనే చేశాడు. చిత్రాంగికి సారంగధరుని చిత్రపటం చూపించడం, ఆయన ఖడ్గంతోనే వివాహం జరిపించడంవల్ల ఊరు పేరు తెలియని చిత్రాంగిని ప్రేమించిన యువరాజు మనోరథాన్ని ఈ విధంగా సఫలం చేశాడు.

ఇక తక్కిన పాత్రలు నారాయణరావు ఈ నాటకంలో సందర్భోచితంగానే సృష్టించారు. మాతృమూర్తిగా రత్నాంగిని, చిత్రకారుడిగా విశారదుని యుద్ధ భటునిగా సువేగుని, రాజసేవకునిగా వామనుని, కథానాయకుని వేడుక చెలికానిగా వైశ్వానరుని, న్యాయవాదులుగా వామదేవ విద్యాధరుల్ని, న్యాయస్థాన భటునిగా పాలకుని, రాజకీయోద్యోగిగా దండపాశికుని, తలారులుగా రోషణ, భీషణుల్ని, నాటకశాల నిర్మాతగా దమనుణ్ణి, రాజగురువుగా, నాటకప్రయోక్తగా మీననాథుని, యోగినినిగా శుభాంగిని, రాజు పరిచారికగా పుష్పాంగిని ఆయాపాత్రల ఔచిత్యాన్ని బట్టి సజీవచిత్రణ చేశారు.

చారిత్రక ఆధారాల ననుసరించీ, పాత్రల నామౌచిత్యం దృష్ట్యా రత్నాంగి, చిత్రాంగి మొదలైన పేర్లు ఎవరికీ లేవని నారాయణరావే పీఠికలో పేర్కొన్నారు. కానీ రత్నాంగి చిత్రాంగి పేర్లు ఈ కథలో ప్రచురం కాబట్టి నారాయణరావు ఈ పేర్లనే ఉంచారు. ఈ నాటకంలో ఇంకా స్త్రీ పాత్రలున్నాయి అంచేత ఆయా పాత్రలకు కూడ ఇలాంటి పేర్లే పెడితే బాగుంటుందని ఆలోచించిన కవి లలితాంగి, శుభాంగి, కనకాంగి, పుష్పాంగి అని ఈ విధంగా నామకరణం చేయడం ముదావహం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్రాభ్యుదయము - సమకాలీన సాంఘిక పరిస్థితులు

కావ్యప్రయోజనం ధర్మబోధ. కావ్యం చదువుతున్నప్పుడు అందులోని నీతి పాఠకుని ఆకర్షించగలదు తద్వారా పాఠకుడు చైతన్యవంతు డౌతాడని నిర్దిష్టంగా చెప్పలేము కాని, సహృదయుడైన పాఠకుడు రసానందం పొందడంతో పాటు ఆయా పాత్రల గుణశీలాదుల్ని అనుసరిస్తే బాగుంటుందేమో అనే అభిప్రాయానికి రాకపోడు. లోకంలో ఉత్తమ కావ్యపఠన ద్వారా ప్రభావితులైన వారు లేకపోలేదు రసము సహృదయ నిష్ఠము. సహృదయుడైన పాఠకుడు కావ్యంవల్ల ప్రభావితుడు కావడం అతిసహజమే. కావ్యానికి యింతటి శక్తి కల్పించాలంటే సామాజకుడికి అతి సన్నిహితమైన వాతావరణం అందులో సృష్టిస్తే బాగుంటుంది. పాఠకుడు కావ్యంలో తాదాత్మ్యం చెందడానికి దోహదకారి అవుతుంది. ఉదాహరణకు:- అభిజ్ఞాన శాకుంతలంలో శకుంతలను కణ్వమహర్షి అత్తవారింటికి పంపించిన ఘట్టం ఉంది ఈ ఘట్టం ప్రసిద్ధి పొందడానికి కారణం అందులో దైనందిన జీవితాల్లో సంభవించే అనుభవాలు అతిసహజంగా చిత్రించడమే. కాళిదాసు అపూర్వ కావ్య నిర్మాణ దక్షతకు ఈ సన్నివేశం మణిదీపిక.

అంచేత సమకాలీన సంఘంలోని ఆచార వ్యవహారాలు, కష్టనష్టాలు, ఔచిత్యవంతంగా, రసాభాసం కాకుండా కావ్యంలో కవి చిత్రించడం అభిలషణీయం. ఈ నాటకంలో నారాయణరావు సమకాలీన సాంఘిక పరిస్థితుల్ని ఎలా చిత్రించారో చూడవలసి ఉంది.

చిత్రాంగీ రాజరాజుల వివాహం పురస్కరించుకొని ప్రజలు నగరాన్ని అతివైభవంగా అలంకరించుకొన్నారు. పెండ్లికంటే సంతోష కార్యం ఏదీ లేదు కదా అంటూ ఈక్రింది పద్యాన్ని 'వామనుడు' అనే పాత్రద్వారా నారాయణరావు ద్వితీయాంకం ప్రారంభంలో చెప్పారు.

సీ॥ బహువిధ భూషణాంబర సమలంకృత
గాత్రులౌ బంధు వర్గములచేత
గాయక పాఠక కవి పరిహాసక
ప్రముఖ విద్యావినోదములచేత
వేణు మృదంగ నిస్సాణ వీణాముఖ్య
ఘనతర మంగళధ్వనులచేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భక్ష్యభోజ్యాన్నపానీయ లేహ్యాది
సుమనోజ్ఞతర భోజనములచేత

గీ॥ భవ్య పరిమళ ద్రవ్యసంపదలచేత
నవ్యతోరణ కాయమానములచేత
నొప్పునట్టి వివాహ మహోత్సవంబు
కరణి నేయుత్సవము ప్రీతిగలుగఁజేయు!

రాజరాజు కాలంలో ఇలాంటి వివాహ వేడుకలుండేవో లేదో కాని నేటి వివాహపు సందడులు యిలాగే ఉంటాయి.

పెండ్లి అంటే బంధువులకు ఆనందదాయకమే కాని యజమానులకు మాత్రం ప్రాణసంకటం అని నారాయణరావు ఇలా వ్యాఖ్యానించారు.

సీ॥ సుంతలో నలిగిపోఁజూచు చుట్టంబుల
మాటిమాటికి బ్రతిమాలలేక
పూఁట పూఁటకుఁ బంక్తి భోజనంబులకతి
లౌక్యులఁ దిరిగి పిల్వంగలేక
పాడితొలంగిపైఁబడు ధూర్తపైదిక
బృందములను దనియింపలేక
నగలుఁ గట్నములుఁ గానుకలు నిచ్చుకొనువేళ
లంగల్లు తగవు లోపంగ లేక

గీ॥ తలపఁనేవారికిని రాక తప్పనట్టి
నాకబలి నిష్ఠురములు వినంగలేక
కార్యభారము తమపైని గలుగువారు
పడెడుశ్రమమింత యనుచుఁ జెప్పంగవశమె.

గృహ యజమానుల యిక్కట్లు పై పద్యంలో కవి ప్రతిఫలింపజేశారు. ఇలాంటి అనుభవాలు ప్రతివారికి తారసపడుతుంటాయి. రసాభాసం కాకుండా కవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటకంలో పెండ్లి తతంగాలు గురించి వర్ణించారు. నారాయణరావు పెండ్లి తతంగాలు నిశితంగా పరిశీలిస్తుండేవారట.[1] ఆ పరిశీలనే ఈ పద్యానికి మూలం.

చిత్రాభ్యుదయము-నాటక లక్షణాలతో సమన్వయం

నారాయణరావు ఈ రూపకాన్ని తమ విపుల పీఠికలో నాటకంగా పేర్కొన్నారు. సంస్కృతంలోని దశవిధ రూపకాల్లో నాటకం ఉత్తమమైనది. ఈ నాటకం నాటక లక్షణాలతో కవి ఎలా సమన్వయం చేశారో పరిశీలించవలసి ఉంది. సాహిత్య దర్పణకారుడైన విశ్వనాథుడు నాటక లక్షణాలు వివరించాడు.[2]

నాటకంలో ఇతివృత్తం ప్రఖ్యాతం. పంచసంధులు, విలాసం, బుద్ధి (అభ్యుదయం) మొదలైన గుణాలతో సుఖ దుఃఖ సముద్భూతాలైన నానా రసాలతో నిండి ఉండాలి ప్రఖ్యాత వంశజుడు, రాజర్షి, ధీరోదాత్తుడు, ప్రతాపవంతుడు, గుణవంతుడు అయిన దివ్యుడు కాని, దివ్యాదివ్యుడు కానీ, నాయకుడుగా ఉండాలి. శృంగార వీరరసాల్లో అన్యతరం అంగిరసంగా ఉండాలి. తక్కిన రసాలు అంగరసాలుగా ఉండవచ్చు. నిర్వహణలో అద్భుతరసం నిబద్ధం కావాలి.

పైన పేర్కొన్న సూత్రాలకు అనుగుణంగా ఈ నాటకం ఎలా రూపొందిందో వివేచించవలసి ఉంది.

---

1. ఈ విషయాన్ని శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావుగారు నాతో స్వయంగా చెప్పారు.

2. "నాటకం ఖ్యాతవృత్తం స్యాత్ పంచసంధి సమన్వితం
విలాసర్ధ్యాది గుణవదుక్తం నానా విభూతిభిః
సుఖదుఃఖ సముద్భూత నానారస నిరంతరమ్
పంచాధికాదశపరాస్తత్రాంకాః పరికీర్తితాః
ప్రఖ్యాత వంశోరాజర్షిర్ధీరోదాత్తః ప్రతాపవాన్
దివ్యోఽథాదివ్యాదివ్యో వా గుణవాన్నాయకోమతః
ఏకఏవభవే దంగీ శృంగారోవీర ఏవవా
అంగమన్యే రసాస్సర్వేకార్యో నిర్వహణేఽద్భుతః"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇతివృత్తం[1]

ఇతివృత్తం నాట్య శరీరం. దాని విభాగం పంచసంధి పరికల్పితం. ఇది ప్రఖ్యాతం, కల్పితం, మిశ్రం అని మూడు విధాలు. నాటకంలోని ఇతివృత్తం ప్రఖ్యాతం అంటే ప్రసిద్ధం. ఇది ఆధికారికం, ప్రాసంగికం అని రెండు విధాలు. ప్రధాన కథ ఆధికారికం. కాగా ప్రసంగవశాత్తు చెప్పబడిన కథను ప్రాసంగికం అంటారు ప్రాసంగిక ఇతివృత్తం వల్ల ప్రధాన కథ మెరుగులు దిద్దుకుంటుంది.

ఈ నాటకంలోని ఇతివృత్తం ప్రఖ్యాతమే. కారణం-ఈ కథ 15వ శతాబ్దం నుంచి వినపడుతున్నది. ఇందులో ప్రాసంగిక ఇతివృత్తం ఏమీ లేదు.

నాటకఫలం ఎవరికి చెందుతుందో అతడే కథానాయకుడు. ఈ నాటకంలో నాటకఫలం చిత్రాంగీ సారంగధరుల వివాహం. అంచేత నాయకుడు సారంగధరుడు. నాయకునికి కార్యసిద్ధిలో మహాపురుషుల తోడ్పాటు ఉండాలి. ఈ నాటకంలో చిత్రాంగీ సారంగధరుల ప్రణయానికి సుబుద్ధి, గుణదేవుడు, మీననాథుడు మొదలైన మహాపురుషుల సహకారం ఉంది. నాటకం సుఖదుఃఖ సముద్భూతమై ఉండాలి. ఈ నాటకంలో సారంగధరునికి శిక్ష పడ్డప్పుడు దుఃఖము, ఆయన వివాహము సుఖావహమై హృద్యంగా ఉంది.

చిత్రాభ్యుదయము-పంచసంధులు

నాటకంలో పంచసంధులుంటాయి. ఇతివృత్త విభాగమే సంధి. ఇతివృత్తాన్ని రమణీయంగా చెప్పడానికి కవి ఓ ప్రణాళికను నిబద్ధం చేస్తాడు. అంటే బీజ, బిందు, పతాక, ప్రకరి, కార్యము అనే అర్థప్రకృతుల్ని, ఆరంభ, యత్న, ప్రాప్త్యాశ, నియతాప్తి, ఫలాగమం అనే కార్యావస్థలతో యథా

1. శ్లో॥ కీర్తితం ఇతి వృత్తంతు నాట్యస్య శరీరం పం
చభిః సంధిభిస్తస్యవిభాగస్యం ప్రకల్పితః
ఇతివృత్తం ద్విధాచైవ బుధస్తు పరికల్ప యేత్
ఆధికారిక యేకం స్యాత్ ప్రాసంగిక మథాపరమ్

(నా. శా. అధ్యా - 19)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంఖ్యంగా కలపడం చేత పంచసంధులు ఏర్పడతాయి.[1] ఈ నాటకంలో పంచ సంధులు ప్రవర్తిల్లిన విధానం వివరించవలసి ఉంది.

ముఖసంధి :- ఆరంభము బీజముల కలయిక, ఆరంభం అంటే ఔత్సుక్యం. కార్యాన్ని సాధించడానికి నాయకుడు చూపే ఉత్సాహం. నాయకుడు ఓ కార్యాన్ని సాధించదలచుకొని ఓ నిర్ణయం తీసుకొంటాడు. దీనినే బీజము అంటారు. ఆరంభ బీజాల కలయికే ముఖసంధి.

ప్రథమాంకంలో సారంగధరుడు చిత్రాంగి చిత్రపటాన్ని చూడడం ఆమెను భార్యగా పొందాలనుకోవడం జరుగుతుంది. చిత్రాంగి చిత్రపటం చూడాలనే ఔత్సుక్యం ఆరంభం. భార్యగా ఆమెను పొందాలనుకోవడం బీజము. ఈ రెంటి కలయికే ముఖసంధి.

ప్రతిముఖ సంధి :- కార్యసాధనకు ఉపాయం అవసరం. ఈ ఉపాయానికి సంబంధించిన స్మరణం, ఉత్కంఠ మొదలైన వాటితోకూడిన దానిని యత్నం అంటారు. అవాంతర కారణాలవల్ల ప్రథమ ప్రయోజనం మరుగున పడుతుంది. ఆ సమయంలో నాయకునికి బీజాన్ని స్మరణకు దెచ్చి కార్యాచరణ ప్రవణుణ్ణి గావించేది బిందువు. యత్న బిందువుల సమ్మేళనమే ప్రతిముఖసంధి.

చిత్రాంగి చిత్రపటాన్ని చూచి సారంగధరుడు ముగ్ధుడయ్యాడు. ఆమెను ప్రేమించాడు. అంతలోనే ఆయన రణరంగానికి వెళ్ళవలసి వచ్చింది. అక్కడ నుంచి తిరిగి వచ్చి ఆ చిత్రపట సుందరి వివరాల కోసం అన్వేషించి ఆమెను పొందాలని నిర్ణయించుకొంటాడు. ఆమెకై విరహాన్ని అనుభవించడం, స్మరణ ఉత్కంఠాదులు ప్రకటించడమే యత్నం. యుద్ధానికి సారంగధరుడు వెళ్ళడం

1.

కార్యావస్థలు		అర్థప్రకృతులు		పంచసంధులు
1. ఆరంభము	+	బీజము	=	ముఖ సంధి
2. యత్నము	+	బిందువు	=	ప్రతిముఖ సంధి
3. ప్రాప్త్యాశ	+	పతాక	=	గర్భసంధి
4. నియతాప్తి	+	ప్రకరి	=	అవమర్శ సంధి
5. ఫలాగమము	+	కార్యము	=	నిర్వహణ సంధి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చేత కార్య నిర్వహణ కుంటుపడింది. యుద్ధం నుంచి వచ్చి చిత్రాంగిని స్మరణకు తెచ్చుకుంటాడు. దీనిని బిందువు అంటరు. యత్నబిందువుల కలయికే ప్రతి ముఖసంధి.

గర్భసంధి :- ప్రాప్త్యాశ పతాకల కలయిక. ఫలం చేకూరుతుందో లేదో అనే ఉపాయాపాయ శంకలతో కార్యఫలలాభం అనిశ్చితమైతే దానిని ప్రాప్త్యాశ అంటారు. ప్రధాన కథకు అంగమై, తత్పోషకమై, దానితోపాటు కొంతదూరం వ్యాపించే కథ పతాక. ఇది పరార్థమై ప్రధాన ప్రయోజనాన్ని కూడ సాధించుకొంటుంది.

తృతీయాంకంలో ఉద్యానవనంలో విరహం అనుభవిస్తున్న సారంగ ధరుడు తన కార్యం సఫలం అవుతుందో కాదో అని సంశయాన్ని వెల్లడిస్తాడు. పూవుటీరంలో దాక్కున్న చిత్రాంగి కూడ ఇటువంటి సందిగ్ధంలోనే పడుతుంది. దీనినే ప్రాప్త్యాశ అంటారు. అనంతరం లలితాంగి సాకల్యునిగా మారడం, సారంగధరుని చిత్రాంగి మేడకు రప్పించడం పతాక. పై రెంటి కలయికే గర్భసంధి.

అవమర్శ సంధి :- నియతాప్తి, ప్రకరుల కలయిక. కార్యానికి అవరోధం కల్పించే అపాయం తొలగిపోవడం చేత ఈప్సితార్థం తప్పక సమకూరుతుందనే దృఢ నిశ్చయాన్ని నియతాప్తి అంటారు. ప్రధాన కథతో చాల దూరం వ్యాపించకుండా కొంత దూరం మాత్రమే నడిచే కథనం ప్రకరి అంటారు.

సారంగధరుడు చిత్రాంగి మేడకు రావడం నియతాప్తి. చిత్రాంగీ సారంగధరుల కలయికకు శుభాంగి యోగినిగా ప్రవర్తించడం ప్రకరి, వారి సంభాషణల ఫలితం చిత్రాంగి ఆత్మహత్య, సారంగధరునికి ఉరిశిక్ష. అవమర్శ లేక విమర్శ అనే శబ్దానికి విఘ్నం అనే అర్థం ఉంది కాబట్టి ఇక్కడ సారంగ ధరుని ప్రయత్నం, చిత్రాంగి పూనిక రెండూ విఫలం అవుతాయి అంచేత ఈ సంఘటన అవమర్శసంధికి ఉనికి పట్టయింది.

నిర్వహణసంధి :- ఫలాగమము, కార్యముల కలయిక. ఏ ఫలాన్ని ఆశించి పూనిక వహిస్తారో అది సంపూర్ణంగా లభించడమే ఫలాగమం. దేనిని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధించడానికి అపేక్ష కలిగి ద్దో, ఆరంభం దేనికి సంబంధించిందో, దేని సిద్ధి కొరకు సాధన సామగ్రి సమకూర్చబడిందో దానిని కార్యం అంటారు.

ఈ నాటకంలో గుణదేవుని బుద్ధి విశేషం చేత నాయకునికి ఫలం సంప్రాప్తించింది. ఇదే ఫలాగమం. అంతర్నాటక ప్రదర్శనం, రాజరాజు చిత్రాంగీ సారంగధరుల వివాహానికి ఒప్పుకోలు మొదలైన వాటి చేత కార్యం నిర్వహించబడింది. ఇదే నిర్వహణసంధి. ఈ విధంగా నారాయణరావు పంచ సంధుల్ని సమర్థంగా సమకూర్చి సంస్కృత రూపక మర్యాదల్ని ఈ నాటకంలో పాటించారు.

చిత్రాభ్యుదయము - రసచర్చ

ఈ నాటకంలో అంగిరసం ధర్మవీరం. ధర్మప్రతిష్ఠకు నాయకుడు చూపే వీరాన్ని ధర్మవీరం అంటారు. అసలు వీరరసానికి ఉత్సాహము స్థాయీ భావము. ప్రతి నాయకుడు ఆలంబన విభావము. అతడి ఉత్కర్ష ఉద్దీపన విభావము. చాతుర్యము, ఆమంత్రణము, స్థైర్యము, ప్రసాదము (అలజడి పొందకుండటం) మొదలైనవి అనుభావములు. క్రోధము, అభిమానము, హాసము వ్యభిచారుల, ఇక ఈ నాటకంలో ధర్మవీరం ప్రవర్తితమైన విధానం వివరించవలసి ఉంది.

చిత్రాంగీ సారంగధరులు పరస్పర చిత్రపట సంవీక్షణం వల్ల ప్రేమించుకున్నారు. హరిశర్మ కుతంత్రం వల్ల వారి ప్రేమకు విఘాతం కలిగింది. హరిశర్మ ప్రతి నాయకుడు కావడం వల్ల ఈయన ఆలంబన విభావము.

జరిగిన మోసాన్ని సర్వం వివరించి తనను చేపట్టవలసిందిగా అర్థించిన చిత్రాంగి అభ్యర్థనను తిరస్కరించాడు సారంగధరుడు. ఆమె సౌందర్యానికి గానీ ఆత్మ పరిత్యాగానికి గానీ కించిత్తు చలించక ధర్మమార్గాన్నే అనుసరించాడు సారంగధరుడు. ఇది ఉద్దీపన విభావము. మరణశిక్ష విధించినా చలించక సారంగధరుడు సుబుద్ధిని, రత్నాంగిని ఓదార్చడం అనుభావములు.

ఇక చిత్రాంగి కూడ ధర్మవీరం కోసమే పాటుపడింది. సారంగధరుని తన మేడకు రప్పించుకోవడం, తన మనోగతాన్ని ఆయనతో చెప్పడం, ఆత్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హత్యాయత్నం, అంతర్నాటకంలో నటించడం మొదలైన చైద్యాలన్నీ ధర్మవీరం క్రిందే వస్తాయి. అంచేత ఈ నాటకంలో అంగి రసం ధర్మవీరమే.

ఇక అంగరసాలు :- ద్వితీయాంకంలో రాజరాజు విజయభూపతిపై కోపించడం క్రోధరసం. తృతీయాంకంలో చిత్రాంగీ సారంగధరుల విరహ ఘట్టం శృంగారరసాత్మకం, వైశ్వానరుని సంభాషణ హాస్యరసం, పంచమాం కంలో చిత్రాంగి ఆత్మార్పణ కరుణరసం, సప్తమాంకంలో సారంగధరుడి మరణశిక్ష పట్ల ప్రజల, సుబుద్ధి, రత్నాంగి మొదలైనవారి విలాపాలు కూడ కరుణరసాన్నే పోషిస్తున్నాయి.

అష్టమాంకంలోని అంతర్నాటకంలో చిత్రాంగీ సారంగధరుల ప్రవేశం అద్భుతరసం. ఈ విధంగా ఈ నాటకంలో నారాయణరావు అంగరసాలను సందర్భోచితంగా ప్రతిష్ఠించారు.

భాష

నారాయణరావు ఉపయోగించింది సరళ గ్రాంథికభాష. దుర్గమ సమాసాలు, దురవబోధమైన పదజాలం వీరి రచనలో కనుపించవు. భాషావిషయంలో వీరు శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి వరవడినే అనుసరించారు. వీరి పద్యాలు ద్రాక్షాపాకంలో ఉంటాయి. నారాయణరావు పద్యరచన శతకాల్లోని పద్యాల్లాగా లోకజ్ఞానాన్ని, వ్యంగ్యాన్ని, అర్థస్ఫురణను, పరిణత శక్తిని ప్రతిఫలించేవిగా ఉంటాయి. మచ్చుకు కొన్ని ఉదాహరణలు.

తే.గీ. తనదు కన్నులు తనమోముఁగనఁగలేని
యప్పుడద్దంబు తోడ్పడినట్లు గానె
తాను దన దోషము లెఱుంగలేని యపుడు
పరులు తోడ్పడి వానిఁ జూపంగవలయు

తే.గీ. మంచికులమునఁ బాపి జనించెనేని
వాఁడె చెడుఁగాని చెడుటెట్లు వంశమెల్ల?
చెట్టునను నొక్క చెడుకాయ పుట్టెనేని
నదియెచెడుఁగాని చెట్టు పాడగుటయెట్లు?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణరావు అలంకార శోభాయుతమైన పద్యాలు కూడ ఈ నాటకంలో రచించారు. ఉదాహరణకు,

తే.గీ. శశిపయోజాతములు, భృంగ చంపకములు
జలదచంద్రికలు(గురంగ సర్పములును
వారణమృగేంద్రములు నైజవైరమెడలి
యమరె నీచాన యెడల(జిత్రాంగికాదె?

వచన రచనావిషయంలోకి వస్తే నారాయణరావు చక్కటి జాతీయాలు, సామెతలు ప్రయోగించి మృదువచన రచనాపద్ధతిని పాటించారు. ఈ నాటకంలో వీరు ప్రయోగించిన సామెతలు ఇవి.

1. ముదిసిన వాని కామమును ముని కోపమును ముందువెనుక లెఱుగవు.
2. మొదటి భార్య మొర్రోయని మొత్తుకొనుచుండ(దగుదునని రెండవ భార్య కొరకు ధారులాడుట నాపని కాదు.
3. ఏటి బురదలో దిగి ఆబోతు చిక్కుపడినట్లు
4. హృదయ దౌర్బల్యము కలవారి కన్నియు సంశయములే
5. ఒక కాల మండెనని విలపించు వారితో ఎప్పటికైన వర్షము కురియక మానదు, మేఘము కొఱకెదురు చూచుచుండుము అని చెప్పుదురా?
6. తులసి వనమందు(బుట్టిన గంజాయి మొక్కవలె

వీటిని సందర్భోచితం అందంగా పొందుపరిచారు

నాంది

చం॥ గరిమ(బదార్థ రాసుల జగంబు సమస్తమెవండు నింపె స
త్కరుణ బజాళికై మఱియు(దత్ప్రజల సృజించెనెవ్వ(డీ
ధర(దనకీర్తికై బుధవతంస చకోరసుధాంశు(డట్టి యీ
శ్వరు(డు సముద్ధరించు మిము శాశ్వత సౌఖ్యవరప్రదాతయై॥

ఈ పద్యంలో భగవదాశీర్వాదం ప్రయుక్తమైంది. ఇందులో 'సుధాంశుడు' అనే పదం సారంగధరుని సూచిస్తుంది. సర్వసాధారణంగా నాటకాల్లో నాందీ పద్యం ఒక్కటే ఉంటుంది, కానీ ఈ నాటకంలో ఇంకా రెండు పద్యాలున్నాయి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తావన

నారాయణరావు తన గ్రంథాలన్నింటిని అంకితం చేసిన శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావును ప్రస్తావనలో సూత్రధారుని చేత ఎంతో గొప్పగా ప్రశంసింప జేశారు. తన గురువైన శ్రీ పాడి వేంకట నారాయణ గారిని నటి ద్వారా ప్రశంసింపజేశారు. చిత్రాభ్యుదయాన్ని నవీనవస్తు నిస్తులమైన నాటకంగా పేర్కొనడం విశేషం.

ప్రస్తావనలో రెండవ ముద్రణ ప్రతిలో నారాయణరావు కీర్తనలు కూడా చేర్పించడం విశేషం. అప్పటికే తెలుగునాటక రంగస్థలంపై కీర్తనలకు విశేషమైన ఆదరణ లభించడంచేత వీరు వాటిని వ్రాశారు. స్వతహాగా వీరు సంగీత విద్వాంసులు కావడం మూలాన కీర్తనలకు హిందూస్థానీ మట్లతో రాగ తాళాదులు కూడా పేర్కొన్నారు.[1]

తోడిరాగం - ఆదితాళం

ఉదా :- వానకారు సుఖంబుఁగోరు వారి కింపు ఘటించెడున్
మానసముఁరంజిల్లఁజల్లనిమారుతము వీఁతెంచెడున్

అంకం

నాయకుని చరిత్రను ప్రత్యక్షంగా చూపేదీ రస భావ యుక్తమైనదీ, శబ్దార్థాల గూఢతలేనిదీ, ఏకదిన ప్రవర్తితమైన కథను వివరించేదీ అంకం అంటారు. నాటకంలో అయిదు మొదలు పది అంకాలుండవచ్చు. అంకాలను రంగాలుగా విభజించడం పాశ్చాత్యా రూపక సంప్రదాయం.

ఈ నాటకంలో ఎనిమిది అంకాలున్నాయి. విశేషమేమిటంటే నారాయణ రావు అంకాలను రంగాలుగా విభజించలేదు. తక్కిన వీరి రూపకాలన్నింటిలోను రంగవిభజన కన్పిస్తుంది.

---

1. వీరేశలింగం కూడ మాళవికాగ్నిమిత్రం మొదలైన నాటకాలలో పద్యాలతోపాటు ప్రత్యామ్నాయంగా అదనంగా కొన్ని కీర్తనలు వ్రాశారు. వేదం వేంకటరాయశాస్త్రి నాటకాలలో కూడ కీర్తన లుండేవి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థోపక్షేపకాలు

ఇతివృత్తం సూచ్యం అసూచ్యం అని రెండు రకాలు. రసవంతాలైన అంశాలు అంకాలలో రూపమానమవుతాయి. నిద్ర, మరణం మొదలైన నీరసములైన విషయాలు సూచ్యములౌతాయి. సూచ్యములయ్యే విషయాలను ఐదు విధాలుగా ప్రతిపాదిస్తారు. వీటినే అర్థోపక్షేపకాలు అంటారు. అవి 1. విష్కంభం 2. ప్రవేశకం. 3. చూళిక. 4. అంకాస్యం. 5. అంకావతారం

విష్కంభం

జరిగిన, జరగబోయే కథాంశాల్ని సంక్షిప్తంగా తెలిపేదానిని విష్కంభం అంటారు. ఇది మధ్యమపాత్ర ప్రయుక్తమైతే శుద్ధ విష్కంభమనీ మధ్యమ, నీచ పాత్రల ప్రయుక్తమైతే మిశ్ర విష్కంభమని అంటారు.

ఈ నాటకంలో విష్కంభం ఏడు ఎనిమిది అంకాల మధ్య ఉంది. మీననాథ శిష్యుడైన దమనుడు రాజరాజు సేవకుడు వామనుడు ప్రవేశించారు. వీరి సంభాషణ ద్వారా పూర్వకథ అయిన హరిశర్మ బంధ మోక్షణం జరుగబోయే అంతర్నాటకం మొదలైన విషయాలు ప్రసక్తమవుతాయి. వీళ్ళిద్దరూ మధ్యమ పాత్రలు కాబట్టి ఇది శుద్ధ విష్కంభం.

ఈ నాటకంలో ప్రస్తావనా చూళికలు లేవు.

అంకాస్యం

అంకాంతంలోని పాత్రలు ఉత్తరాంకార్థం సూచించడం అంకాస్యం అంటారు.

ద్వితీయాంకంలో చిత్రాంగి నగరానికి వచ్చినట్లు రాజరాజు సూచిస్తాడు. తృతీయాంకంలో చిత్రాంగి ప్రవేశిస్తుంది. చతుర్థాంకంలో సారంగధరుడు యోగిని దగ్గరకు వెళతాననడం, పంచమాంకంలో అదే జరుగుతుంది. షష్ఠాంకంలో యువరాజుకు మరణదండన విధించబడింది. వధ్యచిహ్నాలతో ఆయన సప్తమాంకంలో ప్రవేశించాడు. ఈ విధంగా పూర్వాంకాల ద్వారా ఉత్తరాంకాల అర్థం సూచన చేయబడింది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అంకావతారం

విష్కంభాదులచేత వ్యవహితం కాకుండ పూర్వాంకాల్లోని పాత్రలు ఉత్తరాంకాల్లో కూడ అసూచితంగా ప్రవేశించడాన్ని అంకావతారం అంటారు.

ఈ నాటకంలో ప్రథమాంకంలోని రాజరాజు అసూచితంగానే ద్వితీయాంకంలో ప్రవేశించడం, తృతీయాంకంలోని లలితాంగి అసూచితంగా చతుర్థాంకంలో ప్రవేశించడం, పంచమాంకంలోని లలితాంగీ సారంగధరులు అసూచితంగా షష్ఠాంకంలో ప్రవేశించడం- వీటిని అంకావతారం అనవచ్చు.

భరతవాక్యం

నాటకం శుభాంతం కావాలని ప్రాచీనుల అభిమతం. నాటకాంతంలో నాయకుడు గానీ, ప్రధాన పాత్రలుగానీ భగవద్భక్తితో కూడుకొని ఆశీర్వాద పూర్వకమైన శుభోదర్కమైన పద్యాన్ని చదువుతారు. ఇదే భరతవాక్యం.

ఈ నాటకంలో సారంగధరుడు భరతవాక్యాన్ని పఠిస్తాడు.

చిత్రాభ్యుదయము - ప్రథమ ముద్రణ

ఈ నాటకం 1908లో నారాయణరావు రచించినా ప్రథమ ముద్రణ మాత్రం 1909లో శ్రీ బుద్ధిరాజు నాగేశ్వర జగన్నాథరావుచే ఏలూరు 'రామమోహన ముద్రాక్షరశాలలో జరిగింది. మొదట్లో ఈ నాటకంలో ఆరు అంకాలున్నాయి.[1] ప్రస్తుతం లభ్యమవుతున్న 1932లో ప్రచురితమైన ద్వితీయ ముద్రణ ప్రతిలో ఎనిమిది అంకాలు కన్పిస్తున్నాయి. కథాగమనంలో, సన్నివేశ కల్పనంలో పాత్రచిత్రణలో కూడ ప్రథమ ముద్రణ ప్రతికి ద్వితీయ ముద్రణ ప్రతికి వ్యత్యాసం బాగా కన్పిస్తున్నది.

పాత్రల విషయంలోకూడ ప్రథమ ముద్రణకు ద్వితీయ ముద్రణకు అంతరువు కనిపిస్తుంది.

1. భాపుకుడు :- ప్ర ము[2]లో ఇతడు న్యాయస్థానభటుడు. ద్వి.ము[3]లో ఈ పేరు

---

1. ప్రథమ ముద్రణ ప్రతి గౌతమీ గ్రంథాలయం-రాజమండ్రిలో ఉంది.
2. ప్రథమ ముద్రణ
3. ద్వితీయ ముద్రణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లేదు. ఇతని స్థానంలో 'పాలకుడు' అనే పాత్రను ప్రవేశపెట్టారు.

2. ప్రాడ్వివాకుడు :- ప్ర.ము.లో ముఖ్య న్యాయాధిపతి, కాగా ద్వి.ము.లో 'న్యాయాధిపతి'గా ఈ పాత్ర మార్చబడింది.

3. వామదేవుడు, విద్యానాథుడు విశ్వేశ్వరుడు, గదాధరుడు ప్ర.ము.లో న్యాయాధిపతులు కాగా ద్వి.ము.లో వీరి సంఖ్య తగ్గిపోయి, వామదేవుడు, విద్యాధరుడు అనే పాత్రలే మిగిలాయి.

4. కాత్యాయనుడు :- ప్ర.ము.లో న్యాయస్థాన లేఖరి కాగా ద్వి.ము.లో ఈ పాత్రలేదు.

5. సాధ్యపాలకుడు :- ప్ర ము.లో న్యాయ స్థానానికి కావలసిన వారిని పిలిచేవాడు. ద్వి.ము.లో ఈ పాత్ర లేదు.

6. రోషణుడు, భీషణుడు :- రాజభటులు, ద్వి.ము.లో రోషణ, ఘోషణులున్నారు.

7. ప్రథముడు, ద్వితీయుడు :- సారంగధరుని మిత్రులు, ద్వి.ము.లో వీరులేరు.

8. సౌమ్యుడు :- రాజకీయోద్యోగి. ఈ పాత్ర ద్వి.ము.లో లేదు.

9. సుందరాంగి :- చిత్రాంగి పరిచారిక. ద్వి.ము.లో ఉంది. ఈమె యోగినిగా నటించింది కానీ ద్వి.ము.లో పాత్రల పరిచయంలో సుందరాంగి ఉంది కానీ నాటకంలో మాత్రం లలితాంగి ఈమెను శుభాంగిగా పేర్కొంటుంది. ఈ సుందరాంగియే విజయభూపతి సేనల బారి నుంచి తప్పించుకొని వచ్చిందని ద్వి.ము.లో పేర్కొనబడింది. కానీ శుభాంగి పాత్ర ప్ర.ము.లో ఉంది. ఈ పాత్ర ద్వి.ము.లో లేదు. ముద్రణ తప్పేమో లేదా మరే కారణం వల్లనో సుందరాంగిని శుభాంగిగా లలితాంగి పేర్కొంటుంది. ప్ర.ము.లో శుభాంగి ద్వారపాలకురాలు ద్వి.ము.లో ద్వారకాపాలకురాలు లేదు.

10. లతాంగి :- లలితాంగిలాగే ఈమె చెలకత్తె. ద్వి.ము.లో ఈ పాత్రలేదు.

ఈ విధంగా కవి ప్ర ము.లో ఉన్న పాత్రలకంటే ద్వి.ము.లో పాత్రలు తగ్గించి ప్రదర్శనకు అనుగుణంగా కథాగమనంలో వేగాన్ని పెంచారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాత్రచిత్రణ విషయంలో కానీ కథాగమనంలో కానీ ప్ర ము.కు, ద్వి.ము. అంతరువులు ఉన్నాయి.

ప్ర.ము.లో రాజరాజుకి చిత్రాంగిని వివాహం చేసుకోవాలనే కోరిక ఉంది. ద్వి ము.లో రాజరాజు వివాహానికి విముఖుడు.

ప్ర.ము.లో మూడవ అంకంలో చిత్రాంగీ సారంగధరుల సంభాషణలు సుదీర్ఘాలు. ద్వి.ము.లో వారి సంవాదం దీర్ఘం కాకుండా సముచితంగా ఉంది.

భాపుకుడనే న్యాయస్థాన భటుడు లతాంగి గృహానికి వచ్చి న్యాయాధికారి శ్రీముఖాన్ని ఆమెకు ఇస్తాడు. ఇది ప్రవేశకం. ఇందులో లలితాంగి, శుభాంగులను చెరలో ఉంచినట్లు వెల్లడైంది. లతాంగి పాత్ర కానీ పై విషయం కానీ ద్వి.ము.లో లేనేలేవు.

రాజవ్యవహారాలు విమర్శించవచ్చా లేదా అని ప్రాడ్వివాకులు తర్కవితర్కాలు చేస్తారు. ఇది నారాయణరావు న్యాయశాస్త్ర పరిశీలనకు నిదర్శనం, అయినా ఈ చర్చ ప్ర.ము.లో సుదీర్ఘంగా జరిగి కొంత అనౌచిత్యానికి దారి తీసింది. ఈ విషయం ద్వి.ము లో తక్కువగా చెప్పబడింది.

ప్ర.ము.లో నన్నయభట్టారకుని ప్రసక్తి ఉంది. చిత్రాంగి మరణంవల్ల రాజరాజుకి మృతాశౌచం ఉందా లేదా అని వైదిక సభ జరిగితే నన్నయ ఖడ్గ వివాహం శాస్త్రదూరం కాబట్టి లేదన్నారట. ఈ సన్నివేశాన్ని పూర్తిగా కాక పోయినా కొంత ద్వి.ము.లో పరిహరించారు.

ప్ర.ము.లో న్యాయస్థానం దృశ్యం సుదీర్ఘంగా సాగింది. ద్వి.ము.లో సముచితంగా పరిష్కృతమైంది. ప్ర.ము.లో ప్రాడ్వివాకుల వాదోపవాదాలు సుదీర్ఘంగా సాగుతాయి. ఇది ప్రేక్షకులకు అంత రుచ్యం అనిపించదు. అంచేతనే ఇది చాలవరకు ద్వి.ము.లో తగ్గించబడింది.

ప్రథముడు, ద్వితీయుడనే సారంగధరుని మిత్రులు వధ్యశాలకు వెళ్లే తమ మిత్రుణ్ణి చూసి విపరీతంగా విలపిస్తారు. కాని ద్వి.ము.లో సుబుద్ధి మాత్రమే దుఃఖించినటు చెప్పారు.

బహుశః ఈ నాటకాన్ని ప్రేక్షకుల మిత్రుల సలహాలను బట్టి మార్పులు చేర్పులు చేసి నారాయణరావు రంగస్థల ప్రదర్శనకు సులభతరం చేసి ఉంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గుర్తుంచుకోవలసిన విషయం ఏమిటంటే ద్వి.ముద్రణ 1932 లో జరిగింది. అప్పటికే నారాయణరావు కీర్తిశేషులైనారు. బహుశః నారాయణరావు ముందే సవరణలు చేసిన శుద్ధప్రతిని తయారుచేసి ఉండవచ్చు. ప్ర.ముద్రణ హక్కులు నారాయణరావుకే చెందాయి. ద్వి.ముద్రణలో హక్కులు వీరితమ్ములు శ్రీ భోగరాజుకి చెందినట్లు అప్పు పుస్తకం తెలియజేస్తుంది. అంచేత భోగరాజు స్వయంగా ద్వి.ముద్రణ చేయించి ఉంటారు అనేది యథార్థం.

చిత్రాభ్యుదయం - వ్రాత ప్రతి

ఈ నాటకానికి మూలమైన ప్రతి 'ఎక్సర్ సైజ్' పుస్తకం పది పుటలున్న వ్రాతప్రతి ఒకటి శ్రీ కె పి నారాయణరావుగారి దగ్గర ఉంది. అందులో మిశ్ర విష్కంభంతోపాటు ద్వితీయాంకం కొంత ఉంది. ఉన్నంతవరకు ఆ వ్రాతప్రతిని ముద్రిత ప్రతితో పోల్చడం జరిగింది. రెండింటికి దగ్గిర పోలికలున్నాయి. కానీ ముద్రిత ప్రతికి ఇది మాత్రం పూర్తిగా మాతృక కాదు.

మిశ్ర విష్కంభంలో ఉద్యానవనమార్గంలో కంచుకి వామనుడనే పాత్రలు ప్రవేశించి విజయ పురాధీశ్వరుడగు చండవర్మ హరిశర్మను, నకిలీ పెండ్లికూతురిని బంధించి తీసుకొనిపోవడం, చిత్రాంగి చెలికత్తెలతో రాజమహేంద్రవరం రావడం, మంచిరోజు కాదని ఆమెను పురప్రవేశం చేయించకుండా గోదావరి ఒడ్డున తోటలోని మేడలో ఉంచడం, పశ్చిమదేశ ప్రభువులను జయించి యువరాజు తిరిగిరావడం, ఖడ్గవివాహం తరువాత నిజంగా జరగవలసిన యువరాజు పెండ్లి గురించి రాజు ఏమీ మాట్లాడకపోవడం మొదలైన విషయాలకు సంబంధించిన సంభాషణ ఉంది.

ప్రథమ ముద్రణ ప్రతిలో ఈ సందర్భంలో మిశ్రవిష్కంభం కాక ప్రవేశకం ఉంది. ఇందులో వామనుడున్నాడు. కంచుకి బదులు కేశవుడున్నాడు. చండవర్మ విజయభూపతిగా మారాడు. వివాహ సందర్భంగా పట్టణం అలంకరించారని చెప్పబడింది. పశ్చిమదేశ ప్రభువులకు బదులు దక్షిణ చాళుక్యుల జయించిన యువరాజు కళ్యాణపురం నుంచి వచ్చినట్లు చెప్పబడింది. వ్రాతప్రతిలో కంచుకికి ఉన్న 'ఒడలు దాపక....' అనే పద్యం వామనుడికి మార్చబడి, క్రొత్తగా కేశవునికి 'బహువిధ భూషణాంబర; సుంతలో నలిగిపోజూచు....'

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనే రెండు పద్యాలు చేర్చబడ్డాయి. ఇలాంటి మార్పులతో విషయం దాదాపు ఒకటిగా ప్రథమ ముద్రణ ప్రతిలో కన్పిస్తుంది.

వ్రాతప్రతిలోని ద్వితీయాంకం కథ ఆరు పుటలు మాత్రమే లభ్యం, అందులో చిత్రాంగీ లతాంగులు వనవిహారం చేస్తుండగా ఆ సమయంలోనే యువరాజు కూడ ఏకాంత విహారానికి రావడం, చిత్రాంగీ లతాంగులు పొదరింటిలో దాక్కోవడం, యువరాజు విరహం, నర్మసఖుని ఆగమనం మొదలైన విషయాలున్నాయి.

ఇందులో యువరాజుకి ఏడు పద్యాలున్నాయి. వానిలో 1. అతులిత లీలజిత్తరువునందు, 2. ఊరు పేరు నెఱుంగని అనే పద్యాలు కొట్టివేయబడి, ఊరు పేరు నెఱుంగని- అనే పద్యానికి బదులు 'పేరు తెలియని....' అనే పద్యం వ్రాయబడి ఉంది. ఇందులో వైశ్వానరునికి రెండు పద్యాలున్నాయి.

ముద్రిత ప్రతిలో ఈ సన్నివేశం పెంచబడింది. మొదట్లో ఉద్యానవనం చతుశ్శాలా భవనంలో చిత్రాంగీ లతాంగులతోపాటు లలితాంగి అనే మరో చెలికత్తెకూడ ఉంది. వారి ప్రయాణంలో జరిగిన యుద్ధంలో తన పరిచారికలు మరణించినందులకు రాకుమార్తె దుఃఖపడితే ఆమె నోదార్చిన తరువాత స్నానానికి సర్వం సమకూర్చడం కోసం నిష్క్రమిస్తుంది. అనంతరం చిత్రాంగీ లతాంగులు వినవిహారం చేస్తారు. మిగిలిన కథ వ్రాతప్రతిలోనిదే. అయితే ఉద్యానవన వర్ణన పెంచబడింది. అక్కడక్కడ క్రొత్త వాక్యాలు చేర్చడం, ఉన్నవి మార్పు చేయడం జరిగింది. లిఖిత ప్రతిలో ఉన్న పద్యాలతోపాటు యువరాజుకు 1. కలవు సమస్త సంపదలు, 2. భూరితంపు, 3. ఎవడు తన్ను వరింపని- ఈ మూడు పద్యాలు, వైశ్వానరునకు 'మేలిమి పసిండి....' అనే పద్యం పెరిగాయి. అయితే వ్రాతప్రతిలో కొట్టివేయబడిన (యువరాజుకి) రెండు పద్యాలు కూడ ముద్రణ ప్రతిలో గ్రహింపబడ్డాయి. కొట్టివేయబడిన పద్యాల్లో 'ఊరుపేరు నెఱుంగని' అనే పద్యానికి బదులుగా వ్రాయబడిన క్రొత్త పద్యాన్ని తీసుకోకుండా ముద్రిత ప్రతిలో ఆ కొట్టివేయబడిన పద్యాన్నే గ్రహించడం జరిగింది.

మొత్తంమీద చూస్తే ఈ లిఖిత ప్రతి మొదట వ్రాయబడిన నాటకమనీ, తరువాత నారాయణరావు దీనిని అనుసరించి సంభాషణలను, వర్ణనలను పెంచు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంటూ చిన్నచిన్న మార్పులతో మరొక వ్రాత ప్రతిని తయారుచేసుకొని ఉంటారనీ, అదే ప్రథమ ముద్రణ ప్రతికి ఆధారమనీ ఊహించవచ్చు.

చిత్రాభ్యుదయం - సారంగధరేతివృత్తంతో తక్కిన వారు రచించిన నాటకాలతో తులనాత్మక పరిశీలన

చిత్రాంగీ సారంగధరుల యితివృత్తాన్ని ఎందరో మహాకవులు రూపకాలుగా రచించారు. అన్నీ గ్రంథాలు ఇప్పుడు లభించడంలేదు. ఈ చిత్రాభ్యుదయాన్ని ప్రముఖ కవులు రచించిన నాటకాలతో తులనాత్మక పరిశీలన జరపడం సముచితం. శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు రచించిన 'విషాద సారంగధరము', చలంగారి 'చిత్రాంగి' నాటకాలతో తులనాత్మక పరిశీలన జరపడం సముచితం గనుక స్థాలీపులాకంగా ఈ అంశం నిర్వహించడం జరిగింది.

విషాద సారంగధరము

చిత్రాంగి సారంగధరుల కథను మొదటగా రూపక సాహిత్యంలో ప్రవేశపెట్టిన ఘనత శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులవారికే దక్కింది. వీరు 1887లో 'విషాదసారంగధరము' అనే పేరుతో నాటకాన్ని వెలయించారు. ఈ నాటక ప్రారంభంలో వీరు మంచి పీఠికను వెలయించారు. పేరునుబట్టే ఇది 'ట్రాజెడీ' అని సులభంగా ఊహించవచ్చు. తెలుగులో మొదటి విషాదరూపకం ఇదే. ఆచార్యులవారికి ఆంగ్ల రూపకాలతో పరిచయం ఉండడంవల్ల ఈ నాటకాన్ని సారంగధరుడి మరణంతో పూర్తి అయ్యేలా విలక్షణంగా రచించారు. తెలుగు రూపక సాహిత్యంలో ఇది ఒక అపూర్వ సృష్టి.

శ్రీ రామకృష్ణమాచార్యులు చేమకూర వేంకటకవి ప్రబంధాన్ని చాల వరకు అనుసరించారు. కొన్ని అనౌచిత్య సందర్భాలను పరిహరించారు. వేంకటకవి చిత్రాంగిని వేశ్యగా చిత్రించగా ఆచార్యులవారు చిత్రాంగిని భోజరాజు కుమార్తెగా చెప్పారు. వీరు రాజమహేంద్రవరం ప్రసక్తే చేయక రాజరాజు మాళవ దేశస్థుడనే చెప్పారు. సారంగధరుడికి వివాహం చేయాలనే సంకల్పంతో రాజరాజు ఆయన చిత్రపటాన్ని హిరణ్యుడు, విభావసుడు అనే బ్రాహ్మణుల ద్వారా అనేక దేశాలకు పంపాడు. హిరణ్యుడు విదర్భరాజపుత్రిక చంద్రకళాదేవి పటం తెచ్చాడు. విభావసుడు భోజరాజ పుత్రిక చిత్రాంగి పటం తెచ్చాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చిత్రాంగి సారంగధరుని చిత్రపటం చూసి ఆయనను ప్రేమించి తన సందేశాన్ని సారంగధరునికి విన్నవించమని విభావసునికి చెప్పింది. కానీ విభావసుడు సారంగధరుడికి ఈ విషయం చెప్పలేదు. కారణం చిత్రాంగి చిత్రపటం రాజరాజుకి నచ్చడంవల్ల ఆమెను రాజే వివాహం చేసుకోవాలని నిశ్చయించాడు. చిత్రాంగి వలపు సారంగధరునికి తెలియకపోవడానికి విభావసుని తప్పిదమేనని కవి కథను ఈ విధంగా మలుపు తిప్పారు.

రాజరాజు వేటకు వెళ్ళడం, సారంగధరుని పావురాలాట, చిత్రాంగి యింటికి వెళ్ళవద్దని సుబుద్ధి సారంగధరునికి చెప్పడం, చిత్రాంగి సారంగధరుడి పావురాన్ని బంధించడం, సారంగధరుడు చిత్రాంగి మందిరానికివెళ్ళడం, చిత్రాంగి తన మనోగతాన్ని వెల్లడించడం, సారంగధరుడు తిరస్కరించడం, చిత్రాంగి ఆయనపై కక్ష వహించడం, వేటనుంచి తిరిగివచ్చిన రాజరాజు చిత్రాంగి మందిరం ప్రవేశించడం, చిత్రాంగి సారంగధరునిపై నేరారోపణ చేయడం, కొలువులో నేరవిచారణ జరిపి రాజరాజు సారంగధరునికి శిక్ష విధించడం, రత్నాంగి తనకు పుత్రభిక్ష పెట్టమని రాజును అర్థించడం, సారంగధరునికి శిక్ష అమలు జరపడం, రాజరాజు నిర్వేదం—ఈ అంశాలన్నీ చేమకూర వారి శ్రవ్యప్రబంధం నుంచి ఆచార్యులవారు గ్రహించారు.

న్యాయస్థానంలో సారంగధరుడి నేరంపట్ల సుదీర్ఘ వాదప్రతివాదాలు ఆచార్యులవారు కల్పించడం వారి న్యాయశాస్త్ర పాండిత్యానికి నిదర్శనం. ఈ విధంగా వీరు ఆకాశవాణి అవసరాన్ని పరిహరించారు. చేమకూర వారి యమకాలను ఆచార్యులవారు కూడ అక్కడక్కడ ప్రయోగించారు. చేమకూరవారి మత్స్యేంద్ర నాథుని మాత్రం వీరు పరిగ్రహించలేదు. సారంగధరుడి మరణానంతరం రాజరాజు నిర్వేదం చెందుతాడు. ఈడుకాని వివాహం చేసుకోవద్దని ప్రబోధిస్తాడు. ఇంతటితో నాటకం ఆగిపోతుంది.

చిత్రాంగి ఎంత కఠినాత్మురాలైనా ఆమెలోకూడ మంచిచెడ్డల భావసంఘర్షణ వెలయించారు ఆచార్యులవారు. అలాగే రాజరాజు కుమారునికి శిక్ష విధించి రహస్య భవనంలో దుఃఖిస్తాడు. వీరిద్దరి చిత్తవృత్తుల్ని కవి చక్కగ విశదీకరించారు. విశేషం ఏమిటంటే- నాటినుంచి నేటివరకు ఆంధ్రదేశంలో అన్నిచోట్లా ఈ నాటకమే విస్తృతంగా ప్రదర్శించబడుతూ ఉంది. చిత్రాభ్యుదయము నాటక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనా ప్రణాళిక వేరు ఈ నాటక రచనా విధానం వేరు. ఈ రెండు నాటకాలు రసవత్తరాలే.

చలంగారి 'చిత్రాంగి'

నవ్యులలో అత్యంత నవ్యులు చలం. వీరు 'చిత్రాంగి' నాటకాన్ని 1921లో వ్రాశారు. చిత్రాంగి కులస్త్రీ. సారంగధరుణ్ణి చిన్ననాటినుంచీ ప్రేమించింది. చిత్రాంగి తండ్రి గతించాడు. ఈమె జమీందారు యుగంధరవర్మ తమ్ముని కుమార్తె. రాజరాజుకి ఈయన సామంతుని వంటివాడు. రాజరాజు చిత్రాంగీ సారంగధరులకు వివాహం చేయాలని సంకల్పించుకొని యుగంధరవర్మ దగ్గరకు వచ్చాడు. కానీ రాజరాజు ఆత్మీయుడు, మంత్రి అయిన జగన్నాథం సలహా, ప్రేరణకొద్దీ తానే చేపట్టాడు. ఈ విధంగా చిత్రాంగీ సారంగధరుల ప్రణయంలో ప్రళయం పుట్టింది. రాజు ఊళ్ళో లేనప్పుడు సారంగధరుడు చిత్రాంగి దగ్గరకు వచ్చాడు అయినా వారిద్దరిలోను కాముక భావంలేదు. ఊరి నుంచి వచ్చిన రాజు ఈ విషయం తెలుసుకొని సారంగధరుని అనుమానించి కాళ్ళు చేతులు నరకమని ఆజ్ఞాపించాడు ఈ విషయం తెలుసుకొని చిత్రాంగి సారంగధరుణ్ణి కలుసుకొనేసరికి శిక్ష విధించబడింది. పర్యవసానమే చిత్రాంగి ఆత్మహత్య. ఈ విధంగా చలం ఈ నాటకాన్ని విషాదాంతం చేశారు. ఈ నాటకం చదువుతున్నంతసేపూ ఓ సాంఘిక నాటకం చదువుతున్నట్లు అనుభూతి కలుగుతూ ఉంటుంది. చారిత్రక వాసనలు ఎక్కడాలేవు. పద్యాలు కూడ లేవు. వ్యవహారిక భాషలో చలం దీన్ని వ్రాశారు.

పాత్రచిత్రణలో చలం సిద్ధహస్తులు. రాజరాజును కామాంధుణ్ణిగా, జగన్నాథం చేతిలో ఓ కీలుబొమ్మగా, అస్తిత్వం లేనివాడుగా, నీతిబాహ్యుడిగా చిత్రించారు. జగన్నాథం దుష్టత్వానికి ప్రతీక. హరిశర్మకు జగన్నాథానికీ పోలికలున్నాయి. రాజుకు చేరువ కావడమే ఇద్దరి ఆకాంక్ష. జగన్నాథం చిత్రాంగిని మానసికంగా భయపెట్టి దుర్ముహూర్తమైనా పెండ్లి జరిపిస్తాడు. రాజరాజుతో చిత్రాంగి పెండ్లికి ఒప్పుకోకపోతే తన అన్నయ్యతో వివాహం జరిపించి దేశాంతరం పంపిస్తానంటాడు. రాజరాజుతో పెళ్ళికి ఒప్పుకోవడం కేవలం సారంగధరుణ్ణి చూస్తూనైనా గడపడానికే. అంతటి అనురాగ హృదయ ఈమె. ఈమెలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హైందవ స్త్రీకున్న వీరత్వం కూడ లేకపోలేదు, కనుకనే ఆత్మహత్య చేసుకొని తన ప్రియుని చేరుకుంది.

సారంగధరుడు సాత్త్వికుడు. కొన్ని సందర్భాలలో ఇతడు భీరువు. తాను నిర్దోషినని తండ్రికి ఎంతగానో విన్నవించుకొన్నాడు. అంతే తప్ప తిరుగుబాటు చేయలేకపోయాడు.

సుబుద్ధిని చిత్రాంగి సోదరుడిగా చిత్రించడం చలం ప్రత్యేకత. తన సోదరికి అన్యాయం జరగడానికి కారణభూతుడైన జగన్నాథాన్ని ఇతడు చంపాడు. ఈ నాటకానికి శ్రీ గిడుగు రామమూర్తి పంతులు పీఠిక వ్రాయడం విశేషం.

చిత్రాంగీ సారంగధరుల పూర్వానురాగం, మంత్రుల దుష్టచేష్టలు వివరించడంలో నారాయణరావుకు, చలంకు సామ్యం కనిపిస్తుంది. వీరిద్దరికీ స్త్రీ జనోద్ధరణ పట్ల ఆసక్తి ఉంది. 'చిత్రాభ్యుదయం'లో చిత్రాంగి ధైర్యంతో కష్టాలన్నీ దాటి లక్ష్యాన్ని సాధించింది. కాని చలం చిత్రాంగి మరోలోకం అంటూ వుంటే సారంగధరుని కలుసుకోవచ్చని ఆత్మహత్య చేసుకొంది. బలవంతంగా రాజరాజు చిత్రాంగిని పెళ్ళాడాడనీ, ఇలాంటి బలవంతపు వివాహాలు దేశంలో జరుగుతున్నాయని చలం ఈ నాటకం ద్వారా తమ ఆవేదనను వెలిబుచ్చారు. మొత్తంమీద ఈ నాటకం ఔచితీవంతంగానే ఉంది.

ఏదిఏమైనా సారంగధరుని కథలోని అశ్లీలాన్ని పరిహరించి ఔచిత్యవంతమైన మార్పులు చేసినవారిలో ప్రథములు నారాయణరావేనని చెప్పవచ్చు.

చిత్రాభ్యుదయం - ప్రశంసలు

ఎన్ని నాటకాలు రచించినా నారాయణరావుకి 'చిత్రాభ్యుదయం' అంటే చాలా మక్కువ. బహుశః అది తన మొట్టమొదటి నాటకం కావడమే కావచ్చు.

నారాయణరావు తమ 'ధూమశకట ప్రహసనము'లో ఇద్దరి వ్యక్తుల మధ్య 'చిత్రాభ్యుదయం' గురించి సంభాషణ జరిపించారు. అందులో ఓ వ్యక్తి ఆనాడు ఏయే ప్రముఖులు ఈ నాటకం మెచ్చుకొన్నారో ఇలా చెప్తాడు.

'నీతిదకృతి చిత్రాభ్యుదయంబిది నిత్యశోభ నెగడెడుగాతన్' అని శ్రీ కొక్కొండ వేంకటరత్నం పంతులు అన్నారట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"పామరజన హృదయ సీమలం బ్రవహించుటంజేసి రానురాను రసము చెడి కలుషితమైన యాప్రసిద్ధ భారతీయోత్తమ క్షత్రియేతివృత్త స్రవంతిని శౌచప్రతిపాదకంబును, ఉదారగుణోపేతంబును అగునటుల సంస్కరించి"రని చెన్నాప్రెగడ భానుమూర్తిగారు ప్రశంసించిరట.

"తెలుగు భాషలో నిదివరకిట్టి నాటకము వ్రాయబడలేదు" అని ఆంధ్ర కేసరి పత్రిక పొగిడింది.

సీ. తగునుపమలఁగాళిదాస సత్కవిసాక్షి
నయస్వభావోక్తిషేక్స్పియరు సాక్షి
న్యాయ మార్గమున నన్నయ భట్టునగుసాక్షి
తఱరు నల్లికను బెద్దన్నసాక్షి
మధురశైలికిఁ గూచిమంచి తిమ్మన సాక్షి
భూరిశ్లేషల భట్టుమూర్తి సాక్షి
కవితా రసమున వేంకటకవి యొకసాక్షి
ఘనవాక్పటిమను దిక్కన సాక్షి

గీ. పూర్వకవి పుంగవులతోడి పొత్తుఁ గలసి
నట్టికాళ్ళకూరినారాయణాఖ్యసుకవి
యైన నీకీర్తి జగముల నల్లుటరుదె
యౌర ! సంతోషకరము చిత్రాభ్యుదయము" - అని గుంటూరు కోర్టు ప్లీడరు లక్ష్మీనారాయణ పంతులు ప్రశంసించారట.

15-5-1912 మనోరంజనిలో విషయసూచిక క్రింద ఈ నాటకాన్ని గురించి ఓ ప్రకటన ఉంది. అందులో దీనిని గురించి కొందరు పెద్దల అభిప్రాయాలు ఇలా ఉన్నాయి.

1. 'మీరు ప్రాచీన కథయందు గల్పించిన మార్పులకును వాటికై యుపపాదించిన కారణంబులకును మిక్కిలి సంతసించితిని'

—శ్రీ వేదము వేంకటరాయశాస్త్రి

2. 'అయ్యా ! తమ చిత్రాభ్యుదయ కవనము సరసమై, మృదువై, ధారాళమై చదువువారికి నానందము గలిగించునదిగా నున్నది. గ్రంథ పీఠికలోని విషయములు శ్లాఘ్యములు ! —శ్రీ వడ్డాది సుబ్బరాయకవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. 'ఈ నాటక మందలి కథాకల్పనలు మిక్కిలి విచిత్రమై చదువువారికి చిత్రకావ్యము (Novel) వలె ముందుముందేమి కథ చూపట్టువచ్చునో యనునట్లు రుచులు గొలుపుచు చిత్రాభ్యుదయమను పేరునకుం దగి యున్నది. కవిత్వము లలితమై మనోహరముగ నున్నది. కల్పనలు కూడ క్రొత్తవయి హృదయంగమముగ నున్నవి'-అని మనోరమ పత్రిక వ్యాఖ్యానించింది.

4. 11-4-09 బందరు బై ॥ప్రస్సు॥

అయ్యా, మీ కార్డు చేరినది. సెలవులలో చదువుదమని మీ నాటక మింతవఱకుఁ జదువ మొదలిడలేదు. ఈ మధ్యస్థాలీపులాక న్యాయమునఁ జదివి చూచితిని. కవిత్వ భాగము సరసముగానే యున్నది. తక్కిన పీఠికలోని కొన్ని యంశములును, నాందిలోని యంశములు కొన్నియు, ఇతి వృత్త విషయమును నాకొక తీరుగనున్నవి. 'లోకోభిన్న రుచిః' కావున నదియంత పాటింపవలసి యుండదు. మీ కింకను నిట్టి గ్రంథ రచనయందు భగవంతుఁడు ప్రోత్సాహము కలిగించుఁగాక

చిత్తగింపుడు

శతావధాని చెళ్ళపిళ్ళ వేంకటశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. పద్మవ్యూహం

ఇది నారాయణరావు రచించిన రెండవ నాటకం. చిత్రాభ్యుదయం చారిత్రక నాటకం కాగా ఇది పౌరాణిక నాటకం. దీని రచనా కాలం 1919. పౌరాణిక నాటకాలు విస్తృతంగా వెలువడుతున్నకాలం అది. అందువల్ల నారాయణరావు అందరి కవుల లాగానే పౌరాణి కేతివృత్తం స్వీకరించి మహాభారతంలోని ద్రోణపర్వం నుంచి అభిమన్యువధా ఘట్టాన్ని 'పద్మవ్యూహం' అనే నాటకంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది ఆనాటి ప్రేక్షకుల అభినందనలు చూరగొన్నారు.

1919 లో దొరతనం వారి ఆ సంవత్సరపు నివేదికలో ప్రకటించబడిన ఆంధ్ర గ్రంథాలలో అగ్రగణ్యంగా గుర్తింపుపొంది ప్రశంసలందుకొన్న నాటకం ఇది. దీనిని మొదటగా విజయనగరం మహారాజావారు ప్రదర్శింపజేసి ప్రథమ ప్రయోగ గౌరవం దక్కించుకొన్నారు. సర్వజన ప్రదర్శన సౌలభ్యం కోసం కవి ఈ నాటకంలో ఓ అంకాన్ని తీసివేశారు.

ఈ పద్మవ్యూహ యితివృత్తమే ఓ పద్మవ్యూహం. వీర, రౌద్ర, అద్భుత బీభత్స కరుణ రసాలకు ఇది నిలయం. భారతంలో ద్రోణ పర్వానికి విశేష ప్రాముఖ్యమే ఉంది. సంస్కృత భారతంలో ఈ ప్రాముఖ్యం ఇలా ఉగ్గడించడం జరిగింది.

శ్లో॥ సంగ్రహాధ్యాయ బీజోవై పౌలోమాస్తీక మూల వాన్
సంభవస్కంధ విస్తారః సభారణ్యా విటంక వాన్
అరణీ పర్వరూపాఢ్యో విరాటో ద్యోగసార వాన్
భీష్మపర్వ మహాశాఖో ద్రోణపర్వపలాశ వాన్

(1-1-88-89)

ఇక్కడ 'పలాశవాన్' అనేది ద్రోణ పర్వానికి వర్తిస్తున్న విశేణం. దీనికి పచ్చనిది, క్రూరమైనది, ఒక రాక్షసుడు, కింశుకము, పత్రము, రేకు అనే

---

1. ఈ విషయాన్ని నారాయణరావే పీఠికలో స్వయంగా చెప్పుకొన్నారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అర్థాలున్నాయి. ద్రోణపర్వంలో యోధానయోధులు సంహరించబడ్డారు. ఇరు సైన్యాలకు ఘోరయుద్ధం జరిగింది. అద్భుత, రౌద్ర, బీభత్స రసాలకు నెలవైన రాక్షస సంహారం కూడ జరిగింది. ఈ పర్వం భయంకర సంఘటనతోపాటు ధర్మసూక్ష్మాలకు, ఆపద్ధర్మాలకు ఆకరమై చర్చలకు కారణమైంది.

ఇటువంటి కథను స్వీకరించి నారాయణరావు చక్కటి కార్యకారణ సంబంధాలతో సర్వజనాకర్షణీయమైన నాటకంగా తీర్చిదిద్దారు. అభిమన్యు వధా ఘట్టానికి సంబంధించిన కొన్ని విషయాలకు కార్యకారణ సంబంధం పొసగనట్టుగ కవికి స్ఫురించింది. ఈ విషయంలో ఈయనకు కొన్ని ఆశంకలు కలిగాయి. ఈ ఆశంకలవల్ల కథాకథనంలో వెలితి ఏర్పడుతుందని భావించిన కవి చిన్న చిన్న మార్పులతో ఈ నాటకాన్ని రచించారు. ఇతివృత్తం అందరికీ తెలిసిందే అయినా నారాయణరావు మూలకథకు ఎలా మెరుగులు పెట్టి నాటకాన్ని రచించారో స్థాలీపులాకంగా తెలుసుకోవడం ఎంతైనా అవసరం.

నాటకేతివృత్తం

భీష్మార్జునుల మధ్య యుద్ధం జరిగింది. గాంగేయుడి దివ్యాస్త్ర ప్రభావం వల్ల అర్జునుడు మోహితుడయినాడు. తండ్రి నిస్సహాయతను గమనించిన అభిమన్యుడు భీష్మునిపై తలపడినాడు. తాళధ్వజాన్ని కూల్చాడు. కార్ముక ఖండనం చేశాడు. గత్యంతరం లేక భీష్ముడు శక్తి ఆయుధాన్ని ప్రయోగించగా అది అభిమన్యుని చేతిని గాయపరచింది. అనంతరం అర్జునుడు తేరుకొని భీష్మునిపై తలపడడం వల్ల అభిమన్యుడు ఆ ప్రదేశం విడిచి వెళ్ళాడు.

పాండవ శిబిరంలో సుభద్ర విషాద వదనంతో తన కుమారుడైన అభిమన్యునికి సైంధవునివల్ల అపాయం జరుగగలదని శ్రీకృష్ణునికి విన్నవించుకుంటుంది. అరణ్యవాస కాలంలో పాండవులచేత అవమానితుడైన సైంధవుడు తపస్సుచేసి పరమేశ్వరుని కటాక్షం పొంది యుద్ధరంగంలో పాండవుల్ని ఒక్కరోజు నిరోధించే స్తంభనాస్త్రాన్ని పొందుతాడు.

ఉత్తర గర్భవతి. ఈ విషయం కుంతీదేవికి చెప్పమని సుభద్ర తన చెలికత్తె మందారికను పంపిస్తుంది. దారిలో మందారికను చూచిన దుస్సల అర్జునుడు యుద్ధంలో తన కొడుకును చంపాడనీ, అందుకు ప్రతీకారంగా తన భర్త సైంధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుడు అభిమన్యుని చంపగలడనీ ఈ విషయం సుభద్రకు చెప్పమని ఆమెతో హెచ్చరించింది. సుభద్ర ఈ విషయం శ్రీకృష్ణుడికి చెప్పగా ఆమెకు కృష్ణార్జును లిద్దరూ ధైర్యం చెబుతారు. భవిష్యత్తులో సంభవించనున్న అభిమన్యుని వధకు ప్రేరణకర్త దుస్సల అనేది కవికల్పనగా గుర్తుంచుకోవాలి.

భీష్ముని ప్రతాప విస్ఫూర్తి ముగిసింది సైన్యాధిపత్యం ఎవరికి కట్ట బెట్టాలో అర్థంకాని రారాజు శకుని సలహాను అర్థిస్తే యుద్ధంలో ధర్మరాజును పట్టి ఇవ్వగలిగినవారికే సైన్యాధికార పదవి ఇచ్చేట్టు ప్రకటించవలసిందిగా రారాజుకు సలహా యిచ్చాడు శకుని ఈ విషయం దుర్యోధనుడు సభలో ప్రక టించగా కర్ణుడే ద్రోణుడి పేరు ప్రతిపాదించి బలపరిచాడు. ధర్మరాజుతో పాచిక లాడడానికే ఆయనను పట్టి యిమ్మన్నట్లు సుయోధనుడు వివరించగానే భార ద్వాజుడు యుధిష్ఠిరుణ్ణి పట్టి యిస్తానని శపథం చేశాడు. సేనా నాయకుడిగా ఆ పిమ్మట సుయోధనుని పూజలందుకొంటాడు.

చేతికి గాయమైన అభిమన్యుడు మూడురోజులపాటు యింటిదగ్గర విశ్రాంతి పొందుతాడు క్రితం రాత్రి తనకు వచ్చిన దుస్స్వప్నాన్ని ఉత్తర చెప్పినా అభిమన్యుడు లక్ష్యంచడు అంతలోనే సుభద్ర వచ్చి ధర్మరాజు శత్రువులకు చిక్కిన విషయం అభిమన్యుడికి చెప్పింది. సంశప్తకుల ఆహ్వానాన్ని పురస్క రించుకొని అర్జునుడు వారిపై యుద్ధానికి సరస్వతీ హ్రద ప్రాంతానికి వెళ్ళాడు. భీముడు మరొకవంక వెళ్ళాడు. అప్రధృష్యమూ అనభిగమ్యమూ అయిన పద్మ వ్యూహంలో మొండిధైర్యంతో ధర్మజుడు ప్రవేశించాడు. ధర్మరాజును సుయో ధనునికి పట్టి యివ్వాలనుకొన్న ద్రోణుడు వ్యూహానికి ముఖస్థానంలో ఉన్నా అలసిపోయినట్లుగా అభినయించడం వల్లనే యుధిష్ఠిరుడు మొగ్గరంలో ప్రవేశిం చాడు.

ఈ విషయం అభిమన్యుడు తెలుసుకొన్నాడు. ద్రౌపదీ, సుభద్రల ఆశీ ర్వాదాలతో సర్వసన్నద్ధుడై సమరభూమికి వచ్చాడు సౌభద్రుడు. పద్మ వ్యూహంలో చిక్కిన ధర్మరాజును దుర్యోధనుడు యుద్ధరంగం నుంచి దూరంగా తీసుకొని వెళ్ళి జూదానికి ప్రోత్సహిస్తాడు. ధర్మరాజు అంగీకరించకపోగా దుష్ట చతుష్టయం ఆయన చుట్టుముట్టారు. ఆ సమయంలోనే అభిమన్యుడు ప్రవేశించి కర్ణుని విరథుని చేశాడు. దుశ్శాసనుడు పలాయనమైనాడు. దుర్యోధనుడు కూడ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరాజితుడైనాడు. అంతలో ఘటోత్కచుడు కూడ అభిమన్యుడి చెంత చేరాడు. హైడింబుడు ధర్మరాజును ఆకాశయానం ద్వారా మొగ్గరం నుంచి దూరంగా తీసుకొని వెళ్ళాడు.

అభిమన్యుడి ధాటికి ఓర్వలేక మొగ్గరంలో సైన్యం చెల్లాచెదరు అవుతుంది. అప్పుడు ద్రోణుడు వ్యూహముఖస్థానాన్ని సైంధవుడికి అప్పగించి లోపలకి ప్రవేశించాడు. పాండవవీరులను వ్యూహముఖంలో ఉండి నిలువరించే శక్తి లేని సైంధవుడు చిరకాలోపార్జితమైన స్తంభనాస్త్రాన్ని ప్రయోగించి ధృష్టద్యుమ్న సాత్యకి ప్రభృతులను స్తబ్ధులుగా చేశాడు.

మొగ్గరంలో అభిమన్యుడి వీరవిహారం వర్ణనాతీతం. కర్ణుడు సొమ్మసిల్లాడు. సుయోధనుడు పలాయనం చెందాడు. అశ్వక, రుక్మధరులు మరణించారు. కృపుడు మూర్ఛిల్లాడు. దుర్యోధన కర్ణులు ఒక్కచోట చేరి అభిమన్యుని ఎదిరించడ మెలాగ అని ఆలోచిస్తుంటే, సమయానికి సైంధవుడు వచ్చాడు. కూటయుద్ధంలో అభిమన్యుని రథ, తురగ, సూత కార్ముకాల్ని ఏకకాలంలో భగ్నంచేసి నేలకు దించి చీకాకు పరిచి చంపవచ్చని సైంధవుడు ఉపాయం చెప్పాడు. కర్ణ దుర్యోధనులు ఆమోదించారు. ఘటోత్కచుడు ఈ సమయంలో అభిమన్యుణ్ణి చేరకుండా అతనిపై అలంబసుణ్ణి ప్రయోగించాడు సుయోధనుడు.

అధర్మ యుద్ధంలో కర్ణుడు అభిమన్యుడి కార్ముక ఖండనం చేశాడు. శల్యుడు గుర్రాలను, కృపుడు సూతుణ్ణి, సుయోధనుడు రథాన్ని భగ్నం చేశారు. అప్పుడు సౌభద్రుడు ఖడ్గపాణియై కురువీరులతో తలపడ్డాడు. కర్ణుడు ఆ ఖడ్గాన్ని కూడ ఖండించాడు. చివరకు అభిమన్యుడు శత్రువుల శరవర్షాన్ని తప్పించుకోవడానికి రథచక్రం అడ్డుపెట్టుకొన్నా దానినికూడ నాశనం చేశారు. గద పట్టుకొని అభిమన్యుడు కర్ణుణ్ణి, శల్యుణ్ణి, సుయోధనుణ్ణి ఎదిరించాడు. చేతి గాయం చెదరి రక్తసిక్తమై అభిమన్యుడి చేతిలోనుంచి గద జారిపోతుంది. అదను చూసి శల్యుని చాటు చేసుకొని సైంధవుడు బల్లెంతో అభిమన్యుణ్ణి పొడిచాడు. తత్ఫలితంగా అభిమన్యుడు వీరస్వర్గం అలంకరించాడు.

అభిమన్యుడి వధ వల్ల పాండవుల విషాదం తారస్థాయి నందుకొంది. దహన సంస్కారాల నిమిత్తం అభిమన్యుడి కళేబరాన్ని వెదకడానికి ఆ రాత్రి పాండవులు కురుక్షేత్రానికి వెళ్ళి కొనఊపిరితో ఉన్న ఆయనను చూశారు. తండ్రు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లను గుర్తించి అభిమన్యుడు అస్పష్టంగా 'సైంధవుడు' అనే పదం ఉచ్చరించాడు. విగత జీవుడయినాడు. క్రోధోద్దిక్తుడైన అర్జునుడు మరుసటిరోజు ప్రొద్దు క్రుంకక ముందే సైంధవుడి తల త్రెంపుతాననీ లేపోతే అగ్నిప్రవేశం చేస్తాననీ కఠోర ప్రతిజ్ఞ చేశాడు.

ద్రోణుడు తన నాల్గవనాటి యుద్ధంలో సైంధవుణ్ణి రక్షించడానికి పద్మ, శకట, సూచీ వ్యూహాలు పన్ని మొగ్గరముఖంలో తానే స్వయంగా మోహరించాడు. కానీ సుయోధనుడి అభ్యర్థన మేరకు ద్రోణుడు మొగ్గర ముఖస్థానాన్ని కర్ణుడికిచ్చివేసి సైంధవ రక్షణభారాన్ని వహిస్తాడు.

కర్ణుణ్ణి ఓడించి అర్జునుడు వ్యూహంలో ప్రవేశించాడు. కురువీరులు అర్జునుని ధాటికి తట్టుకోలేకపోయారు. అతిలోకోత్తరమైన పాతాళగంగ సమాకర్షణం చేసి అర్జునుడు అశ్వాల దప్పిక తీరుస్తాడు. అంతలో సుయోధనుడు ద్రోణాచార్యుడిచ్చిన కవచం ధరించి పార్థునితో తలపడ్డాడు. ఆ కత్తళం దుర్భేద్యం. ఇది గ్రహించిన శ్రీకృష్ణుడు దుర్యోధనుని పరిహాసమాడాడు. కవచ ప్రభావంచేత దుర్యోధనుడు పార్థుని ఓడించినా ఆ కీర్తి ద్రోణుడికే చెందుతుందని కోడిగము లాడాడు. రోషపూరితుడైన దుర్యోధనుడు కత్తళం తీసివేసి అర్జునునితో తలపడి ఓడి, పారిపోతాడు.

అర్జునుడు చక్రవ్యూహం వరకు వచ్చాడు. అంతలో ఓ విచిత్రం జరిగింది. సైంధవుడి రూపంలో అలంబసుడు పుష్పక విమానంపై ఆకాశంలో సంచరిస్తూ ఉంటాడు. ఆకాశ సైంధవుని పట్టుకోవడానికి ఘటోత్కచుడు వెళ్ళాడు.

కురువీరులు సైంధవుడిని కప్పిపుచ్చారు. సాయంత్రం అయింది. అప్పుడు మేఘాస్త్రం వేయమని అర్జునుణ్ణి ఆదేశించాడు శ్రీకృష్ణుడు. పార్థుడు మేఘాస్త్రం ప్రయోగించగా కౌరవులు సూర్యుడు అస్తమించాడని సంతోషించారు. ఆ సమయంలో అర్జునుడు సైంధవుడి తల త్రుంచాడు. పార్థుడి ప్రతిజ్ఞ నెరవేరింది. చివరగా శ్రీకృష్ణుని భరతవాక్యంతో నాటకం సమాప్తమవుతుంది.

ఈ కథకు భారతంలోని కథకు చాల మార్పులు ఉన్నాయి. కవికి కలిగిన ఆశంకల మూలంగా ఈ మార్పులు చేయడం జరిగింది. ఇక నారాయణరావుకి కలిగిన ఆశంకలు ఏవిటో వాటిని ఎలా నివారించి కార్యకారణ సంబంధాలతో రూపక రచన చేశారో పరిశీలిద్దాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మొదటి శంక :- "ద్రోణుడు ధర్మరాజును పట్టి ఇవ్వడానికై పద్మ వ్యూహమును పన్నినట్లున్నది. ధర్మరాజునకు తద్భేదనోపాయమే తెలియనప్పు డతడందు ప్రవేశించుననుకొనుట గానీ, తన్మూలముగా బట్టవచ్చుననుకొనుటగానీ, యవకాశ మెక్కడిది?"

ఈ విషయం చర్చించే ముందు మూలంలో ఈ ఘట్టాన్ని పరిశీలించవలసి ఉంది. ద్రోణుని సైన్యాధికార పదవీ నిర్ణయంపట్ల కొంత తర్జన భర్జనలు జరిగాయి. ఈ పదవిని ప్రాణమిత్రుడైన కర్ణునికివ్వాలా? లేదా ధనురాచార్యుడికే పట్టం గట్టాలా? అనేది వివాదాస్పదంగా మారింది. భీష్ముడు శరతల్పగతుడయినాడు. కనుక కర్ణుడు యుద్ధసన్నద్ధుడయ్యాడు.

ఇక్కడ దుర్యోధనుడి స్కంధావారంలోని రాజులు రాధేయుని పట్ల మొగ్గు చూపుతున్నారు. ఇది గ్రహించిన రారాజు సైన్యాధిపతిగా ఎవరిని నియమించాలో కర్ణుణ్ణే అడిగాడు. కర్ణుడు యిచ్చిన సమాధానం ఆయన సహృదయతకు నిద ర్శనం.

శ్లో॥ సర్వ ఏవ మహాత్మన ఇమే పురుషసత్తమాః

....

....

జిగీషంతోఽసురాన్ సంఖ్యే కార్తికేయమివా సురాః[1]

(భార, ద్రో. ప. ఆ - ౯)

పై భావాన్ని తిక్కన కూడ కొంత మెరుగులు దిద్ది తెలుగులో కర్ణునిచేత

---

1. "ఓ కురురాజా! ఇట చేరిన వీరులందరూ అసామాన్యులే. ప్రతి ఒక్కరూ కూడ సేనాధిపత్యానికి తగినవారే. జ్ఞానయుక్తులు. బలవిక్రమ సంపన్నులు, ప్రతిజ్ఞులు. అందరు ఒకేసారి సేనాపతులు కావడం సంభవించదు కదా విశిష్ట గుణాలున్న ఎవడో ఒకడు అధికారిగా తక్కినవారిని నడపాలి. ద్రోణుడు తప్ప ఎవరధికారులైనా కురువీరులకు మాత్సర్యం కలుగు తుంది. అది నీకు నష్టం. ద్రోణుడు సర్వులకు ఆచార్యుడు. అతడు నాయకుడైతే ఆ పదవిని మరెవ్వరు ఆశించరు. కనుక ఆయనే అధి పత్యం వహించడం మేలు. కార్తికేయుని అనుసరించి నడిచే దేవసైన్యాల వలె ద్రోణాచార్యుని అనుసరించి మనం కౌంతేయులతో పోరాడుదాం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పలికించాడు.1 ఈ సన్నివేశంలో కర్ణుని వ్యక్తిత్వం ఉజ్జ్వలంగా ప్రకాశిస్తుంది కర్ణుని సమాధానం విన్న దుర్యోధనుడు ద్రోణుని సర్వసైన్యాధిపత్యం నిరహించవలసిందనీ తమను రక్షించమని అర్థించాడు. ద్రోణుడు అంగీకరించగా పట్టాభిషేకం వేదోక్తంగా జరిపించాడు సుయోధనుడు. ఆ సమయంలో ద్రోణుడు దుర్యోధనుని వరం కోరుకోమంటాడు. దూరాలోచన లేని దురాలోచనపరుడైన దుర్యోధనుడు కర్ణదుశ్శాసనులతో ఆలోచించి ధర్మరాజును పట్టిమ్మనీ, ఆయనతో జూదం ఆడించి మళ్ళీ అరణ్యాజ్ఞాత వాసాలకు పంపుతానని తన అజ్ఞానాన్నంతా ద్రోణునితో ప్రజ్ఞగా తెలియపరచాడు. అర్జునుడు సమీపంలో లేనప్పుడు మాత్రమే ధర్మరాజుని పట్టి యిస్తానని యుక్తియుక్తంగా ద్రోణుడు షరతు పెట్టాడు. ఈ విధంగా భారద్వాజుని సైన్యాధికార నిర్ణయం ముగిసింది. ఈ సన్నివేశాన్ని నారాయణరావు నాటకంలో ఎలా మలచారో చూడండి.

సర్వసైన్యాధికార పదవీ నిర్ణయ విచికిత్సలో ఊగిసలాడుతున్న సుయోధనుడి దగ్గరకు శకుని వస్తాడు. భారతంలో ఈ సందర్భంలో శకుని ప్రవేశం గానీ ప్రమేయంగానీ లేదు ఇది కేవలం కవి కల్పన. శకుని కుటిల నీతిజ్ఞుడు. మూర్ఖుడైన దుర్యోధనునికి ఆద్యంతమూ మూర్ఖత్వాన్ని నూరిపోసి ఆతని పత

---

1. తిక్కనగారి తీర్పు ఈ విధంగా ఉంది.

సీ. అధిప ! నీయోధులయందు సేనాపతి
త్వమునకుఁ జాలనివారుఁ గలరె
యందరు నయవిక్రమాది గుణంబుల
మానసీయుల యట్టులైన నెల్ల
వారి ముఖ్యులఁ జేయవచ్చునే యొక్కరు
గైకొన్న మత్సరగ్రస్త బుద్ధి
నన్యులు విపరీతులై కలంగక యుండు
వాఁడు గావలయు నెవ్వరును ద్రోణుఁ

తే. గీ. దనినఁ గాదన రాతండు యర్హుఁడాధి
పత్యమునకు నాచార్యుండు బ్రాహ్మణుండు
వివిధరణ కోవిదుఁడు వయోవృద్ధుఁడధిక
బలుఁడు శూరుండు గట్టుము పట్టమతని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నానికి కారకుడైనవాడు. అటువంటి శకునితో రారాజు సంప్రదించాడు అన్నది నాటకోచితమైన కల్పన. ధర్మరాజును పట్టి తెచ్చిన వారికే సర్వసైన్యాధికార పదవి కట్టబెడతానని వెల్లడించాల్సిందిగా సుయోధనుడికి సలహా యిచ్చాడు శకుని, దుర్యోధనుడు కౌరవ స్కంధావారంలో అలా ప్రకటించేసరికి కర్ణుడే మొదటగా లేచి ఆ గౌరవం ద్రోణాచార్యుడికే యివ్వవలసిందిగా చెప్పాడు. మహాభారతంలో కర్ణుడు చూపించిన ఉచితజ్ఞతనే ఇక్కడ కవి కర్ణ పాత్రలో ప్రదర్శింపజేశారు. ఒక షరతులా ప్రకటించేసరికి వీరత్వంతో ఊగిపోతున్న ద్రోణుడు తానే ధర్మజుణ్ణి జీవగ్రాహంగా పట్టి యిస్తానంటాడు. ఈ సన్నివేశంలో నారాయణరావు ద్రోణాచార్యుని మానసిక మూర్తిని నిరూపిస్తూనే వీరత్వానికి ప్రాముఖ్యం కలిగించారు.

భారతంలో ద్రోణుడి మనస్తత్వం మేరునగ సమానంగా ఉదాత్తంగా, గంభీరంగా తీర్చిదిద్దబడింది. ఇక్కడ నారాయణరావు కల్పనకూడ సముచితంగానే ఉంది. ధర్మజుణ్ణి పట్టి యిచ్చిన తరువాత ఆ ధర్మస్వరూపుని ఏం చేస్తారో ముందుగానే అడిగి తన శంక తీర్చుకొన్న తర్వాతే ప్రతిజ్ఞ చేశాడు ద్రోణుడు. అందువల్ల ఈ కల్పన మూలకథకు బాధాకరం కాకుండ పాత్రౌచిత్యాన్ని నాటకీయంగా మరింత ప్రౌఢంగానూ ప్రజ్ఞాసమున్మేషితంగానూ తీర్చిదిద్దుతూ చక్కని సన్నివేశంగా రూపొందింది.

ఇక ద్రోణుడు తన ప్రతిజ్ఞ నెరవేర్చుకొన్నదీ లేనిదీ భారతాన్ననుసరించి పరిశీలించవలసి ఉంది. భారతం ప్రకారం- ద్రోణుని ప్రతిజ్ఞ తెలిసి ధర్మరాజు నిర్వేదం చెందుతూ ఉంటే అర్జునుడు తాను ప్రాణాలతో ఉండగా అది సాధ్యం కాదని అన్నకు దిటవు కలిగించాడు. ఈ నిబ్బరంతో యుధిష్ఠిరుడు యుద్ధ రంగంలో ప్రవేశించాడు.

సేనా నాయకత్వం వహించిన ద్రోణుడు మొదటిరోజు శకట వ్యూహం పన్నగా, పాండవులు క్రౌంచ వ్యూహం అమర్చారు. వ్యూహం మధ్యభాగంలో ధర్మరాజు ఉన్నాడు. ఆరోజు భారద్వాజుడు భయంకరమైన యుద్ధం చేసి ధర్మజుని ముట్టడించాడు. పాండవ సేనలో హాహాకారాలు మిన్నుముట్టాయి. అది గ్రహించి అర్జునుడు తెగిపడిన చుక్కలాగా ప్రత్యక్షమై గురునితో తలపడి తీవ్ర యుద్ధం చేశాము. ఈ విధంగా ధర్మజుని పట్టుకోలేక ద్రోణుడు విఫలమనోరథుడయినాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రెండవరోజు కుంభసంభవుడు దుర్యోధనుడితో అర్జునుడి సమక్షంలో ధర్మజుని పట్టడం కష్టసాధ్యమనీ, కిరీటిని ఎవరైనా మొహరించారంటే ఉపాయంతో యుధిష్ఠిరుని పట్టుకోగలనని చెప్పాడు. సంశప్తక సైన్యంతో సుశర్మ అర్జునుణ్ణి అడ్డుకుంటానని ప్రతిజ్ఞ చేశాడు. ఆరోజు గురుడు గరుడవ్యూహం పన్ని ముంచువు స్థానంలో నిలిచాడు. ధర్మజుడి ప్రేరణవల్ల ధృష్టద్యుమ్నుడు మండలార్థ వ్యూహం రచించాడు. అర్జునుడు ధర్మజుడికి బాసటగా సత్యజిత్తుని ఉంచి సుశర్మ అహ్వానం మేరకు వ్యూహానికి దూరంగా వెళ్ళాడు. ద్రోణుడు సత్యజిత్తుని చంపి ధర్మరాజును పట్టడానికి ఉద్యుక్తుడు కాగా అంతలో అర్జునుడు వచ్చి గురుని శరాసారంతో నొప్పించాడు. ఈ విధంగా ద్రోణుని ప్రయత్నం రెండవరోజు కూడ విఫలమైంది.

ధర్మజుని పట్టుకోవడంలో రెండు రోజులు విఫలయత్నుడైన ద్రోణుని దుర్యోధనుడు తూలనాడాడు. కనుకనే ఆచార్య వర్యులు మూడవనాడు అసాధారణమైన పద్మవ్యూహన్ని పన్నారు. ఆయన ఇప్పుడు ముఖ స్థానాన్ని అలంకరించారు. ఆ సమయంలో అర్జునుడు సంశప్తక సైన్యంపైకి వెళ్ళాడు. అభిమన్యుడికి తప్ప పాండవ వీరులకు పద్మవ్యూహంలో ప్రవేశించడం తెలియదు. తెలిసిన అర్జునుడు దాపునలేడు. సౌభద్రునికైనా ప్రవేశమే తెలుసు. కనుకనే వ్యూహంలో ముందుగా నీవు ప్రవేశించు అనంతరం మేము నీ వెంట రాగలం అని ధర్మరాజు అభిమన్యుణ్ణి ప్రోత్సహించాడు. అభిమన్యుడు మెరపు మెరసినట్లుగా మొగ్గరంలో ప్రవేశించాడు. మొండి సాహసంతో ధృష్టద్యుమ్న, సాత్యకి భీమాదులు ప్రవేశించడానికి ప్రయత్నించారు కానీ అప్పట్లో ముఖస్థానంలో ఉన్న సైంధవుడు ఈశ్వర వరప్రభావం చేత వారిని అడ్డగించాడు. అందువల్ల పాండవవీరులు వ్యూహంలో ప్రవేశించలేక పోయారు.

పద్మవ్యూహ భేదనోపాయమే తెలియనప్పుడు ధర్మరాజు ఎందుకు ప్రవేశిస్తాడు అనేది కవి ఆశంక. దీనిని ఈ విధంగా విశ్లేషించవచ్చు. భేదనోపాయం తెలియని ధర్మరాజు ప్రవేశించడానికి తటపటాయిస్తూ ఉండిపోలేదు. ప్రవేశించడానికే ఉద్యుక్తుడయ్యాడు. ఒకవేళ పాండవసైన్యం పూర్తిగా మొగ్గరంలో ప్రవేశించలేకపోయినా ధర్మరాజుకు వచ్చే అపాయం ఏమీలేదు. భీమ, సాత్యకి ప్రభృతులు వెంట ఉండనే ఉన్నారు. పైగా సాత్యకి భీములు నాలుగవనాడు వ్యూహప్రవేశం చేయనే చేశారు. అంచేత సైంధవుడే బహుశః అడ్డుపడకపోతే

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధర్మరాజు వ్యూహంలో ప్రవేశించి ఉండేవాడే. ఇట్లా జరుగగలదని ఊహించే ద్రోణుడు ధర్మజుని పట్టుకోవడానికి ఈ వ్యూహం పన్ని ఉండవచ్చు. వ్యూహ ప్రవేశం పాండవ వీరులకు తెలియకపోయినా ప్రయత్నించగలరనీ, ఆ సమయంలో ధర్మజుణ్ణి పట్టవచ్చుననీ ద్రోణుడు భావించి ఉండవచ్చు.

కానీ ధర్మరాజుకి వ్యూహ భేదనోపాయం తెలియనప్పుడు ఎలా ప్రవేశిస్తాడు అనేది నారాయణరావు ఆశంక. అంచేతనే అభిమన్యుడి మొగ్గ ప్రవేశం చేయించాడు కవి. ఈ కల్పనవల్ల మూలకథకు న్యూనత కలగదు. ద్రోణుడు ధర్మరాజును పట్టుకొన్నట్లు, అనంతరం అభిమన్యుడు ఆయనను రక్షించినట్లు కల్పించి, అభిమన్యుడి పాత్రకు ఉత్కర్ష కలిగించారు నారాయణరావు. ద్రోణుని ప్రతిజ్ఞ అభిమన్యుని శూరత్వం రెండూ ఈ విధంగా వెల్లడయ్యాయి.

అభిమన్యుడు భీష్ముని తాళధ్వజం పడగొట్టినది యుద్ధం ప్రారంభానంతరం పదవది వసమనీ, భీష్ముడు అభిమన్యుడిపై శక్తి ఆ యుధాన్ని ప్రయోగించగా అది ఆ బాలవీరునిచేతికి గాయం చేసిందనీ, ఆరోజే గాంగేయుడు శరతల్పగతుడయ్యాడనీ, అప్పటినుంచీ అభిమన్యుడు చేతిగాయంవల్ల యుద్ధానికి రాక యింట్లో విశ్రాంతి తీసుకొంటున్నాడనీ, ధర్మజుడు పద్మవ్యూహంలో పట్టుబడ్డాడన్న వార్త వినగానే చేతిగాయాన్ని లెక్కచెయ్యక అభిమన్యుడు యుద్ధరంగానికి వచ్చాడనీ నాటకంలో చెప్పబడింది. ఇదంతా నారాయణరావు స్వీయ కల్పనమేకాని భారతంలో పై విధంగా లేనేలేదు. అభిమన్యుని శూరత్వానికి పరాకాష్ఠగా తీర్చిదిద్దే ఉద్దేశ్యంతోనే నారాయణరావుపై కల్పనలు చేశారు. కనుకనే భీష్మ తాళధ్వజ పతనం మొదటిరోజుకి బదులుగా పదవరోజుగా ఉటంకించారు. అంతేకాకుండా ధర్మరాజు అభిమన్యుడికి పెద్ద తండ్రి. పెదనాన్నను రక్షించడం విధ్యుక్త ధర్మం. కనుకనే తన బాధను లెక్కచేయకుండా అభిమన్యుడు శూరుడై వ్యూహంలో చొరబడ్డాడు. ఈ సన్నివేశ కల్పన కూడ రమణీయంగా ఉందనడంలో సందేహం లేదు.

రెండవ ఆశంక

రెండవ ఆశంక :- "సైంధవుడు తపముచేసి పశుపతివలన పాండవులను 'వారింప' గల్గుటకై వరము వడసినట్లున్నది. తల క్రిందుగనంత తపము చేసినవాడు 'వధింప'గోరక - వారింపగోరుట యేటికో' ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సైంధవుడు మోహాంధుడు. అరణ్యంవాస సమయంలో వావి వరుసల వోకార్చి సోదరి అయిన ద్రౌపదిపై అఘాయిత్యం చేయబోయి పాండవుల చేత అవమానం పొందినవాడు. వీడిది పిశాచ ప్రవృత్తి. కృత్యం ఆసురం. అతనికి పరమేశ్వరుడు సాక్షాత్కరించినప్పుడు పాండవులను యుద్ధంలో ఒక్కరోజు వారించే శక్తి నివ్వమని అర్థించాడు. అర్జునుని తప్ప తక్కిన వారిని వారించే వరం మాత్రమే ఇతనికి పరమేశ్వరుడు అనుగ్రహించాడు. సైంధవుడు పాండవుల్ని చంపే వరం ఎందుకు కోరలేకపోయాడు అనేది కవి ఆశంక. దీనిని మరో విధంగా విశ్లేషించవచ్చు. పాండవులు దైవాంశ సంభూతులు. సత్యసంధులు. ధర్మజ్ఞులు. అటువంటి వీరు ఒక దుష్టుని చేతిలో చావడం అసాధ్యం. ధర్మం ఎప్పుడూ జయిస్తుంది. విధి బలీయం. కనుకనే సైంధవుడికి పాండవులను సంహరించే ఆలోచన రాక వారిని నిలువరించే వరం మాత్రమే కోరుకొన్నాడు.

ఇక్కడ ఓ సందర్భాన్ని గుర్తు చేసుకోవడం సముచితం. దుర్యోధనుని ప్రేరణవల్ల యుద్ధరంగానికి బయలుదేరేముందు కృష్ణార్జునులలో ఒకరిమీద శక్తి బాణాన్ని ప్రయోగించాలని అనుకొనేవాడు కర్ణుడు. యుద్ధభూమిలో ప్రవేశించిన తరువాత శక్తి ఆయుధం గురించి కర్ణునికి ఆలోచనే వచ్చేదికాదు. దుర్యోధనుడికి కూడ గుర్తుండేది కాదు. ఇదంతా శ్రీకృష్ణుని తంత్రమే. అలాగే పాండవ సంహారమే వరంగా సైంధవునికి స్ఫురించకపోవచ్చు. విధినిర్ణయం అనుల్లంఘనీయం కదా!

ఈ నాటకంలో నారాయణరావు పాండవుల్ని ఒక్కరోజు నివారించే స్తంభనాస్త్రాన్ని వరంగా ఈశ్వరుడివల్ల పొందాడని కల్పించారు. యుద్ధవీరుడిగా పాండవుల్ని నిలువరించాడు అని చెప్పే దానికంటే స్తంభనాస్త్రాన్ని ప్రయోగించి పాండవుల్ని నిశ్చేతనులుగా చేశాడని చెప్పడంవల్ల సైంధవుడి వీరత్వానికి కాక ఈశ్వరుడి అస్త్రానికే ఆ కీర్తి దక్కుతుంది. అందుకే కవి ఈ కల్పన చేశారు. ఇలా కల్పించడంవల్ల మూలకథకు లోపం ఏమీ వాటిల్లదు.

మూడవ ఆశంక :- "వర బలమున సైంధవుడు పద్మవ్యూహము జొచ్చు పాండవుల నడ్డగింపగలిగినట్లున్నది. అగుగాక అట్టి అడ్డంకిలేని విరాట ద్రుపదులేమైరి. మరునాడంత కన్నమిన్నయగు వ్యూహమున నవలీలగ జొచ్చిన సాత్యకి ఏమయ్యెను. కామరూపమున గగన వీధినుండి పోగల ఘటోత్కచుడేమయ్యెను?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇది నారాయణరావు సతార్కిక సునిశిత పరిశీలనకు చక్కటి ఉదాహరణం. పాండవులేకాక పాండవ సైన్యం కూడ సైంధవుడి తాకిడికి లొంగిపోయింది. వరప్రభావితుడైన సైంధవుడు విజృంభించి సాత్యకిని, భీముని, ధృష్టద్యుమ్నుని, విరాటుని, శిఖండిని ద్రుపదుని ధర్మరాజ ప్రభృతుల్ని తన శరాసారంచేత నిర్వీర్యుల్ని చేశాడు. ఇది మహాభారత ఇతివృత్తం. ద్రోణుడి నాలుగవనాటి యుద్ధంలో పద్మవ్యూహంలోకి అతిసులువుగ ప్రవేశించిన సాత్యకి కదనకౌశలం ఏమయిందో తెలియదు. దీనికి భారతంలో ఏ ఉపపత్తుల్ని చూపలేము. సాత్యకి ఎందుకనో వ్యూహప్రవేశ ప్రయత్నం కూడ చేయలేదు. ఈ సందర్భంలో ఓ చిన్నకారణం చెప్పుకోవచ్చు. ఒకానొక సమయంలో అర్జునుడు సైతం కర్ణుని ప్రతాపాన్ని ఓర్వలేకపోయాడు. ఆ సమయంలో సాత్యకి కర్ణుణ్ణి నిర్జించాడు. అందువల్ల సాత్యకి అర్జునునికంటె పరాక్రమవంతుడని చెప్పలేము. కాకపోతే ఒక్కోరోజు ఒక్కొక్క వీరుడు విజృంభించగలడని కొంత సరిపెట్టుకోవచ్చు. సైంధవుడు అడ్డగించిన రోజు సాత్యకి చేయి క్రిందయిందనే చెప్పాలి. కానీ కామరూప విశారదుడు గగనగామి అయిన ఘటోత్కచుడు ఏమయ్యాడో తిక్కన కవి కూడ వివరించలేదు. నారాయణరావు ఉద్దేశ్యం ప్రకారం ఘటోత్కచుడు అభిమన్యుడికి సహాయపడాలి. ఘటోత్కచుడి గురించి భారతంలో చెప్పలేదు. ఈ శంకను ఆధారం చేసుకొని నారాయణరావు ఘటోత్కచుడి ప్రవేశం లేకుండా ఓ కారణం కల్పించారు.

ధర్మజుణ్ణి వ్యూహ మధ్యభాగం నుంచి ఆకాశయానం ద్వారా ఘటోత్కచుడు తీసుకు వెళ్ళాడు. అభిమన్యుణ్ణి చంపాలనుకొన్న సుయోధనుడు ఘటోత్కచుడు ప్రవేశించకుండా అతడిపైకి అలంబుసుణ్ణి ప్రేరేపించాడు ఇందుమూలంగా ఘటోత్కచుడుంటే అభిమన్యుడు బ్రతికేవాడనే అభిప్రాయం తప్పక కలుగుతుంది. నారాయణరావు చూపిన ఈ కారణం అత్యంత ప్రశంసార్హం.

నాలుగవ ఆశంక :- "అభిమన్యు వధకు ప్రతిక్రియగా నర్జునుడు సైంధవుని వధింప శపథము సలిపినట్లున్నది. తన్నచ్చట లేకుండాజేసి దారుణ వ్యూహము పన్నిన ద్రోణుడుండ, దుర్నయముగ విరథుని జేసి దునుమాడిన కర్ణాదులుండ, దమ వారిని నిలువరించినంత మాత్రపు బనికి నెందులకు గొఱగాని సైంధవుం జంప బ్రతినవట్టుట యర్జునునికేమి న్యాయము? ఏమి విశేషము?"

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విషయం అత్యంత పరిశీలనార్హం. అభిమన్యు వధలో సైంధవుడి పాలు ఎక్కువగా ఉంది. పాండవులను ఆపడమే ఇతడు చేసిన అపచారం. అభిమన్యుని అనంతరం యితడు తక్కిన వారిని ఆపివేశాడు. వీళ్ళంతా ప్రవేశించి ఉంటే అభిమన్యుడు చనిపోయి ఉండేవాడు కాదని అర్జునుడి అభిప్రాయం కావచ్చు. జయద్రథుడు అడ్డగించకుండా ఉంటే మొగ్గరంలో జొచ్చే వారమనీ, అతడి వల్లే అభిమన్యుడి మరణం సంభవించిందన్నట్లుగనే ధర్మజుడు తన శిబిరానికి వచ్చిన అర్జునుడికి చెప్పాడు. అల్పుడైన సింధురాజు తన కుమారుడి చావుకు కారణ భూతుడయ్యాడని భావించిన అర్జునుడు క్రోధ మూర్ఛితుడై రేపు ప్రొద్దు గ్రుంకే లోపల సైంధవుణ్ణి చంపుతానని భీషణ ప్రతిజ్ఞ చేశాడు. కోపావిష్టుడు ఉచితానుచితాలు ఎరుగడు. అర్జునుడి ప్రతిజ్ఞకు శ్రీ కృష్ణుడే అప్రతిభుడయ్యాడు. అర్జునుడికోపం క్రమంగా చల్లారింది. సైంధవ సంహారానికి శ్రీ కృష్ణుడి సలహా అడిగాడు. ఈ విధంగా కవిబ్రహ్మ అర్జునుడి కోపావేశాన్ని చిత్రించారు. ఈ కారణం కూడ నారాయణరావు ఆశంకకు సంపూర్ణ సమాధానం కానేరదు.

అభిమన్యు వధకు ద్రోణుడు కూడ కారకుడేనని నారాయణరావు అభిప్రాయం. దుర్భేద్యమైన వ్యూహం ద్రోణుడు పన్నడమే అభిమన్యువధకు దారి తీసిందని నారాయణరావు అభిప్రాయం. ఇక్కడ ఓ విషయం గుర్తుంచుకోవలసి ఉంది. ద్రోణుడు పద్మవ్యూహాన్ని పన్నడం ధర్మజుణ్ణి బంధించడానికే కాని అభిమన్యుణ్ణి చంపడానికి మాత్రం కాదు. ద్రోణుని శరీరం కౌరవులది. ఆత్మ పాండవులది. కానీ అభిమన్యుణ్ణి ఎలా చంపాలో తెలియజేసింది ద్రోణుడే. కూట యుద్ధంలో భారద్వాజుడు సౌభద్రుని అశ్వాలను చంపాడు. ఈ విషయం అర్జునుడికి వెంటనే తెలియడానికి అవకాశం లేదు. అందుచేతనే ప్రత్యక్షంగా కనిపించి ద్రోహం చేసిన సైంధవుడే అర్జునుని కోపాగ్నికి సమిధగా మారాడు.

అభిమన్యుడి మరణానికి కర్ణుడు కూడ కారకుడే. యుద్ధంలో రాధేయుడు పార్థుని పాలు అనేది పూర్వ నిర్ణయం. కర్ణుడు అభిమన్యుని విల్లుత్రుంచాడు అనేది అప్పటికప్పుడు తెలిసే విషయంకాదు. అందుచేతనే అర్జునుడు కర్ణుని చంపుతానని శపథం చేయలేదు. నారాయణరావు ఆ శంకను ఈ శంకను ఈ విధంగా సరిపెట్టవచ్చు.

ఏది ఏమైనా అభిమన్యు వధకు జయద్రథుడే కారణమని నారాయణరావు ఉటంకించి మూలకథకు భంగంకలగకుండా కథను మలచారు. సైంధవుడే అభి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యుని వధోపాయం చెప్పడం, నిస్సహాయుడైన సౌభద్రుని బల్లెంతో గ్రుచ్చడం కొన ఊపిరితో ఉన్న అతడు సైంధవుని పేరు ఉచ్చరించడం కోపించిన అర్జునుడు భీషణ ప్రతిజ్ఞ చేయడం మొదలైన కల్పనలు నారాయణరావు చిత్రించి తన ప్రతిభను వెల్లడి చేసుకొన్నారు.

ఐదవ శంక :- "ద్రోణుని ప్రతిజ్ఞ నాడు నెరవేఱలేదు. అవ్వలనందు లకై యత్నమునులేదు. అంతవాని శపథమట్లు వ్యర్థము కావలసినదేనా?

ఈ విధంగా శంకించడంలో ఎంతో సామంజస్యం ఉంది. బహుళ శస్త్ర ప్రకోవిదుడైన భారద్వాజుడు ఐదురోజుల యుద్ధంలో ధర్మజుని పట్టలేకపోయాడు. మొదటి రెండు రోజులు అర్జునునివల్ల తన ప్రయత్నం విఫలమైంది. మూడవ నాటి యుద్ధంలో ధర్మజుని పట్టాలనే ప్రయత్నం ద్రోణుడు చేయలేదు. నాలుగవ నాటి యుద్ధంలో ధర్మరాజు దొరికినా పట్టలేకపోయాడు ద్రోణుడు. బహుశః పాండవులపట్ల ఆయనకున్న వాత్సల్యమేకావచ్చు. 'ధర్మో రక్షతి, రక్షితః' అన్నట్లు ద్రోణుడు ధర్మాన్ని రక్షించాడు. వీరత్వానికి స్వస్తి చెప్పాడు. ఇక అయిదవ నాటి యుద్ధం పోకడేవేరు. ఆరోజే ద్రోణుడు స్వర్గస్థుడయినాడు. మొత్తంమీద ద్రోణుడు ధర్మరాజును పట్టనంత మాత్రాన ఆయన శీలానికి, శౌర్యానికి మచ్చ ఏమీరాదు. విధి నిర్ణయం ముందు ఈయన అశక్తుడైనాడు.

కానీ నారాయణరావు మాత్రం ద్రోణుడు ధర్మజుణ్ణి పట్టినట్లు చెప్పారు. ఇందువల్ల ద్రోణుని ప్రతిజ్ఞా భంగం కాలేదు. ధర్మజునికి ఆపదా వాటిల్లలేదు. ఇలా ఉచితజ్ఞతను కవి పాటించారు.

ఇంతవరకు నారాయణరావు ఆశంకలు ఏమిటో వాటికి పరిష్కారాలు ఏమిటో గమనించాము. ఇంకా కవి ఇతివృత్తానికి ఎన్నో మెరుగులు కూర్చారు.

సైంధవుడివల్ల అభిమన్యునికి అపాయం కలుగుతుందని సుభద్ర శంకించడం, దుస్సల ప్రతిజ్ఞ కవి కల్పనే. ఇవి భవిష్యత్తులో జరగబోయే అభిమన్యు వధకు బీజాలు. వీరమాతగా సుభద్ర అభిమన్యుని పద్మవ్యూహంలో ప్రవేశించమని ఉద్బోధించడం కూడా కవి కల్పనే.

అభిమన్యుడు, దుశ్శాసనుని పుత్రుడు యుద్ధంలో మోహరించి చివరకు అలసిపోయి భూమిమీద పడగా, వారి శరీరాల్లో నుంచి ప్రాణాలు వెళ్ళిపోయినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భారతం చెప్తుంది. కానీ నాటకంలో దుశ్శాసనుడి పుత్రుడితో తలపడ్డ అభిమన్యుడు అతణ్ణి చంపాడు. అదను చూచి సైంధవుడు బల్లెంతో అభిమన్యుణ్ణి పొడిచాడు. సైంధవ వధకు ఈ సన్నివేశం ప్రధాన కారణం అవుతుంది. అదే నారాయణరావు అభిప్రాయం.

మహాభారతం ప్రకారం అభిమన్యు దహనసంస్కారాలు యుద్ధానంతరమే జరిగాయి. ఈ నాటకంలో మాత్రం అభిమన్యుడి మరణానంతరం ఆ రాత్రే శవ దహనం జరిగిందని నారాయణరావు చెప్పారు. సైంధవ వధకు బలమైన కారణాన్ని కల్పించడానికే ఇలా నారాయణరావు మార్చివేశారు.

మహాభారతంలో ఆధారం లేనిదీ, కవి ప్రతిభకు నిదర్శనం అయినదీ, ఈ నాటకంలో వృద్ధమాత పాత్ర చిత్రీకరణ. ఈ పాత్రను కవి పంచమాంకంలో ప్రవేశపెట్టారు. పాండవులందరూ స్త్రీ జన సమేతంగా అభిమన్యుడి దహనసంస్కారానికి కురుక్షేత్రం వెళతారు. దుఃఖించే సుభద్రను అనునయించడం ఎవరిచేత కాకపోతుంది. అంతలో ఓ వృద్ధమాత అక్కడికి వచ్చింది. ఆమె శరీరం కౌరవులది. హృదయం పాండవులది. ఈమెకు నలుగురు కుమారులు. ముగ్గురు కొడుకులు కౌరవుల పక్షాన పోరాడి చనిపోతే చివరకు నాలుగవ కుమారుణ్ణి కూడ యుద్ధానికి పంపించింది. ఆ రోజు అతడు ఇంటికి వచ్చి అభిమన్యుడి వీరవిహారం, వీరమరణం గురించి ఈమెకు చెప్పాడు. అంతటి మహావీరునిగన్న తల్లి ఎంత గొప్పదో చూడాలని ఈ వృద్ధమాత సుభద్రను వెతుక్కుంటూ వచ్చింది కురుక్షేత్రానికి. కన్నీరుమున్నీరుగా విలపిస్తున్న సుభద్రను చూచి ఈమె ఆశ్చర్యపోతుంది. ఎంత మంది యుద్ధభూమిలో చనిపోవడం లేదు. అందరి తల్లులు యిలాగే దుఃఖిస్తుంటే ఇక యుద్ధానికి వెళ్లేదెవరు అని సుభద్రను ఉద్దేశించి అంటుంది. ఈమె మాటలు సుభద్రలోని దైన్యాన్ని పోగొట్టి ధైర్యాన్ని కలిగిస్తాయి. ఈ విధంగా నారాయణరావు వృద్ధమాత పాత్రను సృష్టించి సుభద్ర దుఃఖాన్ని ఉపశమింపజేశారు కొంతవరకు.

ద్రోణుడి నాలుగవనాటి యుద్ధంలో వ్యూహం ముఖస్థానంలో ద్రోణుడున్నట్లు భారతం చెప్తుంది. ఆ స్థానాన్ని విడిచి మొగ్గరంలో ప్రవేశించమని, కర్ణుడు ఆస్థానంలో ఉండగలడని ఆచార్యులవారిని దుర్యోధనుడు అర్థించాడు. ద్రోణుడు అంగీకరించాడు ఇది నారాయణరావు కల్పన. ఇందువల్ల ద్రోణుడు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాండవ పక్షపాతి అనే నిందకు దూరమయ్యాడు. కర్ణుని జయించి అర్జునుడు వ్యూహంలో ప్రవేశించాడు కాబట్టి అర్జునుని వీరత్వానికి యిది మచ్చుతునక.

శ్రీకృష్ణుని కోడిగాలకు మంత్రపూతము, భారద్వాజదత్తము అయిన కవచాన్ని ఉక్రోషంతో దుర్యోధనుడు విసర్జించాడు. మాయాసైంధవుని రూపం అలంబసుడు ధరించడం- ఈ రెండు విషయాలు నారాయణరావు కల్పనాచాతుర్యమే.

సైంధవవధ నిమిత్తంగా శ్రీకృష్ణుడు మాయాతిమిరం కల్పించాడు కానీ ఈ నాటకంలో అర్జునుడే ఈ పని చేస్తాడు. అంచేత అర్జునుడి వీరత్వానికి ఇది గొప్ప ఉదాహరణగా భావించవచ్చు.

సుభద్ర సైంధవుణ్ణి గురించి భయపడడం, సైంధవుణ్ణి చంపుతానని అర్జునుడు ఈమెకు మాట యివ్వడం కవిగారి కల్పనమే. సుభద్రా, దుస్సలల పరస్పర ప్రతీకార కాంక్షలే అభిమన్యుడి వధకు హేతువులని కవి చెప్పారు. భారతాన్ననుసరించి దుస్సల ప్రేరణకూడ అభిమన్యుని వధకు దారి తీసినట్లు ఉంది. అంచేత నారాయణరావు అభిమన్యు వధకు దుస్సల కారణమైతే, సైంధవ మరణానికి సుభద్ర కారణమని రమ్యంగా కల్పన చేశారు.

నాటక పాత్రచిత్రణ

సజీవ పాత్ర చిత్రణలో నారాయణరావు అద్వితీయులు. నాటకం చదివే పాఠకులకు ఆయా పాత్రల్ని తమ మనోనేత్రాల ముందు సాక్షాత్కరింపజేయగల ప్రజ్ఞాశాలి. ఈ నాటకంలో పాత్రచిత్రణ విధానం ఎలా సాగిందో పరిశీలించడం అవసరం.

అభిమన్యుడు

మహావీరుడు రూపసి, లోకోత్తరవర్తనుడు. ధీశాలి. ఫాలాక్షుని సైతం ఎదుర్కొనగలిగిన సాహసం- ఇవి అభిమన్యుని నిసర్గ గుణవిశేషాలు. ఉత్తర దుస్స్వప్నాన్ని గురించి చెప్పినా ధైర్యకంచుకాన్ని సడలనివ్వలేదు. చేతికి గాయమైనా పెదతండ్రి రక్షణార్థం కదనరంగంలో దూకిన శూరశిఖామణి, పద్మవ్యూహంలో దుశ్శాసన, దుర్యోధన, కర్ణాదుల్ని ఓడించి చంపడం తండ్రులు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతిజ్ఞా భంగానికి కారణమవుతుందని విడిచిపుచ్చిన వినయశీలి. కూటయుద్ధంలో కౌరవులు విరథుని చేసినప్పుడు పాదచారుడై గద ధరించి వారితో తలపడతాడు. అప్పుడప్పుడు భూమిపై పడ్డ శవాలు కాళ్ళకు తగిలినప్పుడు వారిని వీరపుత్రులుగా ప్రశంసించినాడు ఈ విధంగా అభిమన్యుని పాత్రచిత్రణలో నాటకానికి భారతానికీ వ్యత్యాసంలేదు.

అర్జునుడు

మహావీరుడు. కార్యశూరుడు. సాత్త్వికగుణ సంపన్నుడు. భీష్మణ్ణి కూలనేసినందుకు మిక్కిలి దుఃఖించిన కారుణ్యమూర్తి. ఈయన రాచపుట్టువే పాడు పుట్టువనీ, యుద్ధం బహువిరుద్ధ కార్యమనీ పేర్కొనడం గమనార్హం. అభిమన్యు వధ కేవలం విధివిలాసమని భావించాడు. మాయాతిమిరం చూసి శస్త్రహీనుడై అర్జునుడి శపథం నెరవేరలేదని సంతసించే అల్పసంతోషి సైంధవుని ఆయుధం పట్టుకొనేవరకు చంపలేదు. ఇక్కడ అర్జునుడి ధర్మతత్పరత సుస్పష్టం.

సుభద్ర

కవి ఈమెను వీరమాతగా చిత్రించారు. వీరుడికి యుద్ధంలో తగిలే గాయాలు నారీమణుల నుదుటి తిలకంగా శోభాయమానమని ఓ సందర్భంలో ఈమె నిర్వచిస్తుంది. అభిమన్యుణ్ణి పద్మవ్యూహంలో ప్రవేశించమని ఈమె ప్రోత్సహిస్తుంది. అభిమన్యుడి వధానంతరం మాతృమూర్తిగా శోకించినా కురుక్షేత్రంలో తారసిల్లిన వృద్ధమాత మాటలవల్ల తిరిగి స్వస్థత పొందింది.

కర్ణుడు

సైన్యాధికార పదవీ నిర్ణయంలో ద్రోణుని పేరు ఉద్ఘాటించడం ఈయన అమలిన గుణాలకు నిదర్శనం. అభిమన్యుడి కార్ముక ఖండనానికి ముందు చాల బాధ పడతాడు దూరదృష్టి లేక రారాజుకి మానప్రాణాలు అంకితం చెయ్యడమే అక్రమ యుద్ధానికి తలపడవలసి వచ్చిందని విచారించాడు. విరోధి అయిన అర్జునుణ్ణి పొగడడం ఈయన ఉదాత్తతకు నిదర్శనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సైంధవ వధ సందర్భంలో తనతో తలపడేటందుకు వస్తున్న అర్జునుణ్ణి చూసి ఈయన స్వగతంగా పలికిన మాటలు[1] ఆయన మానసిక ప్రవృత్తి ఏమిటో తేట పరుస్తున్నాయి. కానీ పైకి మాత్రం అర్జునుడితో అమిత్ర వచనాలే పలుకు తాడు.

ఇక తక్కిన పాత్రలు మహాభారతంలో లాగా యథోచితమైన ఔన్న త్యాన్ని సంతరించుకొన్నాయి. జగన్నాటక సూత్రధారిగా, దుష్టశిక్షణ శిష్టరక్షణా నిర్వాహకుడిగా శ్రీకృష్ణుణ్ణీ, సత్యస్వరూపునిగా ధర్మరాజునీ, మహాబలవంతుడిగా భీముణ్ణీ మాయాకదనప్రవీణుడిగా, ఘటోత్కచుణ్ణి ధైర్య, గంభీర మనస్తత్వా నికి ప్రతీకగా ద్రౌపదిని, అనురాగ హృదయినిగా ఉత్తరను రారాజు ఆజ్ఞాబద్ధు డిగా, మనీషిగా ద్రోణుని, ఆత్మాభిమానం, అహంకారం, రాజ్యకాంక్ష, కుటి లత్వం మూర్తీభవించిన వ్యక్తిగా దుర్యోధనుణ్ణీ, కోపావిష్టునిగా అశ్వత్థామను, అన్నగారి దుష్టత్వానికి సమదీటుగా దుశ్శాసనుణ్ణీ, కుత్సితం, కుటిల ఉపాయాల పుట్టగా శకునిని చిత్రించి నారాయణరావు ఈ నాటకాన్ని తీర్చిదిద్దారు.

నాటకంలో మార్పులు

ఈ నాటకం నారాయణరావు రచించింది 1919వ సంవత్సరం. అదే సంవ త్సరం సిటీ ముద్రాక్షరశాలలో ముద్రితమైంది.[2] ప్రస్తుతం లభ్యమవుతున్న ప్రతి, ఏడవ కూర్పుకు సంబంధించింది. ప్రస్తుత ప్రతుల్లో లేనిది, ప్రథమ ముద్రణ ప్రతులలో ఉన్నది దుస్సల సైంధవుల సంభాషణల ఘట్టం. ఈ ఘట్టం ప్రథమ ముద్రణలో ఆరవ అంకంలో ఉంది. దుస్సల ఎదుట సైంధవుడు ప్రగ ల్భాలు పలుకుతాడు. సైంధవుడు మద్యపానప్రియుడు. భార్యావిధేయుడు, భీరువు, అసత్యవాది, నీచుడు. ఇతడు త్రాగి వస్తాడు. త్రాగుడు మంచిదని వాదిస్తాడు.

---

1. కర్ణుడు :- ఒక తల్లి గర్భంలో జన్మించాము. బద్ధ శత్రువులుగా మారాము. ఇది ఈశ్వర విలాసమే కదా! బలశాలి, ధైర్య శాలి, అదృష్టశాలి అయిన అర్జునునిచే అన్నగా పరిచర్యలందు కొనే ధర్మజుడే పుణ్యాత్ముడు.

2. ప్రథమ ముద్రణ ప్రతి శ్రీ భ్రమరాంబా మల్లేశ్వరాంధ్ర గ్రంథాలయం విజయవాడలో ఉంది. సంఖ్య 2008.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చెడ్డదని దుస్సల ఖండిస్తుంది. ఇదీ విషయం. కానీ ఈ అంకం నీరసంగా ఉంటుందని కాబోలు, లేదా ప్రదర్శన సౌలభ్యం కోసమో మొత్తంమీద తరువాతి కూర్పుల్లో పరిహరించడం జరిగింది.

మొదటి అంకంలో కూడ రెండో ముద్రణ సమయానికి కొన్ని మార్పులు జరిగాయి. యుద్ధాన్ని నిందించరాదని శ్రీకృష్ణుడు అర్జునుడితో చెప్పే సందర్భంలో మూడు పద్యాలు రెండవ ముద్రణలో నారాయణరావు తీసివేశారు.

నారాయణరావు మీద తిరుపతి వేంకట కవుల ప్రభావం

1907 నాటికి శ్రీ తిరుపతి వేంకట కవులు రచించిన 'పాండవ విజయం' వెలువడింది. ఈ నాటకంలోని కొన్ని పద్యాల బాణీలను నారాయణరావు అనుసరించారు.

"దగ్గర లేరు మామయును తండ్రియు ద్రోణునితోడి పోరు
కాదగ్గది కాదు"

(పాండవ విజయం-తృతీయాంకం, ౩౬వ పుట)

"దాపునలేరు మామయును తండ్రియునున్, పెదతండ్రి"

(పద్మ వ్యూహం - తృతీయాంకం)

"కంసారి విమతుల గసిమసంగిన వాడమేయ ప్రభా
వుండు మేనమామ"

(పాం. వి. తృ. అం. 47వ పుట)

"పూపప్రాయము నాడె పొలసు దిండుల జంపు మెఱవడి
గలవాడు మేనమామ"

(ప. వ్యూ. పంచ. అం. 67వ పుట)

రసచర్చ

నాటకం ప్రారంభంలో ప్రస్తావనలో ఇది వీరాద్భుత రసప్రధానమని సూత్రధారుడిచేత నారాయణరావు చెప్పించారు. అంగిరసం వీరంతోపాటు అద్భుత రసాన్ని కూడ కవి మిళితం చేయడం ఓ విశేషం. ఈ రెండు రసాలు ఈ నాటకంలో ఏ విధంగా ప్రవర్తితమైనాయో చూడవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటకం యుద్ధవీరరస సంబంధి. నాయకుడు అర్జునుడు. సైంధవుణ్ణి చంపడానికి అర్జునుడు శ్రీకృష్ణుడితోసహా మొగ్గరంలో ప్రవేశించడం కర్ణాదివీరులను ఎదుర్కొనడం సైంధవ సంహారం చేయడం యుద్ధవీరానికి సంబంధించిన అంశాలు.

అభిమన్యుడి యుద్ధకౌశలం- అతడు అతిరథ మహావీరుల్ని నిర్జించడం, ఘటోత్కచుని మాయాకదన కౌశలం, అర్జునుడి మాయాతిమిరసృష్టి, సైంధవుని తల త్రుంచడం దానిని క్రింద పడవేయకుండా అతని తండ్రి అంక తలంపై పడేట్టు చేయడం మొదలైన సన్నివేశాలు అద్భుతరస భూయిష్ఠం. ఈ విధంగా నారాయణరావు వీరాద్భుతరసాలను అంగిరసంగా మేళవించారు.

ఇక అంగరసాలు ఏవేవి ఉన్నాయో పరిశీలించవలసి ఉంది. అశ్వత్థామ కర్ణుల వాగ్యుద్ధం రౌద్రరసం. ఉత్తరాభిమన్యుల సంభాషణ శృంగార భూయిష్ఠం. అభిమన్యు దుర్యోధనుల సంభాషణలు హాస్యరసం. ఘటోత్కచుడి ఆకాశయానం, అతడి యుద్ధం అద్భుతం. అభిమన్యుడి మరణానంతరం పాండవులు పాలికలనికి వెళ్ళి దుఃఖించడం కరుణరసం. శ్రీకృష్ణుడు సుభద్రను ఊరడించడం శాంతరసం. సైంధవుణ్ణి చంపడానికి అర్జునుడు చేసిన ప్రతిన రౌద్రరసం.

నాంది

పద్మవ్యూహం సంస్కృత రూపక మర్యాదలను పూర్తిగా పాటించింది. కనుకనే నాటకం నాందితో ప్రారంభమైంది. సూత్రధారుడు ప్రవేశించి "ఈశ్వరుడు దయాసముద్రుఁ డనిశంబుఁ గృతార్థులఁ జేయు మిమ్ములన్" అని నాందీ పద్యంలో చెప్పడంచేత ఇది ఆశీర్వాదప్రయుక్తం. "గురుకృతవైరి వర్గము న కుంఠిత లీల జయించి .... నరముఖ్యులకెవ్వడు వశ్యుడట్టి ఈశ్వరుడు దయాసముద్రుడు" అనడంచేత ద్రోణార్జున శ్రీకృష్ణాదుల నామోచ్చారణ జరిగినట్లు చెప్పుకోవచ్చు. ప్రదర్శించబోయే నాటకంలో గురుడైన ద్రోణాచార్యుడు ప్రధాన పాత్ర వహించాడు. నరుడైన అర్జునుడికి ఈశ్వరుడైన శ్రీకృష్ణుడు వశ్యుడు అనే అర్థం కూడ పై పద్యపాదానికి చెప్పుకోవచ్చు. ఇది భావికథాసూచన.

ప్రస్తావన

ఇంతలో సూత్రధారుడు ప్రవేశించి నాటకం పద్మవ్యూహమనీ, నాటక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కర్త కాళ్లకూరి నారాయణరావనీ, వీరాద్భుతరస ప్రధానమనీ సభికుల నుద్దేశించి చెప్తాడు. అంతలో పారిపార్శ్వికుడు వచ్చాడు. వీరిద్దరి సంభాషణలవల్ల వీరాద్భుతరస ప్రధానరూపకమే ఉత్తమమని తెలుస్తుంది. ప్రస్తావన ప్రయోగాతిశయంతో ముగుస్తుంది.

భరతవాక్యం

దీనిని జగన్నాటక సూత్రధారి అయిన శ్రీకృష్ణుడు పఠించడం విశేషం.

అర్థోపక్షేపకాలు

దృశ్యమానములైన అంశాలు అంకాలలో ప్రదర్శింపబడితాయి. ప్రదర్శన యోగ్యం కానటువంటి అంశాలు సూచితమవుతాయి. ఈ విధంగా సూచ్యములైన విషయాల్ని ప్రతిపాదించే వాటిని అర్థోపక్షేపకాలు అంటారు. ఈ నాటకంలో ఇవి ఎలా ప్రవర్తితం అయ్యాయో క్రింద వివరించబడ్డాయి.

విష్కంభం

ఈ నాటకంలో ప్రథమాంకానికి ముందే విష్కంభం ఉండడం విశేషం. సంజయ వైశంపాయనులు ప్రవేశించారు. భీష్మ పతనం అభిమన్యుని శూరత్వం వీరి సంభాషణ ద్వారా ప్రేక్షకులకు తెలుస్తుంది. ఇద్దరు మధ్యమ పాత్రలే కాబట్టి ఇది శుద్ధవిష్కంభం. ఆలంకారికులు ప్రథమాంకానికి ముందు విష్కంభం రాకూడదని అన్నారు. కానీ భోజుడు మాత్రం రావచ్చనే అన్నాడు. అభిమన్యుడి సారథి సుమిత్రుడు ఇందు ప్రవేశించాడు. పద్మవ్యూహంలో ధర్మరాజు చొరబడ్డాడనేదే ఇందులో ప్రధానాంశం.

షష్ఠాంకానికి ముందుకూడ సంజయ వైశంపాయనులతో ప్రవర్తితమైన శుద్ధవిష్కంభం ఉంది. ద్రోణుడు శకట చక్రవ్యూహాలు రచించి సైంధవుణ్ణి ఎలా ప్రతిష్ఠించింది దీనిలోని సారాంశం.

సంజయ వైశంపాయనులు - వీరి ప్రాముఖ్యం

వీరిద్దరినీ కవి విష్కంభాలలోనే కాక అంకాలలో కూడా ప్రవేశపెట్టారు. కథాగమనానికి వీరు ఎంతో తోడ్పడుతారు. యుద్ధం సూచ్యం. దీనిని రమ్యంగా,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రసవత్తరంగా వీరి సంభాషణల ద్వారా ప్రేక్షకులకు అవగతం అయ్యేట్టు కవి వివరించారు వీరి సంభాషణయే యుద్ధానికి ప్రత్యక్ష వ్యాఖ్యానం. అభిమన్యుని వీరవిహారం, ఘటోత్కచుడి ఆకాశయానం, అభిమన్యుడి దుర్మరణం మొదలైన సూచ్యవిషయాలు ప్రేక్షకులకు అర్థం కావడానికి ఈ పాత్రల్ని ప్రవేశపెట్టారు నారాయణరావు. అర్జునుని లోకోత్తర వీరత్వాన్ని కూడ ఈ పాత్రలు ప్రకటిస్తాయి.

చూళిక

ఈ నాటకంలో చూళిక పంచమాంకానికి ముందు ప్రవర్తితమైంది. అభిమన్యుని వధానంతరం తెరలోపల పాత్రచేత పుత్రశోకాన్ని గురించి, అభిమన్యుడి శౌర్యాన్ని గురించి, పాండవులకు కలుగబోయే దుఃఖాన్ని గురించి తెలియజేయబడింది.

యుద్ధంలో అభిమన్యుడు దుశ్శాసన దుర్యోధన కర్ణాదుల్ని చంపాలని ఉద్యమించినప్పుడు వారిని చంపవద్దనీ, వారు భీమార్జునుల పాలబడువారనీ తెరలోని పాత్ర సౌభద్రునికి తెలియజేస్తుంది. ఈ విధంగా రంగస్థలం మీది వ్యక్తులకు సూచన చేసే ప్రక్రియను ఖండచూళిక అంటారు.

అంకాస్యం

ఈ నాటకం ప్రథమాంకం చివరలో శ్రీకృష్ణుడు అర్జునుడితో దుర్యోధనుడు సర్వసేనాధిపత్యాన్ని గూర్చి ఆలోచించడానికి రాజులందర్నీ సభా శిబిరానికి రప్పించుకొనే సన్నాహంలో ఉన్నాడని అంటాడు. శ్రీకృష్ణుడు చెప్పినట్లు గానే ద్వితీయాంకంలో పై పాత్రలు ప్రవేశిస్తాయి. ఈ విధంగా పూర్వాంకం అంతంలో చెప్పిన పాత్రలు ఉత్తరాంకం ప్రారంభంలో ప్రవేశించడాన్ని అంకాస్యం అంటారు.

అంకావతారం

ఇది ఈ నాటకంలో లేదు. అలాగే ప్రవేశకం కూడ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళ్ళకూరివారి దేశభక్తి - స్వాతంత్ర్య సమర సామాజిక భూమిక

ఈ నాటకంలో నారాయణరావు సందర్భానుసారంగా దేశభక్తిని ఉద్దీపింప జేశారు. వీరికి భారతీయ సంస్కృతి సంప్రదాయాలన్నా, భారత జాతీయాభిమానం అన్నా భారతీయుల పౌరుష ప్రతాపాలన్నా ఎంతో మక్కువ. ఈ రూపకం వ్రాసిన రోజుల్లో భారతదేశం బ్రిటిష్ పాలనలో దాస్యశృంఖలాబద్ధమై వుంది. అప్పుడప్పుడే స్వరాజ్యోద్యమం ముమ్మరంగా ప్రారంభమైంది. తిలక్ మహారాజు ప్రబోధం ఆసేతు సీతాచలం పరివ్యాప్తమై ఉంది. ఆత్మాభిమానం గల నారాయణరావు పరాయి పాలనను సహించలేకపోయారు. కలం ద్వారా తెలుగు ప్రేక్షకులను చైతన్యవంతం చేయాలని ప్రయత్నించి కృతకృత్యులయ్యారు. సరిగ్గా ఈ రూపకరచనావిర్భావానికి పది సంవత్సరాల క్రితం గురజాడవారు "దేశమును ప్రేమించుమన్నా, మంచియన్నది పెంచుమన్నా" అంటూ తెలుగువారిని తన ముత్యాలసరాల ద్వారా ప్రబోధించారు. నారాయణరావు సమకాలికులైన ఎందరో రూపక కవులు కూడ తమతమ రూపకాల్లో జాతీయోద్యమాన్ని బోధించారు.

అసలు పౌరాణిక నాటకాల్లో సమకాలీన సంఘ సమస్యలు నిబిడీకృతం చేయాలంటే మూలకథా భంజకమవుతుంది. కానీ ప్రతిభావంతుడైన కవికలం దాన్ని చక్కగా నిర్వహించగలుగుతుంది. ఈ నాటకంలో జాతీయోద్యమాన్ని గురించిన అంశాల్ని కవి సందర్భోచితంగా ఆయా పాత్రలచేత ఎలా పలికించారో క్రింద వివరింపబడింది.

ప్రస్తావనలోనే సూత్రధారునిచేత ఐరోపా మహాసంగ్రామంలో ప్రభుత్వ పక్షంలో పాల్గొని ప్రాణవిత్తాలు ధారపోసిన భారతవీరుల పరాక్రమ సాహసాలకు గర్వపడుతూ, ఆ సంగ్రామం శాంతంగా ముగిసిన దానిని పురస్కరించుకొని ఈ రూపక ప్రదర్శన జరుగుతుందని పలికించారు.

ప్రథమాంకం కృష్ణార్జునుల సంభాషణలో కవి భారతవీరుల బలపరాక్రమాలు ప్రస్ఫుటం చేశారు. ఈ అంకంలోనే శ్రీకృష్ణుడు అర్జునునితో

తే. గీ. రాజ్యమెల్లను బరుల కర్పణముచేసి
మగతనము చంపుకొని కీర్తిమాపుకొని య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హర్నిశలు పొట్టకొరకు దాస్యమ్మొనర్చు
కంటె మనజాతికిఁకఁ గళంకంబు గలదె.

అంటాడు. పారతంత్ర్యాన్ని గూర్చి ప్రేక్షకులకు వివరించి వారిలో దేశభక్తిని జాగృతం చేయడమే కవి ఉద్దేశ్యం.

తృతీయాంకంలో అభిమన్యుడు ఉత్తరతో 'సకల రాజ్యపదవియు లభించు తరుణము వచ్చునపుడు కూర్కువచ్చునె యెంతటి కూళకైన' అని అంటాడు.

ఈ నాటక రచనాకాలంలో స్వరాజ్యోద్యమం ప్రారంభమైంది. 'స్వరాజ్యమే నా జన్మహక్కు' అనే నినాదం ఎక్కడ చూచినా ప్రతిధ్వనిస్తూనే ఉంది. కవి అభిమన్యునిచేత ఈ విషయాన్ని ఒక సందర్భంలో ఇలా ఉద్బోధిస్తారు.

తే. గీ. ఎవ్వఁడు స్వరాజ్యము నిమిత్తమెన్ని రక్త
బిందువులు ప్రీతివసుధ కర్పింపగలుగు
వాఁడు భూలోకమున నన్నివర్షశతము
లమరుఁడై యుండు కీర్తికాయంబుతోడ

పై పద్యంలో తిలక్ మహాశయునికి కవి జోహార్లు అర్పించడం ధ్వనితమవుతుంది.

మహిళోన్నతిని గూర్చి మహాకవి

నారాయణరావు రచించిన నాటకాలన్నీ పరిశీలిస్తే భారత నారీమణులపట్ల వీరికున్న ఎనలేని అభిమానం, ఆదరం స్పష్టమవుతాయి. ఆనాటి సంఘంలో స్త్రీల పట్ల చిన్నచూపు ఉండేది. స్త్రీజనోద్ధరణకై శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు అపార కృషి సల్పారు. నారాయణరావు జీవితకాలం కూడ ఇదే కాబట్టి స్త్రీలంటే ఈయనకు కూడ మాన్యదృష్టి ఎక్కువ అలవడింది. స్త్రీలకు స్వాతంత్ర్యం ఉండాలని, స్త్రీలు అబలలు కారు సబల లనే వీరి ఉద్దేశ్యం ఈ నాటకంలో ఎలా ప్రతిపాదించారో కొన్ని ఉదాహరణలు.

ధర్మజుడు పద్మవ్యూహంలో పట్టుబడ్డాడని, అక్కడ భీమార్జునులు లేరని, అభిమన్యుడు క్షతగాత్రుడు కనుక, ఒక నిర్ణయానికి వచ్చిన ద్రౌపది సుభద్రతో 'నీకుఁ బద్మవ్యూహమును భేదించు విధము తెలియును గదా! నాకు సారథ్యము

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తెలియును. ఇరువురము గలిసి సూదిమొన యంత సందు చేసినచో- నీయన్న సాత్యకియు, నాయన్న ధృష్టద్యుమ్నుడును మిగిలిన పని పూర్తి చేయుదురు' అని అంటుంది.

అభిమన్యుడు యుద్ధాని వెళ్ళేప్పుడు ఉత్తరకూడా వస్తానంటుంది. అందుకు అభిమన్యుడు సంతసించి పవిత్ర భారత పుత్రికా లక్షణం ఇదేనని ప్రశంసిస్తాడు. ఇలాంటి ఉదాహరణలు ఈ నాటకంలో ఇంకా ఉన్నాయి. ఇవన్నీ నారాయణరావుకు మహిళోన్నతిపట్ల ఉన్న అభిమానాన్ని వ్యక్తం చేస్తున్నాయి.

భాష

ఈ నాటకంలో నారాయణరావు ప్రయోగించినది సుబోధకమైన సరళ గ్రాంథిక భాష. తేలిక అయిన పదజాలం వాడడం వీరి ప్రత్యేకత. ఈ నాటకంలోని కొన్ని పద్యాలు శతక సాహిత్యంలోని పద్యాల్లాగా గోచరిస్తాయి.

తే॥ గీ॥ మానవుడు చెట్టునందలి మంచి ఫలము
వెదకి మరి కోసికొని యెడి విధముగాను
మంచి వారిని(గులముద్ధరించు వారి
నెంచి మహిమి త్రితా(గబళించుచుండు

మకుటమే ఉంటే పై పద్యం శతక పద్యంగా భావించక తప్పదు.

లోకోక్తులు, సామెతలు, పలుకు బళ్ళు అవసరమనుకున్నచోట ప్రయోగించడంలో ఈయన సిద్ధహస్తుడు. ఈ నాటకంలో ప్రత్యేకించి సంస్కృతంలోని లోకోక్తులు ప్రయోగించారు. వీరి తక్కిన రూపకాల్లో ఇవి కనిపించడం లేదు. వీరు వాడిన లోకోక్తులు ఇవి :—

1. అలాతపిశాచ న్యాయము
   (కొరవి చూచి దయ్యమనుకున్నట్లు)
2. దధివ్రీహి న్యాయము
   (పెరుగు వడ్లు కలిసినట్టుగ)
3. ఏక క్రియాద్వ్యర్థకరీ బభూవ
   (ఒక పనివలన రెండు ప్రయోజనములు)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. ఉలూఖల శేష న్యాయము
(అల్లుడు అత్తగారు పెట్టినప్పుడు చిమ్మిలి తినక రహస్యముగా రోలు నాకినట్లు)

5. వినాశకాలే విపరీత బుద్ధిః
(ఇది అందరికీ తెలిసిందే)

6. అనాబూ పాషాణ న్యాయము
(జాతిలోఁ బుట్టిన సొరకాయ జాతినెటియ యెట్లుండునో యట్లే పెరుగునట్లు)

7. ఉద్ఘాట దంష్ట్ర భుజగ న్యాయము
(కోరలు తీయబడిన పాము పైకి భయంకరముగఁ గాన్పించుటయే కాని కరవ నేరదు)

8. కరభ దోహన న్యాయము
(ఆవుండగా గాడిదపాలు పితికినట్లు)

9. అగ్ని వ్రమి న్యాయము
(నిప్పునకుఁ జెదలు పట్టదని)

10. మార్జాల దుగ్ధపాన న్యాయము
(పిల్లికన్నులు మూసికొని పాలు త్రాగినట్లు)

11. గృహాబద్ధకుమారీ న్యాయము
(ఇంటఁగట్టిన కలబంద చావను జావక పెరుఁగను బెరుగక యుండునట్లు)

12. జాల మత్స్యన్యాయము
(వలలో చిక్కిన చేప లోపలనుండి సర్వమును జూచుచు బయటకి రాజాలనట్లు)

13. తప్తాయస పత్రబిందు న్యాయము
(కాలిన పెనముపై జల్లబడిన నీటి చుక్కలవలె)

14. సింహ ఘంటా న్యాయము
(సింహము మెడలోని గంటను విప్పుట వంటిది)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

15. పిపీలికా పన్నగ న్యాయము
(చలి చీమలు పామును జుట్టుకొనినట్లు)

16. ఖలేకపోత న్యాయము
(కళ్ళములో వ్రాలిన పావురములన్నియు నొక్కసారిగ నెగిరిపోవు నట్లు)

17. స్థూణానిఖన న్యాయము
(స్తంభము పాతి బిగిసినదో లేదోయని యూపి చూచినట్లు)

నారాయణరావు తెలుగు సామెతలు గూడ ఈ నాటకంలో ప్రయోగించారు. అవి ఇవి :-

1. గుడి మ్రింగిన వారల కప్పడములె కా తలుపులనగ.
2. ఆవును దూడయునుండి నడుమ గుంజయరచుట తప్పే
3. వంటయిలు సొచ్చిన కుందేలు
4. పిట్టకొంచెము కూత ఘనము
5. 'నిన్నుగట్టంగ(ద్రాళ్ళను నీవ తెచ్చుకొన్నవాడవటోయి'
6. కొండను ద్రవ్వితివో, యా యెలుక యిచ్చటలేదు.

పలుకు బళ్ళు

1. శనిగాడు
2. సవతి తల్లి ప్రేమ
3. క్రొత్తగా వచ్చిన కొమ్ములు
4. అగ్గిని మూట గట్టుట
5. చిల్లపెంకు వంటివాడు
6. సింగినాదము
7. సిగపూవు

మహాభారతంలోని పద్మవ్యూహ ఘట్టాన్ని యితి వృత్తంగా గ్రహించి నారాయణ రావే కాక ఇంకా చాలమంది నాటకాలుగా వ్రాశారు.

1. సైంధవ వధ — పనప్పాకం శ్రీనివాసాచార్యులు 1910

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. సైంధవార్జునము (సంగీత) — గాడేపల్లి సూర్యనారాయణశర్మ 1912

3. పద్మవ్యూహము — చక్రావధానుల మాణిక్య శర్మ 1926

4. ,, జొన్నలగడ్డ మృత్యుంజయశర్మ 1926

5. ,, సోమరాజు రామానుజరావు 1926

6. ,, తాడేపల్లి సాంబమూర్తి 1947

7. సంగీత పద్మవ్యూహము — తాటిపర్తి గోపాలదాసు 1921

పద్మవ్యూహము అనే పేరుతో నాటకం రచించిన వారిలో ప్రథములు నారాయణరావే. అంతేకాకుండా యితివృత్తానికి సంబంధించి వీరి ప్రణాళికనే కొంతమంది కవులు అనుసరించడం వీరి ప్రతిభకు నిదర్శనం. సమానేతివృత్త గ్రహీతలైన రచయితలు కొందరు వీరి నాటకం తరువాత వచ్చిన నాటకాలు కొన్నిటిలో వీరినెలా అనుకరించారో పరిశీలిద్దాం. నారాయణరావు నాటకాన్ని అనుకరించిన చక్రావధానుల మాణిక్యశర్మ, సోమరాజు రామానుజరావుగార్ల నాటకీకరణం చూద్దాం.

సమకాలీన నాటక సాహిత్యంపై కాళ్ళకూరివారి ప్రభావం

1) మాణిక్యశర్మ నాటకం కాళ్ళకూరివారి నాటకానికి ప్రతిక అనవచ్చు. నారాయణరావు నాటకంలో విష్కంభంలో వైశంపాయనునిచేత భీష్మ పతనం గురించి చెప్పబడింది. అంటే భీష్ముని పతనం సూచ్యం. కానీ శర్మగారి నాటకంలో ఈ సన్నివేశం దృశ్యమానం. భీష్మార్జునుల యుద్ధఘట్టం, అభిమన్యు దుశ్శాసనుల సంవాదం నారాయణరావు సూచ్యంగా తెలిపారు. ఈ రెండింటని మాణిక్యశర్మ దృశ్యమానం చేశారు. ఇవి తక్క తక్కిన సన్నివేశాలన్నింటిని యథాతథంగా ఈయన నారాయణరావును అనుకరించారు.

కాళ్ళకూరి వారి నాటకం ప్రథమాంకంలో అర్జునుడు శ్రీకృష్ణునితో 'యుద్ధము బహు విరుద్ధకార్యమయ్యా' అంటాడు.

అదే అంకంలో మాణిక్యశర్మ నాటకంలో అర్జునుడు కృష్ణునితో 'వీర కర్మయంత పాపపు కర్మ మరేదీలేదు' అంటాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైన అర్జునుడన్నమాటకు కాళ్ళకూరివారి నాటకంలో శ్రీకృష్ణుడు ఇచ్చిన సమాధానం ఇది :-

సీ॥ పురహరుచేతి కర్బుర శరాసనశింజి
నీరవమింకఁ ఉల్లార లేదు.

శర్మగారి నాటకంలో కూడ శ్రీకృష్ణుడిలా అంటాడు :

సీ॥ ఆరెనే త్రిపురసంహారంబు నాటిఫా
లాక్షుకోలల మంటలంబరమున

భావంలో కాని, పద్యం ఎత్తుగడలో కానీ నారాయణరావును మాణిక్యశర్మ పూర్తిగా అనుకరించారనడంలో సందేహం లేదు.

సైంధవుడంటే భయం అని సుభద్ర శ్రీకృష్ణునితో చెప్పే సందర్భంలో నారాయణరావు ఆమెచేత ఇలా పలికించారు.

తే. గీ. ఆదెనుండియు భీష్ముని యడలు నీకుఁ
గర్ణునడలెప్డు బెద బావగారి, కస్త్ర
గురుని యడలు సదానీదు మఱదిగారి
కల జయద్రథు నడలనయంబు నాకు

ఇదే సందర్భంలో మాణిక్యశర్మ పద్యం చూడండి.

తే. గీ. పాండవాగ్రజునకు గర్ణభయము నీదు
మఱదికి భయంబు గురుడన మనసునందు
సైంధవ భయంబుకలదు నాస్వాంతమందు
ముగురు జచ్చినగాదె సమ్మోదమొదవు

పై పద్యాల అర్థం ఒక్కటేనని వేరుగా చెప్పనక్కరలేదు.

ఇద్దరు కవులు సింధురాజుని స్తంభనాస్త్ర మండితునిగ చెప్పారు. దుస్సల ఎత్తిపొడుపు కూడ సమానమే.

సైన్యాధ్యక్షుడి నిర్ణయంలో శకుని దుర్యోధనుడితో అన్న మాట ఇద్దరు కవులు ఎలా చెప్పారో చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణరావు :—

శకుని :- 'పాడుసంధి! సంధిమాట ఎత్తినవారెవ్వరు ?'

మాణిక్యశర్మ :—

శకుని :- 'పాడుసంధి మాట యెవడు తలపెట్టినాడు'

కర్ణాశ్వత్థామల పరస్పర ఉపాలంభనలు రెండింటిలోను సమానమే.

ఉత్తరకు స్వప్నంరాగా అభిమన్యుడు నిర్లక్ష్యం చేసినట్లు నారాయణరావు చెప్పారు. కానీ మాణిక్యశర్మ మాత్రం ఉత్తరతోపాటు అభిమన్యునికి కూడ దుస్స్వప్నం వచ్చినట్లు, తత్కారణంగా ఆత్మగతంగా అభిమన్యుడు బాధ పడినట్లు చెప్పారు. వీరుడు పీడకలలకు జడిసినట్లు చెప్పడం అభిమన్యుని పాత్రకు న్యూనత ఆపాదించి నట్లవుతుంది.

కాళ్ళకూరివారి రచనలో అభిమన్యుడు విరథుడై చివరకు చేతిలో గద జారిపోగా సైంధవుడు ఆ సమయంలో సౌభద్రుని బల్లెంతో గ్రుచ్చి త్రోసినట్లు చెప్పబడింది. అందుచేతనే సైంధవుడు అభిమన్యుని మరణానికి కారణభూతుడైనట్లు కవి చిత్రీకరించారు.

కానీ మాణిక్యశర్మ నాటకంలో అవసాన దశలో ఉన్న అభిమన్యుడు నారాయణ నామస్మరణం చేసుకుంటుండే అప్పుడు సైంధవుడు ఆయనను చంపినట్లు చెప్పబడింది. అందువల్ల అభిమన్యుడి మరణానికి సైంధవుడే కారణభూతుడా అనే విషయమై కొంచెం విచికిత్సకు అది దారి తీస్తుంది.

అభిమన్యు వధానంతరం సైంధవుడు తన దుష్ట చెయిదానికి పశ్చాత్తాప పడినట్లు మాణిక్యశర్మ కల్పించారు. కానీ నారాయణరావు సైంధవుని పశ్చాత్తాప రహితునిగ, క్రూరునిగ, వధార్హునిగా చిత్రించారు.

భీముడి సహాయంతో నరనారాయణులు సైంధవుణ్ణి చంపినట్లు మాణిక్యశర్మ చెప్పారు. ఈ విషయం నారాయణరావు నాటకంలో లేదు.

సైంధవవధాఘట్టంలో మాయాతిమిరకల్పన, వృద్ధమాత పాత్ర, మాణిక్యశర్మ నాటకంలో లేవు. మొత్తంమీద మాణిక్యశర్మ నారాయణరావు పద్మవ్యూహం నాటకాన్ని అనుకరించే నాటకం వ్రాశారనేది స్పష్టం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2) శ్రీ రామానుజరావు కూడ నారాయణరావు నాటక ప్రణాళికనే దాదాపు అనుకరించారు. అక్కడక్కడ సొంత కల్పనలు లేకపోలేదు. ఈ నాటకంలో ఉత్తర చెలికత్తెలు వకుళ, భ్రమరలు. మందారిక దుస్సల చెలికత్తె. మందారిక భ్రమరలకు మధ్య కలహం వచ్చింది. పర్యవసానంగా మందారిక అభిమన్యుణ్ణి చంపమని దుస్సలను ప్రేరేపించగా, దుస్సల సైంధవుణ్ణి ప్రేరేపిస్తుంది. ఇది రామానుజరావు కల్పితం. మహావీరుడి మరణానికి ఒక చెలికత్తె కారణభూతురాల వడం ఎంతో అనౌచిత్యంగా ఉందనడంలో సందేహంలేదు.

రామానుజరావు శిఖండి, భీష్మల పాత్రల్ని ప్రవేశపెట్టారు. అంచేత వీరి నాటకంలో అదనంగా ఓ రంగం పెరిగింది. ఈ నాటకంలో ద్రోణుడి సైన్యాధికార పదవీ నిర్ణయం సూచ్యం. ఇందులో అనవసరంగా, అదనంగా ప్రవేశ పెట్టిన పాత్ర నారదుడు. కౌరవులు పద్మవ్యూహం పన్నినట్లు ఈయన శ్రీకృష్ణుడి దగ్గరకు వార్తమోసుకొనివస్తే, కృష్ణుడు ఈ విషయం తనకు తెలుసుననీ, అభిమన్యుడు వ్యూహంలో మరణించగలడనీ, ఈ విషయం అర్జునుడికి చెప్పవద్దనీ నారదుడితో అంటాడు. ఈ సన్నివేశం రసభంజకం.

యుద్ధానికి వెళ్ళే అభిమన్యుణ్ణి సుభద్ర దీవించడమే గాక ఆయనకు ఖడ్గ కవచాదుల్ని యిస్తుంది. ఇది రామానుజరావు చక్కటి కల్పన.

నారాయణరావువలె రామానుజరావుకూడ అభిమన్యుణ్ణి సింహకిశోరంలాగ చిత్రించారు.

కొన్ని పట్టులలో రామానుజరావు నారాయణరావు ప్రయోగించిన మాటలనే స్పష్టంగా ఆయా సందర్భాల్లో అనుకరించారు. ఉదాహరణకు- అభిమన్యు దుర్యోధనుల సంవాదము. నారాయణరావు నాటకంలో ఈ ఘట్టం చూడండి.

దుర్యో :- (రథస్థుడై ప్రవేశించి) ఓ క్షీరకంఠుడా ?

అభి :- ఔను నేను క్షీరకంఠుడనే - కాని నీవు విషకంఠుడవు....

దుర్యో :- విషకంఠుడన నెవరో యెఱుగుదువా ? నిటలాక్షుడన్న మాట.

అభి :- నిటలాక్షుడన నెవరో యెఱుగుదువా? నా తండ్రిచే పరాజయదైన వాడన్నమాట. నాఁడా విషకంఠుని మదము నా తండ్రి యడంచెను. నేఁడీవిషకంఠుని మదము నేనడంచెదను,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక రామానుజరావు అనుకరణ చూడండి.

దుర్యో :- ఓరీ క్షీరకంఠుడా! గ్రుడ్డు వచ్చి పిల్లను వెక్కిరించినట్లు నీ వటరా నన్నాక్షేపించునది?

అభి :- రా రాజా! అవును నేను క్షీరకంఠుడను- నీవు విషకంఠుడవు. నీ చరిత్ర మెవ్వరెఱుగరు?

దుర్యో :- విషకంఠుడన నర్థము తెలియునా? ఫాలాక్షు డన్నమాట.

అభి :- ఫాలాక్షుడన్న నర్థము తెలియునా? నా తండ్రితో గెలువలేక పాశుపతమును లంచమిచ్చుకొన్న వాడన్నమాట. ఆ విషకంఠుడు నా తండ్రి పాలు. ఈ విషకంఠుడు నా పాలు.

రామానుజరావు తమ నాటకంలో భారతమాత పాత్రను ప్రవేశపెట్టారు. అంతేకాకుండ వీరు నారాయణరావువలె సందర్భోచితంగా దేశభక్తిని కూడ ప్రబోధింపజేశారు. ఉత్తర సుభద్రల శోకం, ప్రాణోత్క్రమణ సమయంలో అభిమన్యుడు సైంధవుడి పేరు ఉచ్చరించడం మొదలైన కల్పనలు వీరు కూడా చేశారు.

అదనంగా రామానుజరావు కల్పించిన ఘట్టం దుస్సలాసైంధవుల సంవాదంతో కూడిన రంగం. అభిమన్యు వధానంతరం ఆరోజు సైంధవుడు మద్యపానమత్తుడై యింటికి వస్తాడు. అప్పుడు దుస్సల సైంధవునితో 'ఛీ ఛీ నీవు నేడు నా పగ తీర్చితివన్న యానందమున నూరకుంటిని గాని, లేనిచో నీవు త్రాగిన పాడునీళ్ళను గ్రక్కించి నోట మానవ పంచితము పోయింప కుందునా" అని అంటుంది. ఇటువంటి జుగుప్సావహమైన మాటలు సింధురాణ్మహిషి చేత కవి అనిపించడం అనౌచిత్యంగానే ఉంది.

ఇంతటి గొప్ప రచయితలే నారాయణరావుని అనుసరించారంటే నారాయణరావు ప్రతిభ శ్లాఘాపాత్రం కదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

౩. చింతామణి

ఇది నారాయణరావు తృతీయ రచన. 'చిత్రాభ్యుదయము' చారిత్రక నాటకం. 'పద్మవ్యూహం' పౌరాణిక నాటకం. కాగా ఇది సాంఘిక రూపకం. రచయిత కవితా భావుకతా విహారం నుంచి తమ దృష్టిని సమకాలీన సంఘం వైపు సారించారు. తత్ఫలితంగా సంఘంలోని దురాచారాలను రూపక రచన ద్వారా విమర్శించి జాతికి నవజీవనం ప్రసాదించాలని తలచారు. ఆనాటి సంఘంలో అన్ని దురాచారాల్లో కెల్లా మిక్కుటంగా వ్యక్తుల్ని నిర్వీర్యం చేస్తూ ఎందరో కుటుంబ స్త్రీలకు సంకటంగా మారిన వేశ్యావృత్తిని తీవ్రంగా విమర్శించాలన్న తలంపుతోనే సంఘ సంస్కరణాత్మకమైన ఈ రూపకం రచించారు. ఇదే వీరు ప్రథమంగా వ్రాసిన సాంఘిక రూపకం.

నారాయణరావు పేరు తెలుగునాట ఆబాలగోపాలం ఆత్మీయం కావడానికి ఈ రూపకం చాల దోహదం చేసింది. ఇప్పటికి కొన్ని వేలసార్లు ప్రదర్శితమై ఉంటుంది ఈ రూపకం. రెండుసార్లు చలన చిత్రంగా కూడ తెరకెక్కింది. రచనా కాలం 1920. ప్రథమ ద్వితీయ ముద్రణలు 1921లో జరిగిగాయి. ఇవి డి. కె. పంత్ వాణీ ముద్రాక్షరశాలలో ముద్రితమైనాయి. 1920-25 ప్రాంతాలలో సంఘ సంస్కరణకు సంబంధించి వెలువడ్డ రూపకాలలో యిది ఒకటి.

నారాయణరావు ఈ రూపక ప్రస్తావనలోనే దీనిని 'ప్రకరణము' అని చెప్పారు. ఏవో కొన్ని చిన్న మార్పులు తప్పిస్తే నాటకానికి ప్రకరణానికి పెద్ద తేడా లేదు.[1] వీరి రూపకాలలో మకుటాయమానం ఇదే. స్థూలంగా కథ యిది.

చింతామణి ఇందులో నాయిక. వేశ్య. మనః పూర్వకంగా వేశ్యా వృత్తి అంటే యిష్టంలేదు. తల్లి శ్రీహరి ప్రోద్బలంవల్ల చేయక తప్పేదికాదు. ఈమెకు భవానీ శంకరుడనే విటుడున్నాడు. ఇతడు తన సర్వస్వాన్ని చింతామణికి అర్పించుకొని దరిద్రుడౌతాడు. మిత్రుడైన బిల్వమంగళుణ్ణి (కథా నాయకుడు)

1. స్థూలంగా దీనిని అక్కడక్కడ నాటకమని చెప్పడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

29-12-85 న బొంబాయి ఆంధ్ర మహాసభ ఆధ్వర్యంలో జరిగిన నాటకోత్సవాలలో
సి.ఎస్.ఆర్. కళామందిరం వారు ప్రదర్శించిన

చింతామణి నాటకం



బిల్వమంగళుడు : 'నటసారధి' శ్రీ అయ్యదేవర పురుషోత్తమరావు
భవానీ శంకరుడు : శ్రీ కొట్టే వేంకటాచార్యులు
చింతామణి : శ్రీ బుర్రా సుబ్రహ్మణ్యశాస్త్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దురుద్దేశంతోనే చింతామణికి పరిచయంచేస్తాడు. తత్ఫలితంగా బిల్వమంగళుడు వ్యాపారంసైతం మానివేసి చింతామణికి దాసుడయినాడు. ఆప్తమిత్రుడు దామోదరుడు తగదని నచ్చచెప్పడానికి ఎంత ప్రయత్నించినా పెడచెవిని పెడతాడు బిల్వమంగళుడు. ప్రాణానికి ప్రాణమైన భార్య రాధమోహమే చూడనిస్థితికి వస్తాడు. కుమారుడిపట్ల. బెంగకొద్దీ తండ్రి మరణిస్తాడు. భార్యకూడా చనిపోతుంది. వీరిద్దరి మరణాలు బిల్వమంగళునిలో పరివర్తన తెచ్చాయి.

ఈ సమయంలోనే పాపపుణ్యాల భావసంఘర్షణలో కొట్టుమిట్టాడుతున్న చింతామణికి శ్రీకృష్ణసాక్షాత్కారం కలుగుతుంది. పర్యవసానంగా చింతామణి సన్యాసినిగా మారుతుంది. తర్వాత ఆమె బిల్వమంగళుడికి నీతిబోధచేస్తుంది, అనంతరం బిల్వమంగళుడు సోమగిరి యోగీంద్రులద్వారా కృష్ణమంత్రోపదేశం పొందుతాడు. లీలాశుకునిగా ఆ తర్వాత వ్యవహృతుడై భక్తుడై విరాగిఅయినాడు బిల్వమంగళుడు. ఈవిధంగా నారాయణరావు రసవత్తరంగా ఈ కథను రూపొందించారు.

ఈ నాటకంలో ప్రతిపాత్రను ఎంతో సహజంగా కవి తీర్చిదిద్దారు.

బిల్వమంగళుడు

ఇతడు వాసుదేవమూర్తికుమారుడు. చక్కని నిరూపసంపద, ప్రశస్తతరమైన వర్తనము, పెంపెక్కిన పాండిత్యం, తరగనిభాగ్యం, అమృతోపమానమైన సంభాషణా కౌశలం- ఇన్నిసద్గుణాలు ప్రోవు కట్టినవాడు బిల్వమంగళుడు. బిల్వమంగళుణ్ణి తన గృహానికి తీసుకొనిరమ్మని చింతామణి భవానీశంకరుణ్ణి కోరుతుంది. ఈసందర్భంలో భవానీశంకరుని మాటలద్వారా బిల్వమంగళుడు ఎంత ఉన్నతుడో తెలుస్తుంది.[1] ఈయన ఉత్తమగుణాలు, సంపదలపై వ్యామోహం

1. భవానీ :- ......కానీ అతని నిచ్చటికి రప్పించుట
యలవియైన కార్యము మాత్రముకాదు.
చింతా :- ఎందుచేత ?
భవా :- మహాపండితుడు
చింతా :- వ్యాసుని కంటెనా ?

(మిగతా ప్రక్క పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొద్దీ చింతామణి బిల్వమంగళుని కాంక్షిస్తుంది. వీళ్ళిద్దరిని కలపడానికి భవానీ శంకరుడు సూత్రధారి. బిల్వమంగళునికి భవానీశంకరుడు బాల్యమిత్రుడు.

భవానీశంకరుడు ఓ ఎత్తు ఎత్తుతాడు. ఓ సమస్యను తెచ్చి దీనిని చింతామణి ఇచ్చిందనీ, తాను చెప్పలేకపోయాననీ, విషయం తెలుసుకోవడానికి వచ్చాననీ బిల్వమంగళునికి భవానీశంకరుడు ఆ సమస్యను ఇస్తాడు. ఆయన సమాధానం చెప్తాడు. అనంతరం భవానీశంకరుడు చింతామణిని తీసుకొని బిల్వమంగళుని దగ్గరకు వస్తాడు. చింతామణి బిల్వమంగళుని చూడడానికి సమస్య అనేది ఓ మిష. చింతామణికి ఏవో విద్యాసంబంధమైన సమస్యలున్నాయనీ, వాటిని తీర్చుకోవడానికే ఆమె తనవెంట వచ్చిందనీ భవానీ శంకరుడు బిల్వమంగళుడికి చెప్పాడు. చింతామణి వేసిన ప్రశ్నలకు బిల్వమంగళుడు తడుముకోకుండా సమాధానాలు చెప్పి తన విద్యామహిమను వ్యక్తం చేస్తాడు. మెచ్చి చింతామణి తన ముక్తావళిహారాన్ని కానుకగా బిల్వమంగళుని మెడలో వేస్తుంది.

చింతామణిని బిల్వమంగళుడు చూసిన మరు క్షణంలోనే ఆమె అందానికి ఆశ్చర్యచకితుడవుతాడు. చింతామణికి తాను కూడా బహుమానం ఇవ్వడానికి నిశ్చయించుకొని భవానీ శంకరునితోసహా ఈయన ఆమె గృహానికి వెళతాడు. బిల్వమంగళునిలోని వ్యామోహానికి ఈ సన్నివేశం తార్కాణం. చింతామణికి ఓ చిన్న పరీక్ష పెట్టి ఆమె అందులో నెగ్గినందులకుగాను వజ్రకమలాన్ని బహూకరిస్తాడు బిల్వమంగళుడు - బహుశాస్త్ర పారంగతుడైన బిల్వమంగళుణ్ణి కళాశాస్త్రం నేర్పమని కోరింది చింతామణి. ఈయన ఒప్పుకుంటాడు. పర్యవసానం భవానీ శంకరుని బహిష్కరణ.

బిల్వమంగళుడు పూర్తిగా చింతామణి పట్ల వ్యామోహితుడయినాడు. ఏటి ఒడ్డున ఏడంతస్తుల మేడ కట్టిస్తాడు వ్యాపారం మానివేస్తాడు. భార్యను తృణీక

భవా :- పరమనైష్ఠికుడు
చింతా :- విశ్వామిత్రుని కంటెనా ?
భవా :- బహునీతిమంతుడు
చింతా :- విప్రనారాయణుని కంటెనా ?
భవా :- పరస్త్రీ పరాఙ్ముఖుడు
చింతా :- ఋష్యశృంగుని కంటెనా ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రిస్తాడు. అసలు ఇంటికి రావడమే తక్కువ. వచ్చినా నిముషాలలో బయటపడేవాడు. కుమారుని భ్రష్టత్వం చూసి మనోవ్యాధిగ్రస్తుడై తండ్రి వాసుదేవమూర్తి మంచం పడతాడు. మిత్రుడైన దామోదరుని హితవచనాలు కూడా నిరుపయోగమయినాయి. బయట కుండపోతగా వర్షిస్తున్నా తండ్రి మరణించినా లెక్కపెట్టకుండా బిల్వమంగళుడు చింతామణి ఇంటికే బయలుదేరుతాడు. ఓ పెద్ద సాహసకార్యం చేసి బిల్వమంగళుడు చింతామణి యింట్లో ప్రవేశిస్తాడు. చింతామణి గృహప్రాకార ద్వారం మూసి ఉండడంచేత గోడ దాటడానికి ఆధారం కోసం మల్లెపందిరి ఉండే చోటికి వెళ్ళి త్రాడని భావించి పామును పట్టుకొని దాని ఆధారంతో లోపల ప్రవేశిస్తాడు. దాని పొట్ట విచ్చి రక్తం ఈయన బట్టలమీద పడినా తెలుసుకోలేదు. ఇంతకంటే తెలిసి ఓ గొప్ప సాహసం చేస్తాడు. రాధ ఎంత బతిమిలాడినా వినక బిల్వమంగళుడు చింతామణి యింటికి రావడానికి నది దగ్గరకు వస్తాడు. అక్కడ పడవలేదు, ఏరు దాటాలి. ముందు జాగ్రత్త చర్యగా రాధ పడవవాణ్ణి వెళ్ళిపొమ్మని పంపిస్తుంది. నదిని ఎలా దాటాలి అని ఆలోచిస్తున్న బిల్వమంగళునికి ఓ శవం కన్పిస్తుంది. దాని సహాయంతో ఆవతల ఒడ్డు చేరి దానిని జలచరముల పాలు చేయకుండా ఒడ్డున ఉంచి చింతామణి గృహంలో ప్రవేశిస్తాడు. అప్పటికే చింతామణి కృష్ణసాక్షాత్కారం వల్ల జ్ఞానవంతురాలవుతుంది. అనంతరం బిల్వమంగళుని వెంటబెట్టుకొని చింతామణి దీపం వెలుగులో శవాన్ని చూపిస్తుంది. ఆ శవం ఎవరోకాదు. భార్య రాధ. బిల్వమంగళుని గుండె బ్రద్దలవుతుంది.

తండ్రిమరణం, భార్యమరణం- ఈ రెంటివల్ల బిల్వమంగళుడు ఐహిక సుఖాలపట్ల విరక్తుడవుతాడు. ఈ సమయంలోనే సోమగిరి యోగీంద్రుడనే సిద్ధుడు బిల్వమంగళునికి శ్రీకృష్ణ మంత్రోపదేశం చేసి ఆయనకు లీలాశుకుడని నామకరణం చేస్తాడు. భక్తుడైన బిల్వమంగళుడు దామోదరునిచేత తండ్రికి, భార్యకు దహనసంస్కారాలు చేయించి, తన ఐశ్వర్యాన్ని సత్కార్యాలకు అర్పించి మధురా నగరం ప్రయాణం అయినాడు.

ఈ నాటకంలో కథానాయకుడైన బిల్వమంగళుని పాత్రను కవి మూడు దశలుగా విభజించారు. మొదటిదశలో బిల్వమంగళుడు ఉత్తమవ్యక్తి, ఆదర్శ గృహమేధి. భార్యలను కష్టపెట్టే భర్తలను కఠినులు, కలుషమతులు అని నిరసించినవాడు. ఈ దశలో ఈయన ధర్మార్థకామమోక్షాలపట్ల రక్తుడు. తండ్రికి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్రాంతి నివ్వాలనే ఉద్దేశ్యంతోనే వ్యాపార భారాన్ని సంతోషంగా స్వీకరిస్తాడు. ఈయన వ్యాపారదృష్టి భారతంలోని నీతిని తలపిస్తుంది.

ఇక రెండవదశ:- చింతామణీ మోహపాశబద్ధుడు, విటుడు. పండంటి వ్యాపారం పరుల పాలవుతున్నా, సంసారం దిబ్బగా మారినా జంకలేదు. చింతామణి ముఖపద్మాన్ని వీక్షిస్తూ, ఆమె వాగమృతాన్ని కర్ణపుటాలగ్రోలి స్వర్గసుఖాలు భూమిమీదనే పొందుతున్నాడు. తండ్రి, భార్య, మిత్రుడు ఎంతచెప్పినా ఇతని చెవికెక్కలేదు. ఒకప్పుడు తండ్రిపట్ల భక్తిప్రపత్తులు గల బిల్వమంగళుడు ఆయనతోనే వివాదానికి తలపడుతున్నాడు.

మూడవదశలో బిల్వమంగళుడు విరాగి. కృష్ణభక్తుడు. భక్తలీలాళుకుడు. ఇప్పుడు ఈయనకు చింతామణి మాతృసమానురాలు. కాంతా కనకాలకు దూరుడు. ఈ విధంగా నారాయణరావు బిల్వమంగళుని పాత్రను ఎంతో సహజంగా చిత్రించారు. బిల్వమంగళుడు మరో విప్రనారాయణుడన్నా ఆశ్చర్యంలేదు.

చింతామణి

కథానాయిక, వేశ్య, విద్యావంతురాలు. కనుకనే నైష్ఠికుడైన బిల్వమంగళుడు ఆమె పాదాక్రాంతుడయినాడు. ఆమె తల్లిప్రోద్బలంతోనే వేశ్యావృత్తి నవలంబించింది. వేశ్యలకుండవలసిన కఠినత్వం లేదు. తల్లి శ్రీహరి భవానీశంకరుని వెళ్ళగొట్టమని ఆదేశించినప్పుడు అంతసొమ్ము పుచ్చుకొని ఎలావెళ్ళగొట్టమంటావు అని బాధపడుతుంది. అసలు ఈమె వేశ్యలలో పుట్టవలసింది కాదు. పాపభీతి, ఆధ్యాత్మిక భావాలు, కృష్ణభక్తి మొదలైనవి చింతామణిలో ప్రోదిచేసుకొన్న విశిష్ట లక్షణాలు. వేశ్యావృత్తికి విపరీత గుణాలు. సుబ్బిశెట్టినుంచి ఈమె ఉంగరాలు కాజేసినా తల్లి తృప్తికోసం మాత్రమే.

భవానీ శంకరుడు బిల్వ మంగళుని గుణగణాల్ని చింతామణి దగ్గర ఏకరువు పెట్టాడు బిల్వమంగళుని గుణగణాలు విన్న తరువాత ఆయన పరిచయ ప్రాప్తికోసం తహతహలాడింది. వేశ్యకు డబ్బే విభుడు. కానీ ఈమె విటుల గుణసంపత్తికి ప్రాధాన్యం ఇవ్వడం హర్షనీయం. భార్యను విడిచి వేశ్యా సంపర్కం కోసం తారట్లాడే భవానీ శంకరుడిపట్ల బాధపడుతుంది. సాధారణంగా వేశ్యలు విటుల భార్యలపట్ల మత్సరగ్రస్తులై ఉంటారు. కానీ చింతామణి అలాకాదు. ఈ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధంగా కవి చింతామణి పాత్రలో అణుపణువునా ఆమె హృదయ మార్దవాన్ని, నిజాయితీని చిత్రించారు.

చింతామణి చెల్లెలు చిత్ర. స్వంత చెల్లెలు కాదు. భోగమింటి పెంపుడు పిల్ల. ఆనాడు ప్రతి వేశ్య యింటిలో చిత్రలాంటి పరిచారికలుండేవారు. వీరి పని కేవలం విటులు వచ్చేముందు గృహాన్ని అందంగా అలంకరించడమే. ఇటు వంటిసేవ కా వృత్తిని చేసే చిత్రపట్ల కూడా చింతామణి జాలి గుండె అప్పుడ ప్పుడు జలదరించేది.

చింతామణి విద్యాపాటవాన్ని పరీక్షించడానికి బిల్వమంగళుడు ఆమెకు ఓ దంతపు పెట్టె యిస్తాడు. ఆ పెట్టెపైన సర్పం, సంపెంగ పుష్పం, శివుడు, రాహువు - బొమ్మలున్నాయి. ఈ బొమ్మల సహాయంతో లోపల ఉన్న వస్తువును కనుక్కోవాలి. అలా కనుగొంటే ఆ పెట్టెలో వస్తువు చింతమణికే బహూకరించ బడుతుంది. పెట్టెలో వస్తువు కమలం అని ఈమె కనుక్కొంది. అది వజ్ర కమలం. అది ఆమెకు స్వంతం అవుతుంది. ఆమె పాండిత్య ప్రకర్షకు ఈ సన్ని వేశం గొప్ప తార్కాణం. తనకు కళాశాస్త్రం నేర్పమని బిల్వమంగళుణ్ణి అర్థిం చడానికి ఆతని జగన్మోహనాకారం పట్ల విభ్రాంతురాలవడమే కారణం. విటులెంత మంది ఉన్నా శరీరంతోపాటు హృదయాన్ని సైతం చింతామణి అర్పించింది కేవలం బిల్వమంగళునికే అని నిష్కర్షగా చెప్పవచ్చు.

బిల్వమంగళుడు వ్యాపారాన్ని మానివేసినప్పుడు అలా చెయ్యొద్దని చింతా మణి హితవు చెప్తుంది. సుబ్బిశెట్టికి చెరసాల ప్రాప్తం అయ్యేప్పుడు ఈమే రక్షించింది.

మంచిచెడ్డల భావ సంఘర్షణకు తరచుగా ఈమె గురి అవుతూ ఉంటుంది. పశ్చాత్తాపం, పాపభీతి, ఈమెలో ఎక్కువగా ఉన్నాయి. సుబ్బిశెట్టిని కాస్త రంగు చేయమని శ్రీహరి చెప్పినప్పుడు ఈమె "ఈ మిడుత కాయు వింతలోనే మూడినదే" అనే బాధపడుతుంది.

బిల్వమంగళుడిలో వచ్చిన మార్పుకు ఈమె పశ్చాత్తప్తురాలవుతుంది. చిలుకకు పచ్చి బూతులు నేర్పినట్లు తాను బిల్వమంగళుణ్ణి పతితుణ్ణి చేశానని, ఫలితంగా తనకు ఘోరనరకం తప్పదని, వేశ్యగా పుట్టే దానికంటే మరుభూమిలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మట్టిదిబ్బగా పుట్టడంమేలని తలుస్తుంది. ఒకవైపు అమృతతుల్యమైన భక్తితత్త్వం, మరోవంక జారిణీ వృత్తికి చెందిన కర్కశత్వం- ఈ రెండింటికీ ఈమె హృదయంలో రోజు యుద్ధం జరుగుతునే ఉంది. శ్రీకృష్ణుడు కలలో కనిపించి వేశ్యావృత్తిని విడిచిపెట్టమని ప్రబోధించడంవల్ల ఈమెలోని భక్తితత్త్వమే గెలిచింది. భోగప్రవృత్తి వీగిపోయింది. శృంగారరసం క్షణంలో శాంతరసంగా మారింది. తారహారాలు తులసి పేరులుగా, పట్టువస్త్రాలు కాషాయాంబరాలుగా మదనమంత్రం శ్రీకృష్ణ మంత్రంగా భోగిని యోగినిగా- ఇన్ని మార్పులు చింతామణిలో విస్తృతంగా ఒకేమారు చోటు చేసుకొన్నాయి. అంతేకాదు తన సహజరూపాన్ని బిల్వమంగళునికి చూపించి ఆయనను విరాగిగా మార్చింది. తనవల్ల బికారులైన, సుబ్బిశెట్టి, భవానీ శంకరులకు పదివేల రూపాయలు యిచ్చి వేశ్యావృత్తి నీచమైనదని ప్రచారం చేయమని వారిద్దరిని పురమాయించింది. చిత్ర పేరున కూడా పదివేలు వేసి ఆమెను వివాహమాడినవారికి ఆ డబ్బు చెందేట్టు ఏర్పాటు చేసింది. ఈ విధంగా నారాయణరావు చింతామణి పాత్రను ఎంతో ఉదాత్తంగా తీర్చిదిద్దారు.

రాధ

బిల్వమంగళుని అర్ధాంగి. సహనంలో భూదేవి. వివేకంలో మదాలస. అనుకూలపతిక. మొదట్లో ఈమె భర్త ప్రకటించే అనురాగానికి ఎంతో పులకించిపోయేది. అటువంటి భర్త చింతామణికి దాసుడైనపుడు ఈమె ఆశలన్నీ అడుగంటాయి. బిల్వమంగళుడు ఇంటికి రావడమే కష్టమైంది. వచ్చినా కన్నెత్తి చూడడు. చూచినా కళ్ళలో నిప్పులు కురిపిస్తాడు. ఇదంతా రాధ తన దురదృష్టంగా భావించుకుంటుంది. ఈమె హైందవ సుందరీమణులకు ఆత్మవిభుడే లోకమనీ, అతని చల్లని చూపులే స్వర్గమనీ భర్తతో చెప్పింది. అయినా బిల్వమంగళుడి మనసు కరగలేదు.

మరణశయ్యమీద ఉన్న తండ్రిని చూడడానికి వచ్చాడు బిల్వమంగళుడు. రాకరాక వచ్చిన బిల్వమంగళుణ్ణి ఆ రాత్రి ఇంట్లోనే ఉండేట్టు చేయాలనే సంకల్పంతో పడవవాణ్ణి వెళ్ళిపొమ్మని రాధ పంపిస్తుంది. మామ ఆస్తినంతా తన పేర వ్రాసినా తనకు భాగ్యంకంటే సౌభాగ్యమే ముఖ్యమని ఆ వీలునామాను చింపివేస్తుంది రాధ. అయినా ఈమె అనురాగాన్ని స్మృతైనా మోహాంధుడైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బిల్వ మంగళుడు అర్థం చేసుకోలేకపోతాడు. వాసుదేవమూర్తి చనిపోయారు. శవ జాగరణ నిమిత్తం ఆ రాత్రి ఇంట్లోనే ఉండమని భర్తను ప్రార్థిస్తుంది రాధ. కానీ బిల్వమంగళుడు వినక చింతామణి గృహానికి వెళ్ళడానికి నది చేరుకుంటాడు. ఇంతలో రాధ ఆత్మహత్య చేసుకొంటుంది. తెలియక రాధ శవాన్నే తెప్పగా చేసుకొని నదిని దాటాడు బిల్వమంగళుడు. ఈ విధంగా బ్రతికినన్నాళ్ళు భర్త సేవయే కర్తవ్యంగా భావించుకొన్న రాధ చచ్చిపోయి కూడ ఆయనకు సహకరిస్తుంది. ఈపాత్రను కవి అనసూయ, సావిత్రివంటి మహాసాధ్వులను తలపింపజేసేలా సృష్టించారు.

భవానీశంకరుడు

చింతామణికి విటుడు, వేశ్యాలంపటుడు. బాల్యంలో బిల్వమంగళుని సహాధ్యాయి. బిల్వమంగళుడు ఆంధ్రం నేర్చుకొని సంస్కృత పాఠశాలలో ప్రవేశించాడు. ఇతడు మాత్రం చదువు చాలించి సానివాడలో ప్రవేశించాడు.

చింతామణికి దాసుడై ఉన్మత్తుడై పోయినాడు. బంధువర్గాన్ని విడిచిపెట్టాడు. ప్రాణమిత్రులకు దూరమయినాడు. ఇల్లువాకిలి పట్టవు. భార్య పాత చెప్పుతో సమానం. చింతామణి కోసం ప్రాణాలైనా విడవడానికి వెరవనివాడుగా తయారయినాడు. చింతామణి కోసం తాతలనాటి క్షేత్రాలు, తండ్రి కట్టిన యిల్లు, భార్య నగల్లో చివరకు పుస్తె సైతం అమ్మి బికారి అయ్యాడు.

ఈ నాటకం ప్రారంభానికే భవానీ శంకరుడు బికారి. డబ్బు లేకపోతే శ్రీహరి రానివ్వదు ఏం చేయాలా అని ఆలోచించేప్పుడు ఈయనకు మిత్రుడు స్ఫురించాడు. పాత స్నేహాన్ని పెంపుచేశాడు. రాకపోకలు సాగించాడు. చింతామణి దగ్గర బిల్వమంగళుని గుణాలను ఏకరువుపెట్టి ఆయనపట్ల ఆమె మరులుగొనేలా చేశాడు. చిన్న నాటకం ఆడి బిల్వమంగళుని చింతామణి వ్యామోహంలో పడద్రోశాడు. బిల్వమంగళుని 40 లక్షల ఆస్తి చెరిసగం పంచుకొందామని చింతామణి చెప్పడంవల్లనే ధనాశాపరుడై ఈయన అలా చేశాడు. వేశ్యా వ్యామోహం భవానీ శంకరుని కర్కశునిగా, వంచకునిగా మార్చివేసింది. చింతామణి బిల్వమంగళులు ఒక్కటయ్యారు. కానీ భవానీశంకరుడికి ఫలితం మాత్రం దక్కలేదు.

సృష్టిలో స్నేహం అమూల్యం. స్నేహితుని భవితవ్యం కోసం ఎవరైనా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

పాటు పడాలని చూస్తారు కానీ భవానీ శంకరుడు మాత్రం బిల్వ మంగళుడి పతనానికి కారణ భూతుడయినాడు.

చివరకు చింతామణి ఈయనను నిర్లక్ష్యం చేసిన తరువాత పశ్చాత్తాపం చెందాడు. భార్యను నిర్లక్ష్యం చేసినందుకు ప్రతిఫలం గుణపాఠం అనుభవించాడు భవానీ శంకరుడు. పూలమ్మినచోటనే కట్టెలు మోసినట్లు కడుపుకోసం నీళ్ళ కావిళ్ళు పట్టాడు. ఇది భవానీశంకరుని పరివర్తనదశ అని చెప్పవచ్చు. అదృష్టం కొద్దీ పదివేల రూపాయలు చింతామణి యితనికి యిచ్చివేయడం జరిగింది. చైతన్యవంతుడైన భవానీశంకరుడు వేశ్యాలోలత్వం వల్ల సంభవించే నష్టాలు ప్రజలకు ప్రబోధించమని చెప్పిన చింతామణి మాటకొద్దీ ప్రచారం ప్రారంభించడం చాల సమంజసంగా ఉంది.

శ్రీహరి

చింతామణి తల్లి. సార్థకనామధేయురాలు. తాటిబెంక తల. వటుడు ముఖం. గరిసిపోయిన కన్నులు. నూగుమీసం, కప్పపళ్ళు, పొగచూరిన పెదవులు, బొక్కిదవడలు, నక్కమెడ, చింపిపాపిటి, గూడకట్టు, మెఱపు చూపిన మీగాళ్ళు, రసకంతలు, నల్లమందు కాయ, అడపసంచి, ఆరిపోయిన చుట్టపీక, ఆకుచెప్పులు, చేతికర్ర, నోటితుంపరలు, చొల్లు, — ఇవన్నీ శ్రీహరి ఆకార విశేషాలు. దయాదాక్షిణ్యాలు అంటే ఈవిడకు తెలియవు. వేశ్యావృత్తి అంటే ఇష్టంలేని చింతామణితోనే ఆ వృత్తి చేయిస్తున్న ఘటికురాలు. భవానీ శంకరుడు బికారి అయిన తరువాత నిష్కరుణంగా వెళ్ళగొట్టడానికి సంకల్పించింది. డబ్బిచ్చే విటుని నెత్తికెక్కించుకోవడం లేకపోతే కుక్కలా బయటకు గెంటడం - ఇదీ ఈమె ఆదర్శం.

ఈమె వయస్సు ఉరకలు వేసే రోజుల్లో విటుడైన లోభిని సైతం కరగించి వందలా వేలు గుంజింది. పులివంటివాణ్ణి సైతం పూటలో కుక్కలా మార్చింది. కోటీశ్వరులను సైతం ఫకీర్లుగా ఏమార్చింది. సుబ్బిశెట్టిని చింతామణికి కూర్చింది ఈమె. అంతేకాదు సుబ్బిశెట్టి తండ్రి పెద్దిశెట్టిని కూడ ఆకర్షించి అతనిని చింతామణికి విటునిగా చేసింది కూడా ఈమే. వేశ్యమాతలు విటుల నెత్తురులు పీల్చేటి మహాపిశాచాలని ఓ సందర్భంలో భవానీ శంకరుడు ఈమె నుద్దేశించి

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనడం ఎంతైనా సముచితమే. బిల్వమంగళుణ్ణి సైతం తన సాహిత్య పరిజ్ఞానంతో సంతోషపెట్టింది.

చింతామణి భక్తురాలిగా మారి ఎవరి సొమ్ము వాళ్ళకు ఇచ్చినప్పుడు శ్రీహరికి పిచ్చిపడుతుంది. ధన పిశాచిగా శ్రీహరిపాత్రను కవి ఎంతో సమర్థంగా చిత్రీకరించారు.

సుబ్బిశెట్టి

తెలుగు నాటకరంగంలో ఈపాత్ర మరువలేనిది. ఆశేష ప్రేక్షకలోకంలో ఈ పాత్రపట్ల ప్రత్యేక అభిమానం ఉంది. ఇతడు చాలా అమాయకుడు. లోకజ్ఞానం శూన్యం. చింతామణి వలలో చిక్కుకున్నాడు. ఇంతకుముందు అతనికి రంగనాయకి అనే వేశ్యతో పరిచయం ఉంది. ఇతనివల్లే రంగనాయకి ధనవంతురాలవుతుంది. ఇది పసికట్టే శ్రీహరి అతనిని ఆకర్షించి చింతామణికి అప్పగిస్తుంది. ఇతని తండ్రి పెద్దిశెట్టి కూడ చింతామణికి విటుడు కావడం మూలాన తండ్రి భయం కూడా లేకపోయింది.

చింతామణితో పరిచయమైన మరుక్షణంలో ఆమెకు రవ్వల ఉంగరాలు సమర్పించుకొన్న అమాయకుడు. సుబ్బిశెట్టి హాస్యం వాక్సంబంధి.

చింతామణి తనను విడిచి పెట్టిందని భవానీశంకరుడు అంటే తన మీద వలపువల్లే అలా చేసిందని భావించుకుంటాడు సుబ్బిశెట్టి. ఇతని అమాయకత్వానికి ఇదే నిదర్శనం. తండ్రి రోగగ్రస్తుడై మంచం పట్టగానే ఇంటిపెత్తనం చేతికి వస్తుంది. అడ్డుఅదుపు లేకుండ చింతామణికి సర్వస్వం దోచిపెడతాడు. శ్రీహరి ఇతనికి చింతామణిని ఎరగా చూపించి, చిత్రతో వెకిలివేషాలు వేయించి సొమ్మంతా లాగివేసింది. పిల్లిసమర్తాడిందన్నా బళ్ళతో సామాన్లు చింతామణి ఇంటికి పంపాడు. చింతామణికి పాదసంవాహనం కూడా చేశాడు. తార్పుడు పనులు చేశాడు. చివరకు తల్లీకూతుళ్ళు ఈతని తలగొరిగినంత పని చేశారు. వైశ్యుడు కాబట్టి కొంత నయమన్నట్టు బట్టల వ్యాపారం అంతా పోయినా చివరకు అట్లు అమ్ముకొని జీవించసాగాడు. చింతామణి యిచ్చిన పదివేల రూపాయలతో ఇతని జీవన గమనం కొంత సులువవుతుంది. వేశ్యావృత్తి మంచిది కాదని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊరూరా చాటి చెప్తాడు. ఈ విధంగా నారాయణరావు ఆంధ్రప్రేక్షకులు మరచిపోలేని తీరున సుబ్బిశెట్టి పాత్రను చిత్రీకరించారు.[1]

ఇహపోతే తక్కిన పాత్రలు అంత ప్రముఖమైనవి కాకపోయినా కథాగమనానికి సముచితంగా తోడ్పడ్డాయి. బిల్వమంగళుని తండ్రిగా వాసుదేవమూర్తి, మిత్రునిగా దామోదరుడు, కృష్ణమంత్రోపదేశకునిగా సోమగిరి యోగీంద్రులు, శ్రీహరి పెంపుడు కూతురుగా చిత్ర మొదలైన పాత్రలు సజీవంగా చిత్రించారు నారాయణరావు.

ఈ నాటక యితివృత్తానికి కాలదోషం పట్టినా, వేశ్యావృత్తి చాలవరకు సంఘంలో కనుమరుగైనా ఈ నాటకం ఇంకా రంగస్థలంపై జీవించి ఉండడం, కొన్ని వేలమార్లు ప్రదర్శింపబడడం కేవలం నారాయణరావు సృష్టించిన పాత్రల్లో సజీవ గుణం ఉండడం మూలాన్నే. హృదయోల్లాసకరమైన సంభాషణలు, సరళమైన పద్యరచన, గుండెలు కరగించే కరుణరస సన్నివేశాలు, గిలిగింతలు పెట్టే హాస్య సన్నివేశాలు ఈ నాటకానికి ప్రాణం పోశాయి.

లీలాశుకుడు - పూర్వవృత్తాంతం

సోమగిరి యోగీంద్రునిచేత శ్రీకృష్ణ మంత్రోపదేశం చేయించుకొని బిల్వమంగళుడు కృష్ణభక్తునిగా మారాడని, సోమగిరి యోగీంద్రులవారే బిల్వమంగళునికి లీలాశుకుడని నామకరణం చేశారనీ నారాయణరావు ఈ రూపకంలో వివరించారు. కానీ కొంత మంది పండితులు మాత్రం బిల్వమంగళునికీ లీలాశుకునికీ సంబంధం లేదన్నారు. బిల్వమంగళునికి లీలాశుకుడనే నామాంతరం లేదని శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారు తమ 'మహాభక్త విజయం'లో ప్రస్తావించారు.[2] వీరి కథనం ప్రకారం లీలాశుకునికి బిల్వమంగళునికి సంబంధం లేనట్లే వెల్లడవుతుంది.

---

1. ఈ నాటకం వ్రాసే రోజుల్లో కాకినాడలో సుబ్బిశెట్టిలాంటి వ్యక్తి ఉన్నారనీ, ఆ వ్యక్తినే దృష్టిలో పెట్టుకొని ఈ పాత్రను సృష్టించారనీ శ్రీ బుద్ధిరాజు రాజభూషణరావు నాకు చెప్పారు.
2. కృష్ణానదీ తీరంలో రామదాసు అనే బ్రాహ్మణుడున్నాడు. అతని కుమారుడే బిల్వమంగళుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బాలాంత్రపు రజనీకాంతారావుగారు తమ 'ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము'లో లీలాశుకుని జీవిత చరిత్రను కొంత చెప్పారు. ఎన్ని వ్యాఖ్యలు చేసినా ఆంధ్రదేశంలో ఆబాలగోపాలానికి లీలాశుకుడంటే బిల్వమంగళుడేనని వాడుక. కృష్ణకర్ణామృతంలోని కొన్ని శ్లోకాలను పరిశీలిస్తే లీలాశుకుడు కృష్ణకర్ణామృతానికి ముందు ఏవో కొన్ని కావ్యాలు రచించి రాజులకు అంకితంచేసి ఉంటాడనీ, అనంతరం పశ్చాత్తాపం చెంది కృష్ణభక్తుడయ్యాడనీ తెలుస్తుంది అని శ్రీ రజనీకాంతారావు విశదీకరించారు.

శ్రీకృష్ణ కర్ణామృతానికి ఆంధ్రానువాదం చేసిన ప్రథముడు వెలగపూడి వెంగనామాత్యుడు. 16వ శతాబ్దివాడు. భారతీయ భాషలన్నింటిలోకెల్లా మొదట తెలుగులోనే ఈ గ్రంథం అనువాదం కావడం విశేషం. వెంగాగ్రణి 'చింతామణిర్జయతు' అనే శ్లోకానికి ప్రతిపదార్థం వ్రాస్తూ దేవరాజ సుధీమణిగా ప్రథితులైన తంజనగరం తేవప్పెరుమాళయ్యగారు ఈయన చింతామణి యను సాని యుపదేశమున సోమగిరియను గురుపును జేరి గోపాలమంత్రసిద్ధి నొందెనని జనశ్రుతి యొండుగలదు' అని పేర్కొన్నారు.

'A History of Classical Samskrit Literature' అనే గ్రంథాన్ని రచించిన యం. కృష్ణమాచారియార్ కూడా బిల్వమంగళుడు కృష్ణానదీ తీర ప్రాంతంలో ఉండేవాడనీ, ఆయనకు చింతామణి అనే వేశ్య ఉందనీ, తండ్రి తద్దినం ముగించుకొని అర్థరాత్రి చింతామణి యింట్లోకి పామును త్రాడుగా భావించుకొని దాని సహాయంతో దూకి వచ్చాడనీ ఈలోపల ఆ పాము కాటు వేయడం మూలాన బిల్వమంగళుడు స్పృహ తప్పాడనీ, ఈ పరిస్థితి గమనించి బిల్వమంగళుని మార్చాలనే ఉద్దేశ్యంతోనే చింతామణి తన నిజస్వరూపం ఆయనకు చూపించిందనీ, పర్యవసానంగా బిల్వమంగళుడు విరాగి అయ్యాడనీ, అనంతరం సోమగిరి యోగీంద్రులు ఉపదేశం పొంది కృష్ణభక్తుడిగా మారి బృందావనం వెళ్ళాడనీ చెప్పారు.

శ్రీ ఆరుద్ర 'సమగ్ర ఆంధ్ర సాహిత్యం'లో కూడ బిల్వమంగళుడు కృష్ణానదీ తీరవాసి అనీ, ఆంధ్రుడనీ చింతామణి అనే వేశ్య మూలంగా మహాభక్తుడుగా మారాడనీ చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆధునికులు శ్రీ మద్దూరి శ్రీరామమూర్తి కృష్ణకర్ణామృతానికి పీఠిక వ్రాస్తూ పై అభిప్రాయాన్నే వెలిబుచ్చారు.

కృష్ణకర్ణామృతానికి పీఠిక వ్రాసిన తంజనగరం తేవప్పెరుమాళ్ళయ్య కూడ లీలాశుకుడు చింతామణిపట్ల మోహాంధుడు కాగా, ఆమె లీలాశుకుని విద్యా వైదుష్యాలు వ్యర్థం కాకూడదని ఆయనను సోమగిరి యోగీంద్రులచేత మంత్రోపదేశం పొందేట్లు చేసిందనీ, అనంతరం లీలాశుకునికి శ్రీకృష్ణ సాక్షాత్కారం అయిందనీ పేర్కొన్నారు.

1962లో 'ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక'లో శ్రీ చిలుకూరి పాపయ్య శాస్త్రిగారు లీలాశుకుడికి ఆంధ్రదేశానికి ఏమీ సంబంధం లేదని నిరూపించారు.

పలువురు పలు అభిప్రాయాలు వ్యక్తం చేసినా బిల్వమంగళుడు చింతామణి పట్ల బద్ధానురాగుడు కావడం, ఆమెవల్లనే ఆయనకు జ్ఞానోదయం కలగడం, సోమగిరి యోగీంద్రులచేత మంత్రోపదేశం పొందడం, కృష్ణభక్తుడై కృష్ణకర్ణామృతాన్ని వ్రాయడం - ఈ విషయాల్లో ఎవ్వరికీ భేదాభిప్రాయాలు లేవు. శ్రీపాదవారు వ్యక్తీకరించిన కథకు నారాయణరావు నాటకంలో చెప్పినకథకు దగ్గర సామ్యం చాలవరకు ఉంది.

ముఖ్యంగా నారాయణరావు వెలగపూడి వెంగన్న ఆంధ్రానువాదాన్ని స్పష్టంగా పరిశీలించారని చెప్పవచ్చు. వెంగన్న పద్యాల ఎత్తుగడలు నారాయణరావు నాటకంలో అక్కడక్కడ కన్పిస్తాయి. వెంగన్న శ్రీ కృష్ణుని రూపరేఖలు వర్ణించే పద్ధతిని నారాయణరావు బిల్వమంగళుని ఆకృతిని వర్ణిస్తూ అనుకరించారు.[1]

---

1. ఉ॥ చక్కని ముద్దుమోము సుమసాయకు టెక్కు లధక్కరింపగా
జొక్కపు నెమ్మిబోదె నును సోగసరంబు శిరంబునందు బెం
పెక్క వ్రజాంగనా జననిరీక్షణ వంచితమైన నాదు స
మ్యక్కృత వాక్యజీవిత మజాండ కటాహము నిండి యుండెడిన్

(కృష్ణకర్ణామృతము - 8వ పద్యం)

(మిగతా ప్రక్క పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశ్యావృత్తిని గూర్చిన సాకల్య పరిశీలన

కవి ఋషితుల్యుడు. సామాజిక పరిశీలన ఉన్నప్పుడే చక్కని కావ్యరచన చేయగలడుకవి. వేశ్యావృత్తిని నిరసిస్తూ వ్రాయబడిన నాటకం కాబట్టి నారాయణ రావు ఆనాటి సమాజంలో వేళ్ళు పాతుకొనిపోయిన వేశ్యావృత్తిని, దాని స్వరూప స్వభావాలను, వేశ్యల, విటుల మనస్తత్త్వాలను ఈ నాటకంలో చిత్రీకరించారు.

ఈ రూపక రచనా కాలంనాటికి వేశ్యావృత్తి విశృంఖలంగా ఉన్నది. ఆనాడు వేశ్యను పోషించడం సంఘంలో గౌరవప్రదం. వేశ్యా సంపర్కం లేనివాడు పురుషుడు కాడనే అభిప్రాయం అప్పట్లో ఉండేది. కాలక్రమేణా వేశ్యా వృత్తి ఒక కులంగా మారిపోయింది. అసలు వేశ్యావృత్తి పుట్టు పూర్వోత్తరాలు తెలుసుకొంటే చాలా ఆశ్చర్యం వేస్తుంది.

రాచరికపు రోజుల్లో ఈ వృత్తి పకడ్బందీగా నిర్వహింపబడేది. పూర్వపు రోజుల్లో వేశ్యలకు ప్రదక్షిణలు చేసేవారని విష్ణు సంహితలో చెప్పబడింది. వేశ్య ఎదురు రావడం శుభావహంగా భావించేవారని మత్స్యపురాణంలో పేర్కొన బడింది.

వేశ్యలు అలవరచుకోవలసిన క్రమశిక్షణను గురించి వాత్స్యాయనుడు కామ సూత్రాలలో వివరించాడు.

మూడవ శతాబ్దంలోనే దేవదాసీ వృత్తి ఉన్నట్లు ఆధారాలు లభ్యమవు తున్నాయి. చివరకు వీరినే భోగం వాళ్ళని పేర్కొని సంఘం వీళ్ళను భోగం కులానికి చెందిన వారుగా ముద్రవేసింది. కౌటిల్యుడు అర్థశాస్త్రంలో తార్పుడు వృత్తివల్ల వచ్చే సంపాదన రాబడి పన్ను విధించదగ్గ ఆదాయంగా పేర్కొన్నాడు. ఇదీ దీని పుట్టుపూర్వోత్తరాలు.

ఉ॥ చక్కని రూపసంపద ప్రశస్తతరంబగు వర్తనంబు పెం
పెక్కిన పాండితీపటిమ యేపగు ప్రేమ సదావ్యయించినన్
దక్కు వకాని భాగ్యము సుధారస బిందులు చిందువాణి యీ
పక్కినిబొల్చు మిమ్ములను భర్తగనా కొనగూర్చెసత్కృపన్

(చింతామణి నాటకం)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తుతం నారాయణరావు సమకాలీన సంఘంలోని వేశ్యల చిత్తవృత్తుల్ని దుర్నయాలను ఎలా చిత్రించారో చూడండి.

అనాడు భోగం మేళాలు ఉండేవి. ఓ సన్నివేశంలో శ్రీహరి 'చక్రవర్తి ప్రాపకము సంప్రాప్తమయినను మేళములు మానరాదని నేను మొత్తుకొనుట యిందులకే' అని చింతామణితో అంటుంది. మేళాలవల్ల వేశ్యలకు ఎంతో ప్రయోజనం కలుగుతుంది. ఊరూరా తిరగవచ్చు. పదిమంది కంట్లో పడొచ్చు. కొంగు తాకించవచ్చు. కొత్తవారికి మరులు రేకెత్తించవచ్చు. కొత్త విటుల్ని సంపాదించుకోవచ్చు. ఇన్ని విషయాలు కవి శ్రీహరి ద్వారా చెప్పించారు.

వేశ్యమాతల మనస్తత్వాలు అతి భయంకరం. గణికగా పేరు తెచ్చుకొని డబ్బు సంపాదించుకోవాలన్నా శ్రీహరి సలహాలు పాటించాలసిందే. రోజుకొకడిని గోచిపాతరాయుణ్ణి చేసి, మరొకనికి స్థానం కల్పించి, ఇంకొకరికి మాట యిచ్చి, వేరొకనికి గాలంవేసే, చాకచక్యం కావాలని శ్రీహరి ద్వారా నారాయణరావు చెప్పించారు.

వేశ్యల యిండ్లకు వచ్చే విటుల చేష్టలు చాల విలక్షణంగా ఉంటాయి. రాగం అంటే కూనిరాగాలు తీయడం, సరాగాలు ఆడడం, ఒంటిమీద సొమ్ము సానికి కన్పించేలా ప్రయత్నించడం, డాంబికాలు పలకడం, శబ్దం అయ్యేలా జేబులో పైకాన్ని తట్టడం, త్యాగపురుషునిలా ప్రవర్తించడం మొదలైన చేష్టలు కవి చెప్పడం ఆయన విటుల సమగ్ర పరిశీలనకు నిదర్శనం.

భార్యాపిల్లల్ని విడిచి, బంధువులను విడిచి యావదాస్తిని సానులకు అర్పించుకొన్న భవానీ శంకరుడివంటి వారెందరో ఆనాటి సమాజంలో ఉండి ఉంటారు కాబట్టే ఆ పాత్రను కవి ఎంతో సహజంగా తీర్చిదిద్దగలిగారు.

సానికొంపలో చొరబడ్డ వాడికి అక్కడ మెలగవలసిన విధానాలు కవి భవానీశంకరుని పాత్ర ద్వారా చెప్పించారు. డబ్బు అడిగితే సానికి అరచేత వైకుంఠం చూపించాలట. పెద్దల కంటబడితే కట్టు కథలతో తప్పించుకోవాలట. పిన్నలుగానీ పెద్దలుగానీ ఎవ్వరైనా విమర్శిస్తే ఇంకెప్పుడు వెళ్ళనని ఒట్టుపెట్టుకోవాలట.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వేశ్యాగృహంలో అడుగు పెట్టిన తరువాత విటుల చిత్తవృత్తులు విపరీతంగా ఉంటాయట. సానులు విటుల్ని పొగిడితే ఆకాశమంత పొడగర్లు అవుతారట. మరొకడు తిట్లతో సంతృప్తిపడతాడు. అలిగితే ఒకడు సాని కాళ్ళపై పడతాడు. తన్నితే మరొకడికి ఆనందం. ఒకడు పాటకే పరవశిస్తాడు. వేరొకడ్ని గెంటితే వెళ్ళక యిల్లంటి పెట్టుకుంటాడు - ఈ విపరీతాలన్నీ కవి సూక్ష్మంగా పరిశీలించి ఈ నాటకంలో ఉటంకించారు.

విటులు సైతం తమలో తాము పోటీపడి ఉన్నదంతా సానులకు దోచి పెట్టేవారు. సంపన్నురాలైన వేశ్యను ఉంచుకొన్న వాళ్ళకు ఆనాడు సంఘంలో గౌరవం ఉండేది. తరచుగా వేశ్యలు సంతర్పణలు, పేరంటాలు చెప్పి తక్కిన వేశ్యల్ని తమ ఇండ్లకు ఆహ్వానించి తమ భాగ్యాన్ని ఇతరులకు చూపి వాళ్ళు ఈర్ష్యపడేలా చేసేవారట.

సానులకు వలపు ఉండదు అనే విషయం కవి దామోదరునిచేత ఇలా చెప్పించారు.

గీ॥ ములగ మొక్కకుఁ జేవ వేమునకుఁదీపి
కటికి వానికి జాలి, చిల్కలకుఁ బ్రేమ
గులకరాతికి గాంతి, బొగ్గునకుఁ దెలుపు
పడుపుగత్తెకు వలపు విశ్వమునఁ గలదె?

మంత్రతంత్రాలచేత సర్పవిషాన్ని నివారించవచ్చు. కానీ వారనారీ విషాన్ని నివారించే మందులు ఈ ప్రపంచంలో లేవు. పాముకాటుకు ప్రాణమే పోతుంది. వారవనిత కాటువల్ల విటుని యశము, తెలివి, పుణ్యము, ఐశ్వర్యము, ఆరోగ్యము, ఆయువు పోతాయని కవి దామోదరుని పాత్రచేత చెప్పించారు.

వేశ్యాలోకంలో కనిపించే అవలక్షణాలు, వేశ్యల కుటిలత్వం, వారి ఆచార వ్యవహారాలు యింకా ఎన్నో విశేషాలను తరచితరచి పరిశీలించారు కనుకనే నారాయణరావు ఈ నాటకాన్ని కమనీయంగా రచింపగలిగారు.

నారాయణరావు కవితా వైదుష్యం

నారాయణరావు నాటకశైలికి ఓ ప్రత్యేకత ఉంది. కవిగా సమాజానికి ఏదో ఒక సూక్తి చెప్పాలి. ఆ చెప్పేదేదో రమ్యంగా చెప్పాలి. ప్రేక్షక హృద

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాల్లో చొచ్చుకొనిపోయి కలకాలం నాటకం రంగస్థలంపై నిలవాలనేది కవి ఆశయం. అందుకోసం తన కవితావైదుష్యాన్ని అంతా ధారపోసి ఈ నాటకాన్ని వ్రాశారంటే అతిశయోక్తిలేదు.

నాటకం ప్రారంభమైన వెంటనే రాధ, బిల్వమంగళుల దగ్గరకు దామోదరుడు పురాణ కాలక్షేపం కోసం ఆలస్యంగా వస్తాడు. తన ఆలస్యానికి కారణం దుశ్శకునాల ప్రభావమే అంటాడు దామోదరుడు. బిల్వమంగళుని జీవితంలో దుశ్శకునాలు కలగబోతున్నాయని సూచనప్రాయంగా తెలియజేయాలనేదే కవి ఉద్దేశ్యం.

ఇదే అంకంలో భగవంతుడు తనకు గొప్ప వ్యక్తిని భర్తగా ప్రసాదించాడని ఆనందిస్తుంది రాధ. అందుకు బిల్వమంగళుడు అలా సంతోషించవద్దనీ, కాలం అవిచ్ఛిన్నమైందనీ ఒక్కొక్క కాలంలో బుద్ధి వక్రించడం కూడా జరగవచ్చనీ, ఎప్పుడు ఎలా మారుతుందో తెలియదనీ అంటాడు. కాలం వక్రించి బిల్వమంగళుడు పతితుడు కాబోతున్నాడనే విషయం కవి పై విధంగా వ్యంగ్యంగా సూచనప్రాయంగా వ్యక్తీకరించారు.

హైందవ సుందరీమణులంటే, అసలు స్త్రీ జాతి అంటేనే నారాయణరావుకి అభిమానం హెచ్చు. భార్య స్థానం ఏమిటో నారాయణరావు ఇలా చెప్పారు.

తే. గీ. కష్టభరితంబు బహుళదుఃఖప్రదంబు
సారరహితంబునైన సంసారమందు
భార్యయను స్వర్గమొకటి కల్పనముఁజేసె
బురుషుల నిమిత్తము పురాణ పూరుషుండు

ప్రకృతి కవిత్వం

నిశితంగా పరిశీలిస్తే ఈ నాటకంలో కొన్ని పద్యాల్లో ప్రాబంధిక ధోరణులు కన్పిస్తాయి. ఈ రచనా ప్రక్రియలో ఈ ధోరణికి మొదటివారు శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు. ప్రబంధాలలో ప్రకృతి వర్ణన తప్పని సరిగా ఉంటుంది. ఈ నాటకంలో నారాయణరావు ప్రకృతి కవిత్వాన్ని ఎలా చెప్పారో చూడండి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకృతి ప్రియంభావుకుడైన బిల్వమంగళుడు సాయంసంధ్యా సమయాన్ని యిలా అభివర్ణిస్తాడు.

ఉ॥ చల్లని పిల్లగాడుపులు చక్కఁగ విచ్చిన పూలు కెంపుతో
నుల్లసమాడు నాకసము వ్యూహములం జనుపక్షి సంతతుల్
మెల్లఁగ మింటదారు చిరుమేఘము లయ్యపరాద్రి వెన్కఁరా
జిల్లెడు సూర్యబింబము వచింపగ శక్యమె సంధ్యసంపదల్

మరోచోట రాధచేత ప్రకృతి వర్ణన చేయించి స్త్రీ జీవితంతో సమన్వయం పొందించారు కవి.

సీ॥ అవనీధరాగ్రంబు లాకాశవీధిని
ప్రేమమీఱఁ జుంబించుచుండె
అల రవికిరణంబు లవనీ తలంబును
గొసరికొసరి ముద్దుగొనుచునుండె
జలధర సముదాయములు బరస్పరమును
గ్రుచ్చియక్కున నిడికొనుచు నుండె
ఉదధి తరంగంబు లొకదానినొక్కటి
కూర్మి గౌగిటఁ జేర్చికొనుచునుండె

గీ॥ నిట్టిచో భార్యలకు జీనితేశులట్టి
పరమపావనమైన చుంబనముఁదనివి
తీరునాలింగనముఁ బ్రసాదింపకుంట
కంటె నన్యాయమింకను గలదె వేరె?

నాటక పద్యరచనలో నారాయణరావు ప్రకృతి కవిత్వంపట్ల మొగ్గు చూపడం విశేషం.

నీతిబోధ

నారాయణరావు రచించిన సాంఘిక రూపకాల్లో ఓ చక్కని సంప్రదాయం నెలకొల్పారు. నాటకాంతంలో ప్రధాన పాత్రలచేత నీతి బోధించడం ఈయన ప్రత్యేకత. ఈ పద్ధతి రూపకరచనా ప్రయోజనానికి ఎంతో తోడ్పడుతుంది. కవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆశయం నెరవేరుతుంది. ఈ నాటకంలో వేశ్యావృత్తి మంచిదికాదని నాటకాంతంలో బిల్వమంగళుడు, భవానీ శంకరుడు, చింతామణి, సుబ్బిశెట్టి ప్రేక్షకులకు ప్రబోధిస్తారు.

భాష - శైలి

ఇతఃపూర్వక రూపకాలమల్లే పద్యరచనలో కానీ శైలీసంవాదంలో కానీ నారాయణరావు సరళ సుందరమైన భాష వాడారు. శైలికూడ సుబోధకంగానే ఉంటుంది. ముఖ్యంగా ఈ నాటకంలో కొన్ని పద్యాల్లో అలంకారాలు సైతం ప్రయోగించి వాటి సౌందర్యాన్ని ఇనుమడింపజేశారు.

తే॥గీ॥ తీపులన్నిటఁ జిన్నిపూఁదేనె తీపి
దానికంటెను బ్రాణమెంతేని తీపి
అలి దానికంటెను దీపి యంతకంటె
వేయిరెట్టుల వరకును వేశ్యతీపి

పై పద్యంలో సారాలంకారం ఉంది.

సీ॥ వచ్చుటె కష్టమా వనితను విడనాడి
వచ్చెనా ముండ్లపైవలె నిలుచు
చూచుటె కన్నెత్తి చోద్యము నావంకఁ
జూచెనా నిప్పులు సుడియఁజూచు

పై పద్యంలో ముక్తపదగ్రస్తం ఉంది.

ప్రేక్షకుల గుండెల్లో సూటిగా దూసుకొనిపోయి చెరగని ముద్ర వేయడం నారాయణరావు పద్యాలకున్న ప్రత్యేకత. ఈ నాటకంలోని కొన్ని పద్యాల పాదాలు దైనందిన వ్యవహారాల్లో తెలుగు ప్రజలు వాడుతునే ఉంటారు. "తాతల నాటి క్షేత్రములెల్ల...." ఈ పద్యపాదం యిప్పటికీ కొంత మంది సందర్భోచితంగా వాడడం గమనార్హం. నారాయణరావు జీవించిన రోజుల్లో ఆయన కాకినాడ వీధుల్లో వెళుతుంటే ఆయనను చూచి ఇళ్ళలోనుంచి కొంత మంది ఈ పద్యాన్ని కూనిరాగాలు తీస్తుండేవారట. తన పద్యం అంత జనాదరణ పొందడం ఆయనకు ఎంతో ఆనందం కలిగించేదట.[1]

1. ఈ విషయం నాకు శ్రీ సదాశివరావు చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

'కోవటోణ్ణి కనక కొంత నయవు' - ఇది సుబ్బిశెట్టి పద్యంలో ఓ పాదం. ఈ వాక్యం ఇప్పటికీ జనసామాన్యం నోళ్ళలో నిలిచి సందర్భోచితంగా బయటకు వస్తుంది. 'తెలివిగలవాణ్ణి కాబట్టి పూర్తిగా నష్టపోక బయటపడ్డాను' అనే భావాన్ని వ్యక్తీకరించడానికి పై వాక్యం వాడుతుంటారు.

తెలుగు నాటకాల్లో పాత్రోచితమైన భాష ప్రవేశపెట్టింది శ్రీవేదం వేంకటరాయశాస్త్రి. వీరి 'ప్రతాప రుద్రీయము'లో పాత్రోచితమైన భాష కన్పిస్తుంది. ఈ నాటకంలో సుబ్బిశెట్టి తప్ప తక్కిన పాత్రలు సరళగ్రాంథికమే మాట్లాడుతారు. సంస్కారం కొంత కొరవడిన సుబ్బిశెట్టి గ్రామ్య వ్యవహారిక భాషలను మిశ్రితం చేసి మాట్లాడతాడు. నారాయణరావుకి సామెతలు జాతీయాలు వాడడం అంటే ఇష్టం. మచ్చుకు కొన్ని సామెతలు, జాతీయాలు క్రింద పొందుపరుస్తున్నాను.

సామెతలు :

1. పట్ట దలచిన చేప పయికే తేలినట్లు
2. పడిన గోడలు పడినట్లే ఉండవు
3. ఆడదానిని అశ్వమును ఎవరు ఆపగలరు ?
4. కలిపోసి పెట్టినను ఉట్టివంకనే చూచెనన్నట్లు

జాతీయాలు

1. సెనగలు తిని సేయి కడుగుకొనుట
2. బుజ్జ గోకుడు పెట్టుట
3. చిత్తకార్తి కుక్కలు
4. చిచ్చర పిడుగు
5. చీమ చిటుకు మనుట
6. మెచ్చి మేకతోలు కప్పుట
7. వరాల కుప్ప
8. ఎంగిలి కూడు

రసచర్చ

ఈ నాటకం శాంతరస ప్రధానం. 'శాంతరస రూపక ప్రదర్శనమె లెస్స

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అని కవి సూత్రధారుని చేత ప్రస్తావనలో చెప్పించారు. తర్జన భర్జనలమీద అలంకారికులు శాంతాన్ని రసంగా పేర్కొన్నారు.

ఈ నాటకంలో కథానాయకుడైన బిల్వమంగళుడు ఉత్తముడు. కానీ అనంతర కాలంలో చింతామణికి విటుడై భార్య, తండ్రి మరణాలపట్ల విరక్తుడవుతాడు. కృష్ణ మంత్రోపదేశం పొంది యోగిగా మారాడు. ఇది ఆలంబనం. సోమగిరి యోగీంద్రులవల్ల మంత్రోపదేశం పొందిన బిల్వమంగళుడు మధురా నగరానికి ప్రయాణమవుతాడు. ఇది ఉద్దీపనం. పారమార్థిక పరమైన చింతామణి బోధనల చేత బిల్వమంగళుడు పులకితుడు కావడం, మారడం అనుభావాలు, తనకు తాను పశ్చాత్తాపంతో నిర్వేదం చెందడం వ్యభిచారి భావం.

విశేషమేమిటంటే - లక్షణకర్తలు ప్రకరణంలో అంగిరసం శృంగారమే ఉండాలన్నారు. కానీ నారాయణరావు ఈ నాటకంలో అంగిరసం శాంతాన్నిగా పేర్కొన్నారు. ఆలంకారికుల్ని కాదని నారాయణరావు చేసిన ప్రయోగం ఇది.

'చింతామణి - ప్రకరణ లక్షణాలతో సమన్వయం'

ఇది ప్రథమాంధ్ర ప్రకరణమని నారాయణరావు తమ గ్రంథంలో పేర్కొన్నారు. ప్రకరణ లక్షణాలన్నీ ఈ రూపకానికి సరిపోతున్నాయి. నాయకుడైన బిల్వమంగళుడు వణిజుడు. ధర్మార్థ కామములపట్ల ఆసక్తుడు. ధీర శాంతుడు.

వేశ్యగా చింతామణి, కులస్త్రీగా రాధ నాయికలు కావడం మూలాన యిది సంకీర్ణ ప్రకరణం. భవానీ శంకరుడు, సుబ్బిశెట్టి, చిత్ర, శ్రీహరి మొదలైన పాత్రలచేత సమాకీర్ణం.

నాంది[1]

నాంది పద్యంలో 'భక్తచింతామణియైన యీశ్వరుడు' అని చెప్పడంవల్ల భక్తురాలైన చింతామణి కథ సూచనప్రాయంగా తెలియజేయబడింది. 'ఉదార

---

1. ఉ॥ భామలపైఁ బసిండి పయి భ్రాంతిఁద్యజించి విశుద్ధతత్త్వబో
ధామృతముం గ్రహించి సముదంచిత వృత్తిఁ జరించు సజ్జన
స్తోమములం గృపాజలధిఁ దోఁగఁగఁ జేసి భరించు భక్తచిం
తామణియైన యీశ్వరుఁడుదారమతిన్దరిఁ జేర్చుమిమ్ములన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మతిస్థిరి జేర్చు మిమ్ములన్' అనడం నాయకుడైన బిల్వమంగళుని భగవంతుడు ఎలా దరిజేర్చాడో అలాగే మిమ్మల్నికూడ తరింపజేస్తాడని సూచన చేయడమే. ఇది ఆశీర్వాద ప్రయుక్తం.

ప్రస్తావన

నటీసూత్రధారుల ప్రసంగంవల్ల ఈ రూపకం శాంతరస ప్రధానమైందనీ, కవి నారాయణరావనీ, కృతిభర్త బుద్ధిరాజు వీరభద్రరావనీ తెలియడమేకాక ఆనాటి రాజకీయ చరిత్రను కూడ కవి సూత్రధారుని ద్వారా తెలియజేశారు.

తే॥గీ॥ శాంతిలేఁ ప్రపంచ దాహక సమరవహ్ని
శాంతిలె సమస్త మానవ స్వాంతములును
శాంతి సర్వత్ర యిట్లు పొసంగునపుడు
శాంతరస రూపక ప్రదర్శనయె లెస్స

పై పద్యం మొదటి ప్రపంచయుద్ధం గురించి చెప్పబడింది.

అంకం

ఇందులో పది అంకాలున్నాయి. కొన్ని అంకాలు రంగాలుగా విభజింపబడ్డాయి. ప్రదర్శన సౌలభ్యం కోసం కవి అలా చేశారు.

అంకాస్యం

తృతీయాంకంలో భవానీ శంకరుడు బిల్వమంగళుని మాయచేసి తీసుకొనివస్తానని చింతామణికి మాట ఇస్తాడు. అలాగే చతుర్థాంకంలో భవానీ శంకరుడు బిల్వమంగళుని దగ్గరకు వస్తాడు. చింతామణి రూపరేఖలు అభివర్ణించి ఆమె విద్యావైదుష్యాలు ప్రశంసించి బిల్వమంగళుని మీద తన మాయాజాలాన్ని విసరుతాడు భవానీశంకరుడు.

అంకావతారం

చతుర్థాంకంలో బిల్వమంగళుడు భవానీశంకరుడు, చింతామణి అసూచితంగానే పంచమాంకంలో ప్రవేశిస్తారు. సప్తమాంకంలో బిల్వమంగళుడు అసూచితంగా రాధతో ప్రవేశిస్తాడు. అలాగే అష్టమాంకంలో ఇద్దరూ ప్రవేశిస్తారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అలాగే నవమాంకంలో చిత్ర, చింతామణి బిల్వమంగళులు, దశమాంకంలో ప్రవే శిస్తారు. ఈ విధంగా ఈ రూపకంలో కవి మూడుచోట్ల అంకావతారాన్ని ప్రవేశ పెట్టారు.

భరతవాక్యం

ఈ నాటకంలో చింతామణి ప్రేరణచేత బిల్వమంగళుడు భరతవాక్యం చదువుతాడు. కానీ ఈ పద్యాన్ని కవి భరతవాక్యమని పేర్కొనలేదు. అయినా ఇది భరతవాక్యాన్ని తలపిస్తూ ఆశీర్వాదాన్ని సూచిస్తుంది.

తే॥గీ॥ ....
....
.... దేవునకు దయవచ్చునని యె
ఱింగి మానవులెల్లఁ దరింత్రు గాక.

ఈ విధంగా నారాయణరావు సంస్కృత రూపక మర్యాదల్ని యథోచి తంగా పాటించారు.

ఈ కథ ఆంధ్రదేశానికి సంబంధించినదని భావించారు కాబట్టి నారాయణ రావే కాక చాలమంది కవులు ఈ ఇతివృత్తాన్ని గ్రహించి నాటకాలు వ్రాశారు.

1. చింతామణి — కాళ్ళకూరి నారాయణరావు 1920
2. చింతామణి — చక్రావధానుల మాణిక్యశర్మ 1921
3. చింతామణి — జొన్నలగడ్డ మృత్యుంజయ శర్మ
4. చింతామణి లేక శ్రీకృష్ణలీలాశుకము—శాంతిగంగాధర రామశాస్త్రి
5. చింతామణి లేక లీలాశుక — రామనారాయణ కవులు - 1922
6. బిల్వమంగళ — (అనువాదం) శ్రీపాదకామేశ్వరరావు - 1927

నారాయణరావు నాటకం తప్ప తక్కిన కవుల నాటకాలు అన్నీ లభిం చడంలేదు. అందుచేత కొంతమంది కవుల నాటకాలనే తులనాత్మక పరిశీలనం చేయడం జరిగింది.

సమకాలిక రచయితలపై కాళ్ళకూరి వారి ప్రభావం

రామనారాయణ కవులకంటే ముందుగానే నారాయణరావు ఈ నాటకాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాశారు. కథా ప్రణాళిక, పాత్రచిత్రణ, పద్యాల ఎత్తుగడలు సంభాషణలు - ఒకటేమిటి సర్వమూ రామనారాయణకవులు నారాయణరావునే అనుకరించారు. కాకపోతే వీరు పాత్రలపేర్లు మాత్రం మార్చారు. దామోదరుని రామశాస్త్రిని చేశారు. భవానీ శంకరుడు మధుసూదనుడయ్యాడు. చిత్ర సుబ్బలక్ష్మిగా మారింది.

చింతామణి విటులుగా భవానీ శంకరుని, సుబ్బిశెట్టిని మాత్రమే నారాయణరావు రంగప్రవేశం చేయించి తక్కిన వారిని ప్రాసంగికంగా చెప్పారు. కానీ రామనారాయణ కవులు అదనంగా గఫార్‌సాహెబ్ అనే ముత్యాల వ్యాపారినీ, శరభయ్య అనే దేవాంగనీ విటులుగా పాత్ర ప్రవేశం చేయించారు.

భవానీ శంకరుడు చింతామణికి తన యావదాస్తిని ఎలా ధారపోశాడో నారాయణరావు ఇలా చెప్పాడు.

సీ॥ తాతలనాటి క్షేత్రములెల్ల తెగనమ్మి
దోసిళ్ళతోఁ దెచ్చి పోసినాను

మధుసూదనుడు చింతామణికి తన సొత్తును ఎలా సమర్పించాడో రామనారాయణకవులు ఇలా చెప్పారు.

సీ ॥ మా పూర్వులుంచిన మాన్యముల్ తెగనమ్మి
వచ్చిన సొమ్ము నీ కిచ్చినాను

భావంలోను ఎత్తుగడలోను రామనారాయణ కవులు నారాయణరావును అనుసరించారని పై పద్యాలవల్ల స్పష్టం.

సుబ్బిశెట్టి ఓ సందర్భంలో చింతామణితో ఇలా అంటాడు.

సుబ్బి :- బుగ్గలు నులిమిఁ బూర్లొండి పెడతా సూడు

రామనారాయణ కవులు చిత్రించిన సుబ్బిశెట్టి ఇలా అంటాడు,

సుబ్బి :- బుగ్గలు సిదిపి పప్పుశారులో యేసి కాసెయ్య బుద్ధేస్తుంది.

చింతామణికి పరీక్షపెట్టి ఆమె గెలిచిన అనంతరం ఏం కావాలో కోరుకొమ్మని బిల్వమంగళుడు అడిగితే ఆమె కళాశాస్త్రం నేర్పమని కోరింది. ఇది నారాయణరావు కథనం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మధుసూదనుడు మిత్రుడైన బిల్వమంగళుని చింతామణి గృహానికి తీసుకొని వస్తాడు. ఏ పరీక్ష పెట్టకుండానే ఏం కావాలో కోరుకొమ్మని చింతామణిని బిల్వమంగళుడు అడగ్గా కొక్కోకం నేర్పమని ఆమె అంటుంది. అంటే బిల్వమంగళుడు ఒప్పేసుకుంటాడు. ఇది రామనారాయణ కవుల కథనం. బిల్వమంగళుని విటునిగా మార్చడానికి నారాయణరావు కల్పించిన మిష చాల జిగిగా ఉంది. కానీ ఏ మిష లేకుండ రామనారాయణ కవులు బిల్వమంగళుడు చింతామణికి దాసుడయ్యాడని చెప్పటంవల్ల బిల్వమంగళుని పాత్రకు లోపం ఆపాదింపబడిందని చెప్పవచ్చు. మొత్తంమీద రామనారాయణ కవులు నారాయణరావును అనుకరించారనేది స్పష్టం.

1) చక్రావధానుల మాణిక్యశర్మ నారాయణరావు తర్వాతే తమ చింతామణి రూపకాన్ని వెలయించారు. నారాయణరావును కొంతమేరకు అనుకరించి కొంతవరకు స్వప్రతిభను కనబరచారు మాణిక్యశర్మ.

బిల్వమంగళుడు కేవలం యోగిగా మారేంతవరకే చెప్పారు నారాయణరావు. కానీ మాణిక్యశర్మ బిల్వమంగళుడు కృష్ణ సాయుజ్యం పొందేవరకు చెప్పారు.

భవానీ శంకరుని బదులు మాణిక్యశర్మ కామశాస్త్రిని సృష్టించారు. నారాయణరావు పాత్ర శ్రీహరి వృద్ధురాలు. మాణిక్యశర్మ పాత్ర శ్రీహరి కామశాస్త్రికి వేశ్య. కామశాస్త్రి ధనహీనుడు కాగా శ్రీహరియే ఈయనను పోషిస్తుంటుంది.

నారాయణరావు చిత్రించిన చింతామణి ప్రౌఢ. ఎంతోమంది విటులనాకర్షించి డబ్బు చేసుకొంది. కానీ మాణిక్యశర్మ చింతామణి ముగ్ధ. బిల్వమంగళునిపట్ల అనురాగ హృదయి. పరపురుషులను కన్నెత్తి చూడక తాను విరాగి అయ్యేంతవరకు బిల్వమంగళునే నమ్ముకున్న పవిత్రురాలు.

బిల్వమంగళుడు తండ్రి మరణంపట్ల అత్యంత నిర్వేదం చెందుతాడు. ఈ సన్నివేశం నారాయణరావు కరుణ రసాత్మకంగా తీర్చిదిద్దారు. చనిపోయేదాకా తండ్రితో పిడివాదన చేస్తూ మరణించిన వెంటనే ఎనలేని దుఃఖాన్ని పొందినట్లుగా బిల్వమంగళుని చిత్రించారు మాణిక్యశర్మ. ఈ సన్నివేశం కొంతవరకు అసహజంగానే ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణరావు భావాలను పద్యాల ఎత్తుగడను చాల సందర్భాలలో మాణిక్యశర్మ అనుసరించారు. మచ్చుకు ఓ ఉదాహరణ. ఓ సందర్భంలో వేశ్య అంటే ఏమిటో చింతామణి బిల్వమంగళునితో ఇలా అంటుంది.

సీ॥ విటులెల్ల నమలిన విడియ మ్మమిసెడు
పీకుదాను వదపు వెలంది నోరు

ఇది నారాయణరావు పద్యం. ఇక మాణిక్యశర్మ పద్యాన్ని చూడండి.

సీ॥ వెలయాలి వదనంబు విటులెల్ల నమలిన
తమల మూసెడు పీకుదాను కాదె

మొత్తంమీద మాణిక్యశర్మ కథాకథనంలో కొంత వైవిధ్యం చూపినా నారాయణరావు భావచ్ఛాయలు, పద్యాల ఎత్తుగడలు కొంతమట్టుకు అనుసరించారు.

చింతామణి రూపకం మీద విమర్శలు

తెలుగు నాటక రంగస్థలంపై నాటికి నేటికీ ప్రేక్షకుల ప్రశంస లందుకొంటున్న ఈ నాటకంపై విమర్శలు కూడా లేకపోలేదు.

"మొదటినుండియు చింతామణి పాత్రలో ఈ భావ సంఘర్షణమును చక్కగా పోషించిన నారాయణరావుగారు ఆమె వైరాగ్యమునకు ఏదేని యింకొక వ్యాజమును కానీ సంఘటనమును కానీ కల్పించియున్నచో కథకు మరింత జిగి చేకూరి యుండెడిది" అని డా॥ పి. యస్. ఆర్. అప్పారావు తమ తెలుగు నాటక వికాసము'లో పేర్కొన్నారు.

ఇది అంత జిగి ఐన విమర్శ కాదని నా అభిప్రాయం. చింతామణి మొదటినుంచి వేశ్యావృత్తిపట్ల విముఖురాలు. సమయం వచ్చినప్పుడల్లా విటులపై జాలి కురిపిస్తూనే ఉంది. బిల్వమంగళుని పతనం పట్ల ఆవేదనం చెందుతూనే ఉంది. స్వతహా ఈమె కృష్ణభక్తురాలు. భావసంఘర్షణకు తరచు గురవుతున్న ఈమె హృదయంలో వెల్లువలా ఒక్కసారి భక్తిభావం పెల్లుబికింది. యోగ ప్రవృత్తిముందు భోగప్రవృత్తి తేలిపోయింది. అంతలోనే కృష్ణ సాక్షాత్కారం కలగడం, ఫలితంగా ఈమె భక్తురాలిగా మారింది. అందుచేతనే బిల్వమంగళుని సైతం మార్చడానికి ప్రయత్నించింది. ఈ విషయాలన్నీ పరిగణనలోనికి తీసు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొంటే చింతామణి భక్తురాలుగా మారడానికి మరో వ్యాజం కానీ, సంఘటనం కానీ అవసరం లేదు

ఈ నాటకాన్ని ప్రశంసిస్తూ నటకావతంస కీర్తిశేషులు పద్మశ్రీ స్థానం నరసింహారావు తమ 'నటస్థానం' అనే గ్రంథంలో ఇలా చెప్పుకొన్నారు.

"చింతామణి పాత్రవల్ల వేశ్యా కులజుల్లో సంచలనం వచ్చింది. గుంటూరులో ప్రదర్శించారు. తత్ఫలితంగా వేశ్యావివాహ సంస్కరణ సంఘాలు ఏర్పడ్డాయి ఒక వేశ్య కులస్థులతో తిరగబడి తన చెల్లెలికి వివాహం జరిపించింది."

> "బాలికలు పడుపువృత్తికి దాసోహమనకుండా వివాహితులు గాపడం కొంతవరకు మా చింతామణి నాటక ప్రదర్శనం గూడ దోహదమైందని సంతోషిస్తూ వుంటాను"
>
> -'నటస్థానం' రెండవ భాగం, చతుర్థాశ్వాసం

ఈ నాటకం గొప్పదనం ఏమిటో ఇంకా తెలుసుకోవాలంటే ఈ పుస్తకం ఆరవ కూర్పులో నారాయణరావు వెలయించిన అపురూపమైన పీఠికను పరిశీలించినా తెలుస్తుంది.[1] ఏదిఏమైనా వేశ్యావృత్తి నశించినా ఈ నాటకం అజరామరంగా రంగస్థలిపై నిలిచి ఉన్నదంటే నారాయణరావు కావ్యరచనా వైదగ్ధ్యానికి నిదర్శనమనాలి.

---

1. చూడండి. అనుబంధం - I

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4. వరవిక్రయం

'చింతామణి' రూపకం తరువాత నారాయణరావు రచించిన రెండవ రూపకం యిది. రచనాకాలం 1921-22 ప్రాంతం. స్వాతంత్ర్యోద్యమంలోని ప్రథమ ఘట్టమైన త్రివిధ బహిష్కారం, 'మాలపల్లి' నవలలో స్నేహలతాదేవి ఆత్మహత్యా వృత్తాంతం ప్రస్తావన, రాయప్రోలు సుబ్బారావుగారి 'స్నేహలతాదేవి లేఖ' - వీటి స్ఫూర్తితో నారాయణరావు ఈ నాటకాన్ని రచించారనడంలో సందేహం లేదు.

శ్రీ గురజాడ అప్పారావు కన్యాశుల్కాన్ని నిరసిస్తూ 1892లో 'కన్యాశుల్కం' నాటకం వ్రాశారు. కానీ నారాయణరావు కాలంలో కన్యాశుల్కం పోయి దాని స్థానంలో వరశుల్కం చోటు చేసుకొంది. ఈ రెండింటివల్లను బాధ పడింది స్త్రీలే. ఆడపిల్లలకు కట్నాలిచ్చి పెండ్లిండ్లు చేయలేక బాధపడే తల్లిదండ్రుల గోడు, మగపెండ్లి వారల బింకాలు, పెండ్లిండ్లు కుదిర్చే దళారుల దుండగాలు మొదలైనవన్నీ నారాయణరావు ప్రత్యక్షంగా పరిశీలించి ఈ రూపకాన్ని రచించారు.

ఇతివృత్తం

ఈ రూపకంలో పుణ్యమూర్తుల పురుషోత్తమరావు కథానాయకుడు. భార్య భ్రమరాంబ. వీరికి కాళింది, కమల - ఇద్దరు కూతుళ్ళు. ఇద్దరూ వివాహ వయస్కులే. పురుషోత్తమరావు పెండ్లి సంబంధాల వేట ప్రారంభించాడు. పైగా ఆయన సంఘసంస్కరణాభిలాషి. వరకట్న దురాచారాన్ని రూపుమాపడానికి కంకణం కట్టుకొన్నవాడు. శతవిధాలుగా కాళింది కోసం వరాన్వేషణ చేసినా కట్నం తీసుకోకుండా వివాహానికి ముందుకు వచ్చే వరుడు కనిపించలేదు. చివరకు తన ఆదర్శాలనే సడలించుకొని కట్నం ఇచ్చుకొని కాళిందికి వివాహం చేయాలని సంకల్పించుకొంటాడు పురుషోత్తమరావు.

అంతలో పురుషోత్తమరావుకి పెండ్లిండ్ల పేరయ్య తారసపడతాడు. కాళిందికి ఓ సంబంధం తెస్తాడు. సింగరాజు లింగరాజు అనే పిసినిగొట్టుకు బసవరాజు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనే దత్తపుత్రుడున్నాడు. బసవరాజుకి కాళిందినిస్తే బాగుంటుందని పురుషోత్తమ రావుకి పేరయ్య నచ్చచెబుతాడు. ఐదువేలా ఐదువందల రూపాయల రొక్కం, పదెకరాల పొలం - మొత్తం 10 వేలు తక్కువ కాకుండ ముట్టచెప్పేందుకు పేరయ్య పురుషోత్తమరావును ఒప్పించాడు.

కట్నం పుచ్చుకొనే వరుడు తనకొద్దని కాళింది నిష్కర్షగా చెప్పింది. కానీ తండ్రి పట్టించుకోడు. తన వివాహం మూలంగా తల్లిదండ్రులు బికారులు కాకూడదని నిర్ణయించుకొన్న కాళింది బావిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. తత్ఫలితంగా కాళిందికి బదులు కమలతో బసవరాజుకి వివాహం జరిగింది.

బసవరాజును వివాహమాడి లింగరాజుకి బుద్ధి చెప్పాలనే తలంపుతోనే కమల ఈ పెండ్లికి ఒప్పుకున్నది పెండ్లి అయినా కమల అత్తవారింటికి వెళ్ళ లేదు. చివరకు పురుషోత్తమరావును కోర్టుకు లాగుతాడు లింగరాజు. ఆ సమయంలోనే బసవరాజులో చైతన్యం వస్తుంది. తండ్రి దుష్టచేష్టలను ఏవగించుకొని కమలతో సహజీవనానికి ఒప్పుకుంటాడు. న్యాయస్థానంలో కమల వాదించిన తీరు న్యాయాధిపతినే ఆశ్చర్యచకితుని చేసింది. కమల బసవరాజులు ఒకటై నారు. కథ సుఖాంతం అవుతుంది. సమకాలీన సంఘంలో అనేక రకాల మనస్తత్వం గలవాళ్ళే ఈ రూపకంలోని పాత్రలు. కవి ఇందులో పాత్ర చిత్రణ చాలా ప్రతిభావంతంగా నిర్వహించారు.

పురుషోత్తమరావు

ఆదర్శ భావాలు కలవాడు, సంస్కారవంతుడు. పది సంవత్సరాలు రివెన్యూ ఇన్స్పెక్టర్‌గా పనిచేసినా లంచం ముట్టుకోని ఋజువర్తనుడు. గాంధీగారి సహాయ నిరాకరణోద్యమంవల్ల ప్రభావితుడై ఉద్యోగానికి తిలోదకాలిచ్చి రాట్నం వడుకుతూ జీవనం సాగిస్తున్నాడు. వరకట్నం దురాచారమని వేదికలెక్కి ఉపన్యాసాలు యిచ్చాడు. కానీ కాలానికి ఎదురీదలేక అలసిపోయిన ఈయన కట్నం ఇచ్చుకొని కాళిందికి వివాహం చేయ సంకల్పించుకొన్నాడు.

పెండ్లిండ్ల పేరయ్య లింగరాజుతో లాలూచీపడ్డాడు. పురుషోత్తమరావుకి పౌరుషం ఎక్కించాడు. నకిలీ పాటగాడయిన వివాహాల పేరయ్య మీద పోటీ కొద్దీ ఆవేశంలో పురుషోత్తమరావు బసవరాజుకి ఐదువేలా ఐదువందలు కట్నంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇస్తానంటాడు. వీరయ్య పేరయ్య, లింగరాజుల మనిషనీ ఇదంతా నాటకమనీ తెలుసుకోలేని ఈయన కట్నం పెంచి కష్టాలు కొని తెచ్చుకొన్నాడు. ఈ సన్నివేశం - ప్రాపంచిక విషయాలపట్ల ఈయన అనభిజ్ఞుడు అనడానికి నిదర్శనం.

జీవనాధారమైన పొలాన్ని సైతం అమ్మి లింగరాజుకు కట్నం సొమ్ము ఇచ్చాడు. తన బ్రతుకు దెరువుమాట భగవంతుడే చూచుకొంటాడని, ధైర్యంగా ఉండమని భార్య భ్రమరాంబను ఓదార్చిన గంభీరుడు ఈయన. తండ్రి అడుగు జాడల్లో నడిచే కూతురు కాళింది. కట్నం పుచ్చుకొనే వరునితో వివాహానికి ఒప్పుకోనని ఈమె అన్నప్పుడు - తన కూతురికి తన ఆదర్శాలే వంటబట్టి నందులకు ఒక వంక సంతోషం, తన అసహాయ స్థితికి మరోవంక నిర్వేదం - ఈ రెండింటిని సమానంగా అనుభవించగల గుండె ధైర్యం గల పురుషోత్తమరావు ధీర శాంతుడనవచ్చు.

కాళింది మరణం తరువాత బసవరాజుకి కమల నిచ్చేట్టు పేరయ్య పురుషోత్తమరావుని ఒప్పించాడు. వివాహ సందర్భంలో ఎటువంటి విసుగు, కోపం చెందకుండా మగపెళ్ళి వారిని గొప్పగా గౌరవించాడు పురుషోత్తమరావు.

కమల బసవరాజు ఒకటైనపుడు వరకట్నం మంచిదికాదని ఊరూర ప్రచారం చేయడానికి నిశ్చయించుకుంటాడు ఈయన. సాత్త్విక గుణాలు, ఉన్నతాదర్శాలు, శాంత గంభీరాలు, కించిత్ నిర్లిప్తత, అమాయకత్వం మొదలైన సుగుణాలు పురుషోత్తమరావు పాత్రలో ప్రవేశపెట్టి కవి కృతకృత్యుడయ్యాడు. సజీవ పాత్ర పోషణలో సిద్ధహస్తుడనిపించుకొన్నాడు.

భ్రమరాంబ

పురుషోత్తమరావు సతీమణి. భర్త అడుగుజాడల్లో నడిచే ఆదర్శమహిళ. సంఘ సంస్కర్తలలో ఎవరైనా ఒక యువకుని చూచి కాళిందికి వివాహం చేయమని భర్తకు సలహా ఇవ్వడం ఈమె సంఘ సంస్కరణాభిలాషకు ఉదాహరణ. వరునిగా బసవరాజు కాళిందికి తగిన వాడని పేరయ్యకు ఈమె చెప్తుంది.

కాళింది విముఖురాలైనప్పుడు ఈమె మిక్కిలి బాధపడుతుంది. కాళింది చనిపోయినప్పుడు ఈమె నిర్వేదం తారస్థాయి నందుకుంది. మొత్తంమీద పురుషోత్తమరావు మనస్తత్వమే ఈమెలో కూడా కన్పిస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాళింది

పురుషోత్తమరావు ప్రథమ పుత్రిక. తండ్రి ఆదర్శాలను అలవరచుకొన్న బిడ్డ. సహాయ నిరాకరణోద్యమంలో తండ్రికి బాసటగా నిల్చి రాట్నం వడకడం ప్రారంభించింది. పదునాలుగు సంవత్సరాల తరుణ వయస్కురాలు. విద్యావంతురాలు. కట్నాలు పుచ్చుకొనే పురుషుని వివాహమాడడం ఈమెకు సుతరాము ఇష్టంలేదు. ఇటువంటి వ్యక్తిని వివాహమాడనని ఈమె ప్రతిజ్ఞ చేస్తుంది.

గీ॥ నాదు ప్రతినంబు వినుము ప్రాణములనైన
విడిచెదం గాని యడిగిన విత్తమిచ్చి
వరుని గొని తెచ్చినట్టి వివాహమునకు
సమ్మతింప నా రాట్నము సాక్షిగాను

ఈమెకి వరకట్నం అంటే అసహ్యం, రాట్నంపట్ల అభిమానం అని స్పష్టమవుతుంది. కనుకనే కమల బసవరాజు ఫోటో తెచ్చి చూడమన్నప్పుడు ఆ ఫోటో వంకైనా ఈమె చూడకపోవడానికి కారణం బసవరాజు కట్నాల వరుడు కాబట్టి. కట్నమిచ్చి కొనుక్కొనే వరుడు తనకు అవసరం లేదని తల్లికి ముహూర్తానికి మూడు వారాల ముందే చెప్పింది. కట్నాల వివాహం కంటే కంఠానికి ఉరి వేసుకోవడం మంచిదని తండ్రి సమక్షంలోనే చెప్పింది. తనకి పెళ్ళి చేయవద్దు అని తండ్రి కాళ్ళపైబడి ఏడ్చింది. అయినా ప్రయోజనం లేకపోయింది. కట్నం సొమ్ము అప్పటికే లింగరాజుకి చేరిపోయింది. ఏం చేయాలో కాళిందికి అర్థం కాలేదు. అంతలోనే కమల వార్తాపత్రిక పట్టుకొని ఈమె దగ్గరకువచ్చింది. ఓరుగల్లులో ఓ యువతి ఓ యువకుని వరించినట్లూ అతడు కట్నంకోసం ఆశపడి ఆమెను నిరాకరించినట్లూ, తల్లిదండ్రులు మరో సంబంధం చూడగా నిరాకరించి ఆమె విషం త్రాగి ఆత్మహత్య చేసుకొన్నట్లు - ఆ పత్రికలో ఉన్న వార్తను కమల కాళిందికి చెప్పింది. ఆ యువతివంటి సాహసం అందరికీ అలవడుతుందా అని కమల యాదృచ్ఛికంగా అంటుంది. అంతే! ఆ యువతి మరణం, కమల మాట కాళిందికి స్ఫూర్తినిచ్చాయి. తల్లిదండ్రులకు ఉత్తరం వ్రాసి పెట్టి పెరటి బావిలో దూకి ఆత్మార్పణం చేసుకొంటుంది కాళింది.

తండ్రి ఆదర్శచ్యుతుడైనా తాను నమ్మిన ధర్మాన్ని ఆత్మత్యాగంతో నిలుపుకొన్న ధన్యజీవి కాళింది. సంస్కార ప్రియత్వం, ఆదర్శం కాళింది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పాత్ర చిత్రణకు పట్టుగొమ్మలు. కాళింది చరమ ఘట్టం కరుణరస ప్రపూర్ణం. ఇటువంటి ఆత్మార్పణలు ఈ రూపకరచనా కాలం నాటికే భారతదేశంలో చెదురు మదురుగా జరిగాయి. ఆ స్ఫూర్తితోనే నారాయణరావు కాళింది పాత్రను చిత్రించారు. ఈ నాటకాన్ని కాళింది ఆత్మార్పణతో ముగిస్తే ఓ చక్కని విషాద కావ్యంగా భాసించేది. కాళింది ఆత్మార్పణ సన్నివేశంలో ఆమెనుండి కవి పలికించిన ప్రతిమాట బండరాళ్ళవంటి కర్కశ హృదయుల్ని సైతం కరగించేవిగా ఉన్నాయి.

కమల

కాళిందికి చెల్లెలు. పదమూడు సంవత్సరాల వయస్కురాలు. అక్కకు తగ్గ చెల్లెలే. సూక్ష్మగ్రాహిణి కాళింది నిర్లిప్తంగా ఉంటే అదే మోతాదులో ఈమెలో చురుకుదనం ఉంది. తండ్రిగారు వరాన్వేషణలో ఉన్నట్లు మొదటగా పసికట్టింది ఈమె కాస్త గడుసుదనం, చమత్కార సంభాషణా నైపుణ్యం ఈమె ప్రత్యేకత. కట్నాలు పుచ్చుకొనే మగవారు ఎటువంటివారో ఈమె చెప్పిన నిర్వచనం గుర్తుంచుకోదగినది.

గీ॥ వెండి నాణెంబె పెనిమిటి వేశ్య; కటులె
కట్నములె భార్యలిప్పటి కర్కశులకు
వేశ్యవెల యాలనబడె వెలగ్రహించి
కట్నములచేత వెలమగల్ కారె వీరు?

కాళింది మరణానంతరం బసవరాజును వివాహం చేసుకొని లింగరాజుకు గుణపాఠం నేర్పాలని ఈమె నిశ్చయించుకొంది. సంఘంలో వేళ్ళు పాతుకుపోతున్న వరకట్న దురాచారాన్ని చూసి ఎదిరించలేక భయపడి అక్క కాళింది చనిపోయింది. బ్రతికి ఈ దురాచారాన్ని అంతం చేయడానికి పూనుకొన్న సాహసవంతురాలు కమల. పైగా తల్లిదండ్రులకు దుఃఖోపశమనం కలిగించాలని ఈమె నిశ్చయించుకొంది. కనుకనే బసవరాజును వివాహం చేసుకొమ్మని తల్లిదండ్రులు అడగగానే ఒప్పుకొన్నది. తన యిష్టప్రకారం మాత్రమే ఈ పెండ్లి జరగాలని షరతు పెట్టింది. అందుకు తల్లిదండ్రులు అంగీకరించారు కూడ. కట్నం క్రింద లింగరాజుకు ఇచ్చిన డబ్బు కమల వివాహానికి సర్దుబాటైంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వివాహానంతరం కమల అత్తవారింటికి వెళ్ళలేదు. లింగరాజు కోర్టు కెక్కాడు. వివాహానికి ముందు తన ఇష్టప్రకారం నడుచుకుంటానని తండ్రినుంచి మాట తీసుకోవటంవల్ల పురుషోత్తమరావు అత్తింటి కెళ్ళమని కుమార్తెను బల వంతం చేయలేదు.

కమల సలహా ప్రకారం పురుషోత్తమరావు న్యాయవాదిని పెట్టుకోలేదు. న్యాయస్థానంలో కమల మాట్లాడిన విధానం న్యాయాధిపతికి సైతం అబ్బురపాటు కలిగించింది. కాళింది వివాహ విషయంలో పెండ్లికుమారుని వేలం వేసినట్లు, తన తండ్రి ఐదువేలా ఐదువందలకు కొన్నట్లు, అగ్రిమెంటు కాగితం, రసీదు-రెండు న్యాయాధిపతికి కమల ఇచ్చింది. దీనితో లింగరాజు వ్యాజ్యానికి కూకటి వేళ్ళు కదిలాయి. తాను భర్తను కొన్నట్లుగానే వాదించి రుజువు చేసింది.[1] కాళింది ఆత్మత్యాగాన్ని గురించి ప్రకటించిన వార్తాపత్రికను న్యాయాధిపతికి యిచ్చింది. న్యాయాధిపతి విచలితుడయ్యాడు.

శుభలేఖలు అచ్చువేయించడంలో కూడ కమల జాగ్రత్త పడింది. తండ్రి వేయించవలసిన పత్రికలో కమల చొరవ తీసుకొని 'నా కొమార్తె చి॥ సౌ॥ కమలకు బ్రహ్మశ్రీ సింగరాజు లింగరాజుగారి కుమారుడు బసవరాజు నిచ్చి' అని అచ్చు వేయించింది. లింగరాజు కక్కుర్తిపడి తన తరఫు పత్రికల్ని కూడ పురుషోత్తమరావునే వేయించమనగా వాటిలోకూడ కమల 'నా కుమారుడు చి॥ బసవరాజును బ్రహ్మశ్రీ పుణ్యమూర్తుల పురుషోత్తమరావు పంతులుగారి కుమార్తె చి॥ సౌ॥ కమలకు యిచ్చి' అని అచ్చు వేయించింది. ఈ శుభలేఖను డబ్బు వ్యామోహంలో పడ్డ లింగరాజు గమనించకపోయి ఉంటాడు. ఇప్పుడది లింగ రాజుకి గాలమై తగుల్కొంది. ఓడిపోయాడు. న్యాయాధిపతి కమల నిర్దోషి అని చెప్పే తరుణంలో బసవరాజు కమలతో సహజీవనం చేయడానికి ఒప్పుకొంటాడు. కమల బుద్ధివిశేషం వల్లనే ఈ సమస్య సుఖాంతమైంది. కమలపట్ల ప్రేక్షకులకు

1. కమల :- కట్నమునకు క్రయ ధనమునకును గాసింతయు భేదములేదు. ఉన్నదన్నను కట్నములు వివాహ కాలమున నిచ్చుట కలదు. కానీ వేలము, బజానా, అగ్రిమెంటు, ముందు చెల్లించుట యిట్టి ఆచారము ఎచ్చటను లేదు. అందువల్ల నిది క్రయ ధనమగుట కాక్షేపమేమియు లేదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సానుభూతి, ఆదరణ కలిగించేలా కవి అపూర్వ సృష్టి చేశారు. తనకున్న న్యాయ శాస్త్ర పరిజ్ఞానాన్ని కమల పాత్రద్వారా నారాయణరావు వ్యక్తీకరించారు.

సింగరాజు లింగరాజు

ఈ రూపకంలో ఈ పాత్ర ప్రముఖమైంది. లింగరాజు ఎంతో లోభి ధనాశాపరుడు. సుభద్ర అనే నవోఢను మూడవ పెండ్లి చేసుకొని తాను సుఖపడలేక, ఆమెను సుఖపెట్టలేక డబ్బే ప్రపంచంగా భావించుకొన్న పరమ నీచుడు. మొదటి పెండ్లికి రెండువేలు, రెండవ పెండ్లికి నాలుగువేలు, మూడవ పెండ్లికి ఎనిమిదివేలు కట్నం తీసుకొని పెండ్లి అంటే వ్యాపారంగా భావించుకొన్నవాడు. ఈయన దత్తపుత్రుడే బసవరాజు ఖరసంవత్సరం అంతా కాకి గూళ్ళతోనే ఇంటివంట జరిపించిన పరమలోభి. సహాయనిరాకరణలు, స్వరాజ్య సాధనాలు అంటే పడపుగాని కలుపు మొక్కలు పెరిగినట్లు గడ్డి పెరిగితే చాలనుకునేవాడు.

తరుణ వయస్కురాలైన సుభద్రను ఎప్పుడు అనుమానిస్తుండేవాడు. తనకు రావలసిన కోడలికి ఎలాంటి లక్షణాలుండాలో లింగరాజు పెళ్ళిళ్ళ పేరయ్యకు వివరిస్తాడు ఇలా :-

గీ॥ తిండి యొకప్రక్క వెలితిగాఁ దినగవ యు
చెప్పకయె యింటి పనులెల్లఁ జేయవలయు
ఊరకే కొట్టినను పడి యుండవలయు
ఇట్టి కన్యను వెతికి గ్రహింపవలయు

మచ్చుకైనా మానవత్వం లేని మనిషి లింగరాజని పై పద్యమే తార్కాణం. పేరయ్యకు ఆశచూపి పురుషోత్తమరావు ఎక్కువ కట్నం ఇచ్చేట్టు చూడమంటాడు. కనుకనే వివాహాల పేరయ్య అనే కూటవేలం పాటగాడు పురుషోత్తమరావుతో తలపడతాడు. పేరయ్య లింగరాజు మనిషని గ్రహించలేక పోయాడు పురుషోత్తమరావు. ఈ విధంగా ఈయన పేరయ్యవల్ల లాభం పొందుతాడు.

కాళింది చనిపోయినప్పుడు ఆ మూడు ముళ్లుపడ్డ తర్వాత చస్తే ఎంత బాగుండునో కదా అని బాధపడ్డ కర్కశహృదయుడు కాళింది మరణానంతరం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషోత్తమరావు ఇచ్చిన డబ్బు ఎగనేయడానికి ప్రయత్నించాడు కానీ, లిఖిత పూర్వకమైన రశీదును పురుషోత్తమరావుకి ఇచ్చినందువల్ల విధిలేక కమలను కోడలిగా చేసేందుకు ఒప్పుకున్నాడు. లాంఛనాల క్రింద పురుషోత్తమరావుని పూర్తిగా ఆర్పివేశాడు.

కమల కాపురానికి రానప్పుడు న్యాయవాది వెర్రిబుర్రల వెంగళప్ప దగ్గరకు వెళ్ళి పురుషోత్తమరావుకి నోటీసు ఇప్పించాడు. బహుశః ఫీజు తక్కువనో, పలుకుబడి కలవాడనో వెంగళప్పను ఆశ్రయించి ఉంటాడు. కమల కాపురానికి రాకపోతే లింగరాజుకి నష్టమేమీ లేదు. కాకపోతే వివాహ సమయంలో ఆమెకు నాలుగువేల రూపాయల నగలు పెట్టాడు. వాటికోసమే ఈ తపనంతా. ఆ నగలు సొంతం కావు. తాకట్లు బాపతు.

శుభలేఖల విషయంలో కక్కుర్తి పడడంవల్ల ఈయనకు న్యాయస్థానంలో పరాజయం ఎదురైంది. తాను తీసుకొన్న గోతిలో తానే పడ్డాడు. బసవరాజు కూడ ఎదురు తిరిగాడు. ఏకాకి అయినాడు. చివరకు తప్పు తెలుసుకొని మనసు మార్చుకొన్నాడు. కోడలిని ఇంటికి తీసుకొని వెళతానని ఒప్పుకొన్నాడు. వరకట్న దురాచారం దూష్యమని వాడవాడలా ప్రచారం చేయడానికి నిశ్చయించుకొన్నాడు.

నారాయణరావు లింగరాజు పాత్రను దుర్మార్గునిగా చిత్రించినా చివరకు పశ్చాత్తాపం చెందినట్లు చెప్పడంవల్ల ప్రేక్షకులకు సానుభూతి కలిగేలా తీర్చిదిద్దారు. లింగరాజు పాత్రలో వాక్సంబంధమైన హాస్యం ఉంది. ఈ పాత్ర మాటలు హాస్యప్రాయం. భావం క్రూరం. నవ్విన ప్రేక్షకుడు మరో క్షణంలో అసహ్యించుకొంటాడు. విలక్షణమైన ద్వంద్వ ప్రకృతుల్ని ఈ పాత్రలో మిళితం చేశారు కవి. ఈ పాత్ర సృష్టికి స్ఫూర్తి ఎవరో మొదటి అధ్యాయంలో చెప్పబడింది.

'చింతామణి' నాటకంలోని శ్రీహరి మనస్తత్వానికి లింగరాజు మనస్తత్వానికి కొంచెం సామ్యం ఉంది. శ్రీహరి విటుల శ్రీ హరిస్తే లింగరాజు స్త్రీ పురుష వివక్షత లేకుండా అందరి శ్రీలను హరించగలడు.

లింగరాజు పాత్రలోని హాస్యం 'చింతామణి' రూపకంలోని సుబ్బిశెట్టి హాస్యాన్ని తలపింపజేస్తుంది. ఇద్దరి హాస్యం వాక్సంబంధమే. సుబ్బిశెట్టి మాటల్లో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

హాస్యంతోపాటు అమాయకత్వం ఉంటే లింగరాజు మాటల్లో హాస్యంతోపాటు దుష్టత్వం ఉంది. ఒకే కవి విరచిత కావ్యాల్లో పాత్రలు కొన్ని సారూప్యాన్ని కలిగి ఉండడం సహజం.

సుభద్ర

లింగరాజు మూడో భార్య అథం శుభం తెలియని అబల. ఏ సుఖానికి నోచుకోలేని స్త్రీ గుణవంతురాలు. ప్రాయం అడవిగాచిన వెన్నెలలాగా తన గతి మరెవ్వరికీ పట్టకూడదని భగవంతుని ప్రార్థించేది. హృదయంలో ఆర్తి, ఆవేదన పొంగుతున్నా అణచుకొని ముసలి భర్తతో కాపురం చేస్తున్న ఋజు వర్తనురాలుగా ప్రేక్షకులకు సానుభూతి కలిగేలా కవి చిత్రించారు.

పెండ్లిండ్ల పేరయ్య

ఈ నాటకంలో పేరయ్య పాత్ర కీలకమైంది. వివాహాలు జరిపించడం, అటువైపు, ఇటువైపు వాటాలు రాబట్టుకొని లౌక్యంగా బ్రతికే వ్యక్తి. మాటల్తో మనుషుల్ని అట్టే ఆకట్టుకొనేవాడు. లింగరాజు ఈయనకు కమిషన్ యిస్తానని ఆశ చూపించేసరికి పురుషోత్తమరావు నుంచి ఎక్కువ కట్నం గుంజడానికి వివాహాల వీరయ్యని పురుషోత్తమరావు మీద పోటీ పాటగానిగా సిద్ధం చెయ్యమని ఆయనకు సలహా యిచ్చాడు. రెండువైపుల కమీషన్ లాగడమే పేరయ్య బ్రతుకు దెరువు.

పురుషోత్తమరావు పొలం అమ్మజూపినప్పుడు, ఎవరూ కొనడానికి సిద్ధపడనప్పుడు తన అల్లునిచేతనే ఆ పొలం కొనిపించాడు పేరయ్య. ఈ విషయంలో పురుషోత్తమరావును ఆదుకొన్నాడనే దానికన్నా ఆ పొలాన్ని అల్లుడి ద్వారా తాను పొందాలనుకునే స్వార్థపరుడు పేరయ్య అని అంటే బాగుంటుంది.

కాళింది మరణించిన తరువాత లింగరాజు పురుషోత్తమరావుకి డబ్బు ఎగవేయ జూపినప్పుడు, లింగరాజును భయపెట్టి కమలను బసవరాజుకిచ్చేలా ఆయనను ఒప్పించాడు. ఇక్కడ పురుషోత్తమరావును కమలను కూడ ఒప్పించి ఆ శుభకార్యం తన చేతులమీద జరిపించాడు. ఈ విషయంలో పురుషోత్తమరావుకి పేరయ్య మేలే చేశాడని చెప్పవచ్చు. పెళ్ళి జరిగితే ఈయనకు ఆదాయం కాని ఆగిపోతే నష్టమే కదా!

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మాటల్లో చమత్కారం, హాస్యప్రియత్వం, కార్యదీక్ష, బ్రతుకనేర్చిన తెలివితేటలు, లౌక్యం పేరయ్య పాత్రకు పట్టుగొమ్మలు. ఈ పాత్ర ద్వారా ప్రేక్షకులకు ఉద్వేగోపశమనం కలుగుతుంది. దళారిగా స్వార్థపరత్వం ఉన్నా ఆయన చేసిన మంచి పను వల్ల అవి మరుగునపడిపోయాయి. సమకాలీన సంఘంలో పెండ్లిండ్లు నిర్వహించే దళారీల దుశ్చర్యల్ని ఎత్తి చూపాలన్న ధ్యేయంతో నారాయణరావు ఈ పాత్రను సృష్టించారు

ఇక తక్కిన పాత్రలు అంత ప్రాధాన్యం ఉన్నవికావు. తండ్రి దౌష్ట్యాన్ని ఎదిరించిన సుసంస్కారిగా బసవరాజును. నకిలీ పాటగానిగా వీరయ్యను, న్యాయం మూర్తీభవించినట్టుగా న్యాయమూర్తిని, వంటబ్రాహ్మణుడు ఘంటయ్యను, దుష్టబుద్ధికి నిర్వచనంగా వెంగళప్పను సముచితంగా కవి ఆయా పాత్రల్ని తీర్చిదిద్దారు.

వరవిక్రయం - రచనా కాలంనాటి సాంఘిక పరిస్థితులు

వరకట్నం తీసుకోవడం చాల దుర్మార్గమైన సంప్రదాయమని కవి ఈ రూపకం ద్వారా స్పష్టం చేశారు. అంతేకాకుండా ఆనాటి సమకాలీన సంఘంలోని మూఢాచారాలు, సంఘం పోకడలు వ్యక్తుల మనస్తత్వాలు, వారి విశ్వాసాలు, న్యాయస్థానాలు, న్యాయవాదుల అక్రమాలు, స్థానిక సంస్థల ఎన్నికలు, పాఠశాలల దుర్గతి, సంపన్నుల గృహాలలో కనిపించే వివాహాడంబరాలు మొదలైన అంశాలెన్నింటినో నారాయణరావు సందర్భోచితంగా వివరించి విమర్శించారు. ఈ రూపకం సమకాలీన సంఘంపై ఒక చురక వంటిది. అంధవిశ్వాసాలతో నిద్రాణమైన వ్యక్తులకు ఇది మేలుకొలుపు. ఈ నాటకంలో కవి సమకాలీన సంఘాన్ని ఎలా ప్రతిబింబింపజేశారో చూడండి.

ప్రస్తావనలో నటి సూత్రధారుల సంభాషణ ఇది.

నటి :- (ప్రవేశించి) ఏమా యధికారము! కొనిపాలవైచినట్లే గొంతు చించు కొనుచున్నారే!

సూత్ర :- ఓసిదెష్టా! కొనిగాక నిన్నుం గోకొని వచ్చినానంటే? నీ తండ్రి కిచ్చిన వేయిరూపాయల రొక్కము - నీకు బెట్టిన వేయిరూపాయల నగలు - ఏ గంగలో కలిపితివి?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వీరిద్దరి ఈ తరహా సంభాషణవల్ల వరకట్న సమస్యకు ముందు కన్యాశుల్క ప్రాచుర్యం ఉండేదని తెలుస్తుంది.

సంఘ దురాచారాల్ని రూపుమాపడానికి తమ ధనాన్ని, కాలాన్ని వ్యయించి కృతకృత్యులై కీర్తిమంతులైనవారు ఆనాడు చాలా మంది ఉన్నారు. కేవలం కీర్తికాంక్ష, వాక్శూరత్వం కనబరచే కుహనాసంఘ సంస్కర్తలు కూడా ఉన్నారు. అటువంటి వాళ్ళను కవి పురుషోత్తమరావు పాత్ర ద్వారా వ్యంగ్యంగా విమర్శించారు.[1]

ఆనాడు రజస్వలా వివాహాలు దూష్యం. మహాపరాధం. ఓ సందర్భంలో భ్రమరాంబ పురుషోత్తమరావుతో కాళిందికి పదునాలుగు సంవత్సరాలు వచ్చాయనీ, కమలకు పదమూడు ఏండ్లు వచ్చాయనీ త్వరగా వివాహం చేయకపోతే ప్రమాదం తప్పదనీ అంటుంది. రజస్వలలైన అవివాహిత స్త్రీలకు వారి తల్లిదండ్రులకు సంఘంలో చిన్నచూపు ఉండేదని దీనివల్ల తెలుస్తుంది.

వరకట్నం అవతరించిన విధానం, దాని పుట్టుపూర్వోత్తరాలు కవి ఇలా వర్ణిస్తారు.

---

1. పురుషోత్తమరావు :- "... ఉపన్యాస వేదికపై నక్కిరిబిక్కిరి చేసుకొనుటయే కాని- పని వచ్చినప్పుడు పట్టుదల సున్న. బాలవివాహములకై బటబట పండ్లు కొఱకు బాపిరాజుగారేమి చేసినారో విన్నావా? అథమ శుభము జరుగని యాఱేండ్ల పిల్లను నలుబదియేండ్లు గడచిన నాల్గవ పెండ్లివానికి ముడిపెట్టి- అదేమన- అత్తగారి పట్టన్నారు. స్త్రీ పునర్వివాహముల కొఱకు చిందులు త్రొక్కిన శివయ్యగారు బంగారు బొమ్మవంటి చెల్లెలికి భర్త చావగానే, వంటలక్కను మానిపించి, వంట తపేలా చేతికిచ్చి- అదేమన- నాయనమ్మ చావనిమ్మన్నారు. శవవాహనమును గూర్చి శంఖములు పూరించు శరభయ్యగారు- ప్రక్కయింటి యిల్లాలు భర్త చచ్చి, శవవాహకులకు డబ్బిచ్చు శక్తిలేక దేవుడా గోడాయని దేవులాడుచుండ వీధి తలుపునకు గొళ్ళెము వైచి, ఎత్తెడు నైవేద్యము పెట్టి, పెరటి తోటను పేకాటకు జక్కబోయి- అదేమన ఆమె వచ్చి అడుగలేదన్నారు. ఈ యూరి సంఘ సంస్కర్తలందరు నిదే మాదిరి."

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ॥ బ్రాహ్మణుల యింటఁ దొలుఁదొల్తఁ బ్రభవమొంది
కోమటింటను ముద్దులు గొనుచుఁ బెరిగి
కమ్మవారింట పెత్తనఁ గాఁపురంబు
సేయుచున్నది కట్నంపుఁ జేడె నేఁడు

ఆనాడు స్త్రీ విద్యపట్ల సంఘంలో చాల విముఖత ఉండేది. స్త్రీ విద్యకోసం సంఘసంస్కర్తలు ఎంత పాటుపడుతున్నా అజ్ఞానులు దానిని గర్హిస్తూనే ఉన్నారు. పూర్వాచార పరాయణులు స్త్రీ విద్యను ఎలా ఈసడించేవారో కవి పేరయ్య ద్వారా చెప్పించారు.[1]

వివాహ సమయాల్లో ఆడపెళ్ళివారు సంప్రదాయం పేరిట మగపెళ్ళివారికి ఊడిగం చేసేవారు. మగపెళ్ళివారు భోజనాల దగ్గర ఎన్నో పేచీలు పెట్టేవారు, అలకలు, తగవులు, కాంతింపులు- ఈ సమయంలో ఆడపెళ్ళివారికి నరకమంటే ఏమిటో తెలిసివచ్చేది. ఇటువంటి అనారోగ్యకరమైన సంప్రదాయాలను కవి నిశితంగా విమర్శించారు.

పదహారు రోజుల పండగను నారాయణరావు సునిశిత హాస్యంతో వాస్తవాన్ని పేరయ్యచేత యిలా చెప్పించారు. "....ఈ రోజుల్లో ఆడపిల్ల పెళ్ళి చేశాక యింకా ఉండేదేమిటి? పుద్ధతి, తొలినాడడావడి, మలినాడాయాసం, మూడు మంగళాష్టకాలు, నాలుగు సిగపట్ల గోత్రాలు, అయిదు అప్పగింతలు, ఆరు అంపకాలు, ఏడు వంటబ్రాహ్మల తగవు, ఎనిమిది ఋణదాత నోటీసు, తొమ్మిది జవాబు, పది దావా, పదకొండు స్టేటుమెంటు, పన్నెండు విచారణ, పదమూడు డిక్రీ, పద్నాలుగు టమటమా, పదిహేను వేలం, పదహారు చిప్ప. ఈ రోజుల్లో యిదే పదహారు రోజుల పండుగ" ఆడపెళ్ళివారి కడగండ్లను కవి వ్యంగ్యంగా స్పష్టీకరించారు.

వెర్రిబుర్రల వంగళప్ప పాత్ర సజీవమైనది. ఆనాడు తాలూకా బోర్డు ప్రెసిడెంట్లు ఉపాధ్యాయుల్ని నిష్కారణంగా వేధించేవారని కవి వివరించారు.

1. పేరయ్య :- వెనకనోసారి మా పెంకిముండ ప్రక్కయింటి పిల్లతో బళ్ళోకి వెళ్ళడానికి సిద్ధపడితే నేనేం చేశాను. స్తంభానికి కట్టి చావగొట్టాను. అక్కడితో ఆ రోగం వదలి అయిదుగురు బిడ్డల తల్లయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

న్యాయవాదుల దుశ్చర్యల్నికూడ వెంగళప్ప పాత్రద్వారా నారాయణరావు వ్యక్తీకరించారు.

వరవిక్రయం - జాతీయోద్యమ ప్రభావం

ఈ రూపక రచనాకాలం నాటికి జాతీయోద్యమం ఆంధ్రదేశంలోనే కాక యావద్భారత దేశంలో అంతటా వెల్లివిరుస్తున్నది. మహాత్మా గాంధీ నాయకత్వంలో సహాయ నిరాకరణోద్యమాలు ముమ్మరమయ్యాయి. ఫలితంగా ప్రభుత్వోద్యోగులు తమ పనులకు రాజీనామాలు సమర్పించారు. ఖద్దరు ప్రచారం ఉధృతమైంది. జాతీయ పాఠశాలలు స్థాపితమైనాయి. న్యాయవాదులు బ్రిటీష్ న్యాయస్థానాలను బహిష్కరించారు. విదేశవస్తు బహిష్కరణోద్యమం తారాస్థాయి నందుకొంది. ఎంతోమంది రాజకీయ నాయకులు చెరసాలల పాలైనారు. కవులు తమ కావ్యాల ద్వారా దేశభక్తిని, జాతీయోద్యమాన్ని ప్రచారం చేయడం సాగించారు. అటువంటి జాతీయోద్యమం ఉధృతంగా సాగుతున్న రోజులలోనే ఈ నాటకం వచ్చింది. నారాయణరావు అచంచల దేశభక్తులు. గాంధీగారి అనుయాయి కావడంచేత ఈ నాటకంలో సందర్భోచితంగా జాతీయోద్యమాన్ని ప్రసక్తం చేశారు. కొన్ని ఉదాహరణలు :-

ఈ రూపకం ప్రారంభంలో కాళింది చరఖా త్రిప్పుతూ ప్రవేశించింది. చరఖా గొప్పదనాన్ని ఆమె ప్రశంసించడం గమనార్హం. అంతేకాకుండా కథానాయకుడైన పురుషోత్తమరావుని కవి నాన్ కోఆపరేటర్‌గా చిత్రించారు. గాంధీగారి పిలుపునందుకొని పది సంవత్సరాల నుంచి చేస్తున్న రెవిన్యూ ఇన్స్పెక్టర్ ఉద్యోగానికి తిలోదకాలిచ్చి ఇంట్లో రాట్నం వడుకుతున్నట్టుగా కవి పురుషోత్తమరావును చిత్రించారు.

కట్నం పుచ్చుకొనే వరుని వివాహం చేసుకోనని కాళింది రాట్నంమీద ప్రమాణం చేయడం నారాయణరావు ఆత్మీయతకు నిదర్శనం. కాళింది చనిపోయేముందు రాట్నం వడికి బారెడు నూలు తీసి, రాట్నం కలకాలం తిరుగుతుండాలని కోరుకొంటుంది. ఈ విధంగా నారాయణరావు ఈ రూపకంలో సహాయ నిరాకరణోద్యమాన్ని గురించి ప్రసక్తంచేసి ప్రేక్షకులలో దేశభక్తిని కలిగించడానికి ప్రయత్నం చేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రకరణము - లక్షణ సమన్వయం

కథానాయకుడైన పురుషోత్తమరావు విప్రుడు. ధీరశాంతుడు. అచంచల దేశభక్తుడిగా సంఘ సంస్కర్తగా ఈ పాత్ర చిత్రితం. కాళింది మరణంపట్లగానీ న్యాయస్థానంలో వాస్తవాలను చెప్పవలసినప్పుడు గాని పరమశాంతాన్నే అవలంబించాడు. అంచేత ఈయన ధీరశాంతుడు.

రస నిరూపణం

ఈ రూపకంలో అంగిరసం ధర్మవీరం. నాయిక అయిన కమల ధైర్యంగా నిలబడి న్యాయస్థానంలో తన వాదనను నెగ్గించుకొని, తనకు జరిగిన అన్యాయాన్ని నిష్కర్షగా వివరించి ధర్మంకోసం పోరాడింది. అంచేత ఈరూపకంలో అంగిరసం ధర్మవీరం అని చెప్పవచ్చు.

పెండ్లిండ్ల పేరయ్య లింగరాజుల సంభాషణలో హాస్యరసం ఉంది. కాళింది మరణం కరుణరస భరితం. నాటకాంతంలో పురుషోత్తమరావు, లింగరాజుల ప్రబోధం శాంతరసానికి సంబంధించింది. ఈ విధంగా కవి అంగరసాలను సముచితంగా ఈ రూపకంలో నెలకొల్పారు.

నాంది

ఉ॥ భూరిగరిష్ఠమై విబుధపుంగవ మంగళవాక్సమృద్ధమై
చారుతరాప్సరోనటన సంభృతమై సవినోదమై యహం
కారవికార దూరమయి గర్హ్యతరో భయశుల్కహాస్యమౌ
గౌరి వివాహ సంస్మరణ గల్గగఁ జేసెడుఁగాక భద్రముల్

ఈ నాంది పద్యం ఆశీర్వాద ప్రయుక్తం. 'గర్హ్యతరోభయ శుల్కహాస్యమౌ' అనడంవల్ల వరకట్నం గర్హనీయమయిందని కవి సూచన చేశారు. గౌరీ కళ్యాణం కీర్తితం కావడంలో హృదయాన్ని పరమార్ద్రం చేసే అంతరార్థం ఉంది. ఈ నాంది నిగూఢ సౌందర్యాత్మకం. సతీదేవి మరణించి పార్వతిగా తపించడం, శివుని చేపట్టడం - ఈ వస్తు నిర్దేశమంతా వుంది. సతీదేవికి చావు లేదు. ఆమె సర్వమంగళ. నిత్యసువాసిని. కాళింది తన త్యాగంద్వారా సతీదేవిని తలపించింది. కాళిందిపట్ల కవికి అంత మమకారం ఉంది. ఈ వరకట్న నిర్మూ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లనం దక్షధ్వర విధ్వంసానికి సంకేతం. గౌరి శివుణ్ణి లొంగదీసుకొంది. ఇక్కడ కమల కూడ అంతే. జనకరాజు శివుడి పేరు. శివుడు కూడ పార్వతికోసం తపస్సు చేయవలసి వచ్చింది ఇంత వ్యంగ్య మనోహరంగా వుంది ఈ నాంది.

ప్రస్తావన

నటీ సూత్రధారులు ప్రవేశించారు. కృతికర్త కృతిభర్తల్ని ప్రశంసించారు. ప్రయోగాతిశయంతో ఇది ముగిసింది.

అంకం

ఈ రూపకంలో 10 అంకాలున్నాయి. 3, 4 6,8 అంకాల్ని రెండు రంగాలుగా, 7 వ అంకం 3 రంగాలుగా విభజన జరిగింది.

భాషా - శైలి

'చింతామణి' నాటకంలాగు ఈ నాటకం కూడ అదే పద్ధతిలో (భాష-శైలి(సాగింది భాష, శైలి రెండూ సరళ సుందరంగానే ఉన్నాయి. కాకపోతే నారాయణరావు ఇంతకుముందు తమ రూపకాల్లో వాడినవి కాకుండ కొత్త సామెతలు కొన్ని ప్రయోగించారు.

1. సంపత్తులేని కులీనుడు స్మశానములోని తులసి మొక్క వంటివాడు.
2. ఎక్కడను మగడు దొరకని యెడల నక్క మగడే దిక్కను సామెత యుండనేయున్నది గదా !
3. అమ్మబోయిన అడవి, కొనబోయిన కొరివి

నారాయణరావు అతి తక్కువగా సామెతలు వాడింది ఈ రూపకంలోనే. ముఖ్యంగా చెప్పుకోదగ్గ విశేషమేమిటంటే-నారాయణరావు ఇంతకుముందు రచించిన రూపకాలకంటే ఈ నాటకంలో శైలి చాల సరళంగా సాగింది. పద్యాల నడకలో మంచి సరళత్వం కనిపిస్తుంది ఇది అభ్యాసంవల్ల వచ్చిందేకావచ్చు. పైగా 'వస్తువునుబట్టి శైలి' అనేది మహాకవి ప్రతిభకు తార్కాణం కూడా.

విమర్శలు - ఖండనాలు

ఇంత రమణీయమైన రూపకం కూడ చిన్నచిన్న విమర్శలకు లోనైంది. ఆ విమర్శలు అంత నిర్దుష్టమైనవిగావు. కాని ఇక్కడ ప్రసక్తం చేయడం సముచితం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటకం గురించి డా॥ పి. యస్. ఆర్. అప్పారావుగారు ఇలా విశ్లేషించారు. "నిశితముగా పరిశీలించినచో, ఇందును ఒకటి రెండు లోపములు కన్పట్టగలవు. పురుషోత్తమరావుగారు తమకున్నవని చెప్పుకొన్న ఆదర్శములలో ఒకదానినైనను నెరవేర్చుకొనుటకు ప్రయత్నింపలేదు. పెండ్లిండ్లపేరయ్య చెప్పగానే కట్నమిచ్చుటకు సులభముగా నంగీకరించినాడు. ఒకవేళ కాలమర్యాద ననుసరించి అంగీకరించెనన్నను పదివేలకు తక్కువకాని సింగరాజు వారి సంబంధమే కావలెనని పాటుపడుట వింతగా కన్పట్టును. కమల తన ఆశయమును నెరవేర్చుకొనుటకో లేదా తనకసి తీర్చుకొనుటకో చేసిన చేతలు, ఆడినమాటలు ఆమె వయస్సునకు మించినవిగా కన్పట్టుచున్నవి."

పై విమర్శ అంత బలమైంది కాదు. పురుషోత్తమరావు పాత్ర చిత్రణలో చాలా వాస్తవికత ఉంది. పురుషోత్తమరావు తన ఆదర్శాన్ని నెరవేర్చుకోలేకపోయాడనేది వాస్తవమే. కారణం - తన ఆదర్శాలను గౌరవించే వ్యక్తి ఎవరూ కనిపించలేదు. పడరాని పాట్లుపడ్డాడు పైగా కాళిందికి 14 సంవత్సరాల వయసు వచ్చింది. ఆమె రజస్వల అయితే ఇక వివాహం కావడం కష్టం. అంచేత విధిలేక కట్నం యిచ్చి అయినా కాళిందికి వివాహం చేద్దామనుకొన్నాడు. ఇటువంటి విషమస్థితిలో పురుషోత్తమరావు తన ఆదర్శాలను ఉల్లఘించడం కంటే మరో గత్యంతరం లేదు. బాల్య వివాహాలు వద్దంటూనే కేశవచంద్ర సేన్ తన తొమ్మిదేళ్ళ కూతురికి పెళ్ళి చేశాడు. ప్రముఖ సంఘసంస్కర్త వీరేశలింగ కూడ స్వంత విషయాలలో రాజీపడ్డాడు. ఇది అటువంటి రాజీకూడా కాదు.

ఇక కమల విషయానికొస్తే ఆమె మాటలు, చేతలు వయస్సుకు మించినవిగా కనిపించడం వాస్తవమే. కమల కాళిందికంటె తెలివిగలది. ఆమె ఆలోచనలు, చేతలు చురుకుదనాన్ని కలిగే వుంటాయి. అక్క మరణం ఆమెకు జ్ఞానాన్ని కలిగించింది. పైగా ఆ రోజుల్లో బాల్యవివాహాలు జరగడం, వివాదాలు సంభవించడం అతిసాధారణం. సమకాలీన సంఘంలో ఇటువంటి సంఘటనలు చూచిన కమల ఓ ఎత్తు వేసింది. పాచిక పారింది. అంతే. కాలాన్నిబట్టి అనుభవాలు రావడం సహజం. ఇలా కమల విషయంలో సరిపెట్టుకోవలసి ఉంటుంది. ఏమైనా ఇలాంటి లోపాలు పరిగణించవలసినవి కావు అని శ్రీ అప్పారావుగారే అనడం ముదావహం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వరవిక్రయం - ఉత్కృష్టత

ఈ నాటకం అప్పట్లో చలనచిత్రంగా కూడ తెరకెక్కింది. ఆ రోజుల్లో రాష్ట్ర రాష్ట్రేతర ప్రాంతాల్లో వేలాది ప్రదర్శనలు పొందిం దీ నాటకం. ఈ నాటకం ఉత్కృష్టత గురించి నారాయణరావు తమ పీఠికలో వెలిబుచ్చిన అభిప్రాయాలు తప్పక గుర్తుంచుకోతగ్గవి.[1] నారాయణరావు ఈ రూపకం ద్వారా ఎంతటి కీర్తిప్రతిష్ఠ లార్జించారో వేరే చెప్పనక్కర లేదు.

అంతేకాకుండ ఆనాటి ఆశుకవితావచో విభవులు జగత్ప్రసిద్ధులు కొప్పరపు సోదరకవులు ఈ నాటకాన్ని పరిశీలించి వారి ప్రశంసలు నారాయణరావుకి పద్య రూపేణ తెలియజేశారు.[2] అంతటి మహనీయుల హృదయాలను ఆకర్షించిన ఈ నాటకం గొప్పదనం అనిర్వచనీయం.

వరవిక్రయం - సమకాలిక రూపక కర్తలపై ప్రభావం

వరశుల్క దురాచారాన్ని ఖండించే లక్ష్యంతోనే నారాయణరావేకాక ఇంకా కొంత మంది నాటకాలు వ్రాశారు. వారు :-

1. వరవిక్రయము - నాటక సరస్వతి 1925
2. వరవిక్రయము - గరికిపాటి కామేశ్వరరావు 1926
3. వరవిక్రయము - చెఱుకుపల్లి వెంకట్రామయ్య 1926
4. వరవిక్రయము - అల్లమరాజు నారాయణరావు 1926
5. వరవిక్రయము - యజ్ఞాప్రెగ్గడ సత్యనారాయణమూర్తి 1933

పైవారందరికంటె ఈ యితివృత్తంతో ముందుగా రూపకం వ్రాసినవారు నారాయణరావే.

1) కామేశ్వరరావు తమ నాటకాన్ని నారాయణరావు తరువాతనే వ్రాశారు. ఏవో చిన్నచిన్న మార్పులు తప్పిస్తే కథాఘట్టాలలోగానీ, పాత్ర చిత్రణలోగానీ, సన్నివేశ కల్పనములో గాని- అన్నిటా కామేశ్వరరావు నారాయణ

1. చూడండి అనుబంధం — I
2. చూడండి అనుబంధం — II

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రావును పూర్తిగా అనుకరించారు. కాకపోతే పాత్రల పేర్లు మార్చారు. అలా మార్చకపోతే తనదంటూ చెప్పుకోవడానికి అవకాశం లేదని. పురుషోత్తమరావు పాత్రను శోకాల సుందర శివరావుగా నామకరణం చేశారు. కాళింది బదులు నీలాంబరి, కమల బదులు కనకాంబ అని పేర్లు మార్చారు. సంభాషణలలోను పద్యాల ఎత్తుగడలోను కామేశ్వరరావు నారాయణరావును అనుకరించారనడానికి మచ్చుకు కొన్ని ఉదాహరణలు :-

నారాయణరావు నాటకం ప్రారంభంలో

భ్రమరాంబ :- ఈ పూట నా దృష్టి యీ పనిమీద లేదే. మీ నాయనగారు మెల్లి గరిటెడు కాఫీ నీళ్ళు గొంతులోఁ బోసికొని ప్రొద్దున బోయినపోక- ఇంతవరకింటికి రాలేదు.

కమల :- నాయనగారి కిప్పుడింకేమి పనియున్నది. అహర్నిశలు అల్లుళ్ళను వెదకుట క్రింద సరిపడుచున్నవి.

అని భ్రమరాంబ, కమలలచేత పై విషయాన్ని చెప్పించారు. పై భావాన్ని మక్కికి మక్కిగా కొంచెం మార్పుచేసి కామేశ్వరరావు నీలాంబరి కనకాంబల చేత కూడ యిలా పలికించారు.

నీలాంబరి : నేఁడెందు చేతనో నాకు చెయ్యి రాట్నము మీఁదికి బోవుటలేదే! నాయనగారు ప్రొద్దునఁ బోయినపోక ఇంతవరకు భోజనము చేయలేదు కదా!

కనకాంబ : అవును. నాయనగారి కిప్పుడేమి పనియున్నది. మన పెండ్లి కొఱకుఁ బిచ్చి యెత్తినట్లు తిరుగుచున్నారు.

ఇక పద్యాల విషయానికొస్తే నారాయణరావు పద్యం పరికించండి.

సీ. నీకైన యింగ్లీషు మోటారు సైకిలు
కొనిపెట్టవలెనను కూళయొకఁడు

ఇదే ఎత్తుగడను గ్రహించి కామేశ్వరరావు ఇలా చెప్తారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ॥ కాలేజికిన్ బోవఁ గష్టమయ్యె నటంచు
సైకిలున్ గోరెడు చవట యొకఁడు

కట్నం పుచ్చుకొనే వరుని రాట్నం సాక్షిగా వివాహమాడనని కాళింది ప్రమాణం చేస్తుంది. కాళింది దేశభక్తిని, సంఘ సంస్కార ప్రియత్వాన్ని నారాయణరావు ఈ విధంగా వ్యక్తీకరింపజేశారు. కామేశ్వరరావు ఈ సన్నివేశాన్ని పూర్తిగా ఎత్తివేయడంవల్ల ఈ ఘట్టం పట్టు తప్పింది కాళింది బావిలోపడి మరణించగా నీలాంబరి అగ్నికి ఆహుతైంది. పైగా నీలాంబరి శవ పంచాయతీ సన్నివేశం జుగుప్సావహంగా ఉన్నది. మొత్తంమీద నారాయణరావు నాటకాన్ని కామేశ్వరరావు అనుకరించారనేది స్పష్టం.

ఇక పాత్రల నామకరణంలో తప్ప తక్కిన అన్నివిషయాలతోను సూర్యనారాయణ మూర్తి, నారాయణరావును అనుసరించారు. మచ్చుకు ఈ క్రింది పద్యం పరిశీలించండి.

తే॥ అప్పిడినవాని నధికారి నతిశయించి
యల్లురొందించు బాధలనెల్లఁ గాంచి
అడల నిజముగ హరి హరులంత వారు
కూతులంగంటయే మానుకొన్నవారు

పై పద్యం నారాయణరావుది. ఇక సూర్యనారాయణమూర్తి పద్యం చూడండి.

తే॥ అల్లుడను మాత్ర బ్రహ్మాండమైన శక్తి
కల్గి బాధింప మామల కమలభవుఁడు
మాధవుఁడు ఫాలనేత్రుఁడు మఱచియైన
కూతులంగంట యే మానుకొన్నవారు

లింగరాజు భార్య సుభద్ర. ఈమె బ్రతుకు అడవిగాచిన వెన్నెల కాగా ఏ సుఖానికి నోచుకోలేక మనస్సును పుస్తక పఠనంపై మళ్ళించినట్లు నారాయణరావు చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సూర్యనారాయణమూర్తి నాటకంలో సుభద్రకు ప్రత్యామ్నాయమైన జగదాంబ తారాశశాంక విజయం చదివినట్లు చెప్పబడింది. ఈ కల్పనం అనౌచిత్యంగా ఉందనడంలో సందేహం లేదు.

వర విక్రయం అనేది సాంఘిక సమస్య. దీనిమీద రూపకం వ్రాయాలంటే అనేక రకాలైన ఇతి వృత్తాల్ని కల్పించుకొనే హక్కు కవులకుంది. కానీ ఒకే కవి రచించిన యితివృత్తాన్నే తీసుకొని తక్కిన కవులు అదే మూసలో రూపకాలు వ్రాసే అవసరం ఎందుకు వచ్చిందో చెప్పడం కష్టం. ఏది ఏమైనా నారాయణరావు కవితా ప్రాభవానికి చాలమంది కవులు లొంగిపోయారనేది నిజం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5. మధు సేవ

నారాయణరావు రచించిన సాంఘిక రూపకాలలో యిది మూడవది. ఇది కూడ ప్రకరణమే. రచనాకాలం 1926. వీరి తక్కిన రూపకాల లాగానే ఇది కూడ ఆనాడు రంగస్థలం మీద వేల సంఖ్యలో ప్రదర్శించబడింది. ఆనాటి సంఘంలో తిష్ఠ వేసుకొని మహామారిలా వ్యాపించి ప్రజలను పీల్చి పిప్పిచేస్తున్న మధుపాన దుర్వ్యసనాన్ని, తత్ఫలితాలను కళ్ళార చూచిన కవి మద్యపానాన్ని నిరసిస్తూ ఈ నాటకం వ్రాశారు.

సప్తవ్యసనాలలో మద్యసేవనం మహా ప్రమాద భరితమైంది. దీనివల్ల పురాణ పురుషులు సైతం పతితులయ్యారు. శుక్రాచార్యుడు మద్యసేవనం వల్లే ప్రాణాలమీదకి తెచ్చుకొన్నాడు. యాదవులు మద్యం సేవించే నాశనమయ్యారు. ఇటువంటి దురాచారం నశించిపోవాలనే తలంపుతోనే కవి ఈ రూపకాన్ని వ్రాశారు.

ఇతివృత్తం

రఘునాథరావు ఓ జమీందారు. సద్గుణాల ప్రోవు. దుర్వ్యసన దూరుడు. ఆయన దగ్గర పనిచేసే మేనేజరు విశ్వాసరావు విశ్వాసానికి పెట్టినపేరు. ఓ రోజు రఘునాథరావు గుర్రంపై స్వారీచేస్తూ పడిపోతాడు. స్పృహకోల్పోయిన స్థితిలో రంగడు అనే తాగుబోతు ఈయన గొంతులో సారాపోశాడు. దెబ్బలు తగలడం మూలాన, తరచు తలనొప్పి రావడంవల్ల వైద్యుల సలహా మేరకు రఘునాథరావు మద్యం పుచ్చుకొంటూ ఉంటాడు. మొదట్లో మందులా అలవాటైన మధుసేవ అనంతర కాలంలో ఈయనను గొప్ప త్రాగుబోతుగా మార్చింది.

ఇదే సమయంలో శర్మ అనే దుష్టుడి పరిచయం ఈయనకు సంప్రాప్తమవుతుంది. రఘునాథరావు సంపదల్ని హరించాలనే దురుద్దేశంతో కస్తూరి అనే వేశ్యతో ఈయనకు పరిచయాన్ని కలిగించాడు శర్మ. దుర్వ్యసన లోలుడైన రఘునాథరావు పూర్తిగా బికారి అవుతాడు. జమీందారీగిరి కూటవేశ్యతో కూలిపోయింది. రఘునాథరావు మనసు మార్చడానికి విశ్వాసరావు శతవిధాల ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రఘునాథరావు భార్య నిర్మల. కాపురం చేయడానికి భర్త సన్నిధి చేరింది. కానీ రఘునాథరావు ఈమెను ఎప్పుడు కన్నెత్తి అయినా చూడలేదు. వేశ్య కస్తూరికి కాశింసాహెబ్ అనే రహస్య విటుడున్నాడు. ఈ విషయాన్ని బట్ట బయలుచేసి రఘునాథరావు కస్తూరి ముఖం చూడకుండ ఉండేట్టు చేయాలని సంక ల్పించాడు విశ్వాసరావు. కానీ విశ్వాసరావు ప్రయత్నం తిప్పికొట్టించాడు శర్మ. ఫలితంగా మేనేజరు పదవి కోల్పోయాడు విశ్వాసరావు. అనంతరం శర్మ మేనేజరవుతాడు.

దివాణం దివాలా తీసింది. ఈ పరిస్థితుల్లో విశ్వాసరావు సహాయంతో నిర్మల ఓ చిన్న యిల్లు కొనుక్కొని భర్త అనుగ్రహంకోసం నిరీక్షిస్తూ ఉం టుంది. నిర్మల తండ్రి చనిపోతూ పదివేల రూపాయల ఆస్తిని ఈమెకు వ్రాసి యిచ్చాడు. అది గ్రహించిన కస్తూరీశర్మలు తన పేర వ్రాయించుకొమ్మని రఘునాథరావుని ప్రోత్సహించారు. కానీ అయన అంగీకరించలేదు. తాగుబోతు రంగనికి డబ్బు ఆశజూపి నిర్మలను చంపమని ఆదేశిస్తాడు శర్మ. రంగడు నిర్మల నోట్లో విషం పోయగా ఆమె చనిపోతుంది. హత్యానేరం రఘునాథరావు మీద పడింది. ఆయన జైలు పాలవుతాడు. స్వామి భక్తిపరాయణుడైన విశ్వాస రావు రఘునాథరావు నిర్దోషిత్వాన్ని రుజువు చేయడానికి ప్రయత్నిస్తుంటాడు.

పాపభీతికి వెరచిన కస్తూరి, రంగడు- ఇద్దరూ న్యాయస్థానంలో వాస్త వాలను వెల్లడించారు. రఘునాథరావు బంధవిముక్తుడవుతాడు. జ్ఞానోదయం కలి గిన రఘునాథరావు విశ్వాసరావుతోసహా మధుసేవ మంచిది కాదని ప్రచారం చేయడానికి పూనుకొంటాడు. ఇదీ కథ. ఇక పాత్రచిత్రణ విషయంలో నారా యణరావు చూపించిన నైపుణ్యం నిరుపమానం.

రఘునాథరావు

కథానాయకుడు, సంస్కారి, దుర్వ్యసనదూరుడు, విద్యావంతుడు, సంఘ సంస్కరణాభిలాషి. ఓ రోజు రంగడు తాగి భార్యను కొడితే పోలీసులు వాడిని తీసుకెళ్లారు. త్రాగుబోతును రక్షించడం మంచిది కాదని ఎవరూ రంగనికి సహాయం చేయడానికి నిరాకరించారు.

విశ్వాసరావుకి సత్యం అలవాటు. దానిని కూడ మాన్పించగలిగిన రఘు నాథరావు ఎంతటి వ్యసనైకదూరుడో తెలుస్తుంది. అటువంటి ఈయన గుర్రం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాకవి శ్రీ కాళ్ళకూరి నారాయణరావుగారు పొందిన అసంఖ్యాక స్వర్ణపతకాలలో మచ్చుకు ఇది ఒకటి.

స్వర్ణపతకం ముందువైపు, వెనుకవైపు ఈ ముద్రిక ప్రతికృతులలో చూడవచ్చు.

1926లో రామచంద్రపురంలోని సీతారామ విలాస సభవారు మధుసేవ ప్రదర్శన సందర్భంలో మహాకవికి బహూకరించిన బంగారు మెడలు ఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకినాడ విద్వత్సభ పక్షాన పైడా వేంకటాచలపతిగారు మహాకవికి బహూకరించిన

'గ్రంథపఠన చతురాస్య'

అక్షర సమలంకృత రజత పతకం.

వెండి మెడలు రెండు వైపులా ఈ చిత్రంలో చూడవచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మీద నుంచి పడడంవల్ల, శర్మ సహవాసంవల్ల పతితుడవుతాడు. మధువుకు మగువకు బానిసవుతాడు. చివరకు సర్వభక్షకుడిలాగు మాంసాధులు తినడం కూడా అలవాటు చేసుకొంటాడు.

కస్తూరికి యిల్లు దోచిపెట్టసాగాడు. గ్రామాలు తనఖాలో చిక్కుకు పోయాయి. నిర్ధనుడయ్యాడు. శర్మ దౌష్ట్యం తెలుసుకోలేక తండ్రివంటి విశ్వాస రావుని సైతం పదచ్యుతుని చేయడం చూస్తే ఈయన బుద్ధి ఎంత బుగ్గి అయిందో తెలుస్తుంది. భార్య ఆస్తిని సంగ్రహించుకొని రమ్మని కస్తూరి శర్మలు చెప్పినా ఈయన అంగీకరించలేదు. ఈ సందర్భంలో ఈయన మంచితనం స్పష్టమవు తుంది. నిర్మల మరణం, కస్తూరి శర్మల కుతంత్రం- ఈ సంఘటనవల్ల ఈయ నలో పరివర్తనకు నాంది పలికాయి.

కవి రఘునాథరావు పాత్రను ఎంతో ఉదాత్తంగా తీర్చిదిద్దారు. ఈ పాత్రను మూడు దశలుగా విభజించవచ్చు. మొదటి దశలో ఇతడు దుర్వ్యసన దూరుడు. సంఘసంస్కరణాభిలాషి. రెండవ దశలో మధుపానలోలుడు, వేశ్యాలం పటుడు, మూడవ దశలో పశ్చాత్తప్త హృదయుడు, జ్ఞాని.

'చింతామణి' కథానాయకుడు బిల్వమంగళుడికి రఘునాథరావుకి దగ్గర పోలికలున్నాయి. పై మూడు దశలు బిల్వమంగళుడికి కూడా వర్తిందాయి. ఒక తండ్రికి జన్మించిన ఇద్దరు కుమారులకు రూపసామ్యం ఉన్నట్లు ఒకే కవిచేత సృష్టించబడిన రెండు పాత్రల్లో సారూప్యం ఉండడంలో తప్పులేదు. పై రెండు పాత్రల ఔచిత్యంలో మాత్రం తేడా కొంచెం కనిపిస్తుంది.

విచిత్రమైన పరిస్థితులలో బిల్వమంగళుడు చింతామణికి విటునిగా మారాడు. కానీ రఘునాథరావు పరిస్థితి వేరు. మద్యపానం అంటే అసహ్యించు కొనే వ్యక్తిగా కవి ప్రథమాంకంలో చెప్పారు. తరువాతి అంకాల్లో గొప్ప తాగు బోతుగా చిత్రించారు. అంతటి సంస్కారి వెంటనే పతితుడయ్యాడంటే వింతగొ లుపుతుంది. కేవలం వైద్యుల సలహా మేరకు మద్యం పుచ్చుకోవడం క్రమేణా గొప్ప తాగుబోతుగా మారడం- ఈ కల్పన అంత బలమైందికాదు. కవి మరో విధంగా చెప్తే బాగుండేది. ఉత్తమ డైన రఘునాథరావే మద్యపానంవల్ల నాశన మయ్యాడంటే తక్కినవారి విషయం చెప్పనక్కరలేదు అనేది కవి భావన కావచ్చు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పైగా మద్యపానంవల్ల కలిగే అనర్థాలు చెప్పడమే లక్ష్యం కాబట్టి కవి అలా కల్పించి ఉంటారని మనం సరిపుచ్చుకోవచ్చు.

శర్మ

ప్రతినాయకుడు, వైద్యుడు. ఆంగ్ల భాషాజ్ఞానం కలవాడు. దుర్బుద్ధి, చదువుకొనే రోజుల్లోనే మద్యసేవనానికి అలవాటు పడ్డవాడు. కస్తూరికి రహస్య విటుడు, ఆంగ్ల పదజాలాన్ని మిశితంచేసి అనర్గళంగా హాస్యప్రాయంగా ఊక దంపుడు ఉపన్యాసం ఇవ్వగలవాడు.

కస్తూరికి రఘునాథరావును అనుసంధానించి ఆయన సంపదను చాల మట్టుకు కైంకర్యంచేసి పబ్బం గడుపుకొనేవాడు. శర్మ క్రూరస్వభావుడు. రఘునాథరావు నుంచి వంద రూపాయల నోటు తస్కరించి ఆ నేరం విశ్వాస రావుమీద ఆరోపిస్తాడు. అయినా రఘునాథరావు నమ్మలేదు. అనంతరం కస్తూరి ఆ నోటు రఘునాథరావుకి చూపించి విశ్వాసరావు తనను కోరాడనీ ఈ నోటు తన దగ్గర ఉంచమన్నాడనీ చెప్తుంది. ఆ నోటు నంబరు ఇంతకుముందే గుర్తుంచు కొన్న రఘునాథరావు నిజమేనని విశ్వాసరావును మేనేజరుగా తొలగించి ఆ పదవి శర్మకు కట్టబెడతాడు. ఇదంతా శర్మ వేసిన ఎత్తుగడ అని రఘునాథరావు గుర్తించలేకపోతాడు.

శర్మ దౌష్ట్యం నిర్మల మరణానికి దారి తీసింది. రంగడు కస్తూరి తమ అపరాధాన్ని ఒప్పుకోవడం వల్ల శర్మ చెరసాల పాలయ్యాడు.

శర్మ పాత్ర 'కన్యాశుల్కం'లోని గిరీశం పాత్రను తలపిస్తుంది. కవి గిరీశాన్ని గుర్తుంచుకొన్నారనేది వాస్తవం. కాగా గిరీశం పాత్ర రాణించగా, శర్మ పాత్ర కొంత కృతకంగా తయారైంది. ఆంగ్ల పదజాలంవల్ల గిరీశం పాత్రకు పరిపూర్ణ ప్రయోజనం చేకూరింది.

మధురవాణి మనసు దోచుకోవడానికిగానీ, అగ్నిహోత్రావధానుల యింట్లో మకాం పెట్టడానికి గానీ ఆంగ్ల పదజాలం గిరీశానికి ఉపకరించింది. కానీ శర్మకు ఆంగ్ల పదజాలంవల్ల ఆశించినంత ప్రయోజనం చేకూరలేదు శర్మకు ఇంగ్లీషు రానంతమాత్రాన కావ్యాత్మకు హాని జరుగదు. ఇద్దరూ నోటిమాటల్తో పబ్బం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

గడుపుకొనే వంచకులే. ఆనాటి సమకాలీన సంఘంలో ఇంగ్లీషు చదువుకొని, దుర్వ్యసనాలు అలవాటు చేసుకొని, పాశ్చాత్య నాగరకతకు బద్ధులై, స్వదేశాన్ని నిరసించే ఇలాటి ప్రబుద్ధుల్ని చూడడం వల్లనే గురజాడ, కాళ్ళకూరి వారల హృదయాల్లో నుంచి ఇట్టువంటి పాత్రలు పుట్టుకు వచ్చాయని నిస్సందేహంగా చెప్పవచ్చు.

కస్తూరి

వేశ్య, ఈమె కొంచెం పేదరికాన్ని అనుభవిస్తున్న తరుణంలోనే శర్మ నిర్వాహకం వల్ల రఘునాథరావు తోడయ్యాడు. ఈమెకు కాశింసాహెబ్ అనే మరో విటుడు కూడా ఉన్నాడు. ఈమె నీతిలేని అత్యంత ధనాశాపరురాలు.

మధుసేవనం, మాంసాశనం అలవాటున్న ఈమె రఘునాథరావును కూడా మాంసాహారిగా మార్చింది. ఈమె నిర్వాహకం వల్లనే ఆయన బికారిగా మారాడు. నిర్మల ఆస్తిని ఆయనపేర వ్రాయించుకొమ్మని రఘునాథరావును ప్రోత్సహించింది. రఘునాథరావు అంగీకరించకపోగా రహస్య [illegible]టుడైన శర్మతో చేయి కలిపి నిర్మల హత్యకు సముచిత పాత్ర వహించింది. ఈమె ధనాశాపరురాలన దానికి యిదే నిదర్శనం. రఘునాథరావు మీద నేరం ఆరోపించడానికి నిర్మల వ్రాసినట్లు ఉత్తరం వ్రాసి రంగడి కిచ్చింది. రంగడు నిర్మలను చంపి ఆమె తలక్రింద కస్తూరి ఫోర్జరీ చేసిన ఉత్తరాన్ని ఉంచాడు. తన భర్తవల్లే ఆత్మహత్యకు పాలుపడినట్లు ఆ ఉత్తరంలో ఉంది. అనుమానం మీద పోలీసులు రఘునాథరావును నిర్బంధించారు. డబ్బుకోసం సాటి స్త్రీని హత్య చేయించిన ఈమె హృదయం పాషాణభూయిష్ఠం.

ఈమెలో కొంత మంచితనం కూడ లేకపోలేదు. న్యాయస్థానంలో తప్పు ఒప్పుకోవడంవల్ల ప్రేక్షకులకు ఈమెపట్ల సానుభూతి కలుగుతుంది.

నారాయణరావు నాటకాలలో చింతామణి, కస్తూరి వేశ్యలు. వీరిద్దరి మనస్తత్వాలు పరస్పరం విరుద్ధం. చింతామణిలో పాపభీతి ఉంది. కస్తూరికి ఆ వాసనే లేదు. తన విటుల యిల్లాండ్రపట్ల కూడ చింతామణికి దయాదాక్షిణ్యాలున్నాయి. కానీ కస్తూరి, నిర్మల హత్యకే పూనుకొంటుంది. కాఠిన్యం, ద్రోహబుద్ధి చింతామణిలో మృగ్యం. ఈ రెండు కస్తూరిలో ఉన్నాయి. ఈ విధంగా కవి ఈ రెండు పాత్రల్ని విభిన్న మనస్తత్వాలతో నైపుణ్యంగా చిత్రించారు.

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వాసరావు

అన్వర్థ నామధేయుడు. రఘునాథరావుకి తండ్రి లేని లోటును తీర్చిన వాడు కనుకనే రఘునాథరావు ఈయనను మామగారు అని పిలిచేవారు. రఘునాథ రావు సలహా మేరకు చిరకాలం నుంచీ తనకున్న నశ్యం పీల్చే దురలవాటును మానుకొంటాడు.

వంద రూపాయల నోటును తస్కరించి ఆ నేరాన్ని విశ్వాసరావుపై ఆరోపించినప్పుడు రఘునాథరావు నమ్మక ఆయనను గురించి ఇలా అంటాడు.

గీ|| ధర్మదేవత ధర్మము తప్పవచ్చు
గ్రహము లాత్మీయ గతులను గడవవచ్చు
వీసమంతయు గూడ విశ్వాసరావు
నీతిదప్పడు సలుపడు నీచపుబని

పై పద్యం విశ్వాసరావు ప్రవర్తనకు సాక్షీభూతం. ఓమారు వేశ్యాలం పటత్వం మానుకొమ్మని రఘునాథరావుకి సలహా ఇచ్చాడు. కస్తూరి గుణవిహీన అని ఋజువు చేస్తే మానుకుంటానంటాడు రఘునాథరావు. అంతే. విశ్వాసరావుకి పట్టుదల పెరిగింది. కాశింసాహెబ్‌కి కస్తూరితో సంబంధం ఉందని తెలుసు కొన్నాడు. కాశింసాహెబ్ కస్తూరి యింటికి పోవడం చూసిన విశ్వాసరావు ఈ విషయాన్ని రఘునాథరావుకి చెప్పాడు. రుజువు కోసం రఘునాథరావు కస్తూరి యింట్లో ప్రవేశించడం పసికట్టి సాహెబ్ మెల్లగా ఉడాయించాడు. ఎత్తుకు పై ఎత్తుగా విశ్వాసరావు తనను బలాత్కరించడానికి ప్రయత్నించాడనీ, అందు అంగీకరించక పోయేసరికి గుట్టు రట్టుచేయవద్దని లంచంగా వంద రూపాయల నోటు ఇచ్చాడనీ ఇంతకుముందు శర్మ దొంగలించి విశ్వాసరావుమీద నింద మోపిన ఆ నోటును కస్తూరి చూపించగా రఘునాథరావు విశ్వాసరావును అపార్థం చేసుకొని మేనేజరు పదవి నుంచి తొలగిస్తాడు.

ఉద్యోగం పోయినా విశ్వాసరావుకి రఘునాథరావు పట్ల వీసమంతైనా అభి మానం తగ్గలేదు. నిర్మల మరణానికి కారణభూతుడు శర్మ అనీ, హంతకుడు రంగడనీ పరిశోధించి రుజువు పరచినాడు. ఫలితంగా రఘునాథరావు బంధ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విముక్తుడవుతాడు. శాంతగాంభీరాలు, ప్రజ్ఞాపాటవాలు విశ్వాసరావు నిసర్గ గుణాలు. ఈ పాత్రను కవి అపూర్వంగా చిత్రించారు.

నిర్మల

రఘునాథరావు భార్య. సార్థక నామధేయురాలు. తండ్రిని సహితం ధిక్కరించి భర్తకు పజ్జకు వచ్చిన మంచి ఇల్లాలు. అప్పటికే భర్త అన్ని విధాల చెడిపోయాడని గ్రహించిన ఈమె బాధాపరితప్తురాలవుతుంది. దివాణం దివాలా తీయగా తండ్రివంటి విశ్వాసరావు సహాయంతో ఓ చిన్న యిల్లు కొనుక్కొని భర్తకోసం ఎదురు చూస్తుంటుంది. కాపురానికి వచ్చి మూడు సంవత్సరాలైనా భర్త ప్రేమకు ఆదరణకు నోచుకోలేకపోయింది. బికారి అయిన రఘునాథరావు ఓ రోజు ఈమె దగ్గరకు వస్తాడు. డబ్బు అడుగుతాడు. చాలారోజుల నుంచి దాచిపెట్టుకొన్న మూడువేల రూపాయలు ఇచ్చి ఏదైనా వ్యాపారం పెట్టుకొమ్మని సలహా యిస్తుంది. ఈ సన్నివేశంలో భార్యపట్ల తాను చేసిన అన్యాయానికి రఘునాథరావే పశ్చాత్తాపం చెందుతాడు.

రంగడు ఈమెకు విషప్రయోగం చేసినప్పుడు, మృత్యువు కోరలు సాచినప్పుడు కూడ మధుసేవను నిరసిస్తూనే చనిపోయింది. ఈ విధంగా పాతివ్రత్యానికి, సచ్ఛీలానికి భారత స్త్రీ ప్రతీకగా నిర్మలను కవి మూర్తిమంతం చేశారు.

నిర్మల పాత్రకు 'చింతామణి' నాటకంలోని రాధ పాత్రకు చాల పోలికలున్నాయి. ఇద్దరూ భర్తల ప్రాపకంలో తరించాలని కలలుగన్నవారే. రాధ భర్త అనురాగాన్ని కొంతమేరకైనా పొందింది. కాని నిర్మల ఆ భాగ్యానికి కూడా నోచుకోలేదు. తన భర్త యిక మారడు అని నిర్ధారించుకొన్న తరువాతే రాధ నదిలో దూకి ఆత్మహత్య చేసుకొంది. కానీ నిర్మల తన భర్త మారబోతున్నాడు అనే సంతోషంతో ఉండగా విధి రంగనిచేత హత్య చేయించింది రాధ చనిపోయి భర్తకు పడవలాగ శరీరాన్ని అర్పించి నదని దాటించింది. నిర్మల చనిపోయి తన విద్యాయోగ్యతలచేత భర్త శిక్షను తొలగించింది. రాధ నిర్మలలు నారాయణరావు సృష్టించిన కవల పిల్లలని చెప్పవచ్చు.

వెంకటేశం

కస్తూరి తమ్ముడు. కస్తూరికి తల్లిలేదు. వేశ్యమాతలేని లోటు భర్తీ చేయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

డానికి యితడున్నాడు. అక్కకు విటులను సమకూర్చడం వారినుంచి క్వాద్లో గొప్పో ప్రతిఫలం పొందడం ఇతని వృత్తి. నారాయణరావు వేశ్యమాతకు ప్రత్యామ్నాయంగా వెంకటేశాన్ని సృష్టించారు. 'చింతామణి'లో శ్రీహరి, ఈ నాటకంలో వెంకటేశం- ఈ రెండు పాత్రల్ని కవి వ్యంగ్యంగానే చిత్రించారు. శ్రీహరికి వెంకటేశం పర్యాయపదం. తార్పుడు పనిచేసే వీళ్ళకు శ్రీ మహావిష్ణువు పేరు పెట్టడం చిత్రంగా ఉంది. ఈ పేర్లలో ఉన్న వ్యంగ్యాన్ని కవి స్వీకరించారు. 'శ్రీహరి' అంటే సంపదల్ని హరించేదని అర్థం. 'వెంకటేశం' అంటే పాపాన్ని హరించేవాడని అర్థం. పాపం అంటే లౌక్యమైన వ్యంగ్యార్థంలో డబ్బు అని చెప్పవచ్చు. ఈ ధ్వని చమత్కారాన్ని ఊహించే నారాయణరావు వీరిద్దరికి ఆ పేర్లు పెట్టి ఉంటారు.

రంగడు

తాగుబోతు. గుర్రంమీద నుంచి రఘునాథరావు పడ్డప్పుడు ఆయన నోట్లో మద్యం పోసి ఆయన మధుపానలోలత్వానికి శ్రీకారం చుట్టాడు. ఇతడు రంగూన్ వెళ్ళి అక్కడ బర్మావాడిని హత్య చేసినట్లు, తాగిన మైకంలో ఏమైనా చేయగలడని చెప్పడంచేత కవి నాటకీయ వ్యంగ్యాన్ని భవిష్య కథనాన్ని సూచ్యాసూచ్యం చేశారు. నిర్మలను హత్య చేసినట్లు న్యాయస్థానంలో ఒప్పుకోవడం వల్ల ఇతడిలో కొంత మానవత్వం ఉన్నట్లు కనిపిస్తుంది. నాటక యితివృత్తం ఓ మలుపు తిరగడానికి రంగని పాత్ర ఉపకరిస్తుంది.

కాశింసాహెబ్

కస్తూరికి రహస్య విటుడు. గ్రంథసాంగుడు. బట్టలషాపు యజమాని. కస్తూరికి మంచి మంచి బట్టలు చేరవేయడం ఇతని పని. ఇతడు హాస్యప్రియుడు అమాయకుడు. ఇతడు మాట్లాడే తెలుగు ప్రేక్షకులకు నవ్వు తెప్పించగలదు. ప్రేక్షకులు కమ్మగా నవ్వుకోవడానికి కాశిం కొంతవరకు తోడ్పడుతాడు.

ఇక తక్కిన పాత్రలు అంత విశిష్టమైనవి కావు. కథాగమనానికి కొంత మట్టుకు తోడ్పడగలవు.

మధుసేవ - సామాజిక దృక్పథం

పారతంత్ర్యంలో మగ్గుతున్న భారతీయులు మధుసేవకు బానిసలై ఇళ్లూ వళ్ళు గుల్ల చేసుకొంటున్నారు. ఇది కవికి ఆవేదన కలిగించింది. పైగా మద్యాన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అమ్మి పాశ్చాత్యులు కోట్లు గడిస్తున్నారు[1] మధుపానప్రియులు ఎక్కువయ్యారు. అందుకు నిరసనగా కవి ఈ రూపకాన్ని వ్రాశారు. అంతేకాకుండా 1920 నుండి గాంధీగారు ఆంధ్రలో విస్తృత పర్యటనలు చేసి ఖద్దరు ప్రచారం మద్యపాన నిషేధం మొదలైన వాటి గురించి ప్రబోధించారు. 1921 ఏప్రిల్ 5వ తేదీ గాంధీగారు మద్యాన్ని అమ్మవద్దని మచిలీపట్నం బహిరంగ సభలో వర్తకులకు విజ్ఞప్తి చేశారు. 1921 ఏప్రిల్ 6వ తేదీ రాజమహేంద్రవరంలో గాంధీగారు తాగుబోతు అలవాట్లను తక్షణం మానిపించడానికి ఇండియా చేసే పవిత్రమైన. 'ప్రయత్నంకంటె నాకు ఎక్కువ ఆనందాన్ని సంతోషాన్ని కలిగించేది మరొకటి లేదు' అని ప్రసంగించారు.

గాంధీగారి ప్రభావానికి లోనై కావలిలో ప్లీడరుగా పని చేస్తున్న ఓరుగంటి వెంకటసుబ్బయ్య తాటిచెట్ల గీత మాన్పడం కోసం తాటి గెలలను అనేక గ్రామాలలో నరికించి ప్రభుత్వం వారితో తీరని పోరు సాగించారని కొండా వెంకటప్పయ్య పంతులుగారు స్వీయచరిత్రలో చెప్పుకొన్నారు.

గాంధీగారి ప్రబోధం కంటే ముందే ప్రముఖ సంఘ సంస్కర్తలైన కందుకూరి వీరేశలింగం పంతులు తమ తోటలోని తాటి చెట్లునరికివేయించినట్లు స్వీయచరిత్రలో చెప్పుకొన్నారు.

ప్రముఖ గాంధేయవాదులైన నారాయణరావు మహాత్ముని ప్రభావానికి లోనై మధుసేవను కథావస్తువుగా స్వీకరించి ఈ రూపకాన్ని రచించారు. పైగా ఆ కాలంలో మధుసేవకు లోనై జమీందారులు సైతం బికారులు కావడం కళ్ళారా ఆయన చూశారు.[2] ఇవన్నీ ఈ రూపక రచనకు ప్రేరకాలయినాయి. మధుసేవతో పాటు ఆనాటి సమాజంలోని అస్తవ్యస్థాలను కూడ కవి సునిశితంగా విమర్శించారు.

---

1. ఇంగ్లీషువారు భారతదేశానికి పరిపాలకులైన తరువాత భారతదేశంలో త్రాగుబోతుతనం ఎక్కువైందనీ ఆ త్రాగుడు సీసాలన్నీ గుట్టవేస్తే హిమాలయ పర్వతం మించిపోతాయనీ 1880 వివేకవర్ధనిలో వీరేశలింగం వ్రాశారు.
2. ఈ విషయం గురించి ప్రథమాధ్యాయంలోనే చెప్పడం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆనాటి నాటక సమాజాలవారు త్రాగుడుకి అలవాటై పతితులయ్యారని నారాయణరావు శర్మ పాత్రద్వారా చెప్పించారు.

ఆనాటి జమీందారుల అలవాట్లను కవి నిశితంగా విమర్శించారు. కోళ్ళ పందాలు సీమ కుందేళ్ళతో కాలక్షేపాలు, కుక్కల పెంపకాలు మొదలైన విక్ర తాలను కవి సృష్టికరించారు. 'చింతామణి' 'వరవిక్రయం'లో లాగా ఈ రూపకంలో కూడ మధుసేవ మంచిది కాదని చివరలో ప్రధాన పాత్రలచేత ప్రబో ధింపజేశారు.

మధుసేవ - ప్రకరణ లక్షణాలు

కథ లోకసంశ్రయం. కవికల్పితం. నాయకుడు ధీరశాంతుడు. నాయి కలు ఇద్దరు. నిర్మల కులస్త్రీ. కస్తూరి వేశ్య.

రసనిరూపణ

అంగిరసం శాంతం. పాపాచరణుడై పతితుడైన నాయకుడు అనంతరం పశ్చాత్తప్తుడవుతాడు.

కస్తూరి కాశింసాహెబ్‌ల సంభాషణలు హాస్యరసం. కస్తూరి రఘునాథ రావుల సంభాషణలు శృంగారరసం. నిర్మల మరణం కరుణరసం. ఈ రూప కంలో ఇవి అంగరసాలు.

నాంది

ఉ॥ గౌరవ మాయువున్ సిరి సుఖంబును దేల్వియు రూపడంచి పై
వారికి హేయబుద్ధి తమ వారికి వ్యాకులమున్ ఘటించి ని
స్సారులఁ జేయుదుర్వ్యసన సంతతి పాల్పడకుండ మా సభా
స్తారుల నీశ్వరుండు సతతంబును సత్కృపఁగాచుఁ గావుతన్

పై పద్యం ఆశీర్వాద ప్రయుక్తం. దుర్వ్యసనాలలో చిక్కుకోవద్దని ప్రబోధం చేశారు కవి.

ప్రస్తావన

ఇందులో సూత్రధారుడు మాత్రమే ప్రవేశిస్తాడు. నటితో మాట్లాడినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అభినయిస్తాడు. కానీ నటి రంగ ప్రవేశం చేయదు ఆనాటి ప్రేక్షకుల దుర్వృత్తాలు, రసికత్వంలేని వాళ్ళ చేష్టలు కవిసూత్రధారుని ద్వారా సునిశిత హాస్యాన్ని మేళవించి విమర్శించారు. కృతిభర్త ప్రశంస కవి సూత్రధారునిచేత గొప్పగా చేయించారు.

పది అంకాలున్నాయి. విష్కంభ ప్రవేశకాలు లేవు. ప్రకరణ లక్షణాలన్నీ ఉన్నాయి.

భాష - శైలి

ఈ రూపకంలోని భాషను గురించి నారాయణరావు పీఠికలో యిలా చెప్పుకొన్నారు. 'పాత్రౌచిత్యము కొరకును, బామరజన సుబోధము కొరకును గావించిన భాషాసాంకర్యముల నేమి-ప్రమాదములనేమి పండితులు మన్నింపగలరని భావించుచున్నాఁడను.' సర్వజన సుబోధం కోసం కవి వ్యాకరణాన్ని అక్కడక్కడ విస్మరించారని స్పష్టమవుతుంది. ఈ రూపకంలో కవి వాడిన కొన్ని సామెతలు :

1. గుగ్గిళ్ళుపెట్టిన గూనివంపు తీరునా
2. దొంగకుఁ జీకటివలె - వేశ్యకు వేషమే యంగరక్షకము

ఈ రూపకంలోని శైలి ఇంతకుముందటి రూపకాలలో మల్లే సరళంగానే ఉంది. ఆంగ్ల భాషలో అపారపరిజ్ఞానం గల నారాయణరావు ఈ నాటకంలో ఆంగ్లపదజాలంతో ఓ చక్కని సీస పద్యాన్ని హాస్యరసంతో కలిపి మూసలో పోసి అచ్చు తీశారు.

సీ॥ మార్నింగు (Morning) కాఁగానె మంచము లీ
వింగు (Leaving)
మొగము వాషింగు (Washing) చక్కఁగ సిటింగు
(Sitting)
కొర్కు (Cork) రిమూవింగు (Removing) గ్లాసులు
ఫిల్లింగు (Filling)

గడగడ డ్రింకింగు గ్రంబులింగు
భార్యతో ఫైటింగు బయటికి మార్చింగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

క్లబ్బును రీచింగు గాంబులింగు
విత్తము లూసింగు చిత్తము రేవింగు
వెంటనే డ్రింకింగు వేవరింగు

తే॥ మరల మరల రిపీటింగు మట్టరింగు
బసకు స్టార్టింగు జేబులు ప్లండరింగు
దారి పొదవున డాన్సింగు థండరింగు
సారెసారెకు రోలింగు స్లంబరింగు

నారాయణరావు పద్యరచనలో విలక్షణమైన ప్రతిభ కన్పిస్తుంది. సహజసిద్ధమైన కళ్ళకు కనిపించే ఉపమానాలతో రమ్యంగా పద్యం చెప్పగలరు. మచ్చుకు ఓ ఉదాహరణ.

సీ॥ నిండు జాబిల్లిని నిరసించు నెమ్మోము
కడుగని తోమని కంచమయ్యె
తమి బూరేకుల తలఁదన్ను కనులు
గరసిపోయిన గాజుగరిటెలయ్యె
పసిఁడి యద్దంబుల భంగించు చెక్కులు
కుట్టులూడిన చెప్పులట్టలయ్యె
చిగురాకు డొప్పలఁ జిన్న బుచ్చెడు మోవి
తడియారి పోయిన వడియమయ్యె

గీ॥ చూడముచ్చట గొలిపెడు సొబగుమేను
వాడిపోయిన లేజొన్నకాడయయ్యె
శివుని గళమొక్కటియె నల్పు చేసినట్టి
కాలకూటంబు సురకన్న మేలు గాదె!

మధుసేవ - ఉత్కృష్టత

ఈ నాటకం అప్పట్లో వేలసంఖ్యలో ప్రదర్శితమైంది. ఇతర రాష్ట్రాలలో కూడా ముఖ్యంగా కలకత్తాలో ప్రదర్శితమైనట్లు ప్రముఖ నటులు క్రీ॥శే॥ శ్రీస్థానం నరసింహారావుగారు తమ 'నటస్థానం'లో పేర్కొన్నారు. నేటికి అక్కడక్కడ ప్రదర్శిస్తున్నట్లు తెలుస్తునే ఉంది. జాతీయాభిమానం దేశభక్తి, సంఘ సంస్కర

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ణాభిలాష కల నారాయణరావు పై లక్ష్యాల్ని సాధించాలచే ఈ రూపకం వ్రాశారు. అని పీఠికద్వారా తెలుస్తుంది.[1]

మద్యపానం మంచిదికాదని ప్రబోధించే నాటకాలు నారాయణరావే కాక ఇంకా కొందరు వ్రాశారు.

1. మధుసేవ — నాటక సరస్వతి 1928
2. మధుసేవ — మద్దూరి. శ్రీరామమూర్తి-1934
3. సురానంద — కొడాలి సత్యనారాయణరావు 1924
4. మద్యనిషేధము — పులిజాల వేంకట అప్పారావు 1949

సమకాలిక రూపక రచయితలు-మధుసేవ

'సురానంద' నారాయణరావు 'మధుసేవ'కంటే ముందు రచన స్థూలంగా కథ యిది :-

సురానందుడు అనే సంపన్న విప్రుడు తండ్రి అనంతరం ఆస్తికివార సుడైనాడు. ఇతడికి గిరిమూర్తి అనే దుష్టుని సహవాసం వల్ల ఇందువదన అనే వేశ్యతో చెలిమి కలుగుతుంది. సురానందుని భార్య జానకమ్మ పతివ్రతురాలు. తాగిన మైకంలో సురానందుడు ఆస్తినంతా ఇందువదన పేర వ్రాసి బికారి అయినాడు. ఈ సమయంలో మాధవరావు అనే సురానందుని జ్ఞాతి ఎంత హిత బోధ చేసినా సురానందుడు పెడచెవిని బెడతాడు. సురానందుడు బాకీపడ్డ ఓ శెట్టి ఇల్లు ఆక్రమించుకొని జానకమ్మను వెళ్ళగొట్టాడు. ఈ విషయం సురానందుడికి తెలియదు. ఓ రోజు సురానందుడు కన్నంవేసి ఇంట్లో ప్రవేశించి భార్య జానకమ్మ అనుకొని శెట్టి భార్య మెడలోని నగలు లాగుతుంటాడు. ఆమె కేకలు వేయగా అందరు మేలుకొని సురానందుని పోలీసుల కప్పగించారు. మాధవరావు ప్రయత్నంవల్ల సురానందుడు బంధ విముక్తుడవుతాడు. అయినా సురానందుడు మారలేదు. అనంతరం నంజువ్యాధి వల్ల మరణిస్తాడు. చనిపోయే సమయంలోనే ఇతడు పశ్చాత్తప్తుడవుతాడు.

1. చూడండి ఈ నాటకాన్ని గూర్చిన అనుబంధం-I

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటకంలో చింతామణి పోలికలు కన్పిస్తున్నాయి. బిల్వమంగళుణ్ణి భవానీశంకరుడు చింతామణి ఇంటికి తీసుకొని వెళ్ళినట్లు సురానం దుణ్ణి గిరిమూర్తి ఇందువదన యింటికి తీసుకొని వెళతాడు. సురానందుడు మద్యలోలుడై వేశ్యా సంపర్కంవల్ల చెడిపోయాడనే విషయాన్ని చెప్పడానికే కవి ఈ నాటకం వ్రాశారు. వేశ్యాలోలత్వం - దీని చిత్రీకరణ అంతా చింతామణికి అనుకరణే. బిల్వమంగళుడికి దామోదరుడు హితబోధ చేసినట్లు ఈ నాటకంలో సురానందుడికి మాధవరావు హితవు చెప్తాడు.

సురానందుడు కారాగార బద్ధుడైనప్పుడు పశ్చాత్తప్తుడవుతాడు. చెరసాం నుంచి బయటకు వచ్చిన తరువాత మళ్ళీ తాగుడు మొదలు పెడతాడు. అంచేత ఈ నాటకం ధూర్తనాయకమని చెప్పవలసి వస్తుంది. అపాయ భయాదులు సంభ వించినప్పుడు నాయకుడు పరివర్తన చెందినట్లు చెప్తే బాగుంటుంది. నాయకుని మరణం చెప్పకుండా పశ్చాత్తప్తుడైనట్లు వెల్లడిస్తే బాగుండేది. నాయకుని మరణంవల్ల కవి సాధించిన ప్రత్యేక ప్రయోజన మేదీలేదు.

కథలో, కథాసంవిధానంలో, పాత్రచిత్రణలో, సంభాషణలో, నాటకాం తంలో ఉపదేశంలో కాని ముమ్మూర్తులా మద్దూరి శ్రీరామమూర్తి నారాయణ రావును అనుకరించారు. కాకపోతే పాత్రల పేర్లు మార్చారు. నారాయణరావు 'మధుసేవ'లోని రఘునాథరావు శ్రీరామమూర్తి నాటకంలో రంగనాథరావుగా, విశ్వాసరావు విశ్వనాథశర్మగా, శర్మ సుందరంగా, నిర్మల సులోచనగా, కాశిం సాహెబ్ రహీంసాహెబ్‌గా పరివర్తన చెందారు.

విశ్వనాథశర్మను రంగనాథరావుకి, పెంపుడుతండ్రిగా శ్రీరామమూర్తి చెప్పి నా పాత్రనిర్వహణలో గుమాస్తాగానే తీర్చిదిద్దారు. రెండు నాటకాల్లోని కథ నాయకులు గుర్రంమీదనుంచే పడిపోతారు. ఇద్దరినోళ్ళలోను రంగడే మద్యం పోస్తాడు. ఇద్దరికీ వేశ్యాసంపర్కం ఉంది. ఇద్దరూ బికారులయ్యారు. ఇద్దరు కథ నాయికలుకూడ రంగని చేతిలో హతులవుతారు. శ్రీరామమూర్తి తమ రూపకంలో న్యాయస్థానం సన్నివేశం తీసివేశారు. రంగనాథరావు వేశ్య రంగనిచేత హతురాలై ఆమె ఇచ్చిన వాఙ్మూలంవల్ల ఆయన విడుదలవుతాడు. నారాయణరావు తమ నాటకంలో న్యాయస్థానం సన్నివేశం కల్పించడంవల్ల విశ్వాసరావు గొప్ప మేధావిగా గుర్తింపుపొందుతాడు. ఈ నాటకంలో విశ్వనాథశర్మ పాత్రకు ఆ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అవకాశం శ్రీరామమూర్తి కలిగించలేదు. శర్మకు ప్రత్యామ్నాయమైన సుందరం పాత్ర చేత ఆంగ్లం మాట్లాడించలేదు.

పద్యాల ఎత్తుగడలను కూడా శ్రీ రామమూర్తి నారాయణరావును అనుకరించారు.

సీ॥ పలు సముద్రములు దీవులు దాటి యఱువది
వందల మైళ్ళిట్టె వచ్చినావు
—నారాయణరావు

సీ॥ ఖండాంతరంబుల కడనుండి చనుదెంచి
భారతదేశంబు జేరినావు
—శ్రీరామమూర్తి

ఇక సంభాషణల అనుకరణ పరిశీలిద్దాం.

శర్మ :- ప్రభువు త్రాగక పాలింపలేడు. సేవకుడు త్రాగక సేవింపలేడు వైద్యుడు త్రాగక వ్యాధిని కనిపెట్టలేడు. అర్చకుడు త్రాగక హారతి పట్టలేడు. వంటవాడు త్రాగక వండలేడు.
—నారాయణరావు

సుందరం :- త్రాగక మంగలిపని చేయలేడు. వంట బ్రాహ్మణుడు త్రాగక వండలేడు. పురోహితుడు త్రాగక పీఠమెక్కలేడు.
—శ్రీరామమూర్తి

బహుశః నారాయణరావు రూపకానికి వచ్చిన ప్రఖ్యాతిని చూసి శ్రీ రామమూర్తి ఈ నాటకం వ్రాసి ఉంటారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. సంసార నటన

శ్రీ కాళ్ళకూరి నారాయణరావు రచించిన సాంఘిక రూపకాలలో ఇది నాలుగవది. రచనాకాలం 1927. ఇది ఈనాటికీ అముద్రితం. కవి వ్రాత ప్రతి ప్రకారం ఈ రూపకం 18-1-1927 ప్రారంభమయినట్లు తెలుస్తుంది.

ఆంధ్రప్రదేశ్ నాటక అకాడెమీవారి 'నాట్యకళ' అనే మాసపత్రికలో కీ॥ శే॥ శ్రీ వంగర వెంకటసుబ్బయ్యగారి ప్రోద్బలంవల్ల 1974 జనవరి మొదలు జూన్‌నెల సంచికలవరకు ధారావాహికంగా ఈ రూపకం ప్రచురితమైనది. కానీ వ్రాత ప్రతికి ప్రచురిత రూపానికి కొంత వ్యత్యాసం ఉంది. కథ పరాకాష్ఠ చేరుకొన్న సన్నివేశంలో సందర్భశుద్ధిలేకుండా అనవసరంగా వ్రాత ప్రతిని విస్మరించి మార్పుచేసి మరోవిధంగా ప్రచురించారు. అంచేత కథచివర పేలవంగా తయారైంది. ఈ రూపకంలోని మంచిచెడ్డల్ని వివక్షించడానికి వ్రాత ప్రతి పరిశీలనం తప్పనిసరి. ఈ విమర్శ వ్రాత ప్రతి ఆధారంగానే చేయడం జరిగింది. నారాయణరావు దీనికి 'సంసార నటన' అనే పేరుపెట్టినా 'నటన' అనే పదం కొట్టివేసి వారే 'సారము' అనే పదం చేర్చారు. కవి స్వయానా ఇలా చేశారు.

ఇది నారాయణరావు తుది రూపకం కావడం మూలాన కథలోను, కథనంలోను, శిల్ప నిర్వహణలోను తమ ఇతఃపూర్వ రూపకాల కంటే వైశిష్ట్యం వైవిధ్యం కనబరిచారు. పేరుబలం ఏమో కాని 'సంసార సారము' కంటె 'సంసార నటన'గానే వ్యవహరించబడుతున్నది. కవి జీవించి ఉన్నప్పుడే ఇది ప్రదర్శితమైనట్లు తెలుస్తున్నది.[1] ఇప్పటికీ ముద్రణ భాగ్యానికి నోచుకోకపోవడం తెలుగు రూపక సాహిత్యానికి ఒక కొరత అని చెప్పవచ్చు.

సమకాలీన సంఘంలో కొన్ని కుటుంబాలలోని అస్తవ్యస్త పరిస్థితులు పరిశీలించి సంఘంపై కొన్ని చురకలు వేయడానికే కవి ఈ రూపకం

---

1. ఈ విషయం శ్రీరాజ భూషణరావు నాతో చెప్పారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వ్రాశారు. కొన్ని కుటుంబాలలోని ఆడంబరాలు, పాశ్చాత్యా వ్యామోహానికి గురయిన అత్తింటి ప్రవేశంతో వీరి కుటుంబంలో అనేక మార్పులు వస్తాయి. సాంబమూర్తి సాత్త్వికుడు. శారదాంబకు అతిశయ దర్పం. అత్తమామల్ని లెక్కపెట్టదు. భర్తను ఎలాగైనా విడదీసి తన పుట్టింటికి వెళ్ళాలని తాపత్రయం పడుతుంటుంది. వితంతువు. సువాసినికి స్వాధీన పతిక లక్షణాలు బోధించినట్లు ఇచ్చకాల బుచ్చెమ్మ అనే వితంతువు భర్తను లొంగదీసుకొనే ఉపాయాలు శారదకు నూరి పోస్తుంటుంది. ఓ రోజు శారదాంబ అత్తతో ఘర్షణపడుతుంటుంది. అప్పుడు శరభరాజు కోడలును దండిస్తాడు. కాలువలో పడి చస్తానని బెదిరించి శారదాంబ బయలుదేరుతుంది. సాంబమూర్తి వెంటబడతాడు. చెప్పిన మాట వింటానని మాట తీసుకొని శారద తిరిగి ఇంటికి వస్తుంది. ఇదంతా బుచ్చెమ్మ ఉపాయం.

కుటుంబ కలతలవల్ల సాంబమూర్తి వేరుకాపరం పెడతాడు. దాసు లండన్‌లో చదువు ముగించుకొని, మద్రాసులో ఉద్యోగం సంపాదించుకొని ఇంటికి వస్తున్నట్లు డబ్బు పంపమని ఉత్తరం వ్రాశాడు. డబ్బులేకపోవడం వల్ల ఇల్లు అమ్మాలనుకుంటాడు శరభరాజు. ఈ విషయంలో ఏదైనా నోటుమీద సంతకం చేయమంటాడని; ఆ ఋణబాధను తప్పించుకోవడానికి శారద బలవంతంగా భర్తను ఒప్పించి చంటిపిల్లాడితోసహా సాంబమూర్తిని వెంటబెట్టుకొని ఎవరికీ చెప్పకుండా పుట్టిల్లు చేరుతుంది. అనంతరం శరభరాజు జానకి, అన్నపూర్ణమ్మల నగలమ్మి దాసుకు డబ్బు పంపుతాడు.

దాసు ఇంటికి వచ్చాడు. జానకి వ్యక్తురాలైంది. కార్యం జరిపించాలని అన్నపూర్ణమ్మ పట్టుబడుతుంది. కానీ దాసు లండన్‌లో మేరీ అనే పాశ్చాత్య వనితను వివాహమాడాననీ తనతో తీసుకొని వచ్చాననీ తండ్రికి చెబుతాడు. ఈ విషయం విని శరభరాజు మంచానపడి అనంతరం ఆరునెలలకు కన్నుమూశాడు. సాంబమూర్తి అత్తగారింట్లో, దాసు మదరాసులో వుండి అంత్యక్రియలకు రాలేకపోయారు.

ఆదిలో బావమరదియింట్లో సుఖించిన సాంబమూర్తి క్రమక్రమంగా బావమరది కనకరాజు ఈయనను చులకనగా చూస్తుండే భరించలేక విశాఖపట్టణంలో ఉన్న తమ్ముడు దాసును ఆశ్రయించాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మేరీ దాసుల సంసార జీవితం సంతోషంగా సాగడంలేదు. దాసు శాంత స్వభావుడు. మేరీ అహంకారి. ఈమె శీలం కూడ కళంక భూయిష్టమే. స్వేచ్ఛాచారి యడైన దేవిడ్‌తో ఈమెకు స్నేహం ఉంది. ఇదే సమయంలో దాసును ఆశ్రయించాడు సాంబమూర్తి. అన్న పరిస్థితి తెలుసుకొని దాసు తన పలుకుబడిని ఉపయోగించి సాంబమూర్తికి పాఠశాలలో ఉద్యోగం ఇప్పించాడు. ఈయన ఉద్యోగం స్థిరపడ్డాక భార్యాపిల్లల్ని విశాఖపట్టణం రప్పించుకొని సుఖజీవనం సాగిస్తుంటాడు.

సాంబమూర్తి కుమారుడు శరభరాజు యుక్తవయస్కుడు కాగా తన కూతుర్ని ఇస్తానని కనకరాజు బ్రతిమిలాడినా సాంబమూర్తి ఒప్పుకొక మరో సంబంధం ఖాయం చేసుకొంటాడు.

ఇక్కడ జానకి, అన్నపూర్ణమ్మలు తమను అందరూ విడిచి వెళ్ళితే రెక్కలు తెగిన పక్షుల్లాగా భారమైన జీవితం గపుడుతుంటారు. వీరిద్దరి ఖర్చులకు సరిపోను డబ్బు దాసు పంపిస్తుంటాడు. వీరు గాంధీగారి ఖద్దరు ఉద్యమం పట్ల ఆకర్షితులై దేశసేవ చేయడానికి వీధి వీధి తిరిగి ఖద్దరు వస్త్రాలు అమ్ముతూ కాలక్షేపం చేస్తుంటారు.

మేరీకి డేవిడ్‌తో అక్రమ సంబంధం ఉన్నదని దాసుకి రూఢిగా తెలిసిపోయింది. అంతలోనే తల్లికి బాగులేదని వెంటనే రమ్మని మేరీకి టెలిగ్రాం రాగా దాసు ఆమెను స్వదేశానికి పంపాడు.

సాంబమూర్తి కుమారుడు శరభరాజుకి శ్యామలాంబతో వివాహమైంది. విశాఖపట్నంలో న్యాయవాదిగా జీవనం సాగిస్తున్నాడు శరభరాజు. శారదాంబ కంటె ఆమె కోడలు శ్యామలాంబ రెండాకులు ఎక్కువే చదివింది. ఆనాడు శారదాంబ తన అత్తను ఎంత హేయంగా చూసిందో అంతకంటె రెండింతలు శ్యామలాంబ అత్తకు వడ్డించేది. పొట్టకోసం భోజనం వండిపెట్టే వంట లక్కగా మారింది శారదాంబ.

ఓరోజు శరభరాజు వ్యాజ్యంకోసం వచ్చిన వాళ్ళతో తండ్రి సాంబమూర్తిని దేవతార్చన బ్రాహ్మణునిగా చెప్తాడు. ఆ మాటలు విని సాంబమూర్తి విచలితుడై తల్లిదండ్రుల్ని ఆనాడు తాను నీచంగా చూసిన పాప ఫలితం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మహాకవి కాళ్ళకూరి నారాయణరావు విరచిత సంసారనటన వ్రాత ప్రతి
(నమూనా పుట)
(మహాకవి చేతివ్రాత అందంగా ముత్యాలకూర్పులా ఉండేది)



CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ విధంగా సంప్రాప్తమైందని భావించుకొని పశ్చాత్తప్తవుతాడు. తల్లికి క్షమాపణలు చెప్పుకోవడానికి భార్యతోసహా బయలుదేరాడు సాంబమూర్తి.

దాసు పరిస్థితి కూడా తారుమారయింది. దాసు లండన్ వెళ్ళడం, డేంగ్ కుట్రఫలితమేననీ, తానిక రాననీ, జానకితో కాపురం చేసుకొమ్మని మేరీ ఉత్తరం వ్రాస్తుంది. మోసపోయిన దాసు తన తప్పు తాను తెలుసుకొని భార్యకు తల్లికి క్షమాపణలు చెప్పుకోవడానికి బయలు దేరాడు.

ఇక్కడ వార్ధక్యంవల్ల అన్నపూర్ణమ్మ, మానసిక క్షోభవల్ల జానకి - ఇద్దరూ మంచంపట్టారు. ఇద్దరూ ప్రాణావసాన సమయంలో ఉన్నప్పుడు సాంబమూర్తి, శారదాంబ, దాసు వచ్చారు. క్షమించమని దాసు జానకిని అర్థిస్తాడు. జానకి, అన్నపూర్ణమ్మలు ఇద్దరూ ఒకేసారి కన్నుమూశారు. భార్య, తల్లి ఆత్మ శాంతికోసం ఖద్దరు ప్రచారం చేయడానికి నిర్ణయించుకొంటాడు దాసు. నాటకం పరిసమాప్తమవుతుంది. ఇక పాత్ర చిత్రణ పరిశీలించవలసి ఉంది.

శరభరాజు

అన్నపూర్ణమ్మ భర్త. సాంబమూర్తి, దాసుల తండ్రి. బాధ్యతాయుతమైన తండ్రిగా కుమారులిద్దరినీ స్వశక్తితో ప్రయోజకులుగా తీర్చిదిద్దిన కష్టజీవి. అపార లౌకికానుభవం కలవాడు. కానీ ఓ విధంగా ఈయన దురదృష్టవంతుడు. చెప్పాపెట్టకుండా సాంబమూర్తి అత్తవారిల్లు చేరినప్పుడు ఈయనపడ్డ బాధ అనిర్వచనీయం. తన జీవితాన్ని ధారపోసి దాసును చదివించాడు. దాసు ఆంగ్లేయ వనితను వివాహమాడినట్లు తెలియగానే మొదలు నరికిన తరువులాగా కూలిపోయినాడు. శరభరాజు పాత్ర ప్రేక్షక హృదయాలను ఆర్ద్రం చేయగలదు.

అన్నపూర్ణమ్మ

శరభరాజుకి తగిన భార్య. సద్గుణాలప్రోవు. కోడలు శారదాంబ మొండివైఖరి అవలంబించినప్పుడు ఎంతగానో హితబోధ చేస్తుంది. కొడుకులిద్దరు దూరమైనా చలించని ధీర హృదయ ఈమె. జానకి జీవితం అడవిగాచిన వెన్నెలైనప్పుడు పెద్దదిక్కుగా ఆమెను ఓదార్చింది. భర్త అకాలమరణం, కుమారుల కృతఘ్నత, జానకి మోడువారిన జీవితం—ఈ విపత్తులన్నీ ఒక్కమారుగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చుట్టుముట్టినప్పుడు ఈమె ఎంతో గుండె ధైర్యాన్ని ప్రదర్శించింది. అన్న పూర్ణమ్మలో త్యాగనిరతి, దేశభక్తి అపారం. గాంధీ ప్రబోధానికి ప్రభావితురాలై శేష జీవితాన్ని ఖద్దరు ప్రచారంలో కడతేర్చిన ఆదర్శజీవి. ఈమె పాత్ర కూడా శరభరాజువలె కరుణరస ప్రపూర్ణం.

సాంబమూర్తి

శరభరాజుకి జ్యేష్ఠ పుత్రుడు. అసమర్థుడు. భార్య గీచిన గీటుదాటని వివేక భ్రష్టుడు. భార్యా విధేయుడై ఓ మారు తల్లినే ఈయన మందలిస్తాడు. వివేకంలేని వాడు కాబట్టే బావమరది యిల్లుచేరి అవమానాలకు గురి అవుతాడు. ఏ తమ్ముడికి డబ్బు పంపడానికి విముఖత చూపాడో చివరకు తన జీవన గమనానికి ఆ తమ్ముణ్ణే ఆశ్రయిస్తాడు. కొడుకు శరభరాజుని ప్రయోజకుని చేసినా చివరకు అతని చేత దేవతార్చన బ్రాహ్మణుడిగా ఇతరులకు పరిచయం చేయబడి అగౌరవం పాలవుతాడు. మొదట్లో నిర్దయుడిగా తల్లిదండ్రులను కష్టపెట్టినా అనంతరం కొడుకు చెప్పిన బుద్ధివల్ల పశ్చాత్తప్తుడై భార్యతోసహా తల్లి పాదాలమీద పడి క్షమాభిక్షను అర్థిస్తాడు. సమాజంలో భార్యకు దాసుడై వ్యక్తిత్వాన్ని కోల్పోయిన వ్యక్తుల ప్రతీక సాంబమూర్తి.

దాసు

శరభరాజు కనిష్ఠ పుత్రుడు. యావదాస్తిని తండ్రి తనకోసం కర్చుపెట్టినా ఆయన ఋణం తీర్చుకోలేకపోయాడు. భార్యకు తీరని ద్రోహమే చేశాడు. తండ్రి మరణానికి కారణభూతుడు ఇతడే. దేవిడ్, మేరీల పరిచయాలు ఎటువంటివో తెలిసినా మేరీని నిలదీసి అడగలేకపోయాడు. మేరీ విశృంఖల ప్రవర్తనకు ఈ బలహీనతే కారణం. అనురాగవతి అయిన జానకిని వదులుకోవడం, మేరీవల్ల దగాపడడం - ఈ రెండింటివల్ల ఇతని పరిస్థితి ఉభయభ్రష్టమైంది.

అన్న సాంబమూర్తిని ఆదరించడం, జానకిని, తల్లి పోషించడం-ఈ రెండు పనులవల్ల ఈయన కొంత మంచితనం కలవాడేనని నిర్ణయించవచ్చు. వైవాహిక జీవితంలో జానకిని అన్యాయం చేసినా ఆమె చనిపోయిన తరువాత శేషజీవితంలో ఆమె చేపట్టిన ఉద్యమానికి అంకితం కావాలని నిర్ణయించుకోవడం ముదావహం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శారదాంబ

శరభరాజు పెద్దకోడలు. సాంబమూర్తి భార్య. మూర్ఖురాలు. ఇచ్చకాల బుచ్చమ్మ ఉపదేశంతో భర్తను లొంగదీసుకోవాలని అహర్నిశలు ప్రయత్నిస్తుంది. ఈమె అబద్ధాల పుట్ట అనడానికి ఈ క్రింది సన్నివేశమే నిదర్శనం.

శారదాంబ : (రొసరొసతో) పోనిస్తురూ? బోడి తల్లి మీకే ఉందట.

సాంబమూర్తి : (చివాలునలేచి) ఏమిటీ! బోడితల్లియా? ఏమి పొగరు? ఎంత మాటాడితివి.

శార : అయ్యో! అయ్యో! చూశారా? చూశారా?

సాంబ : నిజంగా నీ విప్పుడు బోడితల్లి యనలేదు?

శార : నా సత్య ప్రమాణకంగా నేననలేదు.

దాసు చదువుకోసం అప్పు తెస్తే మనకు ప్రయోజన మేమిటని, అలా అప్పు పత్రంమీద సంతకంచేస్తే చనిపోతారని సాంబమూర్తికి హెచ్చరిక చేస్తుంది. భర్తను తీసుకొని అన్నగారింట్లో మకాం పెట్టింది. భర్తమీద తప్పిదాలు ఆరోపించి అన్నచేత ఆయనను తిట్టించే ఈమె మనస్తత్వం మిక్కిలి నీచం. చివరకు వదిన చేతిలో అవమానాలు చవి చూస్తుంది.

కోడలు శ్యామలాంబ ఈమెను హీనాతి హీనంగా చూసినప్పుడు ఆనాడు తన అత్తను తాను చులకనగా చూసిన విషయం గుర్తుకు వచ్చి పశ్చాత్తప్తురాలై చివరకు అత్తపాదాల మీదపడి క్షమాపణ వేడుకొంటుంది. శారదాంబలాంటి కోడళ్ళు ఈ సమాజంలో కోకొల్లలు.

జానకి

దాసు ధర్మపత్ని. చదువుకొన్న భర్త అనురాగం పొందాలనే ఉద్దేశ్యంతోనే ఈమె ఆంగ్లం నేర్చుకొంది. సీమనుంచి వచ్చిన దాసు తనను గుర్తించనప్పుడు ఖిన్నురాలవుతుంది. కుటుంబంలో దురదృష్టకరమైన పరిణామాలు ఏర్పడ్డప్పుడు అత్తకు అండగా ఓర్పు వహించి గుండె దిటవు చేసుకొని కాలం వెళ్ళబుచ్చుతుంది. గాంధీగారి ఖద్దరు ఉద్యమంపట్ల ఆకర్షితురాలై ఊరూరా అత్తను వెంటబెట్టుకొని తిరగడం, ఖద్దరు ప్రచారం చేయడం, అమ్మడం దిన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ధైర్యగా పెట్టుకొంది. అవసాన కాలంవరకు భర్తనుంచి ఏ ఆదరణ నోచుకోలేని అభాగ్యురాలు. జానకి అనే పేరుతోనే ఆమె శోకతప్త అని ధ్వనింపజేశారు కవి.

ఇచ్చకాల బుచ్చమ్మ

సార్థకనామ ధేయురాలు. నేటి భాషలో చెప్పాలంటే ఈమె వార్తా సమాచార కేంద్రం. వితంతువు. నాలుకతీపి మాటలు, అజ్ఞానం, మూర్ఖత్వం, ఆశ, కపటం, ద్రోహచింతన - ఇవన్నీ సమపాళ్ళలో కలిపితే బుచ్చమ్మ తయారవుతుంది. అన్నపూర్ణమ్మకు చెప్పేవిషయాలు చెప్తూ, శారదాంబకు చెప్పే విషయాలు చెప్తూ ఇద్దరి మధ్యా వైరం పెంపు చేసింది. భర్తను లొంగదీసుకోవడానికి ఉపాయాలు శారదకు ఈమె బోధించింది. ఈమె బోధన ప్రకారం శారద భర్తను సాధించడానికి వస్తులుంటే దొంగచాటుగా ఈమె పకోడీలు తెచ్చి యిస్తుంది. శారద కాలువలో పడతానని నటించడం ఈమె నిర్వాహకమే. ఇచ్చకాలు మాట్లాడి అందరిచేత మంచి అనిపించుకొంటూ కుటుంబాలలో ద్వేషాగ్నులు రగులుకొలిపే వ్యక్తులపట్ల జాగరూకత వహించమని ప్రబోధించడానికే కవి ఈ పాత్ర కల్పించి ఉంటారు.

ఇక తక్కిన పాత్రలు అంత ప్రాముఖ్యమైనవి కావు.

సంసార నటన - సాంఘిక పరిస్థితులు

సమకాలీన సాంఘిక పరిస్థితులను నారాయణరావు ఈ రూపకంలో కూడా ప్రసక్తం చేశారు. ఓ సందర్భంలో అన్నపూర్ణమ్మ కోడలిని కాపురానికి తీసుకు రమ్మని శరభరాజుతో ఇలా అంటుంది.

> అన్న :- అది పెద్దమనిషై ఆరునెలలు కావచ్చింది. ఆడపిల్ల పెద్ద మనిషైన తరువాత అట్టే రోజులు పుట్టింట ఉంచడం అనేక అపవాదాలకు కారణం.

ఇప్పటి కాలపరిస్థితుల దృష్ట్యా అన్నపూర్ణమ్మ మాటలు ఎవరికైనా నవ్వు కలిగించక మానవు. అతి బాల్యవివాహాలు అప్పట్లో ఉండేవని తెలుస్తుంది.

ఆనాటి సంఘంలో సరిపడే మందు ఇచ్చే వైద్యులు లేకపోగా నకిలీ వైద్యులు, భూతవైద్యులు పొట్ట కూటికోసం ప్రజల ప్రాణాలతో చెలగాటం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆడుకొనే వారు. గణాచారులు, భూతవైద్య శిఖామణులు ప్రజల్ని లేనిపోని భయాలకు గురిచేసి వాళ్ళను మోసం చేస్తుండేవారు.[1] ప్రజలు కూడా వారి కపటాలను గుడ్డిగా నమ్మేవారు. ఓ సందర్భంలో బుచ్చమ్మ ఇలా అంటుంది. "శాయమ్మ చంటిబిడ్డ చచ్చిందిసుమా! పాడుదోషం అంటారు వాళ్ళు. బాలగ్రహం అంటాను నేను. నాలుగు డబ్బులు దిగదుడిచి నంబి కొండయ్య దగ్గరకు వెళ్ళి నాలుగు రంగులపోగు తెచ్చి కడితే నల్లరాయిలాగు బ్రతక్క పోయిందా?"

వైద్యశాస్త్రం కంటె ప్రజలకు ఆనాడు భూతవైద్య శాస్త్రంపట్ల నమ్మకమెక్కువని తెలుస్తుంది. విజ్ఞానశాస్త్రం వెల్లి విరుస్తున్న ఈ రోజుల్లో ఆనాటి నమ్మకాలు చూస్తుంటే నవ్వురాక పోదు.

అప్పట్లో పై వర్గాల కుటుంబాల్లో మానవత్వాన్ని సైతం మంటగలిపే దురాచారం శవ సంస్కారం. దీనిని నారాయణరావు సునిశితంగా విమర్శించారు. ప్రాణం పోకముందే మైలపడతామనే బెంగతో ప్రాణావశిష్టును ఇంట్లో నుంచి బయటకు లాగడం, ఆ సూతకం పోయేదాకా ఇంట్లో వస్తువులు భద్రపరచుకోవడం అత్యంత గర్హనీయమైన కృత్యం. ప్రేమాభిమానాలు, మమతానుబంధాలు ఆ సమయంలో మటుమాయం కావడం విచారకరం. ఈ దురాచారాన్ని ఖండిస్తూ వీరేశలింగం పంతులు, చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు సునిశితంగా తమ గ్రంథాలలో విమర్శించారు. తామే స్వయంగా శవవాహకులై సంఘానికి ఆదర్శప్రాయులయినారు.

ఇక చనిపోయిన వ్యక్తిని మోయడం ఓ బ్రహ్మ ప్రళయం. అందరూ మోసేవారు కారు. ప్రత్యేకంగా శవ వాహకులు రావాలి. ఇక వారి ధనాశకు అంతుపంతులేదు. వీళ్ళను ప్రత్యక్ష యమకింకరులంటే సరిపోతుంది. శరభరాజు చనిపోయినప్పుడు శవవాహకులు అన్నపూర్ణమ్మను చాల ఇబ్బంది పెడతారు.[2] ఈ దుష్ట సంప్రదాయాలను కవి ఖండిస్తూ కరుణ రసాన్ని వెల్లివిరియజేశారు.

---

1. వీరేశలింగం పంతులుగారి రాజశేఖర చరిత్రలో ఈ వాతావరణం సాంద్రంగా కనబడుతుంది.
2. చూ. చిలకమర్తి లక్ష్మీనరసింహం స్వీయచరిత్ర పుటలు - 66, 221, 222 - (1967)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నాటకంలో నారాయణరావు దేశభక్తిని విస్తృతంగా ప్రబోధించారు. ఖద్దరు ఉద్యమాన్ని గురించి చెప్పారు. 1923 లో కాకినాడలో కాంగ్రెస్ సభ జరిగింది. ప్రముఖ దేశనాయకులంతా అక్కడికి వచ్చారు. గాంధీగారు ఖద్దరు వ్యాప్తిని దాని ప్రాముఖ్యాన్ని గురించి ప్రబోధించారు. గాంధీగారి అనుయాయులైన నారాయణరావు ఖద్దరు ఉద్యమాన్ని గూర్చి ఈ నాటకంలో చాలా ఉదాత్తంగా చిత్రీకరించారు.

గాంధీగారి పర్యటనకు ముందే కాకినాడలో ఖద్దరు ఉద్యమం మిక్కుటంగా ఉంది. 1920 లో శ్రీ బులుసు సాంబమూర్తిగారు. 'దేశ సేవికా' సంఘాన్ని స్థాపించి ఖాదీబట్టలు అమ్మించే ఉద్యమాన్ని సాగించారు. ఈ సంఘంలో రెండు జట్టులున్నాయి. 1 శ్రీమతి కమలాదేవి పార్టీ, 2. శ్రీమతి బాలాంత్రపు శేషమ్మ పార్టీ. 1921 - 22 నుంచి ఖాదీ అమ్మకం ప్రారంభమైంది. స్త్రీలు జట్లు జట్లుగా విడిపోయి యిళ్లిల్లు తిరిగి ఖాదీ వస్త్రాల గురించి ప్రబోధిస్తూ అమ్మకాలు చేసేవారు. ఈ స్ఫూర్తితోనే నారాయణరావు, జానకి, అన్నపూర్ణమ్మలచేత స్వదేశీ వస్త్రాలు అమ్మించారు. జానకి పూజా గృహాన్ని వర్ణిస్తూ నారాయణరావు తిలక్, దాసు, గాంధీగార్ల బొమ్మలకు జానకి అగరువత్తులు వెలిగించినట్లు చెప్తారు. నారాయణరావు అపార దేశభక్తికి ఇది నిదర్శనం.

సంసార నటన - నామౌచిత్యం

సంసార నటన అనే పేరులోనే వ్యంగ్యం నిక్షిప్తమైంది. కాకి బంగారం పంటి కృతకవిలువల్ని ఆనాటి సమాజం పట్టుకొని ప్రాకులాడుతున్నదని ధ్వని. రకరకాల వ్యక్తుల సమ్మేళనం, వారి మనోవృత్తులు, వారి ప్రవర్తనలు సమయానుకూలమైన నడవడికలు మొదలైన అంశాలన్నీ కూడా ఈ నాటకంలో కన్పిస్తాయి. ఒకే కుటుంబానికి చెందిన అనేకమంది ఈ నాటకంలో సందర్భాన్ని బట్టి నటిస్తారు. పరిస్థితులతో రాజీపడతారు. అసలు సంసారం అంటే ప్రపంచం అనే విపులార్థం కూడ ఉంది. ఒకే కుటుంబంలోని వ్యక్తులేకాక వేరే వ్యక్తులు కూడా ఈ నాటకంలో నటించినట్లు కనిపిస్తారు. కనుకనే కవి ఈ రూపకానికి సంసార నటన అని నామకరణం చేశారు.

దాసు చదువుకు డబ్బు పంపడానికి భార్య మాటలు విని విముఖత్వం చూపాడు సాంబమూర్తి. అనంతర కాలంలో అదే తమ్ముణ్ణి ఆశ్రయిస్తాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆప్యాయతలు కనబరుస్తాడు. తమ్ముడి ప్రాపకంవల్ల ఉద్యోగం సంపాదించు కొంటాడు. ఇదంతా సాంబమూర్తి నటన.

భర్తను బలవంతపెట్టి అన్న యింటికి తీసుకొని వెళ్ళింది శారదాంబ. అన్న కనకరాజు అండ చూచుకొని, భర్తమీద లేనిపోని చాడీలు చెప్పి ఆయన చేత తిట్టించింది శారదాంబ. అనంతరం సాంబమూర్తి ఉద్యోగం చూసుకొన్నప్పుడు తిన్నగా భర్త పంచచేరుతుంది. ఇదీ ఒక నటనే.

ఇంట్లో ఉన్నప్పుడు బావను తూలనాడిన కనకరాజు సాంబమూర్తికోసం విశాఖపట్టణం వెళ్ళి శరభరాజుకి తన కుమార్తె నిస్తానంటాడు. సాంబమూర్తి అంగీకరించడు. కులభ్రష్టులని సాంబమూర్తిని నిందించి వెళతాడు కనకరాజు. ఇక్కడ కనకరాజు నటన అమోఘం.

ఇక ఇచ్చకాల బుచ్చమ్మ నటన అనితర సాధ్యం.

దాసుకూడ నటకుడే. కట్టుకొన్న భార్యను తృణీకరించి మేరీతో కాపురం చేయడం ఓ నటన. మేరీ దాసు కళ్ళుగప్పి డేవిడ్‌తో అక్రమ సంబంధాన్ని పెంచుకొని స్వదేశానికి వెళ్ళడం గొప్ప నటన. ఈ విధంగా ఎక్కువ పాత్రలు ఆయా సందర్భాలలో నటించడంవల్ల ఈ నాటకానికి 'సంసార నటన' అని నామకరణం చేయడం ఎంతో ఔచితీమంతంగా ఉంది.

సంసార నటన - రస స్వరూపం

ఈ రూపకం తప్ప తక్కిన సాంఘిక రూపకాలన్నిటినీ నారాయణరావు ప్రస్తావనలోనే శాంతిరస ప్రధానమైన రూపకాలుగా చెప్పుకున్నారు. ఈ రూపకంలో అంగిరసం ఏమిటో ఆయన ప్రస్తావనలో చెప్పలేదు. కాని ఈ రూపకాన్ని పరిశీలిస్తే ఇందులో అంగిరసం కరుణమని నిర్ద్వంద్వంగా చెప్పవచ్చు.

తన తల్లిని, భార్యను చూడడానికి దాసు వస్తాడు. తన కళ్ళఎదుటే వాళ్ళిద్దరు చనిపోతారు. అప్పటి దాసు శోకమే స్థాయీ భావం. తల్లీ, భార్యల మరణం ఆలంబనం. దాసు దుఃఖం, ఆత్మహత్యా ప్రయత్నం అనుభావాలు. ఉన్మాదిగా విలపించడం వ్యభిచారీ భావం. అంచేత ఈ రూపకంలో అంగిరసం కరుణమని తెలుస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇక అంగరసాలు :- శవాల శంభయ్య, పీనుగుల పిచ్చయ్యల సంభాషణ హాస్యం. జానకి ఖద్దరు ప్రబోధం శాంతరసం. ఇక తక్కిన సన్నివేశాలలో ఎక్కువపాళ్ళు కరుణమే ఉంది.

సంసారనటన - ప్రకరణమా ?

నారాయణరావు తమ సాంఘిక రూపకాలన్నిటినీ ప్రకరణాలని చెప్పు కొన్నారు దీనిని తప్ప. "నారాయణరాయ కవిరాయనిచే నవీనముగా రచింపబడిన సంసార నటనమను సాంఘిక రూపకము ..." అని ప్రస్తావనలో చెప్పారు. కానీ ప్రకరణమని గానీ నాటకమనిగానీ చెప్పలేదు

ఇతివృత్తంలో వస్త్వైక్యం లేదు. పై తరగతి వర్గాలలోని అకృత్యాలను విమర్శించడానికే కవి ఈ రూపకం వ్రాశారు. దీనిలో మూడు తరాల పాత్రలు కన్పిస్తాయి. మొదటి దశలో శరభరాజువల్ల కథ నడుస్తుంది. రెండవ దశలో సాంబమూర్తి, దాసులవల్ల, అనంతరం చిన్న శరభరాజువల్ల కొంతమేర కథ నడుస్తుంది. కానీ ఇందులో కథానాయకుడు దాసు అనే చెప్పాలి. నాటక ఫలం దాసుకే చెందుతుంది. కుటుంబంలో అనేక దుష్పరిణామాలకు కారణభూతుడతడు. చివరకు దాసువల్లనే అందరు ఒకటవుతారు. ఇతడు విప్రుడు. చివరలో పశ్చాత్తాపం చెందుతాడు. ధర్మార్థకామములందు ఆసక్తిని కనబరచాడు. అందేత ఈ రూపకం ప్రకరణమని చెప్పవచ్చు. ప్రకరణ నాయకుడు ధీరశాంతుడు కావాలి. దాసు మొదట్లో పిరికివాడుగా ప్రవర్తించినా జానకి మరణానంతరం తన జీవితాన్ని కాంగ్రెస్ ఉద్యమంకోసం ధారపోస్తానని దృఢమైన నిర్ణయం తీసుకొంటాడు. కాబట్టి కథానాయకుడు ధీరుడే అని చెప్పాలి. శాంతాత్ముడు కూడ. నాయిక జానకి ఉత్తమ కులస్త్రీ.

నాంది

ఉ॥ దారలచేతఁ జిక్కి తలిదండ్రుల రోయుకుమారులట్లు - సం
సార నిమగ్నులై విషయ సంగతులై తన చింతవీడుని
స్సారులఁ జూచి జాలిపడు సర్వజగజ్జనకుండు మా సభా
స్తారులకుం బ్రసన్నుఁడలు జన్మ విముక్తులఁ జేయుఁగావుతన్

పై పద్యంలోనే కవి నాటక మూల కథాంశం సూత్రధారుడిచేత ప్రసక్తం చేశారు. ఇది ఆశీర్వాద ప్రయుక్తమైనది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రస్తావన

కృతిభర్త ప్రశంస ఉంది. నాటకేతి వృత్తాన్ని నటి సూత్రధారులవల్ల కవి సూచ్యం చేశారు.[1] సంతానంవల్ల చింతలు తప్పవని కవి నాటకీయ వ్యంగ్యాన్ని ప్రస్తావనలో రమ్యంగా ప్రతిపాదించారు.

భాష - శైలి

అన్ని రూపకాల లాగానే కవి ఈ నాటకంలో సరళమైన భాషను, చక్కటి శైలిని ప్రయోగించారు. ఇందులో విలక్షణమైన జాతీయాలు, సామెతలు మాత్రం ప్రయోగించారు.

జాతీయాలు

1. గండ కత్తెర
2. నంగనాచి, వంగముల్లు
3. దొబ్బుడాయి
4. ఐంకనార పీచు

సామెతలు

1. ఉల్లి పువ్వయిందీ, మల్లెపువ్వయిందీ పువ్వుపుట్టగానే తెలుస్తుంది.
2. దూర్వాలెత్తమంటే పూర్వాలెత్తుతారేం
3. ఉల్లిచేసిన మేలు తల్లయినా చేయదు.
4. తిండికి ఏనుగ, పనికి పీనుగ
5. వేసినట్టల్లా వెయ్యనిస్తే వెట్టివాడే గెల్చాడన్నట్లు
6. గుజ్జానికి తోకుంటే గుజ్జువే విసురుకుంటుంది గాని ఊరందరికీ విసురుతుందా ఏమిటి?

---

1. చూ. దీనికి సంబంధించిన అనుబంధం - I

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7. పనికద బాలరాజు, పోగుకద పోతరాజు
8. తలగొట్టి మొలవెయ్యడం
9. తట్టలో కాపురం బుట్టలోకి.

నారాయణరావు రూపకాలన్నింటిలోకెల్లా రచనాపటిమగల నాటకం ఇది. వయస్సుతోపాటు అపారలోకానుభవాల సమ్మిశ్రం ఇది. ఈ నాటకమే ముద్రణ అయి ఉంటే దీనికికూడ అనుకరణ నాటకాలు వచ్చి ఉండేవేమో? ఆ అవకాశం లేకుండాపోయింది కొంత మంది కవులకు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3
ప్రహసనాలు

నారాయణరావు నాటకకర్త, పత్రికా సంపాదకులు మాత్రమేకాక ప్రహసన రచయితలు కూడా. దేశకాల పాత్రాదుల్ని విమర్శించే దృష్టితో ప్రహసనాలు కూడా వ్రాశారు.

తెలుగులో ప్రహసనకర్తగా లబ్ధప్రతిష్ఠులైన శ్రీ కందుకూరివారి తరానికి చెందిన నారాయణరావు ఈ రచనా ప్రక్రియనుకూడా చేపట్టి కృతకృత్యులయ్యారు సంఘ సంస్కరణాభిలాషులైన వీరు రచించిన ప్రహసనాలు ఇవి :- 1. లుబ్ధాగ్రేసర చక్రవర్తి (1906), 2. రూపాయి గమ్మత్తు (1920), 3. ధూమశకట ప్రహసనం (1909), 4. కారణంలేని కంగారు (1920), 5 దసరా తమాషాలు (1920), 6. ఘోరకలి (1921), 7. మునిసిపల్ ముచ్చట్లు (1921), 8. విదూషక పటము (1921) మొ॥

నారాయణరావు ప్రహసనాలలో లుబ్ధాగ్రేసర చక్రవర్తి, ధూమశకట ప్రహసనము, కారణంలేని కంగారు- ఈ మూడు మాత్రమే లభ్యమవుతున్నాయి వీటిని గురించి తెలుసుకొనేముందు ప్రహసన లక్షణాలు స్థూలంగా తెలుసుకొందాం.

ప్రహసనంలో ఉదాత్తం కాని ఇతివృత్తం ఉంటుందనీ, హాస్యం ప్రధాన రసమనీ, ఒకటిలేక రెండంకాలు ఉండవచ్చని ఆధునిక ఆలంకారికులు అంగీకరించారు. పాశ్చాత్యుల 'ఫార్సు' అనేదానికి ప్రహసనం ఇంచుమించుగా సరిపోతుంది.

తెలుగు రూపక సాహిత్యంలో మొదటి ప్రహసనకర్త శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారు. వీరు వ్రాసిన బ్రాహ్మవివాహం (1876) మొదటి తెలుగు ప్రహసనం. అనంతరం వీరు విస్తృతంగా ప్రహసనాలు రచించారు. కొన్ని ఆంగ్లానువాదాలు కూడా ఉన్నాయి. సంఘంలోని అనేక మూఢాచారాలు, కుత్సితాలు, నైచ్యాలు బయటపెట్టడానికే వీరు ప్రహసనాలు రచించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పంతులుగారి తరువాత చెప్పుకోదగ్గ ప్రహసనాలు రచించిన వారు శ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు, శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు శ్రీ కోలాచలం శ్రీనివాసరావు, పానుగంటి లక్ష్మీనరసింహారావు గారలు ముఖ్యులు. వీరి కోవకు చెందినవారే నారాయణరావు. ఇక వీరి ప్రహసనాలు సమీక్షించవలసి ఉంది.

1. లుబ్ధాగ్రేసర చక్రవర్తి

రచనా కాలం 1906 అని డాక్టర్ పి. యస్. ఆర్. అప్పారావుగారు తమ తెలుగు నాటక వికాసంలో పేర్కొన్నారు. కానీ వారు చెప్పిన కాలం సరిపోదు. ముద్రణ కాలం గ్రంథంమీద లేదు. ఈ ప్రహసనంలో చిత్రాభ్యుదయం ప్రసక్తి ఉంది కాబట్టి బహుశా 1908 తరువాతి రచనగా పేర్కొనవచ్చు. స్థూలంగా ఇందులోని కథ :-

చక్రవర్తి అనే లోభి. పురుషోత్తం, నరసింహం, రాఘవ కుమారులు. అతని భార్యమహాలక్ష్మి. తానుతినడు. తన వాళ్ళకు సైతం పెట్టడు. లక్షలు సంపాదించాడు.[1]

ఓ రోజు చక్రవర్తి దగ్గరకు విశ్వనాథం అనే వ్యక్తి వస్తాడు. ఈయన చక్రవర్తి దగ్గర అప్పు తీసుకొని చెల్లించడానికి వచ్చినవాడు. విశ్వనాథం తోట తాకట్టుపెట్టి చక్రవర్తి దగ్గర అప్పు తీసుకొన్నాడు. డబ్బు తిరిగి తీసుకోమంటే ససేమిరా ఒప్పుకోడు. ప్రస్తుతం డబ్బు పుచ్చుకోనని ఎన్నో ఆటంకాలు పెడతాడు. కారణం - ఆ డబ్బు విశ్వనాథం దగ్గర ఉంటే వడ్డీ పెరుగుతుంది. ఇవ్వలేని పక్షంలో ఆస్తికట్టుకోవచ్చు. ఇది చక్రవర్తి పరమార్థం.

డబ్బు వ్యసనంలో పడి చక్రవర్తి తన ముగ్గురు కుమారులను నిర్లక్ష్యం చేస్తాడు. పెద్ద కుమారునికి వేశ్యాలోలత్వం, రెండవవాడికి చీట్లాట, మూడవవాడికి

---

1. కన్యాశుల్కంలో లుబ్ధావధాన్లు కూడ పేరుకు తగ్గట్టు గొప్ప పిసినిగొట్టు. కాసు ఖర్చుపెట్టాలంటే ప్రాణంమీదికి వచ్చినట్లు బాధపడతాడు. కన్యాశుల్కం ప్రథమ ముద్రణ 1897 అయినా విపుల విశిష్ట ముద్రణం 1910.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకాలు - జాడ్యంలా అంటుకొన్నాయి. ఇలా చేతులారా తన కుమారుల్ని నాశనం చేసుకొంటాడు డబ్బు వ్యామోహంలో.

పనివాళ్ళ జీతాలు సరిగా ఇవ్వడు. బంధువులు వచ్చినా భోజనం పెట్ట వలసి వస్తుందని వీలుకాదని చెప్పి పంపిన మనుష్యుడు.1

సూర్యోదయ మప్పుడే భోంచేసి రాత్రి పదిగంటలు దాకా పడుకొని అప్పటి నుంచి దొంగ భయంవల్ల మేడమీద నుండి క్రిందికి, క్రిందినుండి పైకి, పెట్లోకి తిరుగుతూ సూర్యోదయం వరకు కాలం గడుపుతాడు. కుడిచేతిలో దీపం, ఎడం చేత గంట, చంకలో కర్ర - ఆయన ధన రక్షక కవచాలు. పిల్లులు ఎలుకలు శబ్దం చేసినా దొంగలు వచ్చారని తలుపుకొట్టి బిగ్గరగా అరుస్తూ చుట్టుపట్ల వాళ్ళను కూడా నిద్రకు ఇబ్బంది పెడుతుంటాడు

ఆరోజు ముక్కోటి ఏకాదశి. వంట బ్రాహ్మణుని తోడు తీసుకొని భార్య మహాలక్ష్మి హరికథా శ్రవణానికి వెళ్ళింది పెద్ద కుమారుడు వేశ్యదగ్గరకు, రెండోవాడు చీట్లాటకు, మూడోవాడు నాటకానికి వెళ్ళారు. చక్రవర్తి ఇంటికి కాపలా. ఆరోజు దొంగలు ప్రవేశించి చక్రవర్తిని అరవకుండ నోట్లో గుడ్డలు కుక్కి, చేతులు విరిచికట్టి, తాళాలు లాక్కొని సర్వదుంబాళంగా ఇల్లు దోచు కొన్నారు. శరీరమాత్ర విభవుడై చక్రవర్తి మిగిలాడు.

మరుసటిరోజు ద్వాదశి చక్రవర్తి రెండు లక్షలు యిచ్చి ఒకప్పుడు ఎస్టేట్ తాకట్టు పెట్టించుకొన్నాడు. దానిని ఆ వ్యక్తి ఏనాడో ఎవరికో అమ్ము కొన్నాడు. హామీ ఇచ్చిన వ్యక్తి చనిపోయాడట. ద్వాదశిరోజు చక్రవర్తి ఈ వార్త విన్నాడు. ఇది రెండవ నష్టం. ఎనభై వేలు అప్పు పుచ్చుకొన్న వెంకట సుబ్బయ్య చక్రవర్తికి ఆస్తి తాకట్టుపెట్టాడు. కానీ అది ఏనాడో భార్య పేర వ్రాశాడు. ఇది మూడో నష్టం.

ఈ దారుణ సంఘటనలవల్ల చక్రవర్తికి గుండెపోటు వచ్చి చనిపోతాడు. ఇదీ కథ. లోభివాని దినచర్యలు, మనస్తత్వాలు అమిత వాస్తవంగా కవి హృద్యంగా చిత్రించారు.

1. ప్రథమ సన్నివేశంలోనే మా యింట్లో భోజనానికి ఎంతమాత్రం వల్ల కాదంటాడు కన్యాశుల్కంలో అగ్నిహోత్రావధాన్లు గిరీశంతో,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రచనా వైశిష్ట్యం

ప్రహసన లక్షణాలు సశాస్త్రీయంగా ఇందులో ఉన్నాయని చెప్పలేంగానీ ప్రహసన ప్రయోజనం మాత్రం ఉంది. సంక్షిప్త కథావస్తువు, హాస్యసంభాషణం, నీతిబోధ ఉంది. మానవ చిత్తవృత్తుల్లో అత్యంత ప్రమాదకరమైన లోభితనాన్ని కవి విపులీకరించి నీతిని బోధించారు. పాత్రలచేత సన్నివేశాన్ని నడిపిస్తూ సము చిత సందర్భాలలో మధ్యమధ్య వ్యాఖ్యాతగా కవి వ్యవహరిస్తుంటారు.

ఈ ప్రహసనం ప్రారంభంలో కవి స్వయంగా చక్రవర్తి గురించి కొంచెం పాఠకులకు చెప్తారు. తరువాత వెంటనే పాత్రల్ని ప్రవేశపెడతారు.[1] సంభాషణ సాగుతుండగా మధ్యలో ఓచోట పాత్రల్ని ఆపేసి, రుణగ్రస్తులైనవారి గురించి చెప్తారు. అలా కొంత సాగిన తరువాత మళ్ళీ కవి ప్రత్యక్షమై చక్రవర్తి దిన చర్య గురించి చెప్తారు. వీరి రచనా విధానం ఇలా సాగుతుంది. సాధారణంగా నారాయణరావు తన నాటకాలలో చివరగా పాత్రలద్వారా నీతిని ఉపదేశిస్తుంటారు. కానీ ఈ ప్రహసనంలో తానే స్వయంగా నీతిబోధావహమైన ఓ పద్యం చెప్పడం విశేషం.

ప్రహసనాలలో పద్యాలుండవు కానీ నారాయణరావు ప్రహసనం ప్రారంభంలోనే నాందీ పద్యంలాంటిది చెప్పారు.

తే.గీ. పంచదార యొకడుఁ దీపి. పడఁతి పలుకు
లంతకంటెనుదీపి, మఱంతకంటె
సర్వవిధములఁ బ్రాణసంచయము తీపి
దానికంటెను లోభికి ధనము తీపి

ఇందులో ఓ నీతి ఉంది. కథా వివరణ ఉంది. పాఠకుని హృదయంలో చక్కగా దూసుకుపోగల శక్తి ఉంది. అంచేతనే కవి ఈ పద్యాన్ని వ్రాసి ఉంటారు.

---

1. ఇది ఆనాటి సంప్రదాయం. వీరేశలింగం వ్రాసిన వేశ్యాప్రియ ప్రహసనానికి ఇటువంటి చిన్న ఉపోద్ఘాతం, ఆ తరువాత ఉపసంహారం కూడా చేర్చారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సమకాలీన సంఘాన్ని కూడా నారాయణరావు ఈ ప్రహసనంలో ప్రతి బింబింపజేశారు. చక్రవర్తి దగ్గరకు బాలికా పాఠశాల బంట్రోతు చందాలకు వస్తాడు. ఆడవాళ్ళకు చదువెందుకు? ఉద్యోగాలు చేస్తారా? ఊళ్ళేలుతారా? అని బంట్రోతుకి చందా ఇవ్వకుండ వెళ్ళగొడతాడు. శ్రీ వీరేశలింగం వంటి మహనీయులు బాలికా పాఠశాలలు పెట్టి స్త్రీ విద్యను ప్రోత్సహిస్తూ ఉంటే ఎందరో ఈ ఉద్యమాన్ని వ్యతిరేకిస్తున్న కాలం అది. మారుతున్న సమాజంలో మారలేని చక్రవర్తిలాంటి కూపస్థ మండూకాలను కవి సునిశితంగా విమర్శించారు ఈ ప్రహసనంలో. సమకాలీన సంఘంలోని ఇలాంటి మూఢ సంప్రదాయవాదుల్ని కవి గర్హించారు.

నామౌచిత్యం

నారాయణరావు ఈ ప్రహసనానికి లుబ్ధాగ్రేసర చక్రవర్తి అని పేరు పెట్టడం చాల చమత్కారంగానూ, సమంజసంగానూ ఉంది. లుబ్ధాగ్రేసరులలో చక్రవర్తి అనే అర్థం చెప్పుకుంటే- ఎవరో మహాపిసినారి వ్యక్తి కథ ఇందులో ఉన్నట్లు పాఠకులు ఊహించగలరు. ఇందులో చక్రవర్తి అనే పాత్ర ఉందని తరువాత తెలుసుకోగలరు. లుబ్ధాగ్రేసరుడైన చక్రవర్తి అనే వ్యక్తి చరిత్ర అని పుస్తకంలో తలదూర్చిన తరువాత పాఠకులకు తెలుస్తుంది. ఈ విధంగా గ్రంథ నామాన్ని కవి ఎంతో ఔచితీమంతంగా వ్యంగ్యం స్ఫురించే విధంగా ప్రతిపాదించారు.

చక్రవర్తి ఇంట్లో దొంగలు దోపిడీ చేసింది ముక్కోటి ఏకాదశినాడు. ఆయన చనిపోయింది ద్వాదశినాడు. ఇందులో కవి లోకజ్ఞత, చాతుర్యం లేక పోలేదు. ఎంతో పుణ్యం చేసుకుంటేగాని ముక్కోటినాడు మరణం రాదనీ, అలా మరణం సంభవించినవారికి స్వర్గప్రాప్తి కలుగుతుందనీ హైందవుల విశ్వాసం. దయ, జాలి, పరోపకారం లేని కర్కశుడైన చక్రవర్తి ముక్కోటినాడు కాక ద్వాదశినాడు చనిపోయినట్లు చెప్పడం ఆయన పాపాత్ముడని పరోక్షంగా కవి చెప్పడమే అవుతుంది.

ఇందులో హాస్యం పాత్రగతం. చక్రవర్తి వాగంగ చేష్టాది వికారాలవల్ల హాస్యం వస్తుంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నారాయణరావుకి పిసినారులంటే చాల అసహ్యమని తెలుస్తుంది. సింగరాజు లింగరాజుకంటే చక్రవర్తి ముందువాడు. ఈ రెండు పాత్రలద్వారా పిసినారులను తీవ్రంగా విమర్శించారు. డబ్బు ఉన్నందుకు దాన, దయా సత్యగుణాలు ఉండాలనేది కవి దృక్పథం. అవి లేని జీవితం నిస్సారం, నిరుపయోగం. బ్రతికున్న రోజుల్లోనే ప్రతి వ్యక్తి లోకోపకారంతో కీర్తికాయుడు కావాలనేది వీరి కాంక్ష. తనువులు అశాశ్వతం. కీర్తి శాశ్వతం అనే సూక్తి నారాయణరావు రచనల్లో కన్పిస్తుంటుంది. ఇదే ఆయన ఆత్మీయత అని చెప్పవచ్చు.

2. ధూమశకట ప్రహసనము

దీని పేరు చూడగానే రైలు బండికి సంబంధించిన ప్రహసనమని అర్థమవుతుంది. అసలు రైలుబండి అంటేనే ఓ చిన్న సైజు ప్రపంచం. రకరకాల వ్యక్తులు, రకరకాల విచిత్రాలు ఇందులో ఉంటాయి. వీటన్నిటిని పాఠకులకు చెప్పడమే నారాయణరావు ఉద్దేశ్యం. రచనాకాలం తెలియదుగాని ఈ ప్రహసనంలో అరవిందఘోష్ జైలుశిక్ష గురించి ప్రాసంగికంగా కవి చెప్పారు. కనుక రచనాకాలం 1909 చివరి భాగమని నిర్ధారించవచ్చు. 1908లో ఆలీపూర్ బాంబు కేసులో అరవిందఘోష్ జైలుకెళ్ళారు. 1909లో విడుదలయినారు. పైగా ఈ ప్రహసనంలో చిత్రాభ్యుదయ నాటకం ప్రసక్తి ఉంది. అంచేత ఇది 1909 సంవత్సరం ఉత్తరార్థంలో రచించి ఉండవచ్చు.

దొంగలూరు రైల్వేస్టేషన్‌కి స్టేషన్‌మాస్టర్ శిఖండి అయ్యరు. ఈ స్టేషన్‌కి మాయాపురం పోయే మెయిల్ రాత్రి 7-40కి వస్తుంది. ఆ రోజు సమయానికే వచ్చింది. అయ్యరుగారు మాత్రం బండి వచ్చేదాకా టిక్కెట్లు అమ్మనివ్వరు. బండి వచ్చిన తరువాత హడావుడిగా టిక్కెట్లు అమ్మి ప్రయాణీకులకు చిల్లర ఇవ్వకుండా జేబులో వేసుకోవడం ఈయన దినచర్య.

ఓ బ్రాహ్మణుడు టిక్కెట్టుకోసం ప్లాట్‌ఫారం మీద ఉన్న అయ్యరుగారి దగ్గిరకు వెళ్ళి టిక్కెట్టు ఇప్పించమని కాళ్ళావేళ్ళా పడ్డాడు. అయ్యరు మండిపడ్డారు. కానీ బ్రాహ్మణుడు లౌక్యంగా ముడుపు సమర్పించుకోనేసరికి టిక్కెట్టు తానంతట తానే నడుచుకుంటూ వచ్చింది. రైలు వచ్చింది. బ్రాహ్మణుడు రైలు ఎక్కడానికి ప్రయత్నిస్తే పెట్టెలో ఉన్న వ్యక్తి ఆయనను ఎక్కనివ్వలేదు. చివరకు స్టేషన్ మాస్టారు సహాయంతో బ్రాహ్మణుడు పెట్టెలో ఎక్కాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పెట్టెలో ప్రవేశించిన బ్రాహ్మణుడు ఊరుకోలేదు. ఇద్దరు కోమట్లు ఎక్కడానికి వస్తే లోపలికి రాకుండా వారిని వారించాడు. అంతలో సాహెబ్‌గారి దార్ఢ్యానికి జడిసి బ్రాహ్మణుడు వారిని లోనికి రానిచ్చాడు. సకాలానికి రైలు కదలలేదు. పండ్లగంపల నుంచి తస్కరించిన పండ్లు వాటాల్లుగా పంచుకోవడంలో స్టేషన్ మాస్టర్‌కి గార్డుకి వచ్చిన వివాదమే దానికి కారణం.

ఇక రైలులో కూర్చున్నవారు మౌనంగా ఉండలేదు. సంభాషణలోకి దిగారు. అరవిందఘోష్ గురించి, విధవా వివాహాల గురించి, చిత్రాభ్యుదయం నాటకం గురించి, లంచగొండి తనం గురించి సుదీర్ఘంగా సంభాషణ సాగింది.

ఒక పెట్టెలో అయిదారుగురు కూర్చుని ఉన్నారు. అందులో ఒకాయన తహసీల్‌దార్‌నని చెప్పుకుంటున్నాడు. తక్కినవాళ్ళు ఆయన చెప్తున్నది భయ భక్తులతో వింటున్నారు. తిరుపతికి వెళ్ళడానికి డబ్బు లేదంటే ఓ వ్యక్తికి ఐదు రూపాయలిస్తాడు ఈ తహసీల్‌దారు. కొంతసేపటికి దేవయ్య అనే ప్రయాణీకుని జేబులోని నవరసుల పొట్లం పోతుంది.

ఇక స్త్రీల పెట్టెలోని విశేషాలు విచిత్రంగా ఉంటాయి. రామమ్మ అనే మహిళ దర్జాగా కూర్చుని ఉంటుంది. ఆమె మేజిస్ట్రేట్ భార్యనని చెప్పుకుంది. అంచేత ఆడంగులందరు ఆమెచుట్టూ చేరారు. రామమ్మ మెడలో కాసులదండ ఉంది. అలాగే వెంకమ్మ అనే ఆవిడ మెడలో కూడ కాసులదండ ఉంటుంది. రామమ్మ వెంకమ్మ కాసులదండ నాణ్యం చూడడానికి తీసుకొని మెడలో వేసుకొంటుంది. తన దండను వెంకమ్మకిస్తుంది. వెంటనే రామమ్మ తన కాలుమీద తేలు పాకిందన్న నెపంతో లేచి నిలబడుతుంది.

రాత్రి 12 గంటలకు దోపుడుపేట చేరింది రైలు రైలుదిగి నవరసులు పోయిన వ్యక్తి స్టేషన్‌మాస్టర్ రంగస్వామి అయ్యరకి మొరపెట్టుకొంటాడు. అంతలో ఓ రైలు ఉద్యోగి పాతటిక్కెట్టు చూపి ఉడాయించాలని ప్రయత్నించే వ్యక్తిని పట్టుకొని స్టేషన్‌మాస్టర్ దగ్గరకు వచ్చాడు. అక్కడే ఉన్న దేవయ్య వానిని తహసీల్‌దార్‌నని చెప్పుకొన్నవానిగా గుర్తించాడు. అతడు తహసీల్ దారు కాదు. దొంగ. డాబుగా వేషం వేసుకొని దేవయ్య నవరసుల పొట్లం కొట్టే శాడు. దురదృష్టం కొద్దీ పట్టుబడ్డాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనంతరం కాసులపేరు పోగొట్టుకొన్న వెంకమ్మ ఫిర్యాదు చేయడానికి స్టేషన్‌మాస్టర్ దగ్గిరకు వచ్చింది. రామమ్మ ఇచ్చిన కాసులపేరు నకిలీది. వెంకమ్మది అసలైనది. ఇంతకు ఆవిడ రామమ్మ కాదు. రామయ్య అనే దొంగ. ఆడవేషం వేసుకొని అంత పని చేసి తప్పించుకొన్నాడు. ఈ విధంగా రైలు బండిలో జరిగే అకృత్యాలు ఆనాటి ప్రజలకు ఉద్బోధించాలనే కవి ఈ ప్రహసనం వ్రాశారు.

రచనా వైశిష్ట్యం

సమకాలీన సమస్యను బరువైన హాస్యాన్ని మేళవించి అజ్ఞానులైన పల్లెటూళ్ళ ప్రజలను వాళ్ళను పీడించే నాగరకులను, వారి చేష్టలను కవి హృద్యంగా చిత్రించారు పాత్రలు కూడ ప్రహసనానికి తగ్గట్టే ఉన్నాయి. అప్పట్లో రైలు బండిని ప్రవేశపెట్టడం కొత్త. అందులో ప్రయాణించడం ఓ వింత అనుభవం. అందులోని సమస్యల్ని బట్టబయలుచేసి ఇకనుంచి రైలు ఎక్కేవారికి తగు సూచనలు చేశారు కవి.

ప్రహసనం ప్రారంభంలో ఈ క్రింది పద్యం ఉంది.

ఆ.వె. ఎందు సౌఖ్యముండు నందెకష్టంబుండు
నెందులాభముండు నందె నష్ట
ముండు, మనకు రైలు బండియే దీనికిఁ
దగిన సాక్ష్యమనఁగఁ దగునుసుండి

జీవితంలోని కష్టసుఖాలు రైలుబండితో పోల్చడం ఓ సరికొత్త ప్రయోగం.

నారాయణరావు హాస్యప్రియులు. ఇందులో చెప్పిన రైలుస్టేషన్ పేరు దొంగలూరు. స్టేషన్‌మాస్టర్ శిఖండి అయ్యారు. ఇది మాయాపురం పోతుందట. మధ్యలో దోపుడుపేట స్టేషన్ వస్తుందట. ఇవి కేవలం కల్పిత నామాలని వేరుగా చెప్పనవసరం లేదు ఈ పేర్లలోనే కథ ఇమిడి ఉంది. దొంగలూరు రైల్వే స్టేషన్ దగ్గరే రైలు ఎక్కారు దొంగలు. దానికి స్టేషన్‌మాస్టారు శిఖండి అయ్యారు. చచ్చి మరల బ్రతికి సాధించినవాడు శిఖండి అని భారతార్థం. గార్డుకు ఈయనకు పంద్రగంపల వివాదం ముగిసేదాకా శిఖండిలాగా రైలును కదలనివ్వలేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శిఖండి అయ్యరు అంచేత ఈయన సార్థకనామధేయుడు. మాయాపురం వెళ్ళే దారిలో దోపుడుపేట ఉంది. ఇక్కడ దోపిడిగాళ్ళు దొంగతనం ముగించుకొని దిగుతారు. పేర్లతో కథావస్తువును వ్యంగ్యంగా చెప్పడం నారాయణరావు ఈ ప్రహసనంలో ప్రదర్శించిన ప్రత్యేకమైన కళ.

ఇందులో మూడు విధాలైన హాస్యం ఉంది. వ్యక్తుల మనస్తత్వాలు రకరకాలుగా ఉంటాయి. అందువల్ల హాస్యం వస్తుంది. శిఖండి అయ్యరు చేష్టలు, తహసీల్‌దారుగా దెబ్బతిన్న దొంగ, స్త్రీ వేషం ధరించిన రామయ్య మొదలైన పాత్రలలో కవి పాత్ర గత హాస్యాన్ని వింగడించారు.

కొన్ని సందర్భాలలో పాత్రలను అడ్డం పెట్టుకోకుండ కవి స్వయంగా పాఠకులతో ఇలా అంటారు "....అమాయకులుగాఁ గానిపించువారిని టోపీక యాటంకపరచుచు, నడుమ యాటంకపఱుపఁబడినవారి చేతులలో నుండి తన చేతులంబడు నలుపులను దెలుపులను జేబులో వేసికొనుచు సవ్యసాచిత్వము నెఱపుచుండెను.

"అంతలో రెండవసారి గంట మ్రోగినందునఁ జిల్లరకొఱకు నిరీక్షించు వారు దానిని గృష్ణార్పణ మనుకొనియు...."

రాగి నాణేలకు, వెండి నాణేలకు ప్రతీకగా నలుపు తెలుపులనే ప్రయోగం చేశారు. టికెట్లు తనిఖీ చేసేవానికి సవ్యసాచిత్వం అంటగట్టడం; చిల్లర తీసుకోలేక కృష్ణార్పణం అనడం-ఇవి వాక్యగత హాస్యానికి నిదర్శనం.

బ్రాహ్మణుడు రైలు ఎక్కేదాకా దైన్యపడి ఎక్కిన తరువాత ఎవరినీ రానివ్వకుండ అడ్డుపడతాడు. ఇది సన్నివేశగత హాస్యం.

రైలు ఎక్కిన తరువాత ఒక్కొక్కరు ఒక్కొక్క పోకడపోతారు ఒకరు రాజకీయాల గురించి ఉపన్యాసమిస్తారు. మరొకరు విధవా వివాహాల గురించి ప్రసంగించారు. ఇంకొకరు దానిని దూషిస్తారు. ఆ రోజుల్లో వితంతు వివాహాలు చాలా చర్చనీయాంశంగా ఉన్నాయని తెలుస్తుంది. ఇలా కవి ఈ ప్రహసనంలో సమకాలీన సమస్యను గురించి ప్రస్తావించారు.

రైలు ఎక్కేప్పుడు చిల్లర డబ్బులు దగ్గర ఉంచుకోమన్ని, తక్కువ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సామాన్లతో ప్రయాణం చేయమనీ కవి ఉద్బోధించారు. అంతేకాకుండా నారాయణరావు పెరుగుతున్న జనసంఖ్యను దృష్టిలో పెట్టుకొని ప్రయాణికుల్ని పరిమితంగా పెట్టెలో ఎక్కించే ఏర్పాట్లు చేస్తే ఆరోగ్యవంతంగా ఉంటుందని ప్రభుత్వానికి హితవు చెప్పారు.[1]

3. కారణం లేని కంగారు

ప్రస్తుతం లభ్యమవుతున్న నారాయణరావు ప్రహసనాలలో ఇది మూడవదీ, చివరదీ. ఈ పుస్తకం ముఖపత్రంమీద 'విదూషక పటము-3' అని ముద్రితమై కింది భాగంలో 'కారణంలేని కంగారు' అని ఉంది. దీనినిబట్టి 'విదూషక పటము' అనే శీర్షికలో నారాయణరావు ఇంతకుముందు రెండు ప్రహసనాలు వెలయించి ఉంటారని భావించవచ్చు. రచనాకాలం నిర్దేశించబడలేదు కాని ఈ ప్రహసనం వెనక అట్టమీద 'చింతామణి' నాటకానికి సంబంధించిన ప్రదార ప్రాశస్త్య ప్రకటన ఉంది. అంచేత యిది 1921 నాటిది కావచ్చని ఊహించవచ్చు.

గణపతి ఉత్సవాలకు కాకినాడలో విపరీతంగా కర్చుపెట్టేవారు. ఇలాంటి వృథా వ్యయంపట్ల వ్యథచెందిన కవి విమర్శిస్తూ వ్రాసిన ప్రహసనం ఇది.

ఇందులో రెండు పాత్రలున్నాయి. 1. విదూషకుడు, 2. వికటకవి. వికటకవి విదూషకుణ్ణి ప్రశ్నిస్తుంటాడు. విదూషకుడు చమత్కారంగా సమాధానాలు యిస్తుంటాడు. ఇందులో ప్రాసంగికంగా తనమీద వచ్చిన విమర్శలకు నారాయణరావే ఇచ్చిన సమాధానాలు విదూషకుని పాత్రద్వారా తెలుస్తాయి. విదూషకుడంటే ఎవరోకాదు, పరకాయ ప్రవేశం చేసిన నారాయణరావే. 1911 నాటికి శ్రీ తిరుపతి వేంకటకవులకు శ్రీ కొప్పరపు సోదర కవులకు విపరీతమైన మనస్పర్థలు వచ్చాయి. నారాయణరావు సోదరకవులపక్షంవారు. తిరుపతి కవులు వారి అనుయాయులు నారాయణరావు వ్యక్తిగత జీవితాన్ని, వారు రచించిన గ్రంథాలను విమర్శించారు. వీటన్నిటికి కవి చమత్కారంగా విదూషక పాత్ర ద్వారా సమాధానము చెప్పడమే ఈ ప్రహసనంలోని ప్రాసంగిక యితి వృత్తం.

1. చూడండి: [illegible] అనుబంధం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రతికక్షులు నారాయణరావుని అసలు కవే కాదన్నారు. ఆయన రచించిన గ్రంథాలలో తప్పుపట్టారు. బిరుదులు కల్లలన్నారు. కీలెరిగిన వాత పెట్టమన్నట్లు కవిపై వాటికి విదూషక పాత్రద్వారా సునిశిత హాస్యంతో సమాధానాలు చెప్తారు.

అసలే నారాయణరావు గొప్ప చమత్కారి. కడుపుబ్బ నవ్వించే హాస్య సంభాషణా చాతుర్యం వీరికి సహజ సిద్ధంగా సంక్రమిలచిన కళ. అటువంటి వీరు ఈ ప్రహసనాన్ని ఆద్యంతం హాస్యాన్ని రామణీయకంగా మేళవించి రచించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

4

ప్రతాప రుద్రమదేవి

నారాయణరావు నాటక, ప్రహసన, చారిత్రక గ్రంథకర్తలేకాక నవలా రచయిత కూడ. వీరు రచించిన ఏకైక చారిత్రక నవల 'ప్రతాపరుద్రమదేవి'. కానీ ఇది పాఠకలోకానికి 1961లో గాని లభించలేదు. 1920లో నారాయణరావు స్వయంగా కాకినాడ 'సిటీప్రెస్'లో అచ్చు వేయించడానికి పూనుకొన్నారు. అయితే వీరికి ప్రెస్‌వారికి మధ్య వివాదాలు రావడంవల్ల ఇది 200 పుటలు అచ్చుపడి ఆగిపోయింది. ఇది 585 పుటల గ్రంథం. అనంతరం నారాయణరావు జీవిత కాలంలో మళ్ళీ దీనిని ముద్రించే తలపు పెట్టుకోలేదు. వీరి మరణానంతరం వీరి కుమారులైన శ్రీ దక్షిణామూర్తిగారు 'ఆదర్శ గ్రంథమండలి-విజయవాడ' వారికి ముద్రణకు యిచ్చారు.

నారాయణరావు ఈ నవల పూర్తిగా రచించలేకపోయారు. వీరు 580 పుటలు మాత్రమే వ్రాశారు. ప్రచురణకర్తలు చివరి 4½ పుటలు 'శ్రీవాత్సవ'గారి చేత పూర్తి చేయించి ముద్రించారు. ఈ విధంగా నారాయణరావు మరణానంతరం వెలుగుచూచిన ఈ నవల వీరి అజరామరమైన కీర్తికి కలికితురాయిగా నిలిచింది.

నారాయణరావు ఈ నవలలో ఐరోపా మహాసంగ్రామాన్ని గురించి 588వ పుటలో చెప్పారు. 1918 సంవత్సరం నాటికి మొదటి ప్రపంచయుద్ధం ముగిసింది. అంచేత 1918 నాటికి ఈ నవల ముగిసి ఉండవచ్చునని ఊహించవచ్చు. అంతేకాకుండ నారాయణరావు 'పద్మవ్యూహము' నాటకం ప్రస్తావనలో ఐరోపా సంగ్రామం గురించి ఉటంకించారు. ఈ నాటకం 1919లో అచ్చయింది.

తెలుగు సాహితీ జగత్తులో నవలాప్రక్రియ 1872లో నరహరి గోపాల కృష్ణమ్మ చెట్టిగారి 'శ్రీరంగరాజ చరిత్ర'తో ప్రారంభమైంది. కానీ 1880లో పుస్తకరూపంగా ప్రచురితమైన శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులుగారి 'రాజ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేఖరచరిత్రము' తరువాతి నవలలకు ఒజ్జబంతి అసలు నవలలు ఆంగ్లసాహిత్య ప్రభావంతోనే మన భాషలో వెలసాయి. ఆంగ్ల సాహిత్యాన్ని బాగా అధ్యయం చేసిన శ్రీ వీరేశలింగం పంతులువంటి ప్రముఖ కవులు తెలుగు నవలలు వ్రాయడం ప్రారంభించారు. శ్రీ పంతులుగారు తమ నవలలో సంఘ సంస్కరణకు ఎక్కువ ప్రాధాన్యం యిచ్చారు. ఇదే పద్ధతిని చాలమంది కవులు ఆదర్శంగా తీసుకొని విస్తారంగా నవలలు వ్రాశారు.

1905లో బెంగాల్ విభజన జరిగింది. ప్రజల్లో జాతీయ భావాలు పెరిగాయి. ఉద్రిక్తత చోటు చేసుకొంది. బ్రిటిష్‌వారిని ప్రత్యక్షంగా వ్యతిరేకించలేని కవులు పరోక్షంగా జాతీయభావాలు ప్రేరేపించి చారిత్రాత్మక కథలు యితివృత్తాలుగా స్వీకరించి నవలలు వ్రాశారు. ప్రజలలో సాంఘిక చైతన్యం, దేశభక్తి, సమగ్ర జాతీయాభిమానం రేకెత్తించడానికి ఈ నవలలు మణిదీపికలయ్యాయి. తత్ఫలితంగా 1900-1930 వరకు చారిత్రాత్మక నవలలు పుంఖాను పుంఖాలుగా వచ్చాయి. చారిత్రక నవలలు 1900 కంటె ముందుగా మన సాహిత్యంలో వచ్చినా 1900 తరువాతే ఇవి ప్రాచుర్యం పొందాయి. బంకించంద్ర ఛటర్జీగారి చారిత్రాత్మక నవలలు వంగభాష నుంచి తెలుగులోకి అనూదితాలయినాయి. 1896 లోనే 'చింతామణి' పత్రిక చారిత్రక నవలా రచనలకు బహుమానాలు ప్రకటించింది. అదే వరవడిలో 1906లో కీ. శే. కొమర్రాజు లక్ష్మణరావుగారు కూడ తమ 'విజ్ఞాన చంద్రికామండలి' తరఫున చారిత్రక నవలలకు పోటీలు పెట్టారు.

1911లో తణుకులో శ్రీ వేంకట పార్వతీశ్వర కవులు సంపాదకత్వం నెరపిన 'ఆంధ్ర ప్రచారిణీ గ్రంథమాల' చారిత్రక నవలా వికాసానికి బాగా దోహదం చేసింది.

1910లో ఆంధ్ర మహాసభ ప్రారంభమయింది. దీనివల్ల ఆంధ్రాభిమానం పెరిగింది. ఆంధ్రజాతి పౌరుషాన్ని దీప్తిమంతం చేయడానికి ఆంధ్రదేశ చరిత్రకు సంబంధించిన చారిత్రక నవలలు వచ్చాయి.

శ్రీ చిలకమర్తి రాజాస్థాన కథావళి, హేమలత, అహల్యాబాయి, కర్పూరమంజరి, కృష్ణవేణి, సువర్ణగుప్తుడు, వేంకట పార్వతీశ్వర కవుల వసుమతీ వసంతము, ప్రమదావనము, కేతవరపు వేంకటశాస్త్రిగారి రాయచూరు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యుద్ధము, ఇచ్ఛినీకుమారి, ఆనందాబాయి, రాజసుందరి, తారాబాయి, అక్కిరాజు ఉమాకాన్తంగారి టిప్పుసుల్తాను, శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి మిథునానురాగము, దుగ్గిరాల రాఘవచంద్రయ్యగారి విజయనగర సామ్రాజ్యము, దొరస్వామిగారి కపాలకుండల, ఆనందమఠం, భోగరాజు నారాయణమూర్తిగారి ఆంధ్రరాష్ట్రము, విమలాదేవి, ఖండవల్లి రామచంద్రుడుగారి ధర్మవతీ విలాసము, చాగంటి శేషయ్యగారి దుర్గేశనందిని, రాధారాణి, నవాబునందిని మొదలైనవి. ఇందులో కొన్ని వంగభాషా మాతృకలకు అనువాదాలు, అనుసరణలు. ఇవి నవలా రచనా సంప్రదాయానుగుణంగానే ఉన్నాయి. 1. కల్పితం, 2. శృంగార వీరరసాల ఆధిక్యం, 3. కార్యవిఘాతాలు ఉన్నా పరాకాష్ఠలో కార్యసిద్ధి, 4. చిక్కని చరిత్రగా ఉండడం.

చారిత్రక నవలలో చరిత్ర పురుషుని జీవితాన్ని వర్ణిస్తూ, ఆ వ్యక్తి అతి లోకసాహసాన్ని, దేశభక్తిని, త్యాగనిరతిని, ప్రతిపాదిస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయడమే కవి ప్రధాన ధ్యేయం. ఈ మూసలో నుంచి వచ్చిన ప్రతిమయే నారాయణరావు 'ప్రతాపరుద్రమదేవి'.

నారాయణరావు మొదట్లో 'మా చిత్రపటము' అనే పేరుతో వ్రాసిన ఉపోద్ఘాతంలో ఈ నవలను గూర్చి 'మన పూర్వుల ఔన్నత్యము, ఐకమత్యము, పరాక్రమము, బుద్ధి మున్నగునవి కరతలామలకముగ కన్పట్టుజేయుటకై సాధ్యమగునంతవరకు ప్రయత్నించి తిని' అని చెప్పారు. దీనినిబట్టి వీరు ఈ గ్రంథాన్ని ఏ లక్ష్యంతో వ్రాశారో తెలుస్తుంది. ఈ నవలను పరిశీలించేముందు అసలు కాకతీయ చరిత్ర ఏమిటో స్పష్టంగా తెలుసుకోవలసి ఉంది.

సువిశాలమైన సామ్రాజ్యాన్ని పరిపాలించినవారు, విధర్ములను విమతులను నిరోధించిన వారు కాకతీయులు. వీరు కరికాలచోడుని సంతతివారని గరవపాడు శాసనం చెప్తుంది. కాకతి అనే నామాంతరం గల దుర్గను వీరు పూజించేవారని అందువల్ల వీరు కాకతీయులయ్యారని ప్రతాపరుద్ర యశోభూషణానికి వ్యాఖ్యానం వ్రాసిన కుమారస్వామి సోమపీథి చెప్పారు. కాకతీయులు క్షత్రియులని మోటుపల్లి, పాఖాల, కాంచీవర శాసనాల ద్వారా తెలుస్తుంది. వీరిది సూర్యవంశం. వీరు పశ్చిమ చాళుక్యులకు సామంతులని కొన్ని శాసనాలు చెప్తున్నాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కథా సంగ్రహం

ఈ నవలలో కథ రౌద్రినామ సంవత్సర మాఘ బహుళ సప్తమితో ప్రారంభమై నందన సంవత్సర వైశాఖశుద్ధ పూర్ణిమతో పూర్తవుతుంది. అంటే ఒక సంవత్సరం రెండు నెలలు ఇరవైమూడు రోజులలో జరిగిన కథ ఇది.

గణపతి దేవ చక్రవర్తి 1260 రౌద్రినామ సంవత్సరం శివసాయుజ్యం పొందాడు. మహామంత్రి శివదేవయ్య రుద్రమదేవిని సింహాసనం ఎక్కించాలని ప్రయత్నిస్తాడు. ఆడది రాజ్యంచేయడం అనుచితమని కొందరు సామంతరాజులు ప్రతిబంధకాలు కల్పిస్తారు. వారు రుద్రమ్మకు ప్రతికక్షులయినారు. వారిలో ముఖ్యులు- హరిహరదేవుడు (ఇతడు రుద్రమ్మకు బంధువుకూడా), మురారిదేవుడు, శ్రీపతి గణపతి, మల్లిదేవుడు, మల్లికార్జునదేవుడు, కేశవదేవుడు, సోమదేవుడు, దామోదరుడు, విజయగండ గోపాలుడు మొ॥వారు. అప్పటికి రుద్రమ్మకు 18 సంవత్సరాలు. అప్పట్లో పట్టాభిషేకానికి శైవాచార్యుల వారి అనుమతి కావాలి. రుద్రమ్మకు అనుకూలంగా శ్రీశైలంనుంచి శైవమతాచార్యులైన విశ్వేశ్వర దేశికులు తన శిష్యుడైన బలచంద్రునికి శ్రీముఖం యిచ్చి పంపుతాడు. ఈ శ్రీముఖాన్ని తస్కరించి పట్టాభిషేకాన్ని ఆపు చేయాలన్న దురుద్దేశ్యంతో హరిహరదేవ మహారాజు కుట్ర పన్నిబలచంద్రుణ్ణి బంధించి శ్రీముఖాన్ని స్వాధీనం చేసుకొంటాడు.

రుద్రమ్మ చెలిమికత్తె, బంధువు, అయిన రమాదేవి హరిహరదేవుని అన్న కూతురు. రుద్రమ్మపట్ల ఉన్న అనురాగంవల్ల రమాదేవి బలచంద్రుణ్ణి విడిపించి శ్రీముఖం ఇస్తుంది. బలచంద్రుడు గణపతి నగరంలో ఉన్న రుద్రమదేవికి దానిని యిస్తాడు. శివరాత్రి ఉత్సవాలకు రుద్రమదేవి రుద్రేశ్వరం వెళ్ళవలసి వస్తుంద. ఈ విషయం ప్రతికక్షులు తెలుసుకొని యుద్ధానికి సమాయత్తులవుతారు. బలచంద్రుడు శివదేవయ్య మంత్రాంగం ప్రకారం హరిహరదేవుని జయించాడు. మురారి దేవుని, సోమదేవుణ్ణి మోసగించి ఎటువంటి కల్లోలం రాకుండా రుద్రమ్మ రుద్రేశ్వరం చేరేట్టు ప్రయత్నించి స్వామిభక్తిని నిరూపించుకొంటాడు బలచంద్రుడు.

రుద్రమదేవి రుద్రేశ్వరం నుండి బయలుదేరేప్పుడు ఆమెమీద హత్యాప్రయత్నం చేయబోయిన ప్రతికక్ష వర్గీయులను మట్టు బెడతాడు బలచంద్రుడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దుర్మతినామ సంవత్సరం ఉగాది రోజున రుద్రమదేవి కోటలో విలు విద్య పరీక్ష పెడుతుంది. బలచంద్రుడు నెగ్గాడు. రుద్రమ్మ అతడికి సువర్ణ బాణాన్ని బహూకరించింది. అనంతరం ఆమె అంగరక్షకునిగా నియమితుడైనాడు బలచంద్రుడు.

రుద్రమ్మ పట్టాభిషేకం దుర్మతినామ సంవత్సరం వైశాఖ శుక్ల దశమి నాడు జరిపించాలని నిర్ణయించడం జరిగింది. ద్వాదశినాటి రాత్రి 22 ఘడియల 14 విఘడియలకు వివాహ ముహూర్తం నిర్ణయించారు. చిరుకొండ రాజైన పశుపతి మహారాజు కుమారుడు మల్లదేవుడు రుద్రమకు కాబోయే వరుడు. ప్రతి కక్షులు మల్లదేవుని మాయోపాయంతో దేవగిరికి తీసుకువెళ్ళారు. అంచేత శివ దేవయ్య వివాహముహూర్తం వాయిదా వేయించాడు. కానీ అనుకొన్న ముహూర్తానికే పట్టాభిషేకం జరిగింది.

ప్రతికక్షులు మల్లదేవుని దేవగిరిలో బంధించారు. శివదేవయ్య మంత్రాంగం వల్ల అతడు బంధవిముక్తుడవుతాడు.

బాలచంద్రుని ప్రజ్ఞవల్ల హరిహరదేవుని అన్న కుమారుడు మాధవదేవుని కలుసుకొని అతనిని రుద్రమ్మ వైపుకు త్రిప్పుతాడు. సోమదేవ మహారాజుని, విజయగండ గోపాలుని కూడ బలచంద్రుడు రుద్రమ్మ పట్ల సుముఖులుగా మార్చుతాడు.

హరహరదేవ మహారాజు భేతాళ దుర్గాధిపతి గుండభూపతితోను తదితర ముప్పైమంది రాజులతో రుద్రమ్మ పట్ల కుట్ర పన్నుతుండగా బలచంద్రుడు వారు సమావేశమైన దుర్గంలో ప్రవేశించాడు. హరిహరదేవుని మనస్సును మళించడానికి బలచంద్రుడు చేసిన అతిసాహసకార్యం ఇది. కానీ ప్రయోజనం లేకపోయింది. హరిహరుడు ఎంత చెప్పినా వినడు.

దేవగిరి రాజైన మహాదేవుడు జైత్రయాత్రకు బయలుదేరాడని తెలిసింది. మైలారానికి దగ్గరగా ఉన్న మెరక ప్రాంతంలో యుద్ధం నిశ్చయించారు. హరిహరదేవుడు మహాదేవుడు కలిసి రుద్రమ్మ సైన్యాన్ని తాకారు. రెండు పక్షాల సైన్యాలు పీనుగు పెంటలయినాయి. హరిహరదేవుడు బలచంద్రుని వెన్నులో దిగేట్లు కుంతంతో పొడినాడు. వెన్నుకు గాయమై బలచంద్రుని శరీరం రక్తసిక్త

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైంది. వెంటనే బలచంద్రుణ్ణి వలచిన రమాదేవి పితృభావం పాటించక బాకుతో హరిహరదేవుని కుడిప్రక్క మూడు పోట్లు పొడవగా అతడు మరణించాడు.

తర్వాత బలచంద్రుడు మహాదేవుణ్ణి సిర్జించి అతణ్ణి బాకుతో పొడవడానికి ఉద్యుక్తుడు కాగా రుద్రమ్మ వారిస్తుంది. పర్యవసానంగా మహాదేవుడు బంధీకృతుడవుతాడు. వెన్నులో దిగిన గాయంవల్ల బలచంద్రుడు అస్వస్థుడయినాడు. రమాదేవి, మల్లదేవరాజును తోడిచ్చి బలచంద్రుణ్ణి రాజధానికి చేర్చటం జరుగుతుంది. రమాదేవి బలచంద్రుణ్ణి ప్రేమించినట్లు ఈ సందర్భంలో రుద్రమ్మ గ్రహించింది.

మహాదేవుడు సంధికొప్పుకొని కోటి సువర్ణాలు చెల్లించుకొని దేవగిరి వెళ్ళాడు. శ్రీశైలం నుంచి విశ్వేశ్వరారాధ్యులవారు పంపిన ఇద్దరు చారులు రుద్రమ కొలువులో ప్రవేశించారు. వారు తెచ్చిన ఉత్తరం ద్వారా బలచంద్రుడే బలదేవకుమార మహారాజుగారని తెలుసుకొన్న రుద్రమ్మ ఆశ్చర్యచకితురాలవుతుంది. బలదేవకుమార మహారాజు నంది దుర్గాధిపతి విజయనాయక మహారాజు కుమారుడు. అద్దంకి సీమాధిపతి సింగళాదేవ మహారాజు విజయనాయక మహారాజును చంపి నందిదుర్గం ఆక్రమించాడు. బలదేవుడి తల్లి యుద్ధంలో గాయపడి వీరస్వర్గం అలంకరించింది. అప్పటికి బలచంద్రుడి వయస్సు ఐదారు సంవత్సరాలు. భవానీ అనే అంతఃపుర స్త్రీ ఈయనను కాపాడి విశ్వేశ్వరారాధ్యుల వారి దగ్గర విద్య నేర్పించింది. ఈ విషయం బలచంద్రుడిద్వారా విన్న చక్రవర్తిని ఆనందానికి అవధులులేవు. అద్దంకి సీమాధిపతి సారంగదేవ మహారాజు నంది దుర్గాన్ని ఇవ్వడానికి తనకు అభ్యంతరం లేదని కొలువులో స్పష్టీకరించాడు.

రమాదేవిని వధువుగా స్వీకరించమని నిండు పేకోలగంలో బలదేవుణ్ణి అర్థించింది రుద్రమ్మ. పద్మనాయక రాజైన బలదేవ కుమారునికి 'ప్రసాదాదిత్య విభులు' అనే బిరుదు నిచ్చింది చక్రవర్తిని. రేపటి రోజున జరిగే విజయోత్సవంలో ఈయనకు గండపెండేరం బహూకరించి అర్ధసింహాసనం ఇస్తానని కూడ వాగ్దానం చేసింది రుద్రమ్మ. అనంతరం రమాదేవి బలదేవునకు వైభవంగా వివాహం జరిగింది. కథ ఇంతటితో ముగుస్తుంది.

రుద్రమదేవి చరిత్రమీద వచ్చిన మొట్టమొదటి నవల ఇదే. శ్రీ భోగరాజు నారాయణమూర్తి కూడ 1918లో 'ఆంధ్రరాష్ట్రిము' అనే పేరుతో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుద్రమదేవి చరిత్రాన్ని వ్రాసినా వస్తు స్వీకరణలోగానీ, పాత్రచిత్రణలోగాని రెండింటికి సామ్యంలేదు. నారాయణమూర్తి కంటే నారాయణరావే ముందు వ్రాసినట్లు ఊహించడానికి ఆధారాలు లేకపోయినా కొన్ని నెలలైనా ఈ నవలే మొదటిదని చెప్పవచ్చు. ఇక ఈ నవలలో పాత్రచిత్రణ ఎలా జరిగిందో వివరిస్తాను.

బలచంద్రుడు

పద్మనాయక వెలమవీరుడు. 22-28 సంవత్సరాల ప్రాయం వాడు. రాజవంశీయుడు. స్వామిభక్తి పరాయణుడు. బహుశస్త్ర కోవిదుడు. సూక్ష్మగ్రాహి. రసహృదయుడు. పరేంగితజ్ఞాని. సహనశీలి. త్యాగనిరతుడు. వినయ విధేయతలకు మనికిపట్టు. అత్యంత శ్లాఘాపాత్రమైన సాహసం కలవాడు.

విశ్వేశ్వరారాధ్యులవారి పెంపకంలో ఈయన పుటంపెట్టిన బంగారంలా ఆత్మసౌందర్యంతో ప్రకాశించాడు. గురువులు చెప్పినట్లుగా శ్రీముఖం రుద్రమదేవికి ఇవ్వడంలో ఇతడు చూసిన శౌర్యసాహసాలు, కార్యదీక్ష అనితరసాధ్యం. శత్రువులతోనైనా వినయవిధేయతలు ఉట్టిపడుతూ మాట్లాడడం ఈయన ప్రత్యేక గుణం. హరిహరదేవ మహారాజు ఇతణ్ణి బంధించి బిరుదుకోటకు తీసుకువెళ్ళి శ్రీముఖం కైవసం చేసుకొన్నప్పుడు ఈయన ఆందోళన చెప్పనలవికాదు.

రుద్రేశ్వరం పళ్ళేదారిలో రుద్రమదేవిని ఎదుర్కొనడానికి హరిహరదేవుడు కుట్ర పన్నుతాడు. ఆ సమయంలో ముందుగా వెళ్ళి ఇతడు హరిహరదేవుడితో యుద్ధంచేసి ఓడించి రాజముద్రికను జ్ఞాపికగా గ్రహించాడు. మురారిదేవ సోమదేవులను వంచించి రుద్రమదేవి ప్రయాణం నిరాటంకంగా జరిగేట్టు చేసిన వైనం ఇతని సమయస్ఫూర్తితో కూడుకొన్న ప్రజ్ఞకు నిదర్శనం. అంగరక్షకుడిగా సింహం బారినుంచి రుద్రమ్మను ఓ సందర్భంలో కాపాడాడు. తాను ప్రేమించిన రమాదేవి బాధపడుతుందన్న అభిప్రాయంతోనే హరిహరదేవుని మనస్సు మార్చడానికి ప్రయత్నించాడు. యుద్ధంలో అదనుచూచి హరిహరదేవుడు వెన్నులో పొడిచినా కోపించక యుద్ధభూమిలో చొచ్చుకుపోతుంటే రమాదేవియే హరిహరదేవుని చంపింది. ప్రేమ త్యాగాన్ని కోరుతుంది. రమాదేవి కోసమే తన శత్రువును సైతం కవ్వించకుండా విడిచిపెట్టిన ప్రేమైకజీవి ఇతడు. మహారాణితో తలపడడానికి వచ్చిన యాదవరాజును సైతం నేలకూల్చి చంపబోయే క్షణంలో రమాదేవి కన్పించడంవల్ల ఆయనకు ప్రాణాలు దక్కాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చివరిగా ఇతడు బలదేవ కుమారుడని వెల్లడి అయినా కించిత్తు ఉద్విగ్నుడు కాలేదు. రుద్రమ ఈయనను ప్రసాదాదిత్య విభుడిగా 'గుర్తించి రాతాయపితామహాంక'మనే బిరుదు ప్రసాదించింది. ప్రసాదాదిత్యుడివల్ల కాకతీయ సామ్రాజ్యానికి 77గురు సామంతరాజులు రుద్రమకు పాదాక్రాంతులయినారు. అందరిచేత కప్పాలు కట్టించారు. రావువంశ ముక్తావళిలో ప్రసాదిత్య నాయకుడి ఘనత వర్ణితం.

ఈ నవలకు వాస్తవానికి బలచంద్రుడే కథానాయకుడు. సూత్రధారి, రుద్రమ పాత్రకు వన్నె. ఈ నవలకు 'బలచంద్ర విజయం' అని నామకరణం చేసినా సమంజసమే. కల్పిత పురుషుడే ఈ బలచంద్రుడు. ఇతనిని ప్రసాదాదిత్యునిగా చారిత్రకాంశంతో ముడిబెట్టారు శ్రీ వాత్సవగారు. శ్రీరామునికి ఆంజనేయుడు తోడ్పడ్డట్టు రుద్రమ్మకు బలచంద్రుడు సహాయకారి. దేశభక్తి, త్యాగనిరతి, సాహసౌదార్యాలు మూర్తీభవించినట్లు బలచంద్రుని నారాయణరావు చిత్రించడం కేవలం నిద్రాణమై నిస్తేజంగా పడి ఉన్న తెలుగుజాతిని, వారి పౌరుషాన్ని జాగృతం చేయడానికే. ఈ పాత్ర నారాయణరావు ఆత్మీయతకు నిదర్శనం.

శివదేవయ్య

బలచంద్రుడి అనంతరం ప్రముఖమైన పాత్ర. ఈయన రాజకీయ చతురతవల్లనే రుద్రమ్మ చక్రవర్తిని అయింది. చాగచక్షువు. గణపతి దేవుని సమకాలికుడు. గణపతిదేవుడు రాజ్యానికి వచ్చిన క్రొత్తలో ఈయన సేనా నాయకుడు ఈయన అన్న విశ్వేశ్వరారాధ్యులవారు అప్పట్లో ముఖ్యామాత్యులుగా ఉండేవారు. ఆరాధ్యులవారు శ్రీశైలం వెళ్ళాకే శివదేవయ్య ముఖ్యామాత్యులయినారు.

ముగ్గుబుట్టవంటి తల. మొక్కజొన్న పీచువంటి వ్రేలెడుజుట్టు. చొట్టలు పడిన కణతలు. గుంటలుపడిన కన్నులు. ముడికనిపించే కంఠము. వంగముల్లు వంటి శరీరం. అరవైకి మించిన వయస్సు. పచ్చని శరీరం. విశాలఫాలం. అధికారవంతమైన దృష్టి. జానువులు తాకే బాహువులు ఎటువంటి వారిచేతనైనా నమస్కారం చేయించుకొనే వర్చస్సు. పడుచుదనంలో అందగాడనీ, బలాఢ్యుడనీ భావించగలిగే లక్షణాలు ఆకారం చేత బ్రాహ్మణత్వం. వక్షంమీద లింగకాయ, మణికట్టులో సన్నని రుద్రాక్షమాలిక, తర్జనియందు నందిముద్రిక, చెవి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యందలి బిల్వదళం, కా-ధోవతిపల్లె వాటు వేసుకొన్న శాలువ - ఇదీ శివదేవయ్య మూర్తిమంతం.

ప్రతికక్షుల పోకడలు కనిపెట్టి ఎత్తుకు పైఎత్తువేసి చిత్తు చేయగల దిట్ట. రుద్రమ్మ ఈయనను 'కక్కగారు' అని ప్యాయంగా పిలుస్తుంది.

హరిహర, మురారి, సోమదేవుల పన్నాగాలు పసికట్టి బలచంద్రుని ద్వారా నిష్ఫలం గావించి రుద్రమదేవి గణపవరంనుంచి రుద్రేశ్వరం స్వేచ్ఛగా వెళ్ళేట్టు చేసినది శివదేవయ్య మంత్రాంగమే.

పట్టాభిషేక సమయంలో రుద్రమదేవి ధరించవలసిన కిరీటం స్వర్ణకారుని యింట్లో మాయమవుతుంది. ఆ కిరీటం మళ్ళీ దక్కించుకోవడంలో శివదేవయ్య చూపిన ప్రజ్ఞ అపారం.

మల్లదేవుణ్ణి హరించి ప్రతికక్షులు దేవగిరికి తీసుకొని వెళ్ళారు. అంచేత రుద్రమ్మ పట్టాభిషేకం జరిపించి, వివాహం ఆపు చేయించాడు శివదేవయ్య. అనంతరం అనుచరవర్గంతో ఈయన జైనగురువు వేషం ధరించి దేవగిరి వెళ్ళాడు. బంగారం తయారు చేస్తానని దేవగిరి యాదవరాజును ఆకర్షించి, కోటలో పాగా వేసి తన ప్రజ్ఞా పాటవాలతో మల్లదేవుని విడిపించుకు రాగలిగాడు ఈయన. ఈ సందర్భంలో శివదేవయ్య చూపిన ప్రతిభ 'ప్రతాపరుద్రీయం'లో యుగంధరుని ప్రతిభను తలపింపజేస్తుంది. బహుశా వేదం వేంకటరాయశాస్త్రిగారి యుగంధరుని పాత్ర ప్రేరణమే శివదేవయ్య పాత్ర అని భావించవచ్చు. రమాదేవి, బలచంద్రుల ప్రణయాన్ని మొదటగా పసికట్టిన మేధావి శివదేవయ్య. ఈ పాత్రను తీర్చిదిద్దడంలో నారాయణరావు ఎంతో మెళకువను చూపారు.

రుద్రమదేవి

పద్దెనిమిదేళ్ళ రాకుమార్తె. అపురూప సౌందర్యవతి. యుద్ధ విద్యా ప్రవీణురాలు. శృంగార వీర రసాధిదేవత. రుద్రవరం వెళ్ళే దారిలో ప్రతికక్షులు కుట్రపన్నుతున్నారని తెలుసుకొన్న ఈమెలో వీర రసావేశం కట్టలు తెంచుకొని ప్రవహించింది. అట్లాగే మల్లిదేవుణ్ణి చూసినప్పుడు ఈమె శృంగార దేవత.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పట్టాభిషేక సమయంలో అపార ధన రాసులను దానంచేసిన ఈమె శివదేవయ్యకు మాత్రం నమస్కారంతోనే సరిపెట్టింది. ఆయనపై ఈమెకున్న పితృభావానికి ఇది నిదర్శనం. ఉద్యానవన విహారంలో ఈమె ముగ్ధ, అబల, కొలువులో చక్రవర్తిని. ఈ రెండు విభిన్నమనస్తత్వాలు నారాయణరావు ఈమెలో సముచితంగా నెలకొల్పారు.

యుద్ధరంగానికి వెళ్ళేప్పుడు ఈమె చేసిన ప్రసంగం అమితోత్తేజకరం. యాదవరాజైన మహాదేవుడు హరిహరదేవుల విడిదిలో మంత్రాంగం చేస్తున్నట్లు తెలియగానే ఈమె వారిని నిలువరించాలని గుర్రాన్నెక్కి పరుగుతీస్తుంది. అప్పుడు ఈమె రుద్రకాళియే.

రమాదేవి బలచంద్రుల ప్రణయాన్ని పసికట్టి వారికి వివాహం జరిపించింది రుద్రమ్మ.

ఈ నవలలో రుద్రమపాత్ర బలచంద్రుని పాత్రకంటే తక్కువగా ఉన్నా నీటిలో తైలబిందువులా సర్వవ్యాపకమైంది. ఈ నవలకు రుద్రమపాత్ర కేంద్రం మొదటి భాగం ప్రతికక్షుల పన్నాగాలు వమ్ము చేయడం, రెండవ భాగం పట్టాభిషేకం, యుద్ధం. అన్ని పాత్రలు రుద్రమదేవి మీదనే ఆధారపడి పరిభ్రమిస్తుంటాయి. కనుకనే నారాయణరావు ఈ నవలకు 'ప్రతాప రుద్రమదేవి' అని నామకరణం చేశారు. ఇక తక్కిన పాత్రలు ఈ నవలలో సముచితంగానే తీర్చబడ్డాయి.

చారిత్రకాధారాలు

చారిత్రక నవల ఎప్పుడూ సంపూర్ణంగా చారిత్రకాధారాలతో కలసిమెలిసి ఉండలేదు. కేవలం చారిత్రకాంశాలను మాత్రమే నవలలో చిత్రిస్తే రమ్యత నశిస్తుంది. పాఠకుడికి ఉత్సాహం కలగడానికి కావ్యరసగ్రహణం చేయడానికి కొన్ని కల్పనలు అవసరం అంచేత చారిత్రక నవలలు వ్రాసేప్పుడు కొంత చారిత్రక సత్యాన్ని కల్పనతో మేళవించి పాఠకుడికి ఉత్కంఠ కలిగించే తీరులో రచన చేయవలసి ఉంది. నారాయణరావు అనుసరించిన పద్ధతి కూడా ఇదే. ఈ నవలలో కొన్ని చారిత్రకాంశాలు ఉన్నాయి. కొన్ని కల్పనలు ఉన్నాయి. కొన్ని సందర్భాలలో కవిచారిత్రకాంశాలు విస్మరించారంటే కథావస్తువుకి భంగం రాకుండా ఉకథాలనే తలంపేగాని మరొకటి కాదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ నవలలో ముఖ్యంగా నారాయణరావు చేసిన మార్పు రుద్రమ పాత్ర పోషణ. చరిత్ర ప్రకారం రుద్రమదేవికి గణపతిదేవుడు తాను జీవించి ఉండగానే చాళుక్య వీరభద్రునితో వివాహం చేశాడు. కానీ విధి వైపరీత్యంవల్ల ఆమె యవ్వనంలోనే వితంతువైంది. ఈ అంశాన్ని నారాయణరావు మార్పు చేశారు. గణపతి దేవుడు చనిపోయేనాటికి ఈమెకు 18 సంవత్సరాలు. ఈమెను వీరత్వం, ముగ్ధత్వం కలబోసిన సంస్కారవంతురాలిగా పాత్ర చిత్రణ చేశారు. అంచేత ఆమెలోని యౌవనానికి సంబంధించిన ప్రణయ కలాపాలు వివరించడానికి అవకాశం కలిగింది.

రుద్రమదేవి భర్త విషయంలో కూడ నారాయణరావు చారిత్రక సత్యాన్ని ఉల్లంఘించారు. చిలుకొండను పాలించే సామంతరాజైన పశుపతి మహారాజు కుమారుడు మల్లదేవుడు. ఇతనిని రుద్రమ వివాహం ఆడిందని కవి చెప్పారు. మల్లదేవుడు బాల్యంలో రుద్రమదేవితోపాటు విద్యాభ్యాసం సాగించాడనీ ఓ రోజు రుద్రమదేవి ఎక్కిన ఏనుగు మదించి భటులను చంపి అల్లకల్లోలం చేస్తుండగా మల్లదేవుడు దానిని చంపాడనీ, అప్పుడే ఆయనపట్ల రుద్రమ్మ ప్రేమను పెంచుకొన్నదనీ, భర్తగా ఎంచుకొన్నదనీ నారాయణరావు చెప్పారు. యౌవ్వన దశలోనే రుద్రమ తన జీవిత భాగస్వామిని చేరువలో ఉన్న మల్లదేవుని ఎన్నుకొన్నట్లు చెప్పాలనే తలంపుతోనే కవి చారిత్రక సత్యాన్ని విస్మరించి ఉంటారు.

వాస్తవానికి రుద్రమను పెండ్లాడినది నిడుదప్రోలు సామంతరాజు చాళుక్య వీరభద్రుడు. గణపతిదేవుడు రాజకీయ పరంగా చాళుక్యులను వశం చేసుకొని సుస్థిర, సువిశాల సామ్రాజ్య స్థాపనకే రుద్రమను చాళుక్య వీరభద్రునికిచ్చి స్వయంగా వివాహం జరిపించాడు. ఇది చరిత్ర చెప్పే సత్యం. గణపతిదేవ చక్రవర్తి మరణానంతరమే రుద్రమ వివాహం జరిగినట్లు చెప్పడానికే నారాయణరావు పై చారిత్రక సత్యాన్ని విస్మరించినట్లు భావించవచ్చు.

దేవగిరిరాజు మహాదేవుడు రుద్రమపైకి దండెత్తి వచ్చాడనేది చారిత్రక సత్యం. ఇదే విషయం కవి చెప్పాడు. అప్పటి రుద్రమదేవి వర్గంలోని వారైన త్రిపురాంతక దేవుడు, జన్నిగదేవుడు, అంబయదేవుడు, సారంగపాణి దేవుడు, ప్రసాదాదిత్య నాయకుడు శివదేవయ్య మొదలైన పాత్రలు నారాయణరావు పేర్కొన్నారు.

-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri
and with the Compliments
of the Department of Education
Govt. of India, New Delhi

ఈ నవలలో కవి కల్పించిన పాత్రలలో సదాశివుడి పాత్ర, వీరేశలింగం పాత్ర ఓ తరహాకు చెందినవి. బలచంద్రుడికి సదాశివుడనే యువవీరుడు రుద్రేశ్వరంలో పరిచయమై శిష్యుడై పోతాడు. బలచంద్రుడి సాహస కార్యాలలో పాలు పంచుకొంటాడు. బలచంద్రుడి దగ్గర ఇతడు అస్త్రవిద్యలు నేర్చుకొంటూ ఆయనకు కుడి భుజమై ఉంటాడు. బలచంద్రుని స్థానంలో రుద్రమదేవికి అంగరక్షకుడిగా సమయోచితంగా నియమించబడతాడు. ఈ పాత్ర కేవలం కవికల్పనే. నారాయణరావు రెండవ కుమారుడు సదాశివరావు. రుద్రమదేవి నవల వ్రాసే ముందు నారాయణరావు ఓరుగల్లులో ఉన్నారు. ఆ సమయంలో సదాశివరావు వీరి వెంట ఉన్నారు. ఆ స్ఫురణతోనే కవి బహుశః ఈ పాత్ర కల్పించి ఉంటారు.

రుద్రమదేవి వజ్ర కిరీటాన్ని తయారుచేసిన స్వర్ణకారుడు వీరేశలింగం. ఈ కిరీటం దొంగిలించబడింది. వీరేశలింగం శివదేవయ్యకు విషయం విన్నవించుకొంటాడు. శివదేవయ్య ప్రజ్ఞవల్ల మళ్ళ ఆ కిరీటం దొరుకుతుంది. వీరేశలింగం మీద అపవాదు లేకుండా పోయింది.

చరిత్రలో లేని రమాదేవి పాత్రను సృష్టించి కవి తన అపూర్వ శిల్ప నిర్మాణ ప్రతిభను వెల్లడించారు.

కథాకాలంనాటి సమకాలీన సంఘం

ఈ నవలలో నారాయణరావు ఆనాటి సమకాలీన సంఘాన్ని స్పష్టంగా చిత్రించారు. వ్యక్తుల అభిరుచులు, సంస్కృతులకు ఈ నవల అద్దంపట్టింది. ఆనాటి వేష భాషలు, అలవాట్లు సందర్భోచితంగా వెల్లడించి పాఠకుణ్ణి కొన్ని శతాబ్దాల వెనుకకు తీసుకొని వెళ్ళడమే చారిత్రక నవలా రచయితల ప్రథమ కర్తవ్యం. ఈ విషయంలో నారాయణరావు గొప్ప ప్రతిభను ప్రదర్శించారు.

బలచంద్రుడి వేషాన్ని కవి ఇట్లా చెప్పారు. "తొగరు చెక్కలేంత రంగు నేడు జీనంనల్లి కమ్మి ధోవతికుచ్చెళ్ళ వెనుకకు విరిచికట్టెను. తొడిగిన యంగి తెల్లనిదె.... ఎఱ్ఱగోరంచుల తెల్లయుత్తరీయము చొక్కామీంది నుండి నడుమునకుం జుట్టుకొనెను. తలమీంద మబ్బురంగు పాగాయును పాదము నరంటి పూరెమ్మ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వంటి పల్చని పాదరక్షలు నుండెను. "ఈ విధంగా బలచంద్రుణ్ణి ఆనాటి సామాన్య పౌరుడిలా కవి వర్ణించారు.

కాకతీయుల కాలంలో విస్తారంగా ధర్మసత్రాలుండేవి. నిరతాన్నదానం జరుగుతుండేది. కాకతీయుల సుభిక్ష పరిపాలనకు ఇది నిదర్శనం.

కాకతీయులు మొదట్లో జైనులు. తరువాత శైవులుగా మారారు. చక్రవర్తి అయ్యేవారికి శైవ పీఠంనుంచి శైవాచార్యుల అనుమతివస్తేనే పట్టాభిషేకానికి అర్హత లభించినట్లు. దీన్నిబట్టి కాకతీయుల కాలంలో సాంఘిక జీవనానికి మతం పెట్టనికోట వంటిదనీ, అప్పట్లో జైనమతం క్షీణిస్తూ ఉండగా శైవం అగ్రగామిగా ఉండేదని తెలుస్తుంది.

ఓ సందర్భంలో కవి ఆనాటి చిరుతిండ్లను గూర్చి ఇట్లా చెప్పారు:- "అటుకులు, నెలగపప్పు, బేడలు, బొరుగులు, బొద్దులు, చిమ్మిలి, మూగులు లాజలు, పేలపుబిండి, మండిగలు, కజ్జికాయలు, వెన్నమెఱుగులు" మొదలైనవి.

"తంబుర, గుమ్మెట, చిరుతాళం, భేరి, ఢక్కా, హుడుక్కా, పటహ, అవజి, నిస్సాణ, ఝల్లరీ, జర్ఘరి, తుత్తు-భికా, మురజి. ప్రాశ, క్రోశ, కాహళి, శృంగ, నాగస్వర, డోలు, రామడోలు, పీరణము. గౌరు, గుమ్కె, తమ్మెట, యురుమ, గిబిడి, తుడుము, చక్కె, చయ్యంకి, వీరకొమ్ము, సుతిబెంగు, సింగినాదము, పిల్లగ్రోవి" మొదలైనవి ఆనాటి వాద్య విశేషాలు.

"మణి, పారితథ్యము, లలాటికి, తాలపత్రములు, గ్రైవేయకము, లలంతిక, ప్రాలంబిక, శతయష్టిక, బాహుపురి, మేఖల, తులాకోటి" మొదలైనవి ఆనాటి ఆభరణ విశేషాలు.

రుద్రమదేవి పట్టాభిషేక మహోత్సవానికి 'కవిబ్రహ్మ' తిక్కన సోమయాజి వచ్చారని నారాయణరావు చెప్పారు. తిక్కన అంటే వీరికి ఎంతో అభిమానం. 'చింతామణి' నాటకంలో తిక్కన పద్యాలు సందర్భోచితంగా వీరు వాడుకొన్నారు. [illegible] తిక్కన [illegible] దేవునికి ఆత్మీయమైన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరిచయం ఉన్నదని తెలుస్తుంది. కనుకనే నారాయణరావు ఈ విధంగా వర్ణించారు.

7869

కాకతీయుల కాలంలో యుద్ధధర్మాలు చక్కగా పాటించేవారు. శరణార్థిని, మత్తుని, మూర్ఛితుని, చూడవచ్చిన వానిని చంపకూడదు. మహాభారతం నాటి వ్యూహాలను కాకతీయులు కూడా అనుసరించినట్లు నారాయణరావు ఉల్లేఖించారు. యుద్ధంలో చతురంగ బలాలుకాక అగ్నిబాణాలు, శతఘ్నులు కూడ వాడేవారు. ఓడినవారు విజేతలకు కప్పం చెల్లించేవారు. ఇలాంటి సమకాలీన చారిత్రకాంశాలను కవి ఈ నవలలో ప్రవేశపెట్టి పూర్తిగా పాఠకుల్ని అపూర్వభావనాలోకాలకు తీసుకొని వెళ్ళారు.

నవలలో నేటి సమకాలీన జీవనం

కథాకాలం 13వ శతాబ్దం అయినా కవి తాను నివసించే సమకాలీన సంఘం గురించి కూడా కథాభంగం కలగకుండా చిత్రించారు. తనకాలం నాటి సమకాలీన జీవనాన్ని ప్రతిఫలింపజేసి ప్రజల్లో దేశభక్తిని స్వాతంత్ర్యాభిలాషను నెలకొల్పాలనేది కవి ఉద్దేశ్యం అందేల అక్కడక్కడ సమకాలీన సమాజాన్ని కవి చిత్రించారు.

ఈ గ్రంథరచనా కాలం నాటికి దేశప్రజల్లో స్వాతంత్ర్యాభిలాష మోసులు వారుతున్నది. అప్పటికే తిలక్ మహాశయుని కీర్తికాంతులు దిగంతాలకు ప్రసరించాయి. నారాయణరావు 1911 వరకు బ్రిటిష్ పాలకుల్ని సమర్థిస్తున్నా 1918 నాటికి పూర్తి జాతీయవాదిగా పరివర్తన చెందారు. కనుకనే ఈ నవలలో ప్రాసంగికంగా దేశభక్తి, జాతీయోద్యమం, స్త్రీజనోద్ధరణ, విదేశవస్తు పరాఙ్ముఖత్వం మొదలైన అంశాలు వీరు ఉటంకించారు.

రుద్రమదేవి శత్రుసమూహంలోకి దూసుకుపోయే సందర్భాన్ని వర్ణిస్తూ కవి (146 పుట.) ఇలా అంటారు :- "తల్లీ ఆంధ్రమాతా! యిప్పుడు నీకడుపింత యిప్పుడల్లిపోయినదేమి? అంతటి శౌర్య ధైర్య సంపన్నులం గన్న కడుపుతో మావంటి పిటికిపందలం గన సంతటి దుర్దశ నీకెట్లు సంప్రాప్తమయినది అంతలేని సత్ఫలముల్లు గాంచిన నీకడుపున నిపుడిట్టి కుక్కమూతి పిందెలెట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పుట్టుచున్నవి" ఈ వాక్యాలు కవి తెలుగువారి పౌరుషాన్ని ప్రకోపింపజేయడానికే వ్రాశారని వేరుగా చెప్పనక్కర్లేదు.

రుద్రమదేవి రుద్రేశ్వరంలో విడిదిచేసిన ఆరవనాడు పౌరనారీ సమావేశం జరిగింది. ఆ సమయంలో రుద్రేశ్వరం పాలించే త్రిపురాంతక దేవుని భార్య త్రిపురసుందరీదేవి రుద్రమదేవికి హార్దిక స్వాగతం పలుకుతూ పౌరనారీజనుల మనస్సులో ఉన్న ఓ కోర్కెను చక్రవర్తినికి చెప్పింది. అదేమిటంటే- స్త్రీలు సాంగ్రామిక విద్యలు నేర్చుకోవాలనే తపన కలిగి ఉన్నారనీ, అందుకు అనుజ్ఞ కావాలనీ. రుద్రమ్మ సమ్మతించింది. నారాయణరావు చేసిన ఈ కల్పనలో పరమార్థం లేకపోలేదు. ఆనాటి సమకాలీన సమాజంలో స్త్రీలు చాలా వెనుకబడి ఉన్నారు. వాళ్ళకు చదువులేదు ఇల్లు వదలి బయటకు వచ్చే హక్కు కూడా లేదు. స్త్రీలు చైతన్యవంతులు కావాలని కవి పై సన్నివేశాన్ని చిత్రించారు. స్త్రీజనోద్ధరణ కోసమే ఈ నవలలో రుద్రమ్మను నాయికగా స్వీకరించి రచించారనేది నూటికినూరుపాళ్ళు సత్యం.

ఈ నవల రచనాకాలం నాటికి భారతదేశంలో విదేశవస్తు బహిష్కరణోద్యమం బాగా బలం పుంజుకొంటున్నది. నారాయణరావు విదేశవస్తు బహిష్కారాన్ని ఎలా సమర్థించారో చూడండి. ఓరుగల్లు నగరంలోని వృత్తుల్ని (269 పుటలో) గురించి చెప్పే సందర్భంలో సమకాలీన జీవన సరళిని సుతిమెత్తగా ఇలా విమర్శించారు. "మీ శరీరములు మాత్రము మీవి. కట్టిన పుట్టము తొడిగిన యంగీ, పయి యుత్తరీయము, తలమీది కుళాయి, కాలిముచ్చెలు, కనుల సులోచనములు, చేతిబెత్తము, జేబులోని గడియారము.... వండు పాత్రములు, పరుండు మంచములు, కూర్చుండు నాసనములు, చదువుపొత్తములు వ్రాయు కలము, వ్రాయబడు కాగితము, వెలుగు దీపము, వెలిగించు నిప్పు- సర్వము పరకృతములు."

కాకతీయుల కాలమునాటి నాగరికతను ఈనాటి నాగరికతను నారాయణరావు మాటల్లోనే చెప్తే బాగుంటుంది. "అప్పుడు స్వతంత్ర జీవనము. ఇప్పుడు పరతంత్ర జీవనము. అప్పుడన్నియు స్వదేశ వస్తువులు. ఇప్పుడన్నియు విదేశ వస్తువులు. అప్పుడు [illegible] ఇప్పుడు [illegible]

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విషము. అప్పుడు విద్యావినయములకు గౌరవము- ఇప్పుడు భాగ్యాధికారములకు గౌరవము అప్పుడు స్త్రీలుకూడ విద్వాంసురాండ్రు, ఇప్పుడు పురుషులు కూడ నిరక్షరకుక్షులు. అపుడెల్లవారును మానధనులు. ఇప్పుడెల్లవారను గుక్షింభరులు.... అప్పుడెల్లరును రణశూరులు- ఇప్పుడెల్లరున పిరికిపందలు."

పై వాక్యాల్లో కవి స్వాతంత్ర్యాభిలాష, దేశభక్తి, సంఘసంస్కరణాభిలాష, స్త్రీజనోద్ధరణపట్ల ఆసక్తి, వ్యక్తం కావడమేకాక ఇప్పటి దైన్యస్థితికి వారెంతో వ్యాకులపడుతున్నట్లు తెలుస్తుంది. ఈ విధంగా నారాయణరావు సమకాలీన సంఘంలో అవ్యవస్థల్ని తూర్పారబడుతూ, సమగ్ర జాతీయత, దేశభక్తి మొదలైనవి సముచితంగా ప్రకటించి పాఠకుల్ని ఉత్తేజితుల్ని చేశారు.

కవితాపై శిష్యం

వీరి నాటకాలు, ప్రహసనాలు ఎంత రసాత్మకాలో ఈ నవల కూడ అంతే. నవలను ప్రకరణాలుగా విభజించి ప్రారంభంలో ఏదో ఒక పద్యాన్నో, శ్లోకాన్నో ఉటంకించడం ఆనాటి సంప్రదాయం. వాటి తాత్పర్యం ఆ ప్రకరణంలోని కథను స్థాలీపులాకంగా (Gist) వివరించేదిగా ఉండాలి.

నారాయణరావు ఈ నవలను 60 ప్రకరణాలుగా విభజించి 41 గ్రంథాల నుంచి పద్యాలను లేదా అక్కడక్కడ కొన్ని పద్యపాదాలను ఉటంకించారు. ఇవి ప్రాచీన, అర్వాచీన గ్రంథాలలోవి. ఆయా పద్యాలలోని అర్థం జరగబోయే ప్రకరణంలోని కథా సూచకానికి తోడ్పడుతాయి. నారాయణరావు అంతటితో ఊరుకోలేదు. ప్రకరణాంతాలలో ప్రఖ్యాత ఆంగ్ల కవులైన షేక్స్పియర్, మిల్టన్, బైరన్ మొదలైనవారి గ్రంథాల్లో కొన్ని నీతివాక్యాలు కూడా చేర్చారు. అక్కడక్కడ సంస్కృత శ్లోకాలు, వాటికి తెలుగు సేత కూడ చేశారు.

ఈ నవలలో కవి నాటకంకంటే విభిన్నమైన సంపూర్ణ స్వతంత్రతను పాటించారు. పాఠకుడికి ఏదైనా హితబోధ చేయదలచుకొంటే కథను ప్రక్కకు నెట్టి రసభంగం కాకుండా కొంత ఉపదేశం ఇవ్వడం మొదలైన ప్రయోగాలు చేశారు నారాయణరావు. అవి అపార మేధాశాలి చెప్పే జీవిత సన్నసత్యాలుగా, సూక్తులుగా పాఠకుల హృదయాల్లో హత్తుకుంటాయి. మచ్చుకు కొన్ని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

1. ఇతరులయందు దానిని సహించువారు లేరు. తమయందిది లేనివారు లేరు. స్వార్థపరత్వమనగా నది.

2. శాంతము :- నాలుకకుఁగళ్ళెము. చేతికి సంకెల చాపల్యమునకు బంధము, మాత్సర్యమునకు బీగము, ఉద్రేకమునకు ముద్ర.

3. మానవ జీవితమునకు ఆత్రము విషమువంటిది.

విమర్శకుడికి ఉండవలసిన లక్షణాలు కవి ఇట్లా వివరించారు. "నిరంకుశ పాండిత్యము, నిరాఘాట కవితాధార, నిరుపమాన లోకజ్ఞానము. ఇవి కలిగి భారతీదేవికి యితోధిక భూషలను సమర్పించిన వాఁడవైయుండవలెను. ఆపైన వినయము, గాంభీర్యము, నిష్కాపట్యము, పరేంగిత సవరణము, సహనము, శాంతము, దృష్టి, యౌదార్యము, పరిశుద్ధాంతఃకరణము, ప్రమాణ బుద్ధి, గుణాభిరతి, యనుభవము - ఇవి నీయందు సమగ్రములుగా నుండవలెను. అప్పుడే నీవు విమర్శక పదవి కర్హుడవయి నీవు విమర్శకుఁడుగా నంగీకరింపఁబడుదువు. ఆ మీఁద నీవే గ్రంథమును స్పృశింతువో యా గ్రంథకర్తధన్యుడు". ఇవి ఆక్షర లక్షలు.

భాష

సరళగ్రాంథికమే. చక్కడి సామెతలు ప్రయోగించడం నారాయణరావు ప్రత్యేకత కదా! మచ్చుకు కొన్ని :-

1. కంత చూచి సంత మఱచెనన్నట్లు.

2 మాటకు మాట తెగులు, నీటికి నాచు తెగులు.

ప్రబంధ కవులనుండి నేటివరకు చంద్రుణ్ణి వర్ణించనివారు చాల తక్కువే. కానీ నారాయణరావు చంద్రుణ్ణి వర్ణించిన పద్ధతి విలక్షణం. "చందమామ గొల్లఁడు మిన్నుపొలము నడుమఁ గూర్చుండి, చిక్క గొఱ్ఱెలను మేపుచుండెను" చంద్రుణ్ణి ఈ విధంగా ఉపమించినవారు లేరు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రుద్రమదేవి యితివృత్తంతో వ్రాసిన ఇతర నవలలు - తులనాత్మక పరిశీలన

రుద్రమదేవి చరిత్ర ఆధారంగా నవలలు వ్రాసినవారు నారాయణరావే కాక ఇంకా చాలమంది వ్రాశారు. వారిలో ప్రసిద్ధులు :-

1. ఆంధ్ర రాష్ట్రము :- శ్రీ భోగరాజు నారాయణమూర్తి 1918.
2. గోన గన్నారెడ్డి :- శ్రీ అడవి బాపిరాజు 1946.
3. రుద్రమదేవి :- శ్రీ నోరి నరసింహశాస్త్రి 1951.
4. రుద్రమ్మ భుజశక్తి :- ఉల్లాదేవి 1980.

ఆంధ్ర రాష్ట్రము

ఈ నవలలో త్రిపురాంతకుడు గొప్ప సాహసిగా వర్ణించబడింది. రుద్రమ్మకు వివాహమైనట్లు, ఆమెకు ఉమ్మక్క, రుయ్యమ్మ అనే వాళ్ళు కుమార్తెలనీ, ప్రసాదాదిత్యనాయకుడు రుద్రమదేవి భృత్యవర్గంలోని వాడనీ ఈ నవలలో చెప్పబడింది. రుద్రమ్మ ప్రతిపక్షులలో పాండ్యరాజు జటావర్మ సుందర పాండ్యుడు ఒకడు. ఈ పాత్రను నారాయణమూర్తిగారు తప్ప మరెవ్వరు తమ నవలలో ప్రవేశపెట్టలేదు. దేవగిరి యాదవరాజు రుద్రమపైకి దండెత్తి రావడం పేర్కొన్నారు. ఇందులో జైనుల విధ్వంసక చర్యలు, కుట్రలు విస్తృతంగా వర్ణించబడ్డాయి. బంధుత్వాలు ఎలా వున్నా హరిహరదేవుడు, మురారి దేవుడు, ప్రతి కక్షియులే. ఈ నవల చక్కనైన రచనా సౌష్ఠవంతో రమ్యంగా సాగింది.

గోన గన్నారెడ్డి

ఇందులో గోనగన్నారెడ్డి నాయకుడైనా రుద్రమదేవి పాత్ర కూడ ప్రముఖమైనదే. హరిహర, మురారిదేవులు ప్రతిపక్షులు. నారాయణరావు బలచంద్రుడు ఎంతటి వీరుడో గన్నారెడ్డి కూడా అంతే. రుద్రమ్మ శత్రువులను ఛిన్నాభిన్నం చేసి గన్నారెడ్డి నిర్జిస్తాడు. ఇందులో ప్రసాదాదిత్య నాయకుడు ఓరుగల్లు పుర రక్షకుడు. చాళుక్య వీరభద్రుని రుద్రమ్మ వలచిందనీ, వారికి వివాహమైందనీ, వారి ప్రణయం కూడా బాపిరాజుగారు అభివర్ణించి చరిత్రను పాటించారు. జన్నిగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేవుడు, త్రిపురాంతకుడు, అంబయదేవుల పాత్రలు ఇతోధికంగా, పరిశోధకంగా ఉన్నాయి. రుద్రమదేవి పురుషవేషంతో జాయపనాయకుని కుమార్తె ముమ్మడమ్మను వివాహమాడింది. కానీ చివరలో ముమ్మడమ్మను చాళుక్య వీరభద్రుని తమ్ముడైన మహాదేవుని కిచ్చి పెళ్ళి చేసింది. రుద్రమ్మ పురుషవేషం, వివాహం మొదలైన ఘట్టాలు నారాయణరావు స్పృశించకుండా కథను మలచారు. కాపి రాజు గణపతిదేవుడు బ్రతికున్నట్టే చెప్పారు.

శివదేవయ్య పాత్ర బహుళంగానే ఉంది. దేవగిరిరాజు మహాదేవుడు యుద్ధంలో ఓడిపోయినట్లే చెప్పారు. ఆద్యంతం రమణీయంగా సాగిన నవల ఇది.

రుద్రమదేవి

శ్రీ నోరి నరసింహశాస్త్రిగారి నవలలో శివదేవయ్య పాత్ర అసలే లేక పోవడం అవిచారమూలకం. ప్రత్యామ్నాయంగా అన్న మంత్రి పాత్ర కల్పించారు. తిక్కన సోమయాజి పాత్ర విస్తృతం గావించారు. స్వయంవరంలో రుద్రమ్మ చాళుక్య వీరభద్రుణ్ణి వివాహమాడింది. కానీ రుద్రమదేవి చక్రవర్తిత్వాన్ని సహించలేని యితడు ప్రతికక్షులతో చేరి కుట్రపన్ని యుద్ధాలలో రుద్రమతో తలపడతాడు. రుద్రమ ఈయన చేతిని నరికివేసింది. ఈ కల్పన కొంత జుగుప్సావహం. రుద్రమ యవ్వనంలోనే భర్తను పోగొట్టుకోవడం చారిత్రక సత్యమైనా కారణం పైన పేర్కొన్నది కాదు.

ప్రతికక్షులలో హరిహర మురారి దేవులున్నారు. మహాదేవుని పాత్ర కూడ వుంది. ప్రసాదాదిత్య నాయకుడు ఉన్నతోద్యోగి మాత్రమే. జైన, శైవ వైషమ్యాలు విస్తృతంగా వర్ణించబడ్డాయి. కానీ నారాయణరావు మతవైషమ్యాల దుర్గమారణ్యంలో ప్రవేశించలేదు. ఈ నవలలో గోవిందశర్మ, మాచల్దేవి వంటి క్రీడాభిరామం పాత్రలు కూడ కన్పిస్తాయి. మొత్తంమీద ఈ నవల రసాత్మకమైనదే.

రుద్రమ్మ భుజశక్తి

ఇది లల్లాదేవి రచన. కొంత పేలవంగా సాగింది. ఉత్కంఠ తక్కువే. ఇందులో జైనుల తిరుగుబాట్లు, త్రిపురాంతకుడు వారిని అణచివేసిన విధానం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర్ణితం. హరిహర మురారిదేవులు ప్రతివీరులు. యాదవరాజును రుద్రమ్మ ఓడించి తన కళ్ళ ఎదుటనే ఉరి తీయించినట్లు పేర్కొనడం అసహజంగా ఉంది. ముమ్మడమ్మ చాళుక్య వీరభద్రుని వివాహమాడినట్లు చెప్పడం విశేషం.

ఈ నవలలో కథలో ఏకత్వం ఏమాత్ర చెప్పుకోతగ్గట్టులేదు. చరిత్రకు సంబంధించిన పాత్రలు గ్రహించి తమ యిష్టం వచ్చినట్లు మలచారు. ఎవరి ధోరణి వారిది.

కాకతీయ చరిత్రల్ని విభిన్న కోణాల్లో అభివర్ణించి పాఠకులకు చరిత్ర పట్ల పవిత్రభావాన్ని, పఠనాసక్తిని కలుగజేశారు ఈ నవలాకారులు.

గొప్ప నాటక రచయితగా ఈ శతాబ్దంలో పేరుప్రఖ్యాతులు పొందిన కాళ్ళకూరి వారిని ప్రతాప రుద్రమదేవి సుప్రసిద్ధ నవలా రచయితల శ్రేణిలో అగ్రేసరుణ్ణిగా నిలుపుతుంది. ఇతివృత్త విన్యాసంలోనైతేనేమి, పాత్రచిత్రణలో నైతేనేమి, శిల్పంలో అయితేనేమి, ఈ శతాబ్ది తెలుగు చారిత్రక నవలల్లో ప్రతాపరుద్రమదేవికి విశిష్టమైన స్థానం ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

5
కథాసాహితి

నారాయణరావు గొప్ప కథారచయిత కూడా. కాలానుగుణంగా అప్పట్లో మహాకవులు శ్రీ కందుకూరి, గురజాడ, చిలకమర్తి మొదలైనవారు కథలు సైతం వ్రాసి కథా సాహితికి చక్కని రాచబాట తీర్చిదిద్దారు. అదే వరవడిలో నారాయణరావు కూడ కొన్ని కథలు వ్రాశారు. మనోరంజనిలో అవి ప్రచురిత మైనాయి. చారిత్రక పాత్రల్ని ఆధారం చేసుకొని నీతి బోధకమైన కథలు నాలుగు వ్రాశారు. చిన్న కథావస్తువును స్వీకరించి నీతిబోధకంగా ఉండే చిన్న కథలు కూడ వీరు వ్రాశారు. ముందు పెద్దకథలు పరిశీలిద్దాం.

1. లక్కాకి - లిక్కా

కథ సాంఘికం 1912 మనోరంజని ఫిబ్రవరి సంచికలో ప్రచురితం. విశ్వకవి రవీంద్రనాథఠాగోరు వంగ భాషలో వ్రాసిన కథకు అనువాదితమని కవి స్వయంగా కథా ప్రారంభంలోనే తెలిపారు. ఎనిమిది అచ్చుపుటల కథ.

అది పున్నమిరాత్రి. రాధా కాశీపతులకు వివాహమైంది. ఇద్దరు పడక గది చేరుకొన్నారు. రాధ మనస్సులో చెప్పుకోలేని ఆవేదన, కాశీపతి మనస్సులో ఉత్కంఠ పెల్లుబుకుతున్నాయి. హఠాత్తుగా కాశీపతి తండ్రి పరబ్రహ్మశాస్త్రీ వచ్చి నీ భార్యను వెంటనే తరిమికొట్టు అని గద్దించాడు కొడుకుని ఇంకా ఏదో చెప్పి వెళ్ళాడు.

ఆవేశంతో కాశీపతి రాధమీద మండిపడతాడు. రాధకులభ్రష్ట అని తండ్రి చెప్పడమే కాశీపతి కోపానికి కారణం. రాధ నిజం చెబుతుంది.

ఇంతలోనే రాధ పెండ్లి జరిపించిన శంకరశాస్త్రీ కాశీపతి ఇంటికి వస్తాడు విషయం తెలుసుకొన్న శంకరశాస్త్రి రాధ విషయం వివరంగా చెబుతాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శంకరశాస్త్రికి ఓ కూతురు. ఓమారు శంకరశాస్త్రి అల్లుడు భార్యమెడలో నగలు దొంగలించి సీమకు పారిపోయి బారిష్టరు చదివి వస్తాడు. పరబ్రహ్మశాస్త్రి ఆ వూరికి సభాపతి. కుమార్తెను అల్లుని దగ్గరకు పంపవద్దనీ, పంపిన పక్షంలో మళ్ళీ ఆమెను యింట్లోకి రానివ్వకూడదనీ, శాసిస్తాడు. ఆ రోజుల్లో సీమకు వెళ్ళినవారిని పంక్తిబాహ్యులుగా పరిగణించేవారు. శంకరశాస్త్రి దీనంగా పరబ్రహ్మశాస్త్రి కాళ్ళావేళ్ళాపడి బ్రతిమిలాడుతాడు. ప్రయోజనం లేకపోయింది. అలుడికి ప్రాయశ్చిత్తం చేయిస్తానన్నా పరబ్రహ్మశాస్త్రి వినలేదు. బంధనాలు త్రెంచుకోలేక కుమార్తెపట్ల మమకారం కొద్దీ శంకరశాస్త్రి అల్లుడితోసహా చెన్నపట్నం చేరాడు. అక్కడ శంకరశాస్త్రి తమ్ముడి కుమారుడికి వివాహ ప్రయత్నం చేస్తుంటే తెలుసుకొన్న పరబ్రహ్మశాస్త్రి పెండ్లికుమార్తె పక్షం వారికి ఉత్తరాలు వ్రాసి సంబంధం చెడగొడతాడు. ఆ చేత లక్కికిలిక్కి తీర్చుకోవాలని శంకరశాస్త్రి పరబ్రహ్మశాస్త్రీ మీద పంతం పడతాడు.

అప్పట్లో కాశీపతి చెన్నపట్టణంలో చదువుతుంటాడు. కాశీపతికి తిరువణిక్కేణిలో ఓ మేడమీద నివాసం. పక్క మేడలో వెంకటేశ్వరరావు అనే గృహస్థు ఉంటాడు. వీరి ఇంట్లో ఓ అనాథ మధ్వబాల వితంతువు ఉండేది. వయస్సు పన్నెండేండ్లు. కాశీపతికి ఆమెకు చూపులు కలిశాయి. ఈ విషయం వెంకటేశ్వరరావుకి తెలిసింది. మిత్రుడైన శంకరశాస్త్రికి చెబుతాడు. శంకరశాస్త్రి వేంకటేశ్వరరావును కాశీకి పంపించి రాధను మిత్రుడైన విశ్వపతిశాస్త్రిగారి ఇంటికి పంపుతాడు. అయినా కాశీపతి విశ్వపతిశాస్త్రిగారి యిల్లు కనుక్కొని రాధను చూస్తుంటాడు. ఓరోజు శంకరశాస్త్రి రాధను అడుగుతాడు. కాశీపతితో వివాహం కుదురుస్తానని వాగ్దానం చేస్తాడు. స్వతహాగా రాధ సుగుణవంతురాలు. రాధ వద్దన్నా శంకరశాస్త్రి అతి బలవంతంమీద ఆమెను ఒప్పిస్తాడు. కాశీపతి అంగీకరించినందువల్లనే రాధ పెళ్ళికి ఒప్పుకుంది. వివాహం జరిగింది.

రోజులు గడిచాయి. కాశీపతి చెల్లెలు వివాహం నిశ్చయమైంది. అసలే పరబ్రహ్మశాస్త్రి కులం చేతులార శంకరశాస్త్రి చెడగొట్టాడు. ఇప్పుడు మళ్ళీ ఇంకో కుటుంబం చెడగొట్టడం ఎందుకని శంకరశాస్త్రి పెళ్ళికుమారుడి తండ్రికి ఉత్తరం వ్రాశాడు. అంచేత పెళ్ళి ఆగిపోయింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పరబ్రహ్మశాస్త్రి రాధను వెళ్ళిపొమ్మంటాడు. రాధ కాశీపతి పాదాలు పట్టుకొని నమస్కరించి విడువలేక విడువలేక వెళ్ళడానికి నిశ్చయించుకొంటుంది. రాధ దైన్యాన్ని ఆరాధనాభావాన్ని అపార ప్రేమను గుర్తించిన కాశీపతి తండ్రిని ధిక్కరించి ఆమెను స్వీకరిస్తానంటాడు. తండ్రి యింటనుంచి వెళ్ళిపొమ్మంటాడు. కాశీపతి సంసిద్ధుడవుతాడు. ఏకైక పుత్రుణ్ణి విడిచిపెట్టలేక రాజీకొస్తాడు పరబ్రహ్మశాస్త్రి. ఈ విధంగా శంకరశాస్త్రి ఎవరైతే తనను కులబహిష్కారం చేశారో ఆ పరబ్రహ్మశాస్త్రి కులాన్ని కూడా కళంకం చేసి లక్కికిలిక్కిగా తన ప్రతిన నెరవేర్చుకొన్నాడు.

ఇది అనువాద కథ అయినా పాత్రలు సన్నివేశాలు దేశీయంగా కవి తీర్చిదిద్దారు. నారాయణరావు స్వేచ్ఛానువాదం ఇది. ఆనాటి సభాపతుల అభిజాత్యగర్వాలు చిత్రించబడ్డాయి. విధవా వివాహాలు అభిలషణీయమే అని చెప్పారు. సంఘ సంస్కరణవాదం ఇందులో మిక్కుటం. కులాలు ఆచారాలు తాత్కాలికమైనవేకాని శాశ్వతాలు కావని ఈ కథలోని ధర్మధ్వని.

2. పెద్దలనాటి ముద్దు కథలు

నారాయణరావు తెలుగునాట ఇంటింట చెప్పుకొనే జానపద కథాసరళిలో కూడ కథలు వ్రాశారు. వాటికే 'పెద్దలనాటి ముద్దు కథలు' అని నామకరణం చేశారు. అవి మనోరంజనిలో ప్రకటితమైనాయి. సమకాలీన సంఘాన్ని ప్రతిబింబిస్తూ, అద్భుతరసాన్ని పోషిస్తూ లోకోత్తర నీతిని హృద్యంగా చెప్తూ పాఠకులకు ఉత్కంఠతను కలిగించే విధంగా పై శీర్షిక క్రింద నాలుగు కథలు వ్రాశారు. ఈ నాలుగూ ఉత్తమ కథారచయితగా నారాయణరావు కీర్తిసౌధానికి నాలుగు స్తంభాలుగా భాసిల్లాయి. అవేమిటో చూడండి.

ఓరుపు

ఈ కథ 1912 మార్చి మనోరంజని సంచికలో ప్రారంభమై మే నెల సంచికతో పరిసమాప్తమయింది.

క్రీ. శ. 8వ శతాబ్దంలో ఆంధ్రదేశాన్ని జయవర్మ అనే రాజు పాలించాడు. ఇతడు స్త్రీలను నమ్మరాదనే మనస్తత్త్వం కలవాడు. అంచేత ఈయన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చాలా కాలం వివాహం చేసుకోలేదు. కీర్తిమంతుడైన జయవర్మ బ్రహ్మచర్యం కొలువులోని వారికి సంతాపకారణమైంది. ఓ రోజు వీరంతా రాజును వివాహం మాడమని అర్థించారు. రాజు ఓ షరతు విధించాడు. తనకు నచ్చిన స్త్రీని అందరూ రాణిగా గౌరవించాలి. ఈ ఒప్పందాన్ని అందరూ సమ్మతించారు.

ముహూర్తం సమీపించి పెండ్లికుమార్తె ఎవరనేది అందరికీ సందిగ్ధమే. అడిగే ధైర్యంలేదు. రాజు చెప్పనూలేదు. ముహూర్త సమయానికి రాజు గుర్రాన్ని ఎక్కి ఓ బాటవెంట ప్రయాణం సాగించారు. రాజును పరివారం వెంబడించింది. ఓ పల్లెలో పేదరాలి యింటికి వెళ్ళాడు రాజు. రాజునుచూచి ఆ పేదరాలు భయపడింది. ఆమె పేరు కోకిల. ఆమెను వివాహమాడబోతున్నట్లు ఆమెతండ్రికి చెప్పాడు రాజు. వృద్ధుడైన ఆమె తండ్రి ఒప్పుకొన్నాడు. కానీ జయవర్మ ఓ నిబంధన పెట్టాడు. ఎన్నడు ఏస్థితిలోను ఆమె తన మాటకు ఎదురు చెప్పరాదు. ఆమె ఒప్పుకుంది. కోకిల గొల్లభామ. వివేకి. ప్రతిరోజు ఉదయం స్వారి నిమిత్తం ఆ పల్లెవైపుకు రాజు వస్తుండేవాడు. అదే సమయంలో కోకిల ప్రతిరోజు పశువుల్ని తోలుకొని వస్తుండేది. రాజు ఆమెను సునిశితంగా పరిశీలించడం వల్లనే ఆమెతో వివాహానికి ఒప్పుకొన్నాడు.

వివాహానంతరం రాజు ఆమెను పరీక్షిస్తూనే ఉన్నాడు. ఓ సంవత్సరం తరువాత ఆమెకు కుమార్తె జన్మించింది. ఒకరోజు కోకిల బిడ్డను ఒడిలో కూర్చుండబెట్టుకొని ముద్దాడుతున్నప్పుడు రాజు కోపంగా వచ్చి వివాహానికి ముందు తాను విధించినషరతు గుర్తుచేసి వెళతాడు. తరవాత ఓవ్యక్తి వచ్చి బిడ్డను బలి ఇవ్వడానికి రాజు తీసుకురమ్మన్నారని కోకిలకు నివేదిస్తాడు. హృదయం చిక్కబట్టుకొని చంకలో బిడ్డను ఆవ్యక్తికి ఇస్తుంది కోకిల.

కొంతకాలం తరువాత కోకిలకు కుమారుడు పుడతాడు. బాలుడు రెండేళ్ళ వయస్కుడయినాడు. ఓరోజు జయవర్మ స్వయంగా వచ్చి దేవికి బలి ఇవ్వడానికి బాలుని ఇమ్మంటాడు కోకిలతో. తమాయించుకొని కోకిల బాలునికూడ ఇస్తుంది.

మరో రోజు జయవర్మ తాను రెండో వివాహం చేసుకోబోతున్నట్లు కోకిలకు చెప్తాడు. ఆమె అంగీకరించింది. కోకిల రాచరికపు ఉడుపులు, ఆభరణాలు తీసివేసి పూర్వపు చింకిబట్టలే ధరించి తండ్రి దగ్గరకు వెళ్ళాలని నిశ్చయించు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుంటుంది. తన దగ్గర ఎలా ప్రవర్తించాలో రెండవ భార్యకు కూడా చెప్పి వెళ్ళమని రాజు కోరగా ఆమె అంగీకరిస్తుంది.

పెండ్లి సన్నాహం అమోఘంగా జరుగుతుంది. పెండ్లికుమార్తె వచ్చింది. రాజు పెండ్లికుమార్తె నచ్చిందా? అని ప్రశ్నించాడు. అందుకు కోకిల వధువు నచ్చిందనీ, తాను గర్భదరిద్రురాలు కావడంమూలాన తనను చూచినట్లు ఈమెను చూస్తే భరింపజాలదనీ, దయామయులై ప్రవర్తించమనీ సలహా యిస్తుంది. ఈ మాటలు రాజు హృదయాన్ని భేదించాయి. కోకిలను మెచ్చుకొన్నాడు. తాను పెట్టిన పరీక్షలో కోకిల నెగ్గిందని ఉన్నవిషయం ఆమెకు చెప్తాడు. ఆమె పెండ్లి కూతురు కాదు. కోకిల ప్రథమసంతానం. ఆమెకు ప్రక్కగా ఉన్నవాడు కుమారుడు. జయవర్మ తన సంతానాన్ని బలిఇవ్వలేదు. కోకిలకు అది ఓ పరీక్ష మాత్రమే. కోకిల ఎంతో ఓరుపు చూపింది. అంచేత జయవర్మ ఆమెకు 'శాంత' అనే పేరు పెట్టాడు.

పెండ్లి సన్నాహాలు వ్యర్థంకాలేదు. రాజు తన సంతానాన్ని రహస్యంగా తన తోబుట్టువుదగ్గర పెంచాడు. తన కుమార్తెను తోబుట్టువు కుమారుడికిచ్చి పెండ్లి చేశాడు. ఇదీ కథ

ఈ కథ ఈనాటి 'చందమామ' కథలా ఉంటుంది. కథానాయకుడు జయవర్మ పాత్ర అభూత కల్పన. అయినా పాఠకుడు ఈ విషయం మరచిపోయి ఉత్కంఠతో కథను చదవగలడు. ఇది కవి ప్రతిభ. జయవర్మ మనస్తత్వం కవి విలక్షణంగా చెప్పాడు. అతడు స్త్రీ విముఖుడు. గంభీర స్వభావుడు. హృదయంలో దయా రసం నింపుకొన్నవాడే. కానీ కనపించడు. ఇటువంటి పాత్రచిత్రణ కవి ప్రతిభకు తార్కాణం.

కవి కథనడిపిస్తూనే అర్థాంతరంగా కథ ఆపేసి స్వయంగా పాఠకుణ్ణి సంబోధిస్తూ కొన్ని విషయాలు చెప్తారు. ఇది ఓ విలక్షణ కథనా విధానం. ఈ కథలో సామాజిక స్పృహకూడ లేకపోలేదు. కోకిలను రాజుకిచ్చి పెండ్లి చేయడానికి వృద్ధుడు అంగీకరిస్తాడు. ఈ సందర్భంలో కవి వృద్ధుని ఇలా ప్రశంసిస్తాడు. "సెబాసు! వృద్ధుడా! సెబాసు. ఎంతధైర్యశాలివి, ఎంతటి ఆత్మగౌరవసంపన్నుడవు ముక్కుపచ్చలారని ముద్దు బాలలను గాటికిఁ గాళ్ళ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దాచుకొన్న మూఁడు కాళ్ళ ముదుసళ్ళకుఁ దెగనమ్ముటకై యెక్కడలేని స్వాతంత్ర్యమును గైకొనునిప్పటి తండ్రులకును నీకును జాలదూరముకదా!" కన్యాశుల్కాన్ని, కవి ఇక్కడ నిరసించడం గమనార్హం.

కోకిల విద్యావంతురాలట. ఈనాటి స్త్రీ విద్యావిహీనురాలే కాని మూడవ శతాబ్దంనాటి స్త్రీలు అందరూ విద్యాధికులేనట. ఇక్కడ కవిగారికి స్త్రీవిద్యపట్లగల అభిమానం ద్యోతక మవుతుంది. కోకిల అంత ఓర్పు వహించడానికి కారణం ఆమె విద్యావంతురాలు కావడమే నట. ఇలా కథను ఆద్యంతం కవి మనోజ్ఞంగా చిత్రించారు.

శీలము

ఈ కథ 1912 మే నెల మనోరంజనిలో ప్రారంభమై అక్టోబరు నాటికి పూర్తయింది. పాపాచరణాసక్తుడైన దుష్టుడికి లొంగక తన శీలాన్ని కాపాడుకొన్న ఓ ఉత్తమ ఇల్లాలి కథ ఇది.

కుంతల దేశాన్ని చాళుక్యరాజు జయసింహుడు పాలిస్తున్నాడు. అతడు విక్రమోపేతుడు. గౌరీదేవి దయకు పాత్రుడై ఖడ్గాన్ని పొంది అనేకమంది రాజులను నిర్జించి కీర్తి ప్రతిష్ఠలు గడించాడు. కాంచీపురం పాలించే నారసింహేంద్రుని కుమార్తె సుశీల; సౌందర్యరాశి ఈయన భార్య. అతిలోక రూపసి. సుశీలను భార్యగా పొందలేని కర్ణాటకరాజు ఇంద్రుడు నారసింహునిమీద దండు వెడలాడు. భార్య కొత్తగా కాపురానికి వచ్చింది కావడం మూలాన ఆమె రక్షణకోసం తనకు అత్యంత సన్నిహితుడైన సాగరుడనే వ్యక్తిని నియోగించాడు. సాగరుడు సుశీలకు పొద్దుపోవడానికి తన చెల్లెలు ఇందిరను నియోగించాడు.

జయసింహుడు తన సైన్యాన్ని రెండుగా చీల్చి సగము ఇంద్రుడి కోట ముట్టడించడానికి కర్ణాటకకు పంపాడు, సగం తన వెంట తీసుకొని కాంచీపురం వెళ్ళాడు.

జయసింహుడు వీరోచితంగా పోరాడుతున్నాడు. ఇంద్రుని మిత్రుడైన విక్రమసింహుడు కూడ అతడికి సహాయం వచ్చాడు. విక్రమసింహుడి సేనల చేతిలోపడి హర్తాహరుడు జయసింహుణ్ణి చేరలేక వెనుకకు మళ్ళిపోయి సాగరున్ని కి విషయం చెప్పాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భర్త క్షేమ సమాచారాలు తెలుసుకోవాలన్న ఉద్దేశ్యంతో సుశీల సాగరుని రమ్మని కబురుపెట్టింది. సాగరుడు సుశీలను సందర్శించి ఆమె సౌందర్యానికి ముగ్ధుడవుతాడు. విక్రమసింహుడు రాజును చుట్టుముట్టాడని సాగరుడు చెప్పగానే వెంటనే కర్ణాటకకు పంపిన సైన్యాన్ని జయసింహునికి తోడుపడేట్టు మహారాణిగా సుశీల ఆజ్ఞాపించింది. కానీ ఈ వర్తమానాన్ని సాగరుడు పంపలేదు.

సాగరుడు సుశీలను చూచినప్పటినుంచి మదన పరవశుడయినాడు. ఓ రోజు ఇతడు వీలు చూసుకొని సుశీలను ఏకాంతంగా కలుసుకొని తన కోర్కెను తీర్చమని అడిగాడు. సుశీల తోకత్రొక్కిన త్రాచులా మండిపడింది. రాజువస్తే తల ప్రాణాలు పోతాయని భావించిన సాగరుడు సుశీలను క్షమాభిక్ష వేడాడు. ఆమె క్షమించింది. అయినా సాగరుని భయం తగ్గలేదు. ఆత్మ రక్షణకోసం సుశీలను నాశనం చేయడానికి మొదటిమెట్టుగా అంతఃపుర పరివారాన్ని లొంగదీసుకొంటాడు. రాణిగారి ప్రవర్తన దోషభూయిష్టమని, ఆమెకు ఓ పరపురుషుడితో సంబంధం ఉందని, రాజును రాజధానికి రాకుండ ఆమె కుతంత్రాలు పన్నుతున్నదనీ ఓ ప్రవాదు కల్పించాడు సాగరుడు. వార్త పట్టణమంతా వ్యాపించింది. రాణిగారి రహస్యపురుషునిగా అంతఃపురంలో ఓ యువకునిపై ఆరోపించి, వానిని చంపించి, ఆమెను చెఱసాలలో బంధించాడు. సాగరుడు అంతటితో ఊరుకోక ప్రతిరోజు సుశీల దగ్గరకు వచ్చి తన కోర్కె తీర్చమని అడిగేవాడు. కానీ ఆమె చావనైనా చస్తాను కాని మానాన్ని కోల్పోనని ఖండితంగా చెప్పింది.

జయసింహుడు యుద్ధానికి వెళ్ళిననాటికే సుశీల గర్భవతి. చెఱసాలలోనే ఆమె మగబిడ్డను ప్రసవించింది. విక్రమసింహునిపై దాడి వెడలడానికి జయసింహుడు 'గంగవాడి'కి వెళుతూ సాగరునికి వర్తమానం పంపాడు. సాగరుడు అప్రతిభుడయ్యాడు. రాణి పతిత అనీ, మాధవుడనే పురుషునితో ఆమెకు సంబంధం ఉన్నదనీ అంచేత ఆమెను చెరసాలలో బంధించాననీ, వానిని చంపాననీ, రాణి మగపిల్లవాణ్ణి ప్రసవించిందనీ, వానికి మాధవుని పోలికలే ఉన్నాయని సాగరుడు రాజుకు ఉత్తరం పంపాడు. పర్యవసానంగా రాజు సుశీలను అపార్థం చేసుకొన్నాడు. రాజు వస్తున్నట్లు వర్తమానం అందుకొన్న సాగరుడు రాజధానిలో ప్రవేశించేముందు కలవాలనే ఉద్దేశ్యంతో కుముదపురం వరకు వెళ్ళాడు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కుముదపురంలో మాంత్రికురాలున్నదనీ, ఆమె భూత భవిష్యద్వర్త మానాలు చెప్పగలదనీ, అంజనంవేసి సంఘటనలు దృశ్యమానం చేయగలదనీ రాజుకి ప్రబోధించాడు సాగరుడు. రాజుకు సాగరుడు ఏమి చెప్పాడో మాంత్రికురాలు అదే చెప్పగా రాజు నమ్మాడు. మాంత్రికురాలు సాగరుని చేతిలో కీలుబొమ్మ అని రాజుకు తెలియదు. విచక్షణారహితుడైన జయసింహుడు రాణిని అడవికి తీసుకొని వెళ్ళి చంపమని ఆజ్ఞాపిస్తాడు.

వియోగంతో జయసింహుడు కొన్ని సంవత్సరాలు గడిపాడు. ఓ రోజు ఈయనకు ఒక ఉత్తరం కనిపించింది. అది సుశీల వ్రాసింది. అందులో తన నిర్దోషిత్వం, సాగరుని దౌష్ట్యం వివరంగా ఉంది. రాజు పశ్చాత్తప్తుడైనాడు. ఈ విషయం గ్రహించి సాగరుడు ఏదో మిషమీద గ్రామాంతరం వెళ్ళాడు. మాంత్రికురాలి గుట్టురట్టు చేయించాడు. దుఃఖోపశమనం నిమిత్తం రాజు అరణ్యానికి వెళ్ళాడు. ఓ అందమైన జింకను వెంబడించాడు. అది పరిగెత్తుకుంటూ ఓ కుటీరం దగ్గర ఆగింది. ఆ కుటీరంలో సుశీల ఉంది. ఆ జింకను పెంచినవాడు సుశీల కుమారుడు. ఆ గుహదగ్గర సుశీల శల్యావశిష్టమై ద్వారం దగ్గర నిల్చొని ఉంది. ఆమె రాజును గుర్తుపట్టింది. ఇద్దరు అద్భుతరసం నుంచి తేరుకున్న తరువాత జయసింహుడు తన తప్పిదాన్ని క్షమించమని అడుగుతాడు. అంతలోనే కుమారుడు, అతనితోపాటు జింక వచ్చింది.

జయసింహుడు పత్నీసుత సమేతంగా కొలువు తీరి ఉండగా రాజభటులు సాగరుని బంధించి తెచ్చారు. సుశీల సాగరుని క్షమించమని రాజును అడుగుతుంది కానీ రాజు వానికి మరణశిక్ష విధించాడు. కుమారుడికి విజయాదిత్యుడు (రణరాగుడు) అని నామకరణం చేసి విద్యాభ్యాస నిమిత్తం ఆచార్యులను నియోగించాడు.

వనవాసాయాసం వల్ల సుశీల ఆరోగ్యం చెడి మృత్యువాత పడుతుంది. జయసింహుడామెను అరణ్యంలోని గుహదగ్గిర దహనం చేయించి ఆమె జ్ఞాపకార్థం చలువరాళ్ళచేత తులసికోట కట్టించాడు. జింక మాత్రం అక్కడే ఉంది. రాజు నగరానికి వచ్చి కుమారుడికి పట్టాభిషేకం జరిపించి సుశీల సమాధి చెంతకు వెళ్ళాడు. అక్కడ జింక కంఠగతప్రాణిగా మృత్యువుతో పోరాడుతున్నది. జయ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సింహుడు దానికి గడ్డిపోచ అందించగా ఆయనను చూచి జింక ఒక్కమారు కన్నులలో నీరు నింపుకొని ప్రాణాలు విడిచింది. దానికక్కడా రాజు సమాధి కట్టించి; శేషజీవితాన్ని అక్కడే ముగించాడు.

ఈ కథ విషాదభరితం. ఆద్యంతం పాఠకుని హృదయం బరువెక్కించేది. ఇందులో అద్భుతరసం కూడ కవి మిళితం చేశారు. గౌరీ కటాక్షంవల్ల జయసింహుడు ఖడ్గం పొందడం హేతువాదానికి నిలవకపోయినా జయసింహుడు గొప్ప వీరుడని చెప్పడమే నారాయణరావు ఉద్దేశ్యం. సుశీల సాగరుని మందలించిన సందర్భంలో కవి స్వయంగా స్త్రీలను సంబోధిస్తూ మరెవ్వరు సాగరుని వంటి పురుషులకు లొంగవద్దనీ, చిత్తస్థైర్యం కలిగి ఉండమనీ ప్రబోధిస్తారు. ఇది ఆయన ఆత్మీయతకు నిదర్శనం.

సమకాలీన సమాజంలో మాంత్రికుల ఆగడాలు, ద్రోహబుద్ధుల్ని కవి ఈ కథలో నిశితంగా విమర్శించారు. వృద్ధ వివాహాలు ఖండించారు. కుమారుడికి పట్టాభిషేకం చేసి జయసింహుడు వానప్రస్థుడయినాడని కవి చెప్తూ ఈ సందర్భంలో భార్య చితిమీద కాలుతుండగానే విధురునికి రెండో వివాహ ప్రస్తావన అక్కడే బంధువులు తీసుకొనిరావడం లోపల యిష్టమున్నా అప్పటికి మాత్రం విముఖుడైనట్లు నటించడం, నెల తిరక్కముందే రెండో వివాహం చేసుకోవడం మొదలైన వికృతాలను ఖండించారు. ఈ విధంగా కరుణరస ప్రపూర్ణమైన ఈ కథను నారాయణరావు అప్రతిమానంగా చిత్రించారు.

గర్వభంగము

ఈ కథ 1913 మే, జూన్ సంచికలలో మనోరంజని ప్రచురించింది. 'పెద్దలనాటి ముద్దుకథలు' అనే శీర్షికలో వెలువడిన వాటిలో ఈ కథ చివరిది. 12 పేజీల అచ్చుకథ. గర్వానికి అర్థం కవి మాటల్లో చెప్పాలంటే ఆసన్నమైన దురవస్థ. చక్కెరపూత విషం. పొంచి ఉన్న మహామారి. గర్వంతో విర్రవీగే ఒక రాజు కథ ఇది.

క్రీ. శ. 615-633 వరకు పిష్ఠపురాన్ని (పిఠాపురము) రాజధానిగా జేసుకొని వేంగి, కళింగదేశాల్ని పాలించినవాడు కుబ్జవిష్ణువర్ధనుడు. ఇతని అన్న వాతాపినగరాధీశ్వరుడు సత్యాశ్రయ మహారాజు. గొప్ప విజేత. రాష్ట్రకూటుల్ని,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కదంబుల్ని, గాంగుల్ని, మౌర్యుల్ని జయించిన వీరుడు. కళింగ, వేంగిదేశాల్ని జయించి వాటికి ప్రతినిధిగా తమ్ముడు కుబ్జవిష్ణువర్ధనుణ్ణి నియోగించాడు.

కుబ్జవిష్ణువర్ధనుడు మహాగర్విష్ఠి. ఓరోజు వాహ్యాళికి వెళ్ళి మార్గమధ్యంలో ఓ ఆలయానికి వెళ్ళాడు. అక్కడ కొందరు భక్తులు భజన చేస్తున్నారు. వారి భజన విష్ణువర్ధనుడికి కోపకారణమైంది. ఈ ప్రస్తుతి ఎవరి గురించి అని ప్రశ్నించాడు. భగవంతుడి గూర్చి అని ఓ భక్తుడు సమాధానమిచ్చాడు. అంతే. రాజుకు కోపం మిక్కుటమై భగవంతుడి విగ్రహాన్ని తన్నడానికి గర్భాలయంలో ప్రవేశించాడు. అడ్డుపడ్డ భక్తులను మోదాడు. వాయిద్యాలు పగులగొట్టాడు. ఏదో అనూహ్యమైన మార్పు చోటు చేసుకోవడంవల్ల విగ్రహాన్ని తన్నకముందే నిద్ర ముంచుకొచ్చిన మూలాన రాజు నిద్రలో జారుకొన్నాడు

కలలో తనను పోలిన మహానుభావుడు గుర్రాన్నెక్కి వెళుతున్నట్లు, తన పరివారం అతనివెంట నడుస్తున్నట్లు కని మేలుకొన్నాడు. కిరీటం మాయమైంది. ఖడ్గం, హారాలు, రాజముద్రిక అన్నీ మాయమైపోయాయి. భక్తులు దొంగలించి ఉంటారని భావించి వాళ్ళను దండించాలనే తాపత్రయంతో ఆలయం నుంచి బయటపడాలనుకొన్నాడు. కానీ ఆలయం ద్వారం మూసి ఉంది. కేకలు వేశాడు. ఆలయ ప్రాంగణంలోని అర్చకుడు తలుపులు తీసి 'దొంగ' అని అరచాడు. ఏదో ఒక విధంగా ఆలయం నుంచి బయటపడి కోటకు వెళ్ళాడు. కోట ద్వారం మూసి ఉంది. బిగ్గరగా అరచాడు. ద్వారపాలకుడు ఈయన ఎవరో గుర్తించక కోప్పడ్డాడు. రాజు వానిని కొట్టాడు. బలవంతుడైన ద్వారపాలకుడు రాజును ముఖం నుంచి రక్తం కారుతూ కిందపడేలా నాలుగు దెబ్బలు చరచాడు. వెంటనే భటులు రాజును బంధించి కొలువుముందు ఉంచారు.

రక్తసిక్త శరీరంతో కొలువులో ప్రవేశించిన కుబ్జవిష్ణువర్ధనుడు అక్కడ తనను పోలిన మహారాజును చూచి ఆశ్చర్యచకితుడయినాడు అయినా గర్వం పోలేదు. కొత్త రాజును దూషించాడు. కోపించిన కొత్త రాజు శిక్ష విధించాడు. రాజభటులు విష్ణువర్ధనుణ్ణి తలగొరిగించి, అతుకుల బట్టలు కట్టబెట్టి, పేడ తట్టమీద కూర్చుండబెట్టి, చీపురుకట్ట చేతికిచ్చి, తోకలేని కోతిని ఇచ్చి కొత్త రాజు దగ్గరకు తీసుకొని వచ్చారు. అయినా విష్ణువర్ధనుడి గర్వం తగ్గలేదు. దూషించడం మానలేదు. కొత్త రాజు కోపించి విష్ణువర్ధనుణ్ణి పగలంతా అలాగే నగరంలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఊరేగింపుగా తిప్పి, రాత్రిపూట చీకటికొట్టులో బంధించమన్నాడు. ఇంత చేసినా విష్ణువర్ధనుడి కోపం తగ్గలేదు. పిచ్చివాడిలా సంవత్సరం రోజులు గడిపాడు.

తమ్ముని యోగక్షేమాలు తెలుసుకోవడానికి సత్యాశ్రయ మహారాజు వస్తున్నట్లు వర్తమానం పంపాడు. కొత్తరాజు సమస్త పరివారంతో సత్యాశ్రయుడికి స్వాగతం చెప్పడానికి రాజధాని నుంచి బయలుదేరాడు. కుబ్జ విష్ణువర్ధనుడికి కూడా వికారపు బట్టలువేసి, మొలకు గంటలుకట్టి, తలకు సున్నపుబొట్లు పెట్టి, గాడిద మీద కూర్చుండబెట్టి పౌరులు మేలమాడుతుండగా రాజపరివారం వెంట తీసుకొని వెళ్ళారు. ఇంత జరిగినా అతడి గర్వం తగ్గలేదు. అన్నకు చెప్పి కొత్తరాజు పని పట్టించాలనుకొన్నాడు. కొత్తరాజు సత్యాశ్రయుడిని కొలనుపురము (ఏలూరు) దగ్గిర కలుసుకొన్నాడు. సత్యాశ్రయుడు కొత్త రాజును తమ్మునిగా భావించుకొని కౌగలించుకొన్నాడు. విష్ణువర్ధనుడు కూడ అన్నను కౌగలించుకోవాలని ప్రయత్నం చేసినా సత్యాశ్రయుడు పిచ్చివాడిలా ఉన్న అతనిని మెడపట్టి నెట్టాడు. విష్ణువర్ధనుని మొర సత్యాశ్రయుడు ఆలకించలేదు. చివరకు గర్వం ఖర్వం కాగా చేసేది లేక విష్ణువర్ధనుడు మరణించాలని నిర్ణయించుకొంటాడు. తనను రక్షించమని భగవంతునికి మొరపెట్టుకొంటాడు.

ఇలా ఉండగా ఓ రోజు కొత్తరాజు విష్ణువర్ధనుని పిలిపించి గర్వం తగ్గిందా అని ప్రశ్నిస్తాడు కొలువులో. అతని మాటల్లోని వైరాగ్యం, శాంతం కొత్తరాజుకి సంతోషం కలిగించింది. విష్ణువర్ధనుని రహస్య మందిరంలోనికి తీసుకొనివెళ్ళి తాను దేవదూతననీ, భగవంతుడి నియోగంచేత నిన్ను సన్మార్గ వర్తనునిగా చేయాలని వచ్చానని హితోపదేశం చేసి కొత్తరాజు వెళ్ళాడు అదృశ్యమై. వెంటనే విష్ణువర్ధనుని శరీరంమీద రాజ లాంఛనాలు ప్రత్యక్షమయినాయి అనంతరం అతడు ప్రజానురంజకంగా పాలించాడు. ఇదీ కథ.

ఓరుపు, శీలము కథలలో స్త్రీ పాత్రలు ప్రాధాన్యం వహించగా ఈ కథలో స్త్రీపాత్రలే లేవు. ఈ కథను కుబ్జవిష్ణువర్ధనుడి మీద కల్పించి తద్ద్వారా చారిత్రక వాతావరణం చేకూర్చారు.

నారాయణరావు ఆస్తికులు. వీరు మేధా దక్షిణామూర్తి భక్తులైనా బ్రహ్మ సమాజం మతానికి చెందిన ఏకేశ్వరోపాసనలు ఇందులో ప్రసక్తమయినాయి. భగవంతుని లీలలు అసామాన్యాలని చెప్పటం ఈ కథలోని ముఖ్యాంశాలలో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఒకటి. కుబ్జ విష్ణువర్ధనుడు ఆలయంలోని విగ్రహాన్ని ఎడం కాలుతో తంతానని వెళ్ళాడు. వెళ్ళి భక్తులందరిని కొట్టి అలసిపోతాడు. కానీ దేవతామూర్తిని తన్న లేదు. అలా తన్నడం కవికి ఇష్టలేదు. అంచేత మెల్లగా ఈ విషయాన్ని దాట వేశారు. భగవంతుని ప్రతిమను కళంకితం చేయడం, దేవతామూర్తికి న్యూనత ఆపాదించడం వీరికి సమ్మతంకాదు. అంతేకాకుండా నారాయణరావు ఏ ఆలయమో? ఏ దేవుడో చెప్పలేదు. కొత్తరాజు ఏ దేవుని దూత? అని కూడ చెప్పలేదు. కవి చెప్పదలచుకొంటే ముక్కోటి దేవతల్లో ఎవరినైనా చెప్పవచ్చు. అలా చెప్పక పోవడం వీరికి ఏకేశ్వరోపాసనాతత్వం పట్ల అభిమానమని తెలుస్తుంది. మొత్తం మీద ఈ కథ నీతిదాయకం.

నిర్వేదము

ఈ కథ 1913 ఆగస్టు - నవంబరు నెలల సంయుక్త సంచికలో ప్రచు రింపబడింది. ఇందులో రెండు ప్రకరణాల కథ మాత్రమే ఉంది. తక్కిన కథా భాగాలున్న మనోరంజని సంచికలు అలభ్యం.

పాటలీ పుత్రాన్ని చంద్రగుప్తుడు పరిపాలిస్తున్నాడు. అతనికి బిందు సారుడనే కుమారుడు; పాటల అనే కుమార్తె. ఈయన భార్యయే శల్యూకస్ కుమార్తె. ఈమెకు జన్మించినదే పాటల; అతిలోక సౌందర్యవతి. యౌవ్వనవతి కాగానే చంద్రగుప్తుడు ఆమెకు వివాహం చేయాలని సంకల్పించాడు. కాని రాకుమార్తె ఏ రాజకుమారుని నచ్చలేదు. తండ్రి చింతాక్రాంతుడయ్యాడు.

వసంతరుతువు వచ్చింది. ఆ రోజు నగరంలో ఆనవాయితీగా రాజు వసంతోత్సవం జరిపిస్తున్నాడు. చంద్రగుప్తుడు నగరోత్సవంలో పాల్గొనడానికి వెళుతూ రాణివాస పరిరక్షకునిగా వీరుడైన శరచ్చంద్రుని నియోగించాడు. రాణి వాస స్త్రీలు పాటలతో వసంతోత్సవం జరుపుకొంటున్నారు. పూలగుత్తులు ఒకరిపై ఒకరు విసురుకొంటున్నారు. శరచ్చంద్రుడు గమనిస్తున్నాడు.

శరచ్చంద్రుడు సామంతరాజైన మంగళేశ్వరుని కుమారుడు. చంద్ర గుప్తుడు నిరాధారుడుగా నున్నప్పుడు మంగళేశ్వరుడు ఆయనకు సహకరించాడు. ఆ గౌరవం కొద్దీ శరచ్చంద్రునికి ఈ పని అప్పగించబడింది. ఇతని వయస్సు 22 సంవత్సరాలు. రాజోద్యానంలో అంతఃపుర స్త్రీలు పాటలతో సహవాసం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తోత్సవంలో పాల్గొంటున్నారు. ఆ సమయంలో పాటల దగ్గిర పూలు అయిపోయాయి. ఇతరులపై పూలుచల్లి చల్లి పాటల చేతులు కందిపోయాయి. అంతలో శరచ్చంద్రుడు ఆమెకు పూలు అందిచ్చాడు ఆమె సౌందర్యానికి ముగ్ధుడయ్యాడు. చేతులు నొప్పెడుతుండటంచేత పాటల శరచ్చంద్రుడు తెచ్చిన పూలు తిరస్కరించింది. ఆ రోజునుంచి శరచ్చంద్రుడు పాటలపై వ్యామోహం పెంచుకొన్నాడు. మన్మథావస్థవల్ల చిక్కి శల్యమయ్యాడు. బయటకు చెప్పుకోలేదు. వైద్యం చేయించినా ప్రయోజనం లేకపోయింది. కారణం ఏమిటని తండ్రి, చక్రవర్తి అడిగినా శరచ్చంద్రుడు చెప్పలేదు. ఓరోజు సాయంత్రం శరచ్చంద్రుడు ఈ విషయాన్ని పాటలకు చెప్పాలనుకొన్నాడు. పర్యవసానంగా మరణం సంప్రాప్తమైనా స్వీకరించాలనుకున్నాడు.

సాయం సమయం, పాటల ఉద్యానవనంలో విహరిస్తున్నది. శరచ్చంద్రుడు అక్కడికి వెళ్ళాడు. పాటల ప్రక్కన చెలికత్తె కమలకూడా ఉంది. పాటల శరచ్చంద్రుని సమీపించి చిక్కిపోవడానికి కారణం అడిగింది. తెంపు చేయడానికి నిశ్చయించుకొన్న శరచ్చంద్రుడు చెప్పడానికి ఉద్యుక్తుడవుతాడు- అంతటితో రెండవ ప్రకరణం కథ అయిపోయింది. నారాయణరావు రచనా విధానాన్నిబట్టి, కథ పేరుబట్టి ఈ కథవిషాదాంతంగానే ముగిసిందని ఊహింపవచ్చు. ప్రేమ, దాని నిర్వచనం- వీటిని కవి తరువాతి ప్రకరణాలలో వివరించి ఉంటారు.

3. విచిత్ర నీతికథలు

ఈ శీర్షిక క్రింద నీతిప్రబోధాత్మకమైన, పారమార్థికమైన చిన్న చిన్న కథలను నారాయణరావు వ్రాశారు. శ్రీ కందుకూరి వీరేశలింగం గారి ఈసప్ కథలవలె ఈ కథలు కూడ నీతిని ప్రబోధిస్తాయి. ఇవి వేటికి అనువాదాలు, అనుకరణలు కావు. వీరేశలింగంగారి వలె నారాయణరావు ప్రతి నీతికథకు చివరిలో ఓ చిన్న పద్యం చెప్పారు.

వస్తువు సంక్షిప్తంగా, ఏకకాలికంగా తక్కువ పాత్రలతో, కథనవేగంతో, చమత్కారం, ధ్వనిగర్భితంగా హృద్యంగా నారాయణరావు ఆరు చిన్న కథలు వ్రాశారు. 1. భగవంతుఁడేమి చేసినను మేలునకే, 2. సంతృప్తికి సాటియైనది లేదు, 3 అపకారి కుపకారమే యధికశిక్ష, 4. మూర్ఖసేవకుఁడు ముప్పు, 5.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేదలకోపము పెదవులకుఁజేటు, 6. గొప్పవారు గుణలబ్ధులుకాని ధనలుబ్ధులు కారు.

ఇందులో మొదటి మూడు కథలు ఆగస్ట్ 1912 మనోరంజనిలో 9వ సంచికలో ప్రచురింపబడ్డాయి. తక్కిన కథలుకూడ ప్రచురించబడి ఉండ వచ్చును. ఆ కథలున్న మనోరంజని సంచికలు అలభ్యం. అయితే ఈ ఆరు కథలు నారాయణరావు పుస్తకరూపంలో వెలయించారు. ప్రస్తుతం అది లభ్యం. ఇక కథలు- వాటి విశేషాలు తెలుసుకుందాం.

భగవంతుఁడేమి చేసినను మేలునకే

దేవదాసుడనే భగవద్భక్తుడు రాజాజ్ఞవల్ల దేశబహిష్కృతుడు కావడం మూలాన స్వగ్రామం విడిచిపోతూ వాల్మీకి రామాయణాన్ని, ఓలాంతరు, సమయం తెలుసుకోవడానికి కోడిపుంజు, ప్రయాణానికి గాడిదను వెంటబెట్టుకొని అడవుల్లోను, ఎడారులలోను కాలక్షేపం చేయడానికి వెళ్ళాడు.

దేవదాసుడు ఓరోజు బాగా ప్రయాణం చేసి సాయంకాలం కావడంవల్ల, మబ్బుపట్టడంవల్ల భీతుడై ఓ గ్రామం చేరుకొన్నాడు. పడుకోవడానికి చోటు ఇమ్మని ఊరందరినీ అడిగాడు. ఎవ్వరూ అతనిమీద కనికరం చూపలేదు. విసిగిపోయిన దేవదాసుడు మరల అడివికి చేరాడు. భగవంతుడు న్యాయస్థుడు. ఏది చేసినా తన మేలుకే అనుకొని ఓ చెట్టుక్రింద కూర్చొని లాంతరు వెలిగించి రామాయణం చదవడం ప్రారంభించాడు. రెండు ఘడియలు అయ్యేసరికి గాలికి దీపం ఆరిపోయింది. భగవంతుడు తన మేలుకోసమే అలా చేశాడని అతడు భావించాడు.

నిద్రకోసం కన్ను మూసేలోపలే తోడేలు ఒకటి వచ్చి కోడిపుంజును ఎత్తుకొని పోయింది. అయినా అతడు చలించలేదు. ఇదికూడ భగవంతుడు తన మేలుకోసమే చేశాడనుకొన్నాడు.

ఇలా అనుకొనే లోపు గానే పులివచ్చి గాడిద కుత్తు కనుపట్టుకొని లాక్కొని పోయింది. అదీ తన మేలుకే అనుకొన్నాడు.

మరునాటి ఉదయం దేవదాసుడు కోడిని, గాడిదను వెతుక్కొంటూ ఇంతకు ముందు తాను వెళ్ళిన గ్రామానికే చేరుకొన్నాడు. అక్కడ ఓ విచిత్రం జరిగింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గడచిన రాత్రి బందిపోటు దొంగలు ఆ గ్రామస్థుల్ని చంపి సర్వం దోచు కొని వెళ్ళారు. ఆ ఊరిలో బ్రతికున్నవారెవరు లేరు. ఆ రాత్రి తాను కూడా ఊళ్ళో వుంటే మరణించేవాడే. లేదా అడవిలో లాంతరు వెలిగినా, కోడికూసినా, గాడిద ఓండ్రపెట్టినా దొంగలు వచ్చి ఉండేవారే. అలా జరుగనందుకు దేవదాసుడు సంతసించాడు. ఈశ్వర విలాసమని అనుకొన్నాడు. ఇదీ కథ. భగవత్తత్త్వము ఇందులో చెప్పబడింది. కథాంతంలో ఓ చక్కటి నీతిపద్యం కవి వ్రాశారు.

తే॥ అతి దయామయుఁడీశ్వరుఁ డాతఁడేమి
చేసినను మేలునకె సుమి చేయుచుండుఁ
దొలుత మనకది తెలియుట దుస్తరంబు
కాని తరువాతఁ దెల్లము కాకపోదు

సంతృప్తికి సాటియైనది లేదు

అగ్బరు చక్రవర్తి ఓరోజు గుఱ్ఱంమీద ఊరి బయటకు స్వారి వెళ్ళాడు. పొలం దున్నుకుంటూ పాటలు పాడుకొనే ఓ వృద్ధ వ్యవసాయదారుని చూశాడు. పొలం సొంతమా అని ప్రశ్నించాడు చక్రవర్తి. కాదనీ ౮ అణాల కూలికోసం దున్నుతున్నాననీ, వచ్చినదానిలో కొంత కూడబెట్టుకొంటున్నానని సమాధానం వచ్చింది. చక్రవర్తికి ఆశ్చర్యం వేసింది. ఎనిమిది అణాలతో ఎలా జీవిస్తున్నావో వివరంగా చెప్పమని అడిగాడు అగ్బరు.

అతడు తనకు, తన భార్యకు రెండు అణాలు కర్చు చేస్తాననీ, వెనుకటి ఋణం తీర్చుకోవడానికి రెండణాలు, బదులు ఇవ్వడానికి రెండణాలు, ఈశ్వర ప్రీతికి రెండణాలు కర్చు చేస్తాననీ నిగూఢంగా చెప్పాడు. ఆ మాటలు చక్రవర్తికి అర్థం కాలేదు. అప్పుడా వృద్ధుడు వివరంగా చెప్పాడు. వెనుకటి ఋణం అంటే- తాను అశక్తుడైనప్పుడు తనను పోషించి క్రియావంతునిజేసిన తల్లిదండ్రులకు ఇచ్చే డబ్బు. బదులు ఇవ్వడం అంటే- తనకు వయసు మళ్ళినప్పుడు తమను పోషించడం బిడ్డల బాధ్యత కాబట్టి అశక్తులైన బిడ్డలకు తాను రెండణాలు కర్చుపెట్టడం. ఈశ్వరప్రీతి అంటే- తన ఇంటిదగ్గర వికలాంగులైన ఇద్దరు పేదవారున్నారు. వారి కర్చు నిమిత్తం రెండణాలు కర్చు చేస్తాడు.

ముసలివాడు నిర్వహించే బాధ్యతలు విన్న చక్రవర్తికి సంతోషం కలి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గించాయి. తానెవరో ముసలివానికి తెలియదు. వాని నైతిక ప్రవర్తనకు సంతోషించిన చక్రవర్తి వాని దోసిలిలో నూరు మొహరులు పోశారు. ఇదీ కథ.

తల్లిదండ్రులపట్ల కృతజ్ఞులుగా ఉండమనీ, పేదలపట్ల దయామయులై ఉండమనీ, బిడ్డపాపలపట్ల ఆదృతిని ప్రదర్శించమనీ, ఏమిలేదనే బాధ విడిచిపెట్టి ఉన్నదానితో సంతృప్తిపడమని కవి నీతిని బోధించారు.

తే.గీ. పాలుమాలక యెపుడును బాటుపడుచు
దైవమొసఁగిన దానితోఁ దనివినొంది
యోగ్యుఁడగు పూరుషుఁడు దాని నొప్పిదముగఁ
దానుఁదిని యన్యులకు నిడి ధన్యుఁడగును

అపకారి కుపకారమే యధికశిక్ష

ఓ భారతీయుడు అమెరికాలో ఉన్నాడు. కాలవశాన అతడు దరిద్రుడయ్యాడు. ఒకరోజు అతడు వీధిలో వెళుతూ ఆకలి బాధ తట్టుకోలేక జార్జి అనే ఆంగ్లేయుని గుమ్మం దగ్గరకు వచ్చి రొట్టెముక్కైనా ఇమ్మని, లేదా కనీసం నీరైనా ఇమ్మనీ అర్థించాడు జార్జి అందుకు నిరాకరించడమేకాక 'ఛీ, ఫో' 'నల్ల కుక్క' అని గద్దించాడు.

ఓ రోజు జార్జి వేటకు వెళ్ళి దారితప్పి అడవిలో ఓ కుటీరం కనిపిస్తే అక్కడకు వెళతాడు. ఆ కుటీరం భారతీయునిది. దారి చూపించమని భారతీయుని అడిగాడు. అందుకు భారతీయుడు అతనిని చూచి పట్టణం చాల దూరం ఉందనీ, రాత్రిపూట ప్రయాణం కష్టమనీ, ఈ రాత్రి ఇక్కడే ఉండమని సలహా ఇచ్చాడు. జార్జి సంతోషించి ఆ రాత్రి భారతీయుని విందు ఆరగించినాడు. మరునటిరోజు భారతీయుడు జార్జిని కొంచం దూరం తీసుకొని వెళ్ళి పట్టణం దారిని చూపించాడు.

జార్జి భారతీయుని గుర్తించాడు. తానెవరో గుర్తుందా అని భారతీయుని ప్రశ్నించాడు. ఒకప్పుడు 'నల్లకుక్కా' అని అతడు తిట్టినట్టు గుర్తుచేస్తాడు భారతీయుడు. జార్జి సిగ్గుతో తలవంచుకొంటాడు. అన్ని దానాలలోకెల్లా అన్నదానం గొప్పదనీ, ఆకలిగొన్న వానికి అన్నం పెట్టడం పుణ్యప్రదమనీ హితవు చెప్తాడు భారతీయుడు. అనంతరం జార్జి తన యింటికి వెళ్ళి భారతీయుని పిలిపించుకొని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తన దగ్గరే ఉంచుకొంటాడు. అపకారికి ఉపకారం చేయడం గొప్ప అనే నీతిని బోధిస్తుంది కథ.

ఆ. వె॥ జాల ఉవ్వువాని బూలతో ఉవ్విన(
దనకవస్య మత(డు దాసు(డగును
సమయ మొదవునపుడు సాయ మొనర్చు చేదే
తనదు శత్రువునకు(దగిన శిక్ష

మూర్ఖసేవకు(డు ముప్పు

మధురలో శివభట్టారకుడనే పండితుని దగ్గర ఇద్దరు శిష్యులున్నారు. వీరిద్దరికీ ఓమారు కలహం వచ్చింది. రాత్రివేళలో గురువుగారి కుడి పాదానికి ఒకరు, ఎడమ పాదానికి ఒకరు నెయ్యి రాచికదగడం వాడుక.

ఓ రోజు కుడిపాదాన్ని మర్దించే శిష్యుడు గ్రామాంతరం వెళ్ళాడు. వాడుక చొప్పున గురువు ఎడమపాదం మర్దించే శిష్యుని తనపని అయిన తరువాత కుడిపాదాన్ని కూడ మర్దించమని గురువు ఆదేశించాడు. తోటి శిష్యునిమీద ఉన్న కోపం కొద్దీ ఆ శిష్యుడు నిరాకరిస్తాడు. గురువు కోపించాడు. వెంటనే ఎడమపాదం మర్దించే శిష్యుడు ఈర్ష్యకొద్దీ గురువుగారి కుడి పాదాన్ని ఓ రాయిమీద ఉంచి రెండవ రాతితో ఆ పాదాన్ని బ్రద్దలయ్యేట్టు మోదసాగాడు. గురువుగారి మొర ఆలకించి చుట్టుపట్ల వాళ్ళు ఆ శిష్యుని అవతలకు పంపారు. శిష్యుని మౌఢ్యానికి గురువుగారు జాలిపడి ఊరుకొన్నారు.

మరుసటిరోజు గ్రామాంతరం వెళ్ళిన శిష్యుడు గురువుగారి కుడిపాదం కట్టు చూచి విషయం తెలుసుకొని తన సహాధ్యాయునిమీద కక్ష తీర్చుకోవాలని నిశ్చయించుకొన్నాడు తన ప్రత్యర్థిలాగానే గురువుగారి ఎడమ పాదాన్ని రాళ్ళతో నలగగొట్ట సాగాడు. గురుని రొద విని ఇరుగుపొరుగు వారు శిష్యుని వారించారు. ఇదీ కథ. విచక్షణ జ్ఞానశూన్యులైన సేవకుల పరిచర్యలు స్వీకరించ కూడదనే నీతి ఈ కథలో ఉంది.

తే. గీ॥ భక్తి కలిగిన నేమి? యప్రాజ్ఞులైన
వారి పరిచర్య విధునికవశ్యముగను
హాని(గూరుచు(గావున నరసి చేర్చు
కొన(గవలె శిష్యులను సేవకుల(గరంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేదలకోపము పెదవులకుఁ జేటు

షాజహాను చక్రవర్తి కొలువులో గర్విష్ఠుడైన ఓ ఉద్యోగి ఉన్నాడు. ఓ సన్యాసి అతని దగ్గరకు వచ్చి ఏదైనా ఇవ్వమని యాచిస్తాడు. గర్విష్ఠుడైన అధికారి నాణేనికి బదులు మట్టిబెడ్డను ఆ సన్యాసి మీదవేశాడు. అతడు మారు మాట్లాడక బెడ్డ బట్ట కొంగులో ముడివేసుకొని ఎప్పుడైనా సరే ఆ బెడ్డతోనే అధికారిమీద కక్ష తీర్చుకోవాలని భావించాడు

కాలం వక్రించి ఆ అధికారికి షాజహాన్ మరణ దండన విధించాడు. తలారులు అతనిని ఊరవతలికి తీసుకొని పోతుండగా తెలిసిన సన్యాసి అతని వెంట కొంతదూరం వెళ్ళాడు. దారిలో ఓ బావి కనిపించింది. ఆ మట్టిబెడ్డను అందులో వేసి ఎవరిమీద పగబూనరాదు; శత్రువు బలవంతుడైతే కక్ష తీర్చుకోవడం కష్టం; బలహీనుడైతే నీచం అని భావించాడు సన్యాసి. ఇదీ కథ.

తే. గీ॥ అజ్ఞులగువారు కొందఱీ యవనిలోనఁ
దమ విరోధుల సాధింపఁ దలఁపుఁ గలిగి
సాధ్య పడకున్న దానికై చచ్చువఱకు
బాధపడుచుంద్రు వృథగాను భావమందు

గొప్పవారు గుణలుబ్ధులు కాని ధనలుబ్ధులు కారు

శివాజీ మహారాజు ఓ గ్రామాన్ని జయించి ధనం ఒక కంచర గాడిదమీద వేయించి దాన్ని తోలడానికి ఒక సేవకుణ్ణి నియోగించాడు. సేవకుడు గాడిదను నడిపిస్తున్నాడు. శివాజి గుర్రం ఎక్కి ప్రయాణం చేస్తున్నాడు.

కొంతదూరం పోయాక గాడిద అలసిపోయింది. దుర్గం రెండామడలలో ఉంది. గాడిద బాధ గ్రహించిన సేవకుడు ఆ ధనం మూటను నెత్తిని బెట్టుకొని గాడిద బాధను తప్పించాడు. సేవకుడు ఎంతో ప్రయాసపడి ఆ ధనాన్ని గమ్యస్థానం చేర్చాడు. వాడు ఆ మూటను దించే సమయంలో శివాజి అతణ్ణి ఆటంకపరచి దాన్ని వాడి ఇంటికే తీసుకొని వెళ్ళమంటాడు. వాడి భూతదయకు, శ్రమకు, సంతసించి మహారాజు వాడిమీద జాలిపడ్డాడు. స్వామిభక్తి పరాయణు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

లైన వారికి ఎప్పుడో ఒకప్పుడు ప్రభువుల అనుగ్రహం కలుగకపోదు అన్న నీతి ఇందులో నిక్షిప్తం.

తే.గీ. మంచి ప్రభువులు తమ్ము సేవించువారి
పట్లఁ గల్పద్రుమంబులై పరఁగుచుంద్రు
వెడఁగు ప్రభువులు తమ్ము సేవించువారి
యెడల బర్బూర తరువులై యెసఁగుచుంద్రు

నారాయణరావు అపూర్వ కల్పనాశక్తికి ఈ కథలు సాక్షిభూతాలు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6
విమర్శ

1. సదండ విదండ వివాదము

బహుముఖ సాహితీ దురంధరులైన నారాయణరావు విమర్శనాత్మక రచనలు చేస్తూ ప్రతిక్షులకు సింహస్వప్నంగా భాసిల్లారు. వీరి విమర్శక గ్రంథాల్లో సృజన ప్రతిభతోపాటు అపార శాస్త్రీయ, లౌకిక జ్ఞానపటిమ ప్రస్ఫుటం అవుతాయి.

సాధారణంగా విమర్శక గ్రంథాల్లో విషయం- తర్కం. బంగారానికి తావి అబ్బినట్లు అందులో కొంచెం కవితాత్మ ఉంటే చదువరులకు శాస్త్రజ్ఞానం లేకపోయినా ఆ గ్రంథం చదవాలనే కుతూహలం కలుగుతుంది. ఇందుకు ఉదాహరణే నారాయణరావు రచించిన 'సదండ విదండ వివాదము' అనే విమర్శక గ్రంథం. దీని ఆద్యంతాలు కళాసౌందర్యమూర్తిమంతం. విమర్శ ఓ కళ అయితే నారాయణరావు కళామూర్తులు.

ఈ గ్రంథంలోని ఇతివృత్తం- పీఠాధిపతులకు దండం ఉండవలెనా అక్కరలేదా అనే మీమాంస. రచనాకాలం 30-5-1909. 'చిత్రాభ్యుదయము' నకు అనంతర గ్రంథం. ఈ గ్రంథానికి సంధానించిన పీఠిక కవి పండితులకు రసపేటిక. అసలు ఈ గ్రంథం కవి ఎందుకు వ్రాశారో విస్తృతంగా తమ పీఠికలో చెప్పుకొన్నారు. పీఠికనుబట్టి ఈ పుస్తకం జిజ్ఞాసువులకు ఉద్దేశించిందేకాని సామాన్య వ్యక్తులకు కాదని తెలుస్తుంది.

---

1. జిజ్ఞాసువులారా!

నేనీ పుస్తకమును మీకొరకు వ్రాసితిని. ఇందు బీఠోత్పత్తి క్రమమును, శ్రీ బోధానంద భారతీస్వాములవారి చరిత్రమును, వారికి మన అభినవ విరూపాక్షపీఠము వచ్చిన విధమును ప్రతిపక్షుల యాక్షేపణములును, వానికి

(మిగతా ప్రక్క పేజీలో)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

ఈ పుస్తకంలో ప్రకటించిన విషయాలు 1. శ్రీ బోధానంద భారతీ స్వాములవారి చరిత్రము, 2. వారికి అభినవ విరూపాక్షపీఠం వచ్చిన విధం, 3. ప్రతిపక్షుల ఆక్షేపణలు, 4. ఆక్షేపణలకు సమాధానాలు- మొదలైనవి.

శ్రీమత్పరమహంస పరివ్రాజకేత్యాది బిరుదావళీ విరాజమానులును, శ్రీ మదభినవ శ్రీవిరూపాక్ష పీఠాధిపతులు అయిన శ్రీ బోధానంద భారతీస్వాములవారు సపరివారంగా 1909లో కాకినాడ వచ్చారు. స్వాములవారు విదండులు, అంటే దండం లేనివారన్నమాట. అంచేత పీఠాధిపత్యానికి మీరు తగరని కొంత మంది కాకినాడ పౌరులు అలజడి రేపారు. వాగ్రూపంగా, లిఖితరూపంగా ఎన్నో

సమాధానములను సంగ్రహముగా వ్రాయఁబడెను. మరియు నక్కడక్కడ సందర్భానుసారముగా నితర విషయములు కూడఁ గొన్ని దెలుపఁబడెను. కావున మీరు దీని నామూలాగ్రముగా విలోకించి నా యాశయమును గొనముట్టింతురుగాక.

ఇందలి పీఠోత్పత్తి క్రమమును వ్రాయుటలోఁ బూర్వపండితులచే రచియింపబడిన తద్విషయికమగు ప్రమాణగ్రంథ మెద్దియు లేకపోవుటం జేసియు, సంప్రదాయజ్ఞులైన పెద్దలచే వినవచ్చిన వానిలో నాకు సముచితమని తోఁచిన మార్గము ననుసరించితిని.

వితండవాదములకై వ్రాయబడని ఈ పుస్తకముపై విజిగీషులగు పండితులు పూర్వపక్షములకుఁ బూనుకొని తమ కాలమును వ్యర్థము చేసికొనుచు, నా కాలము వ్యర్థపుచ్చక ఇందలి గుణమునే గ్రహింతురు గాక. ఇట్లనుటచేత వారు తమకు వెఱచి ఈ విధమున వ్రాసితినని మాత్రము భావింపవలదు. మతే మన పూజింపవలసిన గురువుల విషయమై పూర్వపక్ష సిద్ధాంతము లనుచితములు; కావున నిట్లు విన్నవించుకొంటిని. 'విద్యా వివాదాయ, ధనంమదాయ' యను దానిని గురువుల పట్లనే వినియోగపరచుట ధర్మము కాదు కదా! లేక తప్పనిసరి యందురేని మరల వెనుదీయకుండుటకును, అట్లు వ్రాసి యిట్లు వ్రాసిరని వారితోడ వీరితోడను జెప్పుకొనుకుండుటకును స్థిరపఱచుకొని మఱి సిద్ధపడుదురు గాక. మఱియుఁ దమ పేరులు మాపుకొని, మారు పేళుల నాశ్రయింపకుందురు గాక!

కాకినాడ
౩౦-౫-౦౯

కాళ్ళకూరి నారాయణరావు
Author of Chitrabhyudayam

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ప్రచారాలు సాగించారు. పాదపూజలు స్వామివారికి చెల్లించవద్దనీ, భిక్షలు జరప వద్దనీ కొంతమంది పనికట్టుకొని ఇళ్లిల్లు తిరిగి ప్రచారం చేశారు. కొంతమంది వైదికులు స్వామివారిని పూజించిన వాళ్ళ ఇండ్లకు పౌరోహిత్యానికి రామని బెదిరించారు. ఫలితంగా స్వాముల వారిని సత్కరించాలా వద్దా అనే సందిగ్ధంలో పడ్డారు కాకినాడ పురవాసులు. ఈ విషయం కాకినాడ చుట్టు పట్ల గ్రామాలకు కూడ ప్రాకింది. వార్తాపత్రికల్లో కూడా చోటు చేసుకొంది. హైందవమతం పట్ల ఆస్తికత్వం పట్ల అపార అభిమానం గల నారాయణరావుపై విషయాలను క్షుణ్ణంగా పరిశీలించి విదండులు పీఠార్హులని నిర్ధారిస్తూ ఈ గ్రంథం రచించారు.

ఇందులో ప్రస్తావించిన మొదటి విషయం—స్వాములవారు కాకినాడ కీలక (1908) సంవత్సరం ఫాల్గుణ బహుళ త్రయోదశి రోజు వచ్చారు. అప్పట్లో స్వాములవారి పట్ల కొంతమందికి కలిగిన ఆశంకలు ఇవి :—

1. ఈ స్వాముల వారు సన్యాసాశ్రమంనుంచి అవధూతాశ్రమమును గైకొనిరి గదా—అది విధ్యుక్తముగా జరిగినదా?

2. ప్రతి స్వాముల వారును దమకుఁ బూర్వము పీఠము నందున్న స్వాముల వారిచేఁ బీఠాధికారమను బొందుచుందురు కదా! వీరట్లు వీరికి పూర్వమున్న స్వాముల వారిచే నధికారమను బొందిరా?

3. వీరు సన్యాసాశ్రమమునుండి యవధూతాశ్రమమును స్వీకరించునప్పుడు దండకమండలువులను విసర్జించిరి కదా? అట్టి దండకమండలువులు లేనివారు పీఠాధికారమును వహింపవచ్చునా?

నేటి నాగరక సమాజంలో మతానికి ప్రాముఖ్యం పోయింది కాని ఆనాడు ఎంతో ప్రాముఖ్యం ఉండేది. ఆనాడు పీఠాధిపతులు మకుటం లేని మహారాజులు. వారి మాటే సమాజంలో వేదాక్షరం.[1] పైన చెప్పిన శంకలు, దానికి సంబంధించిన ఫలితాలు, పర్యవసానాలు చదువుతుంటే ఈనాడు మనకు నవ్వు రాక

1. శ్రీ వీరేశలింగంగారి రాజశేఖర చరిత్రంలో ఆనాటి స్వాములవార్ల సామాజిక ప్రభావం వర్ణితం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వోదు. కానీ పీఠాధిపతుల చరిత్రలు వారి వారి కార్యనిర్వహణలు తెలుసుకోవడానికి ఈ గ్రంథం ఉపకరిస్తుంది. అంతేకాక నారాయణరావు నవనవోన్మేష తార్కిక జ్ఞానం విమర్శనా పాటవం ఈ గ్రంథం ద్వారా తెలుసుకోవచ్చు.

పీఠోత్పత్తిక్రమం

ఆదిశంకరులవారు అవతరించక పూర్వం మఠాధికారం రాజుల చేతిలో ఉండేది. శంకరాచార్యులు అవతరించిన పిదప మఠాధికారం రాజుల హస్తగతం కాకూడదని బదరీనారాయణంలో ఓ పీఠాన్ని, ద్వారకలో ఓ పీఠాన్ని, పూరీ జగన్నాథంలో ఓ పీఠాన్ని, శృంగగిరిలో ఓ పీఠాన్ని స్థాపించారు.[1] ప్రతి పీఠంలోను వీరు కొంతకాలం ఉండి అనంతరం దానిని తమ శిష్యులలో ఒకరికి ఇచ్చివేస్తూ చివరకు శృంగగిరిలో స్థిరపడ్డారు.

శృంగగిరి పీఠాన్ని అధిష్ఠించిన వారిలో 11వ వారు విద్యారణ్య స్వాములని పేరు పొందిన మాధవాచార్యులవారు. వీరు తుంగభద్ర తీరంలో పంపా నగరంలో జన్మించారు. ఈయన సన్యాసం పుచ్చుకొన్న తరువాత శృంగగిరి వెళ్ళారు. అప్పట్లో శ్రీభారతీకృష్ణ తీర్థులవారి కడ సన్యాసం పుచ్చుకొని కొంత కాలం అక్కడ పీఠాధికారాన్ని కూడ వెలయించారు. తరువాత విద్యారణ్యుల వారు పీఠాదికార పదవిని తమ శిష్యులలో ఒకరికి ఇచ్చివేసి అక్కడ చంద్రమౌళీశ్వర లింగమును మాత్రము స్వీకరించి స్వదేశానికి వచ్చారు. తరువాత అనెగొంది సమీపంలో విజయనగర సామ్రాజ్యాన్ని స్థాపించారు. బుక్కరాయల దగ్గర మంత్రిగా పని చేశారు. అప్పట్లో విద్యారణ్య స్వాముల వారు విరూపాక్ష పీఠాన్ని స్థాపించి శృంగగిరినుండి తెచ్చిన చంద్రమౌళీశ్వర లింగాన్ని, స్వనిర్మితమైన శ్రీచక్రాన్ని ఈ మఠంలో ప్రతిష్ఠించారు. బుక్కరాయలు ఆనాడు ఇచ్చిన ఆరు లక్షల ఆదాయం కల స్థిరవసతిని శృంగగిరి విరూపాక్ష పీఠాలకు సమంగా పంచి ఇచ్చారు.

విద్యారణ్యుల వారితోనే పీఠాధిపతులకు గజ, తురగ, ఛత్ర, చామర, ఆందోళికాదులు సమస్త రాజచిహ్నాలు వచ్చాయి. అంతకు ముందు లేవు. విద్యా

1. వీటిని చతురామ్నాయ పీఠాలని భారతీయులు గౌరవించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రణ్యుల వారు బుక్కరాయల మంత్రిగా రాజభోగాలు అనుభవించారు కాబట్టి అటువంటి రాజచిహ్నాలు పీఠాధిపతులు ధరించవచ్చని సమర్థించుకొన్నారు. పర్యవసానంగా నేటి పీఠాధిపతులు కూడ ఈ సంప్రదాయాలను పాటిస్తున్నారు.[1]

విద్యారణ్యుల వారి అనంతరం నూట యాభై సంవత్సరాలకు ఓ స్వాముల వారు తమకు రావలసిన కానుకలు తీసుకు రావడానికి చంద్రమౌళీశ్వర లింగాన్ని గుర్తుగా ఇచ్చి ఓ శిష్యుని మహారాష్ట్రకు పంపారు. స్వాముల వారికి అవసానకాలం సమీపిస్తుంది. అంచేత స్వాముల వారు మహారాష్ట్రకు వెళ్ళిన శిష్యునికి పీఠాధికారాన్ని యివ్వాలని ఆయనను పంపించమని కబురు చేశారు. శిష్యుడు రాలేదు. స్వాముల వారు మరొక శిష్యునికి పీఠాధికారాన్ని యిచ్చి చని పోయారు. కొన్నాళ్ళకు మహారాష్ట్ర వెళ్ళిన శిష్యుడు వచ్చాడు. పీఠాధికారాన్ని పొందిన శిష్య స్వాముల వారితో పోట్లాడి భూస్థితిలో సగం పంచుకొని పుష్పగిరి దగ్గర మరో పీఠాన్ని స్థాపించి తమ దగ్గర ఉన్న చంద్రమౌళీశ్వర లింగాన్ని ప్రతిష్ఠించారు. శృంగ-గిరి పీఠం వల్ల విరూపాక్ష పీఠం, విరూపాక్ష పీఠంవల్ల పుష్పగిరి పీఠం - ఈ విధంగా పరస్పరం జన్యజనక సంబంధాలు కలిగి ఉన్నాయి.

అప్పట్లో విరూపాక్షపీఠం శ్రీచక్రంతో 150 వేల రూపాయల ఆదాయం కలిగి ఉండేది. ఆ తరువాత 150 సం॥ క్రితం విరూపాక్ష పీఠం స్వాముల వారైన శ్రీమదభినవ విద్యారణ్య స్వాముల వారు శరీర పీడచే బాధ పడుతు సిద్ధి పొందుతామనే ఊహతో శిష్యులైన శ్రీమదుద్దండ భారతీ స్వాముల వారికి పీఠాధిపత్యం ఇచ్చివేశారు. కానీ స్వాముల వారు స్వస్థత పొంది తమ పీఠాన్ని తమ కిమ్మని శిష్యుణ్ణి నిర్బంధించారు. పర్యవసానంగా పెద్ద స్వాముల వారు పదివేల ఆదాయం కల భూవసతి శ్రీచక్రాన్ని విడిచిపెట్టి నిజాం రాష్ట్రం వచ్చారు. ఉద్దండ భారతీస్వాముల వారు 40 వేలు ఆదాయం కల భూవసతిని విద్యారణ్యుల వారి శ్రీచక్రాన్ని, విద్యారణ్యుల వారి ముద్రికలు (మొహరులు)

1. చూ:- గోదావరీ మండల సాంఘిక సభా ప్రసంగం - కం. వీరేశలింగం. పంతులుగారికి భారతీయ మత సాంస్కృతిక సంప్రదాయాలపట్ల విద్వేషం లేదు. కటప సన్యాసులపట్ల క్రోధం, ఉంది,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తమ వశం చేసుకొని తమ అధికారాన్ని ఉత్తర సర్కారు జిల్లాల్లో వ్యాప్తి చేయడానికి వచ్చారు. కాలక్రమాన మడిమాన్యాలు జీర్ణించుకొని పోగా శిష్యులే మూలధనంగా మండపేటలో పీఠం నడుస్తున్నది-ఈ పీఠోత్పత్తి క్రమాన్ని నారాయణరావు చారిత్రికాంశాలతో చక్కగా వివరించారు.

పై విషయం పరిశీలించిన మీదట విద్యారణ్యుల వారి చేత స్థాపించబడిన పీఠం స్వతంత్రమైనదనీ, విద్యారణ్యుల వారి శ్రీచక్రం, ముద్రికలు ఉండడం చేత విరూపాక్ష పీఠానికి ఉన్న స్వాతంత్ర్యం ఈ పీఠానికి కూడా ఉన్నదని తెలుస్తున్నది.

ఇక శ్రీబోధానంద భారతీస్వాముల వారికి ఈ పీఠం ఎలా సంక్రమించింది అనే విషయం తెలుసుకొనే ముందు స్వాముల వారి వ్యక్తిత్వం తెలుపవలసి ఉంది.

శ్రీ బోధానంద భారతీస్వాములవారు అమలాపురం తాలూకాలో ఏనుగుల మహలులో నివసించారు. సకల కళాసంపన్నులు, విమల తపోనిష్ఠాగరిష్ఠులు, బ్రహ్మశ్రీ రాణీ అనంతరామశాస్త్రులవారి కుమారులు. స్వాములవారు వేద శాస్త్రాలు చదివారు. బహుగ్రంథకర్త. అసలు పేరు రాణీనృశింహచయనులు గారు. జ్యోతిశ్శాస్త్రవేత్త. దైవజ్ఞసార్వభౌమ, సాంఖ్యాచార్య అనే బిరుదాలు కూడా ఉన్నాయి. సర్వతంత్ర స్వతంత్రులనే మహాబిరుదం కూడ ఉంది. ఆచయనాంతం విధ్యుక్తంగా క్రతువులు చేసినవారు. నృశింహసాంఖ్యదర్శనము, నృశింహ శారీరక భాష్యము. కాలగమనోపపత్తి, చిత్పూర్వాలోకము, కల్పవల్లి, సిద్ధాంత కౌస్తుభము మొదలైన గ్రంథాలు వ్రాశారు. ఆనందగజపతి మహారాజు గారి కొలువులో ముఖ్యస్థాన విద్వాంసులుగా ఉన్నారు. కొంతకాలం దాకా మండపేట పీఠానికి పండితులుగా కూడ ఉన్నారు. ఐహిక సుఖాలమీద విరక్తిపుట్టి విశ్వావసునామ సంవత్సర పుష్యబహుళ పంచమినాడు శ్రీ సచ్చిదానంద భారతీ స్వాములవారి నేతృత్వంలో సన్యసించారు. కొంతకాలానికి దండకమండలాలు కూడ విసర్జించి పరమహంస పరివ్రాజకులయ్యారు.

వీరికి సన్యాసం ఇచ్చిన శ్రీ సచ్చిదానంద భారతీస్వాములవారు వీరి తండ్రి అయిన శ్రీ బోధానంద స్వాములవారి శిష్యులు. వీరి తాతముత్తాతల నుంచి సన్యాసస్వీకరణ అనువంశికంగా వస్తుందని తెలపడానికి వీరి వంశవృక్షం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

చూస్తే తెలుస్తుంది. దాని ప్రకారం శ్రీ బోధానంద భారతీస్వాములవారికి పీఠాధిపత్యం అనువంశికంగా లభించిందని చెప్పవచ్చు.

ఇన్ని వాదోపవాదాలు, ఇంత రగడ రావడానికి కారణం శ్రీ బోధానంద భారతీస్వాములవారికి పీఠాధిపత్యం శ్రీ సచ్చిదానంద భారతీస్వాముల వారు అనుగ్రహించిందేనా? అనేది ఆశంక. కొందరు అవునని కొందరు కాదనీ, ఇది చిలికిచిలికి గాలివాన అయింది. వీరికి పీఠాధిపత్యం సంక్రమించిన విధానం అందువల్లనే తెలుపవలసి ఉంది.

శ్రీ సచ్చిదానంద భారతీస్వాములవారు విసూచీజాడ్యంతో మండపేటలో మరణ సమయంలో మీకిష్టమైనవారిని పీఠాధిపతులుగా ఏర్పరచుకోండి అని ఇంకా అనేక విషయాలతో 19-7-1906 లో గ్రామస్థులపేర ఓ మరణశాసనం వ్రాసి శ్రీ బోధానంద భారతీస్వాములవారు ఆమోదిస్తే ఈ పీఠాన్ని వారికి ఇవ్వండి అనీ, ఒకవేళ అంగీకరించని పక్షంలో మీ ఇష్టమని చెప్పి 20-7-1906 లో సిద్ధి పొందారు. అప్పుడు గ్రామస్థులు శ్రీ బోధానంద భారతీస్వాముల వారి కోసం గాలించారు. మండపేట వాస్తవ్యులు కొందరు విజయనగర వాస్తవ్యులైన శ్రీ కందుకూరి బొర్రయ్య భూషణరావు పంతులుగారికి కూడ తంతివార్త ఇస్తే స్వాములవారు పూనా పట్టణంలో ఉన్న విషయం శ్రీ పంతులుగారు తెలియజేశారు. అప్పుడు మండపేట వాస్తవ్యులు స్వాములవారికి ఈ విషయం తెలియపరచగా 23-7-1906లో స్వాములవారు మండపేట చేరుకొన్నారు., స్వాములవారు రాగానే గ్రామ ప్రజలు లేటు స్వాములవారి మరణశాసనం తహసీల్‌దారుకి, కలెక్టరుకి తెలియపరచారు. కలెక్టరు మండపేట వచ్చారు. శ్రీ బోధానంద భారతీస్వాములవారినే పీఠాధిపతులుగా అంగీకరించినట్లు కలెక్టర్ ఎదుట అందరు అంగీకార సంపు పత్రికలో (మహజరు) సంతకాలు చేశారు. అందులో ఎనభై మంది ప్రముఖుల సంతకాలున్నాయి. ఈ విధంగా స్వాములవారిని కలెక్టర్, తహసిల్‌దార్ వారల సమక్షంలో పరాభవనామ సంవత్సరం శ్రావణ శుక్ల ఏకాదశినాడు పీఠంమీద కూర్చోబెట్టి శాస్త్రబద్ధంగా అభిషేకించారు. ఉత్సవం కూడా జరిగింది. ఆ ఉత్సవంలో కలెక్టర్, తహసిల్‌దారు గారలు వెంట నడిచారు. ఈ

1. శ్రీ బాలగంగాధర తిలక్ మహరాజ్‌కు పూర్వాశ్రమంలో శ్రీ రాణి నృశింహచయ్యనులవార్లు సహాధ్యాయి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విధంగా శ్రీ బోధానంద భారతీస్వాములవారి పీఠాభిషేకం జరిగింది. లేటు స్వాములవారి మరణశాసనం ప్రకారం, గ్రామస్థుల అభిమతం మేరకు వీరు పీఠాధిపతులయ్యారేకాని ఇందులో ఏమీ రహస్యంలేదు.

అనంతరం శ్రీ శివానంద శంకర భారతీస్వాములవారు ఈ స్వాముల వారిపై వ్యాజ్యం తెచ్చారు. పీఠం తమకు రావలసిందని వాదించారు. డిస్ట్రిక్టు కోర్టులో వ్యాజ్యం నడిచింది. శ్రీ శివానంద శంకర భారతీస్వాములవారు ఓడి పోవడమేగాక నష్టపరిహారం కూడా చెల్లించారు. కనుక శ్రీ బోధానంద భారతీ స్వాములవారికి పీఠాధికారం సాధికారికంగానే వచ్చిందని చెప్పవచ్చు. ఈ విధంగా నారాయణరావు పీఠాధిపత్యానికి సంబంధించిన పూర్వాపరాలు ఈ గ్రంథంలో శాస్త్రీయంగా, తార్కిక దృష్టితో చర్చించారు.

స్వాములవారు కాకినాడ రావడం, కలకలం రేగడం ఇంతకుముందే వివరించబడింది. ఈ కలకలం తగ్గించడానికి కొంతమంది ప్రయత్నించారు. ఓ సభ ఏర్పాటు చేశారు. ఈ సభకు సూత్రధారులు శ్రీ కృత్తివెంటి పేర్రాజు పంతులు గారు. వీరు కాకినాడలో సౌమ్య సంవత్సర చైత్ర శుక్ల నవమిరోజు భీమేశ్వర స్వామి ఆలయంలో సభ ఏర్పాటు చేశారు. ఆ సభకు వచ్చిన ప్రముఖులు:- 1. తాతా సుబ్బారాయశాస్త్రి, 2. కప్పగంతుల రామశాస్త్రి, 3. నోరి సుబ్రహ్మణ్యశాస్త్రి, 4. దువ్వూరి సూరావధానులు, 5. పాడి వేంకటనారాయణ పాత్రీ, 6. కాశీ పత్యావధానులు, 7. దివాను బహద్దర్, దురుసేటి శేషగిరిరావు పంతులు గారు, 8. వల్లూరి పద్మనాభరాజు, 9. గంటి సుబ్బారాయుడు, 10. నాళం పద్మనాభం, 11. కొల్లిపర వీర్రాజు.

ఆ రోజు సభ అశాంతరంగా, అగ్దరహితంగా ముగిసింది. స్వాములవారి పట్ల నిర్లక్ష్యము చూపినవారిలో ముఖ్యులు శ్రీ కప్పగంతుల రామశాస్త్రి, విశ్వనాథము యజ్ఞేశ్వరశాస్త్రిగారలు. వీరు నారాయణరావుకు కూడా ప్రతికక్షులే. 'అనంతరం పేర్రాజు పంతులుగారు కొందరు పెద్ద మనుష్యులను వెంటబెట్టుకొని సందేహాలు నివృత్తి చేసుకోవడానికి స్వాములవారి దగ్గరకు వెళ్ళారు. పేర్రాజు పంతులు విదండులకు పీఠాధికారం ఉందా అని స్వాములవారిని ప్రశ్నించారు. సందేహ చర్చలకు ఇతర పీఠాధిపతుల్ని మాధ్యస్థం నిర్వహించడానికి అంగీకరిస్తారా అని కూడా ప్రశ్నించారు. స్వాములవారు విదండులకు పీఠాధిపత్యం

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉందనీ, ఇతరులు మాధ్యస్థం వహించడానికి తాను అంగీకరించననీ సముచితంగా సమాధానమిచ్చారు. ఇతర పీఠాధిపతులు మాధ్యస్థం వహించడానికి స్వాముల వారు ఎందుకు వప్పుకోలేదో ఓ కారణం ఉంది. అంతకుముందు సంవత్సరం అంటే ప్లవనామ సంవత్సరంలో అధిక మాసం వచ్చింది. అది ఆషాఢం అని కొందరు, శ్రావణం అని కొందరు తర్జనభర్జనలు చేశారు. ఆషాఢ మాసం అనే వారు శ్రీమాన్ కాండూరి తాండవకృష్ణమాచార్యుల వారిని, శ్రావణపక్షులు పూర్వాశ్రమంలో ఉన్న మన స్వాములవారిని రప్పించి రాజమహేంద్రవరంలో సభ జరిపారు.[1] వాదోపవాదాల అనంతరం మన స్వాములవారే గెలిచారు. అధిక మాసం శ్రావణమేనని నిర్ధారించబడింది. ఆ సభలోనే స్వాములవారికి 'దైవజ్ఞ సార్వభౌమ' అనే బిరుదు, బంగారు పతకం లభించింది. అధికమాసం ఆషాఢం అని శృంగగిరి పీఠంవారు వాదించారు. అటువంటి శృంగగిరి పీఠంవారు మాధ్యస్థం వహించడానికి స్వాములవారు ఒప్పుకోలేదు. అవసరమయితే విదండులకు పీఠాధికారం ఉందని ఉపపత్తులతో వివరంగా చెప్పగలనని స్వాములవారు పేరాజు పంతులుగారితో చెప్పారు. అంతటితో వారు తృప్తిపడి వెళ్ళారు. సదండులు మాధ్యస్థం వహించడాన్ని నారాయణరావు ఈ గ్రంథంలో త్రోసి పుచ్చారు. స్వాముల వారొక్కరే విదండ పీఠాధిపతులు. తక్కినవారు సదండులు. అంచేత స్వాములవారికి న్యాయం జరుగదని కవి వాదన. ఈ వాదనలో నారాయణరావు తార్కిక దృక్పథం వెల్లడవుతుంది.

స్వాములవారు సన్యాసాశ్రమం నుంచి అవధూతాశ్రమం పుచ్చుకొన్నారు. అవి విధ్యుక్తంగా జరిగిందా అనేది చాల మంది అనుమానం. దీనిని నారాయణ రావు ఖండించారు. ఆనువంశికమైన సన్యాసాశ్రమాన్ని పొందిన స్వాములవారు విధ్యుక్తంగా సన్యాసం పుచ్చుకోకుండా ఉంటారా? ఇది కేవలం దురుద్దేశపూర్వకంగానే అడిగిన ప్రశ్న తప్ప మరొకటికాదు. ప్రతిపక్షుల మాత్సర్యానికి ఈ ప్రశ్న తార్కాణం అని నారాయణరావు సునిశితంగా విమర్శించారు.

వచ్చిన తంటా ఏమిటంటే స్వాములవారు దండం విసర్జించవచ్చా? ఆ విధంగా విసర్జించినవారికి పీఠాధికారం ఉందా?- ఈ ప్రశ్నలకు సమాధానమే

1. ఈ విషయం శ్రీ కల్లూరి వేంకటరామశాస్త్రిగారి జీవిత చరిత్ర- చిలుకూరి వీరభద్రరావు పంతులు (1937) గ్రంథంలో కూడ చర్చించబడింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రంథంలో ముఖ్య విషయం. దీనిని నారాయణరావు శాస్త్రబద్ధంగా విదండు లకు పీఠాధికారం ఉందని నిరూపించారు స్వాములవారు సన్యాసాశ్రమం నుంచి అవధూతాశ్రమం స్వీకరించేప్పుడు దండాన్ని విసర్జించారు కదా! దండం లేని వారు పీఠాధికారానికి అర్హులా? అనేది ఆశంక. అర్హులేనని నారాయణరావు తమ ఉపనిషద్ పరిజ్ఞానం, లౌకిక పరిజ్ఞానం రెండింటినీ మేళవించి తార్కిక, లౌకిక, శాస్త్రవాదాలతో నిరూపించారు. ఎలాగో చూడండి :-

శ్లో॥ తద్వైవాచమనేయజ్ఞోపవీత స్స్యాన్నచాన్యథా
వైణవీంధారమే ద్యష్టిం సోదకంచ కమండలుం

—అని సూతసంహితలో చెప్పబడింది. పై శ్లోకాన్నిబట్టి గృహస్థుడైన ప్రతి బ్రాహ్మణుడు దండ మండలాలను ధరించాలి కదా! వివాహకాలంలో పరిగ్రహించిన దండక మండలాలు ఏ విధంగా విసర్జింపబడ్డాయి? మన దండ కమండలాలు మరచిపోయి ఇతరుల దండ మండలాలు ఏవి? అని ప్రశ్నించడం ఏం బాగుంటుంది? అని నారాయణరావు ప్రశ్నించారు

సన్యాసులు నాలుగు రకాలు.[1] 1. కుటీకచ, 2. బహూదక, 3. హంస, 4. పరమహంస. మొదటి ముగ్గురు ఈనాడు లేరు. పరమహంస లున్నారు. వీరిలోకూడ వర్గాలున్నాయి. 1. వివిడిషు పరమహంసలు, 2. విద్వత్ పరమ హంసలు. శాస్త్రవాసన లేక జ్ఞానోపదేశం కానీ, లేక విరాగమాత్రంచేత సన్యాసం పొంది దండకమండలాలు ధరించి గురువుల దగ్గరకు వెళ్ళి ఉపదేశం పొంది శాస్త్రశ్రవణం చేసేవారిని వివిదిషు పరమహంసలంటారు. శాస్త్రజ్ఞానం కలిగి, జ్ఞానోపదేశం పొంది పరిపక్వబుద్ధిచే సన్యసించి దండకమండలాలు స్వీకరించకుండానే లేక స్వీకరించి విడిచేవారిని విద్వత్పరమహంసలంటారు. సాధారణంగా వీరినే పరమహంస పరివ్రాజకులనీ, అవధూతలనీ, పరమహంసావధూతలనీ, తురీయాతీతావధూతలనీ, అతివర్ణాశ్రములనీ అంటారు. వీరందరూ విదండులే.

శ్లో॥ తీర్థాశ్రమ వనారణ్యాగిరిపర్వత సాగరాః
సరస్వతీ భారతీచ, పురీనామానివై దశ

—అని 'శబ్దకల్పద్రుమం' చెప్తుంది. అంటే సన్యాసులు పదివిధాలని అర్థం.

1. ఆంధ్ర ధర్మసార సంగ్రహం - శ్రీ కొల్లూరి కామశాస్త్రి.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్లో॥ అవధూతాశ్రమో దేవీకలౌ సన్యాస ఉచ్యతే
భైక్షుకీ వ్యాశ్రమోదేవి వేదోక్తం దండధారణం
కలౌనాస్త్యేన వివాహ్యేగమ మార్గేణ
కలౌనాస్తి గతిప్రియే

(కలిలో సన్యాసాన్ని అవధూతాశ్రమం అంటారు. కలిలో వేదోక్త సన్యాసం లేదు. ఆగమమార్గం తప్ప కలిలో సన్యాసానికి మార్గమే లేదని మహానిర్వాణ తంత్రంలో చెప్పబడింది.) కలిలో అవధూతాశ్రమం తప్ప మరొకటి లేదని తెలుస్తుంది.

"కలౌపంచ నకుర్వీత భాతృజాయాక మండలుం"

పై శ్లోకవాక్యంవల్ల కలిలో సన్యాసమే నిషేధింపబడినట్లు తెలుస్తుంది. అటువంటప్పుడు శంకరాచార్యులవారు, మాధవాచార్యులవారు ఎలా సన్యసించారనే ప్రశ్న రావచ్చు. కానీ ఏదో ఒక పద్ధతి ప్రకారం సన్యసించి ఉంటారు. కానీ—

శ్లో॥ యతేస్తు సర్వవర్ణేభ్యో భిక్షావర్యా విధానతః"

దీనికర్థం- సన్యాసులు సర్వవర్ణములవారి దగ్గిర భిక్ష పొందవచ్చును. అంచేత పై శ్లోకానికి దీనికి అర్థవిప్రతిపత్తి కలుగుతుంది. కానీ

శ్లో॥ అవధూతస్త్వ నియమః పతితాభిశస్తవ
ర్జాన పూర్వకం సర్వవర్ణేష్వ జగరవృత్యా
హార పరస్స్వరూపాను సంధాన పరతః"- అని సన్యాసోపనిషత్తులో చెప్పబడింది. సర్వవర్ణముల దగ్గర భిక్ష పుచ్చుకొనేవారిని అవధూతలు అంటారు. కాబట్టి శంకరాచార్యులవారు సైతం అవధూతాశ్రమం ప్రకారం అయినా సన్యసించి ఉంటారు. ధర్మసింధుసారం ప్రకారం విద్వత్పరమహంసకు దండము వికల్పము. దానిని స్వీకరించినా విసర్జించినా తప్పులేదు అని తెలుస్తుంది.

అసలు సన్యాసం ఎందుకు? జన్మించిన మానవుడు కాలక్రమేణ గృహస్థాశ్రమాన్ని స్వీకరించి అనేక వికారాలకు, తాపత్రయాలకు లోనవుతాడు. అటువంటి మానవుడు ఏకాగ్రత కోసం, భగవంతునిపట్ల ధ్యాననిష్ఠకోసం సర్వం విస

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ర్జిస్తాడు అంటే అతడు జన్మించినప్పుడు ఏమీ లేకుండ ఎలా ప్రపంచంలోకి వచ్చాడో ఆలాగే నిర్వికారంగా ఉండడానికి అన్నీ పరిత్యజిస్తాడు. అంతేకాని దండకమండలాలు మోయడానికి, భిక్షలు సంపాదించడానికి కాదు.

సద్గురునివల్ల అన్ని విద్యలు పొందిన విద్వాంసుడు శిఖను, యజ్ఞోపవీతాన్ని, వస్త్రాన్ని విసర్జించి, మహావాక్యాల అర్ధస్వరూపాన్ని సంధానం చేస్తూ, పుట్టిననాటి రూపాన్ని పొంది చరిస్తూ ఉంటాడు అని పరమహంస పరివ్రాజకోపనిషత్తులో చెప్పబడింది ఇటువంటి వాళ్ళే విద్వత్పరమహంసలు. కానీ వైరాగ్యం వల్ల సన్యసించి గురువుదగ్గర ఉండేవారికి భిక్షాపాత్రము, దానిని భద్రపరచుకోవడానికి ఒక శిక్యం (ఉట్టి), ఆత్మసంరక్షణార్థం కానీ, యతి అని ఇతరులు తెలుసుకోవడానికి కానీ ఒక దండం, కౌపీనం, అంగవస్త్రం కలిగి ఉండాలని చెప్పారు. జ్ఞానం వచ్చిన తరువాత వీటిని విసర్జించవచ్చు. పైవారిని వివిదిష పరమహంసలంటారు. కాబట్టి దండం అజ్ఞానదశకు చిహ్నం అని తెలుస్తుంది. జ్ఞానికి దండం అవసరంలేదు. మన స్వాములవారు విద్వత్పరమహంసలని తెలుస్తుంది. అంచేత వీరు విదండులు. కాని వీరు పీఠాధిపత్యానికి అనర్హులు అనడం సముచితం కాదని నారాయణరావు తార్కిక శాస్త్రీయ దృక్పథాలతో పై విషయం వివరించినారు.

శ్లో॥ రుద్రాక్షమాలికా ధారిణేనమః భస్మోద్ధూలిత దేహవతే నమః
అక్షమాలా లసద్ధస్తాయనమః త్రిపుండ్రాంకిత మస్తకాయనమః

పై శ్లోకం శ్రీవిద్యారణ్యులవారి గురించి చెప్పబడింది. ఇందులో రుద్రాక్షమాలలు విభూతి, అక్షమాలలు, త్రిపుండ్రాలు మొదలైనవి చెప్పి; దండకమండలాల గురించి ఎందుకు చెప్పగూడదు? ఉంటే చెప్పేవారే కదా! లేవు కాబట్టి చెప్పలేదు. అంచేత విద్యారణ్యులవారు విదండులనే తెలుస్తుందని- నారాయణరావు వాదన.

మాధవాచార్యులవారు పరాశర మాధవీయంలో ఇలా చెప్పారు-

"కౌపీనదండ మాచ్ఛాదనం శరీరోప భోగార్థాయచ లోకస్యోపకారార్థా యచ పరిగ్రహేత్, తస్యనముఖ్యోస్తి కోముఖ్యయితిచేత్ అయం ముఖ్యం సదండం సశి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఖాచ్ఛాదనం రతిపరమహంసః, ఇతిబాధం, న్యాస్త్యే
వ విద్వత్పరమ హంసస్యబాహ్యయ ష్ట్యుపయోగః
అత ఏవ వాక్య శేషే జ్ఞానమేవ తాస్యదండం ఇత్యుక్తం

(కౌపీనదండాన్ని వస్త్రాన్ని తమ సౌఖ్యంకోసం లోకోపకారార్థం ధరిస్తాడు. కానీ అవి ముఖ్యం మాత్రం కావు. ఏది ముఖ్యమంటే పరమహంసకు దండం, శిఖ, వస్త్రం లేకపోవడమే ముఖ్యం. ఇది నిశ్చయం. విద్వత్పరమహంసకు వెదురు కఱ్ఱతో పనిలేదు. జ్ఞానమే అతని దండం అని చెప్పబడుతుంది)

అంచేత దండకమండలాలు కేవలం గుర్తుకోసమే కాని జ్ఞానానికి మోక్షానికి సహకారాలు కావు. పై చర్య సాహిత్యానికి సంబంధం లేకపోయినా శాస్త్ర పరిజ్ఞానంతో నారాయణరావు ఈ గ్రంథంలో విదండులు పీఠార్హులేనని సిద్ధాంతీకరించి తన అసమాన పాండితీ ప్రకర్షను వెల్లడించారు.

ఇటువంటి విమర్శక గ్రంథంలో కూడా సమకాలీన సంఘంలోని అవకతవకల్ని కూడ నారాయణరావు విమర్శించారు.

ఆనాటి సంఘంలో అసలు స్వాములేకాక కుహనాస్వాములు కూడ ఉండేవారు. స్వార్థపూరిత మనస్కులైన ఈ కపట స్వాములు ప్రజలను మోసంచేసి డబ్బు చేసుకొనేవారు. ఇటువంటి వారిని శ్రీ కందుకూరి వీరేశలింగం పంతులు గారు తమ గ్రంథాలల్లో సునిశితంగా విమర్శించారు.

2. మారుతము

నారాయణరావు రచించిన రెండవ విమర్శక గ్రంథం. రచనా కాలం 1910. శ్రీ విశ్వనాథ యజ్ఞేశ్వరశర్మగారు 'సదండ విదండ వివాదము' అనే నారాయణరావు గ్రంథం మీద 'దీపిక' అనే పేరుతో ఖండన గ్రంథం వ్రాయగా, సదరు గ్రంథాన్ని ఖండిస్తూ నారాయణరావు 'మారుతము' అనే గ్రంథాన్ని వ్రాశారు. పీచే గాలిముందు దీపం నిలవనేరదని భావం. చమత్కారం. వాయుదేవుడికి స్వపరభేదం ఉండదు. అంతటా సమబుద్ధి. 'అసంగోవాయు వచ్చరేత్'.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రంథంలో నారాయణరావు యజ్ఞేశ్వరశర్మగారి సంస్కృత భాషా పరిజ్ఞానాన్ని కూడ విమర్శించడం గమనార్హం.

శ్రీ యజ్ఞేశ్వరశర్మ సౌమ్య సంవత్సర చైత్ర శుద్ధ నవమినాడు కాకినాడ భీమేశ్వరస్వామివారి ఆలయంలో విదండుల పీఠాధిపత్యం గూర్చి సభ జరిగి నప్పుడు శ్రీ బోధానం భారతీస్వాముల వారి పీఠాధిపత్యాన్ని గూర్చి ప్రశ్నించారు. ఈ గ్రంథం సమగ్రంగా లభించకపోవడం విచారకరం. ఈ గ్రంథంవల్ల నారాయణరావు విమర్శనపాటవం, వారి సంస్కృత సాహితీ పటిమ సుస్పష్టం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

7
చరిత్ర గ్రంథాలు

1. ఢిల్లీ సామ్రాజ్యము
(ప్రాచీన, నవీన ఢిల్లీ సామ్రాజ్య చరిత్రము)

ఈ కాళ్ళకూరి నారాయణరావు రచించిన చారిత్రక గ్రంథాలలో ఇది మొదటిది. 1911లో మనోరంజని ముద్రాక్షరశాలలో ప్రచురితం. మనోరంజని పత్రికకు ఇది అనుబంధ గ్రంథం. జార్జి రాజసూయంవంటి ఉత్కృష్ట చారిత్రక గ్రంథం వ్రాసిన నారాయణరావు తనకున్న చరిత్ర విషయాభిలాషకొద్దీ ఢిల్లీ ముఖ్య పట్టణంగా చేసుకొని భారతదేశాన్ని పాలించిన రాజుల గురించి చారిత్రక సత్యాలతో నిర్దుష్టంగా వ్రాశారు. విజ్ఞాన చంద్రికా గ్రంథ మండలి పక్షాన శ్రీకొమర్రాజు లక్ష్మణరావుగారు కూడ 'ఢిల్లీ దర్బారు' అనే గ్రంథం 1911 లో ప్రచురించారు. ఢిల్లీ దర్బారుకు హాజరైన స్వదేశ సంస్థానాధిపతుల చరిత్రలు కూడా ఈ గ్రంథంలో ఆసక్తికరంగా గ్రంథకర్త వర్ణించారు.

నారాయణరావు ఈ గ్రంథాన్ని ఆనవాయితీగా శ్రీ బుద్ధిరాజు వీరభద్ర రావుగారికే అంకితం ఇచ్చారు. శ్రీ వీరభద్రరావు కుమారులు శ్రీ శాంతిభూషణ రావు జన్మించిన దానిని పురస్కరించుకొని దీన్ని అంకితం చేశారు.

నారాయణరావు ఈ గ్రంథాన్ని విషయ వైవిధ్యాన్నిబట్టి మూడు అధ్యాయాలుగా విభజించారు. అవి 1. ఆర్యపాలనము, 2. మహమ్మదీయ పాలనము, 3. పోర్చుగీసు పాలనము. ప్రతి అధ్యాయం విషయాన్నిబట్టి ప్రకరణాలుగా కూడా విభజించారు. ఆర్యపాలనలో మూడు ప్రకరణాలు, మహమ్మదీయ పాలనలో మూడు ప్రకరణాలు, పోర్చుగీసు పాలనలో రెండు ప్రకరణాలున్నాయి. ఆర్యులు సింధూనది ప్రాంతాలకు వలసవచ్చి స్థావరాలు ఏర్పరచుకోవడంతో కథావిషయం ప్రారంభమవుతుంది.

మొదట మనువు పుట్టాడనీ, ప్రజలు అతని నుండి ఉద్భవించడం మూలాన మనుష్యులయ్యారనీ ఈ విధంగా మనుజశబ్దానికి కవి వ్యుత్పత్తిని వివరించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆంగ్లేయ పండితులు కొందరు మనుజశబ్ద వ్యుత్పత్తివల్ల ఆదాము ఈవుం కథకు భంగం కలుగుతుందనే ఉద్దేశ్యంతో మనుజశబ్ద వ్యుత్పత్తిని ఖండించారు. మనువు తన రాజ్యాన్ని మూడు భాగాలుగా విభజించాడు. అవి బ్రహ్మావర్తము, బ్రహ్మఋషిదేశము, మధ్యదేశములు. బ్రహ్మావర్తం తానుంచుకొని తక్కిన రెండు ప్రదేశాలను ప్రియవ్రత, ఉత్తానపాదులకు ఇచ్చాడు. దానిని బట్టి నేటివరకు తండ్రికొడుకులు సమంగా పంచుకొనే ఆచారం వచ్చింది. మనువురాజ్యం సరస్వతి, ద్విషద్వతి నదుల మధ్య ఉండి యమునాతటం వరకు విస్తరించింది

మనువు తరువాత తన జ్యేష్ఠ కుమారుడు ప్రియవ్రతుడు తన రాజ్యాన్ని తన కుమారుడికిచ్చి తండ్రి సింహాసనానికి ప్రియవ్రతుడు వచ్చాడు. ఈ సంప్రదాయం అనుసరించే అప్పటినుంచి రాజ్యం జ్యేష్ఠపుత్రుడికి సంక్రమిస్తూ వచ్చింది.

ఈ దేశాన్ని భరతుడు పాలించడంవల్ల భరతఖండం అనే పేరు వచ్చింది. భరతుడు రాజ్యానికి వచ్చిన తరువాత దస్యులను నిర్మూలించాడు.

వైవస్వత మనువు పుత్రిక ఇల, ఇతని పుత్రుడు ఇక్ష్వాకుడు. ఇక్ష్వాకుడు సాకేతనగరం నిర్మించాడు ఇతడు సూర్యవంశరాజు అయినాడట. ఇలకుమారుడు బుధుడు. బుధునికి పురూరవుడు, పురూరవునికి ఆయువు, ఆయువునకు నహుషుడు, నహుషునికి యయాతి జన్మించారు. యయాతి శుక్రాచార్యుని కుమార్తె దేవయానిని వివాహమాడాడు. ఇది అనులోమవివాహం. ఇటువంటి వివాహాలు ఆనాడే ఉన్నట్లు చరిత్ర చెబుతుంది. యయాతి కుమారుడు పురు. ఇక్కడినుంచే వీరికి పురువంశమనే పేరువచ్చింది. ఈ వంశంలో భారత యుద్ధానంతరం జనమేజయుడు పాలించాడు. జనమేజయుని తల్లి అనంత. జనమేజయుడి కుమారుడు ప్రాచిన్వంతుడు. భరతుడు గంగానదీ తీరంలో 78 అశ్వమేధాలు, యమునానదీ తీరంలో 55 అశ్వమేధాలు చేసినట్లు తెలుస్తుంది.[1] భరతుని దగ్గరనుంచి భరతవంశం అనే

---

1. అశ్వమేధం గురించి శ్రుతి, స్మృతి ఐతిహాసిక వివరాలను విశిష్టతను కర్మకాండను శ్రీ కనపర్తి మార్కండేయశర్మగారు విపులంగా వివరించారు. చూడుము :- విజ్ఞాన సర్వస్వం (సం.) శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు, విజ్ఞానచంద్రికా గ్రంథమండలి (1918)

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పేరు చంద్రవంశీయులకు సంక్రమించింది. భరతుడికి సంతానం లేకపోగా బృహస్పతి తన కుమారుడగు వితథుణ్ణి ఇచ్చాడు. అది మొదలు వీరికి భారద్వాజ గోత్రం ఏర్పడింది. వితథుని కుమారుడు రంతిదేవుడు. ఇతడు దాన దయావీరాలకు నిలయం,

భరతుడికి నాలుగో తరంవాడు హస్తి మహారాజు, హస్తి మహారాజు తండ్రి సుహోత్రుడు, తల్లి సువర్ణ. హస్తి మహారాజే హస్తిపురం కట్టించాడు. ఇతడే తన పూర్వపు రాజధాని ప్రతిష్ఠానం నుంచి హస్తినాపురానికి మార్చింది. హస్తి మహారాజు మొదలు యుధిష్ఠిరుడి వరకు బ్రహ్మవర్తాన్ని పాలించిన భరత వంశ రాజులకు హస్తినాపురమే రాజధాని.

హస్తిపురం ఢిల్లీకాదు హస్తిపురం నుంచి ఢిల్లీకి 50-60 మైళ్ళ దూరం. హస్తిపురం యమునలో కలిసిపోయింది. హస్తి మహారాజుకి నాలుగోతరం వాడు సంవరణుడు.[1] సంవరుణుడి తండ్రి అజామీఢుడు, తల్లి కైకేయి. అజామీఢుని తరువాత కురుమహారాజు రాజ్యానికి వచ్చాడు. అజామీఢుని కుమారుడైన కురువు ద్వారానే కురువంశం అనే పేరు కూడ వచ్చింది. కురుక్షేత్రం ఈయన పేరుతో కట్టబడింది. దీనిని స్థానేశ్వరం అని కూడ అంటారు కురుమహారాజుకి ఎనిమిదవ తరంవాడు శంతన మహారాజు.

యుధిష్ఠిరుడు ఇంద్రప్రస్థాన్ని నిర్మించుకొన్నాడు. దీనిని ఢిల్లీ అంటారు "యుధిష్ఠిర మహారాజు నూతన సామ్రాజ్యమునేల స్థాపించెనో యది ఢిల్లీ సామ్రాజ్యమెట్లయ్యెనో - దానిని మన జార్జి చక్రవర్తిగా రెట్లు పొందిరో - మొదలగు విషయములను లోకమున కెఱిగించుటకే ఈ గ్రంథముద్దేశింపబడెను" (పుట. 9) అని ఈ గ్రంథ భూమికలో ఉంది.

కౌరవ పాండవుల గురించి వారి రాజ్యాధికారాన్ని గూర్చి నారాయణరావు సహేతుకంగా ప్రతిపాదించారు. ధృతరాష్ట్రుడు పెద్దవాడైనా జాత్యంధుడు కావడం మూలాన పాండురాజుకు ప్రజాభీష్టం మేరకు రాజ్యాభిషేకం భీష్ముడు చేయించాడు. కాసీ నన్నయభట్టు పొరపాటున ధృతరాష్ట్రుడు రాజ్యాభిషిక్తుడ

1. మహాభారతం ఆదిపర్వంలో తపతీసంవరణోపాఖ్యానం ఉంది. సూర్య తనయ తపతిని మోహించి సంవరణుండు వివాహమాడిన కథ.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

య్యాడని వ్రాశారు. అంచేత పాండవులు భాగం ఇమ్మని కోరడం భావ్యం కాదని నన్నయ భారతం ప్రకారం కొందరు వాదిస్తున్నారనీ కవి చెప్పుకొన్నారు. (12వ పుట) సంస్కృత భారతంలో పాండురాజే పట్టాభిషిక్తుడయినాడని స్పష్టంగా చెప్పబడిందని నారాయణరావు చెప్పారు. ఇది వీరి సూక్ష్మ పరిశీలనకు నిదర్శనం.

కౌరవ పాండవుల్ని గురించి చెప్తూ నారాయణరావు ఓ చమత్కార విషయం చెప్పారు. కుంతీమాద్రులు ఇద్దరూ విద్యాధికులట. తమ బిడ్డలకు దాదుల పాలు ఇప్పించే స్తోమత లేకపోవడం వల్ల తామే ఉగ్గుపాలు పోస్తూ వారికి చిన్ననాడే ఐకమత్యం. ఋజువర్తనం బోధించారట. ఈవిషయం మహాభారతంలో లేకపోయినా నారాయణరావుకి మహిళాలోకం పట్ల ఉన్న అభిమానం ఇందువల్ల ద్యోతకమవుతుంది.

యుధిష్ఠిరుని కాలంలో దేశంలో 56 విభాగాలున్నాయట. ఆయా విభాగాల విస్తీర్ణాన్ని కూడ కవి చెప్పారు. ఈ ప్రకరణంలో అప్పటి పట్టణాలు, రాజ్య పాలనం, యుద్ధాలు, సంఘస్థితి, జాతులు, విద్యా విధానం, స్త్రీల స్థితిగతులు మొదలైన విషయాలు వివరించబడ్డాయి.

ద్వితీయ ప్రకరణంలో ఓ చోట 23 వ పుటలో "తమ కుమారులకు యౌవనము వచ్చిన తోడనే రాజ్యభారము వారి మీదనుంచి తాము విశ్రాంతి గైకొని ఈశ్వర ధ్యానముచే జీవిత శేషమును గడుపుదురు. దీనిచే తండ్రులం జెఱగొను వారును నా కాలమునందు లేకపోయి" అంటారు. ఇది భారతదేశ చరిత్రలో కొందరు మహమ్మదీయ రాజులు రాజ్యాధికారం కోసం చేసిన దుష్టకార్యాలు కవి పరోక్షంగా ఎత్తిపొడవడమే. యుధిష్ఠిర మహారాజు క్రీ॥ పూ॥ 1220 - 1177 వరకు పాలించాడు.

పరీక్షిత్తు మహారాజు మరణాన్ని గురించి నారాయణరావు భారత కథకందె విలక్షణంగా వివరించారు. పరీక్షిత్తురాజైన తరువాత ఇతడో సారి వేటకు వేటకు వెళ్ళి అరణ్యంలో ఓ నాగజాతి వ్యక్తిని చంపాడట. అతని స్నేహితుడు ఓ ముని కుమారుడు పరీక్షిత్తు పై పగబట్టాడనీ నాగులను ప్రేరేపించాడనీ వీరి కథనం. నాగులు రాజును ఎదిరించే శక్తిలేక విషప్రయోగం చేసి చంపారట. ఇలా పరీక్షిత్తు మరణాన్ని కవి హేతుబద్ధం చేశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవి పృథ్వీరాజు చరిత్ర చెబుతూ ఈయన తన పెదతల్లి కుమారుడున్నూ ప్రబల శత్రువూ అయిన జయచంద్రుని పుత్రిక సంయుక్తను వివాహ మాడాడనీ ఇట్టి వివాహాలు ఆనాటి దేశాచార సమ్మతం అయి ఉండవచ్చని అన్నారు.[1] పృథ్వీరాజుతో హైందవ పాలన ముగిసి తురుష్కుల పాలన ప్రారంభమైంది.

మహమ్మదీయ పరిపాలనకు సంబంధించి చరిత్రలో మహమ్మదు జననం (క్రీ॥శ॥ 570) క్రీ॥శ॥ 622 లో మహమ్మదు మదీనాకు పారిపోవడం హిజారా శకం ప్రారంభం కావడం, ఓ శుక్రవారం మహమ్మదు మత పీఠం నెలకొల్పడం క్రీ॥శ॥ 669 లో హసేన్, హుసేన్‌ల వధ, వీరి సంస్మరణార్థం పీర్ల పండుగ, వీరు ఢిల్లీ సామ్రాజ్యాన్ని పాలించడం ఇవన్నీ మహమ్మదీయ పాలనలోని మొదటి ప్రకరణంగా కూర్చారు. (1193-1526)

ఓరుగంటి ప్రతాపరుద్రుణ్ణి చెరలో ఉంచినవాడున్నూ, మంత్రి యుగంధరుని మాయాజాలంలో పడ్డవాడు గ్యాసుద్దీన్ తుగ్లక్ అట. అప్పట్లో హిందువులకు మహమ్మదీయ మతమో లేక మరణమో తప్ప మరో గత్యంతరం లేదని కవి చెప్పారు.

బాల్యవివాహాలు, వితంతువుల శిరోముండనం మొదలైనవి మహమ్మదీయుల నుండి రక్షించుకోవడానికే ఏర్పాటు అయినవని రెండవ ప్రకరణంలో 1526-1707 కాలంనాటి చరిత్ర చెప్పారు.

మహమ్మదీయుల కాలం అనే అధ్యాయంలో మూడవ ప్రకరణంలో 1707-1859 మధ్యకాలం నాటి విశేషాలు చెప్పారు.

చివరి అధ్యాయంలో ఆంగ్లేయుల చరిత్ర ఉంది. క్రీ॥శ॥ 1770 లో షాఆలం సింహాసనం ఎక్కారు. క్రీ॥శ॥ 1803 లో ఇంగ్లీషు వారికి ఢిల్లీ వశమైంది. 1957 వరకు బహదూర్‌షా ఆంగ్లేయులనుంచి కప్పం తీసుకొంటు న్నాడట.

---

1. శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రిగారి 'పీరపూజ'లో ఈ విషయం ఆక్షేపించారు. శ్రీ కొమర్రాజువారివంటి సుప్రసిద్ధ చరిత్రవేత్తలు, ఐతిహాసిక పరిశోధకులు ఈవావి తప్పిన వివాహాన్ని ఎలా సమర్థిస్తారో తెలుసుకోవాలని చాల కుతూహలంతో ఎదురుచూశానని కూడ వారు స్వీయచరిత్రలో వ్రాశారు. చూ. అనుభవాలూ-జ్ఞాపకాలూనూ 2వ భాగం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సిపాయి తిరుగుబాటువల్ల విక్టోరియారాణి పాలన వచ్చింది. గవర్నరు జనరలు హోదాతోపాటు వైస్రాయిగా కూడ రాజ ప్రతినిధి భారతదేశ పాలన నిర్వహించడం జరిగింది.

లారెన్స్ ప్రభువు (1864-69) ఎల్గిన్ వెనుక రాజప్రతినిధి అయ్యాడు. ఇతడు లాహోరులో గొప్ప దర్బారు జరిపించి హిందువుల హృదయాలను ఆకట్టుకొనేలా హిందీలో ఉపన్యసించారు.

హిందూదేశాన్ని పాలించిన వైస్రాయిలను కవి ఈ గ్రంథంలో పేర్కొన్నారు.

మేయో	—	1869-72
నార్త్‌బ్రూక్	—	1872-76
లిట్టన్	—	1876-80
రిప్పన్	—	1880-84

ఈయనలాగా ప్రజల హృదయాలను ఆకర్షించినట్లు మరెవ్వరు ఆకర్షించలేకపోయారు.[1]

డఫ్రిన్	—	1884-88
లాన్స్‌డాన్	—	1888-94
రెండో ఎల్గిన్	—	1894-98
కర్జన్	—	1899-1906

1897 విక్టోరియా మహారాణి సింహాసనారోహణ వజ్రోత్సవం జరిగింది. 1901 జనవరి 22 ఆమె మరణం. అనంతరం ఇంగ్లాండు చక్రవర్తి అయిన ఎడ్వర్డు VII 1910 మే నెలలో మరణించాడు.

---

1. భారతదేశంలో స్థానిక స్వపరిపాలన ప్రవేశపెట్టి ఉదార రాజనీతిజ్ఞుడని ప్రశంస పొందాడు రిప్పన్ ప్రభువు. భారత జాతీయ కాంగ్రెస్‌కి బీజావాపం ఈయన పరిపాలన కాలంలోనే జరిగింది. ఈయన కలకత్తా విశ్వవిద్యాలయ స్నాతకోపన్యాసం ఆనాటి విద్యావంతుల్ని ఉత్తేజితుల్ని చేసింది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ గ్రంథంలో నారాయణరావు పంచమ జార్జి పట్టాభిషేకం గురించి కొంత చెప్పారు కనుక పట్టాభిషేకం కంటె ముందుగా వ్రాశారని తెలుస్తుంది. మొత్తం మీద ఈ గ్రంథం చారిత్రక విశేషాలతో చదువరులకు ఆనందాన్ని ప్రసాదించగలదు. నారాయణరావు సూక్ష్మపరిశీలన, సహేతుక విమర్శ, జ్ఞాన విజ్ఞానాలకు ఈ గ్రంథం ప్రతీక.

2 జార్జి రాజసూయము

ఇది నారాయణరావు రచించిన చారిత్రకగ్రంథాలలో రెండవది. వీరు మనోరంజని సంపాదకులుగా ఉన్నప్పుడు రచించిన గ్రంథం. మనోరంజనిలో 1911 జనవరి సంచికనుంచి ఈ పత్రిక ఆగిపోయే దాకా (1913) వెలువడిన సంచికలన్నింటిలోను ధారావాహికంగా ఈ గ్రంథం ప్రచురింపబడింది. ఒకవైపు మనోరంజని పాఠకులకోసం దీనిని ప్రకటిస్తూ ఉన్నా మరోవంక పుస్తకరూపంలో రావడం విశేషం. జార్జి రాజసూయాన్ని పాఠకలోకానికి వెంటనే తెలియజేయాలనేది నారాయణరావు ఉద్దేశ్యమని సులభంగా గుర్తించవచ్చు.

రాజసూయం అనగానే పాఠకులకు సంప్రదాయ బద్ధమైన అర్థం స్ఫురించకపోదు. సార్వభౌముడు సింహాసనా రూఢుడు కావడానికి జరిపే క్రతువును రాజసూయం అంటారు. బ్రిటిష్‌వారు సార్వభౌమాధికారంతో విశాల భూభాగాన్ని పాలించారనేది చారిత్రక సత్యం. ఇంచుమించు మన దేశాన్ని కూడ 200 సంవత్సరాలు పాలించారు. బ్రిటన్ రాజవంశీయుడైన జార్జి సింహాసనాన్ని అధిష్ఠించడం, దానికి సంబంధించిన వేడుకలు, ఉత్సవాలు ఇందులో ఉన్నాయి కాబట్టి కవి ఈ గ్రంథానికి జార్జి రాజసూయం అని నామకరణం చేశారు. ఈ సందర్భంలో జార్జి వంశీయుల గురించి ప్రస్తావించడం అనుచితమేమీ కాదు.

జార్జివంశం - పుట్టుపూర్వోత్తరాలు

1714 లో అనే అప్పటి ఇంగ్లండు రాణి మరణించడంవల్ల హానోవరు వంశానికి చెందిన (జర్మనీ) సోఫియారాణి కుమారుడు మూడవ జార్జి మొదటి జార్జి పేరుతో బ్రిటన్ దేశానికి రాజయ్యాడు. బ్రిటన్ దేశానికి వీరు ఓ విధంగా పరప్రభువులే. అప్పటిదాకా బ్రిటన్ దేశాన్ని పాలించిన 'స్టూవర్ట్' రాజవంశం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పూర్తిగా రాజ్యార్హత కోల్పోవడం వల్లనే హానోవరు వంశం బ్రిటన్ దేశానికి తిరుగులేని రాజవంశమైంది. బ్రిటన్ రాజకీయ చరిత్రలో ఇది ఓ గొప్ప మలుపు.

మొదటి జార్జికాలం నుంచే బ్రిటన్ దేశంలో ప్రజాస్వామ్యం ప్రారంభమైంది అంచేత బ్రిటన్ రాజులు నామమాత్ర మకుటాధిపులైనారు. ఇంగ్లాండు, వేల్సు, స్కాట్లాండు కలిసిన బ్రిటన్‌దేశం అటు తరువాత కాలంలో రవి అస్తమించని సామ్రాజ్యమైనదంటే ఓడలు ఒళ్లూ, బండ్లు ఓడలు సామ్యం స్ఫురిస్తుంది.

హానోవరు వంశ స్త్రీలు ప్రొటెస్టెంట్లు. జర్మనీలో హానోవరు పరగణాలకు వీరు ప్రభువులు. బ్రిటన్ దేశాన్ని పాలించే అప్పటి స్టూవర్ట్ వంశం ప్రభువుల్లో మొదటి వాడైన మొదటి జేమ్సురాజు దౌహిత్రి సోఫియా రాకుమారికి హానోవరు పరగణాలు పాలించిన ఓ రాజుతో వివాహం జరిగింది. సోఫియా రాకుమారుడు జార్జి. ఈయననే బ్రిటిష్ పార్లమెంటువారు ప్రభువుగా ఎన్నుకొన్నారు. అంచేత జార్జి 1714లో బ్రిటన్ రాజయ్యాడు. ఈ విధంగా విదేశీయమైన జార్జివంశం బ్రిటన్ రాజ పదవిని అవిచ్ఛిన్నంగా అలంకరించడం సాగుతుంది.

మొదటి జార్జి కుమారుడు రెండవజార్జి. పాలనాకాలం 1727-1760.

రెండవ జార్జి మనుమడు మూడవ జార్జి 1760-1820 దాకా పాలించాడు.

మూడవ జార్జి కుమారుడు నాలుగవ జార్జి 1820-1830 వరకు పాలించాడు.

నాలుగవ జార్జికి సంతానం లేదు. ఇతని తమ్ముని కుమారుడు విలియమ్. ఈయన నాలుగవ విలియమ్ పేరుతో 1830-37 వరకు పాలిచాడు.

నాలుగవ విలియమ్‌కి సంతానంలేదు. అందువల్ల ఇతని సోదరుని కుమార్తె విక్టోరియా మహారాణి అయింది. ఈమె 1837-1901 వరకు పాలించింది.

విక్టోరియారాణి కుమారుడు ఏడవ ఎడ్వర్డ్ 1901-10 వరకు పాలించాడు.

ఎడ్వర్డ్ అనంతరం ఆయన కుమారుడు ఐదవ జార్జి 1910-36 వరకు పాలించాడు. ఈయన పట్టాభిషేకోత్సవమే ఈ గ్రంథంలోని విషయం. అసలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజసూయం అని ఈ గ్రంథానికి ఎందుకు పేరు పెట్టారో చర్చించే ముందు స్థూలంగా గ్రంథంలోని కథాంశం తెలుసుకోవాలి.

22 6-1911 న జార్జి సార్వభౌముని పట్టాభిషేకం నిశ్చయింపబడింది. ఈ ఉత్సవానికి 45 లక్షలు ఖర్చుపెట్టడానికి ఇంగ్లాండు ప్రభుత్వం నిర్ణయించింది. ఉత్సవ స్థలం లండన్ నగరం. పట్టాభిషేకం వెస్ట్ మినిష్టర్ అబీ అనే దేవాలయంలో జరగడానికి సంకల్పించబడింది. ఆలయానికి వెళ్ళడానికి జార్జి చక్రవర్తి ఆనాడు రాజ ప్రతినిధులు, రాయబారులు పౌరులు వెంట నడవగా బకింగ్ హాము భవనంనుంచి బయలుదేరారు జార్జి చక్రవర్తి మేరీ చక్రవర్తినితోసహా వంది మాగధులు ముందు నడుస్తుండగా, రాజఖడ్గం, బైబిలు, రాజ బిరుదాలు, శిలువ, కిరీటము మొదలైన వాటితో రాజపురోహితులు వెనక నడువగా ఆలయం ప్రవేశించారు

జార్జి దంపతులు అభిషేక వస్త్రాలు ధరించి సింహాసనం ఎదుట మోకరించి భగవంతుని ప్రార్థించారు. అనంతరం కాంటర్బరీ ఆర్చిబిషప్ ప్రధాన రాజ పురోహితుడు మహారాజును సింహాసనం మీద కూర్చుండబెట్టారు. పురోహితుడు మహారాజును అందరికీ చూపిస్తూ 'ఇంగ్లాండు దేశం మహారాజు ఈయనే' అని బిగ్గరగా పలికారు. భగవంతుడు మహారాజును రక్షించుగాక అని ప్రజలు జయ జయ ధ్వానాలు చేశారు. న్యాయశాస్త్రబద్ధంగా, ధర్మబుద్ధితో రాజ్య పాలన చేస్తానని చక్రవర్తి ప్రమాణం చేశాడు.

ఆ తరువాత పురోహితుల వారు మహారాజుమీద తైలం చిలికి కిరీటాన్ని ఉంచారు. మేరీ మహారాణికి కూడ అభిషేకం నడిపించి సార్వభౌముని చెంత ఉండే సింహాసనం మీద పురోహితుడు కూర్చుండబెట్టాడు. అనంతరం సార్వభౌముడు తండ్రికి నమస్కరించారు. రాజదంపతులిరువురు వేరు వస్త్రాలు ధరించి బకింగ్‌హాముభవనం వెళ్లారు. ఇలా పట్టాభిషేకం ముగిసింది. అనంతరం ఉత్సవాలు ప్రారంభం. కేవలం వేడుకలు ఇంగ్లాండు వరకే పరిమితం కాలేదు భారతదేశంలో కూడ జరిగాయి. ఈ రెండు దేశాలలో జరిగిన వేడుకల సారాంశమే ఈ గ్రంథం.

లండన్ నగరంలో పట్టాభిషేకం జరిగిన నాడు ఆరోజు రెండువేల మందికి (గొప్పవారికి) విందు ఏర్పాటైంది. భారతదేశం నుంచి బరోడా, గ్వాలియర్,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బికనీర్, కూచ్‌బేహార్, పాటియాలా రాజులు లండన్ వెళ్ళారు. అనంతర జార్జి చక్రవర్తి భారతదేశం రావాలని నిశ్చయించుకొన్నారు.

సార్వభౌముని రాకను పురస్కరించుకొని భారతదేశంలో జరిగిన వేడుకలకు మేరలేదు. ఇక్కడే రాజసూయం 12-12-1911 న జరపాలని నిర్ణయింపబడింది. సన్నాహాలు ఏర్పాటు చేయడానికి రాజ ప్రతినిధికి వర్తమానాలు పంపబడ్డాయి.[1] ఈ సన్నాహాలకు 150 లక్షలు వెచ్చించాలని రాజ ప్రతినిధి హార్డింజ్ ప్రభువు నిశ్చయించుకొన్నారు. ఢిల్లీలోని ప్రభుత్వ భవనాలు అలంకృతమయినాయి.

నవంబరు 11 వ తేదీ మహారాజ్ఞితోసహా జార్జి సార్వభౌముడు బయలుదేరాడు. 'మదీనా' అనే నౌకలో నవంబరు 27 వ తేదీన హిందూదేశం సరిహద్దు సముద్ర ప్రాంతమైన 'ఏడిన్' రేవు చేరుకొన్నారు. డిసెంబర్ 2 వ తేదీ ఉదయం 10 గంటలకు రాజదంపతులు బొంబాయి రేవు చేరుకొన్నారు. ప్రభువుల వారికి రాజప్రతినిధులు పురప్రముఖులు అఖండ స్వాగతం చెప్పారు. సాయంత్రం మూడు గంటల ప్రాంతంలో చక్రవర్తి సముద్రతీర సభా మంటపంలోకి విచ్చేశారు. ప్రజలు తండోపతండాలుగా ఆయనను దర్శించుకొన్నారు.

అనంతరం బొంబాయి పట్టణ సభాపతులు సర్. ఫిరోజిషా మెహతాగారు సన్మాన పత్రం చదివారు. సాయంత్రం 4-30 లకు సార్వభౌముని ఊరేగింపు జరిగింది.

డిసెంబరు 4 వ తేదీ ఉదయం సార్వభౌముని కోసం బాలల విన్యాసాలు, ఈవ్ వేడుకలు జరిగాయి. డిసెంబరు 5 వ తేదీ రాజ దంపతులు ఎలిఫెంటా గుహల్ని సందర్శించారు. ఆరోజే 10-45 లకు రాజ దంపతులు ఢిల్లీ బయలుదేరారు. సార్వభౌముని రాకవల్ల ఢిల్లీ నగరం ఆనందాబ్ధిలో ఓలలాడింది. డిసెం

1. కొండా వెంకటప్పయ్య పంతులుగారి స్వీయచరిత్రలో ఢిల్లీలో పంచమ జార్జి పట్టాభిషేకం మహోత్సవం విపులంగా వర్ణితం. గుంటూరు నుంచి ఈయన కూడ వెళ్ళారు. జామా మసీదు మెట్లమీద 9 రూపాయల టిక్కెట్టు కొనుక్కొని నిలుచునే తావు తాము సంపాదించినట్లు స్వీయ చరిత్రలో చెప్పారు వెంకటప్పయ్య పంతులుగారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

బరు 7 వ తారీఖున ఉదయం సార్వభౌముడు ఢిల్లీ చేరారు. వైస్రాయి హార్డింజ్ ప్రభువు సకుటుంబంగా స్వాగతం పలికారు రాజ దంపతులను విడిది గృహానికి తీసుకొని వెళ్ళారు. స్వదేశ సంస్థానాధిపతులు ఎందరో ప్రభువుల వారిని దర్శించుకొన్నారు. ఆరోజు రాజదంపతులు సన్మాన సభా భవనం ప్రవేశించిన తరువాత సన్మాన సంఘాధ్యక్షులు జంకిన్స్ దొరగారు సన్మాన పత్రాన్ని చదివారు. జార్జి ప్రభువు అందుకు కృతజ్ఞతలు తెలిపారు.

మరుసటిరోజు సార్వభౌముడు ఉదయం పూట స్వదేశ సంస్థానాధి పతులతో ఇష్టాగోష్ఠి జరిపారు. ఆ రోజు మధ్యాహ్నమే ఎడ్వర్డ్ సార్వభౌముని స్మారక చిహ్నం శంకుస్థాపన జరిగింది.

డిసెంబరు 9 శనివారం మధ్యాహ్నం చక్రవర్తిని గారిని గౌరవించడానికి ఓ సభ ఏర్పాటయింది. కార్యనిర్వాహకులు స్త్రీలు మాత్రమే. మహారాజుల సతీమణులు, శాసన నిర్మాణ సభా సభ్యుల భార్యలు సమావేశానికి హాజరయ్యారు.

డిసెంబరు 10 ఆదివారం సార్వభౌములవారు సైనిక శిబిరంలో ప్రార్థనలు; మధ్యాహ్నం పోలో ఆట సంవీక్షణ.

విరోధికృతు నామ సంవత్సర బహుళ సప్తమీ మంగళవారం (12-12-1911) జార్జి సార్వభౌముని రాజసూయం జరిగింది. ఎవరి అంతస్తుకు తగ్గట్టు వారికి ఉచితాసనాలు వేయబడ్డాయి. దాదాపు రెండు లక్షల ప్రేక్షకులు వచ్చారు. అర్చా మహారాజు కుమారుడు భీమసింగు, భరతపుర మహారాజు కుమారుడు కృష్ణసింగు, భూపాల్‌బేగం రాణిగారి మనుమడు హిందం జఫాన్‌ఖాను ఇందూరు మహారాజ కుమారుడు విశ్వేశ్వరసింగు, బికనీర్ మహారాజ కుమారుడు వీరందరు సార్వభౌముడు ధరించిన రాజసూయపు దుస్తులు తాలూకు చెంగులు నేల జీరాడకుండ తలకోవైపున పట్టుకొన్నారు.

ఫరీదుకోట మహారాజు కుమారుడు, రీవా మహారాజు కుమారుడు, మేరీ మహారాజ్ఞి దుస్తుల చెంగులు పట్టుకొన్నారు. అర్చారాజ్యం కుమారసింగు, పాటి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

యాల మహారాజ కుమారుడు రాజప్రతినిధుల దుస్తులు పట్టుకొన్నారు.[1] భూపాల్ బేగంగారి రెండవ మనుమడు రఫీకల్లాఖాను హార్డింజ్ దొరసానిగారి దుస్తుల చెంగులు పట్టుకొన్నారు. ఈ విధంగా సభాప్రవేశం జరిగిన తరువాత మధ్యాహ్నం 12 గంటలకు సార్వభౌముని రాజసూయం ప్రారంభమైంది. సార్వభౌముని ప్రసంగంలో తనకు ఇంతటి ఘనసన్మానం చేసిన రాజులకు పౌరులకు, హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

రాజసూయంలో ముఖ్యాధ్యాయమైన సార్వభౌమ పాద నమస్కారం తంతు ప్రారంభమయింది. మొదట రాజప్రతినిధి హార్డింజ్ సార్వభౌముని ఎదుటకు వచ్చి మూడుసారులు వంగి పాదాభివందనం చేసి వెళ్ళారు. అనంతరం సర్వసేనాధిపతి, పిమ్మట రాజప్రతినిధులు, మంత్రులు, ఆ తరువాత తమ తమ స్థాయీ భేదాలననుసరించి వరుస క్రమంలో స్వదేశ మహారాజులు సార్వభౌమునికి పాదాభివందనం చేస్తుండగా వారి గురించి హార్డింజ్ ప్రభువులవారు సార్వభౌమునికి వివరిస్తూ వచ్చారు. ఇలా నమస్కారం చేయడంలో ఓ ప్రత్యేకత ఉంది. నమస్కరించిన స్వదేశ సంస్థానాధీశ్వరులు తమ పశ్చాద్భాగం అగుపించకుండ వెనక్కి అడుగులు వేస్తూ వెళ్లాలి.

స్వదేశ సంస్థానాధిపతులు 27 గురు చక్రవర్తికి మోకరిల్లే వేడుకలో పాల్గొన్నారు. నిజాం నవాబు ఉస్మానాలీఖాన్ నుంచి విజయనగరం ఆనంద గజపతి వరకు ఈ అభివాదాలు చేసినవారే. ఈ ఉత్సవాలు పురస్కరించుకొని భారతదేశంలో ఊరూరా వాడవాడలా తత్సంబంధమైన ఉత్సవాలు ఏర్పాటు చేయబడ్డాయి.

కాకినాడలో కూడా ఈ వేడుకలు జరిగాయి. ఈ ఉత్సవ సభలో పిఠాపురం, పోలవరం సంస్థానాధిపతులు, ఆంగ్లేయులు, దివాన్ బహద్దర్ దరుసేటి

1. నిజాము నవాబుగారు ప్రత్యేక రైలులో ఢిల్లీ చేరినట్లును, పట్టాభిషేకోత్సవం ఊరేగింపులో తనను ముందు వరుసలో ఉంచనందుకు అలిగి తిరుగు ప్రయాణానికి సిద్ధంకాగా హార్డింజ్ ఆయన అలక తీర్చి పూర్వ నిర్ణయాన్ని మార్చి ముందువరుసలో నిజాంకు స్థానం కల్పించినట్లు శ్రీ కొండా వెంకటప్పయ్య పంతులుగారు స్వీయ చరిత్రలో ప్రస్తావించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శేషగిరిరావు వంటి న్యాయవాదులు, రావుబహదూర్ సూర్యనారాయణమూర్తి, రావుసాహెబ్ పైడా వేంకటా చలపతి మొదలైనవారు హాజరయ్యారు మండలకర గ్రాహి అధ్యక్షత వహించారు ఈ సమయంలో నారాయణరావు చక్రవర్తిమీద పద్యాలు వ్రాసినట్లు (అవి అలభ్యం) ఈ గ్రంథంలో తెలుపుకొన్నారు. అనంతరం అన్నదానం జరిగింది.

కృష్ణా జిల్లాలో గన్నవరం గ్రామంలో అభినందన సభ ఏర్పాటయింది. శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారు అధ్యక్షత వహించారు. అన్నదానం కూడా జరిగింది.

జార్జి సార్వభౌముని పట్టాభిషేకానంతరం 10 సంవత్సరాల తరువాత భారతదేశంలో రాజకీయాలు విపరీతంగా మారిపోయాయి. అంతకుముందు వచ్చిన సిపాయిల కలహం (1857) కేవలం స్వదేశీ సంస్థానాధీశ్వరులకు బ్రిటీష్ సార్వభౌమత్వానికి జరిగిన అంతఃకలహంగానే భారతీయులు భావించారు. కానీ తిలక్, గాంధీ మహాత్ములవంటి అతిరథులు రంగప్రవేశం చేసిన తరువాత భారతదేశంలో రాజకీయం ఓ క్రొత్తమలుపు తిరిగింది. అనంతర కాలంలో ఆంగ్లేయులు భారతదేశాన్ని విడిచిపెట్టవలసి వచ్చింది.

1919 నాటికి నారాయణవు గొప్ప జాతీయ వాదిగా మారిపోయారు. అప్పటి నుంచే వీరిలో ఆంగ్లేయుల పట్ల విముఖత్వం చోటు చేసుకొంది. బహుశః జలియన్‌వాలాబాగ్ ఉదంతం వీరిని కలచివేసి ఉండవచ్చు. పద్మవ్యూహం నాటకంలో పైన చెప్పిన విషయం స్పష్టమవుతుంది కాని 'జార్జి రాజసూయం' నాటికి నారాయణరావు గొప్ప ఆంగ్ల ప్రభుత్వాభిమాని అందుకు నిదర్శనం ఈ గ్రంథమే.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

8
వ్యాసావళి

మనోరంజని సంపాదకులైన నారాయణరావు అనేక విషయాల మీద అద్భుత వ్యాసాలు వెలయించారు. వీరి వ్యాసాలు పాండితీ ప్రకర్షకు, సునిశిత హాస్యానికి, సంఘ సంస్కరణ ప్రియత్వానికి మేలి బంతులు. ఇక ఆ వ్యాసాలు పరిశీలిద్దాము.

1. ఇటలీ తుర్కీ యుద్ధము

1911 అక్టోబరు నెం మనోరంజనిలో ప్రచురింపబడ్డ ప్రథమ వ్యాసం ఇది. ఇటలీ తుర్కీ వారికి జరిగిన యుద్ధం; దాని ఫలితాలు ఇందులో చెప్ప బడ్డాయి.

ఉత్తరాఫ్రికాలో 'ట్రిపోలీ' అనే చిన్నదేశం ఉంది. దీనిని 10-12 శతాబ్దాల నుండి అరబ్బులు పాలిస్తున్నారు. తుర్కీ సుల్తాను దీనికి ప్రభువు. ట్రిపోలీలో ఇటలీ వర్తకులు చాలమంది ఉండేవారు. ట్రిపోలీలో తమకు సంరక్షణ లేదని తమకు భద్రత కల్పించకపోతే దేశాన్ని వశం చేసుకొంటామనీ ఇటలీ వర్తకులు సుల్తానును బెదిరిస్తూ తమ తాఖీదును తెలియజేశారు. కోపించిన సుల్తాను ఇటలీ వర్తకుల ప్రాబల్యాన్ని తగ్గించడానికి ప్రయత్నం చేశాడు. అంతేగాక తుర్కీ వారు ఓ ఇటలీ దేశస్థుని మహమ్మదీయ మతంలో కలుపు కొన్నారట. ఇది ఇటలీ వారికి కోపకారణమై యుద్ధం ప్రకటించారు. బలవంతులైన ఇటలీవారికి సైన్యాధికారి జనరల్ 'జీని'.

అంతలోనే సుల్తాను దగ్గిర పనిచేసే చాలా మంది ఆంగ్లేయులు తమ తమ పనులు మానుకొని స్వదేశాలకు వెళ్ళిపోయారు. ఇటలీరాజు 'ఇమాన్యుయల్' యుద్ధ సన్నద్ధుడయ్యాడు, తుర్కీసుల్తాను ఆఖరి నిముషంలో సంధికోసం ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. యుద్ధం అనివార్యమైంది. 1911 అక్టోబరు 6వ తేదీ ఇటలీ సైన్యం సుల్తాను కోట ఆక్రమించుకొన్నారు. ఇది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఇలా ఉంటే ఈ యుద్ధానికి టర్కీపట్ల సానుభూతి తెలుపుతూ కలకత్తా, మద్రాసులలో మహమ్మదీయులు జార్జి చక్రవర్తికి ఇటలీ దేశస్థుల విషయమై విజ్ఞాపన పంపుకొన్నారట. ఇటలీ దేశంలో తయారై మన దేశానికి వచ్చిన వస్తువుల్ని బహిష్కరించారట. ఆనాటి ప్రీవీకౌన్సిలు మెంబరైన శ్రీ అమరాలీ గారు 'ఇది ఇటలీ తుర్కీ యుద్ధమని కాక క్రైస్తవ మహమ్మదీయ యుద్ధమని భావింపబడునని వ్రాసినారట'—ఇదీ వ్యాసంలోని సారాంశం.

2. శ్రీ సరస్వతీ గాన సభ-కాకినాడ

ఇది అక్టోబరు 1911 సంచికలోనే ప్రకటితం. ఈ సంవత్సరం ఆశ్వయుజ శుక్ల పాడ్యమి మొదలు నవమి వరకు కాకినాడలో ఎనిమిదవ వార్షిక సభలు జయప్రదంగా జరిగాయి. శనివారం ప్రారంభమై ఆపై వచ్చిన ఆదివారం దాకా గాన సభలు జరిగాయి. అందులోని విశేషాలను నారాయణరావు ఈ వ్యాసంలో చెప్పారు. చివరి ఆదివారం శ్రీ ఆదిభట్ల నారాయణదాసు గారు హరికథ చెప్పారు. బుధవారం రోజు వైద్యనాథ అయ్యరుగారి గాత్ర కచేరీ జరిగింది. సభ చాల రసవత్తరంగా నడిచిందట. ఈ సభ 8 సంవత్సరాల క్రితం స్థాపింపబడిందట. మ.రా.రా. శ్రీ రావు బహదూరు కొమ్మారెడ్డి సూర్యనారాయణ మూర్తి నాయుడుగారికి సంగీతం అంటే చాల ఇష్టమట. సంగీతమే కాక సాహిత్యానికి కూడ పోల వరం జమీందారు గారి లాంటివారు పూను కొంటే బాగుంటుందని ఈ వ్యాసంలో నారాయణరావు పేర్కొన్నారు. సూర్యనారాయణ మూర్తి గారిని అభినందిస్తూ వ్రాసిన వ్యాసం ఇది. నారాయణరావు 'కాకినాడ కథా సంగ్రహం' అనే గ్రంథం కూడ వ్రాసినట్లు వ్యాసంలో చెప్పుకొన్నారు. కానీ అది అలభ్యం.

3. రామాయణ రహస్యము

రామాయణానికి సంబంధించిన అనేక విషయాలు నారాయణరావు సూక్ష్మాతి సూక్ష్మంగా పరిశీలించి ఈ వ్యాసాన్ని రచించారు. 1911న నవంబరు సంచిక నుండి ఈ వ్యాసం ప్రారంభమైంది. గౌతమీ గ్రంథాలయంలో అన్ని సంచికలు లభించక పోవడంవల్ల కవి వెలయించిన సంపూర్ణ వ్యాస స్వరూపం అర్థం కాకుండా ఉంది. బహుశః ఈ వ్యాసం 1912 జూన్ వరకు ధారావాహికంగా

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వచ్చి ఉండవచ్చు, జూన్ 1912 లోపల వచ్చిన సంచికలలో కొన్నిటిలో ఈ వ్యాసం ఏకారణాల వల్లనో కవి ప్రచురించలేదు. జనవరి, ఫిబ్రవరి మాసాల ప్రతికల్లో ఈ వ్యాసం ప్రచురించలేదు. డిసెంబరు, మార్చి, జూన్, సంచికలు అలభ్యాలు. బహుశః ఈ మూడు సంచికల్లో ప్రకటించి ఉండవచ్చు. మొత్తం మీద 1911 నవంబరు సంచిక ఏప్రిల్, మే, ఈ మూడు సంచికల్లో ఉన్న ఈ అసంపూర్ణ వ్యాసం పరిశీలనార్హం.

వాల్మీకికిఁ బూర్వము పద్యకవిత్వము కలదా—లేదా?

ఈ శీర్షిక క్రింద నారాయణరావు సహేతుకంగా తన సిద్ధాంతాన్ని ప్రతిపాదించారు. వాల్మీకికి పూర్వం సంస్కృతంలో కవిత్వం ఉందని చెప్పారు. బోయను వాల్మీకి శపించాడు. వాడు విగత జీవుడయినాడు. వాల్మీకి తన వెంట ఉన్న శిష్యునితో....

శ్లో॥ పాద బద్ధో క్షర సమ, స్తంత్రీలయ సమన్వితః
శోకార్త స్య ప్రవృత్తోయే, శ్లో కోభవతునాన్యథా

(క్రౌంచ పక్షి మిధునము గూర్చి కలిగిన శోకార్తివే నానోటి నుండి వెలువడిన శాపాక్షరములు సమానాక్షరములు గల నాలుగు పాదములతో తంత్రీలయాన్వితమగు శ్లోకమయ్యెను)

వాల్మీకి ఆశ్రమానికి వచ్చిన తరువాత రామచరిత్రం వ్రాయమని వాల్మీకిని బ్రహ్మ కోరాడు. పద్యానికి నాలుగు పాదాలనీ, ప్రతిపాదంలోను సమానాక్షరాలుంటా యనీ, పై శ్లోకం భావన. అసలు పద్యమే లేకపోతే వాల్మీకి పై విషయం ఎలా చెప్పి ఉంటాడు అని కవి ప్రశ్నిస్తున్నాడు, 'తంత్రీలయాన్వితమగు శ్లోకములు' అనడంవల్ల వాల్మీకి కంటే పూర్వం శ్లోకాలు వ్రాసే వారనీ, వాటిని లయాన్వితంగా పాడుకోనే వారనీ తెలుస్తుంది గదా! అటువంటప్పుడు వాల్మీకి కంటే ముందు శ్లోకాలు లేవనడం, కవిత్వం లేదనడం సమంజసంకాదని నారాయణరావు ఉద్దేశ్యం.

రామాయణమునకుఁ బూర్వము గ్రంథములుకలవా?—లేవా?

ఉత్తర కాండము 94వ సర్గలో శ్రీరాముని సభకు శాస్త్రజ్ఞులు, పురాణజ్ఞులు వైదిక, లౌకిక, ఛందశాస్త్రజ్ఞులు వృత్త సూత్రజ్ఞులు, గీత వృత్తజ్ఞులు, చిత్రాది

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కవిత్వజ్ఞులు వచ్చినట్లు చెప్పిన ఓ శ్లోకం ఉంది. ఇందువల్ల రామాయణానికి పూర్వం గ్రంథాలున్నాయని కవి సిద్ధాంతీకరించారు.

కావ్యములలో నైన రామాయణము మొదటిదియగునా?

అయోధ్యానగర వర్ణనంలో 'వధూనాటక సంఘైశ్చ యుక్తాం సర్వతః పురీం' (ఎల్లయెడ ను స్త్రీ నాటక సంఘములలో గూడియున్న అయోధ్య) అనే ప్రస్తావనబట్టి అప్పటికే దృశ్య కావ్యములున్నట్లు తెలుస్తుంది. అంచేత సాహిత్య ప్రక్రియల్లో శ్రేష్ఠమైన దృశ్య కావ్యాలే ఆనాటికి ఉండగా రామాయణం ఆది కావ్యం ఎలా అవుతుందని కవి ప్రశ్న.

రామాయణ కావ్య రచనకు లేదా కథకు గల మూలాధారాన్ని కూడా కవి విమర్శించారు. నారదుడు వచ్చి కథ వ్రాయమన్నట్లు, అతడు క్రౌంచ మిథున వియోగ సంఘటనానంతరం వాల్మీకి ఆశ్రమానికి రాగా బ్రహ్మ ఆయనను నారదుడు చెప్పినట్లుగా రామ కథను వ్రాయమన్నట్లు రామాయణంలో ఉంది, దీనిని కవి విమర్శించారు.

'బుద్ధ జాతకములు' అనే జాతక కథల సంపుటాలలో రామాయణం గూర్చికొన్ని కథలు రెండు జాతకాలలో ఉన్నాయి మొదటిది 'దేవధామ జాతకము' రెండవది 'దశరథ జాతకము' ఈ రెండు కథల్లో కొంత రామాయణం కథ ఉంది.

దశరథ జాతకము

దశరథుడు వారణాసిపుర చక్రవర్తి. రామలక్ష్మణులు ఈయన కుమారులు. సీత పుత్రిక. భార్య చనిపోగా దశరథుడు రెండో స్త్రీని వివాహమాడాడు. ఈమెకు పుట్టినవాడు భరతుడు. ఒకప్పుడు ఏదో సందర్భంలో రెండు వరాలు కోరుకొమ్మని భార్యను అడిగాడు. భరతునికి ఎనిమిది సంవత్సరాలు వచ్చిన తరువాత వరాలు జ్ఞప్తికి తెచ్చుకొని రాజ్యాన్ని తనకిమ్మని అడిగింది. దశరథుడు అంగీకరించలేదు. కానీ భార్య రామునిపట్ల ఏదైనా ద్రోహం చేస్తుందన్న భయంతో పన్నెండు సంవత్సరాలు రామలక్ష్మణులను అడవికి వెళ్ళమని తిరిగి వచ్చి రాజ్యాన్నేలు కొమ్మని దశరథుడు రాముని కోరాడు. తండ్రి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆజ్ఞకు బద్ధుడైన రాముడు సీతాలక్ష్మణులతోసహా హిమాలయాలకు వెళ్ళాడు. అనంతరం తొమ్మిది సంవత్సరాలకు దశరథుడు దివంగతుడు కాగా భరతుడు రాముని వెదుక్కుంటూ వచ్చి నగరానికి రమ్మని కోరితే సమయం ఇంకావుందనీ, ప్రస్తుతంరాననీ చెప్పి భరతుని అభ్యర్థన మేరకు రాముడు పాదుకలను ఇస్తాడు. అనంతరం వనవాసం పూర్తి చేసుకొన్న రాముడు నగరానికి వచ్చి రాజ్యాభిషిక్తుడై పదకొండు వేల సంవత్సరాలు పాలించాడు.

4. కాంచీ నగర పండిత మహాసభ

ఈ వ్యాసం ఫిబ్రవరి 1912 లో వెలువడింది. ఇదే సంవత్సరం వేసవి శెలవుల్లో మద్రాసులోని ప్రముఖులు కంచిలో పండితులు సభ ఏర్పాటు చేయాలనీ, అందులో ఈ క్రింది విషయాలు చర్చించాలనీ నిశ్చయించుకొన్నారు. 1. సంస్కృత విద్యాభ్యాసానికి ప్రోత్సాహం ఇవ్వడం. 2. సముద్రయానం. 3. మత బాహ్యులను తిరిగి హిందూ మతంలో చేర్చుకోవడం. 4. బాలికల వివాహ వయస్సు నిర్ణయించడం 5. వైదికాచారాలు. 6. హిందూ ధర్మశాస్త్రాల్లో చేయదగిన సవరణలు. 7. పండితులలో ఐకమత్యం సాధించడం.

అన్ని ప్రాంతాల నుంచి పండితుల్ని ఆహ్వానించాలని ఈ సభ వారు నిశ్చయించారు. మహారాజ రాజశ్రీ రావు బహదూర్ యం. రంగాచార్యులు ఎం ఏ. గారు అధ్యక్షులు.

పండితుల్లో ఐకమత్యం ఉంటే ఈ సభ జయప్రదం అయినట్లేనని కవి ఈ వ్యాసాన్ని ముగించారు. అప్పటి పండితులలో ఐకమత్యం లేదనీ, అందువల్ల సంఘానికి సంబంధించిన నియమాలు, కట్టుబాట్లు నిర్దేశించడంలో కృతకృత్యులు కాలేకపోతున్నారనీ నారాయణరావు ధ్వని గర్భితంగా చెప్పారు.

5. కొప్పరపు కవులు - కాకినాడ

ఈ వ్యాసం మే నెల 1912 లో కొంత భాగం (8 పుటలు) జూలై సంచికలలో కొంత భాగం ప్రచురితమైంది. కొప్పరపు కవులు కాకినాడ వచ్చారు. వారి ఆశు కవితా శక్తిని దర్శించిన నారాయణరావు వారిని ప్రశంసిస్తూ వ్రాసిన వ్యాసం ఇది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఏప్రిల్ మాసంలో గంజాము. వేంకటరత్నం పంతులు గారింట జరిగిన వివాహ మహోత్సవానికి సోదర కవులు వచ్చారు. ఆ రోజు దివాన్ బహదూర్ దురుసేటి శేషగిరిరావు ఈ కార్యక్రమానికి అధ్యక్షులు. కస్తూరి శివశంకర శాస్త్రి గారు కూడ వచ్చారు. జనం తండోపతండాలుగా వచ్చారు. సీతాకళ్యాణం గురించి ఆశువుగా కొప్పరపు కవులు ప్రబంధం చెప్పారు. దానిని గంజాము వేంకటరత్నము పంతులు గారికి అంకిత మిచ్చారు.

రెండు గంటలలో నాలుగైదు వందల పద్యాలు, శబ్దార్థాలంకారాలు, నవీన కల్పనలు, దుష్కర ప్రాసలు ఘటిస్తూ వివిధ ఛందస్సులలో పద్యాలు చెప్పారు.[1]

2-6-1912 పోలవరం జమీందారు గారు శ్రీ రాజా కొచ్చెర్ల కోట రామచంద్ర వేంకట కృష్ణారావు బహద్దర్‌గారు, రావుబహదూర్ కోమ్మారెడ్డి సూర్యనారాయణ మూర్తి నాయుడుగారు మొదలైన వారు విచ్చేసిన సభ కళాశాల భవనంలో జరిగింది. పోలవరం జమీం దారుగారు, బ్రహ్మశ్రీ వంకా వేంకట రత్న శాస్త్రిగారు సోదర కవులను ఆశువుగా భీష్ముని కథను ప్రబంధంగా చెప్పమన్నారు. జమీందారుగారికి అంకితం ఇస్తూ ప్రబంధాన్ని రెండు గంటల లోపల 5-6 వందల పద్యాలు చెప్పారు.

అనంతరం కాకినాడ పట్టణం గురించి మున్సిపాలిటీ గురించి చెప్పమంటే గంటకు 650 పద్యాలు చొప్పున సోదర కవులు చెప్పారు.

13-6-1912 జిల్లా కలెక్టర్ వాల్షు దొరవారు కాకినాడ నుంచి వెళ్ళే సందర్భంలో సభ జరిగింది. దురుసేటి శేషగిరిరావుగారు అధ్యక్షులు. వాల్షు దొరను, ఆయన శ్రీమతిని ప్రశంసిస్తూ సోదర కవులు ఆశుకవిత్వం చెప్పారు.

పోతా ప్రగ్గడ బ్రహ్మానందంగారింట్లో కూడా ఓ రోజు సభ జరిగింది. ఆంధ్ర పానిగా ప్రఖ్యాతిగాంచిన వారును, కాకినాడ కళాశాల పండితులు శ్రీపాడి వేంకట నారాయణ పాఠీగారు ఆ రోజు సభాధ్యక్షులు. సభ్యుల్లో కొందరు అభిమన్యు వధను, కొందరు కంసవధను అడిగారు. సోదర కవులు రెండింటినీ రెండు గంటల్లో 500 పద్యాల్లో ఆశువుగా చెప్పారు.

---

1. కొప్పరపు కవుల ఆశు కవిత్వాన్ని గురించి తల్లావఝ్ఝుల శివశంకర శాస్త్రి తన అనుభవాలలో పేర్కొన్నారు, 1936 ప్రతిభ సంచికలు,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాకినాడలోనే మరో రోజు సోదర కవులు రావు సాహెబ్. పి. వేంకటాచలపతి గారిని దర్శించి ఆశువుగా కవిత్వం చెప్పారు. మిగతా విషయం 15 జూలై 1912 మనోరంజనిలో ప్రకటితం.

ఈ వ్యాసం ప్రచురించే నాటికి శ్రీ తిరుపతి వేంకట కవులకు శ్రీకొప్పరపు సోదర కవులకు మధ్య వైషమ్యాలు తీవ్రంగా పెరిగినాయి. దాని ప్రభావం ఈ వ్యాసంలో చూడగలం. నారాయణరావు కొప్పరపు సోదర కవులను సమర్థించారు.

శ్రీ తిరుపతి కవులు అష్టావధాన, శతావధానాలు చేయడంలో జగత్ప్రసిద్ధులు. కొప్పరపు సోదర కవులు ఆశుకవిత్వం చెప్పడంలో అసాధారణ ప్రజ్ఞావంతులు. ఆశుకవిత్వం మంచిది కాదని తిరుపతి కవులు కొప్పరపు వారిని దృష్టిలో ఉంచుకొని చాలచోట్ల ముఖ్యంగా గుంటూరులో అన్నారు. అందుకు సమర్థనగా అప్పకవి ఉదాహరించిన పద్యాన్ని వల్లించారు. అంతేకాకుండా వీరు ఆశుకవిత్వం చెప్పకూడదనీ, పూర్వులు దానిని విమర్శించారనీ, దీని వల్ల లోకానికి ప్రయోజనం లేదనీ, భాష చెడిపోతుందనీ ఖండించారు. దీనిని ఈ వ్యాసంలో నారాయణరావు ఖండించారు.

ఆశుకవిత్వం చెప్పవచ్చునని అప్పకవి మరోచోట చెప్పిన పద్యాన్ని నారాయణరావు ఉటంకించారు. జక్కన, పెద్దన, రామకృష్ణుడు మొదలైన వారు తమకు ఆశుకవితా ప్రజ్ఞ ఉందని చెప్పుకొన్నట్లు ఈ సందర్భంలో నారాయణరావు గుర్తుచేశారు. ఆశుకవిత్వం వల్ల భాషపాడవుతుందని తిరుపతి కవులన్నారు. ఈ విమర్శకు ప్రతిగా నారాయణరావు అవధానం వల్లలో కానికి సాహిత్యానికి ప్రయోజనమేమిటని వారిని ప్రశ్నించారు. కత్తెర గురించి అవధానంలో తిరుపతి కవులు చెప్పిన పద్యాన్నీ, అదేవస్తువు గురించి సోదర కవులు ఆశువుగా చెప్పిన పద్యాన్నీ తమ వ్యాసంలో వెల్లడించి మంచి చెడ్డలు పాఠకులకే వదలి పెట్టారు.

తిరుపతి కవుల పద్యం

చ॥ రవికెల గుడ్డలున్ చొక్కల గుడ్డలు రంగుగ గుట్టెడు వారలకున్
సవరుగ దొర్లకు నెత్తుల మీదను క్షౌరముచేసెడి వారలకున్
భవనములందున దివ్వెల నెప్పుడు బాగొనరించెడు వారలకున్
మిపులుగ గత్తెరకా వలయుం జుమి మిత్రుడు వింటివె మేదినిలోన్

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కొప్పరపు కవుల పద్యం

కవిరాజ : ఇరువురు గూడి యొనర్చునెపం బనులెప్పుగిది న్నెఱ వేఱెడునో
ఇరువురు కాంతల సందునఁ గాంచుఁడ దెంత సుఖంపడఁ జాలునొయొ
క్కరునకు నొక్కరుఁడే గతిఁదోడ్పడఁ గావలెనో క్రియలందునఁగ
త్తెర మన కత్తెఱఁ గెల్ల వివేక నిధీ! తగ బోధ యొనర్చుజుమీ!!

పై రెండు పద్యాలు కవి ఉటంకించారంటే తిరుపతి కవులను ఖండించడమే. సోదర కవులను నారాయణరావు ఎలా ప్రశంసించారో ఈ వ్యాసంలో కవి చెప్పిన మాటల్లోనే చెప్తే బాగుంటుంది. "ఆ కవి చక్రవర్తులు ప్రతి సభయందును ప్రసిద్ధ కథ యొసఁగక, యే యితర భాషలోనిదైనఁ గ్రొత్త కథ నొసఁగి మాసామర్థ్యమును బరీక్షింపుఁడని సభ్యుల ధీకొని యడుగుచున్నారు. మీ కిష్ట మగు వర్ణనములను, నియమములను, గోరుఁడని గొంతెత్తిపలుకుచున్నారు. మీకేమేని సందియములున్నచోఁ జాటున ద్రోహపు మాటలాడక సభలో లేచి నిలువంబడి నిస్సంశయముగ మమ్మలనడుగుఁడని ఢంకా పయిదెబ్బఁ గొట్టి చెప్పుచున్నారు. యతి ప్రాసము లెంత మందునకయిన బోధపడునట్లుగా నాయాస్థలములలో నాఁగియేనుడువుచున్నారు. వ్యంగ్యములు, శ్లేషలు, నౌచిత్యములు మన్నగు విశేషములుండు పట్టులను, బ్రతి వారికి బోధపడుటకయి రెండేసి మూఁడేసి సారులు పఠించుచున్నారు. ఇట్టి స్థితిలో వారి సభకే పోకయు, బోయిన బెదవి మెదల్పకయు వెనుక వాదులాడుట తగునా"— ఈ మాటలు తిరుపతి కవులను విమర్శిస్తూ కవి చెప్పారనేది యథార్థం.

ఆశుకవిత్వంలో ఉపమ, ఉత్ప్రేక్షాది అలంకారాలుండవని తిరుపతి కవులు సోదర కవులను విమర్శించారు. దీనిని నారాయణరావు పూర్వపక్షం చేస్తూ కాకినాడ సభలో సోదరకవులు ఆశువుగా చెప్పిన కొన్ని పద్యాలు తమ వ్యాసంలో ఉటంకించారు. వాటిలో అలంకారాలున్నాయి. మచ్చుకు ఒకటి చూద్దాం. 'గంగ శరీర ధారిణియైన విధమిట్లు ప్రశంసింపబడెను.'

సీ॥ ఘన శిరోజౌఘమో కాకశైవాలమో
యను సందియం బింతయమర కుండ
నయనంబులో కాక నలిన పత్రంబులో
యను సందియం బింతయు నమకుండఁ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దళుకుఁ జూపులొ కాక బెళుకు బేడిస మీలొ
యను సందియం బింత తనరకుండఁ
గరువంపుఁ బిరుదులో కాక సైకతములో
యను సందియం బింతయెనయకుఁడ

గీ॥ వళులొ కాక బెడంగైన యేఁలొ యనెడు
నట్టి సందియ మింతయు నలరకుండ
గంగనైజాంగ సంపదల్ రంగు మీఱ
నొక్క శృంగారవతియయి యొప్పఁగాంచె

ఇరవై నాలుగు పుటలున్న ఈ వ్యాసంలో నారాయణరావు సోదర కవులను ప్రశంసిస్తూ తిరుపతి కవుల్ని ఖండిస్తూ రచన సాగించారు.

6. మాయవ్రాత - మారుపేరు

ఈ వ్యాసం ఆగస్ట్ 1912 మనోరంజనిలో ప్రచురితమైంది. కొప్పరపు కవులమీద కార్చెల్ల శ్రీనివాసరావునాయుడు ఓ వ్యాసం ప్రకటించారు. దానిని ఖండిస్తూ నారాయణరావు వ్రాసిన వ్యాసమిది. శ్రీనాయుడిగారికి చదువు అంతగా రాదనీ, ఎవరో వ్రాయించి ఉంటారనీ నారాయణరావు ఈ వ్యాసంలో ఆరోపించారు. జూన్ నెల సంచిక లభ్యం కాలేదు. అందులో నారాయణరావు శాఖా స్పర్ధల కక్షలు పెరగకూడదని పేర్కొన్నారు. నాయుడుగారు దేశం పాడవకుండ నివారించడానికి తాము ఈవ్యాసం వ్రాశారట అని ఆ వ్యాసంలో పేర్కొన్నారు. ఆ వ్యాసం లభించలేదుగాని ఈ విమర్శ మాత్రం లభించింది. ఇందులో కవి కూడా ఐకమత్యం గురించి చెప్పారు.

తిరుపతి కవులు సోదరకవులను విమర్శించడానికి నాయుడిగారి పేరును వాడుకొన్నారనేది నారాయణరావు అభిప్రాయం. అందుకే ఈ వ్యాసానికి 'మాయవ్రాత-మారుపేరు' అని నామకరణం చేశారు.

7. అగ్నిగోళము (ఢిల్లీ కల్లోలము)

ఈ వ్యాసం 1912-1913 డిసెంబరు, జనవరి సంచికలలో ప్రకటించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జార్జి చక్రవర్తి ఢిల్లీలో 23-2-1912న సభ ఏర్పాటుచేయడానికి ఉత్తర్వు ఇచ్చారు. రాజ ప్రతినిధి హార్డింజ్ ప్రభువు, ప్రభ్వి, 23వ తేది 11 గంటలకు రైలుదిగారు. ఫరీదుకోట మహారాజుగారి 'మాయాజాక్' అనే ఏనుగుపై ఇద్దరూ ఆసీనులై స్టేషన్ నుంచి వస్తున్నారు. రాజులు, సేనానులు. పురప్రముఖులు వెంట వస్తున్నారు. వెంబడిస్తూ గంటస్తంభం దగ్గరకు వచ్చేనరికి ఎవరో ఏనుగు పైన బాంబువేశారు. హార్డింజ్ ప్రభువుకు అపాయంలేదు కాని భుజం మీద, మెడమీద స్వల్ప గాయాలు తగిలాయి. ఛత్రంపట్టే భటుడు చనిపోయాడు. ప్రభ్వి మూర్ఛిల్లింది. అయినా హార్డింజ్ సభ ఏర్పాటు చేయమన్నారు. కానీ ఆయనకు స్పృహ తప్పడం వల్ల వైద్యశాలకు తీసుకొని వెళ్ళారు. అనుమానితుల్ని పట్టుకొన్నారు. రాజ ప్రతినిధి ఆరోగ్యం త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థిస్తూనారాయణరావు ఈ వ్యాసాన్ని ముగించారు.

8. గన్నవర పౌర సభా మందిర వార్షికోత్సవము శ్రీ కొప్పరపు సోదర కవుల ఆశుకవితా సభ మఱికొన్ని విశేషములు

ఈ వ్యాసం మనోరంజని డిసెంబరు - జనవరి సంయుక్త సంచికలో ప్రచురితం. కృష్ణా జిల్లా గన్నవరంలో జార్జి చక్రవర్తి పట్టాభిషేకాన్ని పురస్కరించుకొని 12-12-1911 నాడు 'జార్జి దఫిఫ్త్ కారోనేషన్ హాల్' అనే పేరుతో నిర్మించబడ్డ పౌర సభా మందిరం (Town Hall) లో 15-12-1912 న వైభవంగా వార్షికోత్సవం జరిగింది. ఈ ఉత్సవానికి గన్నవరం స్టేషనరీమాజి స్టేట్ బ్రహ్మశ్రీ పిల్లుట్ల ఆంజనేయులు డి. పి. డబ్ల్యు సెక్షన్ ఆఫీసర్ శ్రీ బుద్ధి రాజు వీరభద్రరావు గారలు మూల కారకులు. ఈ సందర్భంలో కొప్పరపు కవుల్ని ఆహ్వానించడం జరిగింది. నారాయణరావు కూడా ఉన్నారు శ్రీ సిరివెళ్ళ వెంకోబరావు పంతులుగారు అధ్యక్షత వహించారు.

సభ మధ్యాహ్నం రెండు గంటలకు జరిగింది. శ్రీ వీరభద్రరావు అధ్యక్షులు. నాలుగు గంటలకు ఆశుకవితా కార్యక్రమం ప్రారంభమైంది. శ్రీ వేలూరి శివరామశాస్త్రి గారు కూడా వచ్చారు. ఈయన రాక ఎన్నో అను మానాలకు దారితీసింది. వెంకోబరావు పంతులు అగ్రసనాధిపత్యం వహించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శ్రీశ్రీశ్రీ శివాభినవ శంకర భారతీ స్వాములవారు వేదిక మీద ఉన్నారు. వీరు ఒకప్పుడు శతావధాని. వెంకోబరావు పంతులు షేక్స్‌పియర్ రచించిన 'సింబలైన్' అనే నాటకం కథ చెప్పి దానిని ప్రబంధంగా గంటకు రెండు వందల పద్యాలు చెప్పమన్నారు. నారాయణరావు దానినే మూడు ఆశ్వాసాలలో చెప్పమన్నారు. $1\frac{1}{2}$ గంటలో 400 పద్యాలు చెప్పి వీరభద్రరావు గారికి అంకిత మిచ్చారు. వీరి ప్రతిభను ప్రశంసిస్తూ నారాయణరావు అప్పటి కప్పుడు కొన్ని పద్యాలు చెప్పారు.

16-12-1912 న వీరభద్రరావు ద్వితీయ పుత్రుడు సత్యభూషణరావు జన్మదినోత్సవం ధావాజీ గూడెంలో జరిగింది. ఆ సందర్భంలో సోదర కవులు ఆశువుగా పద్యాలు చదివారు. ఇదీ ఈ వ్యాసంలోని సారాంశం.

9. గోదావరి మండల సభ - కాకినాడ

ఈ వ్యాసం మనోరంజనిలో 15 ఏప్రిల్ 1912 లో ప్రచురితమైంది. గోదావరి మండల సభ కాకినాడలో మూడు రోజుల పాటు జరిగింది. 22-3-1913 మధ్యాహ్నం రెండు గంటలకు కాకినాడ పౌర సభా మందిరంలో ।పారంభమైంది. పోలవరం సంస్థా నాధీశులు శ్రీ కొచ్చెర్లకోట రామచంద్ర వేంకట కృష్ణారావు గారు సభకు స్వాగతం చెప్పారు. న్యాపతి సుబ్బారావు పంతులుగారు వి. యస్. శ్రీనివాస శాస్త్రిగారిని అధ్యక్షులుగా ప్రతి పాదించారు. ఏకగ్రీవంగా ఆమోదం లభించింది. శ్రీ శాస్త్రిగారు ఇంగ్లీషులో మాట్లాడితే శ్రీ పోలవరం జమీందారు గారు తెనిగించారు.

23-3-1913, న, రెండవ రోజు సంఘ సంస్కరణ సభ జరిగింది. శ్రీ కోపర్గాము రామమూర్తి గారు అధ్యక్షులు. కళాశాల చారిత్రకోపన్యాసకులు శ్రీ మామిడి పూడి వేంకట రంగయ్య గారు ప్రారంభో పన్యాసం చేశారు. అనంతరం శ్రీ దుగ్గిరాల సూర్యప్రకాశరావు గారు శ్రీ వీరేశ లింగం పంతులు గారిని పైండా రామకృష్ణయ్య గారిని ప్రశంశించారు. టెనెండు దొరసాని స్త్రీ జనోద్ధరణ గురించి మాట్లాడారు. ఆ పైన శ్రీ వెంకట రంగయ్యగారు రజస్వలానంతర వివాహం గురించి రాజశాసనం చేయించాలని ఉపన్యసించారు. శ్రీచిలకమర్తి లక్ష్మీ నరసింహంగారు వితంతు వివాహాల గురించి ప్రసంగించారు. శ్రీ కాళ్ళకూరి నరసింహంగారు కన్యాశుల్కాన్ని గురించి మాట్లాడారు. శ్రీఅత్తిలి సూర్యనారాయణ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గారు సంఘ పారిశుద్ధ్యం గూర్చి ప్రసంగించారు. మళ్ళీ శ్రీ వేంకట రంగయ్య గారు స్త్రీ విద్య గూర్చి, శ్రీ చిలుకూరి వీరభద్రరావు గారు శాఖా భేదాల గూర్చి ప్రసంగించారు.

మధ్యాహ్నం రాజకీయ సభ ప్రారంభమైంది. హార్డింజ్ ప్రభువు పై జరిగిన హత్యాప్రయత్నం పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

మూడవ రోజు (24-3-1913) నాడు పూర్వాచార సభ జరిగింది. శ్రీ దరుసేటి శేషగిరి రావు పంతులు గారు అధ్యక్షులు, ఈ సభలో కొందరు సంఘ సంస్కరణను విమర్శించారు. మాట్లాడదలచిన వారు మిగిలినందువల్ల సభ మరుసటి రోజు ఉదయం జరిగింది. ఆ రోజు శేషగిరిరావు గారు రాలేదు. సంఘ సంస్కరణ పైన జరిగిన ఉపన్యాసాలతో సభ ముగిసింది.

దేశం, సంఘం, నాగరికత, మొదలైన వాటి పట్ల ఉన్న దృఢాభిలాషయే కవి చేత ఈ వ్యాసం వ్రాయించిందని స్పష్టంగా చెప్పవచ్చు.

10. హైందవార్యులు (ఒక క్రొత్త సంగతి)

ఈ వ్యాసం 15 జూన్ 1913 లోను, జూలై సంచికలోను ప్రచురితం. ఆర్యులను గురించి ప్రత్యేకమైన సంగతులున్నాయి ఇందులో.

యూరప్ ఖండంలోని ఆర్య భాషల్లో 'ఆర్య' అనే శబ్దంలేదు. ఆర్య శబ్దం పారశీకులకు, భారతీయులకు మాత్రమే ఐతిహ్యంలో చెప్పబడింది. అందువల్ల ఆర్య శబ్దం ఈ రెండు తెగలకే పరిమితం.

ఆర్యులు హిమాలయాలకు ఉత్తర దిశనుండే దేశాలనుంచి బయలుదేరి హిమాలయాలు దాటి హిందూ దేశానికి వచ్చారనేది నారాయణరావు ఖండించారు. ఆర్యులకు ముఖ్య దైవం ఇంద్రుడు అని వీరి సిద్ధాంతం.

ఆదిమ కాలంలో ఉత్తర హిందూ దేశంలో ఎవరు జ్ఞాన సంపన్నులై అభివృద్ధిలోకి వచ్చారో వారే వేద కర్తలని కవి స్వీయ ఊహ.

హైందవార్యులు హిందూదేశంలోని వారనీ, వీరు కొంతకాలం దక్షిణ దేశంలో ఉండి అనంతరం ఉత్తర దిశకు వచ్చి తరువాత జ్ఞానవేత్తలై ప్రాక్పశ్చిమ దేశాలలో విస్తరించారని నారాయణరావు అభిప్రాయం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఆర్యుల గురించి భిన్నాభి ప్రాయాలున్నాయని అంటూ ఈ సంగతి భావి పరిశోధనవల్ల తేలవలసిందేగాని ఇప్పుడు నిర్దిష్టంగా చెప్పడం కష్టమని కవి ఈ వ్యాసాన్ని ముగించారు.

11. తిరుపతి వేంకట కవులు - గుంటూరు సీమ

ఈ వ్యాసం 15 జూలై 1913లో ప్రచురితమైంది. శ్రీ తిరుపతి వేంకట కవులు వ్రాసిన "గుంటూరు సీమ-పూర్వరంగము" అనే గ్రంథం పై నారాయణ రావు వెలయించిన విమర్శక వ్యాసం ఇది. తిరుపతి కవుల గుంటూరు సీమ గ్రంథం ప్రచురించగానే దానిని చూసి నారాయణరావు ఈ వ్యాసాన్ని ప్రచురించారు.

జంటకవుల జంట మధ్య వైమనస్యం తీవ్రస్థాయి చేరుకోగా తి. వెం. కవులు తమవైరాలు, గుంటూరు అనుభవాలు కలిపి 'గుంటూరు సీమ' పూర్వ రంగము, ఉత్తర రంగము 'అనే పేరుతో రెండు గ్రంథాలు వెలయించారు. పూర్వ రంగంలో సోదక కవులను అభిమానిస్తున్న నారాయణ రావును తిరుపతి కవులు తూలనాడారు. ఈ గ్రంథాన్ని ఆధారంగా జేసుకొని నారాయణరావు తిరుపతి కవుల్ని విమర్శిస్తూ పై శీర్షికతో ఈ వ్యాసం వ్రాశారు.

వాస్తవానికి ఇరుజంటలకు మొదట్లో సఖ్యం ఉండేది. సోదక కవుల ఆశుకవిత్వాన్ని తిరుపతి కవులు 17-1-1911 'శశిలేఖ' పత్రికలో కొన్ని పద్యాలు వ్రాసి అభినందించారు. ఈ కలహానికి కారణం కొందరి శాఖా దురభిమానమే.

నారాయణరావు తిరుపతి కవుల్ని విమర్శిస్తూ ఈ వ్యాసం ఎందుకు వ్రాశారో తెలుప వలసి ఉంది. తిరుపతి కవులు తమ పూర్వరంగంలో నారాయణ రావుని దూషిస్తూ తమకోపాన్ని ప్రదర్శించారు. ఆ గంథ్రంలో 54 వ. పుటలో 'మమ్ము దూషించు బుద్ధిమంతులు' అని కొంత మందిని పేర్కొన్నారు. వారిలో నారాయణ రావు కూడ ఉన్నారు. అదే గ్రంథంలో 78, వ. పుటలో నారాయణ రావుని గురించి "వృథాశాఖాభిమాని, ఇతడు కొండొక యతిప్రాసముల కూర్పు నెరిగినవాడును 'శతావధాని' యనునొక విభవుజం దెపుఁ బోఁచ తొడుగు కొనిన వాడును నని యెఱుఁగునది. తన నాటకముపై దాననుకొన్న తెలంగునన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

భిప్రాయ మొసఁగనిది మొదలు మమ్మునితడు ద్వేషించుచుండును" అని విమర్శించారు. పై సందర్భాల వల్ల నారాయణరావు తిరుపతి కవులను విమర్శింప వలసి వచ్చింది. అసలు నారాయణ రావు మీద తిరుపతి కవులకు కోపం ఎందుకు వచ్చిందో కూడా ఈ వ్యాసంలోనే స్వయంగా చెప్పారు.

తిరుపతి కవులు ఓ మారు ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రికలో కవుల గురించి చెప్పారట. అందులో వరుసక్రమం సరిగా లేదని నారాయణరావు అన్నారట. వరుసక్రమం అనేది చారిత్ర కాంశం. మన కవి చరిత్ర గంథాలు బాగా అధ్యయనం చేసినవారు కదా! అందుకే విమర్శించారు. అది తిరుపతి కవులకు కోపకారణమైంది.

కొప్పరపు సోదర కవులు-కాకినాడ వ్యాసంలో ఇరుజంటల 'కత్తెం' కవిత్వం పోల్చారుకదా! అందువల్ల కూడ నారాయణరావంటే తిరుపతి కవులకు కోపం. అందుకే వారు ఆయనను విమర్శించారు.

పూర్వరంగం గ్రంథాన్ని ఆధారం చేసుకొని నారాయణరావు తనపై వచ్చిన విమర్శలను ఖండిస్తూ ఈ వ్యాసం వ్రాశారు. కవి విమర్శ ఇలా సాగింది. చిత్రాభ్యుచయ గురించి ఇదివరలో అభిప్రాయ వ్రాస్తూ.

[ఈ సందర్భంలో 'చిత్రాభ్యుదయము' మీద తిరుపతి కవులు పంపిన అభిప్రాయాన్ని కూడా పరిశీలించాలి.

"అయ్యా! మీ కార్డు చేరినది........కవిత్వ భాగము సరసముగనేయున్నది. తక్కిన పీఠికలోని కొన్ని యంశములును, నాందిలోని యంశములు కొన్నియు, ఇతి వృత్తి విషయమును సాకొక తీరుగనున్నది....

చిత్తగింపుడు
శతావధాని. చెళ్ళపిళ్ళ వెంకటశాస్త్రి]

చెళ్ళపిళ్ళవారు కవిత్వం సరసంగానే ఉందని సెలవిచ్చారు. అటువంట ప్పుడు వారి మీద నాకెందుకు కోపం అని నారాయణరావు వాదన.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తిరుపతి కవుల్ని సమర్థించే 'ఆర్యమత బోధిని' కొప్పరపు సోదరులను విమర్శించింది. అందుకు నారాయణరావు ప్రతి విమర్శ చేశారు. అది తిరుపతి కవులకు కోపకారణమైంది అన్నారు నారాయణరావు.

వేమవరా గ్రహారంలో శ్రీ తిరుపతి కవులు అవధానం చేశారు. అక్కడ పోతరాజు లక్ష్మీనరసింహం కవి వీరిని మోహరించారు ఈయన ఎవరో నారాయణరావుకి తెలియదు. కానీ శ్రీ పోతరాజు వారిని ప్రోత్సహించింది నారాయణవేనని తిరుపతి కవుల అనుమానం 'అభినవ సరస్వతి'. అనే పత్రికలో తిరుపతి కవులు, నారాయణరావును ఇలా విమర్శించారు.

"ఇతనికిహపరములు రెండును జెడ ప్రోత్సహించిన వాఁడు మనోరంజని పత్రికా ప్రవర్తకుఁడుగుఁ గాళ్ళకూరి నారాయణరావు గారని యెంచవలసి యున్నది."—ఈ విమర్శనారాయణరావుని బాధించింది.

శ్రీ పాడి వేంకటస్వామిగారు నారాయణరావుకి కవితా గురువులు. తిరుపతి కవులు 14-6-1913న శ్రీస్వామిగారి ఇంటికి వెళ్ళి ఆయనతో నారాయణరావును విమర్శించారట. ఏదో ఒక మిషమీద నారాయణరావును కోర్టుకు లాగడం తమ ధ్యేయమని అన్నారట. ఇది నారాయణరావుకి కోపకారణమైంది.

తిరుపతి కవులు మళ్ళీ ఓ మారు శ్రీ పాడి వేంకటస్వామిగారింటికి వెళ్ళారట. నారాయణరావు 10-12 సంవత్సరాల బాల్య ప్రాయంలో వారి గ్రామ దేవత మీద ఓ దండకం వ్రాశారు. అందులో వ్యాకరణ దోషాలున్నాయి. దానిని విమర్శించాలనే మిషతో ఆ పుస్తకం ఇమ్మని స్వామిగారిని కోరారట. స్వామి లేదన్నారు. ఈ విషయం తెలిసిన నారాయణరావు బాధపడ్డారు.

'గుంటూరు సీమ' వివాద గ్రంథం. ఇందులో కొప్పరపు సోదర కవులను నారాయణరావును విమర్శించడానికే తిరుపతికవులు వ్రాశారు. పాఠకులు తమను అపార్థం చేసుకోకుండా కొన్ని వాస్తవాలు వారికి తెలియజేయాలనే తలంపుతోనే ఈ హాస్యం వ్రాయవలసి వచ్చిందని నారాయణరావు సవినయంగా మనవి చేసుకొవడంగమనార్హం.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

12. రోజు మంచిదని పట్ట పగలేకన్నమా?

ఈ వ్యాసాన్ని కవి ఆగస్ట్ నవంబరు 1913 నాలుగు నెలల సంయుక్త సంపుటంలో వెలయించారు. పై శీర్షిక మీద ఈ వ్యాసాన్ని సెప్టంబర్ 21-28 తేదీల 'హితకారిణి' అనే పత్రికలో నారాయణరావు ప్రకటించారు. నవంబరు 1వ తేదీ సుదర్శిని'లో శ్రీ కృత్తి వెంటి. గంగరాజుగారు నారాయణరావుకి ఉత్తరం వ్రాసినట్లు ఓ వ్యాసాన్ని ప్రకటించారు. దానికి సమాధానంగా హితకారిణిలోని తమ వ్యాసాన్ని కూడ మనోరంజనిలో వేసి, గంగరాజుగారి ఉత్తరాన్ని కూడ మనోరంజనిలో ప్రకటించి ఆయన ఉత్తరానికి సమాధానం ఇచ్చారు ఈపత్రికలో. ఈ వ్యాసం సారాంశం ఇది.

తిరుపతి కవులు 'గుంటూరు సీమ'లో 42-43-44 పద్యాల్లో శతఘంటక వనం చెప్పేవారు ఎప్పటి కప్పుడు క్రొత్తగా ఆశువుగా పద్యాలు చెప్పడం సాధ్యం కాదనీ, ఎవరైనా అలా చేప్పడానికి ప్రయత్నిచారంటే కేవలం ఇంతకు ముందు చేసుకొన్న పద్యాలు చాల ఉంటాయనీ కొప్పరపు కవులు కూడ అంతే ననీ వ్రాశారు. దీనిని నారాయణరావు విమర్శించారు. శతఘంటకవనం చెప్పే తిరుపతి కవులు కూడ అట్లేనని వారే స్వయంగా తెలియజేసుకొన్నారని విమర్శించారు.

వెనుక వేమవరపు సభలో వేంకట శాస్త్రిగారు 'శ్రీమంతం' బదులుగా 'శ్రీవంతం' అని ప్రయోగించారు. ఈ ప్రయోగం వేంకట శాస్త్రిగారు వాడి ఉండరని గంగరాజు సమర్థించారు. అందుకు గంగ రాజును పక్షపాతి అన్నారు. నారాయణరావు గంగ రాజుగారి పై సమర్థన 'సుదర్శని'లో ఉటంకించారు. ఈ సమర్ధనను నారాయణరావు తమ వ్యాసంలో విమర్శించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

9

గ్రంథ విమర్శలు

1. కృతి ప్రశంస

(భారతమాతా ప్రతికాధిపతులచే ప్రకటింపబడిన పరీధావి సంవత్సరాది సంచికను గూర్చి)

ఇది విమర్శక వ్యాసం. 15, ఏప్రెల్ 1912 మనోరంజనిలో ప్రచురితం. విజయనగరం నుంచి భారతమాతా పత్రికాధిపతుల చేత ప్రకటితమైన పరీధావి సంవత్సరాది సంచిక తమ కార్యాస్థానం చేరిందనీ, చాల సంతోషమనీ, అందులో 18 వ్యాసాలున్నాయనీ, వాటిలో 1. ఆంధ్ర భాషలో వలయు గ్రంథములు, 2. మకర సంక్రమణము, 3. ఆర్యభట చరిత్రము అనేవి శ్లాఘాపాత్రంగా ఉన్నాయనీ నారాయణరావు ప్రశంసించారు. ఇటువంటి సంచికను ప్రచురించిన పత్రికాధిపతులను సంపాదకుడిగా నారాయణరావు అభినందించారు.[1]

---

1. విజయనగరం నుంచి భారతమాత పత్రికను భాగవతుల విశ్వనాథ్‌గారు నడిపారు ఈ శతాబ్ది మొదటి దశకంలో (1910).

"భాగవతుల జోగారావు పంతులుగారని ఒకరు జిల్లా మునసబుగా నుండిరి. వారి కుమారులగు భాగవతుల విశ్వనాథంగారును నేనును కొన్నాళ్ళు రిపన్ స్కూలులో సహపాఠులముగా నుండెడివారము. విశ్వనాథముగారు విజయనగరములో 'భారతమాత' అను పేరుతో ఒక తెలుగు వారపత్రికను స్థాపించిరి. వానికి నేను తరచుగా వ్యాసములు వ్రాయుచుండెడి వాడను"

-ఆత్మకథ-శ్రీకవికొండల వేంకట సత్యనారాయణమూర్తి (అముద్రితం)

ఈ వృత్తాంతం 1910 సం॥ ప్రాంతానికి సంబంధించింది. ఈ భాగవతుల విశ్వనాథ్‌గారు తరువాత జపాన్ వెళ్ళి పరిశ్రమల స్థాపనంలో శిక్షణ పొంది సుప్రసిద్ధ పారిశ్రామిక విజ్ఞానవేత్తగా, ఈ శతాబ్ది భారతీయ మేధావుల్లో ఒకరుగా కీర్తితులైనారు. అలహాబాద్ నుంచి లీడర్ పత్రిక నిర్వహించిన ప్రముఖ పత్రికా రచయితలు శ్రీచిఱ్ఱావూరి యజ్ఞేశ్వర చింతామణి (1880-1940)తో భాగవతుల వారికి బాంధవ్యం ఉంది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

2. ఆంధ్రపత్రిక సంవత్సరాది సంచిక

ఇది కూడ ఏప్రెల్ సంచికలో ప్రచురించబడిందే. ఆంధ్రపత్రికాధిపతులచే ప్రచురించబడిన మూడవ సంవత్సరాది సంచిక తమ కార్యాలయం చేరిందనీ అందలి విశేషాలు తరువాత పత్రికలో వ్రాస్తాననీ నారాయణరావు చెప్పుకొన్నారు. కానీ తరువాయి సంచికలో కవి ఎందుకనో వ్రాయలేదు.

3. కృతి ప్రశంస

(ఢిల్లీ దర్బారు అనే గ్రంథంపై) ఈ వ్యాసం 15 మే 1912 మనోరంజనిలో ప్రచురితం. శ్రీ కొమర్రాజు లక్ష్మణరావు పంతులుగారు 'ఢిల్లీ దర్బారు' గ్రంథాన్ని విమర్శనార్థం నారాయణరావుకి పంపారు. లక్ష్మణరావు గురించి నారాయణరావు ఇట్లా ప్రశంసించారు. "………మన యాంధ్ర భాషయందుఁ జారిత్రములు లేని కొఱఁతను నివారించి యిట్టి కార్యమున కితరులకు మార్గదర్శకుల గుటకును, విజ్ఞాన ప్రతిపాదనములైన యితర గ్రంథములను గూడఁ బెక్కింటిని మండలి సంజ్ఞం బ్రకటించి యాంధ్రప్రపంచమున నూతన జ్ఞానమును మొలక లెత్తించుటకును భగవంతుఁ డీ లక్ష్మణరావుగారిని సృజించెనని మా యభిప్రాయము." ఈ వ్యాసం మొత్తం మీద లక్ష్మణరావుగారిని ప్రశంసించారు. కానీ గ్రంథంలో కొన్ని అంశాల్ని ఖండించారు కూడా. 1. ధర్మరాజు తరువాత ఇంద్ర ప్రస్థమును కృష్ణుని పౌత్రుడగు వజ్రనాభుడు పాలించినట్లు లక్ష్మణరావు గారు చెప్పారు. దీనిని నారాయణరావు ఖండించారు. అభిమన్యుని సంతతివారు ఎందరో ఇంద్రప్రస్థాన్ని పాలించారని కవివాదం. 2. హిడింబాసుర, బకాసురులు మైసూరు ప్రాంతం వారనీ పంతులుగారన్నారు. భౌగోళికంగా ఈ వాదం సరికాదని నారాయణరావు విమర్శించారు.

'దేశాభిమాన, భాషాభిమాన, జాతీయాభిమానములకుఁ బట్టుగొమ్మయై సర్వవిధములఁ బాటుపడు నీ లక్ష్మణరావుగారిని సర్వేశ్వరుఁడు సదా రక్షించుఁగాక" అంటూ నారాయణరావు ఈ వ్యాసాన్ని పూర్తి చేశారు.

4. ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

ఇది ఆగస్ట్ 1912 సంచికలో ప్రచురితం. చెన్నపట్టణం నుంచి ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక అనే త్రైమాసిక పత్రిక వస్తుందనీ భాష, సాహిత్యం,

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

దేశ చరిత్రలు, శాస్త్రం మొదలైన విషయాలకు సంబంధించిన వ్యాసాలున్నాయనీ, శిలా, తామ్ర శాసనాలకు సంబంధించిన వ్యాసాలు కూడ ప్రచురించారనీ ఉత్తమ పత్రిక అనీ నారాయణరావు పేర్కొన్నారు.

ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక

(వెనుకటి తరువాయి)

ఈ వ్యాసం డిసెంబరు జనవరి నెలల సంచికలు రెండింటినీ కలిపి ప్రకటించిన సంచికలోనిది. (1912, 1913) భట్టుమూర్తి పింగళి సూరనకంటె పూర్వుడని శ్లేషకవిత్వం అతని సొత్తని వ్రాయడం అసమంజసమని నారాయణరావు విమర్శించారు.

రాఘవ పాండవీయంలో

ఉ॥ భీమన తొల్లి చెప్పెనను పెద్దల మాటయె కాని
యందు నొండేమియు నేయడన్నిలుచు టెవ్వరు
గానరు"— దీనిని బట్టి సూరనపై గ్రంథం రచించే కాలం నాటికి ఇది తప్ప మరో శ్లేషకావ్యం లేదు అని నారాయణరావు విమర్శించారు.

ఈ పత్రికలో సూరన తరువాత పోతనను పొగడడం కవికి బాధ కలిగించింది.

శ్రీనాథుని కాలం నాటికే సంస్కృతంలోని పురాణాలు వెలుగులోనికి వచ్చాయనీ పోతనామాత్యుడు శ్రీనాథునికి చాల ఈవలివాడనీ ఆంధ్ర సాహిత్య పరిషత్పత్రిక చెప్పడం నారాయణరావుకి నచ్చలేదు. ఈ పత్రికలో 'సంస్కృతములో వలెనే మన భాషలోఁ గూడ దేశచరిత్ర యొకటియు లేదు" అని వ్రాశారు. దీనిని నారాయణరావు ఖండించారు.

౬. కృతి ప్రశంస (అవధాన దర్పణము)

ఈ వ్యాసం 15 జూలై 1918న ప్రచురించబడింది. ఆంధ్రవాణీ రత్నమాల మొదటి పుస్తకంగా తత్సంపాదకులు శ్రీయుత నందగిరిశేషగిరిరావుచే రచింపబడి ప్రకటింపబడిన 'అవధాన దర్పణము' సమీక్ష కోసం నారాయణరావుకి పంపారు. ఈ పుస్తకంలో అష్టావధాన, శతావధానాలు చేసేవారికి ముఖ్య

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మైన అంశాలు తెలిపారు. పండితులనే కాక పామరులకు కూడ అర్థమయ్యేట్టు చిత్రాతిచిత్రమైన చిట్కాలు ఇందులో ఉన్నాయి. నారాయణరావు శేషగిరిరావును ప్రశంసించారు. అవధానాలు రెండురోజులు చేయడం సులభమనీ, ఒకే రోజులో పూర్తి చేయడం ప్రతిభకు తార్కాణమనీ కవి ఉటంకించారు. అవధానం దేవతోపాసనం వల్ల వచ్చేది కాదనీ, నూరు మందికి కవిత్వం చెప్పినా వారిని శత ఘంటావధానులనే పేర్కొనాలనీ, శతావధానులుగా పేర్కొనగూడదనీ, అష్టావధాన ప్రక్రియనే విస్తృతం చేసి అలాగే 100 మందికి కవిత్వం చెప్తే అప్పుడు వారిని శతావధానులంటారనీ, ప్రస్తుతం ఆంధ్రదేశంలో శతావధానులు లేరనీ నారాయణరావు ఈ వ్యాసంలో పేర్కొన్నారు. ఇందులో కవి తిరుపతి కవులను విమర్శించారనేది సుస్పష్టం.

6. మత్తయి వ్రాసిన సువార్త

ఈ వ్యాసం జూలై 15, 1913 లో ప్రచురింపబడింది. ఏలూరు జమీందారు శ్రీ మంత్రిప్రెగడ భుజంగరావుగారు బైబిలును పద్యకావ్యంగా వ్రాశారు. దానికి 'మత్తయి వ్రాసిన సువార్త' అని నామకరణం చేశారు. అభిప్రాయం కోసం శ్రీ రాజావారు ఈ గ్రంథాన్ని నారాయణరావుకి పంపారు. ఇది చాల రసవత్తరమనీ, మతాంతర గ్రంథాలు వ్రాయడంలో తప్పులేదనీ ఆంగ్ల ఆంధ్ర భాషల్లో శ్రీ రాజావారి పీఠికలు చాల బాగున్నాయనీ, శైలి రసవంతమనీ నారాయణరావు ప్రశంసించారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

10

కవితలు

1. కాకినాడ సభలో శ్రీకొప్పరపు సోదర కవులను ప్రశంసిస్తూ చెప్పిన పద్యములు

ఈ పద్యాలు 'కొప్పరపు సోదర కవులు - కాకినాడ' అనే మనోరంజని వ్యాసంలో నారాయణరావు ప్రకటించినవి. శ్రీ సోదర కవులు కాకినాడలో ఆశు కవిత్వం చెప్పగా దానిని మెచ్చుకొంటూ నారాయణరావు ఆశువుగా చెప్పిన పద్యాలు ఇవి.[1]

2. గన్నవరమందు కొప్పరపు కవుల ఆశుకవితా సభలో వారిపై చెప్పిన పద్యములు

15-12-1912 మధ్యాహ్నం నాలుగు గంటలకు గన్నవరంలో కొప్పరపు సోదరకవుల ఆశు కవితా సభ ఏర్పాటయింది. శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావు గారు ఈసభకు అధ్యక్షులు. ఈ సభకు అగ్రాసనాధిపత్యం వహించిన శ్రీవెంకోబ రావు పంతులుగారు షేక్స్పియర్ రచించిన 'సింబలైన్' నాటకం కథచెప్పి దానిని ప్రబంధంగా గంటకు రెండువందల పద్యాలు చెప్పమని సోదర కవులను కోరితే నారాయణరావు మూడు ఆశ్వాసాలుగా చెప్పమన్నారు. సోదరకవులు $1\frac{1}{2}$గంటలో 400 పద్యాలు చెప్పి దానిని వీరభద్రరావుకి అంకితం ఇచ్చారు. ఆ సభలో వారి ప్రతిభను కొనియాడుతూ నారాయణరావు చెప్పిన పద్యాలు ఇవి [2]

3. వివాహఫలము, వరధర్మములు, వధూధర్మములు, ఆశీస్సు

రచనాకాలం తెలియదు. మనోరంజనిలో ప్రచురితం కాలేదు. ఏదో వివాహ సందర్భంలో నారాయణరావు ఈ కవితలు ఆశువుగా చెప్పినట్లు భావించవచ్చు. వరుడు సత్యనారాయణ. వధువు విజయలక్ష్మి అని తెలుస్తుంది. సంఘ

---

1. చూడండి - అనుబంధం - I
2. చూడండి - అనుబంధం - II

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సంస్కరణాభిలాషులైన నారాయణరావు స్త్రీ జనోద్ధరణపట్ల అభిమానం కలవారై ఈ కవిత కూర్చి ఉంటారు. వివాహానికి నిర్వచనం, భార్యాభర్తల పరస్పరానుబంధం, గృహస్థాశ్రమంలో స్త్రీ నిర్వహించవలసిన విధులు, పురుషుడి ధర్మాలు ఈ కవితలలోని ముఖ్యాంశాలు. ఇటువంటి పోకడలకు మార్గదర్శకులు శ్రీ వీరేశలింగం పంతులుగారు. ఈయన స్త్రీనీతి దీపిక, సత్యాద్రౌపదీ సంవాదము, మాతృపూజ, పితృపూజ, మొదలైన శీర్షికల్లో స్త్రీలు, పురుషులు, ఎలా నడచుకోవాలో స్పష్టంగా తెలిపారు. ఇదే బాణీలో నారాయణరావు కవితలు చెప్పారు. అవి సార్వజనీనాలైనా, సార్వకాలికమలైన గృహ ధర్మాలు.1

4. జగద్గురు స్తోత్ర రత్నము (దండకము)

ఇది ఓ దండకం. పుష్పగిరి పీఠాధిపతులపై చెప్పింది. నారాయణరావు గారికి పీఠాధిపతులంటే చాల పూజ్యభావం వుంది. ఆ విషయం ఇంతకుముందే ప్రసక్తమైంది. పుష్పగిరి పీఠాధిపతులే నారాయణరావుకి 'మహాకవి' బిరుదు యివ్వడం గమనార్హం. స్వాములవారంటే ఈ కవికి అపారభక్త్యావేశం. ఈ దండకం రచనాకాలం తెలియదు. కాని సదండ విదండ వివాదం బయలుదేరినది 1909 లో. ఆ గ్రంథంలో స్వాములవారు కాకినాడలో పౌరులచేత ఆహ్వానితులైనట్టు చెప్పబడింది. ఆ సందర్భంలోనే కవి ఈ దండకాన్ని రచించి ఉంటారు.

స్వాములవారిని పురప్రజలు తమ పట్టణంలో ఊరేగింపు రమ్మని అర్థించినట్లును, స్వాములవారు అంగీకరించి ఊరేగినట్లును ఈ దండకం చెపుతుంది. స్వాములవారిని దర్శించి తరించడానికి పురప్రజలు అపార ఉత్కంఠతతో ఉన్నట్లు ఈ దండకంలో ఉంది. ఈ దండకం స్వాములవారికే అంకితం. ఇందులో స్వాముల వారినే రకరకాల వృత్తాలతో కవి ప్రస్తుతించారు. మంగళహారతులు గూడా వ్రాశారు.

5. ప్రథమ గౌతమీ మండల సభాధిప పంచరత్నములు

రచనాకాలం 1895. శ్రీ దురుసేటి శేషగిరిరావుగారు గోదావరిజిల్లా బోర్డు ప్రెసిడెంట్‌గా నియమితులైనప్పుడు నారాయణరావు వారిని ప్రశంసిస్తూ వ్రాసిన పద్యాలు ఇవి.2

---

1. చూడుము - అనుబంధం - III
2. చూడండి - అనుబంధం - IV

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

6. ఆంధ్రవీర కంఠీరవ (నవరత్నాలు)

దైనందిన జీవితంలోను సాహితీ ప్రపంచంలోను నారాయణరావుకి సాహసమే ఊపిరి. మల్లయుద్ధ నిపుణులైన వీరికి శ్రీ కోడి రామమూర్తి నాయుడు గారంటే చాల అభిమానం. శ్రీరామమూర్తి సర్కస్ కంపెనీ పెట్టి కుస్తీ పోట్లాటల్లో జైత్రయాత్ర సాగిస్తున్న రోజుల్లో వీరిపైగల అభిమానం కొద్ది ప్రశంసిస్తూ నవరత్నాల పేరిట తొమ్మిది పద్యాలు వ్రాశారు. కానీ లభించినవి ఐదుపద్యాలు మాత్రమే. అన్నీ సీసపద్యాలే. రచనాకాలం తెలియదు కానీ జార్జి సార్వభౌముని అభిమానానికి శ్రీనాయుడుగారు పాత్రులయ్యారని కవి చెప్పడంవల్ల 1912 తరువాత వ్రాసి ఉంటారని ఊహించవచ్చు.[1]

7. వీరేశలింగ వింశతి

ఇది ఓ చిన్న పుస్తకం. రచనా కాలం 20-7-1919. శ్రీకందుకూరి వీరేశలింగం పంతులుగారు దివంగతులైన తరువాత ఆయనపై నారాయణరావు వ్రాసిన 20 పద్యాలు గల చిన్న పుస్తకం ఇది. పంతులుగారు మద్రాసు నగరంలో 27-5-1919లో పరలోకగతులైనారు. పంతులుగారి మరణానంతరం రెబ్బాప్రగడ పాపయ్యగారు మద్రాసు వెళ్ళి ఆయన అస్తికల్ని ఓ బస్తాలో వేసుకొని రాజమహేంద్రవరం తెచ్చారు. 20-7-1919 నాడు పంతులుగారి అస్తికలను సమాధిలో నిక్షేపణ కార్యక్రమం జరిగింది వారి తోటలో. ఎంతోమంది కవి పండిత ప్రముఖులు ఆ కార్యక్రమానికి విచ్చేశారు. శ్రీరఘుపతి వెంకటరత్నం నాయుడుగారు స్వయంగా పంతులుగారి అస్తికలను సమాధిలో నిక్షేపించిన తరువాత వారి గురించి అద్భుతమైన ఉపన్యాసం కూడ ఇచ్చారు. ఆ సందర్భంలోనే నారాయణరావు పంతులుగారి మహత్తర కార్యాలను ప్రశంసిస్తూ 20 పద్యాలు చదివారు.[2] తదనంతర కాలంలో ఈ పద్యాలను నారాయణరావు గ్రంథస్థం చేశారు. ఈ విషయము శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులుగారు తమ స్వీయ చరిత్రలో చెప్పుకొన్నారు.

---

1. చూడండి - అనుబంధం - V
2. చూడండి. అనుబంధం - VI

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

11

అలభ్య గ్రంథాల లభ్య సమాచారం

నారాయణరావు రచించిన అసంఖ్యాక గ్రంథాల్లో కొన్ని ప్రస్తుతం లభ్యం కావడం లేదు. కానీ ఇతర కవులు రచించిన గ్రంథాలలో నారాయణరావు గ్రంథాల సమాచారం కొంత లభ్యమవుతుంది ఆయా గ్రంథాలకు సంబంధించిన సమాచారం క్రింద పొందుపరచడమైనది.

1. వ్యవహారకాండ

'సంసారనటన' నాటకానంతరం నారాయణరావు వ్రాయాలనుకొన్న మరో నాటకం యిది. కానీ సంసార నటన నాటకం తుదిమెరుగులు దిద్దేప్పుడే నారాయణరావు దివంగతులయ్యారు. అంచేత 'వ్యవహారకాండ'ను వ్రాయలేక పోయారు. సంసార నటన వ్రాతప్రతి చివరి పుటల్లో ఓ చోట పై శీర్షికలో ఒక నాందీ పద్యం ఉండడం మూలాన ఇది నారాయణరావు తలపెట్టిన తదనంతర నాటకమని అర్థమవుతుంది. జూదరులై ధనాశాపరులైన తమ సర్వం కోల్పోతున్న మూర్ఖజనులను ఉద్ధరించడానికే ఈ నాటకం కవి వ్రాయ తలపెట్టినట్లు నాందీ పద్యం వల్ల తెలుస్తుంది.

నాంది

చ॥ ధనము నెడం బ్రవర్తిలెడు దారుణ లోభముచే నసత్య క
ల్పనములతోడ రచ్చలను పాచిక శాలలఁ జొచ్చి మత్సరం
బున, దెగ పోరిపోరి ఋణముల్ దిగమ్రింగ నడంగు మూఢదు
ర్జనముల నుద్ధరింప మది సంతతమున్ భజియింతు నీశ్వరున్॥

2. ప్రకృతి కళ్యాణగీతము

ఇది 'విమర్శక గ్రంథములు' అనే శీర్షిక క్రింద విద్యార్థి కల్పతరువు (ద్వితీయ సంపుటం) గ్రంథకర్త విద్వాన్. శ్రీ ముసునూరి వెంకటశాస్త్రిగారి (1967) ఆధునికాంధ్ర రచయితల (కవులు) సంగ్రహ చరిత్ర. పుట సంఖ్య 784లో పేర్కొనబడింది. గ్రంథంలో విషయం మాత్రం తెల్పియదు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

3. చొల్లంగి మహాత్మ్యము

ఇది చరిత్ర గ్రంథం అని వాఙ్మయ సూచికలో పేర్కొనబడింది. ఇది నారాయణరావు గ్రంథమనీ, దీనిలో 278 పుటలున్నాయనీ, రచనా కాలం 1912 అని తెలుస్తుంది.

4. జాతీయ గీతమాలిక

ఈ కవితను నారాయణరావు వ్రాసినట్లు శ్రీసదాశివరావు శ్రీ కె.పి. నారాయణరావు గారలు నాతో చెప్పారు. ఇందులో దేశ చరిత్ర, ఆంధ్రుల చరిత్ర ఉందని, సుమారు 300 పంక్తులు ఉంటుందని వారు చెప్పారు.

5. కాంగ్రెసు కట్నము

1923లో కాకినాడలో కాంగ్రెసు సభ జరిగినప్పుడు శ్రీ బులుసు సాంబమూర్తిగారి కోరికమీదట నారాయణరావు 'గాంధియేమయ్యె సభలోన గానబడడు: అతడెలవాడ జైలులో యణగియుండ, బ్రతికియున్నాము జీవచ్ఛవంబులట్లు' అనే మకుటంతో ఆశువుగా పద్యాలు చెప్పారనీ తరువాత వాని ప్రచురణ 'కాంగ్రెసు కట్నము' అనే పేరుతో జరిగిందని శ్రీ కె. పి. నారాయణరావుగారు పేర్కొంటున్నారు.

6. బుద్ధిరాజులు

విద్యార్థి కల్పతరువులో నారాయణరావు రచనల్ని పేర్కొనే క్రమంలో 'చిత్ర కావ్యములు' అనే శీర్షిక క్రింద 'బుద్ధిరాజులు' అనే శీర్షిక కనిపిస్తుంది. ఇది పద్యమో గద్యమో చెప్పబడలేదు. ఈ శీర్షికతో రచన ఏదీ కూడా నారాయణరావు గ్రంథాల్లో ఎక్కడా కనిపించలేదు. కాకపోతే నారాయణరావు తన గ్రంథాలన్నిటిని శ్రీ బుద్ధిరాజు వీరభద్రరావుగారికే అంకితం ఇవ్వడం మూలాన బహుశః వారి గురించి, వారి వంశీయుల గురించి కవి వ్రాసిన ప్రశంసా గ్రంథంగా ఊహించవచ్చు.

7. రాజసుందరి

ఇది కూడ 'విద్యార్థి కల్పతరువు' 'చిత్ర కావ్యములు' అనే శీర్షికలోనే చెప్పబడింది. దీని వివరాలకోసం శ్రీ వేమూరి శ్రీనివాసమూర్తిగారు కల్పతరువు కర్త శ్రీ ముసునూరి వేంకటశాస్త్రిగారిని రాజమండ్రిలో కలిసినప్పుడు తాము నిరాధారంగా వ్రాయలేదని మాత్రమే చెప్పినట్లు తెలుసున్నది.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధాలు

చిత్రాభ్యుదయం - అనుబంధం

1. సారంగధర (ద్విపద) - శ్రీగిరికవి - అలభ్యం.
2. నవనాథ చరిత్ర (ద్విపద) - గౌరన - 15 శతాబ్దం; పూర్వార్థం.
3. బాలభారతం (ద్విపద) - దోనేరు కోనేరుకవి - 1560
4. సారంగధర చరిత్రము (పద్యకావ్యం) - చేమకూరి వెంకటకవి - (1614-33).
5. అప్పకవీయము (లక్షణ గ్రంథం) - అప్పకవి.
6. సారంగధర చరిత్ర (ద్విపద) - బాణాల శంభుదాసు.
7. సారంగధర చరిత్ర (ద్విపద) - కూచిమంచి తిమ్మకవి.
8. భాస్కర శతకము (ఒక పద్యం) "అంగన నమ్మరాదు...." అనే పద్యంలో - మారద వెంకయ్య - 1700
9. సారంగధర చరిత్ర (గద్యం) - సముఖము వేంకట కృష్ణప్ప నాయకుడు
10. నవనాథ భక్తుల చరిత్ర - బచ్చు రామప గుప్త
11. హఠప్రయోగదీపిక - శ్రీ స్వాత్మారామ యోగీంద్రుడు

యక్షగానాలు

1. సారంగధర చరిత్రము - సిద్ధనగౌడు
2. సారంగధర చరిత్రము - సిర్గిపగడ సుబ్బారాయడు - 1700-50
3. సారంగధర చరిత్రము - కోదండ రామకవి
4. సారంగధర చరిత్రము - వారాల కృష్ణయ్య - 1886
5. సారంగధర చరిత్రము - ముషీరాబాద్ ప్రచురణ - 1951
6. సారంగధర చరిత్రము - చర్విరాల భాగయ్య - (ఆధునికులు)

గేయాలు

1. కుప్పుస్వామి మొదలియార్
2. విశాఖమండలం 'మరువాడ' గ్రామవాసి 'పసకాడ సన్యాసి' అనే సాలె కులస్థుడు పాటగా వ్రాశారు.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాటకాలు

1. విషాద సారంగధర - శ్రీ ధర్మవరం రామకృష్ణమాచార్యులు - 1887
2. విచిత్ర సారంగధర - శ్రీ కె. వేంకట నరసప్ప - 1921
3. సారంగధర - శ్రీ నా నేని వెంకటప్పయ్య - 1904
4. సారంగధర - శ్రీ పానుగంటి లక్ష్మీనరసింహారావు - 1905
5. కుముద్వతీ సారంగధరము - జయంతి భావనారాయణ - 1906
6. సారంగధర - శ్రీ విష్ణుభొట్ల సుబ్రహ్మణ్యేశ్వరుడు - 1907
7. సంగీత సారంగధర - శ్రీ పి చిన వెంకటదాసు - 1908
8. సంగీత సారంగధర - శ్రీ పింగళి రామకృష్ణయ్య - 1910
9. సారంగధర - శ్రీ కాకరపాటి నరసింహకవి - 1912
10 సారంగధర - శ్రీ దాసు నారాయణరావు - 1913
11. సారంగధర - శ్రీ ద్రోణంరాజు సీతారామారావు - 1914
12. సంగీత సారంగధర - శ్రీ కె. చెన్నారెడ్డి - 1920
13. సారంగధర - శ్రీ ఆడిభట్ల నారాయణదాసు - 1921
14. సారంగధర - శ్రీ బొంతలకోటి రామమూర్తి - 1921
15. సారంగధర - శ్రీ అధికార్ల సత్యనారాయణమూర్తి - 1926
16. సారంగధర - శ్రీ వి. మైసూరయ్య - 1931
17. సారంగధర - శ్రీ కె. కామేశ్వరరావు - 1932
18. రాజరాజు - శ్రీ శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి - 1945
19. చిత్రాంగి - శ్రీ గుడిపాటి వెంకటచలం - 1921
20. చిత్రాంగి - శ్రీ నండరాజు చలపతిరావు - 1932
21. చిత్రాంగి - శ్రీ ఉపద్రష్ట వేంకట సీతారామయ్య - 1946
22. చిత్రాంగి నాటకము - శ్రీ కలంశెట్టి గురవయ్య - 1948

చింతామణి - అనుబంధం

చింతామణి పీఠిక (6వ కూర్పు) 1929

ఈ చింతామణి రూపక మిప్పటికాంధ్ర దేశమంతటను- ఆంధ్రదేశమే యననేల ఆసేతు హిమాచలము వఱకును వ్యాపించిన దనుట కూడ నతిశయోక్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కాదు త్రిలింగదేశమున దీనిం దిలకించని వారు నూటికిఁ గాదు సరికదా - కోటి కొక్కరు గూడ నుండరేమో!

ప్రప్రథమమున దీని వెల ప్రతి యొక్కటికి రూపాయి మాత్రమే యుండెడిది. రెండవ కూర్పునాఁటికి కాగితముల వెల రెండు రెట్లు పెరిఁగినందున ప్రతి యొకటికి రెండణాల చొప్పునఁ బెంపుచేయవలసి వచ్చినది. అయినను బుస్తకము లవిచ్ఛిన్నముగాఁ గర్చుపడుట జూచి - యెందరో పుస్తకముల వర్తకులు ఎన్నియో ఎంగిలి చింతామణులను వ్రాయించి, యెట్టకేలకు - పావలాకును. బేడలకును గూడఁ బాఅవేయుటకు మొదలుపెట్టిరి. వారి దుర్నయమును వారించుటకు వలయునన్ని యవకాశములున్నను - వారి దుర్వ్యవసాయ మెంతవఱకు ఫలించునో చూతమనియుఁ బ్రజలేపాటి రసికులో పరికింతమనియు మిన్నకుండుటయే కాక మా పొత్తము వెల కూడ మార్పలేదు పొత్తము వెలఁకు దోడుగ పోష్టు కర్చు కూడ హెచ్చుగా నున్నను - భగవదనుగ్రహమువలన మా చింతామణులిప్పటికిఁ బదివేలు కర్చుపడినవి. మాలు చింతామణు లెవ్వరేని కొన్నను, మా చింతామణి యనుకొనియె కాని - యెఱిఁగి కొన్నవారెక్కడకో తక్కయుండరు ఈ విధముగాఁ బ్రజలు నా పుస్తకమునెడఁ జూపిన పరమాదరమునకై వారి యెడ నాకు గల కృతజ్ఞతకు నిదర్శనముగా నీసారి, యిటీవల పెంచిన రెండణాలును తగ్గించినాఁడను.

ఈ ప్రకరణ రచనమువలన నేను ప్రథమాంధ్ర ప్రకరణ కర్తృగౌరవమునకే గాక - ప్రజలు దీని యెడఁ జూపిన యాదరమును బట్టి సాంఘిక రూపకములనే రచింప సమకట్టి - వరవిక్రయ, మధుసేవాది రూపకములు వ్రాసి - స్వతంత్రాంధ్ర సాంఘిక రూపక రచనమునకు సర్వవిధముల మార్గదర్శకుఁడను కీర్తికిఁ గూడఁ బాత్రుడనుగాఁ గాగలిగినాఁడను. దీని ప్రథమ ప్రదర్శకులగు బందరు రామమోహన నాటక సంఘము వారికిని - అనంతరము దీని వ్యాప్తి కత్యంతము కారకులైన యఖిల నాటక సంఘముల వారికిని నా యభివాదనములు.

కాకినాడ — మహాకవి

1-4-26 — కాళ్ళకూరి నారాయణరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

"Fame, as a River, is narrowest when it is breed, and broadest a far off. So Exemplary Writers depend not up on the Gratitude of the world"

— Devenant

వరవిక్రయం - అనుబంధం I

ఈ వరవిక్రయ రూపకమున కిది రెండవ కూర్పు. ప్రథమ ముద్రణము యొక్క ప్రతులు రెండువేలును, బది మాసములలోనే కర్చుపడుటకుఁ గారణభూతులైన మా పాఠక మహాశయులకు, నాటక సంఘముల వారికిని మా ధన్యవాదములు.

ఈ రూపకమును బ్రప్రథమమునఁ బ్రదర్శించిన వారు - మాయూరి ఆంధ్రసేవా సంఘమువారు. అనంతరము దీనినవేక పర్యాయములు చెన్నపట్టణమునఁ బ్రదర్శించి అనేక రజిత పాత్రాది బహుమానములతో నచ్చటి మహాజనుల యాదరమును జూరగొన్నవారు శ్రీ రాజామోతే నారాయణరావుగారి సీతారామాంజనేయ నాటక సంఘమువారు. ఆ వెనుక, ననేక నాటక సంఘములచే, మదరాసు మొదలు కలకత్తా వరకునుగల యనేక పట్టణముల యందనేక పర్యాయములు ప్రదర్శింపబడి యిప్పుడు మారుమూల పల్లెలోఁగూడ మారుమ్రోగు చున్నది.

ఈ ప్రకరణమును బ్రదర్శించిన ప్రతి నాటక సంఘము వారును, వారి వారి శక్త్యానుసారముగా, నూటపదాఱులో, అఱునూట పదాఱులో, బంగారు పతకమో పసిఁడి ముద్రికయో నాకు బహూకరించి - కవిసత్కారమునెడ నాంధ్రదేశ మింకను గంకణ విసర్జనము సేయలేదని రుజువు పఱిచినారు.

ఇప్పటి కిద్దరు ముగ్గురు విద్యార్థులు - వలసిన మొత్తములు వచ్చి పడుట కవకాశము కలవారు - కట్నముల పేరిట కాని సైతము గొనకయే, కన్యలను గ్రహించి - ఈ నాటకమును రచించుట యందు నాకుఁగల యుద్దేశమును గొంత వర కీడేర్చినారు. మొత్తముమీదఁ గట్నములందుకొనుటయే గౌరవమనుకొను వారుఁ గూడఁ జాటుదాటునఁ జక్కఁబెట్టుకొను స్థితిలోనికి వచ్చుట చాల శుభ సూచకము.

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఈ ప్రకరణమును ప్రశంసించుచు నింతవరకనేకు లొసఁగిన యభిప్రాయములలో గ్రంథ విస్తరణ భీతిచే జగత్ప్రసిద్ధులైన ఈ కొప్పరపు సోదరకవి సింహుల పద్య రత్నములలోఁ గొన్నిటిని మాత్రమే యిందుఁ బ్రకటించితిని. నాటకమును దిన్నగఁ జదువకయే - నా యభిప్రాయమును గమనింపకయే-నాకు సలహా లనుగ్రహించిన వారు గూడఁ గొందఱు కలరు. అట్టివారికొక యంజలి మోడ్పు.

కాకినాడ మహాకవి

1-11-1926 కొక్కకూరి నారాయణరావు

అనుబంధం - II

ఆశుకవి చక్రవర్తులు - అవధాన శిరోమణులు కొప్పరపు సోదర కవి సింహులు.

శా॥ ఓ నారాయణరాయ సత్కవివరా! యోకొక్కకూర్యన్వయా
మీనవ్యంబగు నాటకంబు జగమున్ మెప్పించె; సంఘోపకా
రానేకార్థములన్ గృహస్థతతి కత్యంతోపయుక్తంబునై
పూనెం బ్రస్తుతి వాక్ప్రసూనముల నామోదం బపారంబుగాన్

మ॥ కననయ్యెం భవదుత్త మోత్తమకృతిగై వేయమర్థార్థిమ
ర్త్యనికాయాధృతశుల్కగాథ తిమిర ప్రధ్వంస తీవ్రార్క సం
జనిత త్విణ్మహనీయ మార్యజనతా సంస్తుత్యమత్యర్హధీ
ర్మనిధానం, బభిభూత మూఢజన మర్మ ప్రక్రియామానమున్

శా॥ కన్యావిక్రయ మెట్టి పాపకము, లోకత్యాజ్య మా రీతినే
హైన్యం బౌవర విక్రయంబును బ్రపంచానర్థకంబౌటచేఁ
గన్యం గాంచిన యట్టివారును, వరుంగన్నట్టి వారున్ సదా
ధన్యంబౌ గురుమంత్ర నాయకముగా ధ్యానింతురీ సత్కృతిన్

చ॥ లలిత శిరీష పుష్పమృదులంబు, రసాల రసైక మాధురీ
విలసిత ముత్తమోత్తమము, విస్ఫుట నూతన భావవైభవో

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

జ్జ్వలము, జనానుకూలము, భవత్కృతి రత్నము భవ్యసాంఘికో
క్తుల వెలసెన్-యశోరమలతోఁ గృతి భర్తకృతార్థతంగనన్

మ॥ ఏది? యేది? మఱియొక్క మాఱనుచు పోరే పద్యమున్ విన్ననే
పదమున్ విన్న! భవత్పురాభవ తపోభాగ్యంబు వాగ్దేవతా
పదసేవాఫలమో మై యెఁగుటన్ బాగ్బాగుత్వ త్సత్కృతీ
శదశం జెన్నగు వీరభద్రగుణిదే జన్మంబు జన్మంబనన్

శా॥ మీ చిత్రాభ్యుదయంబుచేఁ దొలుతనే మీకా విరూపాక్ష పీ
ఠాచార్యోదితమౌ 'మహాకవి' పదం బన్వర్థ నామంబు తా
రాచంద్రార్కసుకీర్తి బంధురముగా రాజిల్లుచుండన్ లస
ద్ధీ చాతుర్యము మెచ్చినేఁ డిడుట కేదీ యర్హనామంబిఁకన్

సీ॥ రాట్నమింటింట నారాధనీయమటంచు
బాలికావిద్య యవశ్యమంచు
ధనలోభులకుఁ జుల్క దనము తప్పదటంచు
నీడు తప్పిన పెండ్లి కూడదంచుఁ
గట్నాలచే ముప్పు కలిగి తీరునటంచు
ద్రోకర్లచేఁ గీడుపొసఁగునంచుఁ
బ్రాణంబు కన్నను బరువె ముఖ్యంబంచు
పెండ్లి తగవులు తప్పిద మటంచు

గీ॥ నొక్కొకక నిదర్శనంబుతో నొక్కినొక్కి
చాటుచున్నదికథ యాటుపోటు లెత్తి
విమలతరమైన మీ వర విక్రయంబు
లోక మచ్చెరువంద మహాకవీంద్ర

సీ॥ అల్లురంగొనుటకై యాస్తులు గోల్పోవు
నాపత్తు పురుషోత్తమార్యుచేత
అక్రమ ద్రవ్య లాభాభిలాషికిఁ గల్గు
రట్టురాయుడి లింగరాజుచేత

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పడంతికి మానమే ప్రాణంబనెడు నీతి
యుందు నిభాస్య కాళిందిచేత
విద్యచే బుద్ధిచే విలసిల్లు కాంతలో
కము ఁద్దఁగలుగుట కమలచేతఁ

గీ॥ దక్కఁగల మంచిపెద్దలు దత్త దుచిత
భూమికలచేత నెఱిఁగించి పొట్టలుబ్బ
నట్లు నవ్వించి, తనియించి, యతిముదంబు
కలుఁగఁజేయును మీ నాటకంబు భళిరె!

సీ॥ సబురిజష్టాగిరు కాసరబాద వేంకటా
చలగుణి సర్వంబు సత్యమనియె
తత్సుతుల్ బియ్యేలు తప్పక వరశుల్క
మీ కృతిచే నశియించుననిరి
చెఱుకుపల్లి కులప్రసిద్ధ వేంకటకృష్ణ
కవివర్యుఁడిది జాగద్గణ్యమనియెఁ
దక్కఁ గల్గిన సభ్యులిక్కవీంద్రుండులో
కజ్ఞుండు సంఘసంస్కర్తయనిరి

గీ॥ చలపతి సుధీరుఁ డిక్కవి చంద్రు వదన
మమృత కలశం బనుచుఁ గొనియాడె-చెఱుకు
పల్లి సభలోన నాటక పఠనవేళ
నింతకంటెను ప్రాశస్త్యమేమి వలయు

మధుసేవ - అనుబంధం

అవతారిక

మన దేశమున కిప్పుడు మద్యపానము మహత్తర శత్రువై యున్నది. ఈ దుర్వ్యసనమునకు లోనైన వారీ దేశమున నిప్పుడు రెండుకోట్లయిన నుండక పోరు. బ్రాంది విస్కీలవారి యెక్కుడు వ్యయంబును, కల్లు సారాలవారి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తక్కువ వ్యయమును గలిపి తలకు దినమున కెనిమిది యణాల వంతునఁ జూచి నను.... రెండుకోట్ల మీఁదను దినమునకుఁ గోటి రూప్యములు దగ్ధమగుచున్నట్లు తేలుచున్నది. అనఁగా సంవత్సరమునకు మూడు వందల యఱువది యైదు కోట్లన్నమాట. అనఁగా మన దేశముపై దొరతనము వారికి వచ్చు నాదాయము కంటె రెండు రెట్లధికమన్నమాట. ఈ దుర్వ్యసనము హరించి, ఈ సొమ్ము మిగిలించో మన దేశము మహదైశ్వర్యముతోఁ దులఁదూఁగదా! ఇప్పటి నేరములు, ఇప్పటి హత్యలు, ఇప్పటి కోర్టులు ఇట్టె రూపుమాయవా? ఇంతకన్న స్వరాజ్యమింకనేమున్నది. కాఁబట్టి ఈ ప్రబల శత్రువును భస్మీకరించుటకై ప్రయత్నింపవలసిన బాధ్యత ప్రతి భారతీయుని యందును గలదు. ఈ రూపముగా నా బాధ్యతను నిర్వర్తించుకొను తలంపుతోనే నీ రూపకమును వ్రాసి నాఁడను, ఫలితము భగవదధీనము.

పాత్రౌచిత్యము కొఱకును, పామరజనపు బోధము కొఱకును గావించిన భాషా సాంకర్యముల నేమి ప్రమాదముల నేమి పండితులు మన్నింపఁగలరని భావించుచున్నాఁడను. గ్రంథమును గడతేరఁ జూడకయే, గ్రంథకర్త యుద్దేశమును గూర్చి కాసింత యేని యోజింపకయే సవరణముల నుపపాదించు సాహసికులను-కలములను కాగితములను బాడు సేయవలదని కడుంగడుఁ బ్రార్థించుచున్నాడను

కాకినాడ మహాకవి

1-5-26 కాళ్ళకూరి నారాయణరావు

A perfect Judge will read each work of wit-with the same spirit that its author writ.

సంసారనటన - అనుబంధం

నటి :- ....నేలుపంత పిల్లవాడు లేకపోయెనని నా మనసు మగ్గిపోవుచున్నది.

సూత్ర :- ఎందులకీ నీ కింత పిల్లల ఏవ?

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నటి :- ఎందులకేమిటి? కాలములో గడించుకొన్న కనకమో, కాలములో....
బిడ్డలో లేకున్నఁ గడపట ముప్పెట్లు కడచును.

సూత్ర :- పిచ్చిదానా! బిడ్డలవల్లఁ దిప్పలే కాని-ముప్పులు కడచునా?

గీ॥ కనెడు వఱకును సేరు లేరనెడు చింత
కన్న తరువాత వారి రోగముల చింత
ఆవల నవిధేయులై పోయి రనెడు చింత
సర్వదా చింతయే గాదె సంతువలన?

ప్రహసనాలు - అనుబంధం

ధూమశకట ప్రహసనం :

రైలు బళ్ళు ప్రవేశపెట్టిన తొలి రోజుల్లో ప్రజలు వాటిని గురించి విడ్డూరంగా చెప్పుకునేవారు. పాటలు పద్యాలు రచించి పాడేవారు. రద్దీ కూడా బాగా ఉండేది. రైలు ప్రయాణాలను బాగా వ్యాప్తిలోకి తేవడానికి రైల్వే శాఖవారు ముదరా టికెట్లు కూడా ఇచ్చేవారు. ఉన్నవ వారి మాలపల్లిలో అంటే 1922 నాటికే రైలు ప్రయాణాల సంరంభం వర్ణితం. మల్లాది రామకృష్ణశాస్త్రిగారి కథల్లో రైలు ప్రయాణం ముదరా టికెట్ల ప్రసక్తి వస్తుంది. కొడవటిగంటి కూడా రైలు ప్రయాణాలు ఇతివృత్తంగా కథలు రాశాడు.

కవితలు అనుబంధం-I

(కొప్పరపు కవుల ఆశు కవితా ప్రశంసా పద్యాలు-కాకినాడ)

సీ॥ తలమీఁద గంగను ధరియించు శివునకు
సలిలాభిషేకంబు సలిపినట్లు
జగతికెల్లను వెల్గు సమకూర్చు నినునకు
బేరిమి దివ్వె చూపించినట్లు
విశ్వమెల్ల సుఖింప వీచు మారుతునకు
వీవనచేఁ గట్టి విసరినట్లు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వసుధాతలంబెల్ల వర్షించు ఘనునకు
సరవితో నర్ఘ్య మొసంగినట్లు

గీ॥ దశదిశల నాశుకవితామృతంబు గురిసి
ఖ్యాతిఁగాంచిన కొప్పర కవుల మీఁదఁ
బద్దెములు చెప్పుటకు సిద్ధపడిన నాదు
చాపలము సైపుఁడీ సభాస్తారులార!

సీ॥ సభలోన మాటాడఁజాలుటే గొప్ప ప
ద్యములతో నగుట చోద్యంబుగాదె
తడబడుచైనఁ బద్యంబల్లుటే గొప్ప
పరమాణు ధారయౖబంబుగాదె
అడిగిన పద్యమొండైనఁ జెప్పుటె గొప్ప
గంట కేనూఱు లక్కౢజము గాదె
ఉర్విలో నిట్టి వారొకరు పుట్టుటె గొప్ప
యిరువురొక్కంట నచ్చెరువు గాదె

గీ॥ పూర్వభవమున వీరేమి పుణ్యమాచ
రించిరో యిట్టివారిని గాంచ వీరి
తల్లిదండ్రులు చేసిన తప మదేమొ
భళిరె! యిట్లుండ వలవదే భాగ్యమనఁగ

సీ॥ వడిలాఁగి విడువంగఁబడిన బాణము భాతి
బరిమీఁదఁ బఱచెడు పాముఠీతి
నేలకు దిగు కొండకాలువ కరణిని
మిరుమిట్లు గొలుపు క్రొమ్మించు సరణి
ఎండవేసఁగిని బడువడగండ్ల చందాన
సందీక మోదు వర్షము విధాన
కడుఁ జిచ్చుబుడ్డి వెల్వడు మిణుగురులమాడ్కిఁ
దమిరేఁగు మిడుతల దండు పోల్కి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ॥ భళిరె! యొంటిగఁ బదులుగ వందలుగ స
హస్రములుగను మఱియు ననంతములుగ
వెలువడెడు వీరి జిహ్వాగ్ర పీఠినుండి
పద్యములు పండిత కవీంద్ర హృద్యములుగ.

సీ॥ కాలికి బంగారు గండపెండెరమంది
వన్నెగన్నట్టి పెద్దన్ననాఁడు
పదగుంభనమునందు బహుళ విఖ్యాతిని
గాంచిన రామలింగ కవినాఁడు
ఘటికాశత గ్రంథకరణ ధురీణుఁడై
కీర్తినించిన భట్టుమూర్తినాఁడు
జాములో శతకంబు సంధించి బిరుదంబుఁ
గైకొన్న వీరరాఘవుని నాఁడు

గీ॥ వెలసి పెంపొంది ప్రోఢయై విస్తరించి
యవలఁ బెద్దలఁగలసిన యట్టి యాశు
కవిత నేఁటికిఁ గొప్పర కవులవలన
నవతరించెను మరలసీ యవనిలోన

సీ॥ వసుధలో నాజ్వేల వారికై వసమందు
రాశుకవిత్వమహాప్రకర్ష
వలనొప్ప నాజ్వేలవారి సౌమ్యందురు
బంధకవిత్వ సంబంధ పటిమ
ధీరులౌ నాజ్వేల వారి సౌత్తందురు
గర్భకవిత్వ సందర్భశుద్ధి
పండ్యులౌ నాజ్వేల వారి పంటందురు
చిత్రకవిత్వ వైచిత్ర్యగరిమ

గీ॥ అట్టి యాజ్వేల వారింటఁ బుట్టఁగల్గి
నందులకు సార్థకంబుగ నందినారు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

విశ్వము నుతింపఁగాఁ జతుర్విధకవిత్వ
పట్టభద్రత్వమౌర కొప్పరపుఁగవులు

సీ॥ గణ యతిప్రాస లక్షణమై యుండదటంచు
వదరువారికిఁ దలవంపుగాఁగ
వల్లించుకొన్నవే వడిజదువుదురంచుఁ
జాటువారికి నగుబాటుగలుగ
పల్లెటూళ్ళ నొకింత పరువుఁగాంచి రటంచుఁ
బలుకువారికి శృంగ భంగమొదవ
చెప్పినదే మార్చి చెప్పుచుందు రటంచుఁ
జెప్పెడి వారికి సిగ్గురాఁగ

తే॥గీ॥ కాకినాడ పురంబునఁ గవివరులును
బండితులు పండిత ప్రభుల్ వరలుసభను
ఆశుకవితామృత ప్రవాహంబు పెల్లి
విరియఁజేసిరి నేఁడు కొప్పరపువారు

గీ॥ విస్తృతంబైన విద్యయు విద్యకుద్ది
యైన సుగుణంబులుం గల్గి యశముగాంచు
కొప్పరకవీంద్రులం గూర్చికూర్చె వీని
కాళ్లకూరి నారాయణ కవి వరుఁడు.

అనుబంధం-II

(కొప్పరపు కవుల ప్రశంసా పద్యాలు-గన్నవరం)

సీ॥ శాస్త్రంబు లాఱును జదువవచ్చును గాని
కవితఁ జెప్పెడి నేర్పుఁగనుట యరిది
చెప్పిన నదియిది చెప్పవచ్చును గాని
కావ్యంబుఁ జెప్పుట కష్టతరము
కావ్యంబును రచింపఁగల్గిన గాని
విశుద్ధ పద్ధతి రచించుట శ్రమంబు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

శుద్ధ పద్ధతి రచించుటకుఁ జాలినఁ గాని
యొక్కటి రెండుగా కెక్కుటరుదు

గీ॥ అట్టి రసవత్ప్రబంధంబు లౌరగంట
కొకటి వంతున నిమ్మహాశు కవివరులు
కొప్పర కవీంద్ర చంద్రులు గూర్పఁగలర
దేమి సామర్థ్యమో చెప్పనేరితరము

సీ॥ పెనుగాలిచేఁ జలించిన పాదపమునుండి
ఫలములు రాలిన పగిది దోఁపఁ
గడు దట్టముగఁ జిత్రకార్తియందున వానజల్లు
జల్లున రాలు సరణి దోఁప
మిడివేసఁగిని వడి మింటనుండి ధరిత్రి
వడగండ్లు రాలిన వరుస దోఁప
దారంబు తెగిన మేల్ హారంబునుండి
ముక్తాఫలంబులు రాలు క్రమము దోఁప

గీ॥ సరసముల సంఖ్యాకములు నతి శైత్యములు న
మూల్యములునైన సత్పద్యములు నిరంత
రంబు వెల్వడు నౌర! కొప్రపంపు వారి
విమల జిహ్వాగ్రములనుండి వింత దోఁప

సీ॥ అడుగుటే తడవెట్టి యవసరమందైన
నిప్పుడు గాదను టెపుడు లేదు
నుడువుటే తడవెట్టి నూతన కథయైన
సాగదేమోయను జంకులేదు
కోరుటే తడవెట్టి క్రొత్త వృత్తంబైన
మాచేతఁ గాదను మాటలేదు
ఒసఁగుటే తడవెట్టి దొసఁగు ప్రాసంబైనఁ
దడబాటుఁ జెందుటెన్నఁడును లేదు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ॥ ఇచ్చుచే తదవది యెట్టిగట్టి సమస్య
యయినఁ బూర్తిసేయమియును లేదు
ఏఁకైనఁ గలదె యీలాటి శక్తి కొ
ప్పరపు సోదరుల కొక్కరికిఁ దక్క.

అనుబంధం-III

గృహధర్మాలు

వివాహ ఫలము

ఈశ్వరోద్దేశమై శుభహేతువగుటఁ
బెండ్లి యానంద కందమై ప్రియముఁ గూర్చు
మానవుని జీవితమునం దనూనమగు ప్ర
కాశమునఁ దేజరిలునట్టి కాలమొక్క
పెండ్లి సమయంబె; దొంకపై వెలసి, విరిసి,
మివుల నొప్పియుఁదన్నుఁ బ్రేమించువారు
లేక, తన సౌరభంబెల్ల నాకసంబు
పాలుగాఁజేసి చేసి, యవ్వలఁదనంతఁ
దానె క్రమముగ వాడి, యుదగ్రవా యు
హతిని క్షితిఁగూలి మాసెడు నడవిమల్లె
బ్రతుకువంటిది శాశ్వత బ్రహ్మచర్య
మెన్న మానవ జీవిత మెపుడుఁ బగలె
కాక, యపుడప్పు కాఱుచీఁకటు మించు
రేలు నగుచుండు,—నయ్యయి వేళలందు
సాయపడువారు-భర్తకు సతియు, సతికి
భర్తయునుగాక యన్యులెవ్వరును గారు;
తలఁపఁ గత్తెర కాళ్ళ విధంబుగాను
స్త్రీపురుష లిర్వురుం గూడి జీవయాత్ర
సలుపునపుడె యెడ నెడ సంభవించు
కష్టములు తెగు; సకల సౌఖ్యములుఁ గలుగు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

వర ధర్మములు

విహిత వరధర్మములు కొన్ని విన్నవింతుఁ
బెండ్లికొమరుఁడ వినవయ్య—పెండ్లినాఁడు
చేసిన ప్రమాణములు నీదు చెంతనున్న
బంధుజనములె కాక దేవతలు కూడ
నాలకించుచున్న వారనెడు మాట
మానసంబున నెన్నఁడు మఱవవలదు
ధర్మపత్నిని నీదగు దాసిగానొ!—
బొమ్మగానొ! కొఁడొక పనిముట్టుగానొ
తలఁపఁగాబోక, ఈశ్వరదత్తమైన
సౌఖ్యపేటికగాఁ బోల్చి చక్కదానిఁ
దెఱచు మార్గంబెఱుంగుము; పరిణయమ్ము
నాఁటిప్రేమ యెప్పటికప్డు నాఁటియట్లె
క్రొత్తదిగనుండఁ జూడు; యే కోర్కెనైన
మరల నడిగించుకొనకుము; మనసు నొచ్చు
హాస్యమెన్నఁడు సాడకు; యాజ్ఞవెట్టఁ
బోకుమూరకయే తిక్క పౌడమునట్లు
పగటి యపచారములనెల్లఁ బగటితోనె
యస్తమింపఁగ నిమ్మొక యమ్మగన్న
బిడ్డయను మాటయును-నీదు ప్రేయసియను
మాటయును గూడ నెన్నఁడు మఱవకు సుమ

వధూధర్మములు

ముఖ్యమైన వధూధర్మములను వినుతు
వినుము కళ్యాణి!—ప్రేమించి పెండ్లియాడు
విధమిపుడు మాఱె—పెండ్లి గావింపఁబడిన
కతనఁ బ్రేమింపవలసిన కఠినధర్మ
మేర్పడియెను; గానఁ బ్రాణేశు మొదట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నాత్మఁ బ్రేమింపు; మవ్వలనతని గూర్చి
చక్కఁగ మనంబున విమర్శ సలుపు; మాతఁ
డెంత ధారాళముగనున్న నంత మెచ్చ
కొనుము; నీ యెడ నతఁ డల్కఁగొనఁ బ్రసన్నుఁ
జేసికొనుము క్షమాపణ చెప్పి; యతఁడు
వ్యసనపడునప్పు డుల్లాసపఱుపుమెట్లొ;
సాధువృత్తిఁ జరింపఁ బ్రశంససేయు;
మతఁడు సోమరియగు నెడ నతి మృదువుగ
మందలింపుము; నీకొక్క మర్మమెఱుక
సేయనది మది జీర్ణము చేసికొనుము
ప్రథమమునఁ జెలివై, తరువాత గృహిణి
వై, యవల నీడవై, దాదివగుచుఁ బిదపఁ
జతురవస్థల భర్తకు హిత మొనర్చ
మెప్పుడర్హుఁడుగాఁ దోఁచునపుడెల్ల
ముద్దియా! యాతనికి నొక్క ముద్దొసఁగుము

ఆశీస్సు

శతసహస్ర యోజన పరిమితిని మించు
వలయము గలట్టి గ్రహరాజములను, భూత
దర్పణంబునఁగాక నేత్రములఁ జూడ
వలనుపడనట్టి జీవాణువులనుగూడ
నొక్కచేతనె చేసిన యో మహాత్మ!
యోపరాత్పర! యోచిత్స్వరూప! నీకృ
పావిలోకనంబులు వేరిపైని గురిసి,
యరసి, యైహిక జీవనమనెడునోడ
కొకరు చుక్కానుగా, మఱియొకరు తెరగ
వెలయఁజేయుము; తమ వంశ వృక్షమునకు
నొకరు తల్లివేరుగ, మఱియొకరు పట్టు
గాఁ బ్రసాదింపు వీరి పగఱు విస్ఫ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

తంబులై ప్రత్యవాయ శూన్యంబులై, ని
శల్ విచారదూరంబులై సాగఁజేయు,
మాయువున్ సిరి పుత్రపౌత్రాభివృద్ధి
దీపటిమ కీర్తి యివి సమృద్ధిగ నొసంగి
ధన్యులను జేయు మీ శుభదంపతులను,
సత్యమే జయమను ధర్మసంగ్రహంబు
స్థిరపడఁగ నేఁడు విజయలక్ష్మిని గ్రహించి
నట్టియో సత్యనారాయణా! జయోస్తు!

అనుబంధం - IV

గౌతమీమండల సభాధిప పంచరత్నాలు

సీ॥ ప్రభువులు మనకింకఁ బ్రబలాధికారము
లస్మ కూర్తురనుటకు సాక్ష్యముగ
దొరలకు నీమీఁద దొడ్డకూరిమి గలదను
వదంతికి నుదాహరణముగను
బ్రాహ్మణ జాతిపైఁ బ్రభువుఁ కుఁ బ్రేమ
తొలంగ లేదనుటకు లక్ష్యముగ
బర్కెట్టుగారి సత్పాలనంబునకు సుస్థిర
మైన జ్ఞాపక చిహ్నముగను

గీ॥ ఘనతమీఁఱ డిస్ట్రిక్టు బోర్డునకు నేఁడు
పడసినాఁడవు ప్రసిడెంటు పదవి శశిర!
సద్గుణనికాయ! సకల సజ్జనవిధేయ!
శేషగిరిరాయ! సాధుసౌశీల్యహృదయ!

సీ॥ న్యాయవాదిగ నుండి న్యాయదూరంబైన
కేసు చేకొనరను కీర్తిఁగాంచి
చైర్మెనుగా నుండి సతతంబు పేదల
పన్నులకై చేతి పయికమిచ్చి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

కార్యదర్శిగ నుండి కాలేజి విద్యార్థి
వర్గంబులను దండ్రివలెను జూచి
ధర్మకర్తగ నుండి ధరస ప్తలింగము
వి త్తముత్తమ భంగివెలయఁజేసి

గీ॥ పొదలు నీవింక డిస్ట్రిక్టు బోర్డునేలఁ
గలవనఁగ హర్షమేరికిఁ గలుగకుండు?
సద్గుణనికాయ! సకల సజ్జనవిధేయ
శేషగిరిరాయ! సాధుసౌశీల్య హృదయ

సీ॥ ప్రభువుల ప్రీతికిఁ బాత్రుండవై దివాన్
బహదరు బిరుదంబుఁ బడసినావు
పలు జమీందారుల పలుకుబడింగాంచి
సిరియు గౌరవము నార్జించినావు
పరమార్థ చింతతో భగవదర్పణముగ
సత్కార్యములు పెక్కు సలిపినావు
అన్నిట నీకంటె నాధిక్యము గడించు
పుత్రద్వయంబును బొందినావు

గీ॥ భవ్యగౌతమీ మండల పరిషదాధి
పత్యమున కార్యుఁడను కీర్తిఁ బ్రబలుదింక
సద్గుణ నికాయ! సకల సజ్జన విధేయ
శేషగిరిరాయ! సాధుసౌశీల్య హృదయ

సీ॥ వసుధలో నాశ్రిత వత్సలులం గూర్చి
చెప్పిన ముందు నిన్జెప్పవలయు
అడిగిన లేదన కిడు వారలంగూర్చి
యెన్నిన ముందు నిన్నెన్న వలయు
వాసిఁగన్న నిగర్వ వర్తనులం గూర్చి
పొగడిన ముందు నిన్బొగడవలయు
తతరాజభక్తి తత్పరులను గూర్చిచి
వ్రాసిన ముందు నిన్ వ్రాయవలయు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గీ|| పలుపలుకు లేల ?- సకల సంపదల నొకటఁ
జూడవలెనన్న నీయందె చూడవలయు
సద్గుణ నికాయ ! సకల సజ్జన విధేయ !
శేషగిరిరాయ ! సాధుసౌశీల్య హృదయ !

సీ|| ఆశ్రితాళికి జీవనాధారములను గల్పన
సేయుటకు మంచి యనువుదొరకె
పల్లెపల్లెకు మేలు బాటలు నిర్మించి జనముల
సుఖపెట్ట సమయ మొదవె
ప్రైమరీ విద్య సర్వత్ర వ్యాపనచేసి
దేశోన్నతింగూర్పఁ దెరవుగఁగె
సంతలాస్పత్రులు సత్రముల్ చెరువులు
వృద్ధిఁ బొందింపఁగ వీలుచిక్కె

గీ|| వీనిఁ బూనికతో నెఱవేర్పవయ్య
ఆయురారోగ్య కీర్తుల నలరవయ్య
సద్గుణ నికాయ ! సకల సజ్జన విధేయ !
శేషగిరిరాయ ! సాధుసౌశీల్య హృదయ

అనుబంధం - V

(కోడి రామమూర్తి గురించిన పద్యాలు)

సీ॥ వీరవృత్తిఁ జరించి పితృఋణముందీర్చి
రాణగాంచెను భృగురామమూర్తి
దశముఖు నిర్జించి తద్దయుఁగీర్తి
విరాజిల్లె దశరథ రామమూర్తి
అన్నయై కృష్ణునకతి విక్రమముచేత
రహి మించె నల బలరామమూర్తి
బలమునఁ దనకెందుఁ బ్రతిలేరనఁగ నొప్పి
రమణ మీఱెను కోడి రామమూర్తి

గీ|| అనుచు నాల్గవ రామునిగను సమస్త
కవులు నిన్నింక వర్ణింపఁగలరు కృతుల

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సాధు పదవర్తి సన్మల్ల చక్రవర్తి
రమ్యతరకీర్తి! శ్రీ కోడి రామమూర్తి

సీ॥ బండరాతిని గుండెపైఁ జెండుచందాన
ధరియించు నీదు సత్త్వంబుఁజూచి
యినుపగొల్సును జేతనిడి తృణంబుగాఁ
ద్రెంచివైచెడు నీదు తెగువఁజూచి
మదగజంబును లేఁగ మాడ్కి వక్షంబున
నెక్కించుకొనెడు నీ యేపుఁజూచి
దండియౌ మోటారుబండిని రాట్నంబు
వలె నిల్పు నీ బాహుబలముఁ జూచి

గీ॥ జనులు నిన్నభినవ భీముఁడనుట కరుదె
కలరె నీయంతవార లీ కలియుగమున
సాధుపథవర్తి! సన్మల్ల చక్రవర్తి
రమ్యతరకీర్తి! శ్రీ కోడి రామమూర్తి

సీ॥ పనుపడ లండను పట్టణంబున భేరి
మ్రోగించినట్టి ధీరుండ వనుచు
మన జార్జి సార్వభౌముని చేత సన్నుతిగాంచి
రాఁగలిగిన ఘనుఁడవనుచు
ఆంగ్లేయ మల్లుల నవలీలగెల్చి యశమ్ముఁ
బొందిన బాహుశాలివనుచు
అంఫ్థిలుమింటో సరార్థరు లాలీలపొగడిక
లందిన ప్రోడవనుచు

గీ॥ ప్రజలు నీకథలింటింట బహువిధములఁ
జెప్పుకొను భాగ్యమబ్బెనో యప్పనీకు
సాధుపథవర్తి! సన్మల్ల చక్రవర్తి
రమ్యతరకీర్తి! శ్రీ కోడి రామమూర్తి

సీ॥ దేశదేశంబులుఁ ద్రిమ్మరి నీకీర్తి
యెల్లచోటుల వెదఁజల్లినావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

రాజాధిరాజుల రచ్చలలోఁ బెక్కు-
బంగారు బిరుదులు బడసినావు
శాండోను మించిన సామర్థ్యముం జూపి
దేశంబునకుఁ బేరుదెచ్చినావు
ఖండాంతరంబులఁ గాలిడి మెప్పొంది
భరతమాతను దేటుపరచినావు

గీ॥ అట్లు నీవాంధ్ర పుత్రుఁడవగుటకంటె
భాగ్యమేమిటి మాకుఁ బ్రపంచమందు
సాధుపథవర్తి! సన్మల్ల చక్రవర్తి
రమ్యతరకీర్తి! శ్రీ కోడి రామమూర్తి

సీ॥ సర్వ స్వదేశ సంస్థానాధిపతులు
నిన్నంచిత స్థితి గౌరవించినారు
భారతీయాంగ్లేయ పత్రికాధిపులు
సద్వ్యాసముల్ నినుఁగూర్చి వ్రాసినారు
పలురీతులఁ బ్రసిద్ధ వక్తలెల్లరు సభాముఖముల
నీకీర్తి పొగడినారు
ఎన్నికగల కవులెందరో నీమీదఁ
జెలువారు పద్యముల్ సెప్పినారు

గీ॥ ఇంతకంటెను బ్రాభవ మేమికలదు
నిక్కముగ ధాత్రిలోన నీకు నీవె సాటి
సాధుపథవర్తి! సన్మల్ల చక్రవర్తి
రమ్యతరకీర్తి! శ్రీ కోడి రామమూర్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుబంధం - VI

ఓం

వీరేశలింగ వింశతి (ముఖపత్రం)

మహాకవి
కాళ్ళకూరి నారాయణరాయ
విరచితము
కాకినాడ
సిటీ ముద్రాక్షరశాలయందు
ముద్రితము

(లోపలి పత్రం)

ఓం

అంకితము

మత్తేభము

వికృతాచార విభంజకుండయిన యవ్వీరేశ లింగాభిధా
నకవిగ్రామణి పావనాస్థికల సన్మార్జనార్థమై కుక్షిఁదా
ల్చికడున్ రాజిలు తత్సమాధికి నమస్తేయంచు నీచిన్నిపు
స్తక మస్మత్కృత మంకితంబుగ సముద్యద్భక్తి నర్పించితిన్

కాకినాడ
20-7-19

మహాకవి
కాళ్ళకూరి నారాయణరావు

సీ॥ రాజరాజ నరేంద్రు రాజధానిగ నొప్పి
ఘనతర విఖ్యాతి గన్నపీట
మధురాంధ్ర కవితా కుమారిక తపట
డ్గులు వేయుచును నాడుకొన్నపీట
భారతామ్నాయ మిఁపాల నన్నయ యాంధ్ర
మునకుఁ దార్పఁగఁ బూనుకొనిన పీట

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

గౌతమీనది కానకట్ట యొక్కెడ, మేటి
వంతెన యొక్కెడ, వరలువీట

అవతరించి, జగంబెల్ల నల్లుకొనిన
యశము వెలయించి మించిన యసదృశుండు
అకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె! మన పెద్దదిక్కుమాసె! 1

సీ॥ పరికింపనెవని పావన జీవన గ్రంథ
మున రిత్తగా నుండు పుటలు లేవొ
వెదకిన నెవ్వాని హృదయ కోశంబున
ప్రాలుమాలిక యను పదములేదొ
అరయనెవని యూహాప్రవాహంబున
కణుమాత్రమేనియు నడ్డులేదొ
కనుగొన నెవని సంకల్ప వనంబున
ఫలముగాంచని పాదపంబులేదొ

అట్టి మనదేశ బాంధవు డట్టిమార్గ
దర్శకుండట్టి సర్వతంత్ర స్వతంత్రుఁ
డట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 2

సీ॥ ఏనికిఁ దుల్యకాలీనులమని చెప్ప
కొను నదృష్టంబు చేకూరె మనకు
ఏని నిజాకృతి నెలమి దృక్కుసుమములఁ
బూజించు పుణ్యము పొసఁగె మనకు
ఏని పావన సన్నిధానంబు వలనఁ ద
రించు భాగ్యంబు సిద్ధించె మనకు
ఏని వాగమృతంబు వీనుఁ జేరలఁజుట్టు
నంతటి యైశ్వర్య మబ్బెమనకు

అతని దర్శనమిక మనకబ్బనేర
దతని పల్కులు మనమిక నాలకింప

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

మకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్ద దిక్కుమాసె 3

సీ॥ బాలవితంతుల గోలలు వినలేక
చేమూతలంగొన్న చెవులవాఁడు
చదువు వాసన లేని చానలఁగనలేక
కటకట పడినట్టి కనులవాఁడు
సంఘ దురాచార సమితి కోర్వఁగలేక
వడికాసెగట్టిన నడుమువాఁడు
అగతిక శిశువుల యాతన గనలేక
కడువెతఁగుందిన యెడఁదవాఁడు
ఉర్విఁబెంపొందు దుర్నీతి కోర్వలేక
కలుకుగా సానఁ బట్టిన కలమువాడు
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్ద దిక్కుమాసె 4

సీ॥ మాతృదేశంబన్న మాతృభాషయటన్నఁ
గడు నేహ్యముగఁ జూచుకాలమందు
కన్ననాఁడే బిడ్డ కంఠంబునకుఁ బుస్తె
కట్టింపఁజూచెడు కాలమందు
సభయన్న సంఘ సంస్కారం బటన్నను
కాని పనిగ నెంచు కాలమందు
స్త్రీ విద్యయన విధవా వివాహంబన
కస్సునఁ బైపడు కాలమందు
మహితగతిఁ గాలచక్రము మార్చుకొరకు
దేశమున నుద్భవించిన దేవదూత
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికివేంచేసె మన పెద్దదిక్కు మాసె 5

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ॥ బాల వితంతుల పాలిటి దేవుడై
యిలలోనఁ దానుదయించినాడు
వారి దుఃఖంబు నివారించుటకుఁ దన
పుట్టువెల్లను ధారవోసినాడు
తన్మూలకంబుగ దనకు ప్రాప్తించిన
యెల్ల కష్టములు సహించినాడు
పలుమందికి బునర్వివాహంబు లొనరించి
సుఖియించుటకు దారి చూపినాఁడు

ఏడి? యింతటి మహనీయు డితని నేమి
పున్నె మొనరించి కన్నదో పూర్ణమాంబ
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కు మాసె 6

సీ॥ తాను బ్రాహ్మణుఁడయ్యు దద్దయు సర్వ సౌ
భ్రాతృబుద్ధిని నడవంగఁ జాలె
తాను నిర్ధనుఁడయ్యుఁ దగవేనవేలు ప
రోపకారార్థమై యొసగఁ జాలె
తాను దుర్బలుఁడయ్యుఁ దలఁకకరేపవల్
పరహితార్థము పాటుపడగ జాలె
తా నపుత్రకుఁడయ్యు దయమీర బెరవారి
బిడ్డల నోర్పుతోఁ బెనుపఁ జాలె

తాను బలుసారులు సహాయ హీనుఁడయ్యు
బలిమి బల వద్విరోధుల గెలువఁజాలె
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మనపెద్దదిక్కు మాసె 7

సీ॥ పీఠాధిపతి నిన్ను వెలివేసితి నటంచు
నాంక్షపత్రిక బంపినపుడు గాని
కులము వారెల్లరు గులహీను డితడని
యవలకు నెట్టిన యపుడు గాని

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అనుయాయులెల్లరు నల్లన దిగజారి
యసహాయు జేసిన యపుడు గాని
ప్రతి పక్షు లక్రమపథమూని రచ్చల
నభియోగములు దెచ్చినపుడు గాని
బెండు వడక బెగడక బెంబేలుపడక
స్థాణువుగ నిల్వఁబడినట్టిధైర్యశాలి
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మనపెద్దిదిక్కు మాసె 8

సీ॥ తొలుత వ్రాసినదె చిత్తును సాపునుంగాని
ప్రతికెన్నడుం బతి వ్రాయలేదు
తలచిన పనికిఁదక్షణమ సాగుటె కాని
క్షణ మెన్నడును జాగుసలుపలేదు
పట్టిన పని తుదముట్టఁజేయుటె కాని
నడుమ వెన్నండును విడువలేదు
కష్టంబులెన్ని దగ్గఱిన నోర్చుటె కాని
స్వాంతమందెన్నఁడు జంకలేదు
అట్టి లేఖరి యట్టి కార్యజ్ఞుఁడట్టి
స్థైర్య సంపన్నుఁడంతటి ధైర్య చిత్తు
డకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మనపెద్ద దిక్కు మాసె 9

సీ॥ గడ్డి మేసెడు నధికార పుంగవులకు
నుక్కు తీగల నోటి చిక్కమనగ
వెలవెలందు కలపాటలకు సొక్కు భుజంగ
వితతుల కీశ్వర వేరనంగ
చెలరేగు ప్రతిపక్ష సింధుర ప్రతతికి
సానబట్టిన యంకుశంబనంగ
వేరు దన్నిన దురాచార వల్లికలకు
కొడవలియుం దవ్వుకోలయనగ

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

నెవ్వని వివేకవర్ధని యెదురులేక
వసుధ సంచార మొనరించి వాసి గాంచె
నట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కు మాసె 10

సీ॥ అనుయాయులైన విద్యార్థులు ప్రాణమే
నియుధారవోయు సైనికులు గాఁగ
బాపయాభిఖ్య గవఱ్ఱాజ ముఖ్యుల
ప్రతిహత సేనాధిపతులు గాఁగ
మేరుసముండు పైండా రామకృష్ణుఁడు
పంతు మీఱిన కోశభర్త గాఁగ
రిపుజన గర్వ నిర్భేదకమైన వి
వేక వర్ధని వాఁడిబాఁకు గాఁగ

భువి ననాథాంగనల పక్షమునను బోరి
జయము సాధించి దశ సయశంబునించి
యకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్ద దిక్కు మాసె 11

సీ॥ వెఱ్ఱిగా బలిసిన విగ్రహారాధన
కడుసన్నగిలఁ జేయగలిగినాఁడు
తిరుపతి ముడ్పుల దిగదుడ్పుగొను మేజు
వాణీ వసూళ్ళను బాపినాడు
కడుపు లోపలి బాలికలకు బేరముపెట్టు
దుర్వృత్తి నవలకుఁ ద్రోలినాడు
పురిటిలో పిల్లలకు బుస్తె కట్టించు బొ
మ్మల పెండిలుల రూపుమాపినాడు

ఆంధ్ర దేశాభ్యుదయ హేతువైన నూత్న
శకము దనపేర వెలయింప జాలినాడు
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కు మాసె 12

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ॥ ప్రథమ నాటకకర్త ప్రథమ ప్రయోక్త ప్ర
ప్రథమ చారిత్ర సంపాదకుండు
తొలి ప్రహసనకర్త తొలి సంఘసంస్కర్త
ప్రథమాంధ్ర గద్యప్రబంధకుండు
మొదటి స్త్రీవిద్యా ప్రబోధకుం డాదిమ
స్వీయచరిత్ర సంధాయకుండు
ప్రథమ ప్రకృతిశాస్త్ర పరివర్తకుండు ప్ర
థమ వితంత్వాలయ స్థాపకుండు

ప్రథమ మతపాఠశాలా ప్రవర్తకుండు
ప్రథమ సద్బ్రహ్మ మతధర్మపాలకుండు
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 13

సీ॥ సంస్కృత వైకృత సాహిత్య గరిమకు
లలితమౌ శాకుంతలంబు సాక్షి
స్వకపోల కల్పనా చాతుర్య పటిమకు
రాజశేఖర చరిత్రంబు సాక్షి
విస్తృత గ్రంథాటవీ విహారమునకుఁ
దద్దయు గవిచరిత్రంబు సాక్షి
అసమాన తరమగు ననువాదశక్తికి
సరసంపు రాగమంజరియె సాక్షి

అట్టికవి యట్టి పండితు డట్టివేత్త
అట్టి సమయజ్ఞుడింక నెందైన గలఁడె
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్ద దిక్కుమాసె 14

సీ॥ జనకుని శిక్షయు జనని ప్రేమయు గత
భర్తృక వ్యక్తులపట్ల నెఱపె
తనయుని వినయంబు దాసవిశ్వాసంబుఁ
బరగ సర్వేశ్వరుపట్ల నెఱపె

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పురుషధర్మంబు భూధర స్థైర్యంబుఁ
ప్రతిపక్ష జనములపట్ల నెఱపె
మానవ విధియు సమానమర్యాదయు
బనుపడ సంఘములపట్ల నెఱపె

లలినఖిల ధర్మములకును లక్ష్యలక్ష
ణములు రెండును దానెయై నడవజాలె
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 15

సీ॥ కడగి శతాధిక గ్రంథములను వ్రాసి
బాసకు ప్రాణంబు పోసినాడు
వచన ఫక్కికి నారవడిపెట్టి కవులలో
పలగురుపీఠము వడసినాడు
కష్టించి వేనవేల్ గడియించి పరమార్థ
చింతతోడ వ్యయంబుచేసినాడు
పురమందిర వితంతు శరణాలయాదులు
కట్టించి స్థిరకీర్తి గాంచినాడు
తన చరిత్రము జనుల కాదర్శమగుచు
మహివిరాజిల్లు తెలుఁగున మసలినాడు
అట్టి వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 16

సీ॥ పతిని దైవంబుగా భావించి తత్సేవ
పూర్తిగా నెఱపిన పూజ్యురాలు
పతివెంట జిచ్చులోపలనేని చొచ్చుట
కాయత్తపడిన మహాత్మురాలు
పతి తలపెట్టిన ప్రతికార్యమునకును
బనిముట్టుగానున్న ప్రాజ్ఞురాలు
పతి విరోధులు గూడ భక్తియై కేల్మోడ్చు
మహిమను వడసిన మాన్యురాలు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

అట్టి రాజ్యలక్ష్మమ్మ లేనట్టిలోక
మేటికింకను నాకని యేవగించి
అకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 17

సీ॥ రఘుపతి వేంకటరత్న సుధీమణి
తనదు భారము తలదాల్చుననుచు
రావుసూర్యారాయ రాట్తిలకంబు త
ప్పక సర్వదా తోడుపడునటంచు
శ్రీ చిల్కమర్తి లక్ష్మీనృసింహాదులు
ప్రాలుమాలక పాటుపడుదురనుచు
దేశాభిమానులు దేవసేవాపరు
లెల్లచోటుల నుదయించిరనుచు

చిత్తమున నెంచి భవితవ్యచింత విడిచి
తాను విశ్రాంతి గైకొనదనువు వాసి
యకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 18

సీ॥ పనిచిన తండ్రి యక్కున జేర్చుటకు జేతు
లొగ్గి నిరీక్షించు చుండుననియు
బ్రాణమిత్రుడు గవర్జాజు స్వాగతమిడ
నొగి నెదురుగ వచ్చుచుండుననియుఁ
బ్రియసతి వంటకావించి వాకిట నిల్చి
యరకఁ దెన్నులు చూచుచుండుననియు
బాపయాదులు తరువాతి సంగతి విన
నువ్విళులూరుచు నుందురనియు

తన జరాభారభరితమౌ తనువు విడిచి
రమ్యమైన యక్షయ శరీరంబుదాల్చి
యకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 19

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

సీ. పదునెన్మిదియును నల్బది యెన్మిదవయేట
నాల్గవనెల జననంబుగాంచి
పదునెన్మిదియును నర్వది యెన్మిదవయేట
సంఘసంస్కార వాసన వహించి
పదునెన్మిదియును నెన్బది యొక్కటవయేట
దొలివితంతూ ద్వాహమలరజేసి
పందొమ్మిదియు సున్నపైని నాలవయేట
దగననుష్ఠాన పద్ధతి గ్రహించి

వరుస రెండు పందొమ్మిదుల్ పరగునట్టి
యేట మే యిఱువది యేడునాటి యుదయ
మకట వీరేశలింగ మహాశయుండు
దివికి వేంచేసె మన పెద్దదిక్కుమాసె 20

సీ॥ అమ్మహాత్ముని పవిత్రాత్మ యత్యంత మీ
శ్వర సన్నిధిని శాంతివడయుఁగాక
అమ్మహాత్ముని పుస్తకావళి యింటింటఁ
బ్రతిదినంబుఁ బఠింపబడెడుఁగాక
అమ్మహాత్ముని కీర్తియాచంద్ర తారార్క
ముర్విలోపల నిల్చియుండుఁగాక
అమ్మహాత్ముని సమాధి యఖిలమానవులచే
భక్తిమై సేవింపఁబడెడుఁగాక

అమ్మహాత్ముడు మొలపించినట్టి మొక్క
లెల్ల సంపూర్ణముగ ఫలియించుగాక
అమ్మహాత్ముని తరువాత నాంధ్రమాత
గొడ్డుపోలేదను నుడిచేకూరుగాత. 21

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

ఉపయుక్త గ్రంథసూచిక

(అకారాదిక్రమం)

1. అనిరుద్ధ చరిత్రము - కనపర్తి అబ్బయామాత్యుడు
2. ఆధునికాంధ్ర కవిత్వము - డా॥ సి. నారాయణరెడ్డి
3. ఆలోచనాలహరి - చల్లా రాధాకృష్ణశర్మ
4. ఆంధ్రదేశ చరిత్ర-ఆధునికయుగం - జి. వి. రామారావు
5. ఆంధ్రనట ప్రకాశిక - పసుమర్తి యజ్ఞనారాయణశాస్త్రి
6. ఆంధ్ర నాటకరంగ చరిత్ర - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
7. ఆంధ్ర ప్రతాపరుద్ర యశోభూషణము - చెలమచర్ల రంగాచార్యులు
8. ఆంధ్రప్రదేశ్ చరిత్రలో ప్రధాన ఘట్టాలు - జి. వి. రామారావు
9. ఆంధ్రప్రదేశ్‌లో గాంధీజీ - సంపాదకులు, కొడాలి ఆంజనేయులు
10. ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య పోరాటం - హైమవతి
11. ఆంధ్ర భాషా వికాసము - గంటి జోగిసోమయాజులు
12. ఆంధ్ర మహాభారతము-నన్నయ - సాహిత్య అకాడెమీ ప్రచురణ
13. ఆంధ్ర రసగఙ్గాధరము (ద్వితీయయాననము)
    అనువాదం - వేదాల తిరువేంగళాచార్యులు
14. ఆంధ్ర రాష్ట్రము - భోగరాజు నారాయణమూర్తి
15. ఆంధ్ర వాగ్గేయకార చరిత్రము - బాలాంత్రపు రజనీకాంతారావు
16. ఆంధ్ర సారస్వత పరిషత్తు రజతోత్సవ సంచిక
    ప్రచురణ: ఆంధ్ర సారస్వత పరిషత్తు, హైద్రాబాద్
17. ఆంధ్ర సాహిత్య చరిత్ర - డా॥ పింగళి లక్ష్మీకాంతం
18. ఆంధ్ర సాహిత్య సంగ్రహచరిత్ర - వారణాసి వేంకటేశ్వర్లు
19. ఆంధ్రుల చరిత్ర - బి.యస్.యల్. హనుమంతరావు
20. ఆంధ్రుల సంస్కృతి చరిత్ర - కంభంపాటి సత్యనారాయణ
21. ఇతిహాసలహరి - డా॥ ముదిగొండ శివప్రసాద్
22. ఎ సర్వే ఆఫ్ ఫ్రీడమ్ మూమెంట్ ఇన్ ఇండియా -
    ఎడిటర్: ఆర్. సూర్యనారాయణమూర్తి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

23. ఒక దశాబ్ది తెలుగు కథలు - సాహిత్య అకాడెమి, ఆంధ్రప్రదేశ్
24. కన్యాశుల్కం (రెండుకూర్పులు) గురజాడ అప్పారావు
25. కవితాలహరి - డా॥ దివాకర్ల వేంకటావధాని
26. కృష్ణరాయవిజయము - కుమార ధూర్జటి
27. కంఠాభరణము - పానుగంటి లక్ష్మీనరసింహారావు
28. కాలేజీగరల్ - కాళ్ళకూరి హనుమంతరావు
29. కావ్యలహరి - డా॥ దివాకర్ల వేంకటావధాని
30. క్రీడాభిరామము - వినుకొండ వల్లభరాయుడు
31. గయోపాఖ్యానము - చిలకమర్తి లక్ష్మీనరసింహం పంతులు
32. గుంటూరిసీమ - (ప్రథమ ద్వితీయ) తిరుపతివేంకటకవులు
33. గోనగన్నారెడ్డి - అడవి బాపిరాజు
34. చిత్రాంగి - చలం
35. చైతన్యలహరి - యువభారతి ప్రచురణ
36. ఢిల్లీదర్బారు - కొమర్రాజు లక్ష్మణరావు పంతులు
37. తారాశశాంకం - కొప్పరపు సుబ్బారావు
38. తిరుపతికవుల సాహిత్య సమీక్ష - శిష్టా లక్ష్మీకాంతశాస్త్రి
39. చింతామణి లేక లీలాశుక - రామనారాయణ కవులు
40. తెలుగు నాటక వికాసము - డా॥ పి. యస్. ఆర్. అప్పారావు
41. తెలుగు సామెతలు - (సం.) విశ్వనాథ సత్యనారాయణ
42. దుర్గాబాయి దేశ్‌ముఖ్ జీవితచరిత్ర - శ్రీమతి నేతి సీతాదేవి
43. దేశబంధు శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారి జీవితచరిత్ర - కోటపల్లి సూర్యనారాయణ
44. దేశభక్త శ్రీ కొండా వేంకటప్పయ్య పంతులుగారి జీవితచరిత్ర - మాదల వీరభద్రరావు
45. ద్రోణపర్వము - తిక్కన - ఖండవల్లి లక్ష్మీరంజనంగారి పీఠిక
46. నటస్థానం - స్థానం నరసింహారావు (స్వీయచరిత్ర)
47. నటరత్నాలు - మిక్కిలినేని రాధాకృష్ణమూర్తి
48. నవనాథచరిత్ర - గౌరన

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

49. నవయుగ వైతాళికుడు - శ్రీ వీరేశలింగం 125వ జన్మదిన
సంస్మరణ సంచిక
50. నవోదయలహరి - సుబ్రహ్మణ్యశర్మ
51. నా జీవితయాత్ర -
ప్రథమ ఖండం
ద్వితీయ ఖండం } టంగుటూరి ప్రకాశం పంతులు
తృతీయ ఖండం
చతుర్థ ఖండం - తెన్నేటి విశ్వనాథం
52. నాటికా పంచవింశతి - సంకలనకర్త - కొర్రపాటి గంగాధరరావు
53. నాట్యశాస్త్రము - (అనువాదం) డా॥ పి. యస్. ఆర్. అప్పారావు
54. నాయని సుబ్బారావు కృతులు - పరిశీలన డా॥ ఎ. భూమయ్య
55. నా యెఱుక - ఆదిభట్ల నారాయణదాసు (స్వీయచరిత్ర)
56. నారాయణీయ కావ్యాదర్శము - (దండి)వర్ల నారాయణశాస్త్రి
57. పద్మవ్యూహము - చక్రావధానుల మాణిక్యశర్మ
58. పద్మవ్యూహము - సోమరాజు రామానుజరావు
59. పూర్వగాథాలహరి - (సం.) వేమూరి శ్రీనివాసరావు
60. పాండవోద్యోగము - తిరుపతి వేంకటకవులు
61. పాండవ విజయము - తిరుపతి వేంకటకవులు
62. ప్రతాపరుద్రీయము - వేదము వేంకటరాయశాస్త్రి
63. ప్రాచీన దక్షిణ భారత చరిత్ర - డా॥ నందూరు రామకృష్ణమాచార్యులు
64. బహుముఖ ప్రజ్ఞానిధి - కట్టమంచి రామలింగారెడ్డి మనుమడు కోదండ
రామిరెడ్డి.
65. బిల్వమంగళ అను చింతామణి - చక్రావధానుల మాణిక్యశర్మ
66. భీష్మపర్వము - తిక్కన
67. బొబ్బిలి యుద్ధము - శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
68. బ్రిటను దేశచరిత్ర - ఖండవల్లి బాలేందుశేఖరము
69. మధుసేవ - మద్దూరి శ్రీరామమూర్తి
70. మరపురాని మనిషి - తిరుమల రామచంద్ర
71. మల్లికాగుచ్ఛము - మాదపాటి హనుమంతరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

72. మహతి-భారత స్వాతంత్ర్య రజతోత్సవ ప్రచురణ - యువభారతి. సంకలనకర్త - జి. వి. సుబ్రహ్మణ్యం
73. మహాభారత విమర్శనము - పుట్టపర్తి నారాయణాచార్యులు
74. రత్నావళి - కె. వి. ఆర్. నరసింహం
75. రససిద్ధాంతము - ఆంధ్రుల పరివస్య - డా॥ తిప్పాభట్ల రామకృష్ణ మూర్తి.
76. రాజరాజు - శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
77. రాయవాచకము - విశ్వనాథ నాయనయ్యవారి స్థానాపతి
78. రుద్రమదేవి - నోరి. నరసింహశాస్త్రి
79. రుద్రమ్మ భుజశక్తి - లల్లాదేవి
80. లేడీడాక్టర్ - కాళ్ళకూరి హనుమంతరావు
81. వరవిక్రయము - గరికపాటి కామేశ్వరరావు
82. వరవిక్రయము - ఎఱ్ఱాప్రగ్గడ సత్యనారాయణమూర్తి
83. విచిత్రవివాహము - పానుగంటి లక్ష్మీనరసింహారావు
84. విశాలాంధ్రము - అవటపల్లి నారాయణరావు
85. విషాద సారంగధరము - ధర్మవరము రామకృష్ణమాచార్యులు
86. వేదము - వేంకటరాయశాస్త్రి - సాహిత్యనిర్మాతలు (ప్రచురణ - సాహిత్యఅకాడెమి, న్యుఢిల్లీ)
87. వృద్ధవివాహము - పానుగంటి లక్ష్మీనరసింహారావు
88. శారదామంజీరము - వ్యాససంపుటి సంకలన కర్తలు - యస్. సి. యస్. వేంకటాచార్యులు, డా॥ అమరేశం రాజేశ్వరశర్మ
89. శ్రీ ఆంధ్రమహాభారతము - నన్నయ (సభాపర్వం) సాహిత్యఅకాడెమి ప్రచురణ
90. శ్రీ కందుకూరి వీరేశలింగ కవికృతగ్రంథములు 2. సంపుటము - నాటకములు
91. శ్రీ కందుకూరి, వీరేశలింగం పంతులుగారి వ్యాసాలు, ఏడవ సంపుటి
92. శ్రీకృష్ణ కర్ణామృతము - ఆంధ్రానువాదం - వెలగపూడి వెంగనా మాత్యుడు - పీఠిక - తంజనగరం తేవప్పెరు మాళయ్య
93. శ్రీకృష్ణ కర్ణామృతము - మద్దూరి శ్రీరామమూర్తిగారి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

49. నవయుగ వైతాళికుడు - శ్రీ వీరేశలింగం 125వ జన్మదిన సంస్మరణ సంచిక
50. నవోదయలహరి - సుబ్రహ్మణ్యశర్మ
51. నా జీవితయాత్ర -
    ప్రథమ ఖండం
    ద్వితీయ ఖండం } టంగుటూరి ప్రకాశం పంతులు
    తృతీయ ఖండం
    చతుర్థ ఖండం - తెన్నేటి విశ్వనాథం
52. నాటికా పంచవింశతి - సంకలనకర్త - కొర్రపాటి గంగాధరరావు
53. నాట్యశాస్త్రము - (అనువాదం) డా॥ పి. యస్. ఆర్. అప్పారావు
54. నాయని సుబ్బారావు కృతులు - పరిశీలన డా॥ ఎ. భూమయ్య
55. నా యెఱుక - ఆదిభట్ల నారాయణదాసు (స్వీయచరిత్ర)
56. నారాయణీయ కావ్యాదర్శము - (దండి)చర్ల నారాయణశాస్త్రి
57. పద్మవ్యూహము - చక్రావధానుల మాణిక్యశర్మ
58. పద్మవ్యూహము - సోమరాజు రామానుజరావు
59. పూర్వగాథాలహరి - (సం.) వేమూరి శ్రీనివాసరావు
60. పాండవోద్యోగము - తిరుపతి వేంకటకవులు
61. పాండవ విజయము - తిరుపతి వేంకటకవులు
62. ప్రతాపరుద్రీయము - వేదము వేంకటరాయశాస్త్రి
63. ప్రాచీన దక్షిణ భారత చరిత్ర - డా॥ నండూరు రామకృష్ణమాచార్యులు
64. బహుముఖ ప్రజ్ఞానిధి - కట్టమంచి రామలింగారెడ్డి మనుమడు కోదండ రామిరెడ్డి.
65. బిల్వమంగళ అను చింతామణి - చక్రావధానుల మాణిక్యశర్మ
66. భీష్మపర్వము - తిక్కన
67. బొబ్బిలి యుద్ధము - శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి
68. బ్రిటను దేశచరిత్ర - ఖండవల్లి బాలేందుశేఖరము
69. మధుసేవ - మద్దూరి శ్రీరామమూర్తి
70. మరపురాని మనీషి - తిరుమల రామచంద్ర
71. మల్లికాగుచ్ఛము - మాడపాటి హనుమంతరావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

72. మహతి-భారత స్వాతంత్ర్య రజతోత్సవ ప్రచురణ - యువభారతి. సంకలనకర్త - జి. వి. సుబ్రహ్మణ్యం
73. మహాభారత విమర్శనము - పుట్టపర్తి నారాయణాచార్యులు
74. రత్నావళి - కె. వి. ఆర్. నరసింహం
75. రససిద్ధాంతము - ఆంధ్రుల వరివస్య - డా॥ తిప్పాభట్ల రామకృష్ణ మూర్తి.
76. రాజరాజు - శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
77. రాయవాచకము - విశ్వనాథ నాయనయ్యవారి స్థానాపతి
78. రుద్రమదేవి - నోరి. నరసింహశాస్త్రి
79. రుద్రమ్మభుజశక్తి - లల్లాదేవి
80. లేడీడాక్టర్ - కాళ్ళకూరి హనుమంతరావు
81. వరవిక్రయము - గరికపాటి కామేశ్వరరావు
82. వరవిక్రయము - ఎఱ్ఱాప్రగ్గడ సత్యనారాయణమూర్తి
83. విచిత్రవివాహము - పానుగంటి లక్ష్మీనరసింహారావు
84. విశాలాంధ్రము - అవటపల్లి నారాయణరావు
85. విషాద సారంగధరము - ధర్మవరము రామకృష్ణమాచార్యులు
86. వేదము - వేంకటరాయశాస్త్రి - సాహిత్యనిర్మాతలు (ప్రచురణ - సాహిత్యఅకాడెమి, న్యూఢిల్లీ)
87. వృద్ధవివాహము - పానుగంటి లక్ష్మీనరసింహారావు
88. శారదామంజీరము - వ్యాససంపుటి సంకలన కర్తలు - యస్. సి. యస్. వేంకటాచార్యులు, డా॥ అమరేశం రాజేశ్వరశర్మ
89. శ్రీ ఆంధ్రమహాభారతము - నన్నయ (సభాపర్వం) సాహిత్యఅకాడెమి ప్రచురణ
90. శ్రీ కందుకూరి వీరేశలింగ కవికృతగ్రంథములు 2. సంపుటము - నాటకములు
91. శ్రీ కందుకూరి, వీరేశలింగం పంతులుగారి వ్యాసాలు, ఏడవ సంపుటం
92. శ్రీకృష్ణ కర్ణామృతము - ఆంధ్రానువాదం - వెలగపూడి వెంగనా మాత్యుడు - పీఠిక - తంజనగరం తేవప్పెరు మాళయ్య
93. శ్రీకృష్ణ కర్ణామృతము - మద్దూరి శ్రీరామమూర్తిగారి పీఠిక

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

94. శ్రీ మహాభక్త విజయము - శ్రీ పాద సుబ్రహ్మణ్యశాస్త్రి

95. శ్రీ విక్టోరియా మహారాజ్ఞిగారి చరిత్రము - కందుకూరి వీరేశలింగం పంతులు

96. శ్రీశ్రీ కవితా వైభవం - డా॥ మిరియాల రామకృష్ణ

97. సమగ్ర ఆంధ్ర సాహిత్యం - మొదటి, ఎనిమిది, పదవ సంపుటాలు - ఆరుద్ర.

98. సరస్వతీ సామ్రాజ్యము - అయ్యంకి వేంకట రమణయ్యగారి సన్మాన సంచిక

99. సారంగధర చరిత్రము - చేమకూరి వేంకటకవి

100. సారంగధర నాటకము - ఆదిభట్ల నారాయణదాసు

101. సాహితీవల్లభ శ్రీముళ్ళపూడి తిమ్మరాజుగారి అభినందన సంపుటి - సాహితీ వాల్లభ్యము. మొ॥ భాగం 'రాజరాజనరేంద్రుడు'అనే వ్యాసం- వై. విఠల్‌రావు

102. సాహిత్యం దర్శనము - కె. వి. ఆర్. నరసింహం

103. సాహిత్యోపన్యాసములు - స్వర్గీయ కళాప్రపూర్ణ వేదం. వేంకటరాయ శాస్త్రిగారి శతజయంతి సంచిక

104. సాహిత్యోపన్యాసములు - శ్రీ గిడుగు రామమూర్తిపంతులు గారిపై గిడుగు సీతాపతి ప్రసంగం

105. సారస్వత వ్యాసములు - (సంపా.) జి. వి. సుబ్రహ్మణ్యం

106. సురానంద - కొడాలి సత్యనారాయణరావు

107. సంస్కృత లోకోక్తులు - చిలుకూరి నారాయణరావు

108. సంస్కృత మహాభారత విశేషములు - గరికపాటి కృష్ణమూర్తి

109. స్త్రీపర్వము - తిక్కన

110. స్వీయ చరిత్రము - చిలకమర్తి లక్ష్మినరసింహం పంతులు

111. స్వీయ చరిత్రము - కందుకూరి వీరేశలింగం పంతులు

112. స్నేహలతాదేవి - ఆచార్య రాయప్రోలు సుబ్బారావు

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

పత్రికలు :

1. రచ్చబండ (వారపత్రిక) 2-2-1981
   వ్యాసం :- పడుపువృత్తి నిర్మూలన సాధ్యమా?

2. నాట్యకళ (మాసపత్రిక)
   1. సెప్టెంబరు — 1973
   2. జనవరి — 1974
   3. ఫిబ్రవరి — 1974
   4. మార్చి — 1974
   5. ఏప్రిల్ — 1974
   6. మే — 1974
   7. జూన్ — 1974

7869

Forwarded Free of Cost
and with the Compliments
of the Department of Education
Govt. of India, New Delhi

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

GURUKUL KANGRI LIBRARY
Access on
Class on
Cat on
Tag etc.
Checked
Any Other

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar

Digitized by Arya Samaj Foundation Chennai and eGangotri



కొట్టే వేంకటాచార్యులు

మహాకవి కాళ్ళకూరివారి సృజనాత్మక ప్రతిభా సంపత్తికి, సునిశిత ప్రజ్ఞకు అక్షరనీరాజనం ఈ గ్రంథం. చింతామణి, వరవిక్రయం, మధుసేవ నాటకాలకు ఉన్నంత ప్రాచుర్యం, పేరుప్రఖ్యాతులు నాటకకర్తకు లేకపోవడం ఎవంకైనా విస్మయం కలిగిస్తుంది. ఆ లోపాన్ని సవరించే ప్రయత్నం చేసిన ఘనత డాక్టర్ కొట్టే వెంకటాచార్యులుగారికి దక్కుతుంది. వీరికి ప్రాచీన, వర్తమాన సాహిత్యరీతుల గురించి చక్కని అవగాహన ఉంది. అందువల్లనే వస్తు విశ్లేషణలో స్పష్టత, నైశిత్యం పూవులో తావిలా ఇమిడి ఉంటాయి వీరి రచనలో.

శ్రీ వేంకటాచార్యులుగారు 1952 డిసెంబరు 3వ తేదీన ప్రకాశం జిల్లాలో జంగంరెడ్డి వాళెం గ్రామంలో జన్మించారు. తల్లిదండ్రులు శ్రీమతి వెంగళమ్మ శ్రీ శేషయ్యగారలు. స్కూలు ఫైనల్ వరకు లింగసముద్రం జిల్లా పరిషత్ హైస్కూలులోను. బి.ఎ. ప్రభుత్వ కళాశాల కందుకూరులోను చదివారు. ఆంధ్ర విశ్వవిద్యాలయంలో యం.ఎ. చదివి, ఉస్మానియా విశ్వవిద్యాలయం నుంచి 1987లో పిహెచ్.డి. పొందారు. సంస్కృతంలో పి.జి. డిప్లొమో కూడా అందుకున్నారు. నాటకరంగాన్ని గూర్చి లోగడ కొన్ని పత్రికల్లో విమర్శనాత్మక వ్యాసాలు ప్రచురించారు. వీరు పరిశోధకులు. రచయితలే కాకుండా ప్రతిభావంతులైన రంగస్థల నటులు కూడా. 1966 నుంచీ శతాధికంగా సాంఘిక, పౌరాణిక నాటకాల్లో ప్రముఖ పాత్రలు ధరించి రసజ్ఞుల మెప్పు పొందారు.

వృత్తిరీత్యా 1977 నుంచి హైదరాబాద్‌లో శ్రీ రామభద్ర జూనియర్ కళాశాలలో తెలుగు శాఖలో అధ్యాపకులుగా పని చేస్తున్నారు.

"మంటల్లో మిడతలు", "కలలో వైష్ణవమాయ" మొదలైన నాటికలు కూడా రచించారు. వీరి కలం నుంచి మరెన్నో సృజనాత్మక రచనలు, పరిశోధనా గ్రంథాలు వెలువడి తెలుగు సాహితీక్షేత్రాన్ని సుసంపన్నం చేయాలని ఆశిద్దాం!

శ్రీ గంధవరం సుబ్బరామిరెడ్డి

CC-0. In Public Domain. Gurukul Kangri Collection, Haridwar